UNIVERSAL LIBRARY
OU_206074
UNIVERSAL LIBRARY

OUP—391—29-4-72—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No T808 D49K Accession No PG T7116

Author దేవేశ్వరకవి -

Title కవికల్పలత - 1930 -

This book should be returned on or before the date last marked below

కవికల్పలతానికేతనము.

౧ సంపుటము.

శ్రీరస్తు.

శ్రీరామాయనమః.

శ్రీమాళవేశ్వరశ్రీధనామాత్యదేవేశ్వరమహాకవి ప్రణీతము

# కవికల్పలత

కల్లూరి వెంకటసుబ్రహ్మణ్యదీక్షితులుచే నాంధ్రవివరణముతోఁ

ప్రకటింపబడి.


రాజమహేంద్రవరము,

శ్రీసుజనరంజనీముద్రాక్షరశాలయందు ముద్రింపబడినది

మొదటికూర్పు 1000 ప్రతులు



All Rights Reserved.



1930

వెల 2-8-0

# విషయసూచిక


1 శబ్దస్తబకము గ్రంథప్రారంభపీఠిక 1—4

,, 1 [illegible] 5—15

,, 2 [illegible] 15—32

,, 3 [illegible] 33—50

,, 4 [illegible] ప్రాసము 51—57

2 శ్లేషస్తబకము

,, 1 [illegible] 58—68

,, 2 [illegible] 69—78

,, 3 [illegible] 79—126

,, 4 సంఖ్య 127—138

,, 5 [illegible] 138—148

3 కథాస్తబకము

,, 1 [illegible] 148—165

,, 2 [illegible] 165—171

,, 3 [illegible] 171—175

,, 4 [illegible] 175—182

,, 5 [illegible] 183—185

,, 6 [illegible] 185—189

4 అర్థస్తబకము

,, 1 అర్థోత్పాదనము 190—199

,, 2 అద్భుతము 199—211

,, 3 చిత్రము 211—238

,, 4 సాదృశ్యము 239—248

,, 5 రూపకాదికము 249—259

,, 6 సమస్యాపూరణోపాయము 259—286

,, 7 సమస్య 286—327

# విజ్ఞప్తి

"సువృత్తరమ్యస్తబకా సదాళిపరిశీలితా
కవికల్పలతాఖ్యేయం కవిశిక్షానిషేవ్యతామ్"

దేవేశ్వరుఁడఖిలసుమనోభీష్టఫలప్రదాననిరతమగు నీ "కవికల్పలత" నేనాఁడవని నవతరింపఁజేసెనో నాటికి నేఁడిద్దాని నాంధ్రలోకమున కెఱిఁగించువారిలోఁ బ్రథమగణ్యుఁడనగు భాగ్యము నాకే లభించినందుల కెంతయు నంతసించుచున్నాను. ఛందోనిబంధనములను కావ్యలక్షణాదులను రసస్వరూపములను నిరూపించు ననేకలక్షణగ్రంథములు ప్రాక్తనాచార్యులచే వ్రాయఁబడియున్నవి. అవియట్లుండ కవిత్వావశ్యకములగు పదసంఘటనము, భావకల్పనము, రససామగ్రీవర్ణనావిధానము, శ్లేషాదివివిధాలంకారరచనాభ్యాసము, సాదృశ్యవస్తునిరూపణము, వస్తుగుణవర్ణనానియమము, గద్యరచన, చిత్రకవిత్వపద్ధతి, సమస్యాపూరణము మొదలగు లక్షణములఁ దెలియపరచు నుద్దేశ్యముతో నీకవిపుంగవుఁడు నాల్గుస్తబకములుగా నీగ్రంథమును రచించెను. ఇందాతనియుద్దేశమెంతవఱకు సఫలమైనదియు సిద్ధాంతీకరించు నధికారము సహృదయులగు విమర్శకులయధీనమైనది. నిర్గళకవితాచాతురీధురీణుండగు నీకవిశిరోభూషణములోకోపయోగము నకై బడిన శ్రమ కొనియాడఁదగినదగుట నిశ్చయము తొల్త కోటిఫలి నివాసులగు కీ॥ శే॥ గరిమెళ్ళ సోమయాజిశర్మగారీగ్రంథములో గొంతభాగముమాత్రము సంపాదించి దానినాంధ్రీకరింప మొదలిడి పూర్తి చేయకయే దైవప్రాతికూల్యముచే స్వర్గస్థులైరి.

నే నటఁజదువుకొనుతఱి నీగ్రంథప్రాశస్త్యముం దెలిసికొనుటయే దీనింబ్రకటించుటకు కారణమయ్యెను. శ్రీశర్మగారు వ్రాసిన

యసంపూర్తిగ్రంథమునుచేఁబూని కొఱవడినభాగముల నన్వేషింప మొదలిడితిని "శ్రేయాంసిబహువిఘ్నాని" యనునట్లీగ్రంథమును సంపాదించుటలోఁ గలిగిన యవాంతరాయాంతరాయము లధికమనఃక్లేశము గలిగించినవి. ఎట్టెట్లో రెండుసంవత్సరముల కొకమూలమాతృక లభించినది. దానినాధారముగాఁ గొని యాంధ్రవివరణముం బూర్తి చేసితిని. నాకులభించిన మాతృకలోనే కొన్నిశ్లోకములు శబ్దములు సులక్షణవిరుద్ధములుగాఁ గన్పట్టుచున్నవి. వానినెల్ల నిట వివరించుటకు తావుచాలదు. అవి ముద్రణాదోషములో మఱియేవో నిర్ణయించుట కాధారములింతవఱకు నావద్దలేవు. కానివానినియథావస్థితముగానే నేనును ముద్రింపించితిని.

తెనుఁగువ్రాఁతలో నక్కడక్కడఁ గొన్ని ముఖ్యభాగములింకను విమర్శించి వివరించుటయు కొన్నిసవరించుటయు నవసరమనినాకే దోఁచుచున్నది. కాని చిరకాలమునుండి దీనింగూర్చి ప్రచురించుచు నెప్పటికి నీగ్రంథమునందఁ జేయజాలక చదువరులకు పలుమాఱు లాశాభంగము కలిగించియుండుటచే కొఱవడినవిమర్శనాంశములఁ బండితులకువిడచి యిప్పుడేయిద్దానినచ్చొత్తింపసాహసించితిని. ఉభయభాషాసాహిత్యనిధులు నవ్యాజకరుణాసముద్రులు నస్మద్గురువర్యులు నగు బ్రహ్మశ్రీ దర్భాబైరాగిశాస్త్రులవారి దివ్యచరణారవింద సేవాసమాసాదితశక్తిలేశమున నిట్టి మహత్తరకార్యమునకుం దొరకొన నుత్సహించితింగాని తగువిద్యాసమర్థతయుండి కాదు.

మూలమాతృకయొక్కటియ యగుటచేతను గ్రంథరచనకిదియ ప్రథమప్రయత్నమగుటచేతను, మాతృకకుఁబాఠభేదములఁ గల్పింపక యథావస్థితముగాఁ బ్రచురింపయత్నించువాఁడనగుటను, ముద్రణాసమయమునఁ దగ్గరనుండ వీలులేకుండుటను, నాంధ్రరచన

యందు క్లిష్టాన్వయాది దోషములును, ముద్రణా దోషములునుగలవు బుద్ధిమంతులు దగురీతిపరిష్కరించి దయతో నాకుం దెలుపుచో బునర్ముద్రణమున సవరించుకొనెదంగాక. వయసునంగూడ పిన్ననగు నా యీ ప్రథమప్రయత్నమునందలి లోపములమన్నించుట ప్రాజ్ఞులవిధి యని నమ్మెదను. కొన్నిశ్లోకములు సరళముగా సమన్వయింపకపోవుటచేం బండితులు విమర్శింతురని వానింగ్రంథముతుదినను బంధముగాం జేర్చితిని.

విశ్వనిఘంటువు మొదలగుగ్రంథములను బ్రచురించి తమజీవితమును భాషాసేవకై వినియోగించి యీగ్రంథమును బ్రచురించుటకుం బ్రథమమార్గప్రదర్శకులైన కీ॥ శే॥ సోమయాజిశర్మగారికీర్తి యాచంద్రతారార్కస్థాయియగుంగాక యనికోరుచు వారువ్రాసిన ప్రతిని దయతో నాకిచ్చిన వారిధర్మపత్నికిని, కుమారులకును కృతజ్ఞతాభివందనము లర్పించుచు భగవానుఁడు వారికుటుంబమునకాయురారోగ్యైశ్వర్యాదుల ననుగ్రహించి రక్షించుగాక, యనిప్రార్థించుచున్నాను.

అపూర్వగ్రంథసముద్ధరణా సాదితసుకృతునిగ నన్నేగావింపగల్గిన యారంభప్రోత్సాహకులును మచ్ఛ్రేయోభిలాషులునగు శ్రీమాన్ చక్రవర్తుల అప్పలాచార్యులగారికిని వారికుమారులకును ముద్రణాసమయమున లోపములంబరిష్కరించి కొంతవఱకు సహాయపడిన బ్ర॥ శ్రీ॥ పిడపర్తి కృష్ణమూర్తిశాస్త్రిగారికిని కృతజ్ఞతాభివందనము లర్పింపకుండఁజాలను.

శ్రీరామచంద్రకరుణాసుధాధారలు ప్రధానజీవికలుగా నిప్పుడిపుడు తలయెత్తగలిగిన యీకవికల్పలత సుమనోమనోహరమై యభీష్టసిద్ధిం జేకూర్చుచు బ్రహ్మాండము నావరించుగాక.

తజ్ఞులయాదరముంబట్టి యీగ్రంథరాజము నచిరకాలములో బునర్ముద్రణముగావించు భాగ్యము నాకు జేకూరగలదని విశ్వసించు చున్నాను.

ఇట్లు విన్నవించు బుధజనవిధేయుఁడు,
కల్లూరి వెంకటసుబ్రహ్మణ్యదీక్షితులు
కవికల్పలతానికేతనము, ప్రక్కిలంక, తాళ్ళపూడిపోష్టు, కొవ్వూరు మార్గం, పశ్చిమగోదావరిజిల్లా, ది 1-6-1930.


బ్రహ్మశ్రీ శతావధాని చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రులవారిగ్రంథము విషయమై యొసంగిన యభిప్రాయము.


శ్రీమత్సరం దేవతాయైనమః

"కవికల్పలత" అనునీగీర్వాణభాషాలాక్షణికగ్రంథము దేవనాగరలిపిలో ముద్రితమైయున్నను మన యాంధ్రులలో ననేకపండితులిద్దాని నెఱుఁగరు. ఇట్టికబ్బములు ముఖ్యముగా కవితాభ్యాస మొనర్చువారలకు మిక్కిలిగా నుపకరించెడిని. ఈగ్రంథము మహాకవియగు దేవేశ్వరకవివిరచితముగదా. ఇట్టిదానిపై నస్మదాదుల యభిప్రాయము లకించిత్కరములు. అయినను దీనికి నాంధ్రమున ప్రచారముగలిగించుటకై టీకాతాత్పర్యములు వ్రాసిన కల్లూరి వెంకటసుబ్రహ్మణ్యదీక్షితులుగారి పరిశ్రమను గూర్చి వ్రాయవలసియున్నది. సర్వథావీరియుద్యమము చక్కగానున్నది. ముఖ్యముగా దీనిని ప్రస్తుతము నూతనముగా నడచుచున్న విద్వాన్‌లోనగుపరీక్షలకు చదువువిద్యార్థుల కుపకరింపవలయునను తలంపుతో టీకాకారులిద్దానిని బ్రచురించిరి. దానిని పరీక్షాగ్రంథనిర్ణేతలు గమనించి టీకాకారులపరిశ్రమను సఫలమొనర్తురని నమ్ముచున్నాను.

కడియం చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి శతావధాని
తూ॥ గో॥ జి 4—6—1930







అష్టదళబంధము.



చక్రబంధము.

శ్రీహనుమత్సీతాలక్ష్మణ భరతశత్రుఘ్న పరివారసమేత

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

# కవికల్పలత

శ్లో. గంగావారిభిరుక్షితా ఫణిఫణైరుత్పల్లవా
స్తచ్ఛిఖారత్నైః కోరకితా స్సితాంశుకలయా
స్మేరైకపుష్పశ్రియః। ఆనందాశ్రుపరిప్లుతా
క్షిహుతభుగ్ధూమై ర్మిలద్దోహదాః నాల్పం
కల్పలతాః ఫలందదతువోఽభీష్టం జటాధూర్జటేః ౧॥

అవ. కవి మండలమండనాయమానుండగు దేవేశ్వరుండఖిల లోకోపకారార్థమై తానురచియింపంబూనిన "కవికల్పలత" యను గ్రంథముయొక్క నిర్విఘ్నపరిసమాప్తికొరకు శిష్టసాంప్రదాయాను సారముగ నీశ్వరజటాజూటవర్ణనావిశేషముచే నాశీరూపమగు మంగళము నాదియందు జేయుచున్నాడు:—"గంగావారిభిః" అని

టీ॥ గంగావారిభిః=సురనదీజలములచేత, ఉక్షితాః=తడుపబడి నవియును "ఉక్షణం సేచనే మతమ్," అని శబ్దార్ణవము. ఫణిఫణైః=పాముపడగలచేత, ఉత్పల్లవాః=పుట్టినచిగుళ్ళుగలవియు, తచ్ఛిఖారత్నైః తత్=ఆసర్పములయొక్క, శిఖారత్నైః=శిరోమణులచేత కోరకితాః= మొగ్గలుకలవియు, సితాంశుకలయా=చంద్రకళచేత స్మేరైః. శ్రియః స్మేర=వికసించిన, ఏక=ముఖ్యమగు పుష్ప=పుష్పములయొక్క శ్రియః శోభకలవియు ఆనందా దా.-ఆనందాశ్రు=ఆనంద బాష్పములచేత, పరిప్లుత=తడుపబడిన, అక్షి=(లలాటమందలి) నేత్రరూపమగు హుత భుక్=అగ్నిసంబంధమైన, ధూమైః=పొగలచేత, మిళత్=కూడుకొన్న దోహదాః=పుష్పాద్యుత్పాదకసంస్కారముగలవియు (నగు) శ్లో॥ తరు గుల్మలతాదీనా మకాలేకుశలైః కృతం। పుష్పాద్యుత్పాదకంద్రవ్యం దోహదంస్యాత్తుతత్క్రియా॥ అని శబ్దార్ణవము ధూర్జటే=శివుని

యొక్క జటా=జటలనెడు, కల్పలతా=కల్పలతలు (వ్యస్తరూపకము) వ=మీాసంబంధములు, అభీష్టం=ఇచ్ఛారూపమైనట్టియు నాల్ప=అధికమైనట్టియు, ఫలం=ఫలమును (కావ్యనిర్మాణకౌశలరూపమగుఫలమునని భావము) వితను=ఇచ్చుగాత॥

ఇటనీశ్వరజటలయందు కల్పలతాత్వారోపణముచే "కల్పయంతి మనోరథానితి కల్పాః తాశ్చతాలతా" అనువ్యుత్పత్తిచే సర్వాభీష్టఫలప్రదాయకత్వముసిద్ధించెడిని

శ్లో॥ మాలవేంద్రమహామాత్య శ్రీమద్వాగ్భటనందనః
దేవేశ్వర ప్రతనుతే కవికల్ప లతామిమాం॥౨॥

అవ—ఇపుడు తానురచియించుగ్రంథమునకు శ్రేష్ఠత్వమును సూచించుచున్నాడు.

టీ మాళవేంద్రమహామాత్య-మాలవేంద్ర=మాళవదేశాధిపతియొక్క, మహామాత్య=ప్రధానమంత్రియు శ్రీమన్ శ్రీమత్ శోభాన్వితుడగు వాగ్భట=వాగ్భటుని, నందన=పుత్రుడును (నగు) దేవేశ్వరః=దేవేశ్వరుడను కవి, ఇమాం=ఈ కవికల్పలతాం=కవికల్పలతయనుగ్రంథమును ప్రతనుతే=రచియించుచున్నాడు.

శ్లో॥ ప్రతిభాభావితాత్మానః కవిత్వం కే న కుర్వతే
అన్యే తు కవితాధానకుశలా విరళాః పునః ॥ ౩

అవ. మహాకవులవిరళత్వమును జెప్పుచున్నాడు.

టీ. ప్రతిభా న ప్రతిభా=కావ్యరచనాకౌశలముచేత, భావిత, కూర్పఁబడిన, ఆత్మానః=బుద్ధిగలిగినట్టి, కే=ఎవ్వరు, కవిత్వం=కవిత్వమును, నకుర్వతే=చేయరు? (అట్టివారందరును చేయుదురని భావము) (కిం)తు=ఇకవిశేషమేమనగా, అన్యేపునః=ఇతరులైతే, కవి... లాః కవితా=కవిత్వముయొక్క ఆధాన=రచనయందు, కుశలాః=చతురులు, విరలాః=స్వల్పసంఖ్యాకులు.

శ్లో॥ యదన్యై ర్వర్త్మ నక్షుణ్ణం తత్ర సంచరతో మమ
పదే పదే పరిస్ఖలత స్సన్త స్సన్త్వవలంబనమ్. ౪

అవ. స్వవిరచితగ్రంథప్రతిపాదిత విషయముల కభూతపూర్వత్వమును సూచించుచు స్వాతిశయమును పరిహరించుచున్నాఁడు.

టీ॥ యత్=ఏ (కవితా) మార్గము, అన్యైః (నాకంటెఁ) వేరగువారిచేత నక్షుణ్ణం=స్పష్టీకరింపబడలేదో, తత్ర=ఆ (కవితా) మార్గమున సంచరతః=సంచరించుచున్నట్టియు (కనుకనే) పదే పదే=ప్రతి (సృష్టిజనిత) పదమున (విద్యాయాంగ్లాభావః) పరిస్ఖలతః=జారియాడుచున్నట్టియు మమ=నాకు, సన్తః=సజ్జనులు, అవలంబనమ్=చేయూత సంతు=అగుదురు గాక.

శ్లో॥ కవిశిక్షాశతం వీక్ష్య కవీన్ ప్రాచీనుపాస్య చ
నిబద్ధేయం మయా ధీరా స్త్వరితశ్లోకసిద్ధయే॥ ౫

అవ. ఇపుడు ప్రాచీనకవిసాంప్రదాయావిరుద్ధతను సూచించుచు తన యీగ్రంథముయొక్క ప్రయోజనమును జెప్పుచున్నాఁడు.

టీ॥ (హే) ధీరాః=(ఓ) విద్వాంసులారా! కవిశిక్షాశతం=అనేక లక్షణగ్రంథములను వీక్ష్య=పరిశోధించి, కవీన్ ప్రాక్=వాల్మీకాది కవిపుంగవులను, ఉపాస్య చ=అనుసరించియు, త్వరితశ్లోకసిద్ధయే=ఆశుకవిత్వసిద్ధికొఱకు మయా=నాచేతను, ఇయం=ఈ కవికల్పలతయను గ్రంథము నిబద్ధా=కూర్పబడెను. (ఈగ్రంథపాఠకుల కాశుకవిత్వసిద్ధియే ఫలమని భావము.

శ్లో॥ సువృత్తరమ్యాస్తబకా సదాళిపరిశీలితా।
'కవికల్పలతాఖ్యే' యం కవిభిర్నిషేవ్యతామ్॥ ॥

అవ॥ గ్రంథస్వరూపమును జెప్పుచున్నాఁడు —

(ఓ విద్వాంసులారా!) సువృత్త—రమ్యాః=యోగ్యములయిన వృత్త=శార్దూలాదిపద్య విశేషములచేత- రమ్యా=సుందరమైన, స్తబకా

=శబ్దశ్లేషాది స్తబకములు కలదియు, సువృత్త=మంచి వట్రువగలది (కనకనే) రమ్య= సుందరమైనట్టియు స్తబకా=పూలగుత్తులుగలది యు (ననియర్థాంతరము) సదా...లితా-సత్=పండితులయొక్క ఆళి పంక్తులచేత=పరిశీలితా=పరిశోధింప బడినదియు (నగు), సదా=ఎల్లప్పుడున అళి=తుమ్మెదలచేత, పరిశీలితా=సేవింపబడినదియు (నగు) (అనియర్థాంతరము) ఇయం=ఈ కవిశిక్షా-కవి=కవీశ్వరులయొక్క శిక్షా=శిక్షాస్వరూపమైన, కవికల్పలతాఖ్యా=కవికల్ప లతయను పేరుగలగ్రంథము, నిషేవ్యతాన్=(మీచేతను) పఠియింపఁబడుఁగాక.

శ్లో॥ శబ్ద-శ్లేష-కథా-ర్థా ఖ్యాశ్చత్వార స్తబకా-ఇహ।
తేచతు-పంచ-షట్సప్త కుసుమైరన్వితాః క్రమాత్ ॥

అవ—ఇందలి ప్రకరణ సంజ్ఞాదికమును జెప్పుచున్నాడు,—

ఇహ= ఈగ్రంథమునందు శబ ఖ్యాః - శబ్ద- శ్లేష-కథా- అర్థ=అను పేళ్ళుగల చత్వారః=నాలుగైన స్తబకాః=స్తబకములు, సంతి కలవు తే=ఆ స్తబకములు క్రమాత్=వరుసగా చతు..మై=నాలుగు, ఐదు, ఆరు, ఏడు, (ఐన) కుసుమైః=కుసుమములతోడ, అన్వితాః=కూడియున్నవి.

శ్లో॥ తత్రాద్య స్తబకే ఛందోఽభ్యాసస్సామాన్య శబ్దకః।
వర్ణ్యస్థితి రనుప్రాస కుసుమాని యథాక్రమన్ ॥ 8

అవ—ఆద్య స్తబకమున వర్ణనీయములగు నాల్గు కుసుమములను నిరూపించుచున్నాడు.—

టీ॥ తత్ర=అందు, ఆద్య స్తబకే=మొదటిదియగు "శబ్ద" స్తబకమునందు, యథాక్రమమ్=వరుసగా, ఛందోభ్యాస=ఛందోభ్యాసమనియు. సామాన్యశబ్దకః=సామాన్యశబ్దకమనియు, వర్ణ్యస్థితిః=వర్ణ్యస్థితియనియు, అనుప్రాసః=అను ప్రాసమనియు కుసుమాని=కుసుమములు (నాల్గుకలవు) ఇతి ఉపక్రమణికాధ్యాయః

ఇది గ్రం. ప్రారంభ పీఠిక

శ్రీ శ్రీ శ్రీ

## శబ్దస్తబకము. 1

### 1వ ఛందోభ్యాసకుసుమము.

శ్లో॥ ఛందోభ్యాస ప్రసూనేఽత్ర నేత్రభూతే విపశ్చితాం।
కథ్యంతే కేఽపిశబ్దా యై శ్ఛందో మందోఽపి విన్దతి॥ 1
శ్రీర్లక్ష్మీః కమలా పద్మాలయా చహరివల్లభా
దుగ్ధాబ్ధితనయా క్షీరసాగరాపత్య మిత్యపి॥ 2
క్షీరపాథోధి తనయే త్యేవ మేకాక్షరాదికమ్॥

అవ—పూర్వోక్త విభాగాను సారము క్రమముగ గ్రంథప్రారంభము ను జేయుచున్నాడు .—

యైః= ఏశబ్దములచేత మందోపి=మందబుద్ధిగలవాడు కూడ ఛందః=పద్యరచనాపద్ధతిని విందతి=పొందుచున్నాడో (అట్టి) శ్రీః 1 లక్ష్మీః= 2 కమలా= 3 పద్మాలయా= 4 (చ) హరివల్లభా= 5 దుగ్ధాబ్ధితనయా 6 క్షీరసాగరాపత్యమ్ 7 క్షీరపాథోధితనయా 8 ఇత్యేవం= యీప్రకారము, ఏకాక్షరాదికమ్= ఏకాక్షరాదికముగ విపశ్చితాం= విద్వాంసులకు నేత్రభూతాః= నేత్రములగు కేఽపి=కొన్ని శబ్దాః= శబ్దములు. అత్ర=ఈ, ఛందోభ్యాసప్రసూనే= ఛందోభ్యాసమనుకుసుమమునందు కథ్యంతే= చెప్పబడుచున్నవి.

ఆదౌ సాధ్యంపదంస్థాప్యం శేషంకుర్యా ద్విశేషణైః॥3

అ..వ పూర్వోక్త శబ్దములప్రయోగించి కవిత్వము వ్రాయుపద్ధతిని జెప్పుచున్నాడు.

తా॥ వృత్తములో మొదట వీలగునట్టి తత్తద్వృత్తాను సారము గణావిరోధమగు విశేష్యవాచకపదమునునిచి మిగిలిన వృత్తము నద్దానివిశేషణములచే పూరింపవలయును.

శ్లో॥ విశేష్యార్థో వర్ణాకారాధారాధేయ క్రియాగుణైః ।
సాదృశ్యపరివారాద్యైః (క్రియేత) క్రియతే సవిశేషణః ॥4॥

అవ. విశేషణ విశేష్య భావమును విస్తరింప జేయుచున్నాడు.

టీ॥ విశేష్య=విశేష్యమనబడు (వర్ణింపబడు) అర్థ= పదార్థము వర్ణా...ణైః వర్ణ=(తెలుపు నలుపు మొదలగు రంగులచేత ఆకార=)వర్తులత్వాది) ఆకారములచేత ఆధార=ఆధారములచేత ఆధేయ=ఆధేయములచేత క్రియా=(భ్వాదిక్రియా) వ్యాపారములచేత గుణైః=మహత్వాదిగుణములచేత సాదృశ్య ద్యైః=సాదృశ్య= ఉపమానములచేత పరివారాద్యైః=పరివారాదులచేతను (ఆదిశబ్దముచే జాత్యాదులు గ్రహించునది) సవిశేషణ=విశేషణములతో కూడినదియై క్రియతే=చేయబడుచున్నది ( క్రియేత=చేయబడుగాక )

విశేష్యమున కధికరణమైనది "యాధార" మనంబడు ఉదాహరణములో స్పష్టములగును.

విశేష్యస్థమైనది "ఆధేయ" మనబడు

శ్లో. యథా సుధాంశుర్ధవలోతివృత్తః
క్రాంతాంతరిక్షో హరిణం దధానః ।
మహత్తమోఘ్నన్ జనతాపహారీ
మృగేంద్రవ ద్రాజతి ఋక్షమధ్యే॥ 5

అవ-ఉదాహరణమును జెప్పుచున్నాడు.

టీ॥ యథా=ఎట్లనగా ధవలః=తెల్లనైనట్టియు రెండర్థములయందును సమానము. వర్ణకృతవిశేషణము. అతివృత్త=మిక్కిలి గుండ్రనైనట్టియు, ఆకారకృత విశేషణము. అత్యుత్కటచరిత్రగలదియని యర్థాంతరము క్రాంతాంతరిక్ష=ఆక్రమింపబడిన ఆకసముగలట్టియు ఆధారకృతవిశేషణము. మృగగ్రహణమం దాకసమువర కెగురునది

యని యతిశయోక్తిగ నర్థాంతరము. హరిణం=కళంకరూపమగు లేడిని దధానః=ధరించినట్టియు ఆధేయకృతవిశేషణము. లేడిని పట్టుకొనినవి యని యర్థాంతరము మహాత్తమ=గొప్ప చీకటిని, మిక్కిలి గొప్పది యని యర్థాంతరము. ఘ్నన్=నశింపచేయునట్టియు క్రియాకృత విశేషణము. చంపుసదియని అర్థాంతరము. జనతాపహారీ జన=జనులయొక్క తాప=తాపమును అపహారీ=పోగొట్టునట్టియు గుణకృత విశేషణము జనసమూహమును నశింపుచేయునది యని అర్థాంతరము సుధాంశు=చంద్రుడు (విశేష్యపదము) మృగేంద్రవత్=సింహమువలె(సాదృశ్యకృత విశేషణము ఋక్షమధ్యే=నక్షత్రములనడుమ పరివారకృత విశేషణము భల్లూకముల మధ్యయం దని యర్థాంతరమున రాజతి=ప్రకాశించుచున్నాడు.

శ్లో॥ బంధు శ్చౌర సుహృద్వాదీ కల్ప ప్రఖ్య ప్రభ స్సమః
దేశీయ దేశ్య రి ప్వాభ సోదరా, ద్యా ఇవార్థకా ॥6॥

అవ॥ సాదృశ్యవాచకములగు పదముల జెప్పుచున్నాడు.

బంధు, చోర, సుహృత్, వాదీ, కల్ప, ప్రఖ్యః, ప్రభః, సమః దేశీయ, దేశ్య, రిపు, ఆభ, సోదర, ఇత్యాదులన్నియు సాదృశ్యవాచకములు.

టీ॥ స్పష్టము. ఆదిశబ్దముచేత జేతృ నిన్దక విడంబక ప్రతినిధి నీకాశసహాధ్యాయి ప్రభృతులును వివక్షింపబడినవి. పూర్వోక్తములగు శబ్దములన్నిటియొక్కయు పర్యాయ శబ్దములును ఇవ, వత్, వా మొదలగునిపాతలును సాదృశ్యవాచకములేయని గ్రహింపవలయును

శ్లో॥ యశేన్దుబంధు ర్మ్లక్తాశ్రీచోరో హారశ్రియః సుహృత్।
కుందవాదీ హంసకల్పః క్షీరప్రఖ్యో హిమప్రభః 7
గంగాసమోబ్జదేశీయః శేషదేశ్య సుధారిపుః।
బిసాభ స్తే యశో రాశి కైలాసోదర సోదరః॥ 8.

అవ--ఉదాహరణము జూపుచున్నాడు. ఇన్దుబంధుః-ముక్తాశ్రీ చౌరః, హారశ్రియః సుహృత్=కుంద వాదీ=మొల్ల మొగ్గతో సమానమైనది. శేష దేశ్యః=ఆది శేషునితో సమానమైనది. బిసాభ=మృణాళముతో సమానమైనది మిగిలినది స్పష్టము.

శ్లో॥ కథానగరసర్వార్థనిత్యకృత్యాది వర్ణనైః।
లోకానాం దృష్టచేష్టాభి శ్ఛందోభ్యాసక్రమోయథా ॥

అవ॥ కవిత్వము నభ్యసించుటకు ప్రకారాంతరముల జెప్పుచున్నాడు.

టీ॥ కథా...నైః-కథా=కథలయొక్కయు, నగర=పట్టణముల యొక్కయు, సర్వార్థ=ఎల్లపదార్థములయొక్కయు, నిత్యకృత్యాది వర్ణనైః=నిత్యకృత్యములు మొదలయినవాటియొక్కయు వర్ణనముల చేతను, లోకానాం=లోకములయొక్క దృష్ట...భిః-దృష్ట=కనఁబడు చేష్టాభిః=వ్యాపారములచేతనుఛందోభ్యాసక్రమః =కవిత్వాభ్యాసపద్ధతి (కలుగును) యథా=ఎట్లనగా.

శ్లో॥ ఆసీద్దశరథో రాజా చత్వార స్తస్య సూనవ।
రామ,లక్ష్మణ భరతశత్రుఘ్నా శ్చేతి విశ్రుతా॥ 10

అవ. కథావర్ణనప్రకారమును జెప్పుచున్నాడు.

టీ॥ దశరథః=దశరథుఁడను రాజా=రాజు=ఆసీత్=ఉండెను తస్య=అతనికి రామ-లక్ష్మణ-భరత-శత్రుఘ్నులని విశ్రుతాః=ప్రసిద్ధికెక్కిన చత్వారః=నలుగురు సూనవః=కుమారులు (కలరు)

శ్లో॥ ధ్వస్తధ్వాంతభయం రత్నవేశ్మవిస్మేరరశ్మిభిః
రాజథానీ దినస్యేవ తత్పురం ద్యోతతే సదా॥ 11

అవ. నగరవర్ణనమును జేయుచున్నాడు.

రత్నవేశ్మవిస్మేరరశ్మిభిః రత్నవేశ్మ=రత్నవికారములగు గృహములనుండి విస్మేర=ప్రకాశించెడు రశ్మిభిః=కాంతులచేత

ధ్వస్త.. రం ధ్వస్త=పోఁగొట్టఁబడిన, ధ్వాంత=చీకటియొక్క భరం=భారముకల, తత్పురం=ఆ రాజుయొక్క పట్టణము,

దినస్య=దినము యొక్క (దినరూపుడగునొక రాజు యొక్క అనిధ్వనితము) రాజధానీవ=ముఖ్యపట్టమువలె, సదా=ఎల్లప్పుడును (రాత్రియందుఁ గూడనని భావము) ద్యోతతే= ప్రకాశించుచున్నది.

శ్లో॥ స్థాలీ భాత్యన్నపూర్ణేయమర్ణోభిశ్శోభతే ఘట ।
పటస్సంలక్ష్యతే సూక్ష్మస్సాత్త్వాల్లక్ష్మీరియం వధూః॥ 12

అవ. సర్వార్ధవర్ణము జేయుచున్నాఁడు.

టీ॥ ఇయం= ఈ స్థాలీ=పాత్రి, అన్నపూర్ణా=అన్నముచేనిండినదై భాతి=ప్రకాశించుచున్నది ఘటః=కుండ అర్ణోభిః=నీటిచేత "అంభోర్ణస్తోయపానీయ" అని అమరము, శోభతే=శోభించుచున్నది. పటః=వస్త్రము, సూక్ష్మః=సూక్ష్మమైనది (యై) సంలక్ష్యతే=చూడఁబడుచున్నది. ఇయం=ఈవధూః=స్త్రీ, సాత్త్వాత్= పరిశుద్ధమగు లక్ష్మీ లక్ష్మి.

శ్లో॥ ప్రాతః కృతశ్రమస్స్నాతోఽర్చితదేవో హుతానలః ।
భుక్తాన్నః శ్రుతసచ్ఛాస్త్రః సాయం శయ్యాగృహం యయౌ॥ 13

అవ. నిత్యకృత్యమును వర్ణించుటకు

టీ॥ ప్రాత=ప్రాతఃకాలమునందు, కృతశ్రమః-కృత=చేయబడిన, శ్రమః=వ్యాయామముగలవాఁడును, స్నాతః=స్నానము చేసినవాఁడును, అర్చితదేవః=పూజింపఁబడిన దేవుడుకలవాఁడును, హుతానలః=హోమముచేయబడిన, అగ్నిహోత్రము గలవాఁడును, భుక్తాన్నః=భక్షింపబడినయన్నముగలవాఁడును, శ్రుతసచ్ఛాస్త్రః=అవధరింపబడిన శాస్త్రములుకలవాఁడును(నై) సాయం=సాయంకాలమందు (రాత్రియందనిభావము) శయ్యాగృహం=పడకటింటినిగూర్చి యయౌ=వెళ్ళెను.

శ్లో॥ ఘుస్రాణిపాణిదేశే, సౌక్యత్వాక్రీడతి కాముకః।
తాంబూలికో౽త్ర తాంబూలమస్య పశ్యార్పయత్యసౌ॥ 14

అవ. కవులకుచేష్టలను వ్రాయుచున్నారు.

టీ॥ అసౌ=ఈ కాముకః=విటుడు ఘుస్రాణి=ఘుస్రములను, పాణిదేశే=హస్తప్రదేశమున కృత్వా=ఉంచుకొని క్రీడతి=క్రీడించుచున్నాడు. అసౌ=ఈ, తాంబూలిక=తాంబూలమునిచ్చుభృత్యుడు అత్ర=ఇక్కడ, అస్య=ఇతనికి తాంబూలం=తాంబూలమును, అర్పయతి=ఇచ్చుచున్నాడు. పశ్య=చూడుడు.

శ్లో॥ తదర్థాన్యపదైశ్చాన్యశ్లోకస్య పరివర్తనాత్।
తత్తైవ ఛందస్యభ్యస్యే దథఛందోంతరే యథా। 15

అవ. పద్యరచనాభ్యాసమునకు పరిపాటంతమును జెప్పుచున్నారు.

టీ॥ తదర్థ=ఆపద్యార్థముగల అన్యపదై=వేఱుపదములచేత అన్యశ్లోకస్య=వేఱుపద్యముయొక్క పరివర్తనాత్=మార్చుటవలన తత్తైవఛందసి=ఆవృత్తమునందే, అభ్యస్యేత్=అభ్యసింపవలెను, అథ=అనంతరమునందు, ఛందోంతరే=మఱియొక్కవృత్తమునందు (అభ్యసింపవలెను) తా॥ అనగా ఒకపద్యమునకుగల యర్థముగల వేరొక పదములచేత నావృత్తమునందే వేఱొకపద్యముగా రచింపవలయును, తరువాత అదేయర్థముకల పదములచేత వేఱొకవృత్తమును రచించుచుండ వలెననియు. యథా=ఎట్లనగా

శ్లో॥ ప్రత్యర్థిపృథ్వీపాః తమోజాలదివాకరః
నీతివిప్రతతి పర్జన్యో రాజతేపృథివీపతిః॥ 16

టీ॥ ప్రత్యర్థి.. కరః ప్రత్యర్థి=శత్రువులైన పృథ్వీపాల=రాజులనెడు, తమోజాల=అంధకారసమూహమునకు దివాకరః=సూర్యుని

వంటివాఁడగు, నీతి  న్వ, నీతి=నీతియను వ్రతతి=లతకు, పర్జన్యః=
మేఘునివంటివాఁడగు పృథ్వీపతి=మేదినీనాథుడు, రాజతే=ప్ర
కాశించుచున్నాఁడు.

శ్లో॥ ప్రత్యర్థి కావనీ కాంతి ధ్వాంతవిధ్వంసనాంశుమాన్।
నయవల్లీ వనాంభోదః శోభతే భూమివల్లభ 17

అవ. పైన జెప్పబడిన వాక్యము ననుష్టుప్ వృత్తముచేతనే ప్రథమపరి
వర్తనావిధానముగ జూపుచున్నాఁడు

టీ॥ పై పద్యార్థమునే జూచుకొనునది

శ్లో॥ ప్రత్యర్థి పృథ్వీపాలక భూమినాథ
ధ్వాంతౌఘవిధ్వంసనవాసరేశ।
సన్నీతివల్లీ ఘనవారివాహో
విశ్వంభరాయామయమేవిభాతి॥ 18

అవ. రెండవపరివర్తనాక్రమమును వేఱొకవృత్తమున జెప్పు
చున్నాఁడు. పై పద్యార్థమునే చూచుకొనునది.

శ్లో॥ దుర్ధరారిధరణీధరోద్ధత
ధ్వాంతమండల విఖండనాంశుమాన్।
నీతివల్లి* వన నూతనాంబుదో
మేదినీపరివృఢో విరాజతే॥ 19

అవ. మఱియొక పరివర్తనమును మూడవవృత్తముచే జెప్పు
చున్నాఁడు.

అర్థము పూర్వోక్తప్రకారముగనే యెఱుంగునది.

ఈప్రకారముగ కవితాభ్యసనవిధానముం దెలిపి యతినియమా
దికవితావిధానములను సంక్షేపముగ నుగ్గడించి తెలుపుచున్నాఁడు.

---

* నవ. అనిపాఠాంతరము

శ్లో॥ యతిభంగో నామధాతుభాగభేదే భవేద్యథా।
పునాతు నరకారి శ్చక్రభూషితకరాంబుజః॥ 20

అవ. యతిభంగదోష స్వరూపమును తదుదాహరణములను జూపుచున్నాడు.

టీ॥ నామధాతుభాగభేదే. నామ=ప్రాతిపదికము యొక్కయు, (రామ, కృష్ణ, ఘట, ఇత్యాదులు) ధాతు=క్రియావాచకము యొక్కయు, భవతి, పచతి, ఇత్యాదులు) భాగ=(అంతర్భాగములకు విభజనమునకు, భేదే=విచ్ఛేదము కలుగుచుండగా, యతిభంగ) =యతిభంగము భవేత్=అగును. యథా=ఎట్లన, ఉదా॥ "పునాతు" అనునది చక్రభూషితకరాంబుజః=చక్రాయుధముచే నలంకరింపబడిన హస్తపద్మముకల, నరకారిః=కృష్ణుడు, పునాతు=పవిత్రముచేయుగాత ఇందు "చక్ర" అను నామమధ్యమమున విశ్రామాభావము గనుక యతిభంగము యతియనగా విశ్రామస్థానము. శ్లో॥ "యతిర్జిహ్వేష్టవిశ్రాంతి" అని గంగాదాసుడు జెప్పియున్నాడు. యోచింపగా "అర్థవదధాతురప్రత్యయః ప్రాతిపదికం" అను సూత్రముచే సమస్తమునకు ప్రాతిపదికసంజ్ఞయున్నను నిక్కడనామగ్రహణముచేతను తదుదాహరణముచేతను వ్యస్తమునకుమాత్రమే యతిభంగదోషమని యూహింపవలసియున్నది

ద్వాత్రింశదక్షరసమన్వితమయిన "అనుష్టుప్" శ్లోకమున ప్రతిపాదమును నష్టాక్షరసమన్వితమయియుండుటచే ఇత్యాదిస్థమైన యష్టమాక్షరమే విరతియగుటచే నిటనట్లు విశ్రాంతిగొనర్పనిచో యతిభంగమను దోషము సిద్ధించినది. మిగతా సర్వవృత్తములకు నిట్లేయూహించునది.

శ్లో॥ దోషషట్కలంకవంద్యం వందే గోవిందపదాంబుజం।

టీ॥ దివిషద్బృందవంద్యన్=దేవతాసమూహముచే నమస్కరింపం దగిన గో జం=కృష్ణునిపాదపద్మమును, వందే=నమస్కరించుచు న్నాను. (ఇచ్చట "వందే" యనుక్రియామధ్యమున విశ్రామాభావము గావున యతిభంగము.

శ్లో॥ స్వరసంధౌతులక్ష్మీశో౽స్తుభూంత్యైభవకో యథా॥ ౨౧

టీ॥ స్వరసంధౌతు=అచ్సంధియందైతే యథా=ఎట్లన, లక్ష్మీశః=విష్ణువు, భవతః=మీయొక్క భూత్యై=సంపదకొఱకు, అస్తు=అగుగాక ఇచ్చట "అస్తు" అనుచోట "అ" కారసంధియందువిశ్రామాభావమగుట యతిభంగము.

శ్లో॥ నస్యాద్విభక్తిభేదే భాత్యేష రాజేతికుత్రచిత్।
క్వచిత్తుస్యాదన్యథా దేవాయనమశ్చంద్రమౌళయే॥ ౨౨

అవ. విభక్తిభేదముగలుగుచున్న నొక్కొక్కచోటయతిభంగదోషములేదని జెప్పుచున్నాడు స్పష్టము. ఇచ్చట "భాతి" యనుచోట విశ్రామముకలిగియున్నను దోషములేదు. "క్వచిత్తు" అనుదానిచే నొక్కొక్కచోట విభక్తిభేదము కలుగుచో యతిభాగదోషముకలుగును. అనిజెప్పియున్నాడు. ఉదా॥ "దేవాయ" అని ఇచ్చట దేవాయ యనుశబ్దమునందంతమున విశ్రామాభావముగాన యతిభంగము అర్థముస్పష్టము

శ్లో॥ చాదయోనప్రయోక్తవ్యా, విచ్ఛేదాత్పరతో యథా।
నమఃశివాయకృష్ణాయ చదానవవినాశినే॥ ౨౩

టీ॥ విచ్ఛేదాత్=యతిస్థానమునకంటె, పరతః=అనంతరమున, చాదయః="చ" మొదలగు నవ్యయములునప్రయోక్తవ్యాః=ప్రయోగింపఁదగవు. యథా=ఎట్లన, ఉదా॥ "నమ" అనునదిమొదలు స్పష్టము ఇందు "చదానవ" అనుచోట విశ్రామానంతరము "చ" కారము దోషము.

శ్లో॥ ఏకస్వరోపసర్గేణ విచ్ఛేదశ్శ్రుతిసౌఖ్యకృత్।
యథాపినాకపాణింపరిణమామిస్మరశాసనమ్॥ ౨౪

టీ॥ ఏ.........ణ-ఏకస్వర=ఒక్క అచ్చుకల, ఉపసర్గేణ=ఉపసర్గ చేత(ప్ర పర) మొదలయినవి) విచ్ఛేదః=అవసానము(యతి) శ్రుతి=చెవులకు సౌఖ్యకృత్=సుఖమునుకూర్చునది యథా=ఎట్లన ఉదా॥ "పినాక" అనునది మొదలు స్పష్టము. ఇటపరిణమామియను చోనొక్క అచ్చుగల "పరి" అనునుపసర్గచేవిచ్ఛేదము కలిగినదికావున నిర్దోషము.

శ్లో॥ ఏవంయథాయథోద్వేగస్సుధియాంనోపజాయతే।
తథాతథామధురతానిమిత్తంయతిరిష్యతే॥ ౨౫

అవ. ఇంతవరకును యతిభంగమును నిరూపించి యత్యావశ్యకతకు సామాన్యకారణమును జెప్పుచున్నాడు.

టీ॥ ఏవం=పూర్వోక్తప్రకారము యథాయథా=ఏఏప్రకారము సుధియాం=బుద్ధిమంతులకు ఉద్వేగః=క్లేశము, నోపజాయతే=కలుగదో, తథాతథా=ఆయాప్రకారము, మధురతానిమిత్తం=మాధుర్యముకొరకు, యతిః=యతి, ఇష్యతే=కోరబడుచున్నది.

శ్లో॥ అబుద్ధార్థాపిమధురామనోహరతిభారతీ।
తమోనిచయసంకాశామంజునాదేవకోకిలా॥ ౨౬

టీ॥ అబుద్ధార్థాపి అబుద్ధ=బోధపడని, అర్థాపి=అర్థముగలదైనను, మధురా=నిర్దుష్టమగు (యతిచేమధురమగు) భారతీ=కవిత్వరచనారూపమగువాక్కు తమోనిచయసంకాశా=అంధకారసమూహముతో సమానమైన (నల్లనిశరీరముగలదయినను) మంజునాదా=మనోహరమగు కంఠధ్వనిగల కోకిలేవ=కోకిలవలె మనః=మనస్సును హరతి=హరించుచున్నది.

---

" మంజునాదేవ" "పంచమాదేవ" అనిపాఠభేదములు.

తా॥ దురవగాహమగు సర్థసందర్భము కలిగియున్నను, యతి భంగదోషములేని మధురమగు పద్యరచనములగుల నానందదాయక మగునని భావము.

ఇతిశబ్దస్తబకే ఛందోభ్యాసో నామప్రథమంకుసుమమ్.

ఇగశబ్దస్తకములందలి మొగటిదగుఛందోభ్యాసకుసుమము.

శబ్దస్తబకము 1.

2 సామాన్యశబ్దకము.

శ్లో॥ సామాన్యశబ్దా, కథ్యంతే క్రమా దేకాక్షరాదయః॥

అవ — రి తవరియగు సామాన్యశబ్దకుసుమమునందు వక్తవ్య విషయము నిర్దేశింపబడుచున్నది.

టీ. (ఈకుసుమమునందు) క్రమా=వరుసగా, ఏకాక్షరాద యః=ఒక్క అక్షరము ఆదిగాగల సామాన్యశబ్దాః=సామాన్యశబ్దము లు (పద్యములు నర్థభంగము కాకుండ పూరింప నుపయోగించు శబ్దములు) కథ్యంతే=చెప్పబడుచున్నవి. ఆలోచింపగా నమరసింహాది నిఘంటుకారోక్త విశేష్యనిఘ్నాది శబ్దములే సామాన్యశబ్దము లైనను నీ గ్రంథము కావ్యరచనానుకూల మగుటవలన వర్ణ్యపదార్థ ములకు లోకోత్తర చమత్కార జనకమగువర్ణనకుపయోగించు గు ణాలంకారరసాభివ్యంజకము లగు శబ్దములును సామాన్యశబ్దముచే నిరూపింపబడుచున్నవి. ఈ ఏకాక్షరాదిశబ్దములు కేవలపాదపూరణ మునకు మాత్రమె యుపయోగింపక అభ్యాసపాటవమును బట్టి క్రమ క్రమముగ సార్థకతాతిశయతను సంపాదింప యత్నింపవలయునని ముఖ్యాభిప్రాయము.

శ్లో॥ శ్రీ భో హే హి నునిః సం ని ప్ర వి ప్రాక్ ద్రాక్ సు స ద్యథా॥ 1

అవ - ఏకాక్షర శబ్దములు జూపుచున్నాడు.

టీ॥ స్పష్టము. శ్రీశబ్దము మాత్రము దేవతావాచకములగు శబ్దములకు పూర్వమే యుండవలయును "దేవంగురుంగురుస్థానంక్షేత్రక్షేత్రాధిదేవతామ్। సిద్ధంసిద్ధాధికారాంశ్చ శ్రీపూర్వంసముదీరయేత్॥" అని చెప్పఁబడినది.

ఉదాహరణము.

శ్రీ కృష్ణ! భోః కేశవ! హే హరే ద్రాగ్జి
ష్ణ్వీడితాఙ్గే! సుమతిం ప్రయచ్ఛ!
నికామ మాసేవ్య విభాసి నుత్వా
సద్యోగినాం చేతసి సంగతో హి॥ 2

ఇట "భోః" "హే" అనునవి సంబోధనార్థములు.

టీ॥ స్పష్టము.

స్ఫుటమ్ స్ఫూర్జత్ స్ఫురత్ స్ఫారం సారం తారం వరంపరమ్ ప్రాగ్ర్యం ప్రాజ్యం ప్రియం ప్రేష్ఠం జ్యేష్ఠం శ్రేష్ఠం ముహుర్ముహుః॥ కీర్త్యం కామ్యం కమ్రం కాంతం మంజు మంక్షు మహన్మిలత్ బాఢం గాఢం దృఢం ప్రౌఢం వల్గు వల్గల్లల్లులత్॥

స్వైరం సమ్యక్ సదా శశ్వత్ సత్యం నిత్యం ధ్రువం ద్రుతమ్। ధుర్యం వర్యం పునః ప్రాయః సుష్ఠు సద్యో భృశం లసత్॥ నను నామ కిల క్రీడ చ్చంచ చ్చారు జవాత్ ఖలు

శ్రీమ త్ప్రోచ్చై శ్శనై ర్మాద్యద్ రింఖ ద్రాజ చ్చిరం పరి॥ 6

టీ॥ స్ఫుటం=స్పష్టమయిన, వికసించిన, స్ఫూర్జత్=ధ్వనిచేయుచున్న, స్ఫురత్=అదరుచున్న, ప్రకాశించుచున్న స్ఫారం=దట్టనగు ప్రాగ్ర్యం=శ్రేష్ఠమగు ప్రాజ్యం=తఱచగు కమ్రం=మనోహరమగు మంక్షు=శీఘ్రమగు ప్రౌఢం=నిపుణమయిన వల్గు=సుందరమయిన వల్గత్=నడచుచున్న (చలించుచున్న) స్వైరం=స్వతంత్రము ధుర్యం=శ్రేష్ఠమగు రింఖత్=జారుచున్న

## త్ర్యక్షరములు

శ్లో॥ ఝటితి ప్రకటం సపది ప్రసభం నిబిడం సుభగం సుచిరం ప్రవరమ్।
విహస ద్వికస ద్విచర ద్విలస ద్విమలం సకలం బహులం ప్రబలమ్॥ 7
సర్వదా సర్వథా సర్వతః శీఘ్రతః సత్వరం సంతతం
నిశ్చితం వేగతః ఉచ్చకై రఞ్జసా సత్యశః సుందరం పేశలం మం
జులం ప్రోల్లస ద్విస్ఫురత్॥ 8 ప్రోద్దామో విభ్రాజ దుత్తుఙ్గో ద్వి
స్ఫూర్జ దుత్తాల శ్శోభాఢ్యో విస్ఫారో విక్రీడత్ ।సచ్ఛాయఃసచ్ఛాభో
నిశ్శఙ్కో నిశ్శేషో లక్ష్మీవాన్ రమ్యశ్రీ ర్వర్యశ్రీః కామ్యశ్రీః॥ 9॥

టీ॥ ఝటితి=శీఘ్రముగ ప్రసభం=బలాత్కారముగ అంజసా
=శీఘ్రముగ పేశలం=కోమలము ఐన ఉత్తాలః=ఉన్నతమైన, ప్రోద్దా
మః=ప్రచండమైన (సహింపరాని) మిగిలినవిస్పష్టము (ప్రోద్దా మాదు
లకు=నపుంసకలింగరూపములును గ్రహించునది.

## చతురక్షరములు.

శ్లో॥ మనోరమం మనోహరం సమన్తత స్సమీహితమ్।
వరద్యుతిం స్ఫురత్ప్రభం మహోజ్జ్వలం జ్వలచ్ఛవి॥ 10
రయాదేవ లయాదేవ సర్వకాలం సునిశ్చితమ్।
స్ఫారశోభం పరిభాయుక్తం స్ఫురచ్ఛాయం శ్రియాన్వితం॥ 11
వరాభోగం వరశ్రీకం లసత్కాన్తి స్ఫురద్యశః।
ఘనచ్ఛాయం ఝటిత్యేవ శోభాయుక్తం వికస్వరం॥ 12॥

టీ॥వరాభోగం=మంచిపరిపూర్ణతగలది,వికస్వరం వికసించినది
మిగిలినవిస్పష్టము.

## పంచాక్షరములు.

శ్లో॥ ప్రవరశ్రీకం రుచిరచ్ఛాయం స్ఫుటలక్ష్మీకం బహులశ్రీమత్।
కలయాయుక్తం విలసద్రోచిః పరిచురజ్యోతి ర్ద్యుతిరోచిష్మ॥ 13
విలసచ్ఛవి ప్రసరత్ప్రభం పరిసరద్రసం సుషమామయమ్।
బహువైభవం రుచిభాసురం కలయాన్వితం బలవర్జితమ్॥ 14.
స్ఫురితోదయం ఖచితంశ్రియా వికటోచ్ఛ్రియం ప్రమదాలయమ్।
ఘనవిభ్రమం భువనాద్భుతం వరదీధితి ద్యుతిసున్దరమ్॥ 15

టీ॥సుషమామయమ్=ఉత్కృష్టమగుశోభతోకూడుకున్నది. మిగిలినవిస్పష్టము

షడక్షరములు.

శ్లో॥ అద్భుతవైభవ మక్షిమహోత్సవ ముజ్జ్వలభాసితభా
రితరమ్యమ్। కాంతినికేతన మిద్ధతమాకృతి చారు
తరచ్ఛవి సుందరదీధితి॥ 16 ॥మనోహరచ్ఛాయ
ముదంచితద్యుతి స్ఫురత్ప్రభాచారు ఘనశ్రియాయుతం
సముల్లసత్కాంతి విభావిభాసితం * నివేశ్యమిత్థంతు
షడక్షరంపదమ్॥ 17 ॥

టీ॥ అక్షిమహోత్సవం. అక్షి=నేత్రములకు మహోత్సవమ్=గొప్పఉత్సవము. (నయనప్రీతికరమనియర్థము) మిగిలినదిస్పష్టము.

సప్తాక్షరములు.

శ్లో. జగదఘహరణం నవఘనవరణమ్
భవభయభయదం త్రిభువనకమనమ్
మురహరచరణం త్రినయనశరణమ్
గురుజనభరణం శుభచయకరణమ్॥ 18

టీ॥ స్పష్టము.

అష్టాక్షరములు.

శ్లో॥ సముల్లసితశోభాఢ్యో రోచిర్నిచయమంజులః,
చారుచఞ్చత్కలాశాలి కాన్తకాన్తినికేతనమ్॥ 19
*వల్గువల్గద్వపుర్లక్ష్మీ ర్మహామహిమమందిరమ్
ఆభాసంభారసంశోభీ దీప్తిమండలమండితః॥20
*ప్రభాప్రాగ్భారసారశ్రీ రుద్యద్దీప్రతరద్యుతిః
మనోరమతమచ్ఛాయో విభావైభవశోభితః॥ 21

---

* 1 నియోజ్యమేవంతుషడక్షరంపదం.
* వల్గువర్ణవపుర్లక్ష్మీః
* ప్రభాప్రస్తావసారశ్రీరుద్యద్దీప్తఘనద్యుతిః.

టీ॥ వల్గు . .ల్లక్ష్మీః=వల్గు=సుందరముగా వల్గత్=బయలువెడలుచున్నవపుర్లక్ష్మీః=శరీరశోభగలవాఁడు మిగిలినవిస్పష్టము.

షోడశాద్యనేకాక్షరములు.

శ్లో॥ చమత్కారకర స్ఫారప్రభా ప్రాగ్భార భాసుర,
మనోరమతమ క్రీడ త్కాంతిమండల మండిత ॥ 22
మనోహరతర స్ఫూర్జద్దూర్జస్వల కలోజ్జ్వల
అత్యద్భుతవపు ర్లక్ష్మీ క్షోభిత క్షితిమండల ॥ 23
మనోహరతరోచ్చ్రాయ కాయచ్ఛాయచయా న్విత
ప్రీతిస్ఫీతికర ప్రేంఖత్ప్రభా సంహతిసంహత ॥ 24
విస్ఫురద్రశ్మివిస్మేర విస్మయావిష్ట విష్టప
నయనానన్ద నోద్దామ రామణీ యక మందిర ॥ 25

టీ॥ చమత్కా .రః చమత్కారకర=ఆశ్చర్యమునరించు స్ఫార=దట్టమైన ప్రభాప్రాగ్భార=కాంతిపుంజముచేత భాసురః=వెల్గొందువాఁడు మనో తః=అత్యంతమునుప్రకాశించుకాంతిసమూహముచే నలంకృతుఁడైనవాఁడు మనో జ్జ్వల =అత్యంతముసుందరముగ ప్రకాశించుసంపూర్ణమగు శక్తి తేజరిల్లువాఁడు అత్య మండలః=అత్యంతాశ్చర్యమగుశరీరశోభచే కలవి పచేయబడిన(శత్రువుల) భూమండలముకలవాఁడు ప్రీతి...హత ప్రేతిని వృద్ధిచేయునట్టియు వెలిగ్రక్కునట్టియు కాంతులయొక్క సమూహముచే నొప్పువాఁడు. విస్ఫురష్టపః=వ్యాపించెడు రశ్మిప్రకాశముచేత నాశ్చర్యపూర్ణమగులోకములు గలవాఁడు నయ . .రః=నేత్రానందదాయకమగు నందమునకు స్థానమైనవాఁడు చమత్కారఅను శ్లోకము మొదలు 4శ్లోకములనుష్టుప్‌వృత్తములు.లక్షణము-పంచమంలఘుసర్వత్రసప్తమంద్విచతుర్థయోః,షష్ఠం గురువిజానీయాత్ శేషేష్వనియమోమతః॥

శ్లో॥ అవనీతలవర్తి గృహా మమృతాంశుస్స్వదేకకులగేహా
చిత్రాకర్షమహౌషధి రధివాసః కాంతి కేతకాభ్యః॥ 26

టీ॥ సంప    గేహన్=సర్వసంపదలకునుపరిధానమగుకులగృహము వంటివాడు చిత్తా    ధి=మనస్సునుహరించుగొప్పమూలిక వంటివాడు. ఇదిఆర్యావృత్తము. లక్షణము- పాదేద్వాదశవిష మేమాత్రాశ్చాష్టాదశద్వితీయేహిపంచదశచేతుర్థేయేకధితాగాథాతథైవార్యా

శ్లో॥ పరిస్ఫురత్కాన్తిభరప్రచారకః
స్వపీడనేనాఽపి పరోపకారకః
సమీపభాజాం హృదయైకహారకః
స్వభావ సౌందర్య విశేష భూషకః ॥ 27

టీ॥ పరి    కః=ప్రకాశించుచున్నకాంతిసమూహమునువ్యాపింప జేయువాడు స్వపీ    కః స్వ=తనకు పీడనేనాపి=బాధచేతనైనను పరోపకారకః=పరులకుపకరించువాడు సమీ    రకః=ఆశ్రయించువారిహృదయములనుముఖ్యమగుహరించువాడు స్వభా. . .షకః=సహజసౌందర్యాతిశయమే భూషణముగాగలవాడు

శ్లో॥ జగత్ప్రమోదోదయదానసజ్జనః
శుభౌఘ లబ్ధ ప్రబలప్రశంసనః
నియంత్రితానేక మనస్తురంగమః
స్థిరీకృతాలోకకహృద్విహంగమః ॥ 28
ప్రమోద పాత్రీకృత సర్వ భూతలః
ప్రతిక్షణాక్షీణ గుణోర్మి శీతల
సముల్లస ద్ధీధితి పుంజ మంజులః
సమస్త ఉత్తోత్సవ కృత్స్వభావతః ॥ 29

టీ॥ స్థిరీ . గమ స్థిరము గా చేయబడినచూపరులయొక్క హృదయమను పక్షికలవాడు. మిగిలినవిస్పష్టము. పూర్వోక్తములగు పరి

* హృద్విహంగమః స్థిరముగా చేయబడిన చూపరులదృష్టియను పక్షికలవాడు.

స్ఫురత్కాన్తి అనునది మొదలుగాగల మూడుశ్లోకములయొక్కయు ప్రతిపాదాంతము నందలియక్షరముయొక్క లోపమువలనవృత్తాంతరములగును. ఉదా॥ పరిస్ఫురత్కాన్తిభరప్రచార్యకః అనుచో పాదాంతమందలి "క'వర్ణము లోపింపగా "పరిస్ఫురత్కాన్తిభరప్రచారః అనిఅగును టీకస్పష్టము ఇట్లేమూడు శ్లోకములకునెఱుంగునది "పరిస్ఫురత్"అనునది మొదలు నీమూడుశ్లోకములును వంశస్థవృత్తములు లక్షణము శ్లో॥ "జతౌతువంశస్థముదీరితంజరౌ"

శ్లో॥ జగత్త్రయైకాన్త మనోజ్ఞతా భూ
రనన్య సాధారణకాన్తి కాన్తః
అవ్యాజ మాధుర్య సుధా నిధానమ్
మనోవిహఙ్గా నయ్యనైక పాశః॥30

శ్లో॥ నిరవద్య సముద్య దుజ్జ్వల స్వగుణ శ్రే
ణి మనోహరాకృతిః। త్రిజగజ్జన చిత్త చిత్ర
కృ న్నయనానంద సితాభ్ర వర్తికా॥ 31
అవనీతల వర్తి లోచనాఽమృతవర్తిః
ప్రమదైక మందిరమ్। ఘనవిస్మయచిత్రశాలికా
హృదయాంభోరుహ భానుమండలః॥ 32
హృద్యతరద్యుతివారిపయోధి ర్లోకవిలోకన
శీత మయూఖః! చారుతమాపఘనౌఘనివేశో
భావలయస్థిత విస్మయ హేతుః॥ 33

టీ॥ నిరవద్య=అనింద్యమగు, సితాభ్రవర్తికా=కర్పూరవికారమగువత్తి ఇందు "జగత్రియ" అనునది ఉపేంద్రవజ్రావృత్తము లక్షణము "ఉపేందవజ్రాజతజాస్తతోగౌ" "నిరవద్య" అనునది మొదలు రెండును సుందరీవృత్తములు లక్షణము. శ్లో॥ అయుజో

ర్యదిసౌజగౌయుజ్ఞోస్సభ రాగ్గౌయదిసుందరీతదా" హృద్యతరఅనునది దోధకవృత్తము లక్షణము "దోధకమిచ్ఛతిభత్రితయాద్గౌ"

శ్లో॥ ముఖ్యస్థానీ సమ్పదాం సమ్పదానామ్
లీలాశాలా భావితా భావితాన్యైః
పుంసాం నేత్రశ్రేత్రపీయూషవృష్టి
ర్విశ్వోద్దామాశ్చర్య హర్యక్షశైలః॥ 34
ఉద్యదుజ్జ్వలగుణౌఘ మేదురో
రామణీయక విలాస మందిరమ్
సున్దరావయవ సన్నివేశనమ్
కాంతకాంతి భరభాసురాకృతిః॥ 35

"ముఖ్యస్థానీ" అనునదిశాలినీవృత్తము లక్షణము శ్లో॥ "మాత్తౌగౌ చేచ్ఛాలినీవేదలోకైః" "ఉద్యదుజ్జ్వల" అనునదిరథోద్ధతావృత్తము లక్షణము "రాన్నరైర్లగరథోద్ధతా"

శ్లో॥ గుణమణి పరికరైకమహోదధిః
సకల లోక విలోచన చంద్రమాః
విలస దుజ్జ్వలకాంతి నికేతనమ్
సహృద యౌఘ చమత్కృతి కారణమ్॥36
లసదజ్గరుచిప్రచయేన యుతో
నయనౌఘమధువ్రతఫుల్లవనమ్
హృదయాబ్జ విజృంభణ తీక్ష్ణకరో
ఘనవిస్మయ సంపద వాసగృహమ్॥37

టీ॥ నికేతనమ్=గృహము సహృదయౌఘచమత్కృతికారణమ్= సరసులైన వారియొక్క చమత్కారమునకు కారణమయినవాడు=ఫుల్ల వికసించిన-హృదయాబ్జ-కరః=హృదయమనుపద్మమువికసించుటకు సూర్యునివంటివాడు "గుణమణి" అనునదిద్రుతవిలంబితవృత్తములక్షణము

శ్లో॥ "ద్రుతవిలంబితమాహనభౌభరౌ" "లసదంగ" అనుపదితోటక వృత్తము లక్షణము "వదతోటకమబ్ధిసకారయుతమ్"

శ్లో॥ తటిత్పుంజమంజుప్రసర్పత్ప్రతీక
ప్రభాపూరదూరావధూతాంధకారః
మనోమీనహార్ద ప్రకర్షైకవర్షమ్
దృగంభోగుహానన్దసందోహహేతుః॥ 38

టీ॥ తటిత్పుంజ.... ధకారః=తటిత్పుంజ మెఱుపులగుమిచేత మంజు=సుందరమైనట్టియు ప్రసర్పత్=వ్యాపించుచున్నట్టియు ప్రతీక=శరీరావయవములయొక్క ప్రభాపూర=కాంతిపటలముచేత దూరావధూత=దూరముగాతోలఁగగొట్టబడిన అంధకారః=చీకటికలవాడు ప్రకర్ష=అతిశయము "తటిత్పుంజ" అనునదిభుజంగప్రయాతవృత్తము లక్షణము శ్లో॥ "భుజంగప్రయాతంచతుర్భిర్యకారైః"

శ్లో॥ అఖిలజగదవేక్ష్యమాణలక్ష్మీః
స్వగుణవిరాజిభరంగకైః ప్రశస్యః
వసతి రతివలక్షహంసపక్ష
ప్రకర విజిత్వర కీర్తి కౌముదీనామ్॥ 39

టీ॥ వలక్ష=తెల్లనైన "వలక్షోధవలోఽర్జునః" అనిఅమరము. ఇదిపుష్పితాగ్రావృత్తము, లక్షణము శ్లో॥ అయుజినయుగరేఫతోయకారో యుజిచనజౌజరగాశ్చపుష్పితాగ్రా"

శ్లో॥ నిశ్శేషలోక పరితోషకర స్వరూప
శోభాన్వితావయవ సున్దర సన్నివేశః
దూరం నిరస్తఖలదుర్వచ నావకాశో
వ్యాజృంభమాణ గుణసంగ్రహణ ప్రవీణః॥ 40
ప్రవ్యక్త తత్తదఖిలావయవా నవద్యః

ప్రోద్యన్నిజోజ్జ్వల గుణప్రకరాభిరామః
ఆనన్దిభి స్సహృదయై రభినన్ద్యమానః
స్వపరికిరియాభి రభితశ్ఛవి రాజమానః॥ 41

టీ॥ వ్యాజృంభమాణ=వృద్ధిబొందుచున్న ఆనందిభిః=సంతో షించెడు "నిశ్శేష" యనునదిమొదలు రెండుశ్లోకములును వసంతతిల కవృత్తములు లక్షణము "జ్ఞేయం వసంతతిలకం తభజాజగౌగః"

శ్లో॥ కుతుకతరలచిత్తై స్సజ్జనై స్తూయమాన
స్త్రిభువనజన నేత్రక్షేత్ర పీయూషవృష్టిః
*అసదృశ సముదంచ ద్భూరిప సంపన్నిధానం
సకలమలవిముక్త స్సాధువాదేన యుక్తః॥ 42
ముఖరఖరఖలోక్తి ధ్వాంతవిధ్వంసనేందు
ర్విలసదమలకాయ వ్యాయతానంతకాంతిః
అననుగుణమణిశ్రీ శ్రేణివిశ్రామధామః
క్షపిత సకలదోష స్సర్వసంతోషహేతుః॥ 43

టీ॥ త్రిభు .. ష్టిః=ముల్లోకములయందలిజనులనేత్రము లనెడు పంటభూములకు=నమృతవర్షస్వరూపుడు ముఖ .. దుః=ధ్వనించు చున్నవియు తీవ్రమైనవియునగుదుష్టవాక్యములనెడు-చీకట్లనునశింపఁ జేయుటకుఁజందురుడైనవాడు అన .. ..ధామ అధికమైనసుగుణములనె డుమణికాంతులయొక్క-సమూహమునకునివాసగృహమైనవాడు క్షపి త=నశింపజేయబడినసర్వదోషములుకలవాడు ఈరెండునుమాలినీవృ త్తములు లక్షణము. "ననమయ యయుతేయంమాలినీభోగిలోకైః"

శ్లో॥ సముద్య త్ప్రీత్యంగ ప్రసృమర మనోజ్ఞ ద్యుతిభరో
మనోమీనాకృష్టి ప్రబలబడిశం కామమృగయోః 44

---

* పరితికల.

ఘనాశ్చర్యస్థానం జగతికుతు కోత్తానితదృశామ్।
నరాణామానం దామృతలహరి దుగ్ధాంబుధిరయమ్॥ 45

టీ॥ బడిశం=గాలము. కామమృగయోః=మదనుఁడను వేటకాని యొక్క కుతు....శామ్=సంతోషముచే నెత్తఁబడిన నేత్రములుకల, ఇది శిఖరిణీవృత్తము. లక్షణము. "రసైరుద్రైశ్ఛిన్నాయ మనశభలాగశ్శిఖరిణీ."

శ్లో॥ ఉచ్చైశ్చేతో హరిణ హరణాఖర్వ గంధర్వగీతం
తత్తన్నేత్రావళి మధులిహా మ్మాకరంద ప్రవాహః।
సర్వాశ్చర్యప్రద సముదయ ద్రూపసంప న్నిధానం,
చంచద్రోచిః ప్రచయసిచయచ్ఛన్నసంపన్న గాత్రః॥ 45
సకలజనతాచిత్తాశ్చర్యప్రదప్రకటోల్లస
న్మధురిమపరీపాకోద్రేక స్ఫురద్ద్యుతి సుందరః।
నయననళినానందోల్లాసగ్రహాధిపమండలో,
మిలదవయవ శ్రీరోచిష్ణుర్నిజాన్వయ భూషణమ్॥ 46

టీ॥ ఉచ్చైశ్చే. .గీతం=ఉన్నతమగు మనస్సనెడు లేడి యొక్క హరణమునకొఱకైన మహోత్కృష్టమగు గంధర్వులుపాడెడు పాట వంటివాఁడు(మనోహరుఁడని భావము)మాకరందప్రవాహః=తేనెకాలు వచంచ. ..గాత్రః=ప్రకాశించుచున్న కాంతి సమూహమనెడు వస్త్రము చేతఁగప్పఁబడిన సంపూర్ణదేహము గలవాఁడు. సకల దరః=సమస్తమైన జనసమూహములయొక్క మనస్సులకాశ్చర్యకర మయినట్టియు స్పష్టముగా ప్రకాశించెడు సౌందర్యాతిశయముయొక్క గొప్పతనము చేతవెలుగొందు తేజముచేసుందరమైనవాఁడు.నయన డలం=నేత్రపద్మములకానందమనెడునుల్లాసమునకుసూర్యమండలమైనవాఁడు. "ఉచ్చైశ్చేతో" అననది మందాక్రాంతవృత్తము.

"సకలజనతా" అనునదిహారిణీవృత్తము లక్షణము. "ననమరసలాగః షడ్వేదైర్హరిణీమతా."

శ్లో॥ లసద్ఘన రసచ్ఛటా నయనమీనయోర్జన్మినా
ముదం చ దతిసుందరప్రసృమరప్రభాభాసురం।
అమందగుణమందిరమ్ సుభగతాలతామందిరం
సమస్తజనవిస్మయ ప్రద సముల్లసత్స్వాకృతి॥ 47

టీ॥ ఘనరసచ్ఛటా=నీటిసమూహము. సుభగతాలతామందిరః సౌందర్యమనెడులతకునివాసమైనవాఁడు ఇదిపృథ్వీవృత్తము. లక్షణము "జసౌజసజరావసుగ్రహ యతిశ్చపృథ్వీగురుః"

శ్లో॥ అవయవసన్నివేశజిత సర్వమనోజ్ఞచయో।
ఘనవసుధాజనేక్షణ సుధారస సేచనకమ్।
సహృదయ మానసాంబుజ విజృంభణ తీక్ష్ణకరో
ద్యుతిభర భాసితాకృతితయాతిచమత్కృతికృత్॥ 48

టీ॥ మనోజ్ఞచయ=మనోహరమైన వస్తుసమూహము. ఇదినర్దటకవృత్తము లక్షణము. "యదిభవతోనజౌభజజలాగురునర్దటకం"

శ్లో॥ సర్వావద్యనివారకః కృతపరీరంభః సమస్తైర్గుణై
రానందైక నిదాన మాలవపతి స్తూన్మవాసిరాశిస్తుతః;
ఉన్మీలన్నిజకాంతి కేతకనమాకృష్టాళిపుష్పంధయో
విద్వన్మానస రాజహంస విసరావాసాయ సౌధాంసగః॥ 49
సాంద్రానన్ద సుధాసముద్రలహరీ సామ్రాజ్య మగ్నాత్మభి
స్సర్వై స్సర్వకలా కలాపకుశలై స్సాకాంక్ష ముద్వీక్షితః
ఉద్యద్ధృద్యతరోరుకాంతి పటలీవిన్యాసరమ్యాకృతిః॥
సాధారణ్యపదవ్యతీతసహజోన్మీలత్తను శ్రీభరః॥ 50.

టీ॥ సర్వావద్యనివారకః=సమస్తములైన దోషములను నశింపఁజేయువాఁడు ఆనం ...ః=ఆనందమునకు స్థానమైన మాలవదేశాధి

శుని రాజ్యమున వసియించెడుజనులచేత స్తోత్రముచేయఁబడువాఁడు విద్వాన్సాయ=విద్వాంసుల మనములనెడు రాయంచల పిండు యొక్క నివాసముకొఱకైనఅమృతవికారమగుకొలనైనవాఁడు. సాకాంక్షం=ఆశతో కూడుకొన్నట్టుగా, ఈ రెండును శార్దూలవిక్రీడితవృత్తములు; లక్షణము. "సూర్యాశ్వైర్యదిమస్సజౌసతతగాశ్శార్దూలవిక్రీడితమ్."

శ్లో॥ అంగప్రత్యంగ రంగత్ప్రచురతరమహఃకాంతి భారాభిరామో,
నిర్వ్యాజభ్రాజమానా నణిమనిజగుణగ్రామ విశ్రామధామ।
లోకైరాలోక్యమాన ప్రమదజలపరిష్వక్త నేత్రారవిందై
రానందస్యైక సౌధంసకలవసుమతీ మండలీ సారభూతః॥ 51.

టీ॥ అంగ=హస్తపాదాదులు ప్రత్యంగ=అంగుష్ఠాదు ౦ అనణిమ=అధికమైన, పరిష్వక్త=తడుపఁబడిన, ఇది స్రగ్ధరావృత్తము.

శ్లో॥ ఏవం సాధారణైశ్శబ్దై రాచిత్యేన నివేశితై
దత్తైశ్ఛందస్సు సర్వేషు కర్తవ్యం పదయోజనమ్ ॥52॥

తా॥ ఈప్రకార మాయా రసానుగుణముగా నుపయోగింపఁబడినట్టి ఓజః ప్రసాదమాధుర్యాది గుణవిశిష్టములగు శబ్దములచేత నన్ని వృత్తములయందును సమాసములను బుద్ధిమంతు లూహించుకొనవలెను. అనగా శృంగారశాంతకరుణారసంబులయందు "ఆనందానందనిష్యంద" ఇత్యాదిప్రసాదమాధుర్యయుత శబ్దములను, వీరరౌద్రభయానక భీభత్సాదులయందు "స్ఫురత్, స్ఫూర్జ" దిత్యాద్యోజోగుణయుత శబ్దములను ప్రయోగింపవలెనని భావము.

-:సంస్కృతప్రాకృతములయందు సమానరూపములగు శబ్దములు:-

శ్లో॥ అథోచ్యంతే మయా కేఽపి సంస్కృతే ప్రాకృతే సమాః।
అన్యత్ర వితతా శ్శబ్దా బాలానాం బుద్ధిహేతవే ॥53॥

తా॥ సాధారణశబ్దనిరూపణానంతరము బాలురకు తెలివికొఱకు ఇతరమైననాటకాదులయందు విస్తరింపఁజేయఁబడినట్టి సం

సంస్కృతప్రాకృతములయందు సమానరూపముగల శబ్దములు నాచేఁ జెప్పఁబడుచున్నవి.

శ్లో॥ హారా హార విహార సారస రసాః సంభోగ రా(రో)గా సురాః।
సంహారామర వారవారణగణా ష్టంకార తారాకరాః।
లోలోల్లోల విలోల వాయస హరా హంకార హీరాంకురాః।
నీహారోరగ రాగ తాల తరళా గోవింద కందోదరాః ॥54॥
తరుణ తరణి దాసా మోహా సందోహ భాసాః।
ఖురఖురతరు ఘాసాః కాసరా రంభహాసాః।
కరకరికిరికీరాః కోలకల్లోలధీరాః।
మల మలయ కరీరా వామదేవాసివీరాః ॥55॥
నర నరక కరంకా దండచండాల రంకాః
దరసరల కలంకాః కంబలాకార పంకాః।
ఖల బహులకురంగాః దేహసందేహ సంగాః
పరకురరతరంగా శ్చారసంచార భంగాః ॥56॥
అరి హరి పరిణాహాః కంరకుం రాహిదాహాః।
పరిసర ఝురహాహా మంజుమంజీర వాహాః।
అచలకులకుమారాః కుంభకుంభీరమారాః।
విరల కబల జారాః సుందరోదార హారాః ॥57॥
జంబీర కేసరి వరాహ సురారి కాలాః
కాకోల కుంతల చమూరు విరామ బాలాః।
ఆలోల బాహు రణ సంగర చోల తాలాః।
సంసార కేళి సమీరణ టంకశాలాః ॥58॥
ఆసార చామర తురంగ కుళీర శూరాః కంకాళ కందల కరాళ విలాస పూరాః। హేరంబ కంబు విధు సింధు బుధాంధ బంధాః కిందేందు మందర సమీర సమూహ గంధాః ॥59॥

భీమాంక సంకర కిరీట తమాల కుంజా
హిండీర పిండ వరసంచర కోణ కాణాః।
సంరంభ సోమపరిరంభ వికార బాణాః
హింతాల తోమర మహీరుహ బింబపుంజాః ॥60॥
వసంతాஉవాస వేశంత వాస వాసవ వాసరాః।
కాసార సారస రసాః కిరణా உరుణవారణాః ॥61॥

టీ॥ 54. ఉల్లోలః=తరంగము, వాయసః=కాకి, హీరః=వజ్రము; కందః=దుంప; 55. తరణిః=సూర్యుఁడు, కిరిః=పంది· కరీరః=వెదురు మొలక; అసిః=ఖడ్గము; 56. కరంకః=అస్థిపంజరము; రంకః=లోభి; కురరః=పక్షివిశేషము; 57. పరిణాహః=వైశాల్యము; కుంతః=మందము; ఝురః=ప్రవాహము; హాహాః=దేవలోకగాయకుఁడు; వాహః=అశ్వము; మారః=యముఁడు, కబలః=అన్నము; జారః=ఉపపతి; ఉదారః=దాత. 58. కాకోలః=బొంతకాకి; చమూరుః=జింకలోనిభేదము; కేరళః=దేశభేదము; టంకః=రాతియులి. 59. కుళీరః=పీత; కంకాళః=అస్థిపంజరము; కందలః=మొలక; కంబు=శంఖము. 60. సంకరః=భిన్నవస్తుసమ్మేళనము, హిండీరః=నురుగు, కాణః=ఒంటికంటివాఁడు; సంరంభః=తొట్రిలుట, పరిరంభః=ఆలింగనము, హింతాలః=గిరుకతాడిచెట్టు. 61. వేశంతః=చిన్నసరస్సు, అరుణః=అనూరుఁడు—

## స్త్రీలింగశబ్దములు.

శ్లో॥ హేలా ఖేలా కలా మాలా రసాలా కాహలా చలా।
కీలా లీలా బలా బాలా లోలా దోలా లసా మసీ ॥62॥
ధరణీ ధారణా వేణీ రోహిణీ రమణీ మణీ।
వీణా వాణీ రసా గోణీ లీఢా గంగా తరంగిణీ ॥63॥
కదళీ లహరీ నారీ రామా భేరీ వసుంధరా।
కాళీ కరాళీ చాముండా రంభా రంభా తులా మహీ ॥64॥

టీ. 62. రసాలా=పక్వాన్నవిశేషము; కాహళా=నఫిరి; అచలా=భూమి; కీలా=అగ్నిజ్వాల; మసీ=కాటుక. 63. ధారణా=అష్టాంగయోగములలో నొకటి; గోణీ=ధాన్యపుసంచి;రోహిణీ=నక్షత్రము; రసా=భూమి; రిఘా=అవమానము. 64. కరాళీ=దేవతావిశేషము.

నంపుసకశబ్దములు.

శ్లో॥ జల ఫల పల మూలమ్ వారి కీలాల తూలమ్।
వన పలల దుకూలం లింగ గంభీరకూలమ్।
నలిల కమల చీరం తుచ్ఛ రాజీవ నీరమ్।
హాల రజత కుటీరం దారు నాలం పటీరమ్ ॥65॥
కారణం రోహణమ్ చేలం కుహ రాంబర మందిరమ్।
కుట్మలం మండలం తామరసం కుండల మంగదమ్ ॥66॥
పురార విందలోహాంగ తటాకం కరణంకులమ్।
తోరణం మరణం తుంగ మానసా గార భాసురమ్ ॥67॥

టీ. 65. పలలం=మాంసము, కీలాలమ్=జలము; చీరమ్=నారబట్ట; హాలం=నాగలి: నాళమ్=తామరతూడు; పటీరం=చందనము; 66. రోహణం=మెట్టు; కుహరం=బిలము; అంగదం=బాహుపురి. 67. కరణమ్=సాధనము; తోరణం=పురబహిర్ద్వారము.

క్రియావాచకములు.

శ్లో॥ భణ గచ్ఛ దేహి సంహర కురు చోదయ మార యావగచ్ఛేహి
అవలోక యావచింతయ ఖాదేతి ధాతుజం విద్ధి॥ 68

టీ॥ ఏహి=రమ్ము ఖాద=భక్షింపుము. అన్నియుమధ్యమపురుషక్రియాపదములు.

## నిరోష్ఠ్యపుంలింగశబ్దములు.

శ్లో॥ సీహార హార హరిణాంక హరాట్టహాస కైలాస కాస రద నారద సింహాసంఘాః। శేషాహి హంస ఘనసార హరిందిరా నాగహిండీర నిర్ఝర శరద్ఘన చంద్రకాంతాః॥ 69 శృంగార సాగర తటాక జడాగయాగ హర్యక్ష తక్షక నఖక్షత దీక్షితాక్షాః। నారాచ కాచ కచ చక చంచరీక చాణక్య చారణ గణ క్షణ శాణశాణాః॥ 70 సంసార సారస రసారిరసాలసాలకంకాలకాల కలి శైలఖలాలకార్కాః। కింజల్క కల్క కరశంకరకీర హీరలంకేశ కేశ కర కేసర దేశలేశాః॥ 71 ఆనంద నందనధనంజయ ఖంజరీటాః కీటాగ్ని కంటక కటాహ కటాక్ష యక్షాః। దక్షాజ్ఞ యజ్ఞ జనకాంజలి యత్న యంత్రా రత్నాకరాంశుక ధరాధర ధీర సీరాః॥ 72

టీ॥ 69 కాసః=దగ్గు హిండీరః=నురుగు 70 జడః=మందుడు శాణః=సాన 71 ఖంజరీటః=కాటుకపిట్ట. సీరః=నాగలి

## నిరోష్ఠ్యస్త్రీలింగశబ్దములు

శ్లో॥ గంగా గీతా సతీ సీతా సిద్ధి స్సంధ్యా గయా గదా
ఆశీః కాశీ నిశా నాసా కాంతి శ్శాంతి ర్దయా రసా।
ఆర్ద్రా నిద్రా హరిద్రా దృగ్ద్రాక్షా లాక్షా ధృతిః కృతిః
ఛాయా జాయా కథా కాంతా ధాత్రీ రాత్రీ రతి ర్గతిః॥ 71
కంధరా ధారణా దారా తారా కారా జరా ధరా
ఆజీరా జీరజన్యర్చిః కీర్తిః కన్యా తటీ నటీ॥ 74
నారీ సారీ దరీ దాసీ ఘటికా ఖటికా జటా
కక్షా రక్షా శిఖా సంఖ్యా కాలిందీ కలికా కలా॥ 75

టీ॥ 73. సతీ=పతివ్రతా, 74 కంధరా=మెడ, కారా=బందన

గృహము, ఆజీ=యుద్ధభూమి, అర్చిః=కాంతి, తటీ=ఒడ్డు 76 సారీ=పాచిక, దరీ=గుహ, ఖటికా=వ్రాతకణిక కరికా=మొగ్గ

నిరోష్ఠ్యనపుంసకశబ్దములు

శ్లో॥ చరణ చరణచక్రక్షేత్రనక్షత్రతక్రం
రజతశతశరీరంక్షీరనీరాక్షితీరం
ధనకనకనిధానంధ్యానసంస్థానదాత్రం
నలినసగరగాత్రం ఛత్రనేత్రాస్థిదాత్రం॥ 77
ఆలింగన స్నాన శిర శ్చరిత్ర గంజలస్థలస్థానకలత్రచిత్రం
కీలాలజాలాలకనాలదైన్యం లింగాంగణారణ్యహిరణ్యసైన్యం॥ 78
అంజనాజినయానాసృక్కాంచనాననకాననమ్
హాటకంనాటకంనాట్యంతైలంచేలంరసాతలమ్॥ 79
అదనంసదనంజ్ఞానంనిదానం దధిచందనమ్
అక్షరంలక్షణంలక్ష్యం శస్త్రంశాస్త్రం దలంహలమ్॥ 80

టీ॥77 తక్రం=మజ్జిగ; దాత్రం=గుద్దలి 78 అలకం=ముంగురులు నాలం=తామరతూడు; అంగణం=ముంగిలివాకిం 79 అజినం=జింక; తోలు; అసృక్=రక్తము; 80 అదనం=తినుట; దలమ్=ఆకు

నిరోష్ఠ్యక్రియాపదములు

శ్లో॥ ఆశాస్తేఽస్తి చకాస్తి నందతి సృజత్యాఽఽశంసతి క్రీడతి
ధ్యాయ త్యర్చతి యాచతేఽత్తి విహర త్యారాధ్యతి త్రస్యతి
శేతే గచ్ఛతి యచ్ఛ తీచ్ఛతి నయ త్యాయాతి హంతీ హతేఽ
శ్నాతి స్నాతి దదాతి యాతి జయ తీ త్యాద్యాః క్రియా
శ్చింతయేత్॥ 81

ఇదిసామాన్యశబ్దకమను
ద్వితీయకుసుమము
శ్రీ. శ్రీ. శ్రీ.

శబ్దస్తబకము 1

3 వర్ణ్యస్థితికుసుమము.

శ్లో॥ అథ వర్ణ్యాని వర్ణ్యంతే తాని యాని కవీశ్వరైః।
మహాకావ్య ప్రభృతిషు ప్రబంధేషు బబంధిరే॥1

తా॥ సామాన్యశబ్దనిరూపణానంతరము కవివరులచే నేవస్తువులు మహాకావ్యాదులయందు వర్ణింపఁబడినవో అట్టివర్ణనీయవస్తువులను వానిలక్షణములును వర్ణింపఁబడుచున్నవి. మహాకావ్యములనగా "దండిప్రభృతులచేవివరింపఁబడిన "ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశో వాపి తన్ముఖమ్" ఇత్యాది లక్షణలక్షితంబులగు రామాయణ రఘువంశనైషధాదులని యెఱుంగునది. ప్రభృతిశబ్దముచే నితిహాస పురాణ నాటకాదులును వివక్షితములు.

వర్ణనీయవస్తునామములు.

శ్లో॥ రాజా రాజవధూః పురోహిత కుమా రామాత్య సేనాధిపాః
దేశ గ్రామ పురీ సరో బ్ధి సరి దుద్యానా ద్యరణ్యా శ్రమాః।
మన్త్రో దూత రణ ప్రయాణ మృగయా శ్వేభ ర్త్వి నేందూదయాః। వివాహో విరహ స్వయంవర సురాపుష్పాంబుఖేలారతమ్॥2

అవ॥ కావ్యములు రసాత్మకము లగుటవలన నట్టివానినిరచియింపఁదలచినచో రసాశ్రయములగు నాయికానాయకాదులును రసోద్దీపకములగుచంద్రాద్రి నదీ నగర సముద్ర మలయమారుతాదులు నాయారసకార్యములును వర్ణింపఁబడుట మిక్కిలియావశ్యకము గావున నిపుడు రసాశ్రయ రసోద్దీపకము లగు వస్తువులను సలక్షణముగా వివరింపఁబోవుచు నాదినిఁ దన్నామములఁ జెప్పుచున్నాఁడు.

తా॥ రాజు; రాజభార్య, పురోహితుఁడు, రాజకుమారుఁడు; మంత్రి; సేనాని; దేశము; గ్రామము; పట్టణము, సరస్సు; సముద్రము; నది; ఉద్యానము; పర్వతము; అరణ్యము; మునివాటిక; కార్యా

లోచనము; దూత, యుద్ధము; ప్రయాణము; వేఁట; గుఱ్ఱములు; ఏనుఁగులు; వసంతాదులు, సూర్యచంద్రోదయములు (అస్తమయములకు నైతముపలక్షణము) పెండ్లి, విరహము( అభిలాషేర్ష్యాప్రణయశాపహేతుకము) స్వయంవరము, సురాపానము, పుష్పాపచయము; జలక్రీడ; సురతము; ఇవిఆయారసములకుచితముగా వర్ణింపఁదగినవి. అనఁగా-రఘ్వజదిలీపదశరథరామునలాదుల శృంగారవీరకరుణారసాశ్రయులుగను, యుధిష్ఠిరాదుల శాంతకరుణారసాశ్రయులుగను, రావణ దుర్యోధన కంసాదుల వీరాద్భుతభయానకభీభత్సరౌద్రరసాశ్రయులుగను, సీతా ద్రౌపదీ ప్రభృతిరాజపత్నుల శృంగార కరుణారసాశ్రయులుగను, వశిష్ఠధౌమ్యాదిపురోహితులకరుణాద్భుతశాంతరసాశ్రయులుగను, ప్రదేశాదులనాయాప్రక్రాంతరసోద్దీపకములుగను వివాహస్వయంవరముల శృంగారవీరాద్భుతరసోద్దీపకములుగను, రతివిరహముల శృంగార రసాశ్రయములుగను, వర్ణించుచు రసోద్దీపకములగునట్టి వస్తువులనింకను యథోచితముగ వర్ణింపవచ్చునని యూహింపవలెను.

—రాజవర్ణన లక్షణము—

నృపేకీర్తిః ప్రతాపాజ్ఞా దుష్టశాస్తివివేకితాః।
ధర్మప్రయాణ సంగ్రామ శస్త్రాభ్యాసనయక్షమాః॥ 3
ప్రజారాగోఽరిశైలాదివాసోఽరిపురశూన్యతా,
ఔదార్యధైర్యగాంభీర్య శౌర్యైశ్వర్యోద్యమాదయః॥ 4

తా॥ ధరాధిపునియందు కీర్తి, కోశదండజమగు తేజము, శాసనము. దుష్టశిక్షణము, యుక్తాయుక్తపరిజ్ఞాతృత్వము; ధర్మము; ప్రయాణము, యుద్ధము, ధనుర్విద్యాభ్యాసము; నీతి, ఓరిమి, ప్రజలయనురాగము; శత్రుదుర్గముల వసించుట; (లేక) శత్రువులు పర్వతములు నరణ్యములు మొదలగువానియందు దాఁగివసించుట. శత్రుపట్టణములు

ధ్వంసమగుటచేఁ జనశూన్యములగుట, దాతృత్వము; ధైర్యము; దురవగాహమగు హృదయము గలుగుట, శూరత్వము; ఐశ్వర్యము; ప్రియత్నము; ఇత్యాదులు వర్ణింపఁదగినవి—

—. రాజపత్నీవర్ణన లక్షణము :—

దేవ్యాంసౌభాగ్య*లావణ్య శీల శృంగారమన్మథాః।
త్రపాచాతుర్య దాక్షిణ్య ప్రేమ *మానవ్రతాదయః॥ 5

" రాజపత్నియందు సౌందర్యము, నైగనిగ్యము;* సత్త్వభావము, వేషరచన, మన్మథావిర్భావము, లజ్జ, నేర్పరితనము; సర్వసమత్వముగా నుపకారముచేయుబుద్ధి. ప్రేమ, గర్వవిశేషము(అనగా గుట్టు) నియమాదులు.

"వేణీధమ్మిల్ల సీమన్తఫాల శ్రవణనాసికమ్।
కపోలాధర నేత్రభ్రూకటాక్షరద భాషణమ్॥ 6
కంఠ బాహు కరోరోజ నాభిమధ్య వళిత్రయమ్।
రోమాళి శ్రోణ్యూరు జంఘపాదయుగ్మనఖ క్రమాత్॥ 7

జడ; కొప్పు, పాపిడి, నుదురు, చెవులు, నాసిక, చెక్కిళ్ళు, అధరోష్ఠము, నేత్రములు, కనుబొమలు, క్రీగంటిచూపులు, దంతములు, పలుకులు, కంఠము; బాహువులు, హస్తములు, కుచములు, నాభి, నడుము; వళిత్రయము, నూగారు, పిరుదు, తొడలు, పిక్కలు; పాదయుగ్మము, గోళ్ళు, నడకలు, ఇవివర్ణింపఁదగినవి.

—. పురోహిత వర్ణనము :—

పురోహితో హితో వేదస్మృతిజ్ఞ స్సత్య వాక్శుచిః।
బ్రహ్మణ్యో విమలాచారః ప్రతికర్తాఽఽపదాంఋజుః॥ 8

---

*ముక్తాఫలేషుఛాయాయాస్తరళత్వమివాంతరా ।
ప్రతిభాతి యదంగేషు తల్లావణ్యమితీరితం*
*దంపత్యోర్భావ ఏకత్రసంశోరపృను రక్తయో ।
స్వాభీష్టాశ్లేషవీక్షాది నిరోధీమానఉచ్యతే॥*

తా॥ పురోహితుఁడిష్టుఁడు; శ్రుతిస్మృతుల నెరింగినవాఁడు; సత్యవాక్యములు గలవాఁడు, పరిశుద్ధుఁడు, బ్రాహ్మణహితుఁడు; సదాచారసంపన్నుఁడు, ఆపదలమఱల్చువాఁడు, సరళస్వభావుఁడు (నై) వర్ణింపఁదగినవాడు.

—. కుమార వర్ణనము .—

శ్లో॥ కుమారే శస్త్ర శాస్త్ర శ్రీకలా బల గుణోచ్ఛ్రయా।
వా(తా) హ్యాల ఖురలి రాజభక్తిస్సు భగ(తా)తోదయ ॥ ౨

తా॥ కుమారునియందు శస్త్రములు, రాజనీత్యాది శాస్త్రములు, దేహకాంతి, (లేకసంపద) విద్యలు, దేహబలము, సుగుణములు వీనియభివృద్ధి, అశ్వాద్యారోహణ విద్యలు, ధనుర్విద్యాభ్యాసము, రాజభక్తి, చక్కఁదనము, దిన దినాభివృద్ధిఇవి వర్ణింపఁదగినవి.

—అమాత్య వర్ణనము —

మంత్రీభక్త శ్శుచి శ్శూరో౽నుద్ధతో బుద్ధిమాన్ క్షమీ
ఆన్వీక్షక్యాదికుశలోపరిచ్ఛేదీ స్వదేశజ ॥ ౧౯

తా॥ అమాత్యుఁడు, రాజభక్తుఁడు, పరిశుద్ధుఁడు, శూరుఁడు, వినయవంతుఁడు, బుద్ధిశాలి, ఓరిమిగలవాఁడు, తర్కము, దండనీతి మొదలగు శాస్త్రములయందు కుశలుఁడు, కార్యాకార్యముల సమయానుకూలముగ నిర్ణయించువాఁడు, స్వదేశమునఁ బుట్టినవాఁడు,(నై) వర్ణింపఁదగు.)

—సేనాపతి వర్ణనము—

సేనాపతి ర్జితాయాస స్స్వామిభక్తస్సు ధీరభీ।
అభ్యాసీ వాహనేశస్త్రే శాస్త్రే చవిజయీరణే॥ ౧౧

సేనానాయకుఁడు, ఆయాసమును సహించువాఁడు, ప్రభుభక్తుఁడు; బుద్ధిమంతుఁడు; భయరహితుఁడు అశ్వారోహణ శస్త్రనీతి

శాస్త్రాదుల నభ్యసించినవాఁడు; యుద్ధమున నెల్లపుడుఁ జయముఁ గొను వాఁడు నై వర్ణింపఁదగును.

—దేశవర్ణనము—

దేశే రత్న ఖని ద్రవ్యపణ్య ధాన్యా కరోద్భవాః।
దుర్గగ్రామ జనాధిక్య ౕ నదీమాతృకతాదయః॥ 12

దేశమున, రత్నములు, గనులు, ధనము; విక్రయవస్తువులు, ధాన్యము, నదులు, ఇవియుద్భవించుటయు? కోటలు, గ్రామ ము; జనవిస్తారము; నదీజలములచే ఫలించు భూములుగలుగుట మొద లగునవియు వర్ణనీయములు (ఆదిశబ్దము ధనిశ్రోత్రియ వైద్యుల కు పలక్షకము.) శ్లో॥ ధనినః శ్రోత్రియో రాజా నదీవైద్యస్తు పంచమః। పంచయత్రనవిద్యంతే తత్ర వాసం నకారయేత్ * అనిచాణక్యుడు.

—గ్రామ వర్ణనము—

గ్రామే ధాన్యలతావృక్షసరసీ పశుపుష్టయః।
క్షేత్రా (వహా) రఘట్ట కేదార గ్రామేయ సుఖవిభ్రమాః॥ 13

గ్రామమున; ధాన్యములు; లతలు, వృక్షములు; సరోవ రములు, పశువులమందలు, లేక పాడిపంటలయభివృద్ధి; పంటభూములకు బావినుండి నీరుతోడు మోట మొదలగు యంత్రములు; సస్యములతోఁ గూడియున్న భూములు; గ్రామవాసుల సుఖసంపదలు వర్ణనీయములు.

—రాజధానీ వర్ణనము—

పురేఽట్టపరిఖావప్రప్రతోళీ తోరణధ్వజాః।
ప్రాసాదాధ్వ ప్రపారామవాపీ వేశ్యా సతీత్వరీ॥ 14

రాజధానియందు కోట; కొత్తడముమీఁదయిండ్లు; అగడ్త; ప్రాకారము, రాజవీథి, పురద్వారము; టెక్కెములు; మేడలు మార్గ ములు; చలువపందిరులు; ఉద్యానములు; చెఱువులు; వెలయాండ్రు పతివ్రతలు; జారిణులు; ఇట్టివివర్ణనీయములు.

## —: సరోవర్ణనము: —

సరస్యంభోలహర్యంభోగజాద్యంబుజషట్పదాః
హంసచక్రాదయస్తీరోద్యానస్త్రీపాంథకేళయః॥ 15

తా॥ సరోవరమున;*ఉదకము; తరంగములు; నీటియేనుఁగులు; మొదలగునవి; పద్మములు; తుమ్మెదలు; హంసలు; చక్రవాకములు; తీరమునందలి పూదోటలు; స్త్రీలయొక్కయు పాంథులయొక్కయు విహారాదిక్రీడలు వర్ణనీయములు.

## —సముద్రవర్ణనము —

అబ్ధాద్వీపాద్రిరత్నోర్మి పోతయాదోజలప్లవాః
విష్ణుః కుల్యాగమశ్చంద్రాద్వృద్ధిరౌర్వాభ్రపూరణమ్॥ 16

తా॥ సముద్రమున*ద్వీపములు; పర్వతములు (మైనాకాదులు) రత్నములు; తరంగములు; ఓడలు; జలజంతువులు, నీటిముంగిసలు; (శేష.శాయియగు)విష్ణువు; నదీసంగమము; చంద్రోదయమువలన వృద్ధి *(అస్తమయమువలనక్షయమును) బడబానలమును మేఘముల ; నీటిచే పూరించుట; ఇవివర్ణనీయములు,

## —నదీవర్ణనము.—

సరిత్స్యంబుధియాయిత్వం వీచ్యోజలగజాదయః
పద్మానిషట్పదా హంసచక్రాద్యాఃకూలశాఖినః॥ 17

తా॥ నదియందు-సముద్రమునుగూర్చిపోవుట; తరంగములు; నీటియేనుఁగులు మొదలగునవి; పద్మములు; తుమ్మెదలు; హంసలు; చక్రవాకములు; మొదలగునవి; *తటవృక్షములు ఇవివర్ణనీయములు.

---

*ఉదయాస్తమయేత్విందోఃపక్షయోరుభయోరపి। హ్రాసోవృద్ధిశ్చ ఉదధేః సోమవృద్ధిక్షయాయథా॥

*భల్లాతకశ్చకాంచీచ బిల్వాశ్వత్థకదంబకాః। నింబోవటోదుంబరౌ చప్రతిబింబాతటద్రుమాః॥

—ఉద్యానవర్ణనము—

ఉద్యానే సారణి స్సర్వఫలపుష్పలతాద్రుమాః
పికాలి కేకిహంసాద్యాః క్రీడావాప్యధ్వగస్థితిః॥ 18

తా॥ ఉద్యానమున, బోదెకాలువలును; పుష్పఫలోపేతము లగు సర్వవిధవృక్షలతాదులును, కోకిలలు; తుమ్మెదలు; నెమళ్ళు; మొదలగునవి క్రీడించుకొలనులు, మార్గస్థులు విశ్రమించుటయు నిత్యాదులు వర్ణింపఁదగినవి.

—శైలవర్ణనము—

శ్లో॥ శైలేమేఘౌషధీధాతు వంశకిన్నరనిర్ఝరాః
శృంగపాదగుహారత్నవనజీవాద్యుపత్యకాః॥ 19

తా॥ పర్వతమున మేఘములు; ఓషధులు; గైరికాదిధాతువులు వెదురుపొదలు; కిన్నరులు; సెలయేళ్ళు, శిఖరములు; పర్వతపాదప్రదేశములు, గుహాలు, రత్నములు; మృగాదులు; (ఆదిశబ్దముచే కిరాతాదులనుగ్రహింపవలెను) ప్రాంతభూములు ఇవివర్ణ్యములు.

—అరణ్య వర్ణనము—

అరణ్యేఽహి వరాహేభ యూథ సింహాదయో ద్రుమాః।
శుక కాక కపోతాద్యా భిల్ల భల్ల దవా దయః॥ 20

అరణ్యమున-సర్పములు, అడవిపందులు, గజయూథములు, సింహవ్యాఘ్రాదివన్యమృగములు, చిలుకలు, కాకులు, గుడ్లగూబలు మొదలయిన పక్షులు, బోయవాండ్రు; ఎలుగులు, దావానలము ఇత్యాదులు వర్ణింపఁదగినవి.

—ఆశ్రమవర్ణనము—

ఆశ్రమేఽతిథిపూజైణవిశ్వాసో హింస్ర శాంతతా।
యజ్ఞధూమో మునిసుతాద్రు సేకో వల్కలద్రుమాః 21

ఆశ్రమమున—అతిథులఁబూజించుట, లేళ్లు విశ్వాసముతో

సంచరించుట; ఘాతుకమృగములు శాంతస్వభావముగలవియగుట ; యజ్ఞధూమము; మునికుమారికలు చెట్లకునీళ్లుపోయుట, భూర్జాదివృక్షములు మొదలగునవి వర్ణనీయములు

— మంత్రివర్ణనము—

మంత్రే పంచాంగతా శక్తి షాడ్గుణ్యోపాయ సిద్ధయః।
ఉదయాశ్చింతనీయాశ్చ స్థైర్యాద్యన్నత్యాది సూక్తయః॥ 22

మంత్రమున—(ఆలోచనమున) *సహాయాదిపంచాంగములు శక్తులు (ప్రభుమంత్రోత్సాహజములు) షాడ్గుణ్యము (సంధివిగ్రహయానాసనసద్వైధీభావసమాశ్రయణము) సామాద్యుపాయములు ; (సామదానభేదదండములు) సిద్ధి; (ప్రభావాదిశక్తిత్రయసాధ్యమగు కార్యము) త్రివిధములగునభివృద్ధులు, విచారణీయవిషయములు; స్థిరత్వము, ఆధిక్యాదులు; యుక్తములగుసంభాషణములు నివిన్వర్ణనీయములు.

—దూతవర్ణనము—

దూతే స్వస్వామి తేజః శ్రీ విక్రమా న్నత్య కృద్వచః।
శత్రుక్షోభకరీ చేష్టా ధార్ష్ట్యం దాక్ష్య మిభీరుతా॥ 23

దూతయందు-తనప్రభునియొక్క ప్రతాపమును సంపదలను పరాక్రమమును ఆధిక్యమును వర్ణించు వాక్యములు; శత్రుసంతాపకరమైన చేష్టలు; ప్రౌఢత్వము; ప్రభుకార్య నిర్వాహణ కౌశలము; నిర్భయత్వము నిత్యాదులు వర్ణింపఁదగినవి.

యుద్ధే తు వర్మ బల చార రజాంసి తూర్యనిస్వాన నాద శర
మండప రక్తనద్యః। ఛిన్నాతపత్ర రథ చామర కేతు కుంభీ
ముక్తా స్సురీవృతభటా స్సురపుష్పవృష్టిః॥ 24

యుద్ధమున—కవచములు; రథగజతురఁగపదాతులు; వేగులవాండ్రు; సైన్యగమనోద్భవమగు పరాగము; భేరీమొదలగువాని ధ్వ

నులు; సింహనాదములు, బాణములు, శిబిరములు; నెత్తురుకాల్వలు; ఛేదింపఁబడిన ఛత్ర చామర గిథ కేతువులు, కరికుంభోద్భవములగు ముత్తెములు, దేవతాస్త్రీలచే వరింపఁబడిన భటులు, దేవతలు కురిపించిన పుష్పములు, ఇత్యాదులువర్ణ్యములు

—ప్రయాణవర్ణనము—

ప్రయాణే భేరినిస్వాన భూకంప బల ధూలయః।
కరభోక్ష ధ్వజ చ్ఛత్రి వణిక్ శకట వేశ్(శ)సరా॥ 25

ప్రయాణమున—భేరీధ్వనులు, భూమియదురుట, బలగమనముచే నుద్భవించినపరాగము, ఏనుఁగులు, వృషభములు, ఒంటెలు ఛత్రములు, వర్తకులు, బండ్లు, వేసడములు, వర్ణనీయములు.

—మృగయావర్ణనము—

మృగయాయాం శ్వసంచారో వాగురా నీలవేషతా।
భట*హక్కా మృగత్రాస స్సింహయుద్ధం త్వరాగతిః॥ 26

వేఁటయందు—వేఁటకుక్కలుసంచరించుట; ఉరులు; వేఁటగాండ్రనల్లని వేషములు; భటులడక్కవాద్యములు; మృగములు భయమందుట, సింహములతో బెనఁగులాడుట: శీఘ్రగమనమునిత్యాదులు వర్ణ్యములు.

—అశ్వవర్ణనము—

అశ్వే వేగిత్వ మౌన్నత్యం తేజ స్సల్లక్షణస్థితిః।
ఖురోత్ఖాతరజో రూపం జాతి ర్గతివిచిత్రతా॥ 27

అశ్వమునందు-వేగముగలుగుట, ఉన్నతత్వముగలుగుట; బలము * శుభలక్షణములుగలిగియుండుట, భూమినిడెక్కలచేఁ గొట్టుట వలన నుద్భవించెడుపరాగము, చక్కఁదనము, ఉత్తమజాతిత్వము; గమనవైచిత్ర్యములును వర్ణింపఁబడవలెను.

---

* భటహక్కా అనియు పాఠము. అట్టిచో భటులుచేయు హాక్కయను ధ్వనివిశేషమనియర్థము.

—గజవర్ణనము—

గజే సహస్రయోధిత్వ ముచ్చత్వం కర్ణచాపలమ్।
అరివ్యూహ విభేదిత్వం కుంభముక్తా మదాదయః॥

ఏనుఁగునందు-వేయిమందితో యుద్ధముచేయుట, ఔన్నత్యము, చెవులువిసరుట, శత్రుసేనానిర్మాణముఁ భేదించుట, కుంభస్థలములు అందలిముత్తెములు; మదజలము; మొదలగునవి వర్ణనీయములు.

—వసంతర్తువర్ణనము—

సురభౌ దోలా కోకిల మారుత సూర్యగతి తరు దలోద్భేదాః
జాతీతరపుష్పచయామ్రమంజరీ భ్రమర ఝంకారాః॥ 29

వసంతకాలమున-ఉయ్యాలలు, కోకిలలు, మలయమారుతములు, సూర్యగమనము, చెట్లుచిగుర్చుట, * జాజులుదక్క నితరపుష్పవిశేషములు, మామిడిపూగుత్తులు, తుమ్మెదలరొదలు నివి వర్ణనీయములు.

—గ్రీష్మర్తువర్ణనము—

గ్రీష్మే పాటల మల్లీ తాప సరః పథికశోష వాతోల్కాః।
సక్తు ప్రపా ప్రపాస్త్రీ మృగతృష్ణామ్రాది ఫలపాకాః॥ 30

గ్రీష్మకాలమున-పాటలపుష్పములు,మల్లిపూవులు,ఎండవేడిమి; సరస్సులు, మార్గస్థులును శుష్కించుట, గాలిదుమారములు, అగ్ని

---

దీర్ఘగ్రీవాక్షికూటస్త్రికహృదయ పృథుస్తామ్రతాలోష్ఠజిహ్వః
సూక్ష్మత్వక్ కేశవాలః సుశఫగతిసుఖో హ్రస్వకర్ణోష్ఠపుచ్ఛః
జంఘాజానూరువృత్తః సమసితదశన శ్చారుసంస్థానరూపో
వాజీ సర్వాఙ్గశుద్ధో భవతి నరపతేః శత్రునాశాయ నిత్యమ్॥ అనిబృహత్సంహిత

* "నస్యాజ్జాతీవసంతే" అని

కణములు, యవాదిధాన్యముల పేలపిండి, పానీయశాలలు, అందు పానీయములనిచ్చువనితలు, ఎండవానాపులు, చూతాదిఫలములు పండుట; ఇవివర్ణింపవలెను.

—వర్షర్తువర్ణనము—

వర్షాసు ఘనశిఖిస్మయ హంసగమాః పంకకందళోద్భే
జాతీ కదంబ కేతక ఝంఝానిల నిమ్నగా హాలి ప్రీతిః॥ 31

వర్షాకాలమున-మేఘములు, నెమళ్ళు గర్వించుట, హంసలు మానససరస్సును గూర్చి పోవుట, బురదలు, క్రొత్తమొలకలు; జాజులు; కడిమిచెట్లు; మొగలిపువ్వులు, గాలివానలు, నదులు, కర్షకుల సంతోషము; నివివర్ణింపవలెను.

—శరదృతువర్ణనము—

శర దీందురవి పటుత్వం జలాచ్ఛతాఽగస్త్య హంస వృష దర్పాః
సప్తచ్ఛద పద్మ సితాభ్రి ధాన్య శిఖి పక్ష మదపాతాః॥32

శరత్కాలమున-చంద్రసూర్యులతీవ్రత, జలములునిర్మలములగుట, అగస్త్యమునియొక్కయు, హంసలయొక్కయు; వృషభముల యొక్కయుఁ దర్పములు, ఏడాకులనంటులు, పద్మములు, వెలిమబ్బులు ధాన్యములు; నెమళ్ళమదముయొక్కయు ఱెక్కలయొక్కయుపడుట ఇట్టివిషయములు వర్ణ్యములు.

—హేమంతర్తువర్ణనము—

హేమంతే దినలఘుతా శీత యవస్తంభ మరువక హిమాని

హేమంతకాలమున-పగళ్లునన్నగిల్లుట, చలి, వరిదుబ్బులు; మరువకపుష్పములు, మంచు, నిత్యాదులువర్ణనీయములు.

—శిశిరర్తువర్ణనము—

శిశిరే కరీషధూమః కుందాంబుజ దాహ శిఖరతోత్కర్షాః॥ 33

శిశిరకాలమున—(శీతనివారణార్థమగ్నినుంచఁబడిన)పిడకలపొగలు; మొల్లమొగ్గలు,*పద్మములనాశనము;నెమళ్ళుక్రీడించుట, ఇత్యాదులు వర్ణనీయములు.

—సూర్యోదయవర్ణనము—

సూర్యేఽరుణతా రవిమణి చక్రాంబుజ పథిక లోచన ప్రీతిః
తారేన్దు దీపకౌషధి ఘూక తమశ్చోర కుముద కులటార్తిః॥34

సూర్యోదయమున-రక్తిమయు; సూర్యకాంతమణులు, చక్రవాకములు, పద్మములు, మార్గస్థులనేత్రములు, వీనికిసంతోషమును; నక్షత్రములు, చంద్రుఁడు, దీపములు, ఓషధులు, గుడ్లగూబలు, చీఁకట్లు, చోరులు, కలువలు; జారస్త్రీలు వీనికి దుఃఖమునువర్ణింపవలెను.

—చంద్రోదయవర్ణనము—

చంద్రే కులటా చక్రాంబుజ మాన విరహి తమోహాని రౌజ్జ్వల్యం
జలధి జననేత్ర కైరవ చకోర చంద్రాశ్మ దంపతి ప్రీతిః॥ 35

చంద్రోదయమున-జారాంగనలు, చక్రవాకములు,పద్మములు స్త్రీలమనోధైర్యము, వియోగులు, చీఁకట్లు, వీనికిహానియును, ప్రసన్నత్వమును-సముద్రము, జనులనేత్రములు, కలువలు, వెన్నెలపులుఁగులు, చంద్రకాంతమణులు, దంపతులు, వీనికిసంతోషమునువర్ణింపవలెను.

—వివాహవర్ణనము—

వివాహే స్నాన శుద్ధాంగ భూషో లూలు త్రయీరవాః
వేదీసంగీత తారేక్షా లాజా మం(డ)గళ వర్తనమ్॥ 36

వివాహమున-మంగళస్నానము, పరిశుద్ధావయవములు; అలంకారములు, *స్త్రీలమంగళధ్వనివిశేషము, ఈ యులూలు ధ్వని

* "హిమపాతే నలినీ మలినీభవేత్" అని ప్రమాణము.

* బలికర్మణి యాత్రాయాం ప్రవేశే నవవేశ్మనః । మహోత్సవేచ

యోషిద్దేశమునఁ బ్రసిద్ధము- వేదమంత్రధ్వనులు; వివాహవేదిక; సంగీతము; అరుంధతీదర్శనము (ధ్రువదర్శనమును) లాజహోమము, సప్తపదీగమనము; నిత్యాదులువర్ణనీయములు.

—విరహవర్ణనము—

విరహే తాప నిశ్వాస చింతా మౌన కృశాంగతా,
అబ్దసంఖ్యా నిశాదైర్ఘ్యం జాగర శ్శిశిరోష్ణతా॥ 37

వియోగమున-పరితాపము, నిట్టూర్పులు, విచారము, మౌనము; శరీరముకృశించుట; వత్సరములలెక్కించుట; రాత్రులుదీర్ఘములగుట, నిదురలేకుండుట; శీతలవస్తువులకుష్ణత్వము, ఇవివర్ణింపఁదగినవి.

—స్వయంవరవర్ణనము—

స్వయంవరే శచీరత్నా మంచ మండపసజ్జనమ్
రాజపుత్రీ నృపాకా రాన్వయ చేష్టా ప్రకాశనమ్॥ 38

స్వయంవరమున * శచీదేవినిపూజించుట; పాన్పులచే స్వయంవరమంటపమునుసిద్ధముసేయుట; రాజకుమారిక; సకలరాజులయొక్కయు కులరూపముల ప్రత్యేకముగావర్ణించిచెప్పుట; రాజకుమారులు తమ్మువరింపుమనుభావమును సూచించుచుచేయుచమత్కార చేష్టలు; ఇవి వర్ణింపఁదగినవి.

—సురాపానవర్ణనము—

సురాపానే వికలతా స్ఖలనం వచనే గతౌ
లజ్జా మానచ్యుతిః ప్రేమాధిక్య రక్తాక్షతా భ్రమః॥ 39

---

మాంగళ్యేతత్రిస్త్రీణాంశుభాధ్వనిః" అని మత్స్యసూక్తమునందు.

"అబ్జసంఖ్యా" అని పాఠాంతరము—పద్మములచే నాధుని యాగమనసమయములెక్కించుట(లేక)అబ్జశయ్యా-పాఠ=పుష్పశయ్య

* ఇంద్రాణీస్థాపనంకార్యందంపత్యో శ్శుభహేతవే"

సురాపానమున-వ్యాకులత్వము, మాటలయందు, గతియందును దొట్రిలుట, లజ్జయు గర్వమును నశించుట; అధికానురాగము, కన్నులెఱ్ఱఁబారుట; ప్రమాదము నివి వర్ణనీయములు.

—పుష్పాపచయవర్ణనము—

పుష్పాపచయే పుష్పాపచయః పుష్పార్పణేఽర్థితా దయితే
మాలాద్యం గోత్రస్ఖల నేర్ష్యా వక్రోక్తి సంభ్రమ మాశ్లేషాః॥

పుష్పాపచయనమున-పువ్వులఁగోయుట, తాఁగోసినపూవులనుదనప్రియున కర్పించుటయందాసక్తి, పూలదండలు మొదలగునవి; తనప్రియుఁడు అన్యస్త్రీ నామోచ్చారణమును సేయుట, అందుచేఁ గలిగిన యసూయ, వక్రోక్తి, తొందరగాఁ గౌగలించుట; ఇత్యాదికము వర్ణనీయము.

—జలక్రీడావర్ణనము—

జలకేళౌ సరఃక్షోభ శ్చక్రహంసాపసర్పణమ్।
పద్మగ్లానిః పయోబిందు ర్దృగ్రాగో భూషణచ్యుతిః॥ 41

జలక్రీడయందు- సరస్సుగలఁగంబారుట, చక్రవాకహంసాదులు దొలఁగుట, పద్మములువాడుట, జలబిందువులు, నేత్రము లెఱ్ఱఁబారుట, తొడవులువికలమగుట, ఇత్యాదులు వర్ణనీయములు.

—సురతవర్ణనము—

సురతే సాత్త్వికా భావాః సీత్కారాః కుట్మలాక్షతా।
కాఞ్చీ కఙ్కణ మంజీర రావో రదనఖక్షతే॥ 42

రతియందు- * స్తంభప్రళయాదిసాత్త్వికభావములు, శీత్కారధ్వనులు, కన్నులుముకుళించుట, మొలనూలు, కంకణములు, అందెలు

* స్తంభః స్వేదోఽథరోమాంచః గాత్రహర్షోఽథ వేపథుః
వైవర్ణ్యమశ్రుప్రలయ మిత్యష్టౌ సాత్త్వికామతాః॥ అనిసాహిత్యదర్పణము

వీనియొక్క ధ్వనులు; దంతక్షతనఖక్షతములును వర్ణనీయములు.

వర్ణ్యేషు వర్ణ్యభావానాం దిఙ్మాత్రమిహ దర్శితమ్
సుధీభి శ్చింత్యమానానాం భవత్యేవ మనంతతా॥ 43

సగరార్ణవాది వర్ణ్యములయందలి వర్ణనీయ భావములయొక్క స్వల్పభాగము మాత్రమిటఁ జూపఁబడెను. విద్వాంసులు యోచించి వర్ణించిరేని పరిశోష ప్రభాతాద్యనేక వర్ణనీయ పదార్థములు నానావర్ణనములందలి భావములకును పరిమితిగానరాదు

## —కావ్యనియమత్రయము—

అసతోఽపి నిబంధేనా నిబంధేః సతోఽపివా(చ)
నియమేన చ జాత్యాదేః కవీనాం సమయస్త్రిధా॥ 44

లేనివిషయములయొక్క వివక్షచేతను, ఉన్నవిషయములయొక్క యవివక్షచేతను, జాతిగుణక్రియాదులయొక్క నియమముచేతను; కవీంద్రులసాంప్రదాయము మూఁడువిధములు.

## —లేకున్ననువివక్షగలవిషయములు—

రత్నాది యత్ర తత్రాద్రౌ (ద్రౌ)హంసా ద్యల్పజలాశయే
జలేభాది నభోనద్యా మంభోజాద్యం నదీష్వపి॥ 45
తిమిరస్య తథా ముష్టిగ్రాహ్యత్వం సూచిభేద్యతా।
అంజలిగ్రాహ్యతా కుంభోపవాహ్యత్వం విధుత్విషః॥ 46
శుక్లత్వం కీర్తిపుణ్యాదౌ కార్ష్ణ్యం చాకీర్తిపాపయోః
ప్రతాపే రక్తతోష్ణత్వే రక్తత్వం క్రోధరాగయోః॥ 47
విభావర్యాం భిన్నతటాశ్రయణం చక్రవాకయోః।
జ్యోత్స్నాపానం చకోరాణాం వర్ణ్యతే దస దప్యదః॥ 48

అవ. ఇప్పుడుకవిసాంప్రదాయముచే లేకున్నను వివక్ష చేయఁదగిన విషయముల నీనాల్గుశ్లోకములచేఁ జెప్పుచున్నాఁడు.

(సోహణాదిపర్వతములయందే(గాక) ప్రతిపర్వతమందును రత్నములును; అల్పసరస్సులయందుఁగూడ చక్రవాకహంసాదులు, మిన్నేటియందు నీటియేనుఁగులు, నదులయందుపద్మాదులు, అంధకారముపిడికిలితో గ్రహింపఁదగియుండుట, సూదులతో ఛేదింపఁదగియుండుట; చంద్రకాంతులుదోసిటంబట్టఁదగియుండుట; కడవలతో మోయఁదగియుండుట, కీర్తిపుణ్యాదులయందు దెలుపు(ఆదిశబ్దముచేహాసనజ్జనాంతఃకరణాదులును గ్రహింపవలెను) అపకీర్తిపాపములయందు నల్లఁదనము (ఇందుశోఖలాంతఃకరణదుర్గుణాదులకును నైల్యముగ్రహింపవలెను) ప్రతాపమున నెఱుపును తీవ్రతయును, కోపానురాగముల యందు రక్తిమయు, రాత్రియందు చక్రవాకమిథునములు (సరస్సుయొక్క) వేర్వేరుతటములనుండుట, చకోరపక్షులు వెన్నెలఁద్రావుట ఇవిలేకున్నను వర్ణింపవలెను. ఇవియన్నియు లోకమున నసంభవములనుట.

—ఉన్ననువివక్షలేనివిషయములు—

వసంతే మాలతీపుష్పం ఫలం పుష్పం చ చందనే
అశోకే చ ఫలం జ్యోత్స్నా ధ్వాంతే కృష్ణాన్య పక్షయోః॥ 49
కామినంతేషు కుందానాం కుట్మలేషు చ రక్తతా
ప్రియంగుపుష్పే పీతత్వం సరోజముకుళాదిషు॥ 50
హరితత్వం దివా నీలోత్పలానాం చ వికాసితా
శేఫాలీకుసుమే భ్రంశం వర్జయే న్నసద ప్య దః॥ 51

వసంతకాలమున—జాజిపువ్వులు; చందనవృక్షమునఫలపుష్పములు; విటునిపండ్లయందును మొల్లమొగ్గలయందును రక్తిమయు; ప్రేంకణపుపువ్వునందు పచ్చఁదనమును; తామరమొగ్గలు మొదలగువానియందు పాలాశవర్ణమును; పగటియందునల్లగలువలువికసించుట; నల్లవావిలిపువ్వులు వికలమగుటయు నివియున్నను వర్ణింపఁజనదు

## —సామాన్యనియమములు—

భూర్జద్రుమాన్ హిమవత్యేవ మలయే హ్యేవ చందనమ్
తామ్రపర్ణ్యాం మేవముక్తా మకరా నర్ణవేషుచ॥ 52
సామాన్యవర్ణనే శౌక్ల్యం ఛత్రాంభః పుష్పవాససామ్
కృష్ణత్వం కేశకాకాహి పయోనిధి పయోముచామ్॥ 53
రక్తత్వం రత్న బంధూక బింబాంభోజ వివస్వతామ్
తథా వసంత ఏ వాన్యపుష్టానాం కలకూజితమ్॥ 54
వర్షాస్వేవ మయూరాణాం రుతం నృత్యం చ వర్ణయేత్
* మనోభవస్య మూర్తత్వ మమూర్తత్వం చ వర్ణయేత్॥ 55

హిమవత్పర్వతమునందే భూర్జపత్రివృక్షములును, మలయాద్రియందే చందనవృక్షములును, తామ్రపర్ణీనదియందే ముత్తెములును, సముద్రమునందే మొసళ్ళును. గొడుగు, ఉదకము, పువ్వులు, వస్త్రములు; వీనియందుఁ దెలుపును, కేశములు, కాకులు, సర్పములు, సముద్రము, మేఘములు, వీనియందు నలుపును, రత్నములు, మంకెన పూవులు, దొండపండు, పద్మములు, సూర్యుఁడు వీనియందెఱుపును, వసంతకాలముననే కోకిలరుతములును, వర్షకాలముననే నెమళ్ళ కేకా నృత్యంబులును, వర్ణనీయములు. విశేషవివక్ష లేక సామాన్యముగా వర్ణించునపుడు మాత్ర మిట్లు వర్ణింపఁదగును. (విశేషవివక్షయందు యథోచితముగా వర్ణింపవచ్చు నని భావము) మన్మథునకు రూపమును రూపము లేకుండుటయు వర్ణింపవచ్చును. (ఇందు "భూర్జద్రుమా" నిత్యాదులయందు జాతినియమమును, శౌక్ల్యంఛత్రాంభఃపుష్పవాససా" మిత్యాదులయందుఁ గుణనియమమును, కలకూజితమి" త్యాదులయందు క్రియానియమమును గ్రహింపవలయును

* వర్ణయేన్న సదప్యేతన్నియమోఽథ పరికాశ్యతే అని పాఠాంతరము.

## —విశేషనియమములు—

నియమస్య విశేషోఽథ పునః కశ్చి త్ప్రోచ్యతే
కమలాసంపదోః కృష్ణహరి[illegible] ర్నాగసర్పయోః॥ 56
పీత లోహితయోః స్వర్ణపరాగాగ్నిశిఖాదిషు
చంద్రే శశైణయోః కామధ్వజే మకరమత్స్యయోః॥ 57
దానవాసుర దైత్యానా మైక్య మేవా భిసమ్మతమ్
బహుకాల జన్మనోఽపి శివచంద్రస్య బాలతా॥ 58
మానవా మాళితో వర్ణ్యా దేవా శ్చరణతః పునః॥

విశేషనియమము జెప్పఁబడుచున్నది-లక్ష్మిసంపదలకును; గజసర్పములయందుఁగల నీలహాలాశవర్ణములకును, బంగారుపరాగము; అగ్నిజ్వాల ఇత్యాదులయందుఁగల, ఎఱుపుపసుపువర్ణములకును; చంద్రునియందుఁగల లేడిచవులపిల్లులకును, మన్మథునిటెక్కమునఁగల మకరమత్స్యములకును: దానవులు అసురలు దైత్యులువీరలకును; భేదము లేదు. అనగా నేదైనను గ్రహింపవచ్చునని భావము. అతిచిరకాలము నుండి యున్నను శివుని శిరమునందలి చంద్రునకు బాలత్వమే గ్రహింపవలెను. మరియు మానవులను శిరము మొదలు పాదములవరకును; దేవతలను పాదాదిశిరఃపర్యంతమును వర్ణింపవలెను.

ఇది వర్ణ్యస్థితియనెడి
మూఁడవకుసుమము

శ్రీ. శ్రీ. శ్రీ.

## శబ్దస్తబకము 1

## 4 అనుప్రాసకుసుమము

అథో కథాదికే రాజవర్ణనాద్యుపయోగిన,
అనుప్రాసస్య సిధ్యర్థం శబ్దాన్ కతిపయాన్ బ్రువే॥ 1

అవ-వర్ణ్యస్థితికుసుమనిరూపణానంతరము మనుప్రాససిద్ధికొఱకు కథాదులయందలి రాజాదివర్ణనముల నుపయోగించునట్టి కొన్నిశబ్దములఁ జెప్పుచున్నాను.

వర్ణానా మనువృత్తిర్యా నాతి దూరాంతర స్థితిః
* అనుప్రాస స్స తేనైవ సనాథా కావ్యపద్ధతిః॥ 2

ఏదిసాన్నిధ్యముగల సమాన వర్ణముల యొక్క పునరుచ్చారణమో యది యనుప్రాసము చెప్పఁబడును, ప్రబంధశైలియట్టి యనుప్రాసముతో కూడియుండవలయును.

గతాలంకార శంకోఽపి కావ్యబంధో విరాజతే
వర్ణా స్సద్యోర్ణ వోద్గీర్ణ సుధా సంస్పర్ధినో యది॥ 3

అప్పుడు పాలకడలి నుండి బుట్టిన యమృతబిందుసందోహమును గేలిసేయునట్టి వర్ణములు గలిగియుండెనేని కావ్యరచన నర్థాలంకారాది గుణవిశేషవిహీన మయ్యును మిగులఁబ్రకాశించును.

మృగనాభి సనాభి శ్రీః శ్రీకంఠాఽకుంఠ కంఠరుక్
సతోయ తోయదచ్ఛాయో ఘన ఘన ఘన ద్యుతిః॥ 4
స్వర్ధునీ తే ధునీతేఽఘం నిర్యన్నిర్జర నిర్ఝరా
* మేదురాపా దురాపా త్వా ముత్కటా త్సంకటా త్కటాత్॥ 5

---

* అనుప్రాసశ్శబ్దసామ్యం వైషమ్యేఽపిస్వరస్యయత్ *

* మేదురాపాదురాపాయాత్ * అనిపాఠాంతరము, పాదురా-రత్నకర్త అయినది.

ఆర్యమార్యమాహాత్మ్యః శోకశోక విమోకకృత్
కీనాశ భీ నాశకర ప్రవాహ ప్రబల చ్ఛవిః॥ 6
ఘనాభోగే సభోగే త్వాం సేవతే దేవతేశ్వరః
సందేహాం గతసందేహాం విమలం కమలం తవ॥ 7
స్ఫూర్జద్ధూర్జటి సంకాశ కోపకోపతి కేతన
వైరిమర్ది కపర్దిన నిస్త్రింశ శ్చంద్రచూడవత్॥ 8
రణే గణేశ సంకాశో గతార్తిః కార్తికేయవత్
త్రివిక్రమాభిరామశ్రీః సత్రివిక్రమ విక్రమ॥ 9

అని ప్రశబ్దములను దాహరించుచున్నాడు- మృగ.. శ్రీ కస్తూరితో సమానముగా శోభగలది శ్రీ... నిక్=శివుని యొక్క సర్గళమైన కంఠము యొక్క కాంతివంటి కాంతిగల సతో యః=జలముతో గూడియున్న మేఘము యొక్క కాంతిగలది. ఘనా తి=మేఘము యొక్క అధిక కాంతిగలది (5) నిర్య ....రా=ప్రవహించుచున్న గంగానది, మేదురాపా=స్నిగ్ధోదకములుగలది, దురాపా=పొందశక్యముగానిది, కృతాత్=నాశమువలన (6) వర్యమాహాత్మ్య=శ్రేష్ఠమైనప్రభావముగల, కీనా ర=యముని వలనిభయముం దొలగించువాడు, (7) ఘనాభోగే=అధికమగు పరిపూర్ణతగలదానా! కమలం=జలమును, (8) స్ఫూర్జ శ=ప్రకాశించుచున్నట్టి శివునితో దుల్యుడు, కోప =కోపముచే శివునివంటివాడు, కపర్దివ=శివునివలె, (9) త్రివిక్రమ=విష్ణువుయొక్క పరాక్రమముగలవాడు.

విశ్వరూప సరూపశ్రీః క్రతుపూరుష పౌరుషః
శ్రీవత్స లాంఛన చ్ఛాయో ధరణీధర దుర్ధరః॥ 10
విష్టరశ్రవసా విష్టో విశ్వ విశ్వంభరా ప్రభుః
రరాజ రాజరాజశ్రీ పితామహమహా మహాన్॥ 11
శశిభృ ద్దుశ్చ్యవనప్రాయ పాకశాసన శాసనః

శ్రీమా నింద్ర ఇవో న్నిద్రః సమన్యు శ్శతమన్యువత్॥ 12
నిబిడోజా బిడౌజావ దన ఘోమఘ వానివ
జంభ దంభజ దారంభః ప్రత్యూహ వ్యూహ వర్జితః॥ 13
మహీమహీయాన్ సంసారసార శ్శక్ర పరాక్రమః
సంకల్ప కల్పవృక్షశ్రీః ప్రజ్ఞానజ్ఞాత వాక్పతిః॥ 14
శ్రీరంగ రంగ దంగశ్రీః బలవా న్మఘవానివ
నయజ్ఞో యజ్ఞ పురుషః శిపివిష్ట నివిష్టధీః॥ 15
స్మర ఘస్మర సంకాశో భాగ్యసౌభాగ్య భాగసౌ
ధుర్య మాధుర్య వర్యశ్రీః కుశలీ ముసలీ యథా॥ 16

విశ్వ శ్రీః=విష్ణునితోఁగుల్యమగు శోభగలవాఁడు, క్రతు పూరుషః=విష్ణువు 10. విష్టరశ్రవాః=విష్ణువు; పితామహమహామహః=బ్రహ్మయొక్క గొప్ప తేజస్సువంటి తేస్సుగలవాఁడు;11జంభ భః=జంభాసురునిదంభమునుజయించుటయందైన ఆరంభముకలవాఁడు. ప్రత్యూహవ్యూహవర్జితః=విఘ్నములచేవిడువబడినవాఁడు 13. సంక శ్రీః=కోరికలకుకల్పవృక్షముయొక్క శోభవంటిశోభగలవాఁడు 14. శ్రీరం శ్రీః=విష్ణునియొక్క. ప్రకాశించుచున్న దేహముయొక్క కాంతివంటి కాంతిగలవాఁడు,శిపి ధీః=శివునియందర్పింపఁబడినబుద్ధిగలవాఁడు; 15. స్మర శః=శివునితోసమానుఁడు భాగ్య భాక్=భాగ్యమును చక్కదనమునుబొందినవాఁడు. 16

రుచిరో రుచి రోచిష్ణుః క్షమయా క్షమయా సమః
కాశ సంకాశ సత్కీర్తిః సర్వదా సర్వదాన కృత్॥ 17
ప్రీణాతి ప్రాణినా మేష మనోహర మనోహరః
మహాదేవ మహాదేవః కరుణా వరుణాలయః 18
తనయో వినయోపేతః కేతక శ్వేతకీర్తిమాన్
రాజతే రాజ తేజోభిః కవిరాజ విరాజితః॥ 19

మణి ద్యుమణి దుస్స్ఫ్రీత్య శ్చల దుజ్జ్వల భూషణః
ఉద్దామ ధామకామశ్రీ ర్ధర్మ కర్మసు శర్మభాక్॥ 20
ఖాఖం డాఖండలః కాండ చండ కోదండ పండితః
ప్రచండ కుండలో ద్దండ గండమండల మండితః॥ 21
సన్నిధానం నిధానం తేఽకరవాం సరవందిత
నితరాం వితరాంబూని రాజసే రాజసేవక॥ 22
హారమణీ రమణీయా నాకనాయక నాయికా
భావితా భావితానేన కలితా లలితాలకైః॥ 23
సర్వతః పర్వతశ్రీయా అధునా మధునా గతమ్॥ 26
బుధా ముధా సుధా బుద్ధి ర్ముగ్ధా ముగ్ధాధరేఽధరే
సారదం శారదం తోయం రుచిరం సుచిరం సకిమ్॥ 27
అమునా యమునాతీరే శైశవం కైశవం పురా
స్ఫురదక్షేణ దక్షేణ స్ఫుటం దృష్టమదృష్టతః॥ 28
ఉగ్రోగ్రో గిరిగిరిశః శంభుశ్శోభోఽచ్యుతోచ్యుతః
కృష్ణకృష్ణో హృద్యవిద్యః సూర్యశ్శౌర్యో రవిచ్ఛవిః॥ 29
భీమభీమో రుద్రరౌద్రో ధామధామ మహామహః।
మేధా వేధా జిష్ణుజిష్ణుః సూరశూరో ధ్రువధ్రువః॥ 30

టీ॥ కాంతాలకాంత=సుందరమైనముంగురులుగలది. కందః=దుంప, పాటలా.......రా=పాటలపుష్పమువలె ఎఱ్ఱని అధరోష్ఠము గలది; 24. నిర్వాసిత=తొలగింపబడిన; సుమనస్సుమనఃస్మితా=జాజి పూవువంటినవ్వుగలది; 25. శబరీ=కిరాతస్త్రీ, కబరీరమ్యా=కొప్పుచే సుందరమైనది; మధునా=వసంతునిచేత; అధునా=ఇప్పుడు; ఆగతం=వచ్చుట. 26 బుధాః ఓవిద్వాంసులారా! ముగ్ధాః=మూఢులై అధరే=నీచమైన; ముగ్ధాధరే=సుందరిపెదవియందు, సుధాబుద్ధిః=అమృతమనెడుభావము; ముధా=వ్యర్థము; 27. కైశవం=కృష్ణునిసంబంధ

మగు. 28. గిరి=వాక్కు విషయములో; గిరిశః; యీశ్వరుఁడైనవాఁడు; అచ్యుతాచ్యుతః=విష్ణువలెభంగములేనివాఁడు, 29. భీమభీమః=ఈశ్వరునివలె(లేక భీమునివలె) భయంకరుఁడు, కృష్ణకృష్ణః=కృష్ణునివలెనల్లనివాఁడు, ధామధామ=తేజస్సునకుస్థానమైనవాఁడు, మేధావేధాః=బుద్ధియందుబ్రహ్మయగువాఁడు, జిష్ణుజిష్ణు=అర్జునునివలెలేకఇంద్రునివలె జయశీలుడైనవాఁడు సూరసూరః=సూర్యునివలెశూరుండైనవాఁడు, 30

దేవ దేవ కాల కాల కామ కామ రామ రామ

సార సార ధామ ధామ మాం సమాంస రక్ష రక్ష 31

టీ॥ కాల కాల=యమునివలెనల్లనైనవాఁడా! కామకామ=మన్మథునివలెకోరఁదగినవాఁడా! రామ రామ=రామునివలెమనోహరుడైనవాఁడా! సమాంస=సమమైన భుజములుగలవాఁడా; మాం=నన్ను; రక్షరక్ష=రక్షింపుము రక్షింపుము

అరుణారుణః కపిశ పిశ, సదా వదాతో బిస విశదః

ఉన్మీలంతి లక్ష్మీః పరితో హరితో నికామతః శ్యామః॥ 32

టీ॥ అరుణారుణః=సూర్యునివలె నెఱ్ఱని వాఁడు; సదావదాతః=ఎల్లప్పుడు తెల్లనైనవాఁడు, హరిత=విష్ణునికంటె నికామతః=అధికముగా, శ్యామ=నల్లనైనవాఁడు.

—అనుప్రాసయుక్తపదోదాహరణము—

నరా న రాజంతి నఖే నఖేదాః ప్రభా ప్రభాతేవ కృశా కృశానోః। వామోరు వామో రుషితో విధాతా ముక్తాసి ముక్తాసిత కీర్తినా త్వమ్॥ 33

స్వఃసింధుతీరే ఉఘ విఘాతవీరే లస త్సమీరే కర లభ్యనీరే।వసన్ కుటీరే పరిధాయచీరే కరో మ్యధీరే। న రుచిం శరీరే॥ 34

ఆనంద తుందిల పురందర మందముక్త మందార దా

మ మకరంద కరంబితాంగీం। గంగా మనంగరిపు తుంగ
త మోత్తమాంగ కేశగ్రహాగ్రహిల వీచిభుజాం భజామి॥ 35

టీ॥ కృశానోః=అగ్నిహోత్రునియొక్క వామోరు! ఓసుందరి వామః=ప్రతికూలుఁడు, రుషిత=కోపావిష్టుఁడు, అఘవిఘాతవిధే=పాపములనుఛేదించుటయందుసమర్థమైన చీరే=వల్కలద్వయము; అధీరే=అస్థిరమైన, శరీరే=శరీరమందు రుచిం=ఆసక్తిని నకరోమి=చేయను, 34. తుందిల=బలిసిన, కరంబిత=కూర్పబడిన, కేశ...... జాం=కేశగ్రహణమందాసక్తిగలతరంగములనెడు భుజములుగల, గంగాం=గంగను; భజామి=భజించుచున్నాను.

ఇ త్యమర్త్య నృపామాత్య యువ త్యాద్యు పవర్ణనే
శబ్దాన్ పశ్యే ద్యథౌచిత్యం త్రిప్రాసప్రాస సిద్ధయే॥ 36

ఈప్రకారము శీఘ్రముగాననుప్రాససిద్ధికొఱకు దేవనృపామాత్యస్త్రీవర్ణనాదులయందుచితరీతిని శబ్దములఁ గ్రహింపవలయును.

సుఖానుప్రాస సిద్ధ్యర్థ ముపాయాంతర ముచ్యతే
ఆదిక్షాంతలిపౌ కాది క్షాంత శబ్ద గవేషణమ్
చిత్రానుప్రాస యమక శబ్ద నిశ్చయ కృ ద్భవేత్॥ 36

సుఖముగాననుప్రాసముసిద్ధించుకొఱకై యింకొకయుపాయము చెప్పఁబడుచున్నది. అకారాదిక్షకారాంతమగు వర్ణమాలయందు కకారముమొదలు క్షకారమువరకునుగల వర్ణములచే శబ్దములవెదకికొనుట చిత్రానుప్రాసయమకశబ్దముల నిర్ణయించునదియగును. (అనగానంతమున నేవర్ణముగలశబ్దములఁ దానిచ్ఛగించుచుండునో యట్టివర్ణమును అకారముమొదలు క్షకారమువరకునుగల ప్రతివర్ణమునకును బరముగనుంచుటవలన నుత్పన్నమగుశబ్దములలో చిత్రానుప్రాస యమకాదిశబ్దరచనలయందు ప్రకృతోపయోగములగు శబ్దము

లను గ్రహింపవలయునని భావము. ఇట్లనేమూడునాల్గువర్ణములుగల శబ్దములఁ గల్పించుకొననది ఎట్లనఁగా

యథా కలం ఖలం గలం చలం ఛలం జలం తలం
స్థలం దలం నలం పలం ఫలం బలం మలం హలం॥ 37
కీరం చీరం జీరం తీరం ధీరం నీరం వీరం సీరం॥ 38

ఇందుపై రెండుపాదములయందును లకారాంతపదములును మూడవపాదమున రేఫాంతపదములును; గల్పింపఁబడినవి. మరియు మూడవపాదమందలి ధీర; తీర, చీర; నీర, వీర; అనెడిపదములను "స్వఃసింధుతీరే" అను 34వ పద్యమున ప్రకృతముననుసరించి యుపయోగించుట గమనింపఁదగును.

యత్కించిదత్ర న మయా గదితం గ్రంథస్య గౌరవత్రాసాత్
మత్కృత చంద్రకలాపేఽమలమతిభిస్తద్బుధైర్జ్ఞేయమ్॥ 39 *

ఇంకను జెప్పవలసిన విషయము లనేకములుగనున్నను గ్రంథవిస్తరభీతిచే నిందేయేవిషయములు నాచేఁజెప్పఁబడలేదో వానినెల్లను నాచేరచింపఁబడిన "చంద్రకలాప" మను గ్రంథమునందు బుద్ధిశాలు రూహించుకొనవలెను.

ఇది అనుప్రాసమను నాల్గవకుసుమము
ఇది దేవేశ్వరమహాకవి విరచితమగు
—"కవి కల్పలత" యందు శబ్దస్తబకము—

* మత్కృత "కవికల్పలతాపరిమళతః" అని పాఠాంతరము.

## శ్లేష స్తబకము 2.

### 1 ఉద్దిష్టవర్ణన కుసుమము

ఉద్దిష్టవర్ణనమ్ వర్ణ పరికీర్ణం సంఖ్యయా సహ।
యాథాది శ్చేతి పంచాఽత్ర కుసుమాని యథాక్రమమ్॥.

ఇపుడు—(అనగా శబ్ద స్తబకము పూర్తియైనతరువాత) చెప్పఁబోవు రెండవదియగు శ్లేష స్తబకమునందు 1 ఉద్దిష్టవర్ణనము, 2 వర్ణము; 3 పరికీర్ణము, 4 సంఖ్య, 5 యాథాది, అను 5 కుసుమములు వరుసగాఁ గలవు.

శ్వైత్యాదిభి ర్విభిన్న స్యోద్దిష్ట వస్తు ద్వయస్యయత్।
అభేదః క్రియతే శ్లేషా త్తత్స్యా దుద్దిష్టవర్ణనమ్॥. 2

అవ—ఇపుడు తాను వ్రాయఁబోవునది శ్లేష స్తబకము కనుక నందు శ్లేషకవిత్వము వ్రాయనేర్చుకొనుటకు కొన్ని యుపాయములఁ జెప్పనుద్దేశించి ప్రథమమున తదంతర్భూతముగు నుద్దిష్టవర్ణనస్వరూప నిరూపణముఁ గావించుచున్నాఁడు.

టీక.—శ్వైత్యాదిభిః=తెలుపు నలుపు మొదలయిన గుణములచేత, విభిన్నస్య=వేఱయిన, ఉద్దిష్టవస్తుద్వయస్య=(వర్ణింప) నుద్దేశింపఁబడిన రెండుపదార్థములకు, శ్లేషాత్=శ్లేషవలన, అభేదః=అభేదము, క్రియతఇతియత్=చేయఁబడుట యేదిగలదో, తత్=అది, ఉద్దిష్టవర్ణనమ్="ఉద్దిష్టవర్ణనము", స్యాత్=అగును. ఉదా—నలుపు తెలుపు మొదలగు గుణములచే విష్ణువును జంద్రుఁడును భిన్నులు కదా! అట్టి విష్ణుచంద్రుల నిద్దర నొక్క "విధు" అను పదమునందు శ్లేషచేనైన యభేదాధ్యవసాయముచేఁ జేర్పఁగనవచ్చును. ఇట్లు రెండుపదార్థములను శ్లేషింపఁజేసి వర్ణించుట "ఉద్దిష్టవర్ణన" మని చెప్పఁబడుచున్నది. హరి మొదలగుపదముల నీరీతిగ నూహించి శ్లేషచమత్కృతి నేర్పరచుకొనఁదగు నని భావము.

అవ—ఇక పూర్వశ్లోకోక్తలక్షణము ననుసరించి సుబోధమగునట్లు, "తెలుపు-నలుపు" అను రెండురంగులును గల్గి శ్లేషించు నర్థముగల పదముల నుదాహరించుచున్నాఁడు—

సితకృష్ణా-విధుహరీ-శితితారా-భ్రిక-నాగరాజ-ఘనసారాః।
రామ-పయోరాశ్యర్జున సింహీజాఽనన్త చంద్రహాసాద్యాః 3

విధు-హరి-శితి-తారా-అభ్రిక-నాగరాజ-ఘనసార - రామ-పయోరాశి-అర్జున-సింహీజ-అనంత-చంద్రహాస॥

ఈ శబ్దము లెల్లను శ్లేషించెడివై వర్ణద్వయోపేత వస్తువాచకము లగుచున్నవి. కనుక నర్థద్వయముచేతను క్రమముగ 'తెలుపు', నలుపు అను వర్ణద్వయమును గ్రహించునది-ఉదా -విధు =చంద్రుఁడు (తెలుపు) 2 కృష్ణుఁడు (నలుపు) (ని) "విధుర్విష్ణౌ చంద్రమసి" అని అమరము. హరిః=సింహము (లేక చంద్రుఁడు) 2విష్ణువు (ని)యమానిలేంద్ర చంద్రార్క విష్ణు సింహాంశు వాజిషు-శుకాహి కపి భేకేషు హరిః; అని అమరము. శితి=తెలుపు 2 నలుపు. ని. "శితీ ధవళమేచకౌ" అని అమరము. తారా=నక్షత్రము 2 కనుపాప.(ని) "ఋక్షాక్షి మధ్యయోస్తారా" అని విశ్వనిఘంటు. అభ్రకమ్=గిరిజము 2 మేఘము నాగరాజః=శేషుఁడు 2 గజశ్రేష్టము. ఘనసారః=కర్పూరము, 2 మేఘశ్రేష్ఠము. రామః=బలరాముఁడు 2 శ్రీరాముఁడు. పయోరాశిః=క్షీర సముద్రము 2సముద్రము. అర్జున=తెలుపు 2 పాండవమధ్యముఁడు. సింహీజః=సింగపు కొదమ, 2 రాహు గ్రహము. అనంతః=శేషుఁడు, విష్ణువు. (ని) "అనంత శ్శేష విష్ణ్వో స్స్యాత్" అని విశ్వనిఘంటు. చంద్రహాసః=చంద్రకాంతి, 2ఖడ్గము.

శంఖ కర-తారకేశ-సదాకాశవ్యోమ కేశ-తాలాంకాః।
నీలాంశుకా-ధికేశా-రిష్ట-సదాసిచయ కలకంఠాః॥4

శంఖకరః=శంఖకాంతి, 2 విష్ణువు. తారకేశః=చంద్రుఁడు 2 దట్టని శిఖగలది. సదాకాశః=తెల్లుపువ్వు, 2 నిర్మలమగునాకసము. వ్యోమకేశః=శివుఁడు, 2 ఆకసము, శిఖయును (రెండవయర్థమున ద్వివచనప్రయోగమును గ్రహించునది.) సందర్భానుసార మాయా తావుల నిట్లనే యూహించుకొనవలసియుండును. తాలాంకః=బలభద్రుఁడు, 2 తాడిచెట్టు, ఉహ్నము. (లక్షణచే చంద్రునిలోని కళంకము) నీలాంశుకః=బలభద్రుఁడు, 2 నల్లనివస్త్రము. అధికేశః=అధికుఁడగు శివుఁడు. 2 అధికమగుశిఖగలవాఁడు. అరిష్ట=మజ్జిగ, 2 కాకి. (ని) "అరిష్టః ఫేనిలేనిం బేలశునే కాకకంకయోః। అరిష్టంసూతికాగారే తక్రే" అని విశ్వకోశము. (సదా) సిచయ. (ఎల్లప్పుడు) వస్త్రము. 2 ఖడ్గసమూహము. కలకంఠః=హంస 2 కోకిల (ని) "కలకంఠః పికే పారావతే హంసే కలధ్వనౌ" అని విశ్వకోశము.

హరి జిష్ణు ఘనాబ్ధిభ్యో గజా స్సింధు స్స్మరారితః।
అంబువాహాఽబ్జాని కృష్ణాత్ యమునా కుభితో ద్విషః॥ 5.

హరి-జిష్ణు-ఘన-అబ్ధి-శబ్దముల తరువాతనుండు గజపర్యాయశబ్దములకును; కృష్ణశబ్దముతరువాతనుండు అంబువాహ-అబ్జ-పర్యాయశబ్దములకును; యమునా-కుంభి-శబ్దములతరువాతనుండు "ద్విట్ప" ర్యాయములకును, శుక్ల శ్యామాభిధాయకత్వము కలుగును. ఉదా.-హరిగజ=ఐరావతము. (తెలుపు) 2 విష్ణువు-ఏనుఁగును (నలుపు) జిష్ణుగజః=ఐరావతము. 2 అర్జునుఁడు, ఏనుఁగును. ఘనగజః=గొప్ప ఏనుఁగు (లక్షణచేనైరావతమనిచెప్పవలెను) మేఘము; ఏనుఁగును. అబ్ధిగజః=ఐరావతము 2 సముద్రము, ఏనుఁగును; మురారిసింధుః=గంగానది. 2 కృష్ణ-సముద్రములు. కృష్ణాంబువాహః=ఒకానొకనది యొక్క ప్రవాహము 2 కృష్ణమేఘములు (లేక) నల్లనిమేఘము, కృష్ణాబ్జ=కృష్ణునిచేతిలోనుండు శంఖము (పాంచజన్యము) 2 నల్లగ

లువ, యమునాద్విట్=బలభద్రుఁడు. 2 యమునను ద్వేషించునది. (నల్లనిది) కుంభిద్విట్=సింహము 2 ఏనుఁగును (లేక) పర్వతమును ద్వేషించునది. (రెండవయర్థమున నీరెండుతావులను ద్విట్శబ్దము సాదృశ్యవాచకము)

కృష్ణార్థాగ్రి త్రటినీవాచకశబ్దా త్పరం వరో యోజ్యః
కృష్ణనదీ వరకాంతిః శ్యామలతటినీ వరరమ్యా॥ 6.

కృష్ణవాచకమునకుఁ బరమగు నదీవాచకశబ్దముకంటె తరువాత 'వర' అను పదముఁ గూర్ప నగు.(అట్లగునెడనాశబ్దమునకు శుక్లశ్యామాభిధాయకత్వము సిద్ధించు ననుట)

ఉదా.—కృష్ణనదీవరకాంతిః=గంగానదియొక్క శ్రేష్ఠమైన కాంతివంటి (తెల్లని) కాంతిగలది. 2 సముద్రునియొక్క కాంతివంటి (నల్లని) కాంతి గలది (లేక) కృష్ణునియొక్కయు; సముద్రునియొక్క కాంతి వంటి (నల్లని) కాంతి గలది. శ్యామలతటినీవరరమ్యా—శ్యామల=కృష్ణునియొక్క, తటినీ=నదివలె (లక్షణచేగంగానది) రమ్యా=రమ్యమైనది. 2 కృష్ణునివలెను; సముద్రునివలెను రమ్యమైనది (లేక) నల్లనిసముద్రమువలె రమ్యమైనది.

నీరద-ఘనోపల సిత సదా హిమకర సింధు వేణి పృథులాజాభాః

నీరద-ఘనోపలసిత- సదాహిమకర-సింధు వేణి- పృథులాజాభ

నీరదః=నిశ్చితమగుదంతముకలది. 2 మేఘము, ఘనోపలసితః=వడగండ్లవలె తెల్లనిది. 2 మేఘునివలెఁబ్రకాశించునది (సదా) హిమకరః (ఎల్లప్పుడును) చంద్రునివంటివాఁడు. 2సర్పమకరములు. సింధు వేణీ=నదీప్రవాహము. 2 సముద్ర కేశబంధములు. పృథులాజాభః=విస్తారముపేలాలవలె (తెల్లగ) నుండునది. 2 పృథుల=అధికమైన. అజాభః =విష్ణునితోదుల్యమైనది. (ని)అజావిష్ణు హర చ్ఛాగాః అని.

సదాధి కేశవ చ్ఛాయోఽనేకపీయ సమ చ్ఛవిః॥ 7

వపు ర్మహోదధిచ్ఛాయం బిభర్తి సింధూర కాంతిమాన్॥
స్ఫటికాచల సల్లక్ష్మీః స్పష్టాంశుకరుచిం వహన్॥ 8
ధౌతాంబరశ్రియం ధత్తే స్ఫటికాంతశ్రియా న్వితః
అర్జునద్యుతివిద్యోతీ త్యేవ మాది సమున్నయేత్॥ 9

7 సదా=ఎల్లప్పుడును, అధికేశవచ్ఛాయః- అధిక=అధికమైన, ఈశవత్=శివునివలె నుండెడు, ఛాయః- (తెల్లని) కాంతిగలది 2 సదా=ఎల్లప్పుడును, కేశవచ్ఛాయ=విష్ణుమూర్తియొక్క, కాంతివంటి కాంతి గలది.

(1) పీయ=సూర్యుఁడు-అనేకసూర్యులతో సమమగు (తెల్లని) కాంతి గలవాఁడు.

2 అనేకపీయసమచ్ఛవిః=ఏనుఁగులతో సమమగు(నల్లని)కాంతి గలది.

8. వపుర్మహః=శరీరకాంతి, దధిచ్ఛాయం=పెరుగువంటి (తెల్లని) కాంతిని, బిభర్తిత్=ధరించినది. 2 వపుః=శరీరము మహోదధిఛాయం=సహాద్రిమునొక్క కాంతివంటి (నల్లని) కాంతిని, బిభర్తిత్=ధరింపుచున్నది. (లేక) మహోదధి ఛాయం=సముద్రమునొక్క కాంతివంటి (నల్లని) కాంతిగల, వపుః=శరీరమును, బిభర్తిత్=ధరించునది—

సింధూరకాంతిమాన్=వావిలిపుష్పమువలె తెల్లనికాంతి గలది. 2 గోరోచనమువంటి కాంతిగలది.

1 స్ఫటికాచలసల్లక్ష్మీః- స్ఫటికాచల=స్ఫటికవికారమగు పర్వతమువంటి; సల్లక్ష్మీః=సత్=యోగ్యమగు (తెల్లనైన) లక్ష్మీః=శోభగలది.

2 స్ఫటి=సర్పము. నల్లత్రాచునకువలె స్థిరమగు మంచికాంతి గలది.

1 స్పష్టా-హాస్. స్పష్టమగు సూర్యునివంటి (తెల్లని) కాంతి గలవాఁడు

2 స్పష్టమగు చిలుకయొక్క కాంతివంటి కాంతిగలది.

9. 1 ధౌతాంబర=తెల్లనివస్త్రముము యొక్క (లేక)(ఉతుకఁబడినవస్త్రముయొక్క) శ్రియం=కాంతివంటి (తెల్లని) కాంతిని, ధత్తే=ధరించుచున్నది.

2 ధౌత=నిర్మలమగు, అంబర=ఆకసముయొక్క, శ్రియం=కాంతివంటి (నల్లని) కాంతిని, ధత్తే=ధరించుచున్నది—

1 స్ఫటికా త=స్ఫటికములోనందు, శ్రియా=శోభవంటి (తెల్లని) శోభతో, అన్వితా=కూడుకున్నది. 2 స్ఫటి . ..తః—నల్లతాఁచుయొక్కవలె మనోహరమైన నల్లనికాంతిగలది.

1 అర్జు తీ=అర్జున=తెల్లనైన, ద్యుతి=కాంతిచేత విద్యోతీ ప్రకాశించునది.

2 అర్జున=పార్థునియొక్క. ద్యుతి=కాంతివంటి (నల్లని) కాంతిచేత విద్యోతీ=ప్రకాశించునది.—

ఇట్లే శ్లేషవిశేషంబు నాలోచించి కూర్చునది.—

రక్తశ్వేతౌ హరి శుచి పుష్కర శతపత్ర సూర్యకాంతాబ్జాః।
నవహంస మహాపద్మార్క సోదరాః కమల కీలాలే॥ 10

అవ:—ఎఱుపు-తెలుపు-రంగులఁజెప్పు శబ్దముల నుదాహరించుచున్నాఁడు—

హరిః=సూర్యుఁడు (ఎఱుపు) 2 చంద్రుఁడు(తెలుపు) శుచిః=అగ్ని 2 తెలుపు. (ని) శుచి శ్శుద్ధేఽనుపహతే శృంగారాషాఢయోస్సితే।గ్రీష్మే హుతవహేఽపిస్యా దుపధాశుద్ధమంత్రిణి॥* అని విశ్వప్రకాశము.

పుష్కరమ్=పద్మము, 2 జలము. (ని) పుష్కరం కరిహస్తాగ్రే వాద్య భాండ ముఖే జలే। వ్యోమ్ని ఖడ్గ ఫలె పద్మే" అని అమరము. శతపత్రమ్=పద్మము. 2 నెమలి సూర్యకాంతః=సూర్యునివలె రమ్యమైనది. 2 స్ఫటికము. అబ్జః=పద్మము 2 శంఖము- నవహంసః-శ్వేతసూర్యుఁడు. 2 చిన్న హంస. మహాపద్మమ్=గొప్పపద్మము. 2(దేవసర్పవిశేషము) (ని) మహాపద్మః స్మృతో నాగ నిధి సంఖ్యాంతరే పిచ" అని విశ్వకోశము. అర్కః=సూర్యుఁడు. 2 స్ఫటికము (ని) అర్కః ఉర్కపర్ణేస్ఫటికేరవౌ" అని విశ్వకోశము, సోదరశబ్ద మిందు సాదృశ్య వాచకముగా గ్రహింపఁబడెను) కమలం=పద్మము; 2 జలము కీలాలమ్= రక్తము. 2 నీరు (ని)"కీలాలంరుధిరేజలే" అనివిశ్వకోశము

సుహృ ద్రిత్నాదిభి ర్భానో ర త్నే నాగ్నే రదాంశుకైః।
జలేభ్యో జన్మశోభాభి స్సరోజ కుముదారిభిః॥ 11

భానుశబ్దము తరువాత నుండు సుహృద్రిత్నాదులచేతను, అగ్నిశబ్దము తరువాతనుండు రత్నశబ్దముచేతను, రదశబ్దము తరువాత నుండు "అంశుకవాచకశబ్దముచేతను, జలవాచక శబ్దముల తరువాత నుండు "జన్మశోభ" శబ్దముల చేతను "సరోజారి" "కుముదారి" శబ్దములచేతను తత్పర్యాయములచేతను రక్త శ్వేత వస్తువులు శ్లేషింపఁబడుచున్నవి.—ఉదా.—భానుసుహృత్= సూర్య సదృశము. 2 చంద్రుఁడు. (లేక) (తెల్లగలువ) భాను రత్నం=సూర్యుఁడు, పద్మరాగమణి, 2 స్ఫటికమణి. 3 అగ్నిరత్నమ్=అగ్ని, పద్మరాగమాణిక్యము 2 సూర్యకాంతమణి, రదాంశుక=అధరము 2 దంతవస్త్రములు. జలజన్మశోభా=పద్మమువంటి (ఎఱ్ఱని) కాంతిగలది. 2 జలోద్భవమగు శోభ (లేక) చంగునిశోభవంటి శోభగలది. సరోజారిః=పద్మముతో సమానమగునది 2 చంద్రుఁడు. కుముదారిః=సూర్యుఁడు 2 తెల్లకలువతో సమానమైనది.—

పీత శ్వేతౌ గౌర ద్విజరాజ కపర్ద శంభు హారి తార్క్ష్యాః।
హేమస్తో మాష్టాపద మహారజత చంద్రకలధౌతాః॥ 12

పచ్చనైనట్టియు, తెల్లనైనట్టియు రంగులఁదెల్పుశ్లిష్ట పదములనుపయోగించుచున్నాఁడు. గౌర-ద్విజరాజకపర్ద-శంభు-హారితార్క్ష్య హేమస్తోమ-అష్టాపద- మహారజత-చంద్ర- కలధౌత-గౌరః=పసుపు వర్ణము 2 తెలుపు (ని) "గౌరఃపీతేఽరుణే శ్వేతే" అనివిశ్వకోశము. ద్విజరాజః=గరుడుఁడు, 2 చంద్రుఁడు,కపర్దః=శివునిజటాకలాపము, 2 గవ్వ (ని) "కపర్దః ఖండపరశోర్జటాజూటేవరాటకే" అని విశ్వకోశము. శంభుః=బ్రహ్మ, 2 శివుఁడు. హారితార్క్ష్యః=గరుడుఁడు, 2 ఉచ్చైశ్శ్రవము. హేమస్తోమః=స్వర్ణవికారమగు వస్తుసమూహము 2 హిమజాత వస్తుసమూహము. అష్టాపదమ్=బంగారు 2 శరభమృగము, (ని) "అష్టాపదంశాత్కౌంభకే శారిఫలకేపిచ। అష్టాపద శ్చశరభే" అని విశ్వకోశము మహారజతమ్=బంగారు 2 వెండి. చంద్రః=బంగారు 2 చంద్రుఁడు. (ని) "చంద్రశ్సుధాంశు కర్పూర కంపిల్లస్వర్ణవారిషు" అని విశ్వము. కలధౌత=బంగారు; 2 వెండి.

సుశోభితారకూటశ్రీః స్వర్ణస్తోమ సముద్యుతిః
దహనోపల సత్కాంతి ర్గాంగేయద్యుతి పేశలః॥ 12

సుశోభితారకూటశ్రీః=లెస్సగాఁ బ్రకాశింపఁజేయఁబడిన ఇత్తడియొక్క శోభవంటి శోభగలది. 2 నక్షత్రసంఘముయొక్క శోభగలది స్వర్ణస్తోమసముద్యుతిః=సువర్ణసమూహముతోఁదుల్యమగు కాంతి గలది.2 యోగ్యమయిన జలసమూహముతో సమానమగు,కాంతిగలది. దహనోపల సత్కాంతిః= అగ్నివలె ప్రకాశించుకాంతిగలది. 2 సూర్యకాంతమణివలె ప్రకాశించు నట్టి మంచికాంతిగలది. గాంగేయ ద్యుతిపేశలః=సువర్ణకాంతిచే రమ్యమైనది. గంగాజలముయొక్క కాంతి వంటికాంతిచేరమ్యమైనది.

శ్లో॥ గోపతితార్క్ష్య కాంతిశ్చ వామదేవ గిరిః స్వయమ్

గోపతి......................తిః=గరుడునియొక్క కాంతివంటి

(పచ్చని) కాంతిగలది 2 ఉచ్చైశ్శ్రవముయొక్క కాంతివంటి (తెల్లని) కాంతిగలది. వామ దేవ గిరి=సుందరమైన మేరుపర్వతము. 2 ఈశ్వరునిపర్వతము.(కైలాసము)

లోహిత నీలా పుష్కర హరి విద్రుమ కమల కృష్ణరత్నాని॥
సిందూర భూషణోత్పల ధనంజ యాంభోజినీపలాశాని॥ 14

ఎఱుపు-నలుపు-వర్ణములు గల్గుశ్లిష్ట పదములు నుదాహరించు చున్నాఁడు.

పుష్కరమ్=పద్మము 2 ఆకసము. (ని) "పుష్కరమ్ పంకజే వ్యోమ్ని" హరి=సూర్యుఁడు 2 కృష్ణుఁడు. విద్రుమః=పవడము 2 గొప్పవృక్షము, కమలం=పద్మము 2 నీటిమాలము, కృష్ణరత్నం=కౌస్తుభము 2 ఇంద్రనీలము, సిందూరభూషణః=సిందూరాలంకారము 2 ఏనుఁగు,ఉత్పలమ్=అధికమగు మాంసము,నల్లగలువ, ధనంజయః=అగ్ని 2 అర్జునుఁడు, (ని)"ధనంజయోర్జునేవహ్నౌ" అంభోజినీ=తామర, 2 కల్వ పలాశం=మోదుగపువ్వు 2 నీలవర్ణము.

కమలాధిప పద్మేశౌ- నాగజి-త్సూర్యభూ స్తథా॥
రత్నాకర వర శ్రీకః-సదాధికమలద్యుతిః। 15

కమలాధిపః=సూర్యుఁడు, 2 కృష్ణుఁడు,పద్మేశః=సూర్యుఁడు 2 కృష్ణుఁడు, నాగజిత్=గరుడుఁడు-2 సర్పసమూహము,సూర్యభూః= సూర్యుఁడు,యజ్ఞాగ్నియును2 యముఁడు;రత్నాకరశ్రీః=రత్నఖనియొక్క శ్రేష్ఠమైనకాంతిగలది,2 సముద్రునియొక్క శ్రేష్ఠమైనకాంతివంటి (నల్లని) కాంతిగలది. సదాధికమలద్యుతిః=ఎల్లపుడునధికమగు కమలశోభగలది. 2 విష్ణునియొక్కశోభగలది. (కమల=విష్ణువు)

సదా సిందూర ముజ్జేతా-కలయన్నలిన శ్రియమ్॥
స్ఫుటశోభన తామ్రశ్రీర్వరాహస్వామిదీధితిః। 16

సదా=ఎల్లపుడును, సిందూరం=సిందూరమును, ఉజ్జేతా=జ

యించునది, 2ఎల్లప్పుడును ఖడ్గమును దూరముగాఁ జేయునది (నల్లనిది) నలినశ్రీయంకలయన్=పద్మశోభనువహించినది. 2 అలినఃశ్రీయంకలయన్=తుమ్మెదయొక్క శోభను వహించినది స్ఫుటశోభనతామ్రశ్రీః=స్పష్టమైనదియు, రమ్యమైనదియునగు రాగియొక్క శోభగలది. 2 స్పష్టమైనశోభగలదియు వంగినదియునగు మామిడిచెట్టుయొక్క శోభవంటి (నల్లని) శోభగలది. వరాహస్వామి పేశలః=(ని) కుంకుమమువలెను సూర్యునివలెను సుందరమైనది. 2 వరాహావతారరూపుఁడగు శ్రీవిష్ణునివలెసుందరమైనది "వరం ఠక్కుర జేమతం "అని విశ్వనిఘంటు.

ఏవం సుసంపన్న ఖరః విదూరమణి దీధితిః ॥

ప్రవాలప్రవలచ్ఛాయః కలభానుమిత చ్ఛవిః 17

సు=యోగ్యమయిన, సంపత్=శోభగల, నఖర=(ఎఱ్ఱని) గోళ్ళుకలవాఁడు. 2 సుసంపన్న=లెస్సయగు, ఖర=దేవతాళవృక్షముకలది. (నలుపు) విదూర=మిక్కిలదూరమయ్యెడి, మణి=పద్మరాగమాణిక్యముయొక్క దీధితిః=కాంతిగలది. అనగాపద్మరాగమాణిక్యము కంటెను మిగులనెఱ్ఱని కాంతిగలదియని సాదృశ్యార్థము.) 2 విదూరమణిధీధితిః=వైడూర్యమణి యొక్క కాంతి వంటి (నల్లని) కాంతిగలది. ప్రవాలప్రబలచ్ఛాయ =పవడమువలె అధికమైన (ఎఱ్ఱని)కాంతిగలది. 2 ప్రవాల యః=అధికమగు కేశపాశముయొక్క విస్తారముగు కాంతివంటినల్లని కాంతిగలది. కల=సుందరుఁడైన భాను=సూర్యునివలె, మిత=తగియుండెడు, ఛవిః=కాంతిగలది. 2 కలభానుమిత=ఏనుఁగుగున్నవలె నూహింపఁదగిన, ఛవి =(నల్లని) కాంతిగలది.

పీతశ్యామా కృష్ణాంబర మఘుః ధ్వాంత జేతాః।

విద్యు త్కాంతో ధ్వాంత ద్వేషీ హరిః స్వర్ణపచ్ఛాయః॥ 18

పచ్చనైనట్టియు నల్లనైనట్టియు శ్లిష్టపదముల నుదాహరించుచున్నాఁడు. కృష్ణాంబర=కృష్ణునివస్త్రము. (పచ్చనిది) 2 నల్లనివస్త్ర

ము (నల్లనిది.)¦ మధుజిత్ = తేనెనుజయించునది. 2 కృష్ణుఁడు. ధ్వాంత జేతా=సూర్యుఁడు. 2 చీకటినితిరస్కరించునది. విద్యుత్కాంతః= మెఱపువలెరమ్యమైనది. 2 మేఘము. ధ్వాంతద్వేషీ=సూర్యుఁడు 2 చీకటిని ద్వేషించునది. హరిః=సూర్యుఁడు. 2 కృష్ణుఁడు. స్వర్ణవచ్ఛాయః =బంగారువంటి కాంతిగలది. 2 యోగ్యమైన సముద్రముయొక్క కాంతివంటి కాంతిగలది.

ఇది శ్లేషాఖ్య ద్వితీయ స్తబకమున నుద్దిష్టవర్ణనమను

ప్రథమ కుసుమము.

శ్రీ రామాయనమః.

---

## శ్లేష స్తబకము 2.

### 2. వర్ణకుసుమము

### —శ్వేతవస్తువులు—

శ్లో॥ సుధాంశూ చ్చైః శ్రవ శ్శంభు కీర్తి జ్యోత్స్నా శరద్ఘనాః।
ప్రాలేయ సౌధ తగర మందారుద్రు హిమాద్రయః॥ 1
సూర్యేందుకాంత కర్పూర కరంభా రజతం హలి।
సిరోన్మేక భస్మ హిండీర చందనం కరకా హిమమ్॥ 2
హారో ర్ణనాభతం త్వస్థి భారతీభరదాఽభ్రకమ్।
శేషాహిః శర్కరా దుగ్ధం దధి గంగా సుధాజలమ్॥ 3
మృణాల సికతా హంస బక కైరవ చామరమ్।
రంభాగర్భః పుండరీకం శంఖ కైతక నిర్ఝరాః॥ 4
లోధ్ర సింహ ధ్వజ ఛత్ర చూర్ణ శుక్తి కపర్దకాః।
ముక్తా కుసుమ నక్షత్ర దంత పుణ్య శనో గుణాః॥ 5

కైలాస కాశ కార్పాస హాస వాసవ కుంజరాః।
నారదః పారదః కుందః ఖటికా స్ఫటికాదయః॥ 6

అప :—ప్రబంధములయందు వర్ణనాసౌకర్యము కొఱకు తెలుపు మొదలగు గుణములుగల వస్తువులకుమానభూతములగు పదార్థములనుక్రమముగా నుదాహరించుచున్నాఁడు. సుధాంశుః=చంద్రుఁడు; ఉచ్చైశ్శ్రవాః=ఇంద్రుని గుఱ్ఱము, శంభుః=శివుఁడు; కీర్తిః=యశము జ్యోత్స్నా=వెన్నెల, శరద్ఘనాః=శరత్కాలమేఘము, ప్రాసాదః=మేడ; సౌధః=పాలరాయి; తగర=తగరలోహము; (లేకపుష్పవిశేషము) మందారద్రుః=కల్పవృక్షము, హిమాద్రిః=మంచుకొండ 11 సూర్యేందుకాంతౌ=సూర్యకాంత చంద్రకాంతమణులు, కర్పూరః=కర్పూరము; కరంభః=పెరుగుతో కలిపిన పేలపిండి; రజతం=వెండి; హాలీ=బలరాముఁడు; నిర్మోకః=పాముకుబుసము; భీష్మః=భీష్ముఁడు. హిండీరః=సముద్రపునురుగు; చందనం=మంచిగందము కరకా=వడగలి; హిమమ్=మంచు. 2. హారః=ముత్యాలపేరు; ఊర్ణనాభతంతుః=సాలెపురుఁగుదారము; అస్థి=ఎముక; భారతీ=సరస్వతి; ఇభరద=ఏనుఁగుదంతము; అభ్రకం=గిరిజము; శేషాహిః=ఆదిశేషుఁడు శర్కరా=పంచదార; దుగ్ధం=పాలు; దధి=పెరుఁగు; గంగా=స్వర్గనది; సుధా=అమృతము; జలం=నీరు 3 మృణాలం=తామరతూఁడు; సికతా=ఇసుక; హంసః=అంచ; బకః=కొంగ; కైరవః=కలువ; చామరం=సురటి; రంభాగర్భః=అరటిదూట, పుండరీకం=తెల్లఁదామర; శంఖః=శంఖము; కేతకం=మొగలిపువ్వు, నిర్ఝరః=ప్రవాహము; లోధ్రం=లొద్దుగపువ్వు; సింహః=సింగము; ధ్వజః=టెక్కెము; ఛత్రం=గొడుగు; చూర్ణం=సున్నము; శుక్తిః=ముత్యపుచిప్ప; కపర్దః=గవ్వ, ముక్తా=ముత్తెము; కుసుమం=పూవు; నక్షత్రం=రిక్క; దంతః=కోర; పుణ్యం=సుకృతము; ఉశనాః=శుక్రుఁడు; గుణః=సత్వగుణము; 5. కైలాసః=

వెండికొండ; కాశః=తెల్లుపువ్వు; కార్పాసః=ప్రత్తి; హాసః=నవ్వు, వాసవకుంజరః=ఐరావతము; నారదః=నారదుండు; పారదః=పాదరసము; కుందః=మొల్లమొగ్గ; ఖటికా=తెల్లనిపర్వత ధాతువిశేషము; (దీనిం జిత్రిపువనుల యందుపయోగింతురు) స్ఫటికః=స్ఫటికము మొదలగునవి; ఆదిశబ్దమువలనఁ గవిప్రయోగముల ననుసరించి యింకను కలవనిభావము)

## —కృష్ణవస్తువులు—

శ్లో॥ కృష్ణాని కేశవ సీరి చీర చంద్రాంక రాహవః।
వింధ్యాంజనాద్రివృక్షాహి వన భైరవ రాక్షసాః॥ 7
శివకంఠ ఘన ద్వైపాయన రామ ధనంజయాః।
శని ద్రుపదజా కాళీ కలి* కోల యమాసురాః॥ 8
కేశ కజ్జల కస్తూరీ రాజపట్ట విదూరజమ్।
విషా కాశ కుహూ శస్త్రి గురు పాప తమో నిశాః॥ 9
మషీ పంక మదాంభోధి యమునా ధూమ కోకిలాః।
గోలాంగూ లాస్య గుంజాస్య కాక ఖంజన కేకినః॥ 10
*గవలం తాల తాపింఛ శిలేందీవర వల్లయః।
రసా వద్భుత శృంగారౌ కటాక్షోఽలిః కనీనికా॥ 11
నీలీ జంబూఫలం ముస్తా కాచకృత్యాకు కీర్తయః।
భిల్లచ్ఛాయా గజాంగార ఖలాంతః కరణాదయః॥ 12

కేశవః=విష్ణువు; సీరిచీరం=బలభద్రునివస్త్రము; చంద్రాంకః=చంద్రుని కళంకము; రాహుః=రాహుగ్రహము; వింధ్యపర్వతము; అంజనాద్రిః=కాటుకకొండ; వృక్షః=చెట్టు, అహిః=సర్పము; వనం=అడవి. భైర

* కాల అనిపాఠాంతరము.
* (సరలం అనిపాఠాంతరం)

వః=కాలభైరవుఁడు;7.శివకంఠః=శివునికుత్తుక;ఘనః=మేఘము;ద్వైపాయనః=వ్యాసుఁడు;రామః=శ్రీరాముఁడు,ధనంజయః=అర్జునుఁడు;శనిః=శనిగ్రహము; ద్రుపదజా=ద్రౌపది; కాళీ=కాళీకాదేవి,కలిః=కలియుగము, కోలః=పంది యమః=యముఁడు, అసురః=రాక్షసవిశేషము; కేశః=జుట్టు, కజ్జలమ్=కాటుక, కస్తూరీ=మృగమదము, రాజపట్టం=రాటదేశపురవ్వ, విదూరజమ్=వైడూర్యమణి, విషమ్=విషము, అకారః=అకారము, కుహూః=అమావాస్య, శస్త్రం=లోహాయుధము; అగరు=పరిమళద్రవ్యవిశేషము, పాపః=దుష్కర్మము; తమః=చీకటిలేకతమోగుణము నిశా=రాత్రి 9. మషీ=మసి, పంకః=బురద; మదః=గజమదము, అంభోధిః=సముద్రము; యమునా=నదీవిశేషము ధూమః=పొగ, కోకిలః=కోయిల; గోలాంగూలాస్యః=వానరవిశేషము(కొండముచ్చు)యొక్కముఖము, గుంజాస్యః=గురివిందపూసయొక్కఅగ్రభాగము, కాకః=కాకి, ఖంజనః=కాటుకపిట్ట; కేకీ=నెమలి, 10. గవలం=గేదెకొమ్ము తాలః=తాడిచెట్టు, తాపింఛః=చీకటిమ్రాను, తిలాః=నువ్వులు;ఇందీవరమ్=నల్లగలువ;వల్లీ=లత; అద్భుతశృంగారరసౌ=అద్భుతరసము;శృంగారరసము, కటాక్షః=క్రేగంటిచూపు అలిః=తుమ్మెద, కనీనికా=కంటినల్లగుడ్డు; నీలీ=నీలిచెట్టు జంబూఫలం=నేరేడుపండు, ముస్తా=తుంగముస్తె; కాచః=గాజు; కృత్యా=శక్తివిశేషము; కుకీర్తిః=అపకీర్తి, భిల్లః=చెంచువాఁడు; ఛాయా=నీడ గజః=ఏనుఁగు అంగారః=బొగ్గు; ఖలాంతఃకరణం=దుర్మార్గునిచిత్తముమొదలయినవి నల్లనివస్తువులు.

పాలానవర్ణ వస్తువులు

వలాశా శుక శైవాల దూర్వా బాలతృణం బుధః
వంశాంకురో మరకతేంద్రనీలా ర్కహయాదయః॥ 13

శుకః=చిలుక; శైవాలః=నాచు; దూర్వా=గఱికగడ్డి; బాల

తృణం=లేతకసవు; బుధః=బుధగ్రహము; వంశాంకురః=వెదురుమొలక; మరకతమ్=మరకతమణి, ఇంద్రనీలమ్=ఇంద్రనీలమణి; అర్కహాయాః=సూర్యునిగుఱ్ఱములు, మొదలగునవి యాకుపచ్చనిరంగుగల వస్తువులు

ఎఱుపువస్తువులు.

శోణాని భౌమ తీక్ష్ణాంశు తామ్ర కుంకుమ తక్షకాః
గుంజేంద్ర గోప ఖద్యోత విద్యు త్కుంజర బిందవః॥ 14
దృగంతాధర జిహ్వా సృ జ్మాంస సిందూర ధాతవ
హింగుళం కుక్కుటశిఖా తేజ స్సారస మస్తకమ్॥ 15
మాణిక్యం హంసచం చ్వంఘ్రి శుకమర్కటయో ర్ముఖం
చకోర కోకిల పారావత నేత్రనఖాగ్న యః॥ 16
కౌసుంభ కింశు కాశోక జపా బంధూక పాటలం
కమలం దాడిమీపుష్పం బింబం కింపాక పల్లవౌ॥ 17
తాంబూలరాగో మంజిష్ఠా ల క్తకం రక్త చందనమ్
త్రేతా నఖక్షతం క్షత్రధర్మ రౌద్రరసాదయః॥ 18

భౌమః=అంగారకుఁడు; తీక్ష్ణాంశుః=సూర్యుఁడు; తామ్రం=రాగి, కుంకుమమ్=కుంకుమము, తక్షకః=సర్పవిశేషము, గుంజా=గురివెందగింజ, ఇంద్రగోపః=ఆరుద్రపురుగు; ఖద్యోతః=మెఱుఁగుఁబురువు; విద్యుత్=మెఱుపు; కుంజరబిందుః=ఏనుఁగుయొడలియందలి యెఱ్ఱనిమచ్చ; 14. దృగంతః=నేత్రాంతము; అధరః=మోవి;జిహ్వా=నాలుక; అసృక్=నెత్తురు; మాంసము, సిందూరః=చెందిరము, ధాతుః=గైరికాదిధాతువు; హింగుళం=ఇంగిలీకము; కుక్కుటశిఖా=కోడిజుట్టు; తేజః=పరితాపము; సారసమస్తకం=బెగ్గురుపిట్టశిరము. 15 మాణిక్యం=కెంపు; హంసచంచ్వంఘ్రి=హంసయొక్క ముట్టెయు;పాదమును; శుకమర్కటయోర్ముఖం=చిలుకయొక్కయు; కోతియొక్క యు

ముఖము; చకోరకోకిలపారావతనేత్రాణి=చకోరపక్షి;కోయిల . పావురము; వీనినేత్రములు; నఖం=గోరు; అగ్నిః=అగ్ని 16. కౌసుంభం=కుసుంభాపువ్వు; కింశుకం=మోదుగపువ్వు, అశోకం=అశోకపుష్పము జపా=దాసానిపువ్వు, బంధూకం=మంకెనపువ్వు; పాటలం=కలిగొట్టుపువ్వు; కమలం=పద్మము; దాడిమీపుష్పం=దానిమ్మపువ్వు; బింబం=దొండపండు; కింపాకం=ముషిణిపండు; పల్లవం=చిగురు; 17. తాంబూలరాగః=తాంబూలపుచాయ; మంజిష్ఠా=ఓషధివిశేషము; అలక్తకం=లత్తుక; రక్తచందనం=ఎఱ్ఱచందనము, త్రేతా=త్రేతాయుగము; నఖక్షతం=గోటినొక్కు, క్షత్రధర్మ=శౌర్యపరాక్రమాదులు, రౌద్రరసః=రౌద్రరసము మొదలయినవి ఎఱుపురంగుగలవస్తువులు.

—పీతవర్ణవస్తువులు—

పీతాని బ్రహ్మ జీవేంద్ర గరుడేశ్వర దృగ్జటాః
గౌరీ ద్వాపర గోమూత్ర మధువీరరసా రజః॥ 19.
హారిద్రా రోచనా రీతి గన్ధకే దీపచమ్పకే
కింజల్క వల్కలే శాలి హరితాల మనశ్శిలాః॥ 20
కర్ణికారం చక్రవాక వానరా శారికాముఖమ్ (పదమ్)
కేశ వాంశుక మండూక పరాగ కనకాదయః॥ 21

బ్రహ్మ=చతుర్ముఖుఁడు; జీవః=బృహస్పతి; ఇంద్రః=ఇంద్రుఁడు గరుడః=పక్షీంద్రుఁడు; ఈశ్వరదృగ్జటాః=శివునినేత్రములు; జటలును; గౌరీ=పార్వతి; ద్వాపరః=మూఁడవయుగము; గోమూత్రం=ఆవుపంచితము; మధు=తేనె, వీరరసః=వీరరసము, రజః=రజోగుణము; హారిద్రా=పసుపు; రోచనా=గోరోచనము; రీతిః=ఇత్తడి; గంధకమ్=గంధకము; దీపః=దీపము; చంపకమ్=సంపెఁగపువ్వు; కింజల్కమ్=పుష్పములయందలిపుప్పొడి; వల్కలమ్=నారచీర, శాలిః=వరి, హరి

తాళః=హరిదళము; మనశ్శిలా=మణిశిల; 20. కర్ణికారం=కొండగోగుపువ్వు; చక్రవాకః=చక్రవాకపక్షి, వానరః=కోతి; శారికాపదమ్=గోరింకపాదము, మండూకః=కప్ప; పరాగః=పుప్పొడి; కనకమ్=బంగారము, మొదలగునవిపసిమివర్ణముగలవి.

—ధూసరవర్ణవస్తువులు—

ధూసరాళీరజోలూతా కరభో గృహగోధికా
కపోతమూషీ కౌరంగ కాకకంఠ ఖరాదయః॥ 22

రజః=పరాగము, లూతా=సాలెపురుగు, కరభః=ఒంటె, గృహగోధికా=బల్లి, కపోతః=పావురము, మూషకః=ఎలుక, రంగః=సీసము; కాకః=కాకి, కంఠః=కుత్తుక ఖరః=గాడిద, మొదలగునవి ధూసరవర్ణముగలవస్తువులు.

—అలంకృతోపమానములు—

సురనికర కరాగ్ర వ్యగ్ర మంథాన శైల
క్షుభితతరళదుగ్ధాంభోధి కల్లోలకాంతిః।
తుహినగిరితనూజానమ్రభూతేశచూడా
గళితగగనగంగా ధౌతశీతాంశుగౌరః॥ 23

అవ:-ఉపమేయశోభాతిశయముకొఱకు విశేషణములచే నలంకరింపఁబడిన శ్వేతాదివర్ణవిశిష్టములగు నుపమానము లుదాహరింపఁబడుచున్నవి. అందు తెలుపునకు ఉదా॥ దేవతాసమూహముయొక్క హస్తాగ్రంబులందిరుగుచున్న మేరుపర్వతముచేఁదరువఁబడినదియు (కనుకనే) కలిగిపోవుచున్నదియునగు పాలకడలియొక్క మహోత్తరంగముల కాంతివంటికాంతిగలవాఁడు తుహిన...గౌరః=పార్వతిఁగూర్చివంగినశివునిశిరమునుండిజారుచున్న మిన్నేటిచేఁగడుగఁబడినచంద్రునివలెఁదెల్లనికాంతిగలవాఁడు. పత్నియకుపితయగుపరమేశ్వరి సనునయించుటకై యీశ్వరుఁడుపాదానతుండగుడు జటాజూటమునందు గంగకంటె

మీఁదుభాగమున ధరింపఁబడినచంద్రుఁడు క్రిందై గంగాజలముచేఁ గడుగఁబడుచున్నాఁడని భావము. ఇటపార్వతిని "తుహినగిరితనూజా" అను పదముచేఁ బేర్కొని యామెయందుఁగూడ శ్వేతత్వమును సంభావింపఁజేసియున్నాఁడు. శ్వేతాదివస్తుసముదాయము నొకచోఁ గూర్చి వర్ణ్యపదార్థమున కత్యంతశోభాచమత్కృతుల సం[illegible]పవలెననుటయే కవియొక్క ముఖ్యోద్దేశము. ఇట్లంతను గ్రహించునది.

హిమకరణ మరీచి వ్యూహ విభ్రాజమాన
క్షితిధరపతి చూడాజాన్వవీకల్పకాంతిః।
గిరిశమకుట చంద్రజ్యోతి రుద్యోతమాన
స్ఫటిక శిఖరి శృంగస్పర్ధమానాంగకాంతిః॥ 24

హిమకిరణ......కాంతిః=చంద్రకిరణసమూహముచేఁబ్రకాశించుచున్న హిమవత్పర్వతముయొక్క శిఖరమందలి గంగతో సమానమగు కాంతిగలవాఁడు గిరి......కాంతిః=శివునిశిరమునందలిచంద్రుని యొక్క కాంతిచేఁబ్రకాశించుచున్న కైలాసపర్వతశిఖరమును ద్వేషించుచున్న దేహ కాంతిగలవాఁడు.

—కృష్ణవస్తూపమానములు—

మకుటగళిత గంగానీర కల్లోల మాలా
స్నపిత గిరిశ కంఠ స్పష్టరు గ్దేహయష్టిః।
అభినవ జలవాహ వ్యూహ ధారావిశు ద్ధాం
జనశిఖరి గరీయః శృంగతుంగాంగలక్ష్మీః॥ 25

మకుట......యష్టిః=శిరమునుండి జారుచున్న గంగోదకముల యొక్క తరంగపంక్తులచేఁ దడుపఁబడిన శివునికంఠముయొక్క స్పష్టమయిన కాంతిగల దేహముగలవాఁడు, 2 అభిన......లక్ష్మీః=నూతన మేఘసంఘముల వర్షధారలచే నిర్మలమగుకాటుకకొండయొక్క శ్రేష్ఠ

మయిన శృంగమువంటి విస్తారమగు దేహకాంతిగలవాఁడు (ఇదినలు పునకు ఉదాహరణము)

దినపరివృఢపుత్రీ గర్భ నీలారవింద
ప్రసృమర మధుపాలీపక్షతి ప్రఖ్య లక్ష్మా।
జలశయన శరీర స్ఫారరోచిః ప్రపంచ
స్ఫురిత సరి దధీశభ్రాజమానాంగయష్టిః॥ 26.

దిన......క్ష్మా=యమునానదీ మధ్యమునందలి నల్లనిపద్మములయందు విలసిల్లు తుమ్మెదలయొక్క పక్షమూలములతో సదృశమగు శోభగలవాఁడు, జల......ష్టిః=విష్ణునిశరీరముయొక్క విస్తారమగు కాంతినమూహముచేఁ బ్రకాశింపఁజేయఁబడిన సముద్రునివలెఁ దేజరిల్లుదేహముగలవాఁడు.

—రక్తవర్ణోపమానములు—

మసృణ ఘుసృణ పంకా భ్యంగ చంచ న్మృగాక్షీ
కుచకలశ పిధానో ద్దామ కౌసుంభ కాంతిః।
తరుణ తరణి కాంతి వ్రాత సంసర్గ రంగ
త్కమలదళ నికాయ ప్రాయ కాయ ప్రభోర్మిః॥ 27

మృదువైన కుంకుమపంకముయొక్క పూఁతచే నొప్పుచుండెడు స్త్రీలకుచకలశములమీఁది వస్త్రముపై విలసిల్లునత్యధికమగు కుసుమపువ్వుయొక్క కాంతిగలవాఁడు, తరుణ.....ర్మిః = బాలసూర్యుని కాంతిపుంజసంసర్గముచే వికసించిన పద్మపత్రములసమూహముతోఁ దుల్యమయిన దేహకాంతులయొక్క తరంగములుగలవాఁడు.

అభినవ రవిరశ్మి ద్యోతిత ప్రాచ్యభూభృ
చ్ఛిఖర లసదశోక స్మేరపుష్పోపమానః।
పరికుపిత మృగాక్షీ లోచన ప్రాంత రోచి
శ్ఛురితకమల కాంతోత్తంస సంకాశకాంతిః॥

అబినవ......మానః=లేతసూర్యునికిరణములచేఁబ్రకాశింపఁజేయఁబడిన యుదయాద్రియొక్క శిఖరమునఁనొప్పుచుండెడునశోకవృక్షముయొక్క వికసించినపుష్పములుపమానముగాఁగలవాఁడు. పరి.....కాంతిః=ప్రణయకుపితయగు నాయికయొక్క నేత్రాంతములయందలి(ఎఱ్ఱని) కాంతులచే పూయఁబడినపద్మములనెడు కర్ణభూషణములతోఁ దుల్యమగుకాంతిగలవాఁడు.

—పీతవర్ణోపమానములు—

మధురిపు పదనిర్య జ్జాహ్నవీ వారిపూర
స్నపిత గరుడపక్ష ప్రఖ్య సంలక్ష్య కాంతిః।
తరుణ కిరణమాలిస్ఫూర్జ దంశుప్రవాహ
స్మితకనక సరోజవ్యూహతుల్యాంగకాంతిః॥ 29

మధు. ....తిః=విష్ణునిపాదమునుండి బయలువెడలిన గంగాప్రవాహముచేఁ గడుగఁబడిన గరుడునిఱెక్కలతో సమానమైన దర్శనీయమగుకాంతిగలవాఁడు;తరుణ.....కాంతిః=బాలసూర్యునియొక్క ప్రకాశించుచున్న కిరణపరంపరలచే వికసించినబంగారు పద్మములయొక్క సమూహముతోఁ దుల్యమగు దేహకాంతిగలవాఁడు.

జలధర నికురం బోద్దామ ధారా నిపాత
స్నపిత కనక శైలస్పర్ధి వర్ధిష్ణు కాంతిః। తరుణతర మృగాక్షీ
గండ రోచిఃప్రపంచ చ్ఛురిత కనక కర్ణోత్తంస సంకాశకాంతిః॥

జలధర......తిః=మేఘములయొక్క అధికమైన వర్షధారాసంపాతముచే నిర్మలముగాచేయఁబడిన మేరుపర్వతమును ద్వేషించుచున్నదియు వృద్ధినొందుచున్నదియు నగు కాంతిగలవాఁడు తరుణ......తిః=నూత్నయౌవనవతియగుస్త్రీయొక్క చెక్కిళ్ళసంబంధమగు కాంతిపుంజములచే వ్యాప్తమయిన కర్ణాలంకారములగు బంగారుపుష్పములతో (లేక) సంపెఁగపూవులతో సమానమగు కాంతిగలవాఁడు.

## —సాదృశ్యములు—

అమరనికర యాచ్ఞా విస్ఫురత్కామధేను
స్తనగళిత పయోవద్భారతీ భాతి యస్య
హిమకిరణ మయూఖ వ్రాతభిన్నేందుకాంత
ప్రసరదమృతతుల్యా యస్యవాచోవిభాంతి॥

దేవసంఘములయొక్క ప్రార్థనలచేనలరినకామధేనువుయొక్క స్తనములనుండి స్రవించుచున్న క్షీరములవలెనెవని వాణిప్రకాశించుచున్నదో హిమ....తి=చంద్రునియొక్క కిరణజాలములచేఁ గరగింపఁబడిన చంద్రకాంతమణులవలన స్రవించుచున్న యమృతమువలెనెవని వాక్కులు ప్రకాశించుచున్నవో.

దనుతనుజ విపక్ష క్షుబ్ధ దుగ్ధాబ్ధి గర్భో
ల్లసదమృత సమానా రేజిరే యస్యవాచః।
మదనదహన చూడా చంద్రరోచిష్ణు గంగా
లహరిభరసనాభిశ్శోభతేయస్యవాణీ॥ 32

దనుః......చః= దేవతలచే మథింపఁబడిన పాలకడలియొక్క మధ్యమునంబ్రకాసించుచున్న యమృతమువలె నెవనివాక్కులుబ్రకాశించుచున్నవో మదన.....ణీ=శివునిశిరమునందలి చంద్రునిచేఁ బ్రకాశించుచున్న గంగాతరంగసంఘములతో సమానముగ నెవ్వనివాణిబ్రకాశించుచున్నదో (సః=అతఁడుసర్వోత్కృష్టస్సన్ జయతి=సర్వోత్కృష్టుఁడై జయించుచున్నాఁడు) ఇట్లు శ్వేతాదివర్ణవిశిష్టములగు నుపమానవస్తువులచే ననంతములగు భావములనుగూర్చి వర్ణింపవచ్చును. ఎయేవస్తువు లేవర్ణములుకలవియో తొలుతనే చెప్పఁబడుటచే నిటవివరింపలేదు.

ఇది శ్లేషాఖ్యద్వితీయస్తబకమున
వర్ణమను ద్వితీయ కుసుమము.

## శ్లేషస్తబకము. 2

## 3 ప్రకీర్ణకుసుమము

అవ—పూర్వప్రకరణమున నేయేసమయములయందేయేపదార్థములను వర్ణింపవలయునో యావిషయమునుఁజెప్పియున్నాఁడు. పదార్థమునువర్ణింపవనసిన నద్దానియొక్క అవయవములును శాంత్యాదిగుణములు, సమష్టిసౌందర్యము, కీర్తిప్రతిష్ఠాదులు మొదలగునవి వర్ణింపఁబడవలయు. ముఖాద్యవయవములనువర్ణించుచో వాని యాకారములెట్టివి, అం లివర్ణ్యగుణములెవ్వి, అందులకై యుపమానములుగ నే వస్తువులను స్వీకరింపవచ్చును? సర్వాలంకారమూలమగు సాదృశ్యమునే యేపదార్థముల కేయేగుణములఁబట్టి పరిగ్రహింపవలయు, నిత్యాదికమును గమనించినగాని కవిత్వనిర్మాణమాలవడనేరదు. అందులకై యావిషయములను యథాయోగ్యముగ నీప్రకీర్ణకుసుమమున వివరింపఁబోవుచున్నాఁడు. అందు కే వలతర్తులములు. సామాన్యవర్తులములు, తీవ్రములు, వక్రములు ఇత్యాదిగ వస్తుసముదాయమును పలుదెరంగుల విభజించి తొలుతసంపూర్ణ గర్భవృత్తములగు పదార్థములఁ జెప్పుచున్నాఁడు.

సంపూర్ణగర్భవృత్తములు( కేవలము గుండ్రముగానుండుపదార్థములు)

సంపూర్ణ గర్భవృత్తాని ముఖపద్మేందు దర్పణాః
చక్రాకారఘట్ట తిలక మృదంగపుట శాణకాః॥ 1
ఆవర్తః కమఠో లూతాగృహం ఛత్ర మపూపకం
ఆలవాల మహీ జాల చర్మకం స్థాలకాదయః॥ 2

ముఖము, పద్మము, చంద్రుఁడు, అద్దము, చక్రాయుధము, బావినుండి నీరుతోడుగిలక; నుదుటిబొట్టు, మద్దెలమూఁత, సాన, నీటిసుడి, తాఁబేలు. సాలెగూఁడు, గొడుగు, అప్పము, చెట్లపాదు, భూమి వల, డాలు, కంచము, ఇత్యాదులుసంపూర్ణగర్భవృత్తములు.

## వృత్తవస్తువులు.

వృత్తాని (రా) బాహు నారంగ స్కంధ ధమ్మిల్ల మోదకాః
రథాంగ లావక కకు త్కుంభి కుంభాండజాదయః॥ 3
కర్ణపాశ భుజాపాశా కృష్ణచాప ఘటాననం
ముద్రికా పరిఖా యోగ పట్టహార స్రగాదయః॥ 4

భుజము, నారింజపండు, భుజశిరస్సు, కొప్పు, ఉండ్రము, చక్రవాకము, లావుకపిట్ట, ఎద్దుయొక్క మూపురము, గజకుంభము, పక్షిగుడ్డు, చెవిరంధ్రము; ఆలింగనమునందలి భుజసంయోగము, ఎక్కుబెట్టఁబడిన ధనుస్సు, కడవయొక్క అంచు, ఉంగరము అగడ్త * యోగాభ్యాసమునందుజానుపృష్ఠములకుచుట్టుకొనుపటకా) మౌక్తికహారము; పుష్పమాల మొదలిగునవి సామాన్యవృత్తములు.

## —త్రికోణవస్తువులు—

త్రికోణాని హ లేశాక్షి కామాఖ్యా వహ్నిమండలాః
సంధ్యక్షరాది దంభోళి శృంగాట శకటాదయః॥ 5

నాగలి; శివుని మూడవకన్ను; మూడుకోణములుగల యోనియంత్రము; త్రేతాగ్నిస్థానము, సంధ్యక్షరాదివర్ణము (అనగా ఏచ్ లు సంధివర్ణములు, అందు మొదటి వర్ణమగు ఏ*కారము) వజ్రాయుధము; పరికెగడ్డ (అనగా నొకజాతి దుంప) బండి మొదలగునవి త్రికోణరూపములు.

## —: వక్రవస్తువులు :—

వక్రా వ్యాలక ఫాల భ్రూ నఖాంకోంకుశ కుంచికాః
భగ్నకంకణ బాలేందు దాత్ర కుద్దాల చంద్రకాః॥ 6

---

* పృష్ఠజానోర్వస్సమాయోగే వస్త్రంపలయవద్దృఢం
పరివేష్ట్యయదూర్ధ్వజ్ఞస్తిష్ఠేత్తద్యోగపట్టకం॥

శుకాస్యం కింశుకం విద్యు త్కటాక్షేంద్రధనుః ఫణాః।
పురోధఃకర కో శేభదంత సింహ నఖాదయః॥ 7

ముంగురులు, నడురు, కనుబొమలు, నఖచిహ్నములు, అంకుశము, కుంచెకోల, కంకణముయొక్క ముక్క, (గాజులు మొదలగునవికంకణములు) నూతనచంద్రుఁడు, కొడవలి, దుంపలద్రవ్వు ఆయుధవిశేషము, నెమలికన్ను, చిలుకముట్టె, మోదుగపువ్వు, మెఱపు, క్రీగంటిచూపు, ఇంద్రధనుస్సు, పాముపడగ, పురోహితుని హస్తము, (ఆశీర్వాదముకొఱకు వక్రముగా నెత్తఁబడినదని గ్రహింపవలసియున్నది) ఏనుఁగు దంతము, సింహముయొక్క గోరు, మొదలగువానికి వక్రత్వమువర్ణించవలెను.

—. తీక్ష్ణవస్తువులు :—

తీక్ష్ణాని ప్రతిభా హీర కటాక్షా దుర్వచో నఖాః
లవణం సూర్యకిరణో యవక్షారః కుశాంకురః॥ 8

* నూతనవికాసముగలబుద్ధి, వజ్రము, క్రీగంటిచూపు, దుష్టవాక్యము, గోళ్ళు, ఉప్పు, సూర్యకిరణము, యవక్షారము, దర్భయొక్క మొలక, వీనికి తీవ్రత్వమును వర్ణించవలెను.

—: గొప్పవస్తువులు :—

గురూణి సన్మనః శ్రోణి కవాట స్తన బుద్ధయః
సజ్జనులమనస్సు, స్త్రీలనితంబము, తలుపు, కుచము, బుద్ధి, వీనికి గొప్పతనము వర్ణించవలెను.

—: సుఖకరములు :—

సుఖదాని శశీ గీత పుష్ప లక్ష్మీ సుతోద్భవాః॥ 9
నష్టాప్తి స్వస్వ ప్రహాలబ్ధి వియుక్త ప్రియ సంగమాః॥
దాతృస్వాతంత్ర్య సన్మైత్రి విద్యా సంతోష సూక్తయః॥ 10

చంద్రుఁడు, గానము, పుష్పము, సంపద, పుత్రజననము, పోయిన వస్తువు దొరకుట, తనకోరిక సఫలమగుట, వియోగమునుఁబొందిన ప్రి

యుని కలయుట, దాత, స్వతంత్రిత, మంచిస్నేహితుఁడు, విద్య, సంతోషము, సుభాషితము నిత్యాదుల సుఖకరములుఁగా వర్ణింపఁబలెను.

—. దుఃఖకరములు .—

దుఃఖాని పారతంత్ర్యాధి వ్యాధి మానచ్యుతి ద్విషః
కుభార్యా నైస్వ కుగ్రామవాస కుస్వామిసేవనమ్॥ 11
కన్యాబహుత్వం వృద్ధత్వం నివాసః పరవేశ్మని
వర్షాప్రవాసో ద్వైభార్యే కుభృత్యో ౽ర్థహాలం కృషా॥ 12

**పరాధీనత్వము, మనోవ్యథ**, రోగము, మానోగర్వభంగము **శత్రువు**, దుష్టభార్య, దారిద్ర్యము, కుగ్రామమున నివసించుట, అల్పునిసేవించుట, పుత్రికాబాహుళ్యము, ముసలితనము, పరగృహనివాసము, వర్షాకాలమున దేశాంతర సంచారము, ఇద్దరుభార్యలుగల్గుట, దుష్టసేవకుఁడు, వ్యవసాయమున నాగళ్లు చాలకుండుట, ఇత్యాదులు దుఃఖకరములుగా వర్ణింపవలయును.

—: స్థిరములు .—

స్థిరా న్యాజౌ భట స్సాధ్వీ ధర్మాధర్మౌ సతాంమనః

యుద్ధమునందలి భటుఁడు; పతివ్రత, ధర్మము, అధర్మము, సజ్జనులమనస్సు, ఇవి స్థిరవస్తువులు.

—. అస్థిరములు .—

అస్థిరా న్యబలా దోలాపాంగ యౌవన చంచలాః॥ 13
స్వామిప్రసా దేభకర్ణ స్వప్న మత్స్య కపిశ్రియః

ఉవిద, ఉయ్యేల, కేఁగన్ను, యౌవనము, మెఱుపు, ప్రభువు యొక్క అనుగ్రహము, ఏనుఁగుచెవులు, స్వప్నము, చేప, కోతి, లక్ష్మి, ఇవి యస్థిరములుగా వర్ణింపవలెను.

—: మందగాములు :—

మందగాని శని జ్ఞాని వృష హంస గజస్త్రియః॥ 14

శనిగ్రహము, జ్ఞానవంతుఁడు ఎద్దు, అంచ, ఏనుఁగు, యువతి, ఇవి మందముగా నడచువానిఁగా వర్ణించవలెను.

—: క్రూరస్వరములు. :—

క్రూరస్వరాః కాక వృక వరా హోష్ట్రాశ్చ గర్దభాః।

కాకి; తోఁడేలు, పంది, ఒంటె, గుఱ్ఱము, గాడిదె, ఇవి క్రూర స్వరముగలవి.

—బలిష్ఠములు—

బలిష్ఠా న్యనిలో విష్ణు ర్గరుడో హనుమాన్ యమః॥ 15
మహావరాహ శ్శరభ స్సత్ప్రతిజ్ఞా గజః పృథుః।
హలీ వాలీ బలి ర్భీమ స్సతీ శేష పురాకృతమ్॥ 16

వాయువు, విష్ణువు, గరుడుఁడు, హనుమంతుఁడు, యముఁడు, ఆదివరాహము; శరభమృగము, సజ్జనుని ప్రతిన, ఏనుఁగు, పృథుచక్రవర్తి; బలభద్రుఁడు, వాలి, బలిచక్రవర్తి, భీముఁడు, పతివ్రత, ఆదిశేషుఁడు, పురాకృతకర్మము, నివి బలిష్టములుగా వర్ణింపవలెను.

—రూపవంతులు—

సురూపా నకు లైలాశ్వి నలకూబర మన్మథాః।

నకులుఁడు, పురూరవుఁడు, అశ్వినిదేవతలు, నలకూబరుఁడు, మన్మథుఁడు వీరు రూపవంతులు.

—ఉష్ణవస్తువులు—

ఉష్ణాని స్మర తాపాధి పరితాపా గిర్వచ స్తపః॥ 17

విరహవేదన; మనోవ్యథ, పరితాపము, దుష్టవాక్యము, తపము, ఇవి యుష్ణవస్తువులు.

—మధురవస్తువులు—

మధురాణి విదగ్ధోక్తి ప్రియాధర శశిత్విషః।

ప్రౌఢభాషణము, స్త్రీలయధరోష్ఠము, చంద్రికాంతులు, ఇవి మధురవస్తువులు.

—ఆరోప్యగుణములు—

ఔదార్య స్థైర్య గాంభీర్య శౌర్య సౌందర్య శక్తయః॥ 18
మాధు ర్యైశ్వర్య చాతుర్య మర్యాదా క్రౌర్య కీర్తయః।
తేజ స్తారుణ్య షాడ్గుణ్య సౌలక్షణ్య రణజ్ఞతాః॥ 29
బ్రహ్మణ్య దానదాక్షిణ్య శీలశౌచ సువేషతాః।
సత్యౌచిత్య కలావత్వ మాన భక్తి కృతజ్ఞతాః॥ 20
దృఢప్రతిజ్ఞతా ప్రజ్ఞా శ్రద్ధా మేధోద్యమక్షమాః।
దయా నయార్జవాచార సంతోష మితభాషితాః॥ 21
విద్యా వివేక వినయారోగ్య సౌభాగ్య వక్తృతాః।

నాయకసామాన్యముగా నారోపింపఁదగిన గుణములఁ జెప్పుచున్నాఁడు ఆధిక్యము, ధైర్యము, గంభీరత్వము, శూరత్వము, అందము, సామర్థ్యము, మధురత్వము, ఐశ్వర్యము, నైపుణ్యము, మర్యాద, శాంతత్వము; కీర్తి, * అభిమానము, యౌవనము, సంధివిగ్రహాదులు: మంచిలక్షణములుగలుగుట, యుద్ధనైపుణ్యము 19. బ్రాహ్మణులయందిష్టము; దానము, పరకార్యనిర్వాహణాసక్తి; సత్స్వభావము; శుచిత్వము, మంచివేషము; సత్యము; ఉచితత్వము, శాస్త్రజ్ఞత పెద్దలయెడలభక్తి, చేసినమేలుమరవకుండుట, 20. ఆడినమాటతప్పకుండుట, వికాసముగలబుద్ధి, శ్రద్ధ, ధారణగలబుద్ధి, ప్రయత్నము, ఓరిమి; దయ, నీతి, తిన్ననినడవడి, ఆచారము, సంతోషము, మితసంభాషణము. 21. జ్ఞానము, యుక్తాయుక్తపరిజ్ఞానము? నమ్రత ఆరోగ్యము; మనోహరత్వము-వక్తృత్వము.

ఉత్సాహిత్వ కులీనత్వ నిర్దోషత్వ మహేచ్ఛతాః॥ 32

* అధిక్షేపాద్యసహనం తేజః ప్రాణాత్యయేష్వపి.

స్వారాధ్య తోషకారి త్వా భయాస్తి, క్యేంగితజ్ఞతాః
ప్రసాద ప్రతిభా ఽధృష్యా ఽభిగమ్య సుసహాయతాః॥ 23
శ్రీర్మాహాత్మ్య మహారంభ నిర్దంభ త్వాఽఘభీతతా।
బహుశ్రుతత్వ సౌజన్య పరిచ్ఛేదా ప్రమాదితాః॥ 24
జితేంద్రియ త్వాగర్వత్వ ధర్మాకథనతాదయః।

ఉత్సాహముగలుగుట, సత్కులమునఁబుట్టుట: దోషములులే కుండుట; ఉదారములగు కోరికలుగలుగుట, 22సుఖముగా సేవింపఁదగి యుండుట; సంతోషప్రదుఁడౌట, భయరాహిత్యము, వేదశాస్త్రము లయందు నమ్మిక: హృద్గతభావపరిజ్ఞాతృత్వము; ఆగ్రహము; బుద్ధి విశేషము, తిరస్కరింపశక్యముగాకుండుట, పొందగియుండుట; (చన వరితనము) మంచిసహాయుఁడగుట. 23. సంపద, ప్రభావము, అధిక మైనయుపక్రమము; (మహత్కార్యారంభము) దంభరాహిత్యము; పాపమువలనిభయము, అధికపాండిత్యము, సౌజన్యము, దేశకాల విభాగములఁజేయుట, ప్రమాదమును బొందకుండుట. 24 ఇంద్రియ నిగ్రహత్వము; గర్వరాహిత్యము; ఎట్టియెడలనైనను స్వధర్మమును స్తుతిచేసుకొనకుండుట, ఇత్యాదిగుణముల నారోపింపవలయును.

### వర్ణనీయసర్వాంగకథనము

ప్రపదాంఘ్రి గుల్ఫ పార్ష్ణి జంఘాజానూరు వంక్షణమ్
కటి త్రిక నితంబ స్ఫిక్ వ స్త్యుపస్థ కకుందరమ్॥ 25
జఘనం జఠరం నాభివళి వక్షోజ చూచుకం
క్రోడో రో జత్రు పృష్ఠాంస కక్ష దోఃపార్శ్వ మధ్యమం॥ 26
ప్రగండః కూర్పరో హస్తః ప్రకోష్ఠో మణిబంధనం
అంగు ళ్యంగుష్ఠ కరభ నఖ పర్వ చపేటకమ్॥ 27

పాదాగ్రము; పాదము;చీలమండ, మడమ; పిక్కలు;మోకాళ్ళు; తొడలు; ఊరుసంధి; కటిప్రదేశము;వెన్నెముకయొక్కక్రిందిభాగము; కటిపశ్చాద్భాగము; పిఱుదుల ఔన్నత్యము;నాభి క్రిందిభాగ

ము; గుహ్యేంద్రియము (ప్రహానసనాదులయందు) పిఱుదులమీఁది చిఱిగుంటలు 25. కటిపురోభాగము; గర్భము;నాభి,వళులు,కుచములు; చనుమొనలు, బాహువుల మధ్యప్రదేశము; వక్షము;మెడక్రొంకులు వీఁపు;భుజశిరము;బాహుమూలములు,బాహువులు,ప్రక్కలు;నడుము; 20. దండచేయి;మోఁచెయ్యి, హస్తము;ముంజేయి; మణికట్టు;వ్రేళ్ళు; బొటనవ్రేలు; మణిబంధము; మొదలుకనిష్ఠికాగ్రమువఱకును వెలుపల గల ప్రదేశము; గోళ్ళు;వ్రేలికణుపులు, అరచేయి. 27

కంఠః శిరోధరా శ్మశ్రు ముఖాోష్ఠ చిబుకం హనుః
సృక్క తాలు రదా జిహ్వా నాసా భ్రూ గండ లోచనం॥ 28
అపాంగ స్తారకా కర్ణ ఫాల మస్తక మూర్ధజాః
యథాసంభవ మేతేషు వర్ణ్యం స్త్రీపుంసయో ర్బుధైః॥ 29

కుత్తుక; మెడ, ముఖరోమములు,ముఖము,అధరోష్ఠము, గడ్డము; చెక్కిలిమీఁదిభాగము, ఓష్ఠప్రాంతము లోదవడ;దంతములు;నాలుక; ముక్కు; కనుబొమలు,చెక్కిళ్ళు,నేత్రములు; క్రేఁగన్నులు; కనుపాపలు; చెవులు;నుదురు;శిరము; కేశములు, వీనిని స్త్రీపురుషులయందు యథోచితముగా వర్ణింపవలయును.

పాదాదిప్రత్యంగవర్ణనము

1. విప్రపదమనోహరో విష్ణువక్షఃస్థలవత్। 2. ద్విపాద రచిత స్థితి ర్యాభిమవత్। 3. సదాచరణస్థితిం బిభ్రన్నృపవత్। 4. గూఢపాదగ్రంథి ర్గ్రంథ రాదివత్। 5. శుద్ధపార్ష్ణి ర్విజగీషువత్। 6 జంఘాలనతాకాంతి శ్చందవత్। 7. సజ్జానుగత వైభవో ధనికవత్ ।8 రమ్యోరుకాంతిః కందర్పవత్। 9 సువంక్షణేన హర్షయన్ గణేశవత్। 10 కటికాంతస్థితిం బిభ్ర న్నృపవత్। 11 సత్రికామోదితో యజ్ఞపురుషవత్। 12 సదామనితంబాలంకృతో నందకుమారవత్। 13 నవమిస్తితకాంతి రాషాఢాంతరమ్య భూభాగవత్।

అవ-ఇపుడు పూర్వోక్తమగు ప్రత్యంగమును శ్లిష్టోపమానము లచే వర్ణించి చూపుచున్నాఁడు. ఇందు ప్రతివాక్యమునను మొదటియర్థము ప్రకృతవర్ణనీయాంగపరముగను రెండవయర్థ ముపమానపరముగను యోచించుకొనునది.—

1. విష్ణు.. త్=విష్ణునివక్షమువలె కూశియున్న విప్రపద=పాదాగ్రముచేత, మనోహరః=రమ్యమైనవాఁడు (పక్షాంతరము) విప్ర=బ్రాహ్మణునియొక్క పద=పాదముచే, మనోహరః=రమ్యమైనది (భృగుమహర్షి యొకానొకసమయమున విష్ణువక్షఃస్థలమునఁ దన్నెనని పురాణకథ గలదు) 2. భూమినత్=భూమివలె; ద్వి తిః-ద్వి=రెండయిన. పాద= పాదములచేత, రచిత=చేయఁబడిన స్థితిః=ఉనికికలవాఁడు ప. ద్విప=ఏనుఁగులయొక్క, ఆదర=ఆసక్తిచేత చిత=సంపాదింపఁబడిన స్థితిః=ఉనికికలవాఁడు, (దిగ్గజములచే వహింపఁబడుచున్నదని భావము) 3 నృపవత్=రాజువలె; సదా=ఎల్లప్పుడును చరణస్థితిం=పాదములయొక్కస్థితిని, బిభ్రత్=భరించుచున్నది. ప. సదాచ=ఎల్లప్పుడును, రణ=యుద్ధమందలి, స్థితిమ్=ఉనికిని, బిభ్రత్=భరించుచున్నవాఁడు, 4. మంథరాద్రివత్=మంథరాద్రివలె; గూఢ=గుప్తమయిన, పాదగ్రంధిః=చీలమండగలవాఁడు; గూఢపాద=సర్పముయొక్క, గ్రంథిః=ముడికలది. (సముద్రమథనసమయమున మందరపర్వతమునకు వాసుకిని చుట్టిరని పురాణము) 5. విజిగీషువత్=జయేచ్ఛగలవాని వలె, శుద్ధపార్ష్ణిః=నిర్దుష్టమగు మడమగలవాఁడు, ప. శుద్ధ=శత్రురహితమయిన, పార్ష్ణిః=వెనుకభాగముగలవాఁడు. 6 చంద్రవత్=చంద్రునివలె, జంఘా=పిక్కలయందు, లసత్=ప్రకాశించుచున్న, కాంతిః=కాంతిగలవాఁడు, ప. జంఘాల=వ్యాపించుచున్న స్వభావముకల, సత్కాంతిః=మంచికాంతిగలవాఁడు 7 ధనికవ

త్=ధనవంతునివలె, సజ్జా-వః=యోగ్యమయిన మోకాళ్ళయందు, గత=పొందఁబడిన, వైభవః=శోభగలవాఁడు, సజ్జ=సత్పురుషులచేత, అనుగత=అనుసరింపఁబడిన, వైభవః=సంపదగలవాఁడు, 8 కందర్పవత్=సుమశరునివలె, రమ్యోః=సుందరమగు, ఊరు=తొడలయొక్క కాంతిః=కాంతిగలవాఁడు, ప. రమ్యా=సుందరమైనట్టియు, ఉరు=విస్తారమయినట్టియు, కాంతిః=కాంతిగలవాఁడు, 9 గణేశవత్=విఘ్నేశ్వరుని వలె, సు=యోగ్యమయిన, వంక్షణేన=ఊరుసంధులచేత, హర్షయన్=సంతోషింపజేయువాఁడు (ప) సువం=తల్లిని క్షణేన=క్షణమాత్రముచేత, హర్షయన్=సంతోషింపఁజేయువాఁడు, 10. నృపవత్=రాజువలె; కటి-తిం...కటి=శ్రోణిభాగముయొక్క, కాంత=రమ్యమయిన, స్థితిం=ఉనికిని, బిభ్రత్=భరించువాఁడు, కటి=ఏనుఁగులచేత, కాంత=రమ్యమయిన, స్థితిం=ఉనికిని; బిభ్రత్=భరించువాఁడు; 11. యజ్ఞ. . .త్=విష్ణునివలె, సత్=యోగ్యమయిన, త్రిక=పృష్ఠాధరప్రదేశముచే, ఆమోదతః=సంతసించువాఁడు, సత్రి=యజమానుని యొక్క; కామ=కోర్కెల కొఱకు; ఉదితః=ఉత్పన్నమైనవాఁడు; 12. నంద.... త్=కృష్ణుని వలె సదామః=మొలనూలితోఁ గూడియున్న, నితంబ=కటిపశ్చాద్భాగముచే అలంకృతః=అలంకరింపఁబడినది, ప. సదామనితంబ=స్త్రీలచేత (లేక త్రాటితోఁగూడినకటిప్రదేశముచే) అలంకృతః=అలంకరింపఁబడినవాఁడు (బాల్యమునందు తల్లిచే కృష్ణుఁడు త్రాటిచేకట్టబడెను) 13. ఆషా.... ..వత్-ఆషాఢాంత=ఆషాఢమాసాంతమున, రమ్యా=సుందరమయిన,భూభాగవత్=భూతలమువలె; నవస్తిమితకాంతిః=పొత్తికడుపునందమితమైనకాంతిగలది; ప. నవ=నూతనమైనట్టియు, స్తిమిత=నిశ్చలమయినట్టియు; కాంతిః=కాంతిగలది,

14. సుధీరోపస్థామోఁదితోఁ ఉజ్జునవత్ 15. స్వదారోమాపేశల స్సుభగవత్;16. నవకకుందరచితశోభశ్శిశిరవత్;17. సదాపిచండనంరంభో

నృపవత్; 18. నాభిభూతస్థితింవహన్ మనస్వివత్; 19. ధృతవలిశోభితః కైవర్తవత్, 20 ద్విపయోధరసాటోపా నృపవత్, 21. మంజులకుచాగ్రం బిభ్రద్వనవత్ 22. ఉచ్చైరంకసమన్వితో దుష్కులవత్ 23. రమ్యారోమాన్వితో. రల్లకవత్, 24. సదాదీర్ఘపృష్ఠవిరాజితః పాతాలవత్ ॥

14. అర్జునవత్=పార్థునివలె; సుధీర=కామోద్రేకసహితముగ; ఉపస్థ=గుహ్యేంద్రియముచేత; ఆమోదిత=సంతోషించువాఁడు. ప.సుధీ=మంచిబుద్ధిచేతను, రోష=బాణములచేతను స్థామ=స్థైర్యముచేతను; ఉదితః=వృద్ధిఁబొందినవాఁడు, 15. శిశిరవత్=శిశిరకాలమువలె, నవ=నూతనమైన, కకుందర=పిఱుఁదులమీఁదిచిఱుగుంటలచేత, చిత=సంపాదింపఁబడిన, శోభః=శోభగలది. ప. నవక=నూతనమైన. కుంద=మొల్లమొగ్గలచేత, రచిత=చెయఁబడిన, శోభః=శోభగలది; 16. శుభగవత్=అందగానివలె సర్వదా=ఎల్లప్పుడును; ఆరోహ=జఘనప్రదేశముచేత, పేశలః=రమ్యమయినది, ప. సర్వ=సమస్తమయిన; దార=భార్యలయొక్క, ఊహ=వితర్కములయందు, పేశలః=సమర్థుఁడు. 17.నృపవత్=రాజువలె, సదా=ఎల్లప్పుడును, పిచండ=బొజ్జయొక్క; సంరంభః=తొందరగలవాఁడు;ప.సదాపి=ఎల్లప్పుడును,చండ=తీవ్రమైన సంరంభః=ప్రారంభముగలవాఁడు, 18.మనస్వివత్=విద్వాంసునివలె; నాభిభూత=నాభియందుఁబుట్టిన; స్థితిం=మర్యాదను; వహన్=వహించునది; ప. నాభిభూత=తిరస్కరింపఁబడని; స్థితిం=మర్యాదను; వహన్=వహించువాఁడు; 19.కైవర్తవత్=జాలరివలె, ధృత. .. తః=ధరింపబడిన; వలి=వళులచేత, శోభితః=ప్రకాశింపచేయఁబడినవాఁడు ప. అభితః=అంతటను, ధృత=ధరింపఁబడిన; వలిశః=గాలముగలవాఁడు. 20 నృపవత్=రాజువలె; ద్వి. ....టోప-ద్వి=రెండైన, పయోధర=కుచములచేత, సాటోపః=గర్వముతోఁగూడియున్నది. ప. ద్విప=

ఏనుఁగులయొక్కయు; యోధ=భటులయొక్కయు; రసా=భూమి యొక్కయు,ఆటోపః=ఆడంబరముకలవాఁడు.21.వనవత్=వనమువలె, మంజుల=రమ్యమయిన, కుచాగ్రం=చూచుకమును, బిభ్రత్= భరించునది. (ప) మంజు=రమ్యమగు, లకుచాగ్రమ్=కమ్మరేగుచెట్లు గలఅగ్రభాగమును, బిభ్రత్=వహించునది. 22. దుష్కాలవత్= క్షామకాలమువలె, ఉచ్చైః=ఉన్నతమయిన, అంక=బాహు మధ్యముతో; సమన్వితః=కూడియున్నది. ప. ఉచ్చైః=అధికమైన, రంక=దీనులతో సమన్వితః=కూడియున్నది. 23. రల్లకవత్=కంబ ళివలె; రమ్యో......తః రమ్య=సుందరమైన; ఉరః=వక్షము యొక్క; మా=శోభతోడ, అన్వితః=కూడియున్నది. (ప)రమ్య=సుం దరమైనదియు, రోమాన్విత=రోమములతోఁ గూడియున్నదియు, 24. పాతాళవత్=పాతాళలోకమునలె సదా=ఎల్లపుడును, దీర్ఘ= పొడవైన, పృష్ఠ=వెనుకభాగముచేత, విరాజితః=ప్రకాశించునది. ప, సదా=ఎల్లపుడును; దీర్ఘపృష్ఠ=సర్పములచేత, విరాజితః=ప్రకాశిం చునది.

---

* 1. సజ్జఘనోవర్షాకాలవత్=వర్షాకాలవత్=వర్షకాలమువలె;సత్ =యోగ్యమయిన; జఘనః=జఘనప్రదేశముకలది. ప. సజ్జ=కూడి యున్న; ఘనః=మేఘములుగలది

* 2. కుచేష్టాభోగ భాసురోఽధమవత్ = అధమ వత్ = నీచునివలె; కుచ=కుచములకు, ఇష్ట=అనువగు; ఆభోగ=పరిపూర్ణ త్వముచే, భాసురః=ప్రకాశించునది. ప. కుచేష్టా=దుశ్చేష్టలయొక్క ఆభోగ=పరిపూర్ణత్వముచే, భాసురః=ప్రకాశించువాఁడు.

* 3. స్పష్టముత్సంగ పేశలో ప్రాతశ్చక్రవత్-ప్రాతః=ప్రాతఃకాల మందలి;చక్రవత్=చక్రవాకపక్షివోలె: స్పష్టం=స్పష్టమగునట్లుఉత్సం గ=తొడమధ్యభాగముచే, పేశలః=రమ్యమైనది. ప. స్పష్ట=నిష్కళం కమగు; ముత్=సంతోషముయొక్క; సంగ=కూడుకొనుటచే; పేశలః= రమ్య మయినది. ఇవి విశేషపారములు.

25. సమాంసరుచి స్సింహావత్; 26. నవకక్షాంతః శ్యేనవత్ 27 విభుజాతిమనోరమో నృపవత్, 28 సుపార్శ్వభూషితో రావణవత్ 29 విలసన్మధ్యమః స్వరసమూహావత్; 30. అధికం ప్రగండభూషితో ఽరణ్యవత్; 31. ఉల్లసత్కఫోణిమాధారో రాజరోగివత్; 32. ప్రహస్తస్థితిపేశలో రావణసైన్యవత్:

25. సింహావత్=మృగేంద్రమువలె; సమ=సమానమైన, అంస=మూపులయొక్క; రుచిః=కాంతిగలవాఁడు, ప. సమాంసరుచిః=మాంసమందలిరుచితోఁకూడియున్నది. 26. శ్యేనవత్ డేగవలె, నవ=శ్రేష్ఠమయిన; కక్ష=బాహుమూలములచేత, అంతః=రమ్యమయినది. ప. నవకక్షాంతః(న + బక + క్షాంతః)=కొంగలవిషయమైఓరిమిలేనిది. 27 నృపవత్=రాజువలె; విభు.....మః=విభుజ=విశిష్టమైనభుజములచేత, అతిమనోరమః=కడురమ్యమయినది. విభుజాతి=పక్షిజాతిచే, మనోరమః=రమ్యమైనవాఁడు 28. రావణాసురవత్=రావణాసురునివలె, సు......తః సు=యోగ్యమైన; పార్శ్వ=పక్కలచేత, భూషితః=అలంకరింపఁబడినది. ప. సుపార్శ్వ=యీపేరుగలరక్కసునిచే; భూషితః=అలంకరింపఁబడినవాఁడు.29స్వరసమూహావత్=నిషాదాదిస్వరసంఘమువలె, విలసత్=ఒప్పుచున్న, మధ్యమః=నడుముగలది, ప. విలసత్=ఒప్పుచున్న, మధ్యమః=మధ్యమస్వరముగలది. 30. అరణ్యవత్=అడవివలె, అధికం=అధిమగునట్లు, ప్రగండ=దండచేతిచేత, భూషితః=అలంకరింపఁబడినది. ప. అధికముగా, కంప్ర=చలించుచున్న గండ=ఖడ్గమృగములచే, భూషితః=అలంకరింపఁబడినది. 31. రాజరోగివత్=యక్ష్మరోగముగలవానివలె, ఉల్లసత్=ప్రకాశించుచున్న కఫోణి=మోచేతియొక్క మా=శోభను, ధారః=ధరించునది. ప. ఉల్లసత్=వృద్ధినిబొందుచున్నకఫ=శ్లేష్మముచే, అణిమా=కృశత్వమును,ధారః=ధరించువాఁడు,32. రావణసైన్యవత్=రావణాసురునిసైన్య

మువలె. ప్రహస్త=శ్రేష్ఠమయినహస్తముయొక్క, స్థితి=ఉనికిచేత, పేశలః=రమ్యమైనది. ప. ప్రహస్త=ప్రహస్తుఁడనురక్కసునియొక్క స్థితి=ఉనికిచేత, పేశలః=రమ్యమయినది.

33. కరభాన్వితో వింధ్యపరిసరవత్ 34 విప్రకోష్ఠస్థితిః ప్రణవవత్ 35 లసన్మణిబంధభాసురో ముకుటవత్ 36 * స్ఫురత్కరభో గజాననవత్ 37. నఖరస్థితిభాసుర శ్శిశిరార్కవత్ 38 సుపర్వభూషితో మేరువత్ 39. అధికంఠమనోహరో మంత్రివత్ 40. గళచ్ఛాయాసుందరః కృష్ణపక్షేందువత్ 41. ఉల్లసితశిరోధరాన్వితో వనవత్ 42. సుగ్రీవోదితవైభవో రామవత్ 43. అధికంధరాన్వితో నృపవత్.

33. వింధ్యపరిసరవత్=వింధ్యపర్వతప్రాంతమువలె, కరభ=మణిబంధము మొదలు కనిష్ఠికాగ్రమువరకునుండుప్రదేశముతో, అన్వితః=కూడియున్నది (ప) కరభ=ఒంటెలతోడ, అన్వితః=కూడియున్నది. 34. ప్రణవవత్=ఓంకారమువలె, విప్రకోష్ఠ=కూడియున్నముంజేతియొక్క, స్థితి=ఉనికిగలది ప. విప్రక=బ్రాహ్మణులయొక్క, ఓష్ఠ=పెదవులయందు, స్థితి=ఉనికిగలది. 35. ముకుటవత్=కిరీటమువలె, లసన్మ......రఃలసత్=ప్రకాశించుచున్న, మణిబంధ=చేతిగుత్తిచేత భాసురః=ప్రకాశించునది. ప. లసత్=ప్రకాశించుచున్న మణి=మణులయొక్క, బంధ=కూర్పుచేత భాసురః=ప్రకాశించునది. 36. గజాననవత్=విఘ్నాధిపునివలె, స్ఫురత్=ప్రకాశించు, కరభ=మణిబంధము మొదలుకనిష్ఠికాగ్రమువరకు నుండుప్రదేశముగలది. ప. స్ఫురత్=ప్రకాశించెడు, కరభః=తొండముయొక్క కాంతిగలవాఁడు. 37. శిశిరార్కవత్=శిశిరకాలసూర్యునివలె, నఖర=గోళ్ళయొక్క స్థితి=ఉనికిచేత, భాసుర=ప్రకాశించువాఁడు (ప) నఖరస్థితి=తీవ్రముగానియునికిచేత, భాసుర=ప్రకాశించువాఁడు. 38. మేరువత్=మేరుపర్వతమువలె సుపర్వ=యోగ్యములగు వ్రేలికణుపులచేత, భాసుర=ప్రకాశించునది

సుపర్వ=దేవతలచే, భాసురః=ప్రకాశించునది. 39. అధికం......రః మంత్రివత్=మంత్రివలె, అధికంర=అధికమగుకుత్తుకచేత, మనోహరమయినది. ప. అధికం=అధికమగునట్లు,ర=రకారములచేత, మనోహరః=మనో హ ర మ యి న ది. 40. కృ ష్ణ ప క్షే ం దు వ త్ కృష్ణపక్షమందలిచంద్రునివలె. గళ=కంఠమందైన, ఛాయా=కాంతిచేత సుందరః=సుందరమయినది. ప. గళత్=క్షీణించుచున్న ఛాయా=కాంతిచే సుందరః=సుందరమైనవాఁడు. 41. వనవత్=అడవివలె, ఉల్లసిత=విలసిల్లుచున్న, శిరోధర=కంఠముతో అన్వితః=కూడియున్నది. ప. ఉల్లసిత=ప్రకాశించునట్టి శిరః=శిరస్సుగల;ధరాన్వితః=పర్వతముగలది. 42. రామవత్=రామునివలె, సు=యోగ్యమగు గ్రీవ=కంఠముచే, ఉదిత=పుట్టిన, వైభవః=సౌందర్యముగలది, ప సుగ్రీవ=సుగ్రీవునిచేత, ఉదిత=పుట్టిన వైభవముగలవాఁడు 43. నృపవత్=రాజువలె. అదికంధరాన్వితః=కంఠముతోకూడియున్నది. అధికం=అధికమగునట్లుగా,ధరాన్వితః=భూమితోఁగూడియున్నవాఁడు 44. సదా శ్మశ్రుతః కాంతః పర్వతవత్ 45, అధికాననరోచిష్ణు ర్గిరివత్ 46. మధురాధరః కృష్ణబాహువత్ 47. స్ఫురన్మహాదంష్ట్రికాం

---

అధికపాఠములు.ప

* 36. నిజాంగుళికాంతః కాలసర్పవత్

కాలసర్పవత్=నల్లత్రాచువలె, నిజ=తనయొక్క అంగుళి=చేతివ్రేళ్లచే కాంతః=రమ్యమైనది. (ప) ని=అత్యంతమును; జాంగుళిక=విషవైద్యునిచేతనగు, అంతః=నాశనముగలది.

39. ఉచ్చపేటకస్థితిస్తాంబూలికపర్ణవత్ ॥ తాంబూలికపర్ణవత్ తమలపాకువలె; ఉత్=ఉన్నతమయిన,చపేటక=అరచేతియొక్క స్థితిః=ఉనికిగలది (ప) ఉచ్చ=ఉన్నతమగు పేటక=తాంబూలపెట్టెయందైన, స్థితిః=ఉనికిగలది,

తః పల్వలవత్ 48 ముఖరోచితవైభవః కథకవత్ 49. పృథులాస్య మనోహరో నర్తకవత్ 50. బహుధావదనస్థితి స్సైన్యవత్ 51. మహాస్సృక్కాయశోభితో నృసింహవత్ 52. సుసంపన్నసుతాలూనో రేణుకాశిరోవత్ 53. రసజ్ఞానవర్ధిసముత్సాహో ధాతువాదివత్ 54. కలయన్నాసికాస్థితిం పాంథవత్ 55. నవభూత్రిచితః శిశుపాలవత్ 56. సదాలోచభాసురో మంత్రివత్॥

44. పర్వతవత్=పర్వతమువలె, సదా=ఎల్లప్పుడును; శ్మశ్రుతః=ముఖరోమములచేత; కాంతః=మనోహరుఁడు ప. సదా=ఎల్లప్పుడును, అశ్మ=రాళ్ళచేత; శుత్రిః=ప్రసిద్ధమైనదియు, కాంతః=రమ్యమైనదియు, 45. గిరివత్=పర్వతమురీతిగా; అధిక=అధికమయిన, ఆనన=ముఖముచే, రోచిష్ణుః=ప్రకాశించునది, ప. అధికాననరోచిష్ణుః=అరణ్యములచేప్రకాశించునది, 46. కృష్ణబాహువత్=కృష్ణుని బాహువువలె, మధుర=తియ్యని, అధరః=పెదవిగలది, ప. మధురాధరః=మధురాపట్టణమును ధరించునది, 47. పల్వలవత్=నీటిగుంటలవలె, స్ఫురత్=ప్రకాశించుచున్న మహాత్=అధికమైన, దంష్ట్రిక=చిన్నదంతములచేత; అంతః=రమ్యమైనది, ప. స్ఫురత్=ప్రకాశించుచున్న, మహాదంష్ట్రి=అడవిపందులచేత; అంతః=రమ్యమైనది; 48 కథకవత్=కథలఁజెప్పువానివలె; ముఖ=ముఖముచేత, చిత=పోషింపఁబడిన, వైభవః=వైభవముగలవాఁడు, ముఖర=మాటకారులకు, ఉచిత=తగియు

---

అధికపాఠము.

* 51. హనుమద్విభవాన్వితో రామవత్

1. రామవత్=రామునివలె హనుమత్=యోగ్యమైనహనువులుగలవానియొక్కవైభవముగలవాఁడు (చక్కనిహనువులుగలవాఁడు) (ప) 2 హనుమత్=ఆంజనేయునిచేతనైన, విభవః=వైభవములో, అన్వితః=కూడుకున్నవాఁడు

న్న, వైభవః=వైభవముగలవాఁడు. 49. నర్తకవత్=నాట్యగానివలె; పృథుల=విశాలమైన; ఆస్య=ముఖముచేత, మనోహరః=సుందరమయినది.ప.పృథు=విస్తారమైన,లాస్య=నృత్యములచేత,మనోహరః=మనోహరుఁడు, 50. సైన్యవత్=సైన్యమువలె; బహుధా=అన్నివిధములచేత, వదన=ముఖమునందలి, స్థితిః=మర్యాదగలది, ప. బహు...తిః=అనేకములగుపరువెత్తెడు బండ్లయొక్క ఉనికిగలది,"అనఃశకటతాతయోః" అనిరుద్ధుఁడు, 51. నృసింహవత్=నారసింహునివలె,మహా=గొప్పదైన; అసృక్=రక్తముగల, కాయ=శరీరముచే, శోభితః=ప్రకాశించువాఁడు, ప. మహాసృక్=గొప్పరక్తముగల, కాయ=(హిరణ్యకశిపుని) శరీరముచే, శోభితః=ప్రకాశించువాఁడు, 52. రేణుకాశిరోవత్=రేణుకాదేవియొక్క శిరమువలె, సుసం...నః (సుసంపత్+న+సుతాలు+ఊనః) సుసంపత్=యోగ్యమగుసంపత్తుగల, నసుతాలూనః =మంచిచెక్కిళ్ళచేఁదక్కువగానిది ప. సుసంపన్న=కూడియున్న, సుత =కుమారునిచే,ఆలూనః=ఛేదింపఁబడినది, 53 ధాతువాదివత్=స్వర్ణాదిధాతువులనిర్మించువానివలె, రసజ్ఞా=నాలుకయొక్క, నవ=నూతనమగు, ఋద్ధి=సమృద్ధిచేత, సముత్సాహః=సంతోషముగలది. ప. రసజ్ఞా=పాదరసముయొక్క మారణాదిజ్ఞానముచేత, వర్ధి=వృద్ధినొందుచున్న, సముత్సాహః=ఆనందముగలవాఁడు. 54. పాంథవత్=మార్గగామివలె, నాసికా=ముక్కుయొక్క, స్థితిం=ఉనికిని, కలయన్=చేయునది ప. (న+ఆసికా+స్థితిం) ఒకచోనుండకపోవుటను కలయన్=చేయువాఁడు; 55. శిశుపాలవత్=శిశుపాలునివలె, నవ=నూతనమైన,భ్రూ=కనుబొమలతోడ, చిత=కూడియున్నది. ప (న+బభ్రు+ఉచితః బభ్రుడనుయాదవునివిషయమై యోగ్యముగానివాఁడు(వబయోరభేదః) 56. మంత్రివత్=మంత్రివలె, సదా=ఎల్లప్పుడును, లోచన=నేత్రములతో, భాసురః=ప్రకాశించువాఁడు.

ప. సత్=యోగ్యమయిన, ఆలోచన=కార్యాకార్య చింతనముచే, భాసురః=ప్రకాశించువాఁడు 57. సుదర్శనమనోహరో విష్ణువత్ 58 స్పష్టాంబకస్థితిం బిభ్రత్ సరోవరవత్ 59. సదీక్షణాలంకృతశ్రుతిమార్గో యజమానవత్ 60. కలాపాంగమనోహరో మయూరవత్ 61. అధికర్ణస్థితింబిభ్రద్దరిద్రవత్ 62. వహన్ వై శ్రవణస్థితిం కైలాసవత్ 63. ఉచ్చైఃశ్రవఃస్థితిం బిభ్రద్దరిద్రవత్ 64. ప్రతిభాలాసితస్థితిం బిభ్రత్ కవివత్ 65. అలికాంతద్యుతిం బిభ్రత్పద్మవత్ 66. *ఉత్తమాంగస్థితింబిభ్రత్కందర్పవత్ 67. సదావాలమనోహరోవృక్షవత్.

57. విష్ణువత్=విష్ణునివలె, సుదర్శన=మంచిచూపులచేత, మనోహరః=రమ్యమయినది. ప. సుదర్శన=చక్రాయుధముచే, మనోహరః=రమ్యమైనవాఁడు. 58. సరోవరవత్=కొలనువలె, స్పష్టాంబక=స్పష్టములైన కంటిగ్రుడ్లయొక్క, స్థితిం=ఉనికిని, బిభ్రత్=భరించునది. ప. స్పష్టాం=స్పష్టమయిన, బక=నీటికొంగలయొక్క స్థితిం=ఉనికిని, బిభ్రత్=ధరించునది. 59. యజమానవత్=యజ్ఞాధికారివలె, సత్=యోగ్యములగు ఈక్షణ=చూపులచే, అలంకృత=అలంకరింపఁబడిన, శ్రుతిమార్గ=కర్ణమార్గములుగలది. ప. సత్=సత్పురుషులయొక్క, ఈక్షణ=చూచుటచేత, అలంకృత=అలంకరింపబడిన, శ్రుతిమార్గః=వేదమార్గముగలవాఁడు. 60. మయూరవత్=నెమలివలె, కల=సుందరములయిన, అపాంగ=నేత్రాంతములచే, మనోహరః=సుందరమైనది. ప. కలాప=జుట్టుగల, అంగ=శరీరముచే, మనోహరః=రమ్యమైనది (లేక కలాపముచేత శరీరముచేతను రమ్యమైనది) 61. దరిద్రవత్=బీదవానివలె, అధికర్ణస్థితిం అధికమైన చెవులయొక్క స్థితిని. బిభ్రత్=ధరించునది. ప. అధికమగు, ఋణస్థితిం=అప్పులయొక్క యునికిని, బిభ్రత్=వహించువాడు. 62. కైలాసవత్=కైలాసమువలె, శ్రవణస్థితిం=చెవులయొక్క ఉనికిని, వహన్=వహించునది. ("వై" అవ్యయము) ప. వైశ్రవణస్థితిం=కుబే

రుని యునికిని, వహన్=వహించునది. 63. ఇంద్రివత్=ఇంద్రునివలె ఉచ్చైశ్శ్రవస్థితిం=ఉన్నతమగుకర్ణములయొక్క, స్థితిం=ఉనికిని, బిభ్రత్=వహించునది. ఉచ్చైశ్శ్రవస్థితిం=ఉచ్చైశ్శ్రవమనుగుఱ్ఱముయొక్క ఉనికి, బిభ్రత్=భరించువాఁడు. 64. కవివత్=కవిత్వముఁవ్రాయువానివలె, ప్రతిఫాల=ఫాలభాగమందు, అసిత=అంతటను తెల్లనైన, స్థితిం=ఉనికిని, బిభ్రత్=ధరించునది. ప. ప్రతిభా=బుద్ధివిశేషముచే, లాసిత=ప్రకాశింపజేయబడిన, స్థితిం=మర్యాదను, బిభ్రత్=వహించువాఁడు 65. పద్మవత్=పద్మమువలె, అలిక=లలాటముచే, అంత=రమ్యమైన ద్యుతిం=కాంతిని, బిభ్రత్=ధరించునది. ప. అలి=తుమ్మెదలచే, కాంత=మనోహరమగు, ద్యుతిం=కాంతిని, బిభ్రత్ భరించునది. 66. కంర్దర్పవత్=మన్మథునివలె, ప. ఉత్తమ=శ్రేష్ఠమగు, అంగస్థితిం=శరీరావయవములయొక్క ఉనికిని, బిభ్రత్=ధరించునది ఉత్తమాంగ=శిరముయొక్క, స్థితిం=ఉనికిని, బిభ్రత్=భరించునది. 67. వృక్షవత్ చెట్టువలె, సదా=ఎల్లపుడును. వాల=జుట్టుచే, మనోహరః=మనోహరమైనది. ప.సత్ యోగ్యమగు. ఆవాల=పాదుచే,మనోహరః=రమ్యమైనది.

68. బహుకుంతలసద్ద్యుతి స్సుభటవత్ 69. కచరోచితస్సముద్రవత్ 70 అధికేశశ్రియం బిభ్రి స్నందివత్ 71. కాలేవరస్థితిం బిభ్రత్కుమారీవత్ । 72 సుసంపన్నవపూరమ్యో నృపవత్ 73. సాక్షాదధికవిగ్రహో దైత్యవత్ 74. ఉచ్చైరంగమనోహరో నందనవత్ 75. అధికాయస్థితిం బిభ్రత్కృపాణవత్.

68. సుభటవత్=యుద్ధభటునివలె, బహు=విస్తారమైన, కుంతల=జుట్టుచే, సత్=యోగ్యమగుద్యుతిః=కాంతిగలది. ప. బహు=అనేకములైన, కుంత=అస్త్రవిశేషములచే, లసత్=ప్రకాశించు ద్యుతి=కాంతిగలవాడు. 69. సముద్రివత్=సముద్రమువలె, కచ=కొప్పుచే, రో

చితః=ప్రకాశించునది, ప. కచర=మత్స్యాదులకు, ఉచితః=యోగ్యమయినది. 70. నందివత్=నందీశ్వరునివలె, అధికేశశ్రియం=అధికమయినజుట్టుయొక్క శోభను బిభ్రత్=భరించునది. ప. అధిక=అధికమైన, యీశ=యీశ్వరునిచేనయిన, శ్రియమ్=శోభను బిభ్రత్=ధరించునది. 71. కుమారీవత్=కన్యకవలె, కాలేవర=శరీరముయొక్క స్థితిం=ఉనికిని, బిభ్రత్=భరించునది. ప. కాలే=ప్రాయమున వర=భర్తతోనైన, స్థితిం=ఉనికిని బిభ్రత్=భరించునది.72. నృపవత్=రాజువలె, సుసంపన్నవపూరమ్యః=సుసమృద్ధమగుశరీరముచేసుందరమయినవాఁడు. ప. సుసంపత్=సమృద్ధమగుసంపదలుగల నవ=నూతనమగు, పూః=పట్టణముచే, రమ్యః=సుందరమయినవాఁడు. 73. దైత్యవత్=రాక్షసునివలె సాక్షాత్=ప్రత్యక్షమగు, అధిక=అధికమైన, విగ్రహః=శరీరముగలవాఁడు. ప. సాక్షాత్=ప్రత్యక్షముగా, అధికవిగ్రహ=పొందబడిన శుక్రుఁడు, లేక (అధిక=అధికమైన, విగ్రహః=యుద్ధముగలవాఁడు) 74. నందనవత్=ఇంద్రునివనమువలె, ఉచ్చైరంగమనోహరః=ఉన్నతమయినశరీరముచేమనోహరుఁడు. ఉచ్చైః=ఉన్నతమైన, రంగ=దేవతాస్త్రీలనాట్యప్రదేశములచే, మనోహరః=రమ్యమైనది. 75. కృపాణవత్=కత్తివలె, అధికాయస్థితిం=శరీరముయొక్క ఉనికిని, బిభ్రత్=భరించునది. ప. అధికాయః=అధికమగు లోహవిశేషముయొక్క, స్థితిం=ఉనికిని,బిభ్రత్=భరించునది.

—రాజవర్ణనము—

76. విష్ణురివాహీనభోగసంగత శరీరో విపత్రాసన స్సుదర్శనాన్వితః 77. శివ ఇవ పరమహాసితశ్రీః సుశోభనగరస్థితిః మహాసేనానుయాతో విష్వక్సేనోల్లసితవిగ్రహః 78. సత్యలోక ఇవ హిరణ్యగర్భరుచిః సముద్ర ఇవసమాన ఘనరస భాసితో బహులవారణో నదీనదేశః సుధామాశ్రియశ్చ 80. సోమేశ్వరఇవప్రభాసంగతః।

రవి రివ మహోదయాన్వితః। 82 అనిరుద్ధఇవసదోషారుచిః।
83 ఉద్ధృతసారసాగర ఇవా పారిజాతః। *84 రోహణఇవ
సురుచిరమణీరమణీయః। 85 చంద్ర ఇవ వలక్షమోదిత శ్రీః।
ప్రావృషేణ్యహంససంఘ ఇవ సన్మానసంగతః। 86 శ్రోత్రియ ఇవ
సదాచారప్రియః। 87. దేవ ఇవాతిసంపన్నవసుధాభోగీ। 88 ప్రావృ
ట్కాల ఇవ సుఖద్యోతః। 89 తూణీర ఇవ సదారోపచితః। 90 వైద్య
ఇవ స్వస్థామోదిత శ్రీః। 91 వణిగివ ఉపాయనవసల్లక్ష్మీః। 92 సురా
ష్ట్రీ ఇవ ఆధికంగారచితస్థితిః 93 భృంగ ఇవ ప్రియంగారచితాటో
పం బిభత్ *94 కామినీకేశపాశ ఇవ సదామరసమధుర। 95 దీక్షిత
ఇవ సురాజ్యఘటనాగతః 96 దశరథ ఇవాభిరామోల్లసిత శ్రీః।.

76. విష్ణురివ=విష్ణునివలె, అహీన=అధికమైన, భోగ=సుఖానుభవముతో, సంగత=కూడియున్న; శరీరః=శరీరముగలవాఁడు. ప. అహీన=శేషునియొక్క, భోగ=శరీరమున, సంగతః=కూడియున్న, శరీరః=శరీరముగలవాఁడు, విపత్=ఆపదలకు, త్రాసనః=భయపెట్టువాడు, ప. వి=గరుడునియొక్క, పత్రి=ఱెక్కలు, ఆసనః=పీఠముగాగల వాఁడు, సుదర్శన=యోగ్యములగుచూపులతో లేక (యోగ్యమగు రాజనీత్యాదిశాస్త్రములతో లేక యోగ్యమగు జ్ఞానముతో) అన్వితః=కూడియున్నవాఁడు; ప. సుదర్శన=చక్రాయుధముతో,అన్వితః= కూడియున్నవాఁడు. 77. శివఇవ=శివునివలె, పరమ=శ్రేష్ఠమయిన, హసిత=వికసించిన, శ్రీః=లక్ష్మిగలవాఁడు, ప. పరమ=అధికమైన,

84. రోహణాద్రిరివ=రోహణపర్వతమువలె, సురుచి=యోగ్యమగుకాంతిగల; రమణీ=స్త్రీలచేత, రమణీయః రమ్యమైనవాఁడు, ప. సు=యోగ్యమయినట్టియు, రుచిర=సుందరమయినట్టియు, మణి=మణులచేత, రమణీయః=రమ్యమయినది, వలక్ష=శుక్లపక్షమందు, మోదితా=కూర్పబడిన, శ్రీః=శోభగలవాఁడు.

హాసితశ్రీః=అట్టహాసముయొక్క శోభగలవాఁడు; సుశోభ=సౌభాగ్యముగ శోభగల, నగర=పట్టణమండలి, స్థితిః=ఉనికిగలవాఁడు, ప. సుశోభన=మిగుల మంగళప్రదమయిన, గర=గరళముయొక్క, స్థితిః=ఉనికిగలవాఁడు, మహాసేన=గొప్పసేనలచేత, అనుయాతః=అనుసరింపఁబడుచున్నవాఁడు, ప. మహాసేన=కుమారస్వామిచేత, అనుయాతః=అనుసరింపఁబడుచున్నవాఁడు, విష్వక్సేన=విగ్రహః; విష్వక్=దిక్కులయందున, సేన=సేనలచేత, ఉల్లసిత=ప్రకాశింపఁజేయఁబడిన, విగ్రహః=యుద్ధముగలవాఁడు, ప. విష్వక్సేన=విష్ణుమూర్తిచేత, ఉల్లసిత=ప్రకాశింపఁజేయఁబడిన, విగ్రహః=శరీరముగలవాఁడు, (హరిహరస్వరూపుఁడని భావము) హరిహరక్షేత్రమున హరిహరులు హరిహరరాయలను పేరున—అర్ధనారీశ్వర విగ్రహమందు పార్వతీపరమేశ్వరులువలె నొకేవిగ్రహమున నుండుట ప్రసిద్ధము.

78. సత్యలోక ఇవ=బ్రహ్మలోకమువలె, హిరణ్య=బంగారముయొక్క, గర్భ=లోపలిభాగమువంటి, రుచిః=కాంతిగలవాఁడు, ప. హిరణ్యగర్భ బ్రహ్మయొక్క, రుచిః=శోభగలది, 79. సముద్ర ఇవ=సముద్రునివలె, సమానఘ=పూజ్యులయిన, నరసభా=జనులయొక్క సభయందు, ఆసితః=కూర్చొనువాఁడు, ప. సమాన=సమానమగు, ఘనరస=జలముచే, భాసిత=ప్రకాశింపఁజేయఁబడినది, బహులవారణః=అనేక యేనుఁగులుగలవాఁడు, లేక అనేక దుష్టులను నివారించువాఁడు, ప. బహులవారణ=అనేకములగు నీటియేనుఁగులు గలది. లేక అధికమగు జలము యొక్క ధ్వనికలది. నదీనదేశః=దీనులులేని దేశముగలవాఁడు, ప. నదీనదేశః=నదులకును సరస్సులకును నాయకుఁడు, సుధామాశ్రయః=సు-యోగ్యమగు, ధామ=కాంతికి, ఆశ్రయః=స్థానమయినవాఁడు, ప. (సుధా+మా+ఆశ్రయః) సుధా=అమృతమునకును, మా=లక్ష్మికిని, ఆశ్రయః=స్థానమైనది. 80. సోమేశ్వర ఇవ=

చంద్రమూర్తియగు నీశ్వరునివలె; ప్రభా=కాంతితోఁడ, సంగతః=కూడియున్నవాఁడు. ప. ప్రభాసం=ప్రభాసతీర్థమును, గతః=పొందినవాఁడు. 81. రవిరివ=సూర్యునివలె; మహః=ప్రతాపముతోఁడను, దయా=దయతోఁడను, అన్వితః=కూడియున్నవాఁడు, లేక (మహోదయాన్వితః=గొప్ప యభివృద్ధులతోఁ గూడియున్నవాఁడు,) ప. గొప్పదగు ఉదయాద్రితోఁ గూడుకున్నవాఁడు. 82. అనిరుద్ధఇవ=కృష్ణుని మనుమనివలె, సదోష=దోషవిశిష్టములగువానియందు, అరుచిః=అసహ్యముగలవాఁడు, ప. సదా=ఎల్లప్పుడును, ఉషా=బాణకన్యయగు ఉషాదేవియందు, రుచిః=ఆసక్తిగలవాఁడు, 83. ఉద్ధృతసారసాగరఇవ=తీసివేయఁబడిన సారముగల సముద్రమువలె; అపారిజాతః-అప=పోయిన, అరిజాతః=శత్రుసమూహముకలవాఁడు, ప. పారిజాతములేనిది. 84. చంద్రఇవ=చంద్రునివలె, బల=సైన్యముచేతను, క్షమా=భూమిచేతను, ఉదిత=పుట్టిన, శ్రీః=లక్ష్మిగలవాఁడు, ప. వలక్ష=తెల్లనయిన, మా=శోభచేత ఉదిత=పుట్టిన, శ్రీః=సౌందర్యముగలవాఁడు. 86. ప్రావృషేణ్యాహంససంఘఇవ=వర్షాకాలమునందలి యంచగమీవలె; సన్మాన=గౌరవముతోఁడ, సంగతః=కూడియున్నవాఁడు, (లేక) సన్మానసం=సత్పురుషులమనస్సును, గతః=పొందినవాఁడు, ప. సత్=యోగ్యమయిన, మానసం=మానససరస్సును, గతః పొందినది. 87. శ్రోత్రియఇవ=సత్కర్మానుష్ఠానపరునివలె, సదా=ఎల్లప్పుడును, చార=చారులయందు; రతః=ఆసక్తిగలవాఁడు, ప. సదాచార=శిష్టాచారమందు, రతః=ఆసక్తిగలవాఁడు, 88. దేవఇవ=దేవతవలె; అతిసంపన్న=మిక్కిలి సమృద్ధమయిన, వసుధాభోగీ=రాజ్యముకలవాఁడు. ప. అతిసంపత్=మిక్కిలి సమృద్ధమయినట్టియు, నవ=నూతనమయినట్టియు, సుధా=అమృతమును, భోగీ=అనుభవించువాఁడు.

88. ప్రావృట్కాలఇవ=వర్షాకాలమువలె, సుఖ=సుఖముచే, దోతః=

ప్రకాశించువాఁడు. ప. సు= యోగ్యమయిన, ఖద్యోతః=మొలుగుడు బురువులుగలది. 89. తూణీరఇవ=అమ్ములపొదివలె, సదారః=భార్యలతోఁగూడియున్నవాఁడును, ఉపచితః=వృద్ధిఁబొందువాఁడును, ప.సదా=ఎల్లప్పుడును, రోప=బాణములచేత, చితః=నిండియున్నది. 90. వైద్యునివలె, స్వ=స్వకీయమైన, స్థామ=ధైర్యముచే, ఉదితః=వృద్ధిఁబొందిన, శ్రీః=లక్ష్మిగలవాఁడు. ప. స్వస్థ=ఆరోగ్యవంతులచే,ఆమోదిత=ఆనందింపఁజేయఁబడిన, శ్రీః=లక్ష్మిగలవాఁడు. ప. స్వస్థ=ఆరోగ్యవంతులచే,ఆమోదిత=ఆనందింపఁజేయఁబడిన, శ్రీ=శోభగలవాఁడు 91 వణిగివ=వర్తకునివలె, ఉపాయన=సామంతరాజాదులు కొనివచ్చు కట్నములయందు, వనల్లక్ష్మీః=కలుగుచుండు సంపదగలవాడు. ప.ఉపాయ=ఉపాయములచేత, నవ=నూతనమైన, నల్లక్ష్మీః=యోగ్యమగు సంపదలు గలవాఁడు 92 సురాష్ట్రఇవ=సురాష్ట్రదేశమువలె, అధికం=అధికమగునట్లు గౌర=పచ్చని, చిత=పోషింపఁబడిన, స్థితిః=అవయవసంస్థానము గలవాఁడు. అధికంగౌ=కంగు లను సస్యవిశేషములయందు, చిత=కూడియున్న స్థితిః=ఉనికి కలది. 93 భృంగఇవ=తుమ్మెదవలె, ప్రియం=ప్రియమగు, గౌర=గౌరవర్ణముచేత, చిత=పోషింపబడిన, ఆటోపం=గర్వమును, బిభ్రత్=భరించువాఁడు, ప. ప్రియంగౌ=ఫలవిశేషమందు రచిత=కూర్పఁబడిన, ఆటోపం=సంరంభమును, బిభ్రత్=భరించునది. 94 కామినీకేశపాశఇవ=స్త్రీలయొక్క కొప్పువలె, సదా=ఎల్లప్పుడును, అమరసమధురః=దేవతలతో సమమగు భారముకలవాఁడు ప. సదామరస=పుష్పమాలతో గూడిన సౌందర్యముచే. మధురః=సుందరమయినది. 95 దీక్షితఇవ=యజ్ఞమాచరించినవానివలె, సు=యోగ్యమగు, రాజ్య=రాజ్యముయొక్క. ఘటనా=కూర్పుటయందు దక్షః=సమర్థమైనవాఁడు-ప. సుర=దేవతలకొఱకు, ఆజ్య=నేతియాహుతులయొక్క, ఘటనా=కూర్పుటయందు దక్షః=సమర్థుఁడైనవాఁడు.

96 దశరథ ఇవ=దశరథునివలె, అభిరామ=రమ్యవస్తువులచే, ఉల్లసిత వృద్ధిఁబొందింపఁబడిన, శ్రీః=సంపదలగలవాఁడు. ప. అభిరామ=అభిముఖుఁడగు రామునిచే, ఉల్లసిత=వద్ధిఁబొందింపఁబడిన శ్రీః=శోభగలవాఁడు.—

—: వనవర్ణనము :—

97 సైన్యమివ సదాఫలక సల్లక్ష్మీకం సజ్జంవీరగణం బిభ్రాణమ్। 98 విష్ణువక్షఃస్థల మివ పున్నాగకృత మాలాలకృతమ్। 99 రుద్రఫాలస్థల మివ స్ఫురితామలకీలాక్షానలమ్। 100. కామశరీర మి వసర్వదారూప శోభితమ్ 101. చంద్రబింబమివ విశాఖానుగతమ్ 102. సముద్రఇవ విద్రుమభూషితం 103. రామ సైన్యమివసజ్జపావనవైభవమ్ 104. నేపాళమివవిరాజితామ్రశ్రియమ్ 105. క్షేత్రమివబహుధాన్యపుష్టశ్రియాన్వితమ్।

97. సైన్యమివ=సేనవలె, సదాఫల=మారేడుచెట్లయొక్క, కసత్=ఒప్పిదమైన, లక్ష్మీకం=శోభగలది ప. సదా=ఎల్లప్పుడును, ఫలక=బల్లెములయొక్క, సల్లక్ష్మీకం=మంచిశోభగలది. సత్. యోగ్యమయిన, జం (వీ)బీరగణం=నిమ్మచెట్లసమూహమును, బిభ్రాణం=భరించునది. ప. సజ్జం=సిద్ధముగానున్న,వీరగణమ్=భటసంఘమును, బిభ్రాణం=భరించునది. 98. విష్ణువక్షఃస్థలమివ=విష్ణునియురమువలె, పున్నాగ=పొన్నచెట్లచేతను కృతమాల=రేలచెట్లచేతను, అలంకృతమ్=అలంకరింపబడినది. ప. పున్నాగ=జాకామల్లి పూవులచేత, కృత=రచిం

---

\+ తరుణీ గణఇవపురోగౌరసాటోపశ్రీః=తరుణీగణ ఇవ=స్త్రీసమూహమువలె, పురోపర్తులగు, ఔరస=పుత్రులయొక్క, ఆటోప=సంరంభముచేనైన, శ్రీః, శోభగలవాఁడు. ప. పురోగౌరస=స్తనములయొక్క, ఆటోప=ఆటోలముచేనైన శ్రీః=శోభగలది. అని విశేషపారము.

పోషింపబడిన, మాలా=దండలచే, అలంకృతమ్=అలంకరింపబడినది. 99. శివశ్రీఫాలస్థలమివ=శివునిలలాటమువలె, స్ఫురిత=చలించుచున్న. ఆమలక=ఉసిరిగచెట్లును, లాక్షా=కోశామ్రవృక్షములును, నలం=కిక్కసగడ్డియునుగలది. ప. స్ఫురిత=ప్రజ్వలించుచున్న, అమల=నిర్మలమైన.కీల=లుగలఅక్షుజ్వాలనేత్రమందలి,అనలం=అగ్నికలది. 100. కామశరీరమివ=మన్మథునియొడలివలె,సర్వ=సమస్తమయిన,దారు=చెట్లమానులచేత,ఉపశోభితం=ప్రకాశించునది.ప. సర్వదా=ఎల్లప్పుడును,రూప=సౌందర్యముచే,శోభితం=ప్రకాశించునది. 101. చంద్రబింబమివ=చందబింబమురీతి, విశాఖా=కూడియున్నకొమ్మలచే, అనుగతం=అనుగతమైనది. ప. విశాఖానుగతం=విశాఖానక్షత్రముతో కూడియున్నది. 102. సముద్రమివ=సముద్రమువలె, విద్రుమ=పిశేషములగువృక్షములచేత, భూషితం=అలంకరింపబడినది. ప. విద్రుమ=పవడములచేత, భూషితం=అలంకరింపఁబడినది. 103. రామసైన్యమివ=శ్రీరాముని సేనవలె, సత్=యోగ్యమగు జపావన=దాసనవనములచేత, శోభితం=ప్రకాశించునది. ప. సజ్జ=సన్నద్ధమైన, పావన=హనుమంతునియొక్క వైభవం=వైభవముగలది. 104. నేపాలమివ=నేపాలదేశమువలె, విరాజిత=ప్రకాశించునట్టి. ఆమ్రశ్రియం=తియ్యమామిడిచెట్లయొక్క శోభగలది. ప. విరాజ=ప్రకాశించునటి తామ్రశ్రియం=రాగియొక్క శోభగలది. 105. క్షేత్రమివ=పంటభూమివలె, బహుధా=అనేకప్రకారములుగా, అన్యపుష్ట=కోకిలలయొక్క, శ్రియా=శోభతోడఁ అన్వితం=కూడియున్నది. ప. బహు=అనేకములగు, ధాన్య=ధాన్యములచేత, పుష్ట=పోషింపబడిన, శ్రియా=శోభతో అన్వితం=కూడియున్నది.

## —నగరవర్ణనము—

106. హిమవంతమివసదాగజాతిమనోహరమ్ శృంగాటోపచితంబహు

శోభవనాన్వితం నగరమ్।

106. నగరమ్=పట్టణము, హిమవంతమివ=మంచుకొండవలె, సదా=ఎల్లప్పుడును, గజ=ఏనుగులచేత, అతిమనోహరం=మిగులరమ్యమైనది. ప. సదా=ఎల్లప్పుడును, అగజాతి=వృక్షజాతులచే, మనోహరం=రమ్యమైనది. శృంగాట=చతుష్పథములచే, ఉపచితం=వృద్ధి బొందింపఁబడినది. ప. శృంగ=శిఖరములయొక్క, ఆటోప=ఆడంబరముచే, చితం=కూడియున్నది. బహుళః=అనేకవిధములయిన; భవన=మేడలతో, అన్వితం=కూడియున్నది ప. బహు=విస్తారమయిన, శోభ=కాంతిగల, వన=వనములతో, అన్వితం=కూడియున్నది.

—వృషభవర్ణనము—

107. నారీవ శృంగారోపచిత స్థితిః 108. లోహ ఇవ సదాత్రపుచ్ఛవిరాజీ

నారీవ=యువతివలె, శృంగ=కొమ్ములయొక్క అర=అగ్రములచేత, ఉపచిత=వ్యాప్తమయిన;స్థితిః=ఉనికిగలది. ప. శృంగార=శృంగారముచేత, ఉపచిత=వ్యాప్తమయిన; స్థితిః=ఉనికిగలది. 108. లోహ ఇవ=లోహమువలె, సదా=ఎల్లప్పుడును, అత్ర=ఈభూమియందు, పుచ్ఛ=తోకతోడ, విరాజీ=ప్రకాశించునది ప సదా=ఎల్లప్పుడును; త్రపు=సీసముయొక్క, ఛవి=కాంతిచేత, విరాజీ=ప్రకాశించునది.

—పక్షివర్ణనము—

109. నృప ఇవ విపక్షోపచిత్రైభవః 110. రణ ఇవ స్ఫురద్విపక్షస్థితి 111. తటాగ ఇవ శతపత్రవిరాజితః।

---

108. సర్పఇవసద్విషాణంశ్రియంబిభర్తి — సర్పఇవ=పామువలె; సత్=యోగ్యమగు; విషాణ=కొమ్ములయొక్క; శ్రియం=శోభను బిభర్తి=ధరించునది. సద్విష=విషముయొక్క ఉనికిచేత, అణ=వ్యాప్తమయిన, శ్రియం=శోభగలది.

109. నృపఇవ=రాజువలె,విప... వః వి=కూడియున్న;పక్ష=ఱెక్కల చేత,ఉపచిత=పోషింపఁబడిన,వైభవః=సౌందర్యముగలది. ప. విపక్ష= శత్రువులవలన, ఉపచిత=వృద్ధిబొందింపబడిన, వైభవః=సంపదగల వాఁడు. 110. రణఇవ=యుద్ధమువలె, స్ఫురత్=ప్రకాశించుచున్న, విపక్ష=కూడియున్న, ఱెక్కలయొక్క, స్థితిః=ఉనికిగలది. ప.స్ఫురత్ =ప్రకాశించుచున్న విపక్ష=శత్రువులయొక్క, స్థితిః=ఉనికిగలది. 111. తటాగఇవ=చెఱువువలె, శత=వందలకొలది, పత్ర=ఱాకల చేత; విరాజితః=ప్రకాశించునది. ప. శతపత్ర=పద్మములచేత; విరా జితః=ప్రకాశించునది.

—మేఘవర్ణనము—

112. పద్మమివసదామోదరసోదరః 113. శరత్కాలఇవఉచ్చకైరవ భూషితః 114. గిరిరివ కందరోచితశోభః

పద్మమివ=పద్మమువలె, సః=ఆమేఘుఁడు; దామోదరసోదరః=విష్ణు నితోడ సమానమైన (వర్ణముగల) వాఁడు. ప. సదా=ఎల్లప్పుడును; ఆమోద=పరిమళమును, రస=పూదేనెయును, ఉదరః=గర్భమునఁగ లది. 113. శరత్కాలఇవ=శరదృతువువలె; ఉచ్చకైః=ఉన్నతములగు రవభూషితః=ఉరుములచే నలంకరింపఁబడినది.

అధికపాఠం

ప. ఉచ్చ=శ్రేష్ఠమయిన, కైరవ=తెల్లఁగలువలచేత, భూషితః=అ లంకరింపఁబడినది, 114. గిరిరివ=పర్వతమువలె, కంద=కందమూలా దులయందు, రోచిత=ప్రకాశింపఁజేయఁబడిన, శోభః=శోభగలది.ప. కందర=గుహలచేత, ఉచిత=యోగ్యమయిన, శోభః=కాంతిగలది.

—చంద్రవర్ణనము—

115. ప్రావృట్కాలఇవ సదారస ముపాశ్రితః 116. రావణఇవ స్వక లంకాభోగః 117. రవిరివసుధామోదితశ్రీః॥

115. ప్రావృట్కాలఇవ=వర్షాకాలమువలె, సదార=భార్యాసహితులచేత, సముపాశ్రితః=ఆశ్రయింపఁబడినవాఁడు, ప. సదా=ఎల్లప్పుడును; రసం=జలమును, ఉపాశ్రితః=ఆశ్రయించునది, 116. రావణఇవ=రావణాసురునివలె, స్వ=తనయొక్క, కళంక=కళంకముయొక్క, ఆభోగః=పరిపూర్ణతగలవాఁడు, ప. స్వక=తినయొక్క, లంకా=లంకాపురముయొక్క, ఆభోగః=పరిపూర్ణతగలవాఁడు, 117. రవిరవ=సూర్యునివలె, సుధా=అమృతముచేత, మోదిత=వృద్ధిబొందింపఁబడిన, శ్రీః=శోభగలవాఁడు, ప. సు=యోగ్యమగు, ధామ=తేజస్సుచే, ఉదిత=పుట్టిన, శ్రీః=శోభగలవాఁడు—

—కాముకవర్ణనము—

118. స్థాణురివాపత్రపః 119 *గజఇవ పరమహేలా విలాసీ 120. స్వర్గఇవసురతశ్రియం బిభ్రాణః

118. స్థాణురివ=మొరడువలె; అపత్రపః=సిగ్గుమాలినవాఁడు, ప. (న+పత్ర+పః) పత్రములను సంరక్షించుకొననిది. 119 గజ ఇవ=యేనుగువలె పర=ఇతరులయొక్క మహేలా=స్త్రీలయందు, విలాసీ=విలాసముగలవాఁడు. ప. పరమ=శ్రేష్ఠములయిన, హేలా=లీలలచేతినయిన, విలాసీ=విలాసములుగలది, 120. స్వర్గఇవ=స్వర్గమువలె, సురతశ్రియం=రతివలనిశోభను, బిభ్రాణః=భరించువాఁడు, ప. సురతం=దేవతలవలన, శ్రియం=శోభను, బిభ్రాణః=భరించునది.

—దుర్జనవర్ణనము—

121. కుహూచంద్రఇవ సూర్యసంగతః 122. భృంగఇవాధి కమలోల్లాసీ 121. కుహూచంద్రఇవ=అమావాశ్య చంద్రునివలె, సూరి=విద్వాంసులతోడ, అసంగతః=కూడియుండనివాఁడు, ప. సూర్య=సూర్యునితోడ, సంగతః=కూడియుండువాఁడు, 122. భృంగఇవ=

* "మహిలాయాః మహేలాపి" అని ద్విరూపకోశము.

తుమ్మెదవలె; అధికమలోల్లాసీ=అధికములయిన పాపములయందు వేడుకగలవాఁడు, ప. అధికమల=పద్మములయందు, ఉల్లాసీ=వేడుకగలది.

—సముద్రవర్ణనము—

123. తారాగణ ఇవ తిమిరోచిత 124. వియోగీవ విస్తారితాపః

తారాగణఇవ=నక్షత్రసంఘమువలె, తిమి=మత్స్యవిశేషములచేత, రోచితః=ప్రకాశించునది, ప. తిమిర=చీకటియందు, ఉచితః=యోగ్యమయినది, 124. వియోగీవ=విరహముజెందినవానివలె, విస్తారిత=వృద్ధినొందింపఁబడిన, ఆపః=జలముగలది, ప. విస్తారి=విస్తరించుచున్న, తాపః=విరహవేదనగలవాఁడు.

—గజవర్ణనము—

125 హరిరివ పద్మాకరసుఖితః। 126 స్వర్గఇవసదానవారిః।

హరిరివ=విష్ణువివలె, పద్మాకర=సరస్సునందు, సుఖితః=సుఖించునది, ప. పద్మా=లక్ష్మియొక్క, కర=హస్తములచేత సుఖితః=సుఖించువాఁడు. స్వర్గఇవ=స్వర్గమువలె సదానవారిః=మదజలములతోకూడియుండునది. ప. సదానవారిః=విష్ణుమూర్తితో కూడినది.

—గోవర్ణనము.—

127 రసవతీవ సమాంసమీనా।*

రసవతీవ=వంటఇల్లువలె, సమాంసమీనా=ప్రతిసంవత్సరము ఈనునది. ప. సమాంసమీనా=మాంసములతోడను, మత్స్యములతోడను కూడినది.

— వరాహవర్ణనము. —

128 గణేశఇవ పంమోదకరుచి।

---

* సమాంసమీనా సాచైవ ప్రతివర్షం ప్రసూయతే ⎫ అనిరెండువ
*రసవత్యాంతు పాకస్థానమహానసే॥ ⎭ ట్లనమమరము

గణేశఇవ=విఘ్నేశ్వరునివలె, పరమ=ఉత్కృష్టమైన, ఉదక సీటియందు, రుచిః=ఇష్టముగలది. ప. పర=అధికమైన, మోదకరుచిః=ఉండ్రములయందిష్టము గలవాఁడు.

— వణిగ్వర్ణనము —

129 జైననయ ఇవ బహులక్షణా

జైననయఇవ=జైన నీతిశాస్త్రమువలె, బహులక్షణః=అనేక లక్షణ మూలధనము గలవాఁడు. ప. బహుల=విస్తారమైన, క్షణః క్షణుఁడను బుద్ధాచార్యుని మతముగలది.

— స్త్రీవర్ణనము —

'130 నారద ఇవకలహావస్థితిః।

నారదఇవ=నారదమహర్షివలె, కల=అవ్యక్త మధురధ్వనుల తొక్కయు, శృంగారచేష్టల, స్థితిః=ఉనికి గలది. ప. కలహ=వాదులాడుటయందు, అవస్థితిః, ఉనికి గలవాఁడు—

— తార్కికవర్ణనము —

131 శుక్ర ఇవ సదనుమానః।

శుక్రఇవ=శుక్రునివలె, సత్=యోగ్యమగు, అనుమానః, అనుమానప్రమాణముగలవాఁడు. ప. సదనుమానః=దైత్య మాతచేసైన గౌరవముకలవాఁడు

— అశ్వవర్ణనము. —

132 నిర్వ్యాపార ఇవపృథులక్షణః

నిర్వ్యాపారఇవ=వ్యాపారము లేనివానివలె, పృథు=విస్తారమైన, లక్షణః=శుభలక్షణములు గలది. ప. పృథుల=విస్తారమయిన, క్షణః=క్షణకాలము గలవాడు (లేక) వ్యాపారము లేని ఉనికిగలవాఁడు.

— కవాటవర్ణనము —

133 కవిరివ బహులోహమ్।

కవిరివ=కవీశ్వరునివలె, బహు=అధికమగు, లోహమ్=ఇను ము మొదలగు లోహము గలది. ప. బహుల=అధికమైన, ఊహమ్=ఊహలుగలవాఁడు (కవిపక్షమున పుంలింగాంతముగాప్రయోగించునది.)

130 నాగరఇవ కలహావలోకితస్థితిః। నాగరఇవ=పట్టణవాసియగు వానివలె—(1) కలహ=సరస్పరవైరములచే; అవలోకిత=చూడఁబడిన స్థితిః=ఉనికిగలవాఁడు,(2) కల=సుందరములయ్యిన, హావ=హావములచేత (శృంగారచేష్టావిశేషములు) లోకితఽ చూడఁబడిన, స్థితిః= ఉనికి గలది.

## —రావణవర్ణనము—

134 భూమండల మివ గిరిశతశ్రియం బిభ్రాణః।

భూమండలమివ=భూచక్రమువలె, గిరిశతః=శివునివలన, శ్రియం సంపదను, బిభ్రాణః భరించువాఁడు ప. గిరిశతశ్రియం. అనేకపర్వతములచేనైన శోభను, బిభ్రాణః భరించునది—

## — వర్షాకాలవర్ణనము —

135 విష్ణు రివ సదారమానవ ప్రీతికృత్।

విష్ణురివ=విష్ణుమూర్తివలె, సదార=భార్యా సహితులయిన, మానవ=మనుష్యులకు, ప్రీతికృత్=సంతోషమును కలుగజేయునది. ప. సదా=ఎల్లప్పుడును, రమా=లక్ష్మీదేవికి, నవ=నూతనమైన, ప్రీతికృత్=సంతోషమును కలుగ జేయువాఁడు.

## — పర్వతవర్ణనము —

136 మహాకవిశ్లోక ఇవసరసోపచితపాదః।

మహాకవిశ్లోకఇవ=మహాకవిచే రచియింపఁబడిన శ్లోకమువలె, సరసోపచితపాదః=భూమియందు వృద్ధిఁజెందియున్న ప్రత్యంత పర్వతములుగలది. ప. సరసోపచితః=శృంగారాదిరస, భూయిష్ఠము

లగు చరణములుగలది.

— పరివ్రాడ్వర్ణనము —

137. వర్షోపలఇవ సత్త్వరక్షయాన్వితః

వర్షోపలఇవ=వడగలివలె, సత్త్వ=సత్త్వగుణములయొక్క, లేక (సమస్తజంతువులయొక్క) రక్షయా=రక్షించుటతో, అన్వితః=కూడుకొనినవాఁడు.

ఖండశ్లేషోదాహరణములు

శ్లో॥ అథ శబ్దైరపూర్వాద్యైః పూర్వభాగ ప్రయోజితైః।
శ్లేషాయ శబ్దమధ్యేషు నిక్షిపేదక్షరమ్ యథా ౩౦

టీ॥ అథ=అనంతరమందు, శ్లేషాయ=శ్లేషకొఱకు, పూర్వభాగప్రయోజితైః=సమాసముయొక్క పూర్వభాగమునందు చేర్పఁబడిన; అపూర్వాద్యైః="అపూర్వ" శబ్దము మొదలుగాగల శబ్దములచేతను; శబ్దమధ్యేషు=సమాసములయొక్క మధ్యయందు; అక్షరమ్=సమాసముయొక్క బూర్వభాగమునందలి తొలియక్షరమును, నిక్షిపేత్=ఉంచవలయును, యథా=ఎట్లనగా,

తా॥ "అపూర్వశూరచేష్టః" అనుచోట "అపూర్వ-శూరచేష్ట" అను రెండుభాగములుకలవు. ఇందు పూర్వభాగమగు అపూర్వపదమునకు అపూర్వమయినదనియు, అనఁగా నిరుపమానమయినదనియు, అకారము పూర్వమందు గలదియనియు రెండర్థములు. గాన అపూర్వమగు శూరులయొక్క చేష్టలుగలవాఁడనియు, అకారము పూర్వమందుఁగల శూరచేష్టుఁడు. (అశూరచేష్టుఁడు అనగా శూరులయొక్క చేష్టవంటి చేష్టలులేనివాఁడనియు, సమాసపదమునకు రెండర్థములు వచ్చుచున్నవి. ఇట్లు సమాసపూర్వభాగమందుఁ బ్రయోగింపఁబడిన పదమునందు సహజమయిన యర్థమున్ను, తొలియక్షరముగాక మిగతాభాగమున "కూడియున్న, ఒప్పిన" మొదలగు నర్థములుకల "చి

త" ద్యోతిత మొదలగు శబ్దములును గలుగునట్లు ("అ+పూర్వ) (అ+చిత) ("ఉ+ద్యోతిత") మొదలగుశబ్దములను సమాసపూర్వ భాగమునఁజేర్చి పూర్వభాగమునందలి తొలియక్షరములతో గూర్చ బడిన యుత్తరభాగమువలన నిష్పన్నమైన శబ్దమున కభీష్టార్థము వచ్చునట్లు గమనించి శ్లేషకవిత్వమును వ్రాయుట నభ్యసింపవలెనని యాశయము.

1. అపూర్వశూరచేష్టః 2. ఆచితఖేటకశోభీ 3. ఉద్యోతిత పరాగశోభః 4. అంచితగజయుతః 5. ఖచితద్యోతయుక్తః 6 భవిరాజితగలః 7. ధరోచితబలః 8. పరోచితవనశ్రీః 9. విభూషితపదాన్వితః॥

1. అపూర్వ=నిరుపమానమగు, శూర=శూరులయొక్క, చేష్టః=చెయ్యలుగలవాఁడు, ప. అ+(పూర్వ)+ శూరచేష్టః=అశూరచేష్టః=శూరులయొక్క చేష్టలులేనివాఁడు, "అపూర్వశూర" అనునపుడు పక్షాంతరమున అకారపూర్వక శూరశబ్దవాచ్యమని గ్రహించవలెను. ఇట్లనే ముందును యోజింపవలయును. 2. ఆచితఖేటకయుతః-ఆచిత=అంతటను వ్యాప్తమయిన, ఖేటక=డాలుచేత, శోభీ=ప్రకాశించునది, ప. ఆ+(చిత)+ ఖేటకశోభీ-ఆఖేటకశోభీ ఆఖేటక=వేఁటచేత శోభీ=ప్రకాశించువాఁడు, 3. ఉద్యోతిత=ప్రకాశింపఁజేయఁబడిన, పరాగ=దూళిచేతనయిన, శోభః=శోభగలవాఁడు, ప. ఉ+(ద్యోతిత) + పరాగశోభః-ఉపరాగశోభః-ఉపరాగ=చంద్రసూర్యగ్రహణములయొక్క, శోభః=కాంతిగలది, 4. అంచిత=ఒప్పుచుండెడు, గజ=ఏనుఁగులతో, యుతః=కూడినవాఁడు, ప. అం+(చిత)+ గజయుతః-అంగజయుతః=పుత్రునితోఁగూడినవాఁడు, 5. ఖచిత=కూర్పఁబడిన, ద్యోత=కాంతితోడ, యుక్తః=కూడియున్నవాఁడు, ప. ఖ+(చిత)+ ద్యోతయుక్తః-ఖద్యోత యుక్తః=సూర్యునితోడఁగూడియున్నది. 6. 6. భవి=కాంతిచేత, రాజిత=ప్రకాశింపఁజేయఁబడిన, గలః=కంఠముగలవాఁడు ప. భ+(విరాజిత)+ గలః-భగలః=మేక. 7. ధర=

భూమియందు, ఉచిత=యోగ్యమయిన, బలః=బలముగలవాఁడు, ప. ధ +(రోచిత)+ బలః-ధబలః("వబయోరభేదః" అను న్యాయముచే ధవలః అగును.) తెల్లనిది అని యర్థము. 8. పర=శత్రువులకు, ఉచిత=తగియున్న, వన=అడవులచే, శోభీ=ప్రకాశించువాఁడు, ప. ప+(రోచిత)+ వనశ్రీః-పవనశ్రీః=వాయువుయొక్క శోభగలది, 9. విభూషిత=అలంకరింపఁబడిన, పదాన్వితః=పాదములతోఁగూడినవాఁడు, ప. వి +(భూషిత)+ పదాన్వితః-విపదాన్వితః-విపదా=విపత్తుతో, అన్వితః=కూడుకొనినవాఁడు.

10. వియుక్తజనప్రియః 11. వ్యాప్తపక్షహారీ 12. రచితమణిభాసురః 13. సంసక్తగరశ్రీః 14. సంప్రాప్తసారభూషణః 15. సంభావితమదోదయః॥ 16. దామోదిత నవశ్రీః। 17. నవ్యాప్తక్షత్రినాథః। 18. ప్రమోదిత కటస్థితిః। 19. వామోదిత మనఃస్థితిః। 20. వికాంత భవోపేతః। 21. సతత రసస్థితః। 22. స్థామోదిత వరశ్రీః। 23 క్షామోదిత పణస్థితిః। 24, నంభూషి తాశయయుతః॥

10. వియుక్తజన=వియోగులయినవారికి, ప్రియః=ఇష్టుఁడు. ప. వి+(యుక్త)+జనప్రియః—విజనప్రియః=విజనముగా నుండుప్రదేశమునినచో నిష్టపడువాఁడు. 11 వ్యాప్త=వ్యాపింపఁజేయఁబడిన, పక్ష=రెక్కలచేత, హారీ=మనోహరమైనది. ప. వి+ (ఆప్త)+పక్షహారీ—విపక్షహారీ=శత్రువుల నశింపఁజేయువాఁడు. 12. రచిత=కూర్పఁబడిన, మణీ=మణులచేత. భాసురః=ప్రకాశించునది. ప-ర+(చిత)+ మణీభాసురః—రమణీభాసురః=స్త్రీలచేత ప్రకాశించువాఁడు. 13. సంసక్త=కూడియున్న, గరశ్రీః=విషముయొక్క శోభగలవాఁడు ప. సం+(సక్త)+గరశ్రీః—సంగరశ్రీః=యుద్ధమునందైన శోభగలవాఁడు. 14. సంప్రాప్త=పొందఁబడిన, సార=శ్రేష్టమయిన, భూషణః=అలంకారములుగలవాఁడు. ప. సం+(ప్రాప్త)+సారభూషణః—

సంసారభూషణః=సంసారమునకు అలంకారమైనవాఁడు. 15. సంభావిత=సంభావింపఁబడిన, మదోదయః=మదముయొక్క యభివృద్ధిగలవాఁడు. ప. సం+(భావిత)+మదోఉదయః—సమ్మదోదయః=సమ్మద=సంతోషముయొక్క, ఉదయః=అభివృద్ధిగలవాఁడు. 16. దామోదిత=పూలమాలికలవల్లఁబుట్టిన, నవ=నూతనమైన, శ్రీః=శోభగలవాఁడు. ప. దా+(మోదిత)+నవశ్రీః—దానవశ్రీః— దానవ=రాక్షసులయొక్క, శ్రీః=సంపదగలది. 17. నవ్యస్తవ్యస్తులుకాని అనగా విస్తరింపని, క్షత్రనాథః=క్షత్రియాధిపులుగలవాఁడు(శత్రుంజయుఁడని భావము) న+(వ్యస్త)+క్షత్రనాథః— నక్షత్రనాథః=చంద్రుఁడు, 18. ప్రమోదిత=సంతోషకరమగు, కటస్థితిః=గండభాగముయొక్క ఉనికిగలవాఁడు. ప. ప్రి+(మోదిత)+కటస్థితిః=ప్రకటస్థితిః=ప్రసిద్ధమైన ఉనికిగలవాఁడు. 20 విక్రాంత=విశేషముగా నాక్రమింపఁబడిన, భవ=సంసారముతోడ, ఉపేతః=కూడియున్నవాఁడు. వి+(క్రాంత)+భవోపేత—విభవోపేత=వైభవముతో కూడినవాఁడు 21 సతతరస=యెడతెగనిరసముతోకూడియున్న, స్థితిః=ఉనికిగలది. ప. స+(తత)+రసస్థితి—సరసస్థితిః=సరసమైన ఉనికిగలది. 22. స్థామోదిత=ధైర్యముచేతఁబుట్టిన, వరశ్రీః=శ్రేష్ఠమైనశోభగలవాఁడు స్థా+(మోదిత)+వరశ్రీః—స్థావరశ్రీః=వృక్షాదిస్థావరములయొక్క శోభగలది. 23. క్షుమోదిత=ఓర్పుచేఁబుట్టిన, పణస్థితిః=ధనసంపదగలవాఁడు. ప క్షు+(మోదిత)+పణస్థితిః—క్షుపణస్థితిః=నీచునియొక్క స్థితివంటి స్థితిగలవాఁడు. 24 సంభూషిత=అలంకరింపఁబడిన, ఆశయయుతః=భావములతోఁగూడియున్నవాఁడు సం+(భూషితా)+శయయుతః— సంశయయుతః=సందేహములతోఁగూడియున్నవాఁడు.

## పూర్వాక్షరలోపములు

అవ:— ఇదివరలో జూపబడిన యుదాహరణములలో నాయక్షరము

లనుత్తరభాగము నందు కలుపుటచేగల్గు శ్లేషచమత్కృతి యుదాహరింపఁబడినది. ఇపుడట్టి యక్షరములను తీసివేయుటవలనఁ గలుగు చమత్కారవిశేషమును నిరూపించుచున్నాఁడు.

25. కలోపయుక్త కపోతవాన్ 26. ప్రస్ఖలిత ప్రవాలోపేత 27. విలుప్త విరహాస్థితిః 28. మాలోపయుక్త మానవఘనః 29. మారహిత మాధవోల్లాసితః 30. నరహిత నగరాలంకారః 31. అసీమ సీతారామ ప్రియః 32. పరిభ్రష్టప్రమదోదయః 33. సురహితసుధర్మాశ్రయః

టీ॥ కల=అవ్యక్తమధురధ్వనులతోడ, ఉపయుక్త=కూడియున్న, కపోతవాన్=పావురములుకలవాఁడు, ప. క+(లోపయుక్త)+ కపోతవాన్-క="క" అనెడి యక్షరముయొక్క, లోప=లోపముతో, యుక్త=కూడిన, కపోతవాన్="కపోతవాన్" అను శబ్దమును పదాంతరమునఁ దదర్థముంగూడ గలవాఁడు. అనగా "పోతవాన్" అగును. శిశువులుకలవాఁడు అని అర్థము. విస్తరభీతిచే ప్రతివాక్యము నిట్లు చూపలేదుగాని, ముఖ్యమందు నిట్లే యూహించుకొనునది. 26. ప్రస్ఖలిత=తొట్రిలుచున్న, ప్రవాల=పవడములతోడ, ఉపేత=కూడియున్నది. ప. ప్ర+(స్ఖలిత)+ ప్రవాలోపేత.-వాలోపేత=తోకతోగూడియున్నది. విలుప్త=లోపింపఁజేయఁబడిన, విరహ=వియోగముయొక్క, స్థితిః=ఉనికిగలవాఁడు, ప. వి+(లుప్త)+ విరహాస్థితిః-రహాస్థితిః=రహస్యమయిన ఉనికిగలవాఁడు, 28. మాలోపయుక్త=పూలదండలతోకూడియున్న, మానవఘనః=మానవశ్రేష్ఠుఁడు. ప. మా+(లోపయుక్త)+మానవఘనః-నవఘనః=క్రొత్తమబ్బు, 29. మారహిత=మదనునికి ప్రియుఁడగు, మాధవ=వసంతునిచేత, ఉల్లాసితః=సంతోషపరుపఁబడినవాఁడు, ప. మా+(రహిత)+ మాధవోల్లాసితః-ధవోల్లాసితః=భర్తచే సంతోషింపఁజేయఁబడినది. 30. నరహిత=నరునకిష్టము అయిన, నగరాలంకారః=పట్టణమున కలంకారమువంటివాఁడు, ప. న+

(రహిత) + నగరాలంకారః-గరాలంకారః=విష మలంకారముగాఁగల వాఁడు, (శివుఁడు) 31. అసీమ=పరిమితిలేని, సీతారామప్రియః=సీతా రాములయం దిష్టముకలవాఁడు, ప. అ+సీ+మ+(సీతారామ)+ ప్రియః-"తారాప్రియః"=చంద్రుఁడు, ఇట "సీ" "మ" అను నా ద్యంతవర్ణములు రెండును లోపించుట గమనించునది. 32. ప్రభ్రష్ట= నశించిన, ప్రమోద=సంతోషముయొక్క, ఉదయః=పుట్టుకగలవాఁడు ప. ప్ర+భ్రష్ట+ప్రమోదోదయః-మోదోదయః=సంతోషము యొక్క వృద్ధిగలవాఁడు, 33. సురహిత=దేవతలకిష్టమయిన, సుధర్మా=దేవస భ, ఆశ్రియః=నివాసముగాఁగలవాఁడు, ప. సు+(రహిత)+ సుధ ర్మాశ్రియః-ధర్మాశ్రియః=ధర్మ మాశ్రియముగాగలవాఁడు, (లేక) ధర్మమున కాశ్రియుఁడు.

రచిత శ్లేష సంశ్లిష్టై ర్వర్ణ్య వర్ణాది నామభిః ।
ఉపమానకృతోల్లాసై స్సాధయే త్సర్వవర్ణనమ్॥ 31

రచిత...ష్టై-రచిత=కూర్పఁబడిన, శ్లేష=శ్లేషాలంకారము యొక్క, సంశ్లిష్టైః=సంబంధము గలిగినవియు, ఉపమానకృతోల్లాసైః=ఉప మానములచే, జేయబడిన, ప్రకాశము గలవియు నగు వర్ణ్యవర్ణాది నామభిః వర్ణ్యపదార్థముయొక్క శుక్లాదివర్ణము మొదలగువా టియొక్క నామము లచే సర్వవర్ణనమ్=సర్వపదార్థములయొక్కయు, వర్ణమును, సాధయేత్=సాధింపవలయును.

తా॥ శ్లేషరచనోపాయము. వర్ణింపదగినవస్తువుయొక్కగాని, ఆవస్తువునందలి శుక్లాదివర్ణముయొక్క గాని తదితరగుణముయొక్క గాని నామము (ప్రతిపాదకశబ్దము) గ్రహించి దానితో మరియొక్క శబ్దమును గూర్చుటచే సమాసపరమునకు వర్ణ్యపరముగను, ఉపమాన పరముగను, రెండర్థములు వచ్చునట్లు ఆలోచించి శ్లేషాలంకారము లచే సకలపదార్థములను వర్ణింపవచ్చును.

ఎట్లనఁగా:—చంద్రుని వర్ణించుటకు; స్వర్గము నుపమాన ముగాఁ గ్రహించియున్నాఁడు. స్వర్గము మేరుపర్వతమునఁ గలదు. వర్ణ్యమగు చంద్రునియందు గౌర వర్ణము గలదు. ఉపమానముఅగు మేరుపర్వతమున గౌరవము (గురుత్వము) గలదుగానచంద్రునియందు "గౌర+వసల్లక్ష్మీః" అనియు, మేరువునందు "గౌరవ× సల్లక్ష్మీః" అనియు ప్రయోగించియున్నాడు. ఇట 'వసత్' అనుపదమున వ కారము ను వెనుకపదమున చేర్చినను 'సత్' అనుపదమునకు అర్థముగలదు ఇట్లు ఒకపదమునందలి ఒకటిలేక కొన్ని యక్షరములను వెనుకపద మున గలిపినచో నాయక్షరసముదాయరూపమగు పదమును; వెనుకకు చేర్పగా శ్లేషించిన అక్షరసముదాయరూపమగుపదము నీరెండును సంబంధించినయర్థము గలవి గావలయును. ఆట్లు గమనించుట యలవ డిన శ్లేషాలంకారనిర్మాణము సుకరము.

శ్లో॥ అహో గౌరవసల్లక్ష్మీర్యామినీకామినీపతిః।
సుపర్వపర్వతౌపమ్యభంగీమంగీకరోత్యసౌ॥ 32.
గౌరీభూతకలాశాలీపరశుభ్రామితోదయః।
సుపీవరసితోల్లాసఃస్పష్టాం శ్వేతశ్రియంవహన్॥ 33.
సదాబలాకాసితశ్రీర్గిరిశాచలసచ్ఛవిః।
స్ఫురచ్చంద్రికసల్లక్ష్మీ ర్ఘనసారద్యుతింవహా॥ 34.
సదానవసుధాశోభీవిభ్రాణో రాజతశ్రియమ్।
జాతరూపచయచ్ఛాయో మధుపీతప్రభాన్వితః॥ 35
కర్ణికారసితచ్ఛాయః పరాగశ్రీవిరాజితః।
అధికారణ్యసంశోభి నవేనమహసాయుతః॥36.
బహులలోహితసంపత్తిః ప్రవాలద్యుతిపేశలః।
అధికద్రుశ్రియంబిభ్రత్ కలారచితవైభవః॥ 37.
నవధూసరసాటోపః సదానవలసద్రుచిః।

విభాత్యధికపోత శ్రీరాసభాసితవై భవః॥ 38.
అసిత త్వగనోహారీ బహుశ్యామలతాన్వితః।
స్వభావనీలసల్లక్ష్మీ స్సదారామోదితద్యుతిః॥ 39.
కేశవామోదితఛాయో నదీన శ్రీమనోహరః।
అంధకారాతిరోచిష్ణు ర్విభ్రత్కువలయ స్థితి (శియ)మ్॥ 40.
స్వర్జునస్థితిరోచిష్ణుః స్వర్గలాభకరస్థితిః।
సదాదివిహితోల్లాసః సురావాసనయాన్వితః॥ 41.

అవ—పూర్వలక్షణశ్లోకమునకు లక్ష్యముదాహరింపఁబడు చున్నది.

టీ. 31. అహో=ఆశ్చర్యము. (అవ్యయము) అసౌ=ఈ యామినీ కామినీ పతిః=రాత్రియనెడి కాంతకుభర్తయగు చంద్రుఁడు గౌర=తెలుపుచేత, వసత్=ఉండెడు, లక్ష్మీః=శోభగలవాఁడై. ప. గౌరవ=గురుత్వముచేత, సత్=యోగ్యమయిన, లక్ష్మీః=శోభగలది యని మేరుపర్వతపరమగునర్థము; సు పర్వపర్వతౌపమ్యమ్=మేరుపర్వతముయొక్క యుపమానమగుటను, అంగీకరోతి=అంగీకరించుచున్నాఁడు. ఇట "గౌర" అనువర్ణవంచకముచే చంద్రునకును మేరుపర్వతమునకును శ్లేషగూర్పఁబడినది. 32 వ శ్లోకమునుండి 41వ శ్లోకమువరకు నుదాహరించినశ్లోకములలో చంద్రుఁడు ప్రకృతవర్ణనీయపదార్థముగా గ్రహింపఁబడెను. అట్లువర్ణించుటకు వివిధపదార్థములుగా స్వీకరింపఁబడినవి కనుక నొకయర్థము ప్రకృతచంద్రపరముగను, రెంటవయర్థమును సాదృశ్యవస్తుపరముగను గ్రహింపవలయును.

శబ్దమాత్రసాధర్మ్యము స్వరూపముగాఁగల శ్లేషాలంకారముయొక్క రచనోపాయమును ప్రదర్శించుటకు దాహరణముగ చంద్రుని వర్ణ్యపదార్థముగా గ్రహించి తత్సాదృశ్యమునకై అనేకోపమానములనుగ్రహించి పలువిధముల శబ్దమాత్రసాధర్మ్యమును స్పష్టీకరిం

చియున్నాఁడు. ఆయా తావుల నాయాయుపమానములు మొదలగునవి క్రమముగా వివరింపఁబడుచున్నవి.

83. ఇటచంద్రునకీశ్వరుఁడుపమానముగా గ్రహింపఁబడుచున్నాఁడు. గౌరీభూతకలాశాలీ—గౌరీభూత=తెల్లనైన, కళా=కళలతోడ, శాలీ=ఒప్పువాఁడు (ఇది ప్రకృతచంద్రపరముగునర్థము) ప. గౌరీ=గౌరీదేవి తోడను, భూత=భూతములచేతను, కలా=చంద్రకళతోడను, శాలీ=ఒప్పువాఁడు. (ఇది ఈశ్వరపరమగు నర్థము) (చం) పర=శ్రేష్ఠమైన, శుభ్ర=తెలుపుచేత, అమిత=అధికమైన, ఉదయః=ఉదయముగలవాఁడు. (ఈశ) పరశు=గండ్రగొడ్డలిచేత, భ్రామిత=చలింపఁజేయఁబడిన, ఉదయః=(శత్రువులయొక్క) అభివృద్ధికలవాఁడు (చం) సుపీవర=అత్యంతమును బలిసిన, సిత=తెలుపుయొక్క, ఉల్లాసః=వికాసముగలవాఁడు. (ఈశ)సుపీవ=అత్యధికమైన, రసిత=(అట్టహాసముయొక్క) ధ్వనియుండైన, ఉల్లాసః=సంతోషముగలవాఁడు. (చం) స్పష్ట=స్పష్టమైన అంశు=కిరణములచేత, ఇత=పొందఁబడిన, శ్రియం=శోభను వహాన్=వహించువాఁడు, (ఈశ) స్పష్టాం=స్పష్టమయిన, శ్వేతశ్రియం=తెలుపురంగుచేనయినశోభను, వహాన్=వహించువాఁడు. (చం) సదా=ఎల్లప్పుడును, బలాకా=బెగ్గురుపక్షివలె, సిత=తెల్లనైన, శ్రీః=శోభగలవాఁడు (ఈశ) సదా=ఎల్లప్పుడును, అబలా=స్త్రీచేత (అనగా పరమేశ్వరిచేత) కాసిత=ప్రకాశింపఁజేయఁబడిన, శ్రీః=శోభగలవాఁడు. (చం) గిరిశాచలసచ్ఛవిః గిరిశ=పరమేశ్వరునియొక్క, అచల=చలనములేని, సత్=యోగ్యమగు, ఛవిః=కాంతివంటి కాంతిగలవాఁడు. (ఉపమానమగు నీశ్వరుఁడు ఈపదముచేత సూచింపబడెను) కైలాసపర్వతముయొక్క కాంతిగలవాఁడు. అనియునగును.

ఘనసారద్యుతింవహాన్=(చం) కర్పూరముయొక్క కాంతినివహించువాడు (పక్ష) మేఘముయొక్క కాంతిని వహించువాడు.(కాన)

స్ఫురచ్చంద్రకసల్లక్ష్మీః=ప్రకాశించునెమలికన్నుయొక్క మంచికాంతి కలవాఁడు (నెమలికన్ను ఉపమానము)

సదానవసుధాశోభీ=(చం) ఎల్లప్పుడును నూతనామృతముచే ప్రకాశించువాఁడు (పక్ష) దానముతోఁగూడిన భూమిచేప్రకాశించువాఁడు. (గాన) రాజతశ్రియం=రాజసంబంధమగులక్ష్మిని బిభ్రాణః=భరించువాఁడు, (ఇచ్చటఒకానొకరాజుఉపమానము) మధుపీతపరిభాన్వితః=(చం) తేనెవలె పానముచేయఁబడుకాంతితోఁడఁగూడుకొనినవాఁడు ప. మధుపీత=తుమ్మెదలయొక్క, పరిభా=కాంతితో, అన్వితః=కూడుకున్నది. కనుకనే జాతరూపచయచ్ఛాయః=ఉమ్మెత్తచెట్టు గుంపుయొక్క కాంతివంటికాంతిగలవాఁడు(లేక) బంగారముయొక్క కాంతివంటి కాంతిగలవాఁడు. ఉమ్మెత్తచెట్టు ఉపమానము.

—: వ్యోమ :—

సవ్యోమాసంగవిద్యోతి సన్నభోగమనస్థితి
అభ్రాంతస్థితిరోచిష్ణు సదాకాశకరస్థితి.

సవ్యోమాసంగవిద్యోతి-సవ్యోమాసంగ=ఆకసముయొక్క సంబంధముతోఁ గూడియున్నది. విద్యోతి=ప్రకాశించునదియు, ప. సవ్య=ఎడమభాగమందైన ఉమా=పార్వతీదేవియొక్క, ఆసంగ=కలయికచేత, విద్యోతి=ప్రకాశించునది. (శివశరీరమగునర్థము) సన్నభోగమనస్థితి-సత్=యోగ్యమగు, నభోగమన=ఆకాశమార్గమునసంచరించు, స్థితి=మర్యాదగలది. ప. సన్న=కృశించిన, భోగ=విషయసుఖములయందైన, మనస్థితి=మనస్సుయొక్క ఉనికిగలది. అభ్రాంతస్థితిరోచిష్ణు అభ్రాంత=ఆకాశమధ్యభాగమందైన, స్థితి=ఉనికిచేతరోచిష్ణు=ప్రకాశించునది (ప) అభ్రాంత=తొట్రుపాటులేని. స్థితి=స్థితిచేత రోచిష్ణు=ప్రకాశించునది. సదాకాశకరస్థితి-సదా=ఎల్లప్పుడును, ఆకాశ=ఆకసమందు, కర=చేయునట్టి స్థితి-ఉనికిగలది. ప. సదాకాశ=ఎల్ల

పుడు ప్రకాశించు, కర=కిరణములయొక్క, స్థితి=ఉనికిగలది. ఇట నాకాశపర్యాయములగువ్యోమ-నభః-అభ్ర-ఆకాశ-అను పదములను కూర్చి శ్లేషచమత్కృతిఁగనఁబరచుటఁ గమనించునది. ఇట్లనే ముందును యోచించుకొనునది. (లక్షణశ్లోకములో నిరూపింపఁబడి వర్ణ్యానామభిః" అనుట కీశ్లోకములు లక్ష్యములని యెఱుంగవలయును.

— భూమి :—

స్వయంభూస్థితివిభ్రాజీ సంపన్నవసుధాస్థితిః
స్ఫురద్ధరాంగ సంశోభీ సుక్షమా సమలంకృతా.

స్వయంభూ స్థితివిభ్రాజీ-స్వయం=స్వయముగా, భూస్థితి-భూవసతిచే, విభ్రాజీ=ప్రకాశించువాఁడు. ప స్వయంభూస్థితి=బ్రహ్మదేవు నియొక్క ఉనికిచేత, విభ్రాజీ=ప్రకాశించునది. సంపన్నవసుధాస్థితిః-సంపన్న=సర్వసంపదలునుకల, వసుధా=భూమియొక్క, స్థితిః=ఉనికి గలవాఁడు. ప. సంపత్=సంపదలయొక్కయు, నవసుధా=క్రొత్త అమృతముయొక్కయు, స్థితిః=ఉనికిగలది.

స్ఫురద్ధరాంగసంశోభీ-స్ఫురత్=ప్రకాశించెడు. ధరా=భూమి కలవాడును. అంగసంశోభీ=ముఖాద్యవయవములచే బ్రకాశించు వాఁడును, ప. స్ఫురత్=ప్రకాశించు, హరాంగ=పరమేశ్వరునిశరీరావయవములందు (లేక) పరమేశ్వరుని శరీరమువలె. సంశోభీ=ప్రకాశించునది. సుక్షమాసమలంకృతా-సు=యోగ్యమగు క్షమా=భూమిచే, సమలంకృతా=అలంకరింపఁబడినది. ప. సు=యోగ్యమగు, క్షమా=ఓర్పుచేత, సమలంకృతా=అలంకరింపఁబడినది.

—: పాతాలమ్ :—

సదాబలిసముల్లాసి సజ్జపాతాలవైభవమ్
అహీనభోగవిభ్రాజి భూదారస్థితిసుందరమ్.

సదా=ఎల్లపుడును-బలి=బలిచక్రవర్తిచే,సముల్లాసి=ప్రకాశించు

నది వ. సదావళి=సత్పురుషసమూహములచేత, సముల్లాసి=ప్రకాశించునది (లేక) నక్షత్రసమూహములచే బ్రకాశించునది. సజ్జపాతాలవైభవన్-సజ్జ=అలంకరింపఁబడిన పాతాల=పాతాళలోకముయొక్క, వైభవమ్=వైభవముకలది. వ. సత్=యోగ్యమగు, జపా=జపావృక్షములయొక్కయు, తాల=తాడిచెట్లయొక్కయు, వైభవమ్=వైభవముకలది. అహీనభోగవిభ్రాజి-అహీన=ఆదిశేషునియొక్క, భోగ=పడగలచేత విభ్రాజి=ప్రకాశించునది. అహీన=అధికమైన భోగ=ఐశ్వర్యములచేత విభ్రాజి=ప్రకాశించునది. భూదారస్థితిసుందరమ్-భూదార=వరాహముయొక్క (ఆదివరాహరూపుఁడగుపరమేశ్వరుఁడు పాతాలలోకమునందుండి భూమిని మోచుచున్నట్లు ప్రసిద్ధము) స్థితి=ఉనికిచేత సుందరమ్=అందమైనది. భూదార=రాజులయొక్క, స్థితి=ఉనికిచేత, సుందరమ్=అందమైనది.

—వనాది:—

సచ్ఛ్రీకాననరోచిష్ణుః కాంతారచితవైభవః
అధికాసారసారశ్రీః విధునీతశ్రియంవహాన్

సచ్ఛ్రీకాననరోచిష్ణుః-సచ్ఛ్రీ=శోభతోగూడిన కానన=అరణ్యములచేత, (లేక) అరణ్యములయందు, రోచిష్ణుః=ప్రకాశించునది వ. సచ్ఛ్రీక=శోభాన్వితమైన, ఆనన=ముఖముచే, రోచిష్ణుః=ప్రకాశించునది కాంతారచితవైభవః-కాంతార=అరణ్యములచేత, చిత=పోషింపఁబడిన వైభవః=వైభవముకలది. అధికాసారసారశ్రీః-అధి=అధికమైన, కాసార=సరస్సులయొక్క, సార=శ్రేష్ఠమైన శ్రీః=శోభగలది. (లేక) అధికాసార=సరస్సులయందైన సార=జలముయొక్క శ్రీః=శోభగలది. వ. అధిక=అధికమయిన ఆసార=ధారావర్షముయొక్క సార=జలముయొక్క శ్రీ=శోభగలది.

విధునీతశ్రియంవహాన్-విధునీత=విశేషముగానదులవలని శ్రియం=

శోభన. వహన్=వహించునది. , విధు=చంద్రునిచేత సీత=పొందింపఁబడినశ్రియం=శోభన. వహన్=సహించునది. ఈశ్లోకమునమూఁడు నాల్గుపాదములయందు సరస్సుయొక్కయు నదియొక్కయు వర్ణనామము గ్రహించుట గమనించునది.

—జలమ్—

స్వర్ణస్థితిమనోహారీ సదానీరోచితస్థితిః
సజ్జలక్షణవిద్యోతీ సదంభస్థితిపేశలః.

స్వర్ణస్థితిమనోహారీ-సు=యోగ్యమగు అర్ణ=జలముయొక్క స్థితి=ఉనికిచేత. మనోహారీ=సుందరమైనది ప. స్వర్ణ=బంగారము యొక్క స్థితి=ఉనికిచేత మనోహారీ=సుందరమైనది. సదానీరోచిత స్థితిః-సదా=ఎల్లప్పుడును, నీర=ఉదకముచేత, ఉచిత=తగియున్న, స్థితి= ఉనికిగలవాఁడు. ప. సదా=ఎల్లప్పుడున, నీరోచిత=అత్యంతమునుపరిపూర్తినొందింపఁబడిన, స్థితిః=మర్యాదగలవాఁడు. సజ్జలక్షణవిద్యోతీ-సత్=యోగ్యమగు, జల=నీటిచేత, క్షణ=క్షణమాత్రము, విద్యోతీ=ప్రకాశించునది. ప. సజ్జ=సుందరములయిన లక్షణ=శుభలక్షణముల చేత, విద్యోతీ=ప్రకాశించువాఁడు.

సదంభస్థితిపేశలః-సత్=యోగ్యమగు, అంభస్థితి=నీటియునికి చేత పేశలః=సుందరమయినది. ప. సదంభ=గర్వముతోఁగూడిన, స్థితి =ఉనికిచేత, పేశలః=సుందరమైనవాఁడు.

—ఆకారః—

అహో వామనతాటోపః సదాఖర్వతమస్థితిః
అధికంప్రాంశుసంశోభీ సర్వదాబాలసద్ద్యుతిః.

అహో=ఆశ్చర్యము వామనతాటోపః. వామనతా=వామనత్వముచేతనైన, ఆటోపః=ఆడంబరముగలది. (ప) వామ=ఎడమభాగము

న, నత=వంగిన, ఆటోపః=అటోపముకలవాఁడు.

సదాఖర్వతమస్థితిః-సదా=ఎల్లపుడును, ఖర్వతమస్థితిః=మిక్కిలి కుఱుచయైన స్థితికలవాఁడు, సదా=ఎల్లపుడును, అఖర్వ=అల్పము కాని తమస్థితిః=తమోగుణముయొక్క (లేక) చీకటియొక్క ఉనికిగలది. అధికం=అధికమగునట్లుగా, ప్రాంశుసంశోభీ, ప్రాంశు=ఉన్నతముగా సంశోభీ=ప్రకాశించువాఁడు..ప. అధికంప్రా=అత్యంతసుందరములయిన అంశు=కిరణములచేత, సంశోభీ=ప్రకాశించువాఁడు. సర్వదాబాలస ద్ద్యుతిః సర్వదా=ఎల్లపుడును, వాల=తోకయొక్క సత్=యోగ్యమగు ,ద్యుతిః=కాంతిగలది. ప. సర్వదా. ఎల్లపుడును, బాల=పిల్లలయొక్క, సత్=యోగ్యమగు, ద్యుతిః=కాంతిగలది.

—: గృహోదారః :—

శ్లో. సంపన్నవేశ్మనిస్థాయీ సదనస్థితిభాసురః
సద్మనస్థితిముద్బిభర్తి సుశోభనిలయస్థితిః.

సంపన్నవేశ్మనిస్థాయీ-సంపన్న=సమృద్ధమయిన, వేశ్మని; గృహమందు; స్థాయీ=ఉండునది. (ప) సంపన్న=శ్రీమంతులయొక్క; వేశ్మని=గృహమందు, స్థాయీ=ఉండువాఁడు. సదనస్థితిభాసురః-సదన=గృహమందైన, స్థితి=ఉనికిచేత భాసురః=ప్రకాశించునది ప. సత్=యోగ్యమగు. అనస్థితి=బండ్లయొక్క (లేక) బండ్లయందైన ఉనికిచేత; భాసురః=ప్రకాశించునది. సద్మనఃస్థితిముద్బిభర్తి-సద్మనః=గృహముయొక్క, స్థితిం=ఉనికిని, ఉద్బిభర్తి=ఉన్నతముగాభరించునది ప. సత్=యోగ్యమగు, మనస్థితి=మనస్సైర్యమును, ముత్=సంతోషమును;బిభర్తి=భరించునది. సుశోభనిలయస్థితి, సు=యోగ్యమగు, శోభ=శోభగల; నిలయ=గృహమందైన; స్థితిః=ఉనికిగలది.

—: :స్థిరాణి :—

అచలద్యుతివిద్యోతీ సదాస్థిరచితస్థితిః
సత్వరోచితలక్ష్మీకః మనోజ్ఞతరలక్షణః.

అచలద్యుతివిద్యోతీ-అచల=చలనములేని; ద్యుతి=కాంతిచేత; విద్యోతీ=ప్రకాశించునది. ప అచలద్యుతి=పర్వతముయొక్క కాంతి వంటికాంతిచేత; విద్యోతీ=ప్రకాశించునది. సదాస్థిరచితస్థితిః-సదా=ఎల్లపుడును. స్థిర=స్థిరముగా, చిత=పోషింపఁబడిన, స్థితిః=ఉనికిగలది. ప. సదా=ఎల్లపుడును, అస్థి=ఎముకలచేత; రచిత=కూర్పఁబడిన; స్థితిః =ఉనికిగలది.

సత్వరోచితలక్ష్మీకః-సత్వ=స్థిరాంశముచే; రోచిత=పరిపోష నొందింపఁబడిన; లక్ష్మీకః-శోభగలది ప. సత్వ=సత్వగుణముచేత; రోచిత=పోషింపఁబడిన;లక్ష్మీకః=ఐశ్వర్యముకలవాఁడు. మనోజ్ఞతరళక్షణః-మనోజ్ఞ=మనోహరమైనదియు. తరల=చంచలమైన; క్షణః=క్షణకాలము కలది (అనగాక్షణమాత్రచంచలమనిభావము) మనోజ్ఞతర=మిక్కిలిమనోహరములగు లక్షణః=లక్షణములుకలది. (అంత్యపాదమున "తరళ" పదముప్రయోగించుట ఉదాహరణాంతరనిరూపణముగా నెఱుంగవలెను.)

—: సమీపం :—

ఉపకంఠస్థితిం బిభ్రత్సనీడస్థితిపేశలమ్
అభ్యర్ణస్థితివిభ్రాజి గంగాంబునికటస్థితి.

ఉపకంఠ=సమీపమందైన;స్థితిం=ఉనికిని;బిభ్రత్=భరించునది ఉపకంఠ=కంఠమునందైన; స్థితిం=ఉనికిని; బిభ్రత్=భరించునది. సనీడస్థితి పేశలమ్-సనీడ=సమీపమందైన; స్థితి=ఉనికిచే; పేశలమ్=సుందరమైనది. ప. సనీడ=పక్షిగూండ్లతోకూడిన; స్థితి=ఉనికిచే; పేశలమ్

=సుందరమైనది. అభ్యర్ణస్థితివిభ్రాజి-అభ్యర్ణస్థితి=సమీపమందైన ఉనికిచే; విభ్రాజి=ప్రకాశించునది. ప. నీటియందైనఉనికిచే ప్రకాశించునది. గంగాంబునికటస్థితి-గంగాంబు=గంగానదీజలముయొక్క; నికట=సమీపమందైన; స్థితి=ఉనికిగలది. ప. గంగాంబుని=గంగానదీజలముందు; కటస్థితి=గండభాగములయొక్క ఉనికిగలది.

ఇది శ్లేషాఖ్య ద్వితీయస్తబకమున

ప్రకీర్ణమనుమూడవ

కుసుమము.

## శ్లేషస్తబకము. 2

### 4 సంఖ్యాకుసుమము.

శ్లో. ఏకమాత్మేందువసుధా గజాస్యరదశుక్రిదృక్

అవ—ఏకాదిక్రమముచే సంఖ్యావాచకముల నుదాహరించుచున్నాడు.

2. ఆత్మ, చంద్రుడు, భూమి, విఘ్నేశ్వరునిదంతము, శుక్రాచార్యునినేత్రము, ఇవిఏకసంఖ్యావాచకములు.

—: ద్వయవాచకములు :—

ద్వయం పక్ష నదీ కూలాఽసిధారా రామనందనాః॥ 1
ఏవం కరాక్షియమల స్తనయు గ్మాదివాచకాః॥

పక్షిరెక్కలు, ఏటియొడ్లు, ఖడ్గధారలు, రామునిపుత్రులు (కుశలవులు) హస్తములు, నేత్రములు, కవలపిల్లలు, కుచములు, ద్వంద్వముమొదలగువాని పర్యాయములును ద్విసంఖ్యావాచకములు.

—: త్రిసంఖ్యావాచకములు :—

త్రియం కాలాగ్నిభువన గంగా మార్గేశ దృగ్గుణాః॥ 2
గ్రీవా లేఖా కాళిదాసకావ్యం శూలశిఖావళిః
సంధ్యాః పురః పుష్కరాణి రామవిష్ణుజ్వరాంఘ్రయః॥ 3

భూతభవిష్యద్వర్తమానకాలములును,గార్హపత్యాద త్రేతా

---

1 "ఏకమేవాద్వితీయంబ్రహ్మ" అనిశ్రుతి.

2 "వారాఃకూరాః తిథిర్భద్రా నక్షత్రం భగ్నపాదకం" అని జ్యోతిశ్శాస్త్రప్రసిద్ధము.

3 "త్రిపాద్భస్మప్రహరణస్త్రి శిరారక్తలోచనః" అని జ్వరస్వరూపలక్షణము.

4 "త్రిపాదూర్ధ్వముదైత్ పురుషః పాదోస్యేహాభవత్పునః" పురుషసూక్తము.

గ్నులును, స్వర్గమర్త్యపాతాళలోకములు, మిన్నేటిత్రోవలు, శివుని నేత్రములు, సత్వరజస్తమోగుణములు, గళరేఖలు, రఘువంశ, కూమారసంభవ, మేఘసందేశకావ్యములు, శూలాయుధాగ్రములు, వళులు, సంధ్యలు, త్రిపురములు, త్రిపుష్కరయోగములు, పరశురామ శ్రీరామబలరాములు, విష్ణుపాదములు జ్వరపాదములు ఇవి త్రిసంఖ్యావాచకములు.

— చతుస్సంఖ్యావాచకములు —

శ్లో॥ చత్వారి వేదబ్రహ్మాస్య వర్ణాబ్ధిహరిబాహవః
స్వర్దంతి దంత సేనాం గోపాయ యామయుగాశ్రమాః॥ 4

వేదములు, బ్రహ్మముఖములు, బ్రాహ్మణాదివర్ణములు, సముద్రములు, విష్ణునిభుజములు, ఐరావతముయొక్క దంతములు, రథగజాదిసేనాంగములు, సామాద్యుపాయములు, జాములు, కృతాది యుగములు బ్రహ్మచర్యాద్యాశ్రమములు, ఇవి చతుస్సంఖ్యావాచకములు.

— పంచసంఖ్యావాచకములు —

పంచపాండవ రుద్రాస్యేంద్రియ స్వర్ద్రు వ్రతాగ్నయః
మహాపాప మహాభూత మహాకావ్య మహామఖాః॥ 5
పురాణలక్షణా స్యంగానిల వర్గేంద్రియార్థకాః

---

1 పంచైతే దేవతరవో మందారః పారిజాతకః। సంతానః కల్పవృక్షశ్చ పుంసివా హరిచందనమ్॥ అని అమరము. 2 బ్రహ్మహత్యాసురాపానం స్తేయం గుర్వంగనాగమః। మహాంతి పాతకాన్యాహుస్సంసర్గశ్చాపి తైస్సహ 3 దేవయజ్ఞో భూతయజ్ఞః పితృయజ్ఞస్తథైవచ। బ్రహ్మయజ్ఞో నృయజ్ఞశ్చ పంచయజ్ఞాఃప్రకీర్తితాః

4 సర్గశ్చప్రతిసర్గశ్చ వంశోమన్వంతరాణిచ। వంశానుచరితం చేతి పురాణంపంచలక్షణం॥ అని అమరము

పాండవులు, శివునిముఖములు,, త్వక్చక్షుః శ్రోత్రజిహ్వాఘ్రాణములు. 1 దేవతరువులు సభ్యావసభ్యలతోఁ గూడిన త్రేతాగ్నులు 2 బ్రహ్మహత్యాదిమహాపాపములు భూమ్యాదిపంచభూతములుకిరాతార్జునీయ, శిశుపాలవధలతోఁగూడిన కాళిదాసకావ్యములు, ఔపాసన వైశ్వదేవాదిరూపములయిన పంచమహాయజ్ఞములు, 4 పురాణలక్షణములు, తిధివారనక్షత్రయోగకరణములు, ప్రాణాపానవ్యానోదానసమానములను వాయువులు, కకారాద్యక్షరవర్గములు శబ్దస్పర్శరూపరసగంధములు, ఇవిపంచసంఖ్యావాచకములు. ఇట్లనేపంచగవ్యములు, పంచబాణము లిత్యాదులూహ్యములు, అమృతములు పల్లవములు, రత్నములు, తీర్థములు, కసాయములు, శివయజ్ఞములు,ఇవియు పంచసంఖ్యావాచకములే.

—. షట్సంఖ్యావాచకములు .—

షడ్వజ్రి కోణ త్రిశిరో నేత్రతర్కాంగ దర్శనం
చక్రవర్తి మహాసేన వదనర్తు గుణా రసాః॥

వజ్రాయుధకోణములు; త్రిశిరస్కుఁడను రక్కసునినేత్రములు ద్రవ్యగుణక్రియాసామాన్య సమవాయభావరూప తర్కశాస్త్రాంగములు, న్యాయవైశేషిక మీమాంసావేదాంతసాంఖ్య పాతంజలరూపషట్ఛాస్త్రములు; హరిశ్చంద్రాదిషట్చక్రవర్తులు; కుమారస్వామిముఖములు; వసంతాదిషడృతువులు; సంధివిగ్రహయానాసనద్వైధీభావసమాశ్రయములు; కటుతిక్తాదిషడ్రసములు ఇవిషట్సంఖ్యావాచకములు. మరియుయానాసనద్వైధీభావసమాశ్రయములు, కటుతిక్తాదిషడ్రసములు ఇవి షట్సంఖ్యావాచకములు.

—: సప్తసంఖ్యావాచకములు :—

సప్తపాతాలభువనమునిద్వీపార్కవాజినః
వారాబ్ధిస్వరరాజ్యాంగధాతువహ్నిశిఖాదయః॥

అతలవితలాదిసప్తపాతాళలోకములు 1 భూర్భువస్స్వాదిభువనములు కశ్యపాదిసప్తమహర్షులు 2 జంబూప్లక్షాదిసప్తద్వీపములు, సూర్యాశ్వములు; ఆదిత్యాదిసప్తవారములు; 3 లవణాదిసప్తసముద్రములు 4 నిషాదాదిసప్తస్వరములు; 5 స్వామ్యాదిసప్తరాజ్యాంగములు 6 సప్తశారీరకధాతువులు. 7 అగ్నిహోత్రిజ్వాలలు; 8 సప్తకులపర్వతములు; ఇవిసప్తసంఖ్యావాచకములు.

—: అష్టసంఖ్యాచక్రవాములు :—

అష్టౌయోగాంగవస్వీశమూర్తిర్దిగ్గజసిద్ధయః।
బ్రహ్మశ్రుతివ్యాకరణ దిక్పాలాహికులాద్రయః॥

యమనియమాసనప్రాణాయామ ప్రత్యాహారధ్యానధారణాసమాధిరూపములయ్యెయోగాంగములు; 1 అష్టవసువులు 2 శివుని మూర్తులు; 3 దిగ్గజములు 4 అణిమాదిసిద్ధులు, బ్రహ్మచెవులు 6 అష్టదిక్పాలురు; 6 కులసర్పములు; కులపర్వతములు 7 ఇచటసప్తకుల పర్వతములని ప్రసిద్ధియున్నను హిమవంతముతోఁగూడి యష్టకుల పర్వతములుగా నూహించుకొనునది.

---

1 కశ్యపోఽత్రిర్భరద్వాజోవిశ్వామిత్రోథగౌతమః। జమదగ్నిర్వశిష్ఠశ్చసప్తైతేఋషయఃస్మృతాః॥ "2 జంబు-శాక-కుశ-క్రౌంచ-శాల్మలి-ప్లక్ష-పుష్కరాః" 3 లవణక్షీర- దధ్యాజ్య. సురేక్షు.స్వాదుసాగరాః" అనిహలాయుధము. 4 నిషాదర్షభగాంధారషడ్జమధ్యమధైవతాః॥ అనిఅమరము 5 "స్వామ్యమాత్యసుహృత్కోశరాష్ట్రదుర్గబలానిచ।సప్తాంగాని"అని 6 రసాసృఙ్మాంసమేదోస్థిమజ్జానశ్శుక్రసంయుతాః॥ కాళీకరాళీచమనోజవాచసులోహితాచాపి సుధూమ్రవర్ణా। స్ఫులింగినీత్యేవచవిశ్వదాహఃజ్వాలాఃకృశా నోరిహసప్తసంఖ్యాః॥ 3 మహేంద్రోమలయస్సహ్యశ్శక్తిమాన్ పారిభాద్రికః। దరోదరశ్చవింధ్యశ్చసప్తైతేకులపర్వతాః॥

జలమగ్నిర్ధరావాయుర్నభశ్చంద్రరవీతథా । యజమానఇతి ప్రాజ్ఞైరుక్తాశ్శర్వాష్టమూర్తయః" 3"ఐరావతఃపుండరీకో వామనః కుముదోంజనః। పుష్పదన్తస్సార్వభౌమస్సుప్రతీకశ్చదిగ్గజాః॥ అణిమామహిమాచైవ గరిమాలఘిమాతథా।ప్రాప్తిఃప్రాకామ్యమీశత్వంవశిత్వంచాష్టసిద్ధయః" 6 అనంతోవాసుకిశ్శంఖఃకర్కోటస్తక్షకస్తథా। పద్మశ్చైవ మహాపద్మఃకులికశ్చేతివిశ్రుతాః॥ 7 అష్టకులాచలసప్తసముద్రాబ్రహ్మపురందరదినకరరుద్రాః నత్వంనాహంనాయంలోకస్తదపికిమర్థంక్రియతేశోకః॥

వైయాకరణులు; (ఇటనవవ్యాకరణసంజ్ఞ గలదుగాని అష్టవ్యాకరణసంజ్ఞప్రసిద్ధముగాదు కావున లక్షణచేత త్వారకులఁ గ్రహింపవలసియున్నది) ఇందుకుప్రమాణమేమనగా "ఇంద్రశ్చంద్రః కాశకృత్స్నాపిశలీశాకటాయనః । పాణిన్యమరజైనేంద్రాజయంత్యష్టాదశాబ్దికాః"

1 ధరోధ్రువశ్చసోమశ్చవిష్ణుశ్చైవానిలోనలః। ప్రత్యూషశ్చప్రభాసశ్చ అష్టౌతేవసవఃస్మృతాః॥

—: నవసంఖ్యావాచకములు .—

నవాంగద్వార భూఖండకృత్తరావణమస్తకాః॥
వ్యాఘ్రీస్తనసుధాకుండ సేవధ్యంకరసద్గ్రహాః॥ 9

దేహమందలినవరంధ్రములు; భూమియొక్క నవఖండములు; ఛేదింపఁబడిన రావణునిశిరములు; పులిచన్నులు, అమృతకుండములు వీనికి నవత్వ (ప్రసిద్ధివిచారణీయము) కుబేరునినిధులు, సంఖ్యలు

---

1 "మహాపద్మశ్చపద్మశ్చశంఖోమకరకచ్ఛపౌ।ముకుందఃకుందనీలౌచఖర్వశ్చనిధయోనవ"॥ అని అమరము.

2 "శృంగారవీరకరుణాద్భుతహాస్యభయానకాః। బీభత్సరౌద్రౌచరసాః" అని అమరము.

2 శృంగారాదిరసములు; సూర్యాదిగ్రహములు; ఇవినవసంఖ్యావాచకములు.

—. దశసంఖ్యావాచకములు .—

దశహస్తాంగుళిశంభుబాహురావణమస్తకాః।
కృష్ణావతారదిగ్విశ్వేదేవావస్థేందువాజినః॥ 10

చేతులవ్రేళ్ళు, శివునిభుజములు, రావణునిశిరములు, కృష్ణుని యవతారములు, దిక్కులు 1 విశ్వేదేవులు 2 మన్మథావస్థలు; చంద్రుని రథముయొక్క గుఱ్ఱములు, ఇవిదశసంఖ్యావాచకములు.

—: ఏకాదశసంఖ్యావాచకములు :—

“ఏకాదశమహాదేవాస్సేనాశ్చకురుభూపతేః” 11

ఏకాదశరుద్రులు (అజైకపాదిత్యాదులు) దుర్యోధనునియక్షౌహిణులు, ఇవియేకాదశసంఖ్యావాచకములు.

— ద్వాదశసంఖ్యావాచకములు —

ద్వాదశార్కమాసరాశి సంక్రాంతిగుహబాహవః।
శాలికోష్ఠకసేనానీనేత్రక్ష్మాపతిమండలాః॥ 12

మిత్రాదిద్వాదశాదిత్యులు. చైత్రాదిమాసములు; మేషాది రాసులు, మహావిషువాదిసంక్రమణములు కుమారస్వామిబాహువులు సోగటాలగళ్ళు, కుమారస్వామినేత్రములు ద్వాదశరాజమండలము ఇవిద్వాదశసంఖ్యావాచకములు.

---

1 “క్రతుర్దక్షో వసుస్సత్యః కామః కాలస్తథాధురిః। లోచనోమాద్రవశ్చేతి తథా చాన్యః ప్రమూరణః॥”

2 “దృఙ్మనస్సంగసంకల్పజాగరాః కృశతారతిః। హ్రీత్యాగోన్మాదమూర్ఛాంతా” ఇత్యనంగదశా. దశ

అరిర్మిత్రమరేర్మిత్రం మిత్రమిత్రమతఃపరం। తథారిమిత్రమిత్రం చ విజిగీషోఃపురస్సరాః। పార్ష్ణిగ్రాహస్తతః పశ్చాదాక్రందస్తదనంతరం

ఆసారావనయోశ్చైవవిజిగీషోస్తుపృష్ఠతః అరేశ్చవిజిగీషోశ్చమధ్యమో భూమ్యనంతరః। అనుగ్రహేసంహతయోస్సమర్థోవ్యస్తయోర్వధే।మండలాద్బహిరేతేషామందాసీనోబలాధికః। అనుగ్రహేసంహతానాంవ్యస్తానాంచవధేప్రభుః॥

— త్రయోదశసంఖ్యావాచకములు —

త్రయో దశ స్యు స్తాంబూలగుణా అథ చతుర్దశ॥

తాంబూలగుణములు త్రయోదశసంఖ్యావాచకములు.

— చతుర్దశసంఖ్యావాచకములు —

"విద్యాయమామనుస్వారాద్భువనధ్రువతారకాః"

1 చతుర్దశవిద్యలు; 2 చతుర్దశయమము; 3 వైవస్వతాదిమనువులు 4 ఇంద్రులు; ఊర్ధ్వాధోలోకములు; ధ్రువనక్షత్రములు; ఇవిచతుర్దశవాచకములు.

— పంచదశవాచకములు —

తిథయస్స్యుః పంచదశ

తిథులు పదునైదు షోడశవాచకములు

షోడశేందుకలాంబికాః॥ 13

చంద్రికళలు; గౌర్యాదిమాతృకలు; ఇవిషోడశసంఖ్యావాచకములు.

---

తాంబూలంకటుతిక్తమామ్లమధురక్షారంకషాయాన్వితం।వాతఘ్నంకఫనాశనంకృమిహరందుర్గంధిదోషాపహం। వక్త్రస్యాభరణంవిశుద్ధికరణం కామాగ్నిసందీపనం।తాంబూలస్యఖలుత్రయోదశగుణాః

1 అంగానివేదాశ్చత్వారోమీమాంసాన్యాయవిస్తరః। పురాణంధర్మశాస్త్రంచవిద్యాహ్యేతాశ్చతుర్దశ॥

2 యమాయధర్మరాజాయ మృత్యవేచాంతకాయచ॥వైవస్వ

తాయకాలాయనీలాయవరమేష్ఠినే. వృకోదరాయచిత్రాయ; చిత్రగుప్తాయవై నమః॥

3 స్వాయంభువ;స్వారోచిష;ఉత్తమ; తాపస; రైవత; చాక్షుష;వైవస్వత, సావర్ణి; దక్షసావర్ణి; బ్రహ్మసావర్ణి ధర్మసార్ణి; రుద్రసావర్ణి దేవ;సావర్ణి; ఇంద్రసావర్ణయః॥

4 ఇతిభూతాభవిష్యాశ్చఇంద్రాజ్ఞేయాచతుర్దశ యజ్ఞరోచన; సత్యజిత్; త్రిశిఖ; విభు; మన్త్రద్రుమ; పురందర, బలి, శ్రుత; శంబువైధృత; ఋతుధామాదివస్పతిశుచయః॥

## — అష్టాదశసంఖ్యావాచకములు —

అష్టాదశద్వీపవిద్యాపురాణస్మృతిధాన్యకం

ద్వీపములు (పూర్వోక్తములగు నవద్వీపములుగాక రమణకాద్యుపద్వీపము లింకనుతొమ్మిది గలవనియెఱుంగునది) విద్యలు (పూర్వోక్తములగుచతుర్దశవిద్యలునుగాక ఆయుర్వేద; ధనుర్వేద సంగీత; అర్థశాస్త్రములని తెలియవలయును) బ్రాహ్మ్యాద్యష్టాదశపురాణములు మన్వాదిస్మృతులు 2 ధాన్యజాతులు ఇవిఅష్టాదశసంఖ్యావాచకములు.

---

1 బ్రాహ్మ్యంపాద్మ్యం వైష్ణవంచ-శైవం.భాగవతంతథా।తథాన్యన్నారదీయంచ.మార్కండేయంచసప్తమం। ఆగ్నేయమష్టమంచైవభవిష్యంనవమంస్మృతం । దశమంబ్రహ్మవైవర్తంలైంగమేకాదశంస్మృతం। వరాహంద్వాదశంచైవ।స్కాందంచైవత్రయోదశం। చతుర్దశం వామనకం కౌర్మ్యంపంచదశంస్మృతం। మాత్స్యంచగారుడంచైవ బ్రహ్మాండంచతతఃపరమ్॥ అనిపురాణనామములు పదునెనిది.

యవగోధూమధాన్యానితిలాఃకంగుకుళుత్థకాః। మాషాముద్గామసూరాశ్చనిష్పావాఃశ్యామసర్షపాః। గవేధుకాశ్చనీవారాఆఢక్యోథసతీనకాః। చణకాశ్చనకాశ్చైవధాన్యా అష్టాదశస్మృతాః॥

### వింశతివాచకములు

వింశతీ రావణభుజాం గులయోఽధశతంయథా॥ 14

రావణునిభుజములు; మనుజునిహస్తపాదాంగుళులు; ఇవివింశతిసంఖ్యావాచకములు.

### —శతసంఖ్యావాచకములు—

ధార్తరాష్ట్రాశ్శతభిష క్తారకాః పురుషాయుషం।
రావణాంగుళ్యబ్జదళ శకక్రియ జ్ఞాబ్ధియోజనం॥ 15

దృతరాష్ట్రునిపుత్రులు; శతభిషజ్నక్షత్రములు; మనుజునియాయుర్దాయవత్సరములు, రావణునిచేతులవేళ్లు, పద్మములయొక్కదళములు; ఇంద్రునియాగములు, సముద్రవైశాల్యముయొక్క పరిమాణము ఇవి శతసంఖ్యావాచకములు.

### — సహస్రసంఖ్యావాచకములు —

సహస్రం జాహ్నవీవక్త్రం శేషశీ ర్షాంబుజచ్ఛదాః।
రవేః క రార్జునశరసామశాఖేంద్రదృష్టయః 16

గంగాముఖములు; శేషునిశిరములు; కమలపత్రములు; సూర్యకిరణములు; అర్జునునిబాణములు, సామవేదశాఖలు, ఇంద్రునినేత్రములు? ఇవిసహస్రసంఖ్యావాచకములు.

### పూర్వోక్తశబ్దప్రయోగోదాహరణము.

శ్లో. ఏకేన భూమిరివమేరు మహీధరేణ వక్షస్థలీమధు
రిపోరివకౌస్తుభేన। ద్యౌరిందునేవదశనేనగణాధినాథః శు
భ్రేణదేవ భవతాలమకారిలోకం॥ 17

ఇపుడేకాదిదశాంతవాచకశబ్దములు క్రమముగా బ్రయోగింపఁబడుచున్నవి. తా॥ ఓరాజా! ఒక్కటియగు మేరుపర్వతముచేత భూమివలెను,ఒక్కకౌస్తుభమణిచేత విష్ణునివక్షమువలె,ఒక్కచంద్రునిచేత ఆకాశమువలెను, ఒక్కస్వచ్ఛమైనదంతముచే విఘ్నేశ్వరుఁడు

వలెను, నీచేతనీలోక మలంకరింపఁబడెను.

పీడ్యమానా దృఢం ద్వాభ్యాం తవదోర్భ్యా మివ ప్రియా।
సిస్వేద చ చకంపే చ సంముమోహ చ సా చమూః॥ 18

ఓరాజా! నీయొక్క రెండుబాహువులచేతను గాఢముగా పీడింపబడినదై ప్రియురాలివలె నాసేనస్వేదోదకముతోఁ గూడియుండెను, కంపించెను, మోహమునుబొందెను.

కంఠోయ మస్యా మృదుమధ్యతార స్వరత్రయాధార
ఇతి త్రిరేఖః। ముదం దదాతి త్రిజగజ్జయాయ ప్రయాణశం
ఖో మకరధ్వజస్య॥ 19

మంద్రమధ్యమతారములనెడు మూడుస్థాయిలకు నాధారమైనది (యని గుఱుతుకొఱకువలె) మూఁడురేఖలఁదాల్చినదియు, మూఁడులోకములను జయించుకొఱకు మన్మథునకు విజయశంఖమైనదియునగు దానికంఠము (జనులకు) ముదమును గొల్పుచున్నది.

కింరోమరాజీయమునాతటేఽస్మిన్ వలిత్రిదండంక
లయన్ననంగః। కస్యాపిరూపేణజితస్తపస్వీత
మేవజేతుంతపతేతపాంసి॥ 20

అవ=ఇది త్రిసంఖ్యావాచప్రయోగమున కుదాహరణాంతరము.

వృకోదరాద్యామహసామహాశ్రియః సహోదరాస్తంప
రివవ్రిరేన్నృపం॥
ద్విహాస్తినోహ స్త మివస్వదంతారిపు
చ్ఛిదస్తే రణదావపారగాః॥ 20

పరాక్రమముచే నధికమైనశోభగలవారును శత్రువులను ఖండించువారును, యుద్ధమను దావాగ్ని నతిక్రమించినవారును అగు భీమాదులు నల్వురును రాజైన యాధర్మజుని ఐరావతముయొక్క తుండమును దంతములవలెఁ బరివేష్టించిరి.

పంచత్వంవంచేషోర్జగదారంభాయపంచభూతాని
పంచశరాఃకునుమేషోర్గిరిభువిగిరిశస్యజయతిపంచముఖీ॥21

మన్మథుని (పంచభూతాత్మకత్వము) మరణమును, సృష్ట్యారంభముకొరకు భూమ్యాదిపంచభూతములును, మన్మథునిపంచబాణములు, కైలాసస్థానమున శివునిముఖపంచకమును సర్వాతిశయముచేఁ బ్రకాశించుచున్నవి. (ఇందుఁగ్రియాపదమును విశేష్యవచనానుసారముగఁ బ్రత్యేకముగ నన్వయించుకొనునది)

తవోగ్రమూర్తి శ్శరభూరివాజౌ దధే దేవషడంగస్యషడాననత్వం।
యత్కుండలానీవవిరేజుకుచ్ఛ్రాశ్చండద్యు తేర్ద్వాదశమండలాని 22

ఓ రాజా! సంధివిగ్రహాది షడంగములుగల నీయాకృతియుద్ధమునఁ గుమారస్వామివలె షడాననత్వమునుదాల్చెను. ఏషడాననత్వమునకు ద్వాదశాదిత్యమండలములు కుండలములై మిగులఁబ్రకాశించినవో (అట్టిషడాననత్వమునని పూర్వవాక్యసంబంధము)

లోకేషు సప్తసుదధంత్యతిగౌరవంయే యేషాంసమా
ఉపరిసప్తతురంగమస్య। సప్తర్షయోఘనపిశంగజటాజ
యంతితేసప్తహేతయ ఇవజ్వలనస్యమూర్తాః॥23

ఎవరు సప్తలోకములయందును మిగులగౌరవమును బొందుచుండిరో, ఎవరియొక్క మీఁదుభాగమున (అనగా శిరమున) విస్తారమైనట్టియు, పింగళవర్ణముగలట్టియు జటలు తేజరిలుచుండెనో అట్టివారును, సూర్యునితోసమానమైనవారును. ఆకారములదాల్చిన అగ్నిహోత్రునిసప్తజ్వాలలువలెనున్న వారునునగు సప్తమహామునులు సర్వాతిశయముచేఁ బ్రకాశించుచున్నారు.

గీతందిగంతేషు యశోష్టమూర్తే ర్మూర్తిపరిభం
తేష్టదిగీశమూర్తేః। అష్టాంగయోగాత్కలితాష్టసిద్ధిః
శ్రోత్రతుందధేష్టకుత్రితాంవిధాతా॥24

శివుని దేహకాంతివంటి కాంతిగల, దిగంతములయందు గానముచేయ బడుచున్న యశమును వినుటకై యమనియమాద్యష్టాంగయోగ ములవలనఁ బొందఁబడిన యష్టసిద్ధులుగల బ్రహ్మదేవుఁడు ఎనిమిది చెవులు గలుగుటను (అష్టశ్రుతిత్వమును) ధరించెను.

అంతర్హితధ్వాంతమణిద్యుతీనికృత్తానిలంకాధిప తేశ్శిరాంసి।
నచాపిలక్ష్మీర్మణిభాసురాణాం దధుర్నవానామపిసేవధీనాం॥ 25

హరింపఁబడిన చీఁకట్లుగల మాణిక్యకాంతులుగలవియు, (బ్రహ్మసాక్షాత్కారముకొరకు) ఛేదించుకొనబడినవి యునగు రావణుని తొమ్మిదిశిరములును మాణిక్యములచేఁ బ్రకాశించుచున్న నవనిధుల యొక్క శోభనుధరింపలేదా?

నిజారిశుద్ధాన్తైః స్నపితాద్విషద్భిఃపరిదీపితావాళిమణిప్రభాభిః
దశాపితేపాదనఖాఃప్రయాంతిదిశాందశానామపిదర్పణత్వమ్॥ 26

ఓరాజా! నీశత్రువులయొక్క కన్నీళ్ళచేఁ దడుపఁబడినవియు, వారికిరీటమాణిక్యములచే ప్రకాశింపఁజేయబడినవియు నగునీకాలి గోళ్ళుపదియును దశదిశలకు నద్దములగుటను బొందుచున్నవి.

ఇది శ్లేషాఖ్యద్వితీయస్తబకమునందు
నాల్గవదియగు సంఖ్యాకుసుమము.
శ్లేషస్తబకము 2.

---

## 5 రూఢాదికుసుమము.

రూఢయోగికమిశ్రాఖ్యాస్త్రిధాశబ్దాఃప్రకీర్తితాః।
వ్యుత్పత్తివర్జితారూఢాశ్శబ్దా "ఆఖండలాదయః" ॥ 1

అవతారిక—కవిత్వరచనాప్రకారమునందలి చమత్కృతిని గూర్చి సాదృశ్యాంశపదార్థములు వర్ణనాప్రకారములు సామాన్యవిశే

షనియమములు, శ్లేషకవిత్వరచనాభ్యాసపద్ధతి మొదలగు నుత్కృష్ట విషయముల పూర్వకుసుమములందు బాగుగనిరూపించి శబ్దస్వరూప లక్షణము లెఱింగినఁగాని నిర్దుష్టమగు కవిత్వమలవడకరదనుతలంపున నిప్పుడు పూర్వాలంకారికవృత్తానుసారము రూఢాదిశబ్దభేదములం గూర్చి యీకుసుమమున లక్ష్యలక్షణము లుదహరింపబడుచున్నవి.

1 రూఢ... ఖ్యాః—రూఢ=రూఢములనియుయౌగిక=యౌగికములనియు, మిశ్రాఖ్యాః మిశ్రమములనియు, శబ్దాః=సర్వశబ్దములు న్త్రిధా=మూడువిధములుగ; ప్రకీర్తితాః=చెప్పబడినవి (అందు)వ్యుత్పత్తివర్జితాః=ప్రకృతిప్రత్యయవిభాగముచే నర్థబోధకముగాక,ఆఖండలాదయః-ఆఖండల అనునది మొదలుగాగలశబ్దములు, రూఢాః-రూఢములు అనగా "ఆఖండల, మండపాది" శబ్దములు కేవలసముదాయముచేత నీశ్వరసంకేతితార్థము బోధించుచున్నవి గానిప్రకృత ప్రత్యయాదివిశేషవిభాగముచే నట్లుచేయలేవుగానని రూఢములని భావము.

యోగోగుణేన క్రియయా సంబంధేనకృతోఽన్వయః।
గుణస్స్యాన్నీలపీతాదిర్నీలకంఠాదయస్తతః॥2

2 గుణేన=తెలుపునలుపు, మొదలగుగుణములచేతను, క్రియయా=భ్వాది క్రియావ్యాపారముచేతను, సంబంధేన=జన్యజనకత్వాది సంబంధముచేతను; కృతః=చేయఁబడిన, అన్వయః=శబ్దార్థసంబంధము యోగః=యోగమనఁబడును గుణము; క్రియ సంబంధములనువానిచే గూర్పఁబడిన సమన్వయముచే నేర్పడుచు యోగజాతార్థవిశిష్టమై యొప్పుశబ్దము యౌగికమనిభావము. అందుకుదాహరణము రెండవపాదమున స్పష్టపరుచుచున్నాడు నీలపీతాదిః-నలుపు పచ్చనమొదలగువర్ణసముదాయము గుణః=గుణము-స్యాత్=అగును-తతః=అందువల్ల, నీలకంఠాదయః (శబ్దాః)=నీలకంఠః-(నల్లనికంఠముకలవాడుపర

మేశ్వరుడు) ఆదిశబ్దముచే "కాలకంఠః" మొదలగుశబ్దములు స్ఫుర
ఏర్పడుచున్నవి. ఇవియేగుణనిబంధనయౌగికములనంబడును.

సంఖ్యా అపి గుణా ఏవ వైశేషికమతే తతః।
పంచేషు షణ్ముఖ దశగ్రీవైక దశనాదయః॥
కవిరూఢిచ్యుతా శ్శుభ్రవపు ష్షట్కంధరాదయ

వైశేషికమతమున సంఖ్యలును గుణములని చెప్పఁబడెను. కనుక పంచేషుః షణ్ముఖః, దశగ్రీవః, ఏకదంతః ఇత్యాదులును గుణనిబంధనయౌగికములు. శుభ్రవపుఃషట్కంధరః ఇత్యాదులు గుణనిబంధనయోగికములయినను కవిరూఢిచే ప్రసిద్ధములుగావు కావుననట్టి పదములను కావ్యాదులయందు కవులు గ్రహింపఁజనదు.

క్రియాఃకరోతిప్రముఖా స్తతః స్రష్ట్రముఖామతాః॥ 4

కరోతి, దధతి, ఇత్యాదులుక్రియలు; ఈక్రియాయోగమున బుట్టినయర్థమునుబోధించునవి "స్రష్టా" "ధాతా" ఇత్యాదిశబ్దరూపములు గనుక నివి క్రియానిబంధనయౌగికములు.

సంబంధఃస్వస్వామితాదిస్తత్రాహుర్నామతద్వతాన్।
స్వాన్నేతృపతిభుక్పాల ధనమత్వర్థకాదయః॥ 5
భూనేతాభూపతిర్భూభుక్ భూపాలో భూధనోంశుమాన్।
భూమాంశ్చేతికవేరూహ్యా జ్ఞేయోదాహరణావళీ॥ 6

సంబంధమనఁగా నాత్మీయవస్తుస్వామిత్వము మొదలగునవి. ఆదిశబ్దముచే జన్యజనకసంబంధము ధార్యధారకసంబంధము; మొదలగునవి గ్రహింపనగు ఆస్వామిత్వమున నాత్మీయవస్తువాచకశబ్దముల కంటెఁ బరమునఁ బ్రయోగింపఁబడిన నేతా; పతి, ఇత్యాదిశబ్దములా స్వామిత్వముగలవానియొక్క నామములను జెప్పుచున్నవి. ఎట్లన? భూనేతా, భూపతిః భూభుక్ భూపాలః భూధనః అంశుమాన్ భూమాన్ ఇత్యాద్యుదాహరణములుగలవి సాంప్రయానుసార మూహింపవలసియున్నది.

ఇట్లనుటచే కపాలమునకును శివునకు నాత్మీయవస్తు స్వామిభావ సంబంధమున్నను గవిసాంప్రదాయముచే నొక్క మత్వర్థమునమాత్రము కపాలీ యనిప్రయోగింపవచ్చునుగాని కపాలనేతా కపాలపతిః ఇత్యాదులు కవిసాంప్రదాయ విరహితములు గావున గ్రహింపఁదగినవికావని భావము.

జన్యాద్విధాతృకర సూకృత్ కర్తృస్రష్టృజనకముఖాః।
జనకాద్యోనిజ జనిభూసంభవరుహసూత్యణాద్యాస్తు॥7

జన్యజనకసంబంధమనగా కార్యకారణసంబంధము ఆట్టికార్యవాచకముకంటెఁబరమునఁ బ్రయోగింపబడిన కారణవాచకములగు "విధాతా కరః ఇత్యాదిశబ్దములు కారణనామములఁ జెప్పుచున్నవి. ఉ॥ విశ్వధాతా—విశ్వకరః విశ్వసూః. విశ్వకృత్. విశ్వకర్తా. విశ్వస్రష్టా. విశ్వజనకః ముఖశబ్దముచే విశ్వకారకః ఇత్యాదులు నూహ్యంబులు. ఇందువిశ్వము కార్యము తత్కారణము బ్రహ్మయనియే రూఢిగావున నీజనకాదిశబ్దములు బ్రహ్మనేఁ జెప్పుచున్నవి. అన్నియు గవిసాంప్రదాయసిద్ధములే గ్రహింపవలెననుట జ్ఞప్తియందుంచవలయును.

చిత్రమునకును వ్రాయువానికిని జన్యజనకసంబంధమున్నను కవిరూఢిచేఁ జిత్రకృత్ చిత్రకారః ఇత్యాదులు గ్రాహ్యములుగాని కవిరూఢిలేకుంటచే చిత్రసూః ఇత్యాదులు గ్రహింపఁదగవు.

మఱియు జనకవాచకముకంటెఁ బరమునఁ బ్రయోగింపఁబడిన యోన్యాదిశబ్దములు జన్యనామములఁ జెప్పుచున్నవి. ఉ॥ ఆత్మయోనిః ఆత్మజః ఆత్మజనిః ఆత్మభూః ఆత్మసంభవః ఆత్మరుహః ఆత్మసూతిః అణ్ ప్రత్యయఘటితములు దైత్యః భార్గవః ఇత్యాదులు ఆదిశబ్దముచే వాత్స్యాయనః కాత్యాయనః ఇత్యాదియఞంతములని

గ్రహింపవలెను. ఇందుజన్యమగుబ్రహ్మకు ఆత్మయేకారణమని రూఢి గావున "ఆత్మయోనిః" అనుశబ్దము కార్యవాచకమగుచున్నది. ఇందు నివి గిరూఢివిరహితములగుటచే ఆత్మకారకః ఇత్యాదుల గ్రాహ్యములు.

ధార్యధ్వజాస్త్రపాణ్యంకమౌళిభృన్మండన సమానాః।
ధరభర్తృమాలిమత్వర్థశాలి శేఖర సదృశాశ్చ॥ 8
యథాశూలీ తథాసర్పీన శశీహారిణీ తథా।
యథేందుమౌళిర్నతథా గంగామౌళిస్తువాచకః॥9

ఇపుడు ధార్యధారకసంబంధము వివరింపఁబడుచున్నది.

ధార్యమనగా ధరించువస్తువు. తద్వాచకముకంటెఁ బరమున బ్రయోగింపఁబడిన ధ్వజాది శేఖరాంతశబ్దములును సమాన సదృశగ్రహణముచే వానిపర్యాయములును ధారకనామమును జెప్పుచున్నవి. ఉ. వృషధ్వజః శూలాస్త్రః పినాకపాణిః వృషాంకః చంద్రమౌళిః శూలభృత్ శశిమండనః గంగాధరః పినాకభర్తా పినాకమాలీ మత్వర్థమునకు శూలీ పినాకశాలీ శశిశేఖరః ఇత్యాదులూహింపవలెను. ధ్వజాదిపర్యాయములకుదాహరణము. వృషకేతనః శూలాయుధః వృషలక్ష్మ చంద్రశిరాః చంద్రభూషణః పినాకపతిః ఇత్యాదులూహించుకొనునది.

"యథాశూలీ" యనుపద్యముచేఁ గవిరూఢిచ్యుతముల గ్రాహ్యములని జెప్పఁబడుచున్నది. ధార్యధారకసంబంధమన్నిటియందును సమానమేయైనను శూలీ యనుశబ్దమువలె కవిరూఢిలేకుండుటం జేసి "సర్పీ" 'శశీ' హారిణీ శబ్దములును; ఇందుమౌళిశబ్దమువలె గంగామౌళి శబ్దమును ప్రయోగార్హములుగావు.

భోజ్యాద్భుక్ లిట్ పాయ్యంధోవ్రతపాశాశనాదయః।
భోజ్యభోజకసంబంధాద్యథాస్యురమృతాంధసః 10

ఇపుడు భోజ్యభోజకసంబంధమును జెప్పుచున్నాఁడు.

భోజ్యమనగా భుజింపఁదగువస్తువు. అట్టిభోజ్యవాచకముకంటె బరమునఁ బ్రయోగింపఁబడు 'భుక్' లిట్ ఇత్యాదిశబ్దములు భోక్తృపర్యాయవాచకములగుచుండును. ఉ॥ అమృతభుజః అమృతలిహః అమృతపాయినః అమృతాంధసః అమృతవ్రతాః అమృతపాః అమృతాశాః అమృతాశనాః ఇవిమొదలగునవి ఆదిశబ్దమువలనవీనిపర్యాయములు గ్రాహ్యంబులు. ఇందు అమృతము దేవతలకే భోజ్యముగావున నీశబ్దములు వారినేఁ జెప్పుచున్నవి.

పత్యుః కాంతాదయితావధూః ప్రణయినీప్రియాంగనాతుల్యాః
పత్న్యాః ప్రణయిధవప్రియవరరమణప్రాణేశ్వరేశసమాః॥

అవ॥ పతిపత్నీత్వసంబంధమును జెప్పుచున్నాడు.

పతివాచకముకంటెఁ గాంతాదిశబ్దములును, తుల్యగ్రహణముచేఁ దత్పర్యాయములు నాయాపతిమతులనామములఁ జెప్పుచున్నవి. ఉ. శివకాంతా-శివదయితా-శివవధూః-శివప్రణయినీ-శివప్రియా. శివాంగనా. శివరమణీ-ఇవిమొదలగునవి. ఇట్లనేపత్నీవాచకముకంటెఁ బరమున ప్రయోగింపఁబడిన ప్రణయీత్యాదిశబ్దములును వానిపర్యాయములును ఆయాకళత్రవంతుల నామములఁ జెప్పుచున్నవి. ఉ॥గౌరీప్రణయీ-గౌరీధవః ఇత్యాదులు.

సఖ్యుస్సఖప్రభృతయోవాహాద్యానాసనప్రాయాః ॥11

స్నేహితునిజెప్పుబదముకంటె బరమునగూర్పఁబడిన సఖపర్యాయములాయాసఖవంతులనాములఁ జెప్పుచుండును. ఉ. శ్రీకంఠసఖః (కుబేరుఁడు) మధుసఖః (మధుఁడు) సుహృదాదులు పర్యాయములు ఇందు శ్రీకంఠసఖః అననదీ కుబేరునకురూఢిఅగునట్లు (కుబేరసఖః) అనుశబ్దము శివునకు కవిరూఢిగానేరదని యెఱుంగవలయును.

వాహవాచకముకంటెఁ బరమునఁ బ్రయోగింపఁబడిన యా నానాపదులును తత్పర్యాయములును వాహ్యనామములఁ జెప్పుచున్నవి. ఉ. వృషయానః వృషాననః ఇత్యాదులు. శివునకు వాహనము వృషభమనియేరూఢిగావున శివుఁడనియర్థము.

నరకాన్తకః=నరకము పాలిటికియమునివంటివాఁడు దైత్యారిః= రాక్షసులకు శత్రువైనవాఁడు మధుసూదనః=మధుఁడను రాక్షసుని సంహరించినవాఁడు. బాణదర్పచ్ఛిత్=బాణాసురుని గర్వమును తెగగొట్టినవాఁడు. మదనదమనః=మన్మథునిసంహరించినవాడు. పర్వతదారీ=పర్వతములను బ్రద్దలుగొట్టినవాఁడు అసురమథనః=రాక్షసులనే పుమాపినవాఁడు ఇవి మొదలయినవి.

జ్ఞాతేః స్వసృతనయాత్మజాగ్రజావరజసంకాశాః॥ 12

జ్ఞాతిసంబంధము జ్ఞాతియనగా-పుత్రాదిస్వజనము తద్వాచకశబ్దముకంటెఁ బరమునఁ గూర్చఁబడిన స్వసృతనయాదిశబ్దములను. తత్పర్యాయములును జ్ఞాతిత్వముగలవాని నామములఁజెప్పును. ఉ. హిమవత్తనయా(గౌరి)చంద్రాత్మజః (బుధుఁడు) గదాగ్రజః (కృష్ణుఁడు) ఇంద్రావరజః (కృష్ణుఁడు) యమస్వసా (యమున) ఇత్యాదులఁ గవిసాంప్రదాయానుసార మూహించుకొనునది.

అశ్రియతస్సదనాఖ్యాః సద్వాసి శయ ప్రకారాశ్చ
వధ్యాద్భిత్ జిత్ ఘాతి ద్వేషిధ్రుగ్ధ్వంసిశాసనవిపక్షాః॥ 13

ఆశ్రియసంబంధము—ఆశ్రియమనగా నివాసము, ఆశ్రియవాచకముకంటె బరమునఁ గూర్చఁబడిన సదన-సత్-వాసీ-శయశ్శ్యములును తత్పర్యాయములును ఆశ్రియనామమునుజెప్పును ఉ. దుబ్రసదనః, ద్యుసద్మానః, దివౌకసః, దుసదః, ద్యువాసినః ద్యుశయాః- ఇత్యాదులు. కవిరూఢిచే నీపదములకు స్వర్గస్థులనియర్థము. ఇట్టిరూఢి లేదుగాన "భూసద్మానః" అనుశబ్దము మనుష్యులను నర్థమీయ జాలదు.

వధ్యవధకసంబంధము—వధ్యవాచకముకంటెఁ బరమునఁగూర్పఁబడిన "భిదా" దిశబ్దములాయావధకనామములఁజెప్పన. ఉ.పురజిత్, పురభిత్, పురఘాతీ,పురద్వేషీ, పురద్రుక్,పురధ్వంసీ, పురశాసనః, పురవిపక్షః, ఇత్యాదులూహ్యములు.

అప్యన్తకారి సూదన దర్పచ్ఛిద్దమన దారి మథనాద్యాః।

భావ=పూర్వోక్త వధ్యవధకసంబంధమునకింకనుగొన్ని యుదాహరించుచున్నాడు. ఉ. నరకాన్తకః దైత్యారిః మధుసూదనః బాణదర్పచ్ఛిత్ మదనదమన. పర్వతధారీ అసుర మథనః ఇత్యాదులు.

సంబంధో హి వివక్షాత ఇతి పదా దేకతోఽపి సంయోగ్యాః
ఔచిత్యా ద్విబుధైః ప్రాక్ ప్రదర్శితా స్సంబంధిశబ్దా స్తే॥ 14

సంబంధము వివక్షవలన గలుగును అనియోచించి వృషాదిపదములకంటెఁ బరమున స్వస్వామితాది పూర్వోక్త వివిధసంబంధవాచకములగు పదముల నుచితరీతిని వివక్షానుసారముగ విద్వాంసులొక్కటఁ బ్రయోగింపఁదగును. సర్పమునకు వధ్యత్వవివక్షయందు నెమలి "అహిరిపుః"అనియుభోజ్యత్వవివక్షయందు అహిభుక్ అనియు జెప్పఁబడును.

ధర్తుం యోగ్యం ధార్యం=ధరింప (దగినవస్తువు) అంశువనగా=కిరణము అట్టికిరణము (వీనిచే) ధరింపఁదగినది యను నర్థము వచ్చునప్పు "డంశు" పదమునకుగాని తద్వాచకమగు మరియేయితర శబ్దములకైనను పరముగా "మాలీ" అనుపదముఁజేర్పగా సూర్యుఁడు అను నర్థము వచ్చునుఅట్లనే "కిరణమాలీ"యిత్యాదులు.

వృషస్యసతివాహ్యత్వే శంకరోవృషవాహనః
ధార్యత్వేతువృషాంకోయం స్వత్వేవృషపతిస్తు సః॥ 15

వృషవాహనః అనునప్పుడు వృషమునకును శివునకును వాహ్య

వాహకసంబంధము వివక్షింపఁబడినది. వృషాంకః అనునపుడుధార్య ధారకసంబంధము వివక్షింపఁబడినది. స్వస్వామిభావసంబంధవివక్ష యందు వృషవతిః అనిచెప్పఁబడుచున్నాఁడు.

ధార్యత్వేంశోరంశుమాలీ స్వత్వేతురవిరంశుమాన్
అహేగ్వర్యత్వేఽహిరిపు ర్భోజ్యత్వేబర్హిణోఽహిభుక్॥ 16

అంశువాచకమునకు ధార్యత్వ వివక్షయందు సూర్యుఁడంశు మాలీ యనియు స్వస్వామిభావసంబంధవివక్షయందు అంశుమాన్ అనియు జెప్పఁబడుచున్నాఁడు.

వ్యక్తిచిహ్నాంకితోజాతిశబ్దోఽపివ్యక్తివాచకః
యథాగస్త్యనివాసాదిగక్షిణాశాప్రకీర్త్యతే॥ 17

జాతివాచకశబ్దమైనను ప్రత్యేకచిహ్నముతో గూర్పఁబడనేని వ్యక్తివాచకమగుచున్నది. ఎట్లన దిక్ అనునది జాతివాచకము. ఇది అగస్త్యనివాసా అనువిశేషణచిహ్నముతో గూర్పఁబడుటచే దక్షిణ దిక్కునెడు వ్యక్తివాచక మగుచున్నది.

శబ్దాత్రిపంచసప్తాదివాచకా విషమాయుజా
యోజయేత్రినేత్రపంచశర సప్తచ్ఛదాదిషు॥ 18

మూఁడు, అయిదు, ఏడు, ఇవిమొదలగునసమసంఖ్యావాచక ములగు విషమ, అయుక్ శబ్దములు త్రినేత్ర పంచశర సప్తచ్ఛద ఇత్యాదిపదములయొక్క సంఖ్యాస్థానమున గూర్పవలెను. అట్లుగూర్పు చో ఉ. విషమనేత్రః అయుఙ్నేత్రః విషయశరః అయుక్శరః ఇత్యా దులు త్రినేత్రాదిశబ్దములవలె నీశ్వరవాచకములగును.

ఇతరాంతోన ఞ్ పూర్వోగుణశబ్దోర్థవిరోధినం
వ్యనక్తి అర్థస్సితేతరోద సితపవంప్రతిపాప్యతేకృష్ణః॥ 19

"ఇతర" అనుపదమంతమందుగలగియు 'నఞ్' పూర్వమున గలదియునగు గుణవాచకశబ్దము తద్విరుద్ధార్థమును గోచరింపఁజేయు

ను. సిత అనునది గుణవాచకము దీనికిపరమున ఇతర అనుపదమును పూర్వమున నఞర్థమైన అకారమునుగూర్పగాఁ బుట్టిన సితేతర అసిత అనుశబ్దములు విరుద్ధమగు కృష్ణార్థమునిచ్చును ఇట్లనే కృశేతరః అకృశః అనుశబ్దములకు బలిష్ఠుడనియర్థము.

జలదాదిషు పూర్వపదే సరోజముఖ్యేషు చోత్తరపదేషు
సురపతిసమేషు చోభయపదేషుపర్యాయ పరివృత్తి॥ 20

జలదాదిశబ్దములయందు పూర్వపదముననను, సరోజాదులయందుత్తరపదముననను, సురపతిమొదలగు శబ్దములయందుభయముననను పర్యాయపదములకు మార్పుగలుగుచుండును. జలదాదులకు తోయద నీరదవారిదఇత్యాదులును ఆదిశబ్దముచే జలధి తోయధి,యిత్యాదులూహ్యంబులు. జలపద, జలస్థానం అనికూడదు. సరోజాదులకు.సరోజంసరోరుహం ఇత్యాదులు. తగును ఆదిశబ్దముచేతబడబాగ్ని బడబానలఃఇత్యాదులునుతగియుండును ఇంతేగాని తటాకజలంతటాకరుహ్య అని కూడదు. ఉభయపరివర్తనములకు 'సురపతి,' దేవరాజ యిత్యాదులు ఆదిశబ్దముచే 'భూపతిః' మహీభర్తా ఇత్యాదులూహ్యములు

ఇతిపరివృత్తి సహాయేయోగాత్తేయౌగికాశ్శబ్దాః।
పరివృత్త్యసహాయే తేమి శ్రాగీర్వాణతుల్యాస్తు॥ 22

పూర్వోక్తములగు మార్పులను బొందునట్టిశబ్దములు యోగమువలన యౌగికములనియు, అట్టిమార్పును సహింపని గీర్వాణాది యౌగికశబ్దము లాపదమున కాయర్థమేరూఢిగావున మిశ్రమములు (అనగా యోగరూఢములు) అనియు తెలిసికొనునది. గీర్వాణఅనునపుడు పూర్వోత్తరపదములను (జలదాదిశబ్దములవలె) మార్పుచేయవీలులేకుండుటచే నిట్టిశబ్దములు మిశ్రములని భావము. అనగా రూఢయౌగికములనిభావము ఇట్లనేదశ+రథః,కృతాంతః మొదలగునవిగూడ

మిశ్రములు. ఇట్టికుసుమమున రూఢయౌగికమిశ్రభేదముచే మూడు తెఱంగులగు పదములను తెలిపి కవిగూఢీమాత్రముప్రధానమని ప్రకటించుచుకవితాభ్యాసకుల హెచ్చరించియున్నాడు.

ఇది శ్లేషాఖ్యద్వితీయస్తబకమునందు

అయిదవదియగురూఢాదికుసుమము

ఇది శ్లేషయను ద్వితీయస్తబకము

కథాస్తబకము ౩.

1 రాజదర్శనము.

శ్లో. అథ రాజేక్షణంగంగా స్తుతిర్భగవదీరణమ్
విప్రాలాపస్తటాకాదివర్ణనం వాదితర్జనం॥ 1
ఇతియత్ర నిగద్యన్తే క్రమేణకుసుమానిషట్
తంవదామి కథాకల్పంసుధాకల్పం సమాసతః॥ 2

శ్లేష స్తబకానంతరము రాజదర్శనము గంగాస్తుతి భగవద్వర్ణనము విప్రసంభాషణము తటాకాదివర్ణనము వాదితర్జనము ననెడియారుకుసుమములు దేనియందుఁజెప్పఁబడినవో అట్టిదియు నమృతతుల్యమగు కథావిధానము గలదియునగు కథాస్తబకము నంక్షేపముగాఁ జెప్పుచున్నాఁడను.

అర్థిప్రత్యర్థినోర్యత్రవివాదస్సాకథాద్విధా
వీతరాగకథాన్యాచ విజిగీషుకథాయథా॥ 3

వాదిప్రతివాదులకు నెచటవివాదము కలుగునో అట్టికథనిరనురాగమనియు సానురాగమనియు రెండువిధములు.

వాదీచప్రతివాదీచ ప్రాశ్నికోథసభాపతిః
చత్వార్యంగాని తుంగానిసభాయాస్సంప్రచక్షతే॥ 4

అందుసానురాగకథాప్రకారము నుదహరింపఁబోవుచు నట్టి వివాదస్థానము సభ గనుక ప్రసంగవశమున నట్టి సభాలక్షణమును జెప్పుచున్నాఁడు. వాది(ఒకవివాదవిషయమునన్యాయముగోరువాఁడు) ప్రతివాది (వానికిఁ బ్రతికూలముగ వాదముఁ జేయువాఁడు) ప్రాశ్నికుఁడు (వాదిప్రతివాదులప్రశ్నించువాఁడు) సభాపతి (న్యాయమును తీర్మానించువాఁడు) ఈనలువురును సభకుప్రధానమైన యాంగములుగాఁ జెప్పబడుచున్నారు.

*అనిన్ద్యస్సర్వ విద్యాను నర్వాలంకారపారగ

---

* అనిద్యః అనిపాఠాంతరము.

సవితాకవితాపద్మకాననే తర్కకర్కశః॥ 5
భవేచ్ఛభరతేభిజ్ఞః ప్రాజ్ఞోమంత్రాదినాథవా।
సువేషః పురుషోగచ్ఛేత్సభ్యాస్సంభావయన్సభాం॥ 6

సకలవిద్యలయందును వివేకముగలవాఁడును. శబ్దార్థాలంకారములందు బరిపూర్ణపరిజ్ఞానముగలవాఁడును కవితయనెడు పద్మవనమునకు సూర్యునివంటివాఁడును (తర్కశాస్త్రమున నోటువడనివాఁడును నాట్యశాస్త్రము నెఱింగినవాఁడును. మంత్రశాస్త్రాదులయందు మిగులఁ బ్రవేశము గలవాఁడును మంచివేషముగలవాఁడును అగుపురుషుఁడు సభాసదులఁ గౌరవించుచు సభాస్థలిని ప్రవేశింపవలయును.

అథప్రథమతస్తత్ర ధరణీరమణంప్రతి
విద్వద్బృందప్రమోదార్థమాశీరాశీరుదీరయేత్॥ 7

అట్లుప్రవేశించినతరువాత నాసభాస్థలియందలి విద్వాంసులెల్లరును సంతోషించుకొఱకై యారాజునుగూర్చి యాశీర్వాదపరంపరల నొనర్పవలెను. ఎట్లన.

స్వస్త్యస్తువిస్తారియశః ప్రశస్తి భ్రాజిష్ణుదోష్ణే భవతేవ తేజస్వినే।
విపక్షలక్షక్షయదక్షతీక్ష్ణకౌక్షేయకాయాక్షతరక్షకాయ॥ 8

విస్తరించుచున్న యశఃప్రశస్త్యముచేఁ బ్రకాశించు బాహువులు గలిగినట్టియు భూమిని పాలించునట్టియు శత్రుసంఘములయొక్క నాశనమునందు సామర్థ్యముగల వాఁడియయిన ఖడ్గముగలిగినట్టియు కొట్టఁబడని రక్షకుడవైనట్టియు నీకొరకు మంగళమగుగాక.

---

"యాశ్రితరక్షకాయ" అని పాఠాంతరము.

1 గద్య అతుల్యకల్యాణభవనంభవ। 2 ప్రాజ్యం సామ్రాజ్యమాసాదయ। 3 సామాదిభిశ్చతుస్సముద్రముద్రావచ్ఛేదినీం మేదినీం పాంహి ప్రతాపతాపి తారిభర్గోపమోభూయాః। 5 వినాయకో వనాయకోవిదన్యభవతుభవతః। 6 శారదా శారదాభ్రశుభ్రావి భ్రాజతామకుంఠే భవతఃకంఠే। 7 సూర్యస్సూర్యర్చితః ప్రచితోపచయమచిరమారచయతుత్వామ్। 8 అమన్దానన్దాయ మందాకినీసంపద్యంతాం। 9 భృంగీశభృంగార శృంగారకారి వారిభాసురాసురాపగాత్రగాత్రమతి మాత్రమత్రభవతో భవతఃపవిత్రయతు। 10 గంగాశృంగారితశిరాః శివశ్శివందిశతుదేవాయ। 11 సర్వమంగళాసర్వమంగళాస్పదంవిదధాతుభవంతం। 13 ప్రభవిష్ణుర్విష్ణుఃపుష్ణాతుజిష్ణుతాంతవ। 14 సదామోదరస్సదామోదర

"ఓజస్సమాసభూయస్త్వమేతద్గద్యస్యజీవితం।
పద్యేప్యదాక్షిణాత్యానామిదమేకంపరాయణమ్॥"

(అని కావ్యాదర్శ)

తవ్యాయిభవతు। 15. శ్వాయికరోతుకరుణామరుణానుజధ్వజః। 16.

---

ఈగద్యలయందు గ్రంథవిస్తరభీతి నక్కడక్కడికఠినపదములకుమాత్రము సంక్షిప్తముగా టీకవ్రాయఁబడుచున్నది.

2. ప్రాజ్యం=అధికమైన. 3 చతుస్సముద్రి...దినీం=నాల్గున ముద్రములనెడుగురుతుచే గొలువఁదగియున్న. 4. భర్గోపమః, ఈశ్వరతుల్యుఁడవు. 5. అవనాయ=రక్షించుకొరకు. 6. శారదా=సరస్వతి అకుంఠే=మొక్కవోని. 7. పరిచితోపచయం=వృద్ధినొందెడుసంపదలుకలవానినిగా. 9. భృంగీశ....భాసురా=ఈశ్వరుఁడనెడు జలపాత్రమునకు నందమునుగూర్చు జలములచే ప్రకాశించెడు. సురాపగా=గంగానది. అత్రిభవతః=పూజ్యుఁడవైన. 11. సర్వమంగళా=పార్వతి. 12. జిష్ణుతాం=జయశీలత్వమును. 14. సంతోషముచేనైన ఆనకి గలవాడు. భవతు=అగుగాక. 15. అరుణానుజధ్వజః=సూర్యుఁడు

1. అతుల్యకల్యాణభర లబ్ధవాక్
2. ప్రాజ్యసామ్రాజ్య
} అని సంబోధనరూపములుగా పాఠాంతరములు.

3. భవత్కంఠే అనిన్ని

* సర్వతః పర్వతసుతావతిః పాతుపాలయితారంభవతం।అని అధికపాఠము

ముకుందః కుందసుందరయశస్తబకితాంబరంవిరచయతు (త్వాం)। 17. జాయతాం నిజాయతాంఘ్రిభవభువనైర్భువనం భూషయన్ భగవాన్‌భవదభ్యుదయాయ। 18 జీవరాజీవభూరి వభూరివత్సరశతాని। 19 చిరంవిరించిరివవంచితకాలః కలయపుష్కలమాయుః॥ 20 అరవిందనందనోముదంసముదంచయతు। 21 నిరావిలమిలాకలయమాహిమాలయమాపాలయ। 22 జయప్రబలరిపుకులప్రళయకాలాగ్నిరుద్ర। 23 అనంతగుణమణిగణసముదయసముద్ర।24 ద్రవిణగణాగణేయవితరణతృణీకృతగీర్వాణవృక్ష। 25 భరత భగీరథదశరథరఘునహుషదృక్ష। 26 వినయవినమదవనిధవనివహ

---

16. కుంద...బరం. మల్లెమొగ్గలువలెనందమయినయశస్సుచే గుత్తిగాచేయఁబడిన ఆకాశముగలవానినిగా 17 నిజాయతా.....నైః=తన

ౖన విశాలముమగు పాదమునబుట్టినయుదకములచేత 18 రాజీవభూః=బ్రహ్మ. 19. వంచితకాలః=జయింపబడిన మృత్యువుకలవాఁడవై. 20 అరవిందనందనః=బ్రహ్మ. 21 నిరావిలం=కలుషరహితముగా, ఆహిమాలయం=హిమాలయపర్యంతమును అపాలయ=లెస్సగాపాలించుము. 23. అనంత......సముద్ర=అంతులేనిగుణములనెడుమాణిక్యసమూహముయొక్క పుట్టుకకు సముద్రునివంటివాఁడా. 24. ద్రవిణ...వృష్టి=ధనసమూహముయొక్క నిరుపమానమగుదానముచే నీసడింపఁబడిన దేవతరువులుకలవాఁడా. 25 భూత.. నహుషయయా పేర్లుగల రాజులతో

---

* యశస్తారకితాంబరం అనిపాఠాంతరము.

సువహచరణచారుచామీకరారవింద। 27 సహృదయహృదయ 28 గుణశ్రేణీరమణచరణపరిచరణచారణ 29 సమస్తసామంతసీమన్తినీసీమంతసిందూరపూరదూరోత్సారణకారణ 30 నిష్కృపకృపాణధారావలుప్తదృప్త మేదినీపతిముండమండలీమండిత చండీశమూర్తి మహీమండల। 31 బలవదరి బలదలనలీలాఖండల। 32 అతులతులాపురుష ప్రముఖమహాదానసంతానసంతోషిత సర్వోర్వీసుపర్వప్రణీతాశీర్వాదనాదప్రమోదమాన మానస। 33 యశోరాజహంసోల్లాసలీలానివాసమానస। 34 ససంరంభోత్తంభితాసి. దంభోలి లీలాదళితారి దంతావలావళీముక్తముక్తాఫలోజ్జ్వలిత. రాజ్యలక్ష్మీరమణ। 35 రణదక్షిణ 36. దోర్దండజహిండీరపిండ

---

26 వినయ.....వింద వినయముచేత=, వినమత్=వంగుచున్న అవనిధవనివహ=రాజసమూహములను, సువహ=యోగ్యముగా వహించుచున్న చరణ=పాదములనెడు, చారు=సుందరములయిన, చామీకరారవింద=బంగారుపద్మములుగలవాఁడా। 27 సహృదయ=సజ్జనులయొక్క హృదయ=హృదయమువంటి హృదయముగలవాఁడా। 29 సీమంత=పా

పిడియుండైన. 30 నిష్కృప....మండల=కఠినమైనఖడ్గముయొక్క అక్క చుచేత ఛేదింపబడిన గర్వించెడురాజుల శిరస్సమూహములచే అలంక రింపఁబడిన యీశ్వరుని మూర్తిభేదమయిన భూమండలముగలవాఁడా ఇందుచండీశమూర్తి అనునదిసాభిప్రాయవిశేషణము. 31 అరిబల= శత్రుబలములయొక్క, ఆఖండల=ఇంద్రునివంటివాఁడా! 32 ఉర్వీసు పర్వ=బ్రాహ్మణులచే, ప్రమోదమాన=సంతోషించెడు. మానస= మనస్సుగలవాఁడా!

29 సిందూరభూషణాపసరణకారణ
1 చరణచామీకరసుందరారవింద
2 సర్వభూపర్వప్రణీత
} 3 రణదక్షిణ అనిపాఠాంతరములు.

పాండురాఖండయశశ్శ్రీఖండమండిత జగదండ! 37 విలసదవనీవ నీపకదారిద్ర్యము ద్రావిడాద్రివిద్రవిణధారధర! 38 తృణతర్జితోర్జి తధనుర్ధర! 39 అంగవంగకళింగత్రిలింగపుళిందమగధ మలయ మాలవమరుకురుసౌవీరకాశ్మీరహారికేల కేరలకోశలాంతర్వేదిచేది మహారాష్ట్రసౌరాష్ట్ర లాటభోట వరాటవరహాటకరహాటకర్ణాట గోట గౌడద్రవిడానర్తనృత్యత్కీర్తినర్తకీని రూపణనిపుణగీర్వాణ గణస్తూయమాన! 40 దోస్తంభసఫలనకలనమారంభ!

---

33 కీర్తియనెడు రాయంచలయొక్క ప్రకాశించెడు వినోదార్థమైననివా సముగు మానససరస్సువంటివాఁడా 34. ససంరంభ...రమణ=ససంరం భ=వేగముతోకూడినట్లు ఉత్తంభిత=పైకెత్తఁబడిన, అసి=ఖడ్గమనెడు దంభోళి=వజ్రాయుధముయొక్క లీలా=విలాసచేత, దళిత=ఛేదింప బడిన, అరిదంతావళావళీ=శత్రులఏనుఁగులసమూహములనుండి,ముక్త =విడువఁబడిన, ముక్తాఫల=ముత్యములచేత, ఉజ్వలిత=ప్రకాశింపచే యఁబడిన, రాజ్యలక్ష్మీ=రాజ్యలక్ష్మియొక్క, రమణ=ప్రియుడైనవా

డా। 35. రణదక్షిణ=యుద్ధమందు నేర్పుగలవాడా। 36. దోర్దండ.....
దండ=దోర్దండజ=దండములవంటి బాహువులవలనఁబుట్టిన, హిండీర
పిండపాండుర=మంచుగడ్డవలె తెల్లనైన, అఖండయశశ్శ్రీఖండమండిత=
దరిలేనికీర్తి యనెడు మంచిగంధముచే నలంకరింపబడిన, జగదండ=బ్ర
హ్మాండముగలవాడా। 38 తృణ...ద్ధర=గడ్డిపరకలవలె భయపెట్టబడిన
ఊర్జిత=బలవంతులైన, ధనుర్ధర=యుద్ధవీరులుగలవాడా।
39. అంగ...అంగప్రభృతి ఆనర్తాంతనామములుగలరాజ్యములయం
దునృత్యత్=నాట్యముచేయు, కీర్తినర్తకీ=యశస్సనెడు నాట్యకత్తె
యొక్క, నిరూపణ=చూపుటయందు నిపుణ=నేర్పరులైన, గీర్వాణ
గణ=దేవతాసంఘములచే స్తూయమాన=స్తుతింపఁబడువాడా। 40 దో
స్తంభ....నఫల=ఫలముగలిగిన

వినమదఖిలజనదారిద్ర్య అని పాఠాంతరము.

41. చాతుర్య. మాధుర్య,ధైర్య, స్థైర్యశౌర్యసౌందర్య-సౌకుమార్య
మర్యాదా,దయానయాచారదాక్షిణ్యతితిక్షాదిక్షితిపతిగుణగ్రామాభి
రామ42 అనవరతకృతసుకృత శతానుకృతరామ। 43 అతిమాద్యదరి
కులాందోళనడోలాయమానోద్యమ। 44 కమలావిలాసవాసభవన। 45
మధుమథన చరణస్మరణపరిణమత్పుణ్యజన్యానన్యసామాన్యవైభవా
ధివాస। 46 సవికాశకాశహారహాసహ్యాసోపన్యాస సంకాశవాగ్వి
లాసనివాసకాళిదాస। 47 ధవలధామాధిరూఢసమూఢ శృంగార
ప్రౌఢప్రమోదప్రమదా మదాలసవిలసన్నయనరాజీరాజీవన।48 త్రి
భువనజనమనోమనోహరమధుకర సంకేతకేతకీవన। 49 జయసభయ
జనశరణ। 50 జయకమలచమ చరణ। 51 జయమగనమదహరణ।

---

41. చాతుర్యాది తితిక్షాద్యంతముగలరాజునకు దగినగుణసమూహ
ముచే నొప్పుచున్నవాడా। 42 అనుకృత=అనుసరింపఁబడిన 43 అతి..
ద్యమ=అతి=అత్యంతమును, మాద్యత్=మదించియున్న, అరికుల=శ

తుహినసంఘముయొక్క, ఆందోళన=భయపెట్టుటయందు, డోలాయమాన=ఉయ్యాలలూగు, ఉద్యమ=ప్రయత్నముకలవాడా। 44 వాసభవన=నివాసగృహమైనవాడా. 45. మధు....ధివాస=పరిణమత్=పరిపక్వముఁజెందిన 46. సవికాశ....దాస, కాశ=తెల్లుచువ్వ. 47 ధవల....రాజీవన=ధవళధామ=సౌధములను, అధిరూఢ=ఎక్కినట్టియు, సమూఢ= వహింపబడిన, శృంగార=విలాసచేత, ప్రౌఢ=అధికమైన ప్రమోద=సంతసముగల, ప్రమదా=యువతుల, యొక్క, మదాలస=మదముచేనిండిన,విలసత్=ప్రకాశించెడు నయనరాజీ=కనులనుసూహాముునకు, రాజీవన

48. త్రిభువన....వన=త్రిభువన=మూఁడులోకములంపలి, జన=జనుల యొక్క, మనః=మనస్సులనెడు మనోహర=అందమైన, మధుకర=తుమ్మెదలయొక్క, సంకేత=నివాసమైన, కేతకీవన=మొగలివనమైనవాడా। 49...51 స్పష్టము.

42. అనవరతసుకృతకృతానుకృతవర్త్మన్

52 దేవంనయనమనోభిరామం రామమివ లోచనగోచరీకృత్యకృతకృత్యాః ప్రశాంతఖరదూషణోపప్లవాదణ్డకారణ్యాము నయ ఇవ సమజనిష్మహి। 53 అయంహిసంప్రతిప్రవృత్తో దేవస్యసాక్షాత్కార, సంసారమరుసంచారసముద్భూతప్రభూతఖేదానాంతా పత్రయాతిపతప్తానామస్మాకమకస్మాదజనిసుధాకాదంబినికదంబసంబంధ। 54. అనేకవసురాశి శీకరపరిష్యందినా కాలజలదేన శీతలీక్రియతేదారిద్ర్యతప్తాంతఃకరణం। 55. కింకిమస్మభ్యంనోపకృతం। 56 కానికానిచసౌఖ్యానినోపనీతాని। 57 కాః కాః స్సంపదోనసంభావితాః। 58 కిమనల్పజల్పనయా। 59. నిశ్శేషమహోదయానామతిభూమిమధ్యాస్మహే। 60 దేవఃప్రార్థక సార్థకల్పతినిధపతినిధిః। 61 దేవం దేవేంద్రచంద్ర

రుద్రోపేంద్రద్రుహిణముద్రాధరం సత్యాశ్రయం నాసత్యాశ్రయాః శ్రియంతే। 62 దేవేనపవిత్రచరిత్రాణిమిత్రాణిపురస్కృతాని। నతిరస్కృతాని। 63 దేవాయ సేవాయత్త యత్నంద్వాఃస్థదుస్థీకృతంసామంతసహస్రమజస్రంస్పృహయతి।

---

52. ప్రశాంత.....వాః. ప్రశాంత=శాంతినొందిన, ఖర=తీవ్రమగు=దూషణదోషములవలనని, ఉపప్లవాః=ఉపద్రవముగలవారు. అని నృపపరమగునర్థము. 53 మరు=నిర్జలభూమి, సుధాకాదంబినీ=అమృతమునువర్షించుమేఘపంక్తి. 54 వసు=ధనము శీతలీక్రియతే=చల్లనైచేయబడుచున్నది. అనేనవసురాశిశీకర పరిష్యందినోకాలజలదేననిర్వాపితానిసర్వతః తాపతప్తశరీరాంతరాణిచకరణాని. అనిపాఠాంతరం 55 వ వాక్యమునకు మేఘపరముగగూడ నర్థమువ్రాయువలయును "వసుతోయేధనమణౌ" అని అమరము

55 .....58 స్పష్టము. 59. అతిభూమిం=అగ్రస్థానమును. 60. ప్రార్థకసార్థకం ప్రతి=యాచకసమూహములయభీష్టమునుగూర్చి, సధిప్రతినిధిః=ధననిక్షేపమువంటివాడు. 61 ముద్రాధరం=చిహ్నములనుదాల్చిన, అసత్యాః=అసృతములాడువారు. 62. పురస్కృతాని=అనుసరింపబడినవారు 63 ద్వాఃస్థదుస్థీకృతం=ద్వారపాలురచే నివారింపబడిన, స్పృహయతి=కోరుచున్నది.

64. దేవాద్దేవాధిపాదివత్రిస్త్రాస్సమస్తావనిభృతఃనిభృతోపక్రమమపాక్రమత్। 65 దేవస్యనిర్ఘోషఃకోశఃపోషయతుమనీషిమనీషితం।

66 అపిచ మహీమహేంద్రస్యాపిసురసార్థపతేరభ్రాంతస్థితేర్బ్భవాహనయనలాభస్య సహజన్యాయాలోచనమనోహారిణః కరసంభృతశతకోటేరమృతభుజఃసన్తానమాలాధారిణః కనకాచలరుచేరుచ్చామరరాజిరాజితస్య స్వయంభూమహితస్థితేః కాంచనశోభాందధానాః సుధర్మ

సభాసభాసదః సుమనసః। కావ్యమనోజ్ఞం సుచరితం సఖాప్రవరః।ప్రణ యిన స్సఖీనాగంధర్వాః। గురుర్గురుః। మరుస్సరిత్తరంభాసంభావి సదానందనముద్యానం।

---

64. సమస్తావనిభృతః=ఎల్లరాజులు ఎల్లపర్వతములునని రెండవయర్థము, నిభృతోపక్రమన్=విశాలమైన పరిచారములుగలుగునట్లుగా అపాక్రమన=పలాయితులైరి. 65 మనీషిమనిషితం=పండితులవాంఛను

66. మహీంమహేంద్రస్యాపి=భూలోకేంద్రునికైనప్పటికిని (ఇట 'అపి' శబ్దము విరోధసూచకమని యెరుంగునది) సురసార్థపతేః=సురసార్థ=దేవతాసంఘముయొక్క, పతేః=ప్రభువైన ప. సు=యోగ్యమగు, రసా=భూమికిని, అర్థ=ధనమునకు, పతేః=అధిపతియైన అభ్రాంతస్థితేః, అభ్ర=మేఘములయొక్క, అంత=ఓవరయందు, స్థితేః=ఉనికిగల ప. అభ్రాంత=చలనములేని, స్థితేః=ఉనికిగల బహు....స్య-బహు=అనేకములయిన, నయన=నేత్రములయొక్క, లాభస్వలాభముగల ప. బహు=అనేకములయిన నయ=నీతులచే, నళాభస్య=నలచక్రవర్తితో తుల్యమైన సహజన్యాయాః=అప్సరఃస్త్రీవిశేషముయొక్క, లోచనమనోహారిణః=నేత్రములను, మనస్సునుహరించునట్టి ప.సహజ=సహజమగు న్యాయాలోచన=నీతియుక్తమగుయూహలచే మనోహారిణః=మనస్సునుహరించు. కర=హస్తముచేత, సంభృత=పూనబడిన, శతకోటేః=వజ్రముకల కర=సామంతరాజులవలన గొనుకప్పములచే, సంభృత=కూర్చబడి శతకోటేః=శతకోటి(సంపదలు)గల "కర" శబ్దమునకుచేయి అనియునర్థముపొసంగును అమృతభుజః=అమృతమునుదినువాడు. ప. (అమృతంస్యాదయాచి)

67. అహోవైచిత్ర్యమత్ర జనపదాః సదాన యజ్ఞాఆనీతయః। 68. ఉపచిత బహువ్రీహయోఽవిగ్రహాః। 69. సమహాధన్వానో బహుధా

న్యోదయోల్లాసినః। 70. బహుఖలా స్సజ్జనాలంకృతాః। 71. నితాంత పరిణతా ఉచ్ఛ్రితాభృతః॥ 72. కులీనాస్స దానభోగాః। 73. మంత్రిణః సదాచారాః। 74. మాతంగా స్సుగ్రహణీయదానాః। 75. భుజగవలయా దక్షమఖభుజః। 76. భూతి భృతో రజో రహితాః। 77 సుకేశా నిష్కేశాః। 78. పరిజనః కలానిధిర్న దోషాకరః। 79 దానం సమాన మసమానమ్।-

---

తం' అనుటవలన (చింత్యం) అమృతభుజః=యాచకులచే యాచింపబడగా మిగిలినధనమునే అనుభవించువాడు. సన్తానమాలాధారిణః=కల్పవృక్ష విశేషముయొక్క పుష్పమాలను ధరించువాడు. ప. సన్తానసమూహము కలవాడు కనకాచలరుచేః=సుమేరువునం దాసక్తి గలవాడు. ప. మేరుపర్వతముయొక్క కాంతివంటి కాంతిగలవాడు. ఉచ్చామరరా రాజితస్య=అధికమైనసురసంఘములచేప్రకాశించువాడు. ప. ఎత్తబడిన చామరసమూహములచే ప్రకాశించువాడు. స్వయంభూమహితస్థితేః=బ్రహ్మవలె గొప్పదియగు మర్యాదగలవాడు. ప. స్వయం=స్వయముగ, భూ=భూమిచేతనైన మహిత=గొప్పదగు స్థితేః=ఉనికిగలవాడు, కాంచనశోభా=బంగారుశోభవంటి శోభను, ప. కాంచన=అనిర్వాచ్యమగు, శోభాం=శోభను, దధానా=ధరించినట్టి, సుధర్మ సభాసదః=దేవేంద్ర సభాసభ్యులు, ప. సు=యోగ్యమగు, సభాసదః=సభికులు సుమనసః=దేవతలు. ప. యోగ్యమగు మనస్సులు కలవారు. సుచరితం= యోగ్యమగుచరిత్ర. కావ్య మనోజ్ఞం=శుక్రాచార్యుని మనస్సునెరింగినది. ప. కావ్యమనోజ్ఞం=కావ్యముచే మనోహరమైనది. సఖా=స్నేహితుడు. ప్రవరః=ప్రవరాఖ్యుడు. ప, శ్రేష్ఠుడు. గంధర్వాః=దేవయోని విశేషములు, సుఖలీనాః=సుఖమందు లీనులయిన, ప్రణయినః=ప్రేమ గలవారు. ప. గంధర్వాః గుఱ్ఱములు సుఖలీనాః=మంచికళ్లెములు గలవియు. ప్రణయినః=విశ్వాసముకలవి

యు గురుః=గురువు. గురుః=బృహస్పతి. ప. గొప్పవాఁడు సదా=ఎల్లప్పుడును, మరుత్=దేవతలచే, నర్తిత=నాట్యము చేయబడిన, రంభా=రంభయను పేరుగల అప్సరచే, సంభావితం=అలంకరింపఁ బడినది. ప. మరుత్= వాయువుచే నర్తిత=కంపింపజేయఁ బడిన, రంభా=అరటిచెట్లచే సంభావితమైనదియు నందనం=నందనమను పేరుకలది. ప. ఆనందనం=సంతసమునుగూర్చునది యగు. ఉద్యానం=ఉద్యానవనము.

పూర్వోక్త శ్లేషాదికుసుమముల జెప్పబడిన విశేషములు నీగద్యరచనల యందు లక్ష్యములుగా గనబరచుట గమనించి ఆయాలక్షణముల వ్యాఖ్యానమునబొందుపరుపవలెను.

యీవాక్యములో శ్లేషచమత్కృతి జూపబడియె ఇట్లనే మిగతాచోట్ల స్పష్టముగా ఆయాచమత్కృతుల వివరింపవలెను.

యీవాక్యములో మూలమునకు దీనికిని పాఠాంతరముకలదు. మరల విమర్శింపవలయును.

67 జనపదాః=గ్రామములు, సదా=ఎల్లప్పుడును, నయజ్ఞాః=నీతినెరింగినవి. ప. సదానయజ్ఞాః=దానయాగములతోఁగూడినవి. అనీతయః=నీతిలేనివి. ప. + ఈతిబాధలేనివి. 68 ఉపచిత=పోషింపఁబడిన, బహువ్రీహయః=బహువ్రీహిసమాసములుకలవి. అనేకములయినధాన్యములుకలవి. అవిగ్రహాః=సమానవిగ్రహము లేనివి. ప. కలహములులేనివి 69. సమహా....నః=అధికమైనయెడారులుకలవి. ప. గొప్పధనుర్ధరులు కలవి. బహుధాన్యోద యోల్లాసినః=అనేకములయిన ధాన్యములయొక్క పుట్టుకగలవి. ప. అనేకవిధములచే నితరులయొక్క అభివృద్ధికి సంతోషించునవి. 70. బహుఖలాః=అనేకమూఢులుకలవి. ప. అనేకములయిన గింజలనూర్చుకళ్ళములుకలవి. సజ్జనాలంకృతాః=యోగ్యులయినజనులచే నలంకరింపఁబడినవి.

71 నితాంతప్రణతాః=అత్యంతమునువంగినవారు ప. అధికమగునమ్రతగలవారు ఉన్నతాభృతః=ఔన్నత్యముకలవారు. ప. ఆధిక్యతనుధరించినవారు.

72 కులీనాఃభూమియందులీనమగువారు. ప. సత్కులప్రసూతులు. నదానభోగాః=ఎల్లప్పుడునాకసమునసంచరించువారు. ప. దానభోగములుకలవారు.

73 మంత్రిణః=మంత్రులు, సదా=ఎల్లప్పుడును, చారాః=చారులు. ప. సదాచారాః=మంచియాచారవంతులు. 74 మాతంగాః=చండాలురు ప. ఏనుఁగులు, స్పృహణీయదానాః=కోరదగినదాతృత్వగుణముకలవారు. ప. కోరఁదగినమదముకలవి. 75. భుజగవలయాః=పాములుకంకణములుగాకలవారు. (శివులు) ప. భుజములయందు కంకణములుకలవారు. దక్షమఖభుజః=దక్షునియజ్ఞమునుకూడినవారు. ప. సమర్థులైనయజ్ఞమునని యోగింపఁబడినవారు. 76 భూతిభృతః=బూదినిధరించినవారు ప. సంపదలుకలవారు. రజోరహితాః=ధూళిలేనివారు ప. రజోగుణశూన్యులు. 77. సుకేశాః=యోగ్యములగుతలవెంట్రుకలుకలవారు. నిష్కేశాః=కేశరహితులు. ప. ధనవంతులు. 78. పరిజనః=పరివారవర్గము, కలానిధిః=చంద్రుఁడు, ప. శిల్పాదికళలకుస్థానభూతము. నదోషాకరః=చంద్రుడుకానిది. ప. దోషములులేనిది. 79. దానం=దాతృత్వము. సమానం=సమానమైనది. ప. మానముతోఁగూడినది. అసమానం=నిరుపమానమైనది. ప. పరిమాణములేనిది

"అతివృష్టిరనావృష్టిశ్శలభామూషకాః ఖగాః।
ప్రత్యాసన్నాశ్చరాజానః షడేతే ఈతయః స్మృతాః॥"

2వ అ ఇటనుండిగలవి శ్లేషణములు ప్రజలకన్వయించుకొనఁదగును.

80 కించకించనవచనమచ్యమానమధునామధునానమానంమధునాశనావతారఃక్షణమవధారయతుమనసిధారయతుచ।

81 తథాచామీ చామీకరాచలవదచలాః కలాకలాపమండితాః పండితాః ఖండితాఖిలవిపక్షపక్షాః క్షౌమ్యంతు నామ మామక కంచాపలం విచారయంతుచమయానిరుచ్యమానముచితమనుచితంవా। 82 యదేశేసదసద్విచారచాతురీచతురాః చతురాననా ఇవ శివప్రసాదాసాదితమహితమహిమానో మానోన్నతాఃనతాన్తేవాసివాసనోచితవ్యాఖ్యాః। 83 సంఖ్యావద్గణనాయాం పాణినీయాఇవ గణనీయాః। 84 సకలదిక్కులశస్త్రీస్తనకపోల స్థలమలయజ। మండలాయమానయశఃప్రసారాః। 85 దుర్వ్యాపోహమోహామహాంధకార ప్రాగ్భారసంహారభాస్కరాః। 86 కలికలుషకాలకూటకబళనకలాకలిత నీలకంఠావతారాః। 87 అమందమందరగిరిపరిక్షుభితక్షీరాబ్ధిమధ్యోల్లసత్కల్లోలవిమల సూక్తిముక్తాఫలకలాపాలంకృతకంఠనాళాః। 88 అనేకకలావిలాసోపహాసితమితకలకలానిధయః।

---

80 మధునా=తేనెతో సమానం=తుల్యమైనది. మధునాశనావతారః=కృష్ణునియొక్క అవతారమువంటిఅవతారముకలవాడు (లేక) కృష్ణుని యవతారవిశేషమయిన (ఈరాజుఅని అధ్యాహార్యము) 81 చామీకరాచలవత్=మేరుపర్వతమువలె, కలాకలాప=శాస్త్రములనుభూషణములచే ఖండిత....క్షాః=ఖండిత=త్రోసివేయఁబడిన అఖిల=ఎల్లవిపక్ష=శత్రుపండితులయొక్క, పక్షాః=బలముగలవారు. 82 సదస....చతురాః=మంచిచెడ్డలనాలోచించుటయందైన నేర్పునందుప్రౌఢలైన వారు. మానోన్నతాః=ఉచితౌన్నత్యమునసధికులు. నతాన్తే....ఖ్యాః=నమ్రులైనశిష్యులయొక్క సంస్కారవిశేషమునకుతగినబోధనచేయువారు. 83 సంఖ్యావద్గణనాయాం=లెక్కింపదగినపండితులలెక్కలో పాణినీయాఇవ=పాణినీయమహర్షివలె, 84 దిక్కులశస్త్రీ=దిక్కులనెడు స్త్రీలయొక్క, మలయజమండలాయమాన=మంచిగంధములయొక్కమండలములైయాచరించుచున్న, యశఃప్రసారాః=కీర్తిప్రసార

ముగలవారు 85 ప్రాగ్భారః=సమూహము 86 కబలనకలా=తినుట యను విలాసయందు. కలితనీలకంఠావతారాః=ఒప్పుచున్న ఈశ్వరావతారముకలవారు. 87 సూక్తిముక్తాఫల=మంచిమాటలనెడు మంచి ముత్యములయొక్క కలాప=సమూహముచే (లేక) అలంకారముచే 88 కలావిలాస=విద్యావిలాసములచేత ప. కళలయొక్కవిలాసముల చేత అని చంద్రపదమగునర్థము ఉపహసిత=ఆక్షేపింపఁబడిన మితికల 16 అనెడుమితికలకళలుగల కలానిధయః=చంద్రుడుకలవారు.

1 "ప్రసాదాదాసాదిత" } అని పాఠాంతరములు.
2 "మండనాయమాన" }

89 నిరవద్యవిద్యానద్యాశ్రియ పయోరాశయః। 90 సారస్వతస్వతః ప్రకాశ భాసమానాసమాన వాగ్బ్రహ్మణో బ్రాహ్మణాశ్చతు రుదధిమేఖలాఖిల దుచ్ఛృంఖలకీర్తి నర్తకీకాః। 91 సకల కలావిలాస భాజనభాజః సభాజనా భ్రాజన్తే॥

92 దేవస్యోపాసనా వాసనాశాసన నసమాకృష్టాః సత్వరాగత్వరా అపివయం ప్రలంబవిలంబ భాజో యదభూమ భూమహేంద్రస్తత్రహేతుమాకలయతు। 93 అథామ దాత్రిథామంటప మండితస్య పచేళిమాఫలాస్వాద మోదమాన జానపదస్యవికసదమల కుసుమసమూహ సౌరభ్య లుభ్యదలికుల కలితలలితా క్రీడస్య మధ్యేచలదళసాలతమాలతాలతల శిలాతలకలిత నిశ్చద్మపద్మాసనం। 94 అనిశ్వాసనాసాగ్ర జాగ్రన్నేత్ర త్రిభాగమ్।

---

89 నిరవద్య=శ్రేష్ఠమయిన, విద్యానద్యాశ్రియ=విద్యలను నదులకాశ్రయభూతములగు, పయోరాశయః=సముద్రములైనవారు. 90 సారస్వత=వాఙ్మయముచే స్వతః ప్రకాశభాసమాన=స్వయంప్రకాశముచే వెలుగొందు, అసమానములైన, వాక్=వాక్కులనెడి, బ్రహ్మ

ణః=వేదములుకలవారు, చతురుదధి మేఖలాఖేలత్=నాల్గుసముద్రములకును మొలనూలైన సమస్తమేదినీ మండలమునందును నటింపుచున్న. ఉచ్ఛృంఖల=అడ్డులేని, కీర్తినర్తకీకాః=యశస్సనెడు నాట్యస్త్రీ కలవారు.—

92 వాసనా=పరిపాటి, గత్వరాః=పోవువారు. ప్రలంబ=అధికమయిన, విలంబ=ఆలస్యమును, భాజః=పొందినవారు. 93 పచేళిమ=పండిన, జానపద=గ్రామస్థులుకలది. లుభ్యత్=ఆసక్తిగల, ఆక్రీడస్య=ఉద్యానవనముయొక్క, చలదళ=రావిచెట్టు.

పద్మాసనం=†పద్మాఖ్య యోగాసనము కలవాడు 94 అనిశ్వాస=నిశ్వాసములులేని, నాసాగ్ర=నాసాగ్రమందు జాగ్రత్=వికసించిన, నేత్రత్రిభాగం=నేత్రములయొక్క మూడుభాగములు కలవాడు

† "వామోరూపరి దక్షిణం హి చరణం సంస్థాప్య వామం తథా।
దక్షోరూపరి తస్య బంధనవిధిం కృత్వా కరాభ్యాం దృఢం।
తత్పృష్ఠే హృదయే నిధాయ చిబుకం నాసాగ్రమాలోకయే
దేతద్వ్యాధి వికారనాశనకరం పద్మాసనం ప్రోచ్యతే" (అని పద్మాసన లక్షణము)

95 నిష్యందమాన లక్షణసమ్మోద బిందుపానపీన చకోరచయరచిత పరిచయ కాషాయ సిచయమ్। 96 రాగాది (వి) ద్రావజ్ఞానాసి చయమ్। 97 నిఖిలోపనిష న్నిషణ్ణమానసమ్। 98 పరమహంస సంసదవతంసమ్। 99 దురతిక్రమ దురితాక్రమ వ్యాధి బాధ్యమాన జగదగదంకారమ్। 100 నిర్వికారమ్। సంశ్లిష్ట మష్టసిద్ధిభిః। మిత్రం మైత్ర్యాః। శరణం కరుణాయాః। మందిర మానందస్య। సపక్షు ముపేక్షాయాః। క్షేత్రం క్షమాయాః। శైలం శీలస్య, సత్పాత్రం పవిత్రతాయాః। సాధం శుద్ధ బుద్ధేః। ఆధారం ధీరతాయాః। గురుం గురుతాయాః। ప్రాసాదం ప్రసాదస్య। నిదానం చిదానంద సంపదః। ఆశ్రయం శ్రేయసః। తపసో உప్యుపాసనీయం। పరమస్య శమస్యాపి సమ్యగనుగమ్యం।

యోగస్యాప్య నుపయోగ యోగ్యం।శ్రిద్ధాయా అప్రిశ్ర ద్ధేయం। అన వగూఢంమూఢతయా। నిర స్తం నా స్తికతయా।అవంచితంకుచింతయా దూరీకృతందురిత్తైః। అవజ్ఞా తెమజ్ఞానేన। అనంగీకృత మనంగేన। క్షి ప్తం దృ ప్తతయా। ఉత్సారితం మాత్స ర్యేణ।

95 చకోర చయరచిత=చకోరపక్షుల సమూహముచే చేయబడిన పరి చయ= పరిచయముకల, కాషాయనిచయమ్=కాషాయ వస్త్రములు కలవాడు. 96 జ్ఞానానిచయమ్=జ్ఞానమనెడు కత్తులయొక్క సమూహ ముగలవాడు. 97 98 సంసద్=గోష్ఠి. 99 దురతిక్రమ=అతిక్రమింప శక్యముకాని,అక్రమ=క్రమములేని, వ్యాధి=రోగముచే, బాధ్యమా న=బాధింపఁబడిన, జగత్=లోకమునకు, అగదంకారం=వైద్యుడు 100 అష్టసిద్ధిభిః=అణిమాద్యష్ట సిద్ధులచేత, ఉపేక్షాయాః=ఉదాసీన తకు, సపక్షం=సామ్యశ్య పదార్థము. శుద్ధబుద్ధేః=నిర్మలబుద్ధికి. పర మస్య= శ్రేష్ఠమయిన, శమస్యాపి=శాంతిగుణమునకును, సమ్యక్= లెస్సగా, అనుగమ్యం=అనుసరించ తగినవాఁడు. అనుయోగ= అడిగి తెలిసికొనుటకు, యోగ్యం=తగినవాడు. అవజ్ఞాతం=తృణీక రింపబడినవాడు. అనంగేన=మన్మధునిచేత. అనంగీకృతం=అంగీకరిం పఁబడనివాడు. దృప్తతయా=గర్వముచేత, క్షిప్తం=చిమ్మఁబడినవాడు మాత్సర్యేణ=వృధాహంకారముచే, ఉత్సారితం=లేవగొట్టబడినవాడు

అనిచ్ఛే పితం విషయైః। అలబ్ధంలుబ్ధతయా। వర్జితమ నార్జవేన। నిర్వా సితం దుర్వాసనాభిః। అకలితంకలినా। మహిళామహి లాలామివపరి హారన్తం। పావనాభ్యాస సుఘటితసంధి విగ్రహమ్। 101 కామన యావర్జిత మప్యకామనయావర్జితం। నిష్కృప చయమప్య నిష్కృపచ యమ్। సతాపకారిణమ ప్యసతాపకారిణం। పరుషమ ప్యపరుషమ దాక్షిణ్యం లక్ష్మభిరభి మతైరసమానంభా సమానం॥

విషయైః=ఇంద్రియసుఖములచేత।లుబ్ధతయా=లుబ్ధత్వముచేత,అనార్జవేన

=వ్యతిరేకమార్గముచే, దుర్వాసనాభిః=దుష్టములగు పరిపాటులచే, నిర్వాసితం=తొలగింపఁబడినవాఁడు. మహిలాం=స్త్రీని; అహిలా లామివ=పామువిషమురీతి. పావనాభ్యాస యోగాభ్యాసముచేత, సు=యోగ్యముగా, ఘటిత=కూర్పఁబడిన, సంధి=అంగసంధులుకల, విగ్రహం=శరీరముకలవాఁడు. (ప. మంచియభ్యాసములచే, యోగ్యముగ కూర్పఁబడిన సంధివిగ్రహాది రాజ్యాంగములుకలవాఁడు) (ఇట నపక్రృతార్థము చమత్కారార్థమనియే యెఱుంగునది) (101) కామనయా వర్జితమపి=కామశాస్త్రమందాసక్తికలవాఁడైనను 2. ప. కోరికచేతనూన్యుఁడు. అకామనయావర్జితం=కామశాస్త్రమందాసక్తిలేనివాఁడు.(ఇట్టిచోటను 'అపి' శబ్దమువిరోధసూచకము.) నిష్కోపచయమపి=ధనముయొక్క ఉపచయము కలవాఁడైనను. 2. ప. కోపసమూహలేనివాఁడు. అనిష్కోపచయం= ధనముయొక్క ఉపచయములేనివాఁడు. నతాపకారిణమపి=నమ్రులకపకారముచేయువాఁడైనను, 2ప. తాపము కలుగఁజేయనివాఁడు. అనతాపకారిణం=గర్వితులగువారి కపకారము సల్పువాఁడు. (ఇట్టి పూర్వోక్తగుణవిశిష్టుండగునట్టియు) అపరుష=పోయిన కోపము కలట్టియు, అభిమతైః=ఇష్టములైన, లక్ష్మభిః=చిహ్నముల చేత, అనమానం=నిరుపమానముగ, భాసమానం= ప్రకాశించెడు, పురుషం= పురుషుని, అద్రాక్ష్మం=చూచితిని.—

ఇది కథాఖ్య తృతీయ స్తబకమునందు

రాజదర్శనమను మొదటి

కుసుమము

కథాస్తబకము 3.

2 గంగాస్తుతి.

అథాభ్యుత్థానవేళాలీలాయితానంతరం బద్ధాంజలిఃనిరవద్యగళితృపద్యమయీం మయమదాజహారభారతీం 1

శ్లో. జహ్నుజే! మమ, శశిపరిభాసితే!
భాసితేశముకుటే! సదానవే!
దానవేంద్రరిపు పాదనిర్గతే!
నిర్గతేర్భవభవాబ్ధి పారదే!॥* 2

—: గద్య :—

3 పారదావదాతవీచిసి చయక్షాళితాస్తోకలోకమలే! 4 కమలేశయకమండలు మండనాయమానపానీయధారావధూతనవసుధే! 5 వసుధేశ్వరభగీరథపథప్రవర్తమాన జలకల్లోలమిలడ్డిండీరపిండవిడంబితహారమనోరమతమహాసే! 6 మహాసేనజనని! 7 జననికరనరకహారివారిపూరితత్రిభువనభవనే! 8 భవనేత్రానలకీలకబలితబాలేందుపాలనోచితపయఃప్రదానకుశలే! 9 కుశలేఖాంకితసమీపవనే! 10 పావనేందిరామందిరారవిందసుందరమేదురాపే! 11 ధురాపేశ్వరశిరస్సంచారసంజాతపరమగౌరవే!

---

1 అభ్య....తరం=పరిభాతకృత్యములందీర్చినపిమ్మట, ఉదాజహార=పలికెను. 2. సదా=ఎల్లప్పుడును నవే=నూతనమైనదానా దానవేంద్రరిపు=శ్రీకృష్ణుని, పాద=పాదములనుండి, నిర్గతే=బయలువెడలినదానా భవాబ్ధి=సంసారసముద్రమునకు. 3 పారదావదాత=పాదరసమువలెస్వచ్ఛమైన. 4. కమలేశయ=బ్రహ్మ నవసుధా=నూతనమగునమృతముగలది. డిండీర=నురుగుచేత. 6 మహాసేన=కుమారస్వామి. 7 నరకహారి=నరకమునుహరించు. 8 భవనేత్రానలకీల=ఈశ్వరునితృతీయనేత్రసంబంధమగునగ్నిజ్వాలలచేత, 9 కుశలేఖాంకిత=దర్భలయొక్కపంక్తిచే చిహ్నితములయిన 10 మేదుర=అధికమైన, 11 దురాపేశ్వరశిరస్సంచారసంజాతపరమగౌరవే పొందశక్యముకానిమహేశ్వరుని శిరస్సునమెలంగుటచే పుట్టినగొప్పగౌరవముకలదానా.

---

* “జననిరయహారిణి” అని పాఠాంతరము.

12 గౌరవేషవిశేషప్రభావినిందితశారదజలదే। 13 జలదేవతావగాహనక్షుభితసితచ్ఛదనివహాభాసమానే। 14 సమానైకప్రదేశసంచారిహరిణగణప్రారబ్ధకేళీసంగరే। 15 సంగరేచితతటనిషణ్ణమునిజనాకర్ణ్యమానమనోరమరవే। 16 మారవేదనానభిజ్ఞవైఖానసాపచితసారసవనే। 17 సవనేజ్యమానాదిపురుషవక్షఃస్థలశాయికౌస్తుభప్రభాసమూహసితే।18 హసితేశ్వరశిరోవర్తిశీతద్యుతికేతకీకలికే। 19 కలికేలిభవనభవనగరదాహోద్ధురధర్మానలప్రభవారణే। 20 వారణేంద్రావగాహ్యమానఘనరసే। 21 నరసేముషీసముదయాగోచరహరమౌళిమాలతీమాలాభ్రమకరే। 22 మకరేశ్వరాదిశోభితసురసే। 23 సురసేవ్యమానసైకతసన్నిధానే। 24 నిధానేశ్వరశైలశిరోవిహితరంగే। 25 తరంగేరితనీరజోదరకుంజగుంజద్భ్రమరే। భ్రమరేణుహరణప్రవీణాంభస్సంభారసమ్భావితే। 27 భావితేశ్వరప్రలంబజటాకలాపే। 28 కలాపేశల స్వర్వాసివిలాసినీజనఘనజఘనావరుద్ధముగ్ధప్రవాహకృష్టత్రివిష్టపవిటపిప్రసూనధవళితే। 29 బలితేజోహారిహరిపాదోద్భవప్రవాహావలోకనముదిత జగదీక్షితే

---

12 వినిందిత=నిందింపబడిన, శారదజలదే=శరత్కాలమునందలిమేఘములుకలదానా। 13. జలదేవతా=వరుణలోకముయొక్క సితచ్ఛద=పద్మములచేత. 14. సమానైకప్రదేశసంచారి=చదునైనయొక్కస్థలమునసంచరించు. హరిణగణ=లేడిసమూహముచె ప్రారబ్ధ=ప్రారంభింపబడిన కేళిసంగరే=క్రీడార్థమగుయుద్ధముకలదానా। 15 మనోరమరవే=మనోహరమగుధ్వనికలదానా। 16 వైఖానసాపచిత=వానప్రస్థాశ్రమస్థులచే కోయబడిన సారసవనే=పద్మవనముకలదానా। 17. సవనేజ్యమాన=యజ్ఞములయందుపూజింపఁబడు 18 హసిత=అవహసింపఁబడిన యీశ్వరశిరోవర్తి=యీశ్వరశిరస్సుననుండెడు శీతద్యుతి=

చంద్రుడనెడు కేతకీకలికే=మొగలిమొగ్గకలదానా। 19. కలి=కలిపు
రుషునకు లేక పాపములకు కేలిభవన=క్రీడాగృహమైన భవనగర=
సంసారమనుపట్టణముయొక్క, దాహ=దహించుటయందు, ఉద్ధుర=
ప్రబలమైన ధర్మ=ధర్మమనెడు. అనల=అగ్నియొక్క, ప్రభవ=పుట్టు
టకు, అరణే=అగ్నిమంథాధారమైనదానా। 20 వారణేంద్ర=ఐరావ
తముచే,21మాలతీమాలాభ్రమకరే=జాజిపూదండయనుభ్రాంతినికలు
గఁజేయుదానా। 22 మకరేశ్వరాది=మంచిమంచిమొసళ్ళుమొదలైన
వానిచే 23 సైకత=ఇసుకతిన్నెలయొక్క. 24 నిధానేశ్వరశైలశిరః
=హిమవత్పర్వతముయొక్క శిరస్సున. విహిత=చేయఁబడిన రంగే
=నాట్యస్థానముకలదానముకలదానా. 25 ఈరిత=ప్రేరేపింపఁబబ
డిన. నీరజోదరకుంజ=పొదవంటిపద్మమధ్యమున, గుంజత్=ధ్వని
చేయు. 26 భ్రమరేణు=భ్రాంతియనుపరాగముయొక్క 27 ప్రలంబ
=వ్రేలాడుజటాకలాపే=జడలసమూహముకలదానా। 28 కలాపేశల=
నాట్యాదికళలయందునిపుణులగు,స్వర్వాసినీజన=దేవతాస్త్రీలయొక్క
ఘనజఘన=గొప్పవగపిఱుఁదులచేత, అవరుద్ధ=అరికట్టబడిన, ముగ్ధ=
సుందరమయిన, ప్రవాహ=ప్రవాహముచే, ఆకృష్ట=ఆకర్షింపఁబడిన,
త్రివిష్టపవిటపి=కల్పవృక్షములయొక్క, ప్రసూన=పుష్పములచేత, ధవ
ళితే=తెల్లనైచేయబడినదానా।

---

30 దీక్షితేప్సితలోకప్రదానపటుతట నివిష్టసంతుష్టనైష్ఠికగోష్ఠీస్తవావి
ర్భావితవాసవే। 31 వాసవేతసనికుంజ నిషణ్ణకిన్నరమిథునోపగీయ
మానే। 32 యమానేకమదవినాశనోద్ధురతరవారిధారాధారే। 33 రా
ధారేవతీపతిసమారాధితకలింద కన్యాపతిరంభణావాప్తహరిహారకాయ
శోభే। 34 యశోభేశప్రకాశనాశిత దురితాంధకారవిసరే। 35 బిసరే
ఖాయమానహారశిరశ్చంద్రచుంబన చటులచక్రవాకజలవ్యతి,కరోద్ధృ
తసగరపార్థివకులే। 36 వకులేంద్రాదిద్రుమచ్ఛాయానిశనిషణ్ణకురంగ
కులకబలీక్రియమాణతీరకలమే।

30 దీక్షిత=అగ్నిష్టోమాదియాగకర్తలచేత, నైష్ఠికగోష్ఠీ=మునిసంఘముయొక్క, ఆవిర్భావిత=ప్రత్యక్షముచేయఁబడిన, వాసవే=ఇంద్రుడుకలదానా। 31 వాసవేతసనికుంజ=నివాసస్థానభూతములగుప్రబ్బలిపొదలయందు. 32 వారిధారాధారే=నీటిధారలకాలవాలమైనదానా 33 రాధారేవతీపతి=కృష్ణబలరాములచేత, సమారాధిత=పూజింపఁబడిన, కలిందకన్యా=యమునానదియొక్క, పరిరంభణావాప్త=ఆలింగనముచేపొందఁబడిన, హరిహర=కృష్ణగౌరీశులయొక్క, కాయశోభే=శరీరశోభవంటిశోభకలదానా। (యమునానది నలుపుగంగ తెలుపుఅని ప్రసిద్ధము) 34 యశోభేశ=కీర్తియనుచంద్రునిచేత, 35 బిసరేఖాయమానతామరతూండ్లయొక్కపక్తియైయాచరించుచున్నహరశిరశ్చంద్ర=యీశ్వరునిశిరంబునందలిచంద్రునియొక్క, చుంబన=అంటుటయందు, చటుల=చపలమయిన, చక్రవాక=చక్రవాకపక్షులుగల జల=నీటియొక్కవ్యతికరః=సంబంధముచే ఉద్ధృత=ఉద్ధరింపబడిన,సగరపార్థివకులేసగరరాజవంశముకలదానా।36 కలమే=ధాన్యవిశేషముకలదానా 37 కలమేఖలానినాదానువాది రాజహంసరసితోల్లాసితవిపులపులిన ఘనకే। 38 ఘనకేతకీపవనాందోళితనీలోత్పలకుండలే। 39 కుంతలేలిహానభీషణ సమరార్ణవసంతరణప్రవీణదేవవ్రతనిపీతకుచలకలశే। 40 కలశైవాలమంజరీ గ్రాసలాలసతిమినికరవిరాజమానప్రవాహభూషిత మదనదహనమస్తే। నమస్తే।

నమస్తేమహోర్మిజితాహీనభోగే।
శ్లో॥ నభోగే యకీర్తే। నమద్వీపప్రసిద్ధే
ప్రసిద్ధేఽస్తుగంగే। ముదే తేఽమ్బుధారా
బుధారాధితే। దత్తసంతానభోగే। 41

నభోగే। ఖిలాశీవిపాతంకవీశః
కవీశస్తవేమంస్త వంవ్యాతతాన।

తతానన్తకీర్తిః కలాభాజనానామ్
జనానాం శిరోదామ దేవేశ్వరోఽపి। 42

---

37 కల=అవ్యక్తమధురమగు, నినాద=ధ్వనిని, అనువాది=అనుసరించు, రాజహంస=రాయంచలయొక్క, రసిత=కూతలచేత, ఉల్లాసిత=ప్రకాశింపఁజేయఁబడిన,విపుల=విశాలములగు,పులిన=ఇసుకతిన్నెలనెడి జఘనకే=పిఱుఁదులుకలదానా। 38 కేతకీవన=మొగలివృక్షముల నుండివచ్చువాయువులచేత, నీలోత్పలకుంతలే=నల్లగలువలనెడి శిరోజములుకలది. 39 కుంతలేలిహాన=బల్లెములనెడిసర్పములచేత, భీషణ=భయంకరమగుసమరార్ణవ=యుద్ధమనుసముద్రముయొక్క, సంతరణ=దాటుటయందు, ప్రవీణ=నేర్పరియగు, దేవవ్రత=భీష్మునిచే, నిపీత=పానముచేయబడిన, కుచకలశే=కలశలవంటిస్తనములుకలదానా। 40 మదనదహన=ఈశ్వరునియొక్క, మస్తే=శిరస్సుకలదానా।
41 అహీంనభోగే=ఆదిశేషుయొక్కపడగలుకలదాన నమ... ద్దే=నమస్కరించెడ బ్రాహ్మణులు, సిద్ధులునూకలదానా దత్త....భోగే ఇవ్వబడినసంతానసౌఖ్యముకలదానా (లేక) యివ్వబడినవంశమును, సౌఖ్యమునుకలదానా 42 ఖలా.....శః=దుష్టులనెడిసర్పములకు గరుడునివంటివాడు, కలీశః=శుక్రనకుప్రభువైనవాడు2 ప. కవీశ్వరుడు తతానన్తకీర్తిః=దట్టమైనమితిలేనికీర్తిగలవాడు.కలాభాజనానాం=చంద్రకళలననుభవించువారికి ప. శాస్త్రవేత్తలకు, శిరోదామ=శిరోభూషణమయిన దేవేశ్వరః=ఇంద్రుడు. ప. దేవేశ్వరుడనుకవి. ఇమం=ఈస్తవం=స్తోత్రమును వ్యాతతాన=చేసెను.

ఇదికథాఖ్యతృతీయస్తబకమున
“గంగాస్తుతి” అనురెండవ
కుసుమము.

## కథాస్తబకము 3.

### 3 భగవత్పాదానుభాషణము.

1 అథవిహితస్త వస్యాస్యపురుహూతాజ్ఞయేవాహూతాః సవినయ ముచితోపచితామేతాంవాచమవోచామ। 2 నమః కమలాకాముకా నుకారావతరణేభ్యః శ్రీచరణేభ్యః। 3 సంప్రతిప్రసాదప్రసాదతః సం సారగురుమరీచికావీచికామృషాతృషాపగమభాజః సుధాసాగరమధ్య మధ్యగమామ। 4 ఏతర్హి బర్హివాహనః కృతాత్మసంవాహనఃజ్ఞానదర్ప ణః కృతనిజార్పణఃసద్యోయాజ్ఞవల్క్యమాశిశ్రియేనిశ్శ్రేయసశ్రేయ సే।5 అధునాధునానాపాపానిసురధున్యధ్వనీనతామయాసీత్। 6అతో స్మాకంనభవితాభవితా। 7 భగవన్। భవన్ముఖసుఖావలోకనాదుత్సా రితతుచ్ఛకృచ్ఛ్రచ్ఛాయనికాయస్యకాయస్యఫలమవికలమవాపా మ। 8 భవానేకోభవానేకోపపాతకవాత్రికలభకుల నిరాకులకబల నకరోరకంఠీరవః 9 భవదాగమనప్రసంగోగంగాప్రవాహఇవాత్రిపా యేణప్రావర్తత। 10 యుష్మదాజ్ఞయేవరాజీవజన్మాసన్మార్గోపదేశా యాస్మై సమాజిహీతేస్మ।

---

1 ఉపచితాం=వృద్ధినొందింపఁబడిన. 2 కమలాకాముక=విష్ణువు 3 ప సాదప్రసాదతః=అనుగ్రహోదానమువలన సంసార.....జః=సంహార= సంసారమనెడి, గురు=గొప్పదైన, మరీచికావీచికా=ఎండమావులయం దైన, మృషా=వ్యర్థమైన, తుషా=దప్పికయొక్క, అపగమ=పోఁగొట్టు టను, భాజః=పొందిన 4 (సత్సంగమువలనసౌఖ్యముకలదనిదృష్టాంత మునివాక్యముతోజెప్పుచున్నాడు.)బర్హివాహనః=కుమారస్వామి. కృ తాత్మసంవాహనః=చేయబడినఆత్మప్రస్తుపుయొక్కశుశ్రూషకలవాడు. జ్ఞాన....ణః=జ్ఞానమునకద్దమువంటివాడు.కృత....ణః= చేయబడినఆత్మ రొయొక్క అర్పణముకలవాఁడు. 5. అధ్వనీనతాం=మార్గస్థురాలగుటను

6. భవితా=సంసారులగుట, భవితా=అగుట. న=లేదు. 7 తుచ్ఛ.... స్య=తుచ్ఛమగుదుఃఖౌఘ దేశకములయొక్క సమూహము. 8 భవాన్= నీవు, ఏకః=ఒక్కడవే. ఉపపాతకవ్రాతకలభకుల=ఉపపాతకములనుఏ నుఁగుపిల్లలయొక్క, నిరాకుల=తొందరలేకున్నట్లుగా, కబలన=తినుట యందు, కఠోర=కఠినమైన, కంఠీరవః=సింహమువంటివాడవు 9. స్పష్ట ము. 10 యుష్మద్వ్యాజేన=నీవనెడిమిషచేత, రాజీవజన్మా=బ్రహ్మస మాజిహేతేస్మ=వచ్చినవాఁడు.

---

"జ్ఞానదర్పణకృతనిజార్పణః" అనియుపాఠాంతరముకన బడు
11 ఉన్నిద్రశ్చంద్రోవా గశ్య ధరణీసరణీరమ్మృతసారణీభిరభిషేచ
12 కింబహునాభవాదృశానాందర్శనమేవదారుణదురితదారణమ్। 13
సంభాషణమేవనిఖిలోపనిషన్నిషేవణం। 14 స్పర్శఏవస్పర్శాశ్మలాభః
15. శుశ్రూషైవబ్రహ్మశుశ్రూషా। 16 సన్నిధానమేవసన్నిధానం।
17 సమారాధనమేవధనం। 18 తదద్యనిరవద్యందినమ్। 19 తిథిరతిథిః
20 శ్రేయాన్మహూర్తస్సముపద్యత। 21 మాతాపితరౌపవిత్రౌస్వయంప్ర
తిష్ఠానిష్ఠామవాప। 22 నిత్యకృత్యానికృతకృత్యాని। 23 నిత్యాభ్యుదయ
చయభాజోవయమ్। 24 యద్యపికృపామృతస్పృశాదృశాభృశంకృతా
కృతార్థాస్తథాపి వాచాలతావాచాలతా కాండమకాండం తాండవ
యతి 25 భగవన్ భవత్పరిత్యాగాదకృశక్లేశఃకతమోదేశఃకృతః 26
స్వచ్ఛందమగచ్ఛద్భిరచ్ఛధీభిః కేకేవాశ్రమాగతశ్రమా విశ్రమాదకి
యంత। 27 అత్రపవిత్రచరిత్రైరయంకియన్తిదినానియావదావ సథఃస
నాథఃక్రియతే। 28 కియన్త్యహానిపుణ్యాహానిరహితైరిహాతివాహనీయాని
మానసీయైః। క్వవాయుయాసా 29 యాసాతిశయదాయినీ। 30 జ్ఞానా
మృతస్నాతకాః కియంతస్సంతః శ్రీమతామంతికేం తేవాసినః ప్ర
తినివసంతి।

11 ఉన్నిద్రైః=వృద్ధిఁబొందిన. ధరణీసరణీః=భూమార్గములను, అమృతసారణీభిః=అమృతమయములగుపిల్లకాల్వలచేత। 12,13ఉపనిషన్నిషేవణం=ఉపనిషత్తులయొక్క పొందిక. 14 స్వర్ణాశ్మ=తాకుటచే బంగారమునొనర్చురాయి. 15 బ్రహ్మశుశ్రూషా=బ్రహ్మను సేవించుట వేదశ్రవణేచ్ఛయనియు చెప్పనగు. 16. సన్నిధానం=మంచినిధి. 17. 18 19. అతిథిః=పూజ్యమైనది. 20. సమపద్యత=వచ్చినది 21 ప్రతిష్ఠానిష్ఠాం=ప్రతిష్ఠవలనికార్యసిద్ధిని. 22 కృతకృత్యాని=సుసంపన్నములైనవి. 23. 24. వాచాలతా=తరచుమాట్లాడుస్వభావము వాచాలతాకాండం=వాక్కులనెడిలతాసమూహమును అకాండం=వృథగా, తాండవయతి=తాండవింపచేయుచున్నది(టాపంచాపిహాలంతానాంత్యుధాచాదిశాగిరా" అనుటచే వాచాలతాకాండం అనుచోటాబంతమునసమంజసము.) అకృశక్లేశః=అధికమైనమనఃపరితాపముకలది. 26విశ్రమాత్=విశ్రమించుటవలన. 27 ఆవసథః=గృహము 28 పుణ్యహానిరహితైః=పుణ్యముయొక్క హానితోశూన్యులయిన. 28 యియాసా=వెళ్ళవలెననుకోరిక, ఆయాసాతిశయదాయినీ=ఆయాసాధిక్యతనుగలుగజేయునది. 30 జ్ఞానా...కాః=జ్ఞానమనునమృతముచేస్నాతులయిన. అంతేవాసినః=శిష్యులు

1 "అద్యావద్యంనిరవద్యం" అనియు 2 "ప్రతిష్ఠానిష్ఠామవాప" అనిబ్రత్యేకముగను అధికపాఠములు.

31 నిషిద్ధవిరుద్ధజనాధికరణంకి మధికరణంవ్యాఖ్యాయతేవిఖ్యాతఖ్యాతిపాదైః। 32 కియత్సంఖ్యాసంఖ్యావంతః శ్రోత్రియాఃశ్రోతారః। 33 ప్రశస్తసమస్తపుస్తకసంగ్రహోఽస్తి నాస్తివా। 34 సన్న్యాసాత్ప్రాగేవగేయచరితైరధిజగేఖగేంద్రవాహనావాహనామలమతిభిః ఉత్తసన్న్యసస్యైరవ గుణరాశిభిఃప్రథమాశ్రమాదేవదేవతాతార్యైఃసన్న్య

స్తః। అథపృథులశ్రమాద్ద్వితీయాశ్రమాత్! 36 విశ్వాభయదానదక్ష
దక్షిణహస్తానాంసన్న్యస్తానాంకాకోదరనాయకోదరసుప్తదామోదర
దృఢాశ్లేషోల్లాసితరమాస్యాని కతిచాతుర్మాస్యాని। 37 సమ్ప్రతిని
ష్ప్రతిమపరిజ్ఞావజ్ఞాత సురగురవః శ్రీగురవఃకస్మిన్నుపవర్తనేవర్తన్తే।
38 కియతీయతీశ్వరాణామజనిజనితః పరిభృతివిమలావర్షమాలా। 39
అద్యవన్ద్యపాదానాంసాధుమాధుకరీ భిక్షాపీయూషకక్షామనూచా
నచయగృహేషుగృహీష్యతికిముకస్యా పిభాగ్యభాజోభవనేభవిష్య
త్యేకభిక్షా

---

32 33 34 గేయచరిత్రైః=గానముచేయదగినచరిత్రగల, అధిజగే=
విద్యావ్యాసంగముచేయబడినది. ఖంగేంద్రవాహనావాహన=విష్ణు
మూర్తియొక్క ఆవాహనముచేత 35. పృథులశ్రమాత్=అధికమైన
బాధలుకల ద్వితీయాశ్రమాత్=గృహస్థాశ్రమమునుండి. 36 కాకో
దరనాయక=ఆదిశేషుడు రమాస్యాని=లక్ష్మీముఖములుకల, 37 అ
వజ్ఞాత=తిరస్కరింపఁబడిన ఉపవర్తనే=దేశమున 38 వర్షమాలా=సం
వత్సరపంక్తి. 39. మాధుకరీభిక్షా=తుమ్మెదలువివిధములగుతావుల
గలకుసుమములందలితేనె గూర్చునట్లనే కులగృహములనుండి యా
చించితెచ్చిన అన్నము మధుకరభిక్షయనంబడును పీయూషకక్షాం=
అమృతసాదృశ్యమును, అనూచానచయగృహేషు=వేదవేత్తలగృహ
ములందుగృహీష్యతికిం=గ్రహింపగలదాఏమి కిము=లేక భాగ్య
భాజః=అదృష్టవంతునియొక్క

40 ఆన్యచ్ఛ శ్రీమతాంవేదవేదాన్తవేదాం తేవాసిప్రసిద్ధిభిరేవ
జనోభగవన్మహిమానమ్। 41 మీమాంసాంనిస్సీమాం సంప్రతిప్రతి
పద్యామహేమహేచ్ఛానామ్. 42భవదుపన్యాసాద్విహితకణాదాను
వాదాక్షపాదానువర్తినో ర్యై విద్యాః ప్రసిద్ధగాఢపరియుక్తకుతర్కకర్క

శశరేభ్యోనవిభ్యంతీత్యభ్యంతీత్యభ్యర్థిత్వాఃపరికామ మామనస్త్రి। 43 సాంఖ్యైత్వసంఖ్యేయ సంఖ్యావత్సంఖ్యాయాంముఖ్యతయాలిఖ్యంతే లేఖై రపి యుష్మాద్భృశాః। 44 ఆపాతపాంజలపాతంజలజలధిరంజలి నాకలితః కలితమోహహారిభిః। 45 గుణానాంసాహిత్యంసాహిత్యమా దధాతిధాతృతుల్యానాం। 46 తత్తద్రసప్రసవిత్వంకవిత్వం బిభర్తి కీర్తిమతామిత్యనుశుశ్రుమ 47 అతఏవయుష్మాభిరస్మాభిమంగ్రైఃస మంసవిస్మయాఃసమగంధ్వహీత్యభిహి తేవిధేహి దేయథోచితానువాదే ప్రదక్షిణాచరణప్రణామా దినాసప్రసాదేప్రసాదేతదనుతదనుజ్ఞయా తితస్త్రీవమవ్రాజిష్మ॥

---

40 వేదవేదాంతవేద=వేదములును వేదాంతశాస్త్రములనుయెరిగిన ప్రసిద్ధిభిః=వ్యాపకములచేత, వేద=ఎరుంగును (క్రియ) 41 మీమాం, సాం=జైమినిమునిప్రోక్తమగుశాస్త్రమును, నిస్సీమాం=అంతులేని ప్ర తిపన్యామహే=తెలిసికొందుము మహేచ్ఛానాం=మహాశయులుయొ క్క యిదికథాస్తబకమందు భగనత్పాదానుభావమను 3వ కుసుమం

కథాస్తబకము 3.

4 విప్రసంభాషణమ్.

1. అథదక్షిణే నక్షోణీపతిమార్గం భార్గవమివపరశుభోల్లాసితమ్ 2 ఆ మృతసంభార మివకుండలసల్లక్ష్మకమ్। 3 వశిష్ఠమివవశిశ్రేష్ఠమ్। 4 పరాశరమివ పరాశయజ్ఞమ్। 5 వేదవ్యాసమివవేదవ్యాసక్తమ్। 6 శు కమివాశుకలితపరమార్థమ్। 7 దుర్వాససమివ దుర్వాసనాశూన్యమ్। 8 జమదగ్నిమివ జ్వలదగ్నితేజసమ్ 19 గర్గమివభర్గభాజమ్। 10 కశ్య పమివవశ్యపరమేంద్రియవర్గమ్। 11 గౌతమమివశ్రోత్రమతప్రవర్తకమ్ 12 విశ్వామిత్రమివవిశ్వమిత్రమ్॥ 13 అత్రిమివఃత్రిప్రవరమ్। 14 క్రతుమివక్రతుక్రియాకోవిదమ్। 15 కుత్సమివాకుత్సచరితమ్। 16 ప

త్సమివవత్సలం। జాబాలిమివ జీవాళిదయాళుం। 17 త్రయీపథప్రథమ
పాంథమ్। 18 తరుణాయమానకరుణారసపీయూషవర్షిభిర్దృగంచలైరు
దంచయంతమివ చంద్రచక్రవాలమ్। 19 ఈషదున్మిషద్దశనదీధితిచ్ఛ
లేవ స్వచ్ఛమాశయం ప్రకాశయనమ్। 20 ఉపమర పరదకుంరకంత
నై కుంర భక్తపరివ్యక్తోక్తసూక్తసంసక్తచేతసమూర్ధ్వరేతసమజిహ్మం
బ్రహ్మనిష్ఠం బ్రాహ్మణం సమ్యగుపాగమ్యపతదవాదిష్మ.

---

1 భార్గవమివ=పరశురామునివలె పరశుభోల్లాసితం=అధికములయిన
మంగళములచే ప్రకాశించువాఁడు. ప. 2 పరశు=గండ్రగొడ్డలిచే ప్ర
కాశించువాఁడు. 2 అమృతసంభారమివ=అమృతమువలె, కుండలస
ల్లక్ష్మీకం=కుండలములచేనైన యోగ్యమగుశోభకలవాఁడు ప. 2 కుం
డ=పాత్రయందు సత్=ఒప్పుచున్న లక్ష్మీకం=శోభగలది 4 ప
రాశయజ్ఞ=ఇతరులయభిప్రాయము నెఱింగినవాఁడు. 3 వశిశ్రేష్ఠ=ఇం
ద్రియములవశముచేసికొనినవారిలో గొప్పవాఁడు 5 వేదవ్యాసక్తం
=వేదములయందాసక్తిగలవాఁడు. 6 ఆశు=శీఘ్రముగా, కలిత=
పొందఁబడిన,పరమార్థం=తత్వజ్ఞానముకలవాఁడు 7 దుర్వాసనాశూన్యం
=దురభ్యాసములులేనివాఁడు. 8 జ్వలత్=ప్రకాశించుచున్న 9 భర్గ
భాజమ్=శివభక్తుఁడు. 10 వశ్యపరమేంద్రియవర్గమ్=వశములైన శ్రేష్ఠ
ములగు నింద్రియవర్గముకలవాఁడు. 11 శ్రౌతమతప్రవర్తకమ్=వేద
విహితమగు మతమునుప్రవర్తింపఁజేయువాఁడు. 12 విశ్వామిత్రమ్=
లోకములకుమిత్రుఁడు. 13 సత్రప్రవరమ్=యాగకర్తలలో శ్రేష్ఠుఁడు.
14 15 అకుత్సచరితం=అనింద్యమగుచరిత్రకలవాఁడు. 16 వత్సలం=
దయకలవాఁడు. 16 17 త్రయీపథ=ఋగ్యజస్సామవేదములయొక్క
మార్గమున. 18 తరుణాయమాన=నూతనమైయాచరించెడు కరుణా
రస=కృపారసమనెడి పీయూష=అమృతమును వర్షిభిః=కురిపించెడి,
దృగంచలైః=క్రిగంటిప్రసారములచేత, ఉదయంతం=ఉదయించు

చున్న, చంద్రచక్రవాళమినస్థితం=చంద్రమండలములవలె (నున్నవాడు) 20 ఉపమర=మరములో వల, పరత్=నదువుమన్న, సూక్త=విష్ణుసూక్తము మొదలైనవి. ఊర్ధ్వరేతసః=బ్రహ్మచారి. అజిహ్మం=ఋజుమార్గవర్తి.

21 శ్రీమన్। నమస్కుర్మహే మహేశమహసామతిప్రథవతాం భవతాం విహితతీర్థసంచారచరణే। 22 చతురాననోఽప్యనష్టశ్రుతిః। 23 పురుషోత్తమోఽపి న మాయావల్లభః। 24 సర్వజ్ఞోఽపి నాస్థిరచితశోభః। 25 తపోఽనేకసవనమునస। 26 ఘనతా కలాని ధేరను పాధిరియం నామతి। యచ్ఛ్రుతిసంగ్రహకాంతానాం నాంతునోచితం వచనపీయూషం వర్షతీతి లిసవగ్రాహ్యోపపన్నాను గసరాను। 27 ఏకస్యాతిరేక వివేకః కేషాంవిదుపాంపరిపదివగణ్యతే పుణ్యశేషపక। 28 ఆసీద్యాపన్మదీయాదిగృహాశ్రేణాసంతం భగవంతం ప్రతిసంప్రతిసానంపూర్ణా। నకిమప్యపేక్ష్యమపేక్షతే। 29 మహ్యపన్నవక్య విద్యావిద్యోద్యోతితమేదినీ మండలానామఖిలానాం కలాకలాయామాః కుశలతాం కుశలతాంగతానాం శ్రీమతాన్। తథాపియుగానగాచారస్వచ్ఛాపృచ్ఛాసౌవిధీయతే।

---

21 మహేశమహసాం=శివునితేజమువంటి తేజముకలవారు. అతిప్రథవతాం=పూజ్యులయిన విహితతీర్థసంచరణే=చేయబడినపుణ్యక్షేత్రములందైనసంచారముకలవి. 22 చతురాననః=(ప్రౌఢవాక్కులుకలవాడవైనను) (బ్రహ్మవైనను,) అనష్టశ్రుతిః=(నష్టముకానివేదములుకలవాడవు) ఎనిమిదికర్ణములులేనివాడవు. 23 పురుషోత్తమోపి=(పురుషశ్రేష్ఠుడవైనను) విష్ణుడవైనను సమాయావల్లభః=(మాయయందిష్టుడవుకావు) రమానాథుడవుకావు 24 సర్వజ్ఞోపి=(సకలమునెరింగినవాడవయ్యును) శివుడవయ్యును, నాస్థిరచితశోభః=(స్థిరముగావృద్ధి

బొందింపఁబడినశోభగలవాడవు) ఎముకలచే గూర్పబడినశోభలవాడ వుకావు 25 కలానిధిః=విద్యలకుస్థానమైనవాడు. చంద్రుఁడు. 26 27 సాతిరేక=అతిశయముతోఁగూడిన, పుణ్యశేముషీకః=పుణ్యబుద్ధిగల 28 దిదృక్షా=చూడవలెనన్నకోరిక, ప్రేక్షావంతం=పండితుఁడవైన 29 ఉద్యోత=ప్రకాశముచేత, అవికలాం=కొట్టబడని, కలాం=విద్యను, కుశలతాం=దర్భమొలకనుగా (అనగాబహుతీక్ష్ణమైనదానినిగా అని భావము) కలయామః=ఎంచుచున్నాము. సదాచారస్వచ్ఛా=సత్పురుషులఆచారముచేవిమలమైన, పృచ్ఛా=ప్రశ్న

30 భవ్యమవ్యాహతచిత్తానాం। 31 కచ్చిదాచారచాతురీతులితవిరలపురుషరత్నానామియమవ నగరీగరీయసీ సదాభవదవస్థానాత్।ఉత్కులోత్పాద్యాగమవతిం సభూషైతైర్వ్యాతలస్య। 32 కియన్తః శ్రీమతామహాగ్రహారాః భరాగ్రహారాఃశాలిశాలినః।కశ్చిద్విపశ్చిద్యజమానో భవన్మనోచితోవర్తతే।34గృహాఏవనిగృహీతేంద్రియగ్రామైరవస్థీయతే కింవాశ్వాపికదాపిగమ్యతేనవగమ్యతేజోభిః।35కస్మిన్నవనరేనరేశ్వరావానంప్రతి సంప్రతియాతాక్రియతేన్యత్క్రియతే వాతత్సంబంధః। 36 కతిప్రతిదినంస్నానానిసంభవంతి శుభవంతి। మాధ్యందినంకర్మనిర్మమీహితైః 37 భోజనమజనిరజని (జాని)కరని కరశుభయుకసాం। ఉతకుణాదుపరిపరిస్థితిర్భవతిభోజనస్య। 38 కస్మిన్కస్మిన్వాదిగిరివిదారణకులిశాస్త్రిశాస్త్రిమేదరః స్ఫురత్యాపరోదరోన్నిదరితామరసోదర సోదరనేత్రాగ్రాంత్రియమ్ 39 “కాపివ్యాక్రియతేవ్యాఖ్యా। ఉతవ వ్యాక్రియతేకిమపి” 40 ప్రత్యహంవయంయథాభవదాలోకనాదామోదమాసాదయామోదయా మోదితమనోభిస్సమనోభివృథావిధే

30 భవ్యం=కుశలము. 31 పురుషరత్నానాం=పురుషశ్రేష్ఠులు,అవతంసభూషైతైః=శిరోమాణిక్యములయి. 32 అగ్రహారాః=బ్రాహ్మణులు వసించుతావులు,శాలిశాలినః=ధాన్యములచేనొప్పునవి. 3334 నిగృహీ

తేంద్రియగ్రామైః=వశముచేసికొనఁబడినఇంద్రియసమూహముకల, 35 న్యక్కృియతే=తిరస్కరింపబడుచున్నదా, 3637 నిర్మమైః=చేయుబడిన దా, నిర్మమేహిత్తైః=మమకారబుద్ధిలేనివారిచేత, 37 పరిస్థితిః=ఉవికి 38. వాదిగిరి=ప్రతివాదముచేయువారనెడిపర్వతములయొక్క, విదారణ=బ్రద్దలుగొట్టుటయందు; కులిశాస్త్రి=వజ్రరూపమగుబాణమయిన, దరో ..ణాం దరోన్నిదరి=యించుకంతవికసించిన;[1] తామరసోదర=పద్మమమధ్యమమువంటి; నేత్రాణాం=నేత్రములుకలవారు 39 40 దయా=దయచేత; ఆమోదిత=కూర్చబడిన, మనోభిః=మనస్సుకలవారుఁ

---

"ప్రతిగ్రహం పతిగ్రహం జహాతి మహ తియ త్నే మహితమహిమానః" అని అధిక పాఠము.

2 "తామరసోదరపత్రి" అనిపాఠాంతరం.

3 "శూద్రైరధిష్ఠితంఖేటం గ్రామఃశూద్రైర్ద్విజైస్తథా విప్రైర్వాగ్రహారఃస్యాత్"అని

41 ఇత్యస్మాకమాకర్ణ్యకర్ణరసాయనంవచనంతై రపికపిలమునికల్పైర వల్పజల్పజలధరధ్వని మధురగంభీరభారతీప్రతిశబ్దముఖరితమందిరోదరమిదముదీరయామాస। 42 సుచిరమపరిచయవశాదసాంప్రతంయదకస్మాదస్మాభిరభిదీయతేతత్రిపవిత్రగుణగరిష్ఠాషణగణగ్రహణైర్భావ్యంభావవ్యంజితమహితమహితమహిమభిర్మహాశయైః। 43 నయనపూరమితమమృతద్రవంస్రిపన్తికేభవన్తః44 అభివాదయేదయేన్ద్రరామంతిరాయమాన హృదయారవిందాన్యుష్మానస్మాయితాన్। 45 నమ్యాగాగమ్యతాం నితాంతపవిత్రచరిత్రైః। 46 ఇహోపవిశతాం దృశ్యతాందధానైర్గుణనిధానైః। 47 సర్వతఃశర్మస్వధర్మకరనిర్మల। మనసాంనుమనసామ్। 48 కుతఃకుతర్కసంపర్క రహితైరిహాయాతం 49 గృహాదిహాగమ్యతేరమ్యతేభిః శ్రీమద్భిఃఉతకుతశ్చిద్వాపశ్చి

ద్వారేణ్యాం నృతః। 50 అత్రిగమేనేనాయంగాత్రి మోగుణగాత్రి మోచి
త కదాపిరచితః, పరిచితకలాకలాప్రైర్మధురాలాపైః కింనామనామ
నికామనిర్మలమతీనాం। 51 విహితజనవృజిననిర్వాసః కృవాసః కృతః
కృతజ్ఞ। 52 అయంసంవసథఃసనాథ కియన్తి వాసరాణికరణీయః 53 కిం
కిసుధీశలసుధీభి 5[illegible] కంకించపుస్తకమస్తి స్వస్తిమతాం। 54 నిర్మితా
మిత [illegible] కోవేద కోప[illegible] పర్వతే॥

41 [illegible] =[illegible]నామానులయిన మందిరోదరం
=గృహా[illegible]. [illegible]=పలుకఁబడెను. 42 పవిత్రి
.. [illegible] =యోగ్యములగుణములుమూహములకు. దూషణ లై,=దోష
సమూహములు[illegible], 43 అమృతదిత్రివం=అమృ
తధారలగ, 44 [illegible]=గర్వపిహీనులు 45 దృశ్యతాం
=[illegible], 46 [illegible]=గుణములనునిధులైనవారు. 47
స్వధ[illegible], 48 కుతర్క=సంపర్క=చెడ్డ
[illegible]ముచేత, 49 గుణగాత్రి మోచితః
=[illegible], 50 [illegible]=పరిచితములయి
[illegible] 51 52 సంవసథ=నివాసగృహము. 52
53 54 [illegible] [illegible]దు,ఖము యొక్క నాశ
నము[illegible]

55 [illegible] 56 [illegible]దేశ పళలపత్రికృతీనామ్
57 [illegible]శుభవతామ్। 58 బహవ'పు
త్రికి[illegible]నాం 59 కియత్యః కన్యాః విశ్వాధి
కనా[illegible] 60 [illegible]జనకౌతుకవాయిచరితౌకథా
సాతే। [illegible]శేషఃపటంసమ్యక్పటం। 61 ఇయన్తి దినానియా
వదావయో [illegible]జని। 62 భృశం[illegible]బలంకించాస్తినా

స్తివా। 63 కథం నిర్వాహోహవ్యవాహోపమ తేజసాంభవతిభవభీతిజుషాం విదుషాం। 64 నిత్యం కర్మ హాన్మల్యపవనిర్మేయ తేనిర్మలమనోభి సుమనోభిరధవా పుష్కలపుష్కరపుష్కరిణీత టే। 65 ఏకవారమాహారః సారభృత, పరిభూ తాజ్యం పాత్రిజ్యవ్యంజనో భవతిద్విరాస్యా। 66 పరిథ మంసంతర్పితభోజనం భోజనం కయత్యాం వేలాయాంసంపద్య తే। 67 అత్రమైత్రీధాత్రీదివిషదాం కేన కేనసమః। 68 సమస్తో విశదపదకదంబబంధోపసంస్కృతం సంస్కృతం శ్రీమతాం శ్రుత మేవస్వచ్ఛందమమన్దఛందస్సంధానితని తాంత కాంతకవి తా కాంతా కేగౌశ్చరతి।

---

55. శాఖా=శాణ్వాదిశాఖలు, విశాఖానుకల్పానాం=కుమారస్వామితో తుల్యమైన, 56 పేశలపరికృతినాం=మృదుస్వభావముకల, 57 58 59. 60. 61. కర్ణేషపటం=యశస్సనెడిమిగిలినవస్త్రము, పసా తేవా=ఉన్నదా. (అనగా మీాతల్లితండ్రిలు చనిపోయినారా? అని భావము) 61 దర్శనజనిః=దర్శనసంభవము. 62 63. నిర్వాహః=జీవనము. భవభీతిజుషాం=సంసారమునందుభయముగల. 64 పుష్కలపుష్కరే=అధికమైనపద్మములుగల, (లేక) అధికమైన జలముగల. 65. పాత్రిజ్యవ్యంజన=అధికమైన తేమనముగల (తిమ్మనమనివాడుకకలదు) 66. సంతర్పితభోజనం=తృప్తిపరుపబడిన దేవతలుగల. 67 ధాత్రీదివిషదాం=బ్రాహ్మణులయిన. 68 విశ...థః=స్పష్టములయ్యిన పదసమూహముయొక్క కూర్పుచేసంస్కరింపబడిన. అమందచ్ఛందఃసంధానితనితాంతకాంతకవి తా కాంతా కే=తక్కువగాని పద్యలక్షణములచే కూర్పబడినఅత్యంతమనోహరమైనకవిత్వమనువనములో గౌః=గోవుఅయి స్వచ్ఛందం=స్వతంత్రముగా, చరతి=తిరుగాడుచున్నది. 69. ఆత్మకృతిఃకృతి స్సాపిపర్యతామ్। 70 అవ్యగ్రసమగ్రగుణ

గ్రామ్యగ్రామాంతరం గతమాసీత్ క్ష్మాసీమంతమణిభిరధునాఽత్రై
వాస్థాయి స్థాయికీర్తిభిః। 71 కియంతి తీర్థాని ప్రజ్ఞాఽవజ్ఞాతగీర్వాణ
గురుభిరభివీక్షితాని కియంతివాతిమాత్రపవిత్రయాయాత్రయానిర్దం
భైస్సంభావనీయాని। 72 భవతాంభక్తిశ్శీతకిరణాభరణేభృంగిణమవగణ
యతి కిముతకౌస్తుభవిభూషణే విభీషణమవిశేషయతి। 73 సంప్రతిప్ర
తిభాజుషాంజిగమిషేవలక్ష్యతేవలక్షయశసామ్। 74 అస్మన్మనీషితమ
ఫలమపి పూర్ణమాసీత్పూర్ణమాసీహిమాంశు మాంసలకీర్తి మతాంభ
వతామవలోకనేన 75 ఇతినివృత్తిమమతిభిరభిహితేయథాప్రశ్నం
లోకోత్తర ముత్తరైరనుమోద్యాభివాద్యచ వాద్యవేక్షణాకాంక్ష
యా నిరగామి సమాగామిచస్వామి సమీక్షణప్రతీక్షణ విజృంభ
మాణకల్యాణ భరైరస్మాభిః॥

69. ఆత్మకృతిః=స్వయముగావ్రాయబడిన పాట 70 క్ష్మాసీమన్త
మణిభిః=భూమికలంకారమైన. 71 గీర్వాణగురు=దేవగురుఁడు (బృహ
స్పతి) నిర్దంభైః=డాబులేని. 72 శీతకిరణాభరణే=శివునియందలి. భృం
గిణం=భృంగీశ్వరుడనుశివునియనుచరుని,అవగణయతి=తలక్రిందుగాచే
యుచున్నది. అవిశేషయతి=సామాన్యునిగాజేయుచున్నది. 73 వల
క్షయశసామ్=తెల్లనికీర్తిగల. 74 మాంసల=అధికమైన 75 విజృంభ
మాణ=వృద్ధినొందెడు కల్యాణభరైః=మంగళసమూహములుగల.

ఇది కథాఖ్యతృతీయస్తబకమునందు

విప్రసంభాషణమను నాల్గవ

కుసుమము.

## కథాస్తబకము 3

### 5 తటాకాదివర్ణనమ్.

1 అథక్వచిత్కువలయావళీ మిళితపుండరీక వ్యాజవిజృంభమాణప్రయాగపరభాగంతటాకం సాకాంక్షమీక్షమాణాః। 2 కుత్రాఽపికరకమలకలితజలధౌతకలధౌతకలశకల విలాసధరపయోధర భరావనమ్రకమ్ర నాగరీగరీయఃస్వేదచ్ఛేదమే దస్వినీ నీరసమీరసమీహితసమీపాం వాపీంనేత్రపాత్రీకుర్వన్తః। 3 క్వాపికూపాన్భూపానివ గుణిభ్యః పాత్రేభ్యః పావనజీవనదాయినోనిరంతరంనిరూపయంతః। 4 కుత్రచిత్పార్వతీపతి పదపయోజపూజనవిశుద్ధాభిజన నివాస నిర్వాసితాశేషకల్మషోపసర్గం దుర్గం నయనమార్గంనయంతః 5 అపగత్రిచభగవద్వత్సుస్తటప్రతిభటహాటకకవాటరచనానాథం గోపురంచపరిచిన్వన్తః

1. కువలయావలీమిళిత=నల్లగలువలసమూహముతోఁ గూడియున్న, పుండరీక=తెల్లదామరలయొక్క, వ్యాజేన=మిషచేత, విజృంభమాణ=వృద్ధినొందుచున్న, ప్రయాగ=గంగాయమునాసంగమస్థానముయొక్క పరభాగం=శోభాతిశయముగల, 2 కరకమల=పద్మములవంటిహస్తములందు, కలిత=ఒప్పుచున్న, జల=నీటిచేత, ధౌత=కడుగబడిన, కలధౌతకలశ=బంగారుకడవలఁబోలిన, కలవిలాస=రమ్యమైనవిలాసముగల, పయోధర=స్తనములయొక్క, భరా=భారముచే, అవనమ్ర=వంగిన, కమ్ర=కమనీయులగు,నాగరీ=పట్టణస్త్రీలయొక్క, గరీయః=అధికమైన, మేదస్వినీ=సామర్థ్యముకల, నేత్రపాత్రీకుర్వంతః=చూచుచున్నవారై, 3 గుణిభ్యః=గుణవంతులయిన, ప. (కీర్తిగల) పాత్రేభ్యః=యోగ్యుల (పాత్రముల) కొఱకు, పావనజీవనదాయినః=యోగ్యములగు జీవనాధారద్రవ్యములను (ఉదకములను) 4 విశుద్ధాభిజన=సత్కులము, ఉపసర్గం=ఉపద్రవము, 5 ప్రతిభట=సమానమగు, హాటకకవాట=బంగారుతలుపుయొక్క

"పాదపయోజ" అనిపాఠాంతరము.

6 అస్యత్రిసుపర్వపర్వతగర్వసర్వంకషానిభాన్విభాలయంతః। 7 ఇతర
త్రిజవవిజితకురంగాన్ తురంగాన్రంగగతాన్నటానివనృత్యతోపీక్ష్యాపి
క్షణయుగలంసఫలయంతః। 8 క్వచిద్ధ్వజవల్లీవేల్లనోల్లాసితభాస్వత్తుం
గతురంగమగమనాని నయనమీనయోరానాయతాంనయంతః। 9
క్వచిత్కాంచనకాంచనపర్ణాం కర్ణాంతవిభ్రాంతచారులోచనాం
చలాం చలచ్చేలాంచలాంచలాం సింజానమంజుమంజీరనాదేన నేదీయ
సాం హృదయమదయముపహరంతీం కామినీముత్కలికాకుర్వాణా
10 వసుమతీసారం దేవద్వారం సమాసాద్యమాద్యదంతఃకరణాఃనమ
వరిత్రమ్మహి। 11 అనంతరముపకరిమన్నిపాక్ష మనేకసేవకనికాయ
సంబంధంసనిర్బంధంపిహితః పరిహరన్ సంతమసరాశినాసిపరిచండ
మార్తాండమండల సంపరికాశసంకాశం దేవసకాశమనాయాసమయా
సిష్మ॥

6 సుపర్వపర్వత=మేరుపర్వతము, ఇభాన్=ఏనుగులను, విభాలయంతః=చూచుచున్నవారమై, 7 రంగగతాన్=నాట్యరంగమును బొందిన, 8 వేల్లన=చలించుటచేత, ఉల్లాసిత=ప్రకాశింపచేయబడిన, భాస్వత్=సూర్యునియొక్క, ఆనాయతాం=గేలమగుటను, 9 మంజీర=అందెలు, నేదీయసాం=సమీపస్థులయొక్క, అదయం=దయలేకున్నట్లుగా, 10 వసుమతీసారం=భూమికంతకు శ్రేష్ఠమయిన, దేవద్వారం=రాజద్వారమును, మాద్యదంతఃకరణాః=సంతోషించెడిహృదయములుకలవారమై అపరిమన్=వగునలేక, సనిర్బంధం=నిర్బంధముతో కూడుకున్నట్లుగా, సంతమసరాశి=గాఢాంధకారసమూహమును, దేవసకాశం=రాజసన్నిధిని గూర్చి

12 సంప్రతిచనకంపరితిప్రతిభావిభాసితవదనోవాదీ। ఆవర్జితాజర్జరక
ర్ణకలశీకాః ప్రీతావంతఃపరితుష్యన్తైచాస్మత్ప్రవహ్వాజిహ్వాశుక్తిముక్తాం
వాచోయుక్తిముక్తావలిం 14 తతశ్చిరస్యనిరస్యగర్వమేతస్యభగవతీం

భారతీం కంఠవీరాధిష్ఠాత్రీం నిర్మాయ నిర్మాయముపాస్యచద్విపాస్యమధ్యవస్యామి పురాపురాణపురుషోత్తమస్య దేవస్యవిచిత్రాంస్తోత్రావళీం.

12 ప్రతిభా=నవనవోన్మేషముగలబుద్ధిచే, విభాసిత=ప్రకాశింపచేయబడిన, వదనః=ముఖముగలవాడు, సంప్రతి=ఇప్పుడు, వాదీ=వాది న=కాడు, 13 ఆవర్జిత=వినుటకొరకున్ముఖములై చేయబడిన, అపిహ్వా=మదించియున్న, జిహ్వాశుక్తి=నోరనెడిముత్యపుచిప్పనుండి, ముక్తాం=విడువఁబడిన, వాచోయుక్తిం=మాటలసంబంధముగు యుక్తులనెడు ముత్యాల పేరును గూర్చి, 14 నిర్మాయం=నిష్కపటముగా, ద్విపాస్యం=విఘ్నేశ్వరుని, అధ్యవస్యామి=రచింపగలను.

ఇది కథాఖ్యత్రృతీయస్తబకమున
నైరవరియగుతటాకాదివర్ణన
కుసుమము.

---

## కథాస్తబకము 3

### 6 వాదితర్జనము.

---

శ్లో॥ ఇత్యాదివాదిమాంద్యాయవచాంస్యుచ్చార్యధైర్యవాన్।
ప్రతీక్షేతవిపక్షస్యభారతీం ప్రాతికూలికీం॥ 1

తా॥ ప్రతిపక్షునిముఖముగప్పుటపికొరకు నీపూర్వోక్తరీతినిప లికి ధైర్యవంతుఁడై ప్రతివాదికి ప్రతికూలములగు వాక్యముల నాలోచింపవలయును.

తతస్సరంభసంభార గంభీరారంభనిర్భరాం
విపక్షుంక్షిప్రమాక్షిప్య, వాచముచ్చారయేదిమాన్॥ 2

తా॥ తరువాత శీఘ్రముగా నావిపక్షు నాక్షేపించి కోపోద్రేకముచే గంభీరమయిన యారంభాతిశయముగల యీ (వక్ష్యమాణ) వాక్యమును బలుకవలెను.

యన్మయాసహదుర్బుద్ధే! వాగ్యుద్ధంకర్తుమిచ్ఛసి
తత్వంగు శృంగముత్తుంగం మేరోరారోఢుమిచ్ఛసి॥ 3

ఓగిదురాత్ముఁడా! నాతోవాగ్వాదముచేయుటను కుంటివాడు మేరుపర్వతశిఖరము నధిష్ఠించుటనువలెఁ గోరుచుంటివి.

వ్యాఘ్రం*శ్రీఘ్రం సమాఘ్రాతుంశశకస్సన్సమీహసే॥ 4
శుకశాబశ్శాదస్య చంచుంచుంబితుమిచ్ఛసి
సర్పం సదర్పమంఘ్రిభ్యాం నిష్పేష్టుందుష్ట వాంఛసి॥ 5

చిలుకపిల్ల డేగముక్కును ముద్దుగొనుటవలె (నాతోవాదమును) గోరితివి. ఓదురాత్ముఁడా! సర్పమును దర్పముచేఁ గాళ్ళచేనలిపి వేయఁగోరితివి.

మండూకశ్చండతాంధత్సే కుపితో (తే) నాగనందది
శ్రీఖండఖండసౌరభ్య మేరండఃప్రాప్తుమిచ్ఛసి॥ 6

---

* వ్యాఘ్రస్యం అనిపాఠాంతరము.

కప్పకోపించి సర్పసమూహమునెడవలె (నాయెడను) తీక్ష్ణతను బూనుచున్నావు. ఆముదపుచెట్టు మంచిగంధపుచెట్లయొక్క పరిమళమును పొందనువలె (నాతో వాదింప) గోరుచున్నావు.

సంప్రహర్తుం విషాణాభ్యాం శక్రేభంవృషభేచ్ఛసి
గిరింపాతయితుందంతీ దంతాభ్యామభివాంఛసి॥ 7

ఓఎద్దువంటివాడా! ఎద్దు తనకొమ్ములచే నైరావతమును కొట్ట నిచ్ఛగించినట్లు (నాతో వాదింప) కోరుచున్నావు. ఏనుఁగు తనదంతములచే పర్వతమును బడఁద్రోయనెంచునట్లు (నాతో వాదమును) కోరుచున్నావు.

దుర్బుద్ధే! స్పర్ధతేకీటః పక్షికటంకైటభారిణా।
ఆఖుర్బిడాలదశనానుత్పాటయితుమిచ్ఛసి॥ 8

ఓదురాత్మా! చిన్నపురుగు విష్ణునితోనువలెను (నాతో) స్పర్ధనందుచున్నావు ఎలుక పిల్లికోఱలఁబెరుగుటను(వలె) నాతోవాగమును గోరుచుంటివి.

ఇదంపాషాణదళనమంధస్యాలేఖ్యదర్శనమ్।
మృగతృష్ణాంభసిస్నానం కృష్ణాహిముఖచుంబనమ్॥ 9
తులయాతోలనంమేరోః కరేణస్థగనంరవేః
ఖడ్గధారాగ్రసంచారః శిరసాగిరిభేదనమ్॥ 10
అంగారశయనస్వాపో మజ్జయోాయంత్వయేష్యతే॥ 11
నభసోంగుళిభిర్మాన మయశ్చణకచర్వణమ్।

తా॥ పాషాణములఁ బ్రద్దలుగొట్టుటయు, గుడ్డివానికి చిత్తర్వులఁజూపుటయు, ఎండమావులయందు జలకమాడుటయు, నల్లత్రాచుముఖమును ముద్దుగొనుటయు, మేరువునుతొలచుటయు, (లేక) త్రాసుచేత మేరుపర్వతమును తూచుటయు, హస్త

ముచే సూర్యునినిలుపుటయు, కత్తివాయిపై సంచరించుటయు, తల చే పర్వతమును ఛేదించుటయు, చేతివ్రేళ్ళచే ఆకాశమును కొలచుట యు ఇనుపశనగలనములుట, నిప్పులపైబవ్వళించుటయు (వలె) నావల నిజయము నీచేఁ గోరబడుచున్నది.

రాజిలోగరుడంద్వేష్టి ఖద్యోతోర్కంజిగీషసి।
కూపస్సం స్పర్ధసే౽oభోధింమ్సృగస్సింహంజిఘాంససి॥ 12

విశేషములేనిసర్పముగరుడునితో ద్వేషించుటను (వలె) మిణు గురుబుర్వ సూర్యునిజయించుటను, (వలె) నుయ్యి సముద్రమును గెల్చుటను (వలె) లేడి సింహమును జంపకోరుటను (వలె) (నాతో వాదమును) కోరుచుంటివి.

ఖఃశాఖ మంజరీంధూస్థ కరేణాక్రష్టుమిచ్ఛసి।
త్వం శేష శేఖరమణింహ ర్తునాదాతుమిచ్ఛసి॥ 13

క్రిందసలచి యాకసము నందలి వృక్షముంగల పూగుత్తుల హస్తముల నందుకొనుటను (వలెను) ఆదిశేషుని శిరోమాణిక్యము నపహరించుటను (వలె) నాతో వాదమును గోరుచుంటివి.

స్వర్దంతిదంతైస్తాటంకం నలెంసంగరుడద్రైః
కృతాంతమహిషేణాంభోహారిణం చ్ఛచికీర్షసి॥ 14

ఐరావతముయొక్క దంతములచే తాటంకమును చేయించుట ను (చెవులభూషణములు) (వలె) గరుడునిఱెక్కలచే శిరోభూషణమును చేయించుటను (వలె) యమవాహనమైన మహిషముచే నీరుమోయిం చుటను (వలె) (నాతో వాదమును) గోరుచున్నావు.

త్వయాదుర్వచనైరద్యటుర్వానాః పరికోపితః।
కాళికాదంష్ట్రయాకంఠమారిపనేతుమి హేష్యతే॥ 15
సుఖసుప్తస్త్వయాసింహః పాదాఘాతేనబోధితః॥
యదహంవాదవచ నాటోపేనపరికోపితః॥ 16

దుర్వాక్యములచే దుర్వాసుఁడు కోపింపబడినరీతి, కాళికా దంతముచే దురదనుబోఁగొట్టుకొనఁగోఁబడురీతి, సుఖముగా నిద్రించిన సింహము పాదములచేఁ దన్నఁబడి మేల్కొల్పఁబడినరీతి నీవాగ్వాదాటోపముచే నేనుకోపింపఁజేయబడినాడను.

లక్షణే మమదక్షత్వం సాహిత్యే సంహతామతి।
తర్కేకర్కశ వాదిత్వం క్వశాస్త్రే నాస్తిమేశ్రమం॥ 17

నాకులక్షణమున పాండిత్యముగలదు. నాబుద్ధిసాహిత్యమునఁ గూర్పఁబడినది. తర్కమున కఠినముగా వాదించుటయును గలదు. ఏశాస్త్రమున నాకుఁ బరిశ్రమలేదు.?

ఇత్థం సువ్యథకైర్వాక్యై రస్యదర్వార్థముద్ధరేత్।
అర్థంచశమయేద్వాదీ యుక్తియుక్తైర్వచోశ్రమై॥ 18

ఇట్లు మనోవ్యాకులకరములగు వాక్యములచేఁ యొక్క సగముదర్పమును హరింపవలెను. మిగిలినసగముయుక్తియుక్తములగు వాక్యములచే హరింపవలయును.

ఇదికథాఖ్య తృతీయస్తబకమున

నాలవదియగు వాదితర్జన

కుసుమము.

కథాస్తబకము సంపూర్ణం.

## అర్థస్తబకము. 4

### 1. అర్థోత్పాదము.

---

శ్లో॥ అర్థోత్పాదో-ఽద్భుతం-చిత్రం సా.దృశ్యం రూపకాదికమ్।
సమస్యాపూరణోపాయ స్సమస్యాచయధాకృమమ్॥ 1

అర్థమనుపేరుగుల వాల్గవగుచ్ఛమున అర్థోత్పాదము- అద్భుతము చిత్రము సాదృశ్యము రూపకాదికము సమస్యాపూరణోపాయము సమస్య అనెడి యేడుకుసుమములు వరుసగా గలవు.

శ్లో॥ మృణ్మయ కార్పాసమయ ద్రుమసంభవ ధాతుచర్మదృషదాం
చ వాచ్యా క్లేశసహాత్వా ద్భద్రస్థానాదిసంప్రాప్తిః॥ 2

అర్థోత్పాదనమనగా నొకవస్తువును వర్ణించునపుడు దానియం దనేకభావవిశేషములఁ గల్పించుట. అట్టిభావకల్పనమునకు లోకమునందలి సామాన్యమయిన కృత్రిమవస్తుప్రపంచమును,మృణ్మయము, కార్పాసమయము, దారుమయము, లోహమయము, చర్మమయము శిలామయమునవెడి యారుభాగములుగా విభజించి యందలి యొక్కొక్కభాగమున జేరిన ప్రతివస్తువు నీదిగువవివరింపఁబడినరీతిని ముందు మిక్కిలి కష్టములననుభవించుటవల నున్నతస్థానమును బొందినదానిగా వర్ణింపవలయును.

—: మృణ్మయవస్తువున కల్పింపతగిన భావములు. :—

యత్కుద్దాలఘాత పాదప్రహార కరపీడన బంధన చక్రభ్రమణభేద పాషాణ పిండికా కాష్ఠహస్తఘాత రవితాప శోషవహ్నిప్రవేశ కిరఃప్రహా రాదిభి రనేకక్లేశా ననుభూయ లోకోపయోగాయ భవతి. తేన సుకృతేన మృణ్మయవస్తునోభవ్యస్థానగామిత్వాదిక మిత్యారోప్యం॥

అవతారిక:—ఇపుడు మృణ్మయవస్తువునం దారోపణీయము లగు భావములు జెప్పఁబడుచున్నవి. యదితి మృద్వికారమగువస్తువు గుద్దలిచేఁ బెల్లగించుట, కాలితోఁ ద్రొక్కుట, చేతులతో మర్దించుట, ముద్దగాఁ జేయుట, సారెపైఁ దిరుగుట, సూత్రముచేఁ గోయుట, రాతి గుండుమోపి హస్తాకారముగల కట్టెతోఁ గొట్టుట, ఎండలో నెండుట, అగ్నియందుఁ బ్రవేశించుటఁ (పరీక్షార్థము) శిరమునమెట్టుట, మొదలగు ననేకకష్టముల ననుభవించి యెందువలన లోకోపయోగకరముగా కగుచున్నదో; అట్టిసుకృతముచే మంగళస్థానమును బొందెననివర్ణింప వలెను. మంగళస్థానమనగా ఘటములు స్త్రీ "లకుచములకు సామ్య మగుట" ఇత్యాదులని తెలియవలయును.

— కార్పాసమయవస్తువునకల్పింపతగినభావములు —

యత్పూర్వం శీతవాతాది కర్మకర నఖచ్ఛేద విక్రయాపవర కాంతరక్షేప పాలారోహణాంతస్సారాకర్షణ పింజనఘాతవిదారణ యన్త్రారోహణ తర్కుభ్రమ్యాకర్షణ తంతువాయకరాకర్షణ కాష్ఠ ప్రహార విపణవిక్రయాది కష్టమనుభూయ తూలః వస్త్రాదిరూపేణ దేవతాదిపరిధాన లోకశీతాతపత్రాణాది పరోపకారాయ భవతి తైస్సుకృతైః కార్పాసమయస్తనోభవ్యస్థానప్రాప్తిః సంభావ్యం। కార్పాసమయవస్తువునఁ జెప్పదగినభావముని నుదహరించుచున్నాడు. చలి, గాలి (యెండ) వీనివలనకష్టమనుభవించుట పనివాండ్రు గోళ్లతోఁ ద్రుంచుట అమ్మలు, కొట్టులోఁ బెట్టుట, తూచుట, అంతస్సారముతీయుట, (గింజదీయుట అనిభావము) ఏకుట, యంత్రములపైనుంచుట, రాట్నపుకదురునఁ బెట్టిలాగుట, సాలివాండ్రు హస్తములతో లాగుట, కర్రతోఁ గొట్టుట, బజారులలో నమ్ముట మొదలగుకష్టముల ననుభవించి యెందువలన వస్త్రాదిరూపముచేఁ దూది దేవాద్యర్చనముల నుపచార మగుట, జనులను శీతవాతాదులనుండి రక్షించుట, పరులదహన్యముల

గప్పివుచ్చుట మొదలగు పరోపకారముల కొరకగుచున్నదో ఆసుకృ
తముచే కార్పాసమయవస్తువున కున్నతస్థానప్రాప్తి గల్పింపవలెను.

—: దారుమయవస్తువున కల్పింపతగినభావములు :—

యత్పూర్వం రవితాపశీతవాతాదికష్ట మనుభూయాయాచిత
వ్రతాదిభి స్తపశ్చ తప్త్వా మూలత్వక్పత్రపుష్పఫలఛాయాదిభిః
సూర్యాతపతప్తానాం రోగార్తానాం భోగార్థినాం మంగళార్థినాం
మర్త్యానాం భృంగాణాం పక్షిణాం చతుష్పదా ముపకారాయభవతి
తైస్సుకృతైర్దారుమయవస్తున శ్శుభస్థానాదిప్రాప్తి॥ 5

ధారుమయవస్తువునజెప్పఁదగినభావములఁ జెప్పుచున్నాడు.

ఎండ, చలి, గాలి మొదలగు కష్టములననుభవించి, అయాచిత
ముగ వ్రతాదులచేఁ దపముసేసి, మొదలు, పట్ట, ఆకు, పువ్వు, ఫల
ము, నీడమొదలగువాటి నిచ్చుటచేనెండచేఁ దపింపఁజేయబడిన వార
లును, రోగులును, భోగములఁగోరువారును, శుభార్థులును నగుమను
జులు, తుమ్మెదలు, పక్షులు, మృగములు, మొదలగువాని యుప
యోగము కొరకులగుచున్నది గావునఁ దత్పుణ్యసముచే దారుమయవ
స్తువున కున్నత పదప్రాప్తిఁజెప్పవలెను-

ధాతుమయవస్తువున కల్పింపతగిన భావములు

యత్పూర్వం వహ్నిప్రవేశ సందశగ్రహణ యంత్రాంతరాక
ర్షణ తాడనఛేదన టంకికాఘాతాది కష్ట మనుభూయ కాంతాభూష
ణతయా లోకాప్యాయకభోజనోదకాద్యాధారతయా దేవదేవ్యాది
యంత్రాధారతయా చలోపకారాయ భవతీతి తైస్సుకృతైర్ధాతుమయ
వస్తునః శ్శుభస్థానాది సంప్రాప్తిః ॥6.

ధామతుయవస్తువునఁ జెప్పదగిన భావములఁ జెప్పుచున్నాడు.

ముందుగా నగ్నియందుబ్రవేశించుట, కారుతో బట్టుట, కమ్మ
చ్చునదీయుట, సమ్మెటలతోఁ గొట్టుట, ముక్కలుముక్కలుగాఁ గొట్టు

ట, సుత్తెతో సాగించుట, మొదలగుకష్టముల ననుభవించి స్త్రీల కలంకారముగుటచేతను, జనులందృష్టిఁ బొందించు భోజనపానీయములకు బాత్రములగుట చేతను, దేవీయంత్రాదిలేఖనమున కాధారమగుట చేతను, లోకోపకారముకొఱ కెందువలననగుచున్నదో తత్పుణ్యముచే లోహమయ వస్తువునకు భవ్యస్థానప్రాప్తి యూహింపవలయును.

—. చర్మమయవస్తువునఁ గల్పింపతగిన భావములు .—

యత్పూర్వం కర్తరికర ఛేదన తాడన క్షేపణ విక్రియణ, చర్మకార పాదఘాతన రంపి కాచ్ఛేదన సూచికావేధనాది కష్టమనుభూయ పాదత్రాణతయా బ్రాహ్మణాద్యుపయోగి కరపత్రికతయా పుస్తకాద్యావరణతయా చ పరోపకారాయ భవతి తైస్సుకృతైశ్చర్మమయవస్తునశ్శుభస్థానప్రాప్తిస్సంభావ్యం॥ 7

చర్మమయవస్తువునఁ జెప్పఁదగినభావములఁ జెప్పుచున్నాఁడు.

పూర్వము చిన్నకత్తితోఁ గోయుట, ఉప్పుచల్లుట, విక్రయించుట, మాదిగవాఁడు కాలితోఁ ద్రొక్కుట, చిన్నరంపముతోఁ గోయుట, సూదితోఁ బొడుచుట, మొదలగుకష్టముల ననుభవించి, చెప్పులగుటచేతను బ్రాహ్మణులకుపయోగించు కరపత్రికలగుటచేతను, పుస్తకాదులకావరణపత్రమగుటచేతను బరోపకారముకొఱ కెందువలననగుచున్నదో ఆపుణ్యముచేఁ జర్మమయవస్తువునకు శుభస్థానప్రాప్తి యూహింపవలయును.

—: శిలామయవస్తువునఁ గల్పింపతగినభావములు .—

యత్పూర్వం టంకవిదారణ ఘనప్రహారాది కష్ట మనుభూయ దేవతాదిమూర్తిహేతుతయా పరోపకారాయ భవతి తైస్సుకృతైః పాషాణమయవస్తునః శుభస్థానప్రాప్తిస్సంభావనీయమ్॥ 8

పూర్వము కాసెయులితోఁ భేదించుట, లోహముద్గరములతో గొట్టుట మొదలగు కష్టములననుభవించి శివకేశవాదిమూర్తులకుఁ

గారణమగుటచేఁ బరోపకారముకొఱకగుచునన్నది గావునఁ దత్పు ణ్యముచే భాషాణమయవస్తువునకు శుభస్థానప్రాప్తియూహించునది.

శ్లో॥ లజ్జా కోపో యశో నాశో రోషాశ్రిం దాస్యకృష్ణతాః।
రాగః పాండురతా శస్త్రీ విష ఝంప తపో జపాః॥9
రాజా ప్రసాద హంస్సైక్య దండభక్తి నిషేవణమ్।
దుఃఖస్నేహాభిచా రేర్ష్యా సహనోద్రివికారయః॥ 10
వర్ణ్యేన విజిత స్త్యైతే పరాభవసముద్భవాః।
భావా వాచ్యాయథౌచిత్యం సర్వేలజ్జాదయో యథా॥ 11

సిగ్గు, కోపము, అపకీర్తి, మరణము, రోషము, ఏడ్పుట, మోమునల్లగుట, అనురాగము, తెల్లబారుట, శస్త్రాదులఁదాల్పుట, విషముఁదినుట, జలాదులలోనుఱుకుట, వ్రతములాచరించుట, తపముసేయుట, రాజానుగ్రహము లేకుండుట, సన్యాసుల సాంగత్యముఁజేయుట, సన్న్యసించుట, భక్తి, దాస్యముచేయుట. దుఃఖించుట, స్నేహము చేయుట, ఘాతుకకృత్యములు, పగఁగొనుట, ఓరిమి, ఉన్మత్తత్వము మొదలగు నవమానసంభవములగు నీభావములుప్రకృతమగునుపమేయముచే జయింపఁబడినట్టి యుపమానవస్తువునకు యథోచితముఁగానారోపింపవలయును. ఎట్లనఁగా

గద్య— 1 ముఖేనజితంచ కమలం లజ్జయేవవనంగతమ్।
2 కోపతప్త ఇవ క్షుద్రశత్రుశ్శమంథేజే।
3 మూర్తమి వాయశో భృంగావలిం ధత్తే।
4 నాశార్థ మివ జలదుర్గే నిపపాత,
5 రోషాదివారుణతాంధత్తే,
6 భ్రమరారవవ్యాజే నాక్రందతి వలక్ష్యతే।
7 షట్పదవ్యాజేన శ్యామముఖతాంధత్తే।
8 తన్నేత్ర సంభావితం కోకనదమనురక్తత్వంధత్తే,

9 నేత్రజితం పుండరీకం చిన్తయేవ పాండురతాంధత్తే,
10 భృంగశ్రేణి మిషాదురసి శస్త్రంక్షిపతి,
11 భృంగమిషాద్విషం భక్షతి
12 జలాంతః పతనందధౌ।
13 జలేఆకంఠమగ్నంతపస్తనుతే ॥.

అర్థ— పూర్వోక్తములగు లజ్జాదిభావములెల్లను వరుసగా ముఖోపమానమగు పద్మమునుపయోగించి చూపుచున్నాఁడు.— వీనియందు ముఖమునకును కమలమును సామ్యముద్దేశింపబడుచున్నది.

1 ముఖముచే నోడింపఁబడినపద్మము సిగ్గుచేతంబోలె వనము (జలము) నకునేగెను.
2 కోపముచేఁ దపింపచేయఁబడిన యల్పశత్రునివలె శాంతిం బొందెను.
3 ఆకృతిందాల్చినయపకీర్తినివలెభృంగశ్రేణినిదాల్చుచున్నది
4 చచ్చుటకువలె నగాధజలమునఁబడెను.
5 రోషముచేతనువలె నెఱ్ఱబాఱెను.
6 తుమ్మెదల రొదలనెడి మిషంబున నేడ్చునదివలెనున్నది.
7 తుమ్మెదల వ్యాజముచే నల్లనిముఖము గలుగుటం దాల్చుచున్నది.
8 దానినేత్రములచే గౌరవింపఁబడిన రక్తోత్పలములఁ గూర్చి యనురాగముం దాల్చెను.
9 నేత్రములచే నోడింపఁబడిన తెల్లతామరపూవు విచారమునఁ బోలె వెల్లనాయెను.
10 భృంగపంక్తిమిషంబున నురమున ఖడ్గమును దించుకొనెను.
11 భృంగములనెడి కపటముచే విషమును మ్రింగెను.
12 నీటిమధ్యమున మునిఁగెను.

13 కుత్తుక బంటి నీటియందుఁ దపముఁ జేయుచున్నది.

---

14 పరాగపాండురామళిమలాం రుద్రాక్షమాలా మివ దధ
త్తదా స్వేష్టమంత్రం జపతి।
15 రాజప్రసాదరాహిత్యేన బహుకంటకతాం ధత్తే.
16 హంసై స్సహ సంగతిం కురుతే।
17 అరుణదళచ్ఛలేన కాషాయం వాసో బిభ్ర దవలంబితైక
దండ మాస్తే.
18 పల్వలగత మత్స్యకూర్మవరాహాదీన్ భజతే।
19 శంభో రంభోమూర్తే స్సేవాం కరోతి,
20 దుఃఖా దివ మకరందాశ్రూణి ముంచతి,
21 తన్మిత్రేందు కాంతిహారిణి సూర్యే స్నిహ్యతి।
22 జలమధ్యే చాభిచార మంత్రాక్షరా ణీవ భృంగా న్ధత్తే,
23 తన్మిత్రే చంద్రమ సీర్ష్యాం వహతి.
24 భ్రమరపద ప్రహారాణి సహతే.
25 త్రాసా దివోద్గ్రీవికయా భృంగనేత్రై ర్ణేక్షతే।
26 భయా దివ వీచిక్షోభా త్కంపతే।

---

14 విభూతిచేఁ దెల్లనగు రుద్రాక్షమాలికను వలెఁ బుప్పొడి
చేఁ బాండువర్ణముగల తుమ్మెదలను దాల్చి తనయిష్టమం
త్రమును జపించుచుండెను.

15 రాజానుగ్రహము (చంద్రప్రసాదము) లేమిచేఁ బలువురకు
శత్రువగుటను, (ముండ్లుగలుగుటను) ధరించెను.

16 సన్న్యాసుల (అంచల) సాంగత్యమును జేయుచుండెను.

17 ఎఱ్ఱని తేకులనెడి మిషంబుచేఁ గాషాయవస్త్రమును ధరించి
యొక్క దండమును దాల్చియుండెను.

18 జలాశయములయందుఁ గల మత్స్యకూర్మవరాహాదులఁ (భగవదవతారముల) గొలచుచుండెను.

19 శివసంబంధమైన జలస్వరూపమగు మూర్తియొక్క సేవఁ జేయుచున్నది.

20 దుఃఖముచేతంబోలె మకరందబిందువు లనెడి కన్నీళ్లను విడచుచున్నది.

21 ఆముఖమునకు మిత్రమగు చంద్రునికాంతిని హరించు సూర్యునియందు స్నేహమును బొందుచున్నది.

22 జలమధ్యమున హింసార్థక్రియలయందలి మంత్రోచ్చారములవలెఁ దుమ్మెదలఁ దాల్చుచున్నది.

23 ఆముఖమునకు మిత్రమగు చంద్రునియందసహనముఁ జూపుచున్నది.

24 తుమ్మెదల కాలితన్నులను సహించుచున్నది.

25 భయమునవలె నర్తిత్రి తుమ్మెదలనెడి నేత్రములచేఁ జూచుచున్నది.

26 భయముచేతం బోలెఁ దరంగచలనముచే వణఁకుచున్నది.

27 హృద్వర్తి స్వపరాభ వామర్షానల ధూమలేఖా మి వా ళిమలాం బిభర్తి।

28 యోద్ధుకామ మివ కోశసహస్రం పత్రాణి చ ధత్తే.

27 హృదయమునందలి తన పరాభవముచేఁ బుట్టిన క్రోధాగ్నియొక్క ధూమమువలెభ్రమరపంక్తిం దాల్చుచున్నది.

28 యుద్ధముచేయఁ గోరినదివలె ననేక కోశపములను (మొగ్గలను) ఆయుధములను (ఆకులను) ధరించుచున్నది.

అవ—పూర్వోక్తరీతినే ముఖమునకుఁ జంద్రునకును సామ్య ముద్దేశించి వర్ణించుచున్నాఁడు.

1 ముఖజిత శ్చన్ద్రో లాఞ్ఛనచ్ఛలేన పరాభవాకీర్తిం ధత్తే
ఉదరన్యస్తశస్త్ర ఇవ లక్ష్యతే।

2 మహేశ్వరజటాటవీం ప్రవిశ్య కృశో గఙ్గాతటే తపస్యతి,
విష్ణుపదం యాచతే, తన్మిత్రం పద్మం ద్వేష్టి, అస్తాద్రి
శిఖరమారుహ్య సముద్రే ఝంపం కరోతి,

3 దివా న ప్రకటో భవతి, రాత్రౌ మిత్ర మనుప్రవిశతి।
† కపోలచ్ఛలేన తదనుసరణం కురుతే। విదేశంభజతే।
ఉదరతాడనా దివ క్షామోదరతాం బిభర్తి। పాండురః
క్షీయతే।

4 పీయూషబిందువ్యాజేన అశ్రూణి ముఞ్చతి. అస్తాచలే సా
నుచరో విలీయతే। చరణనఖవ్యాజేన శరణం వ్రజతి।

అవ—పూర్వోక్తములగు లజ్జాదిభావములు యథోచితముగా చం
ద్రునియందు సైత మారోపింపఁ బడుచున్నది.

1 ముఖముచే నోడింపఁబడిన చంద్రుఁడు లాంఛనమనెడిమిష
చేఁ బరాభవము వలని యపకీర్తిని ధరించెను. ఉదయ
మునఁ గీలించిన యాయుధముగలవానివలెఁ జూడఁబడు
చున్నాఁడు.

2 శివునిజటలనెడి యరణ్యముం జేరి కృశించి గంగాతీరమునఁ
దపము సేయుచుండెను, విష్ణునిపాదమును (ఆకాశమును)
గోరుచుండెను. ముఖమునకు మిత్రమగు పద్మమును ద్వే
షించుచున్నాఁడు. అస్తాద్రి శిఖరమున నెక్కి సముద్ర
మున నుఱుకుచున్నాఁడు.

3 పగటియందుఁ దాగుచున్నాఁడు. రాత్రి స్నేహితుని (సూ

---

† "కపోల ప్రతిబింబచ్ఛలేన తదను ప్రవేశంకురుతే" అని
పాఠాంతరము,

ర్యని) అనుసరించి జేరుచున్నాఁడు. గండపశ్రేణిమిషమునఁ దన్ముఖము నాశ్రయించుచున్నాఁడు. దేశాంతరమును బొందుచున్నాఁడు. ఉదరమునఁ గొట్టుకొనుటవలనం బోలె శూన్యమయిన యుదరము (మధ్యభాగము) గల్గుటం దాల్చుచున్నాఁడు. పాండిం చిత్యయించుచున్నాఁడు.

4 అమృతబిందు మిషంబునఁ గన్నీళ్లను విడచుచున్నాఁడు. అస్త్రాద్రియందు సపరివారముగా నశించుచున్నాఁడు. కాలిగోళ్లనెడి మిషంబున శరణుఁ జొచ్చుచున్నాఁడు. (ఇట్లనే యితరములయిన యుపమానములయందును యథోచితముగా నూహించునది.)

ఇది "అర్థా" ఖ్యచతుర్థస్తబకమున
"సర్థోత్పాదన"మను మొదటి
కు సు మ ము.

అర్థస్తబకము. 4
2. అద్భుతము.

—:లక్షణము:—

యత్రలింగవిభక్తీనాం సతిభేదే మహత్యపి।
దృశ్యతే శబ్దసాదృశ్యం తదద్భుత మితీర్యతే॥ 1

అవతారిక :— ఇపుడు "అద్భుత" మనెడి కుసుమమును బ్రారంభించుచు ముందుగాఁ దల్లక్షణమును జెప్పుచున్నాఁడు.

టీక- లింగవిభక్తీనామ్- లింగ=స్త్రీపుంనపుంసకములకును, విభక్తీనామ్=సుప్తిఙ్ విభక్తులకును, మహతి=అధికమైన, భేదే=వ్యత్యాసము, సత్యపి=ఉన్నను, యత్ర=ఏపద్యమున, శబ్దసాదృశ్యం=శబ్దమాత్రసామ్యము, దృశ్యతే=చూడఁబడుచున్నదో, తత్=అది, అద్భుతమితి=అద్భుతమని, ఈర్యతే=చెప్పఁబడుచున్నది. అనగా విభిన్నలింగ

విభక్త్యత్వముగల పదములచే నాకారసామ్యముగఁ బద్యములు రచించుట యద్భుతమని భావము.

లక్షణము.

ణినంతై స్త్రీకృతై శ్శబ్దై ర్జాసీక్లీబస్త్రియోః క్రమాత్।
తైరేవ రేఫపృష్ఠస్థై స్త్రీకర్మబహుతా భవేత్॥ 2

టీ॥ స్త్రీకృతైః=స్త్రీలింగరూపముగాఁ జేయఁబడినట్టియు, ణినంతైః=ణిన్ప్రత్యయాంతములైనవియు (నగు) శబ్దైః=శబ్దములచేత, క్లీబస్త్రియోః=నపుంసకలింగస్త్రీలింగములయందు, క్రమాత్=వరుసగా జాసీ=ప్రథమాద్వివచనైకవచనములు (అగుచున్నవి) రేఫపృష్ఠస్థైః-రేఫ=రవర్ణముయొక్క, పృష్ఠస్థైః=వెనుకభాగముననున్నట్టి, తైరేవ=ఆణినంతశబ్దములచేతనే. స్త్రీకర్మబహుతా=స్త్రీలింగద్వితీయాబహువచనత్వము, భవేత్=కాఁగలదు. అనగా రాగిన్, భ్రాజిన్, ఇత్యాదులుణిన్ప్రత్యయాంతములు స్త్రీలింగమునందు 'ఈప్' ప్రత్యయాంతములగుటచే 'రాగినీ' 'భ్రాజినీ' ఇత్యాద్యాకృతిగలవియగును. కావుననట్టి శబ్దము నపుంసకమునఁ బ్రథమాద్వివచనమును, స్త్రీలింగమునఁ బ్రథమైకవచనమునునై యేకరూపముననేయుండును ఇవియే 'రవ' 'రాగ' ఇత్యాదిరేఫాదిపదములకుఁ బూర్వముననుండెనేని 'శస్' ప్రత్యయాంత రూపమయిన విసర్జనీయమునకు లోపముగాఁగా స్త్రీలింగద్వితీయాబహువచనరూపమగువిశేషణమయ్యును మొదటిరూపము చెడకనే యుండును. ఇట్టిభేదత్రయముచేఁ నొప్పుశబ్దము లొక్కరూపమునఁ బ్రయోగింపఁబడుటయే యద్భుతమని తెలియవలయును.

ప్రభావరాజినీ రాగోల్లాసప్రధ్వంసినీ రయాత్।
గౌరీశంభోః పదాబ్జే చ కురుతాం సుఖసంపదః 3

అవ—పై లక్షణమునకుదాహరణము నిచ్చుచున్నాఁడు.

టీ. పరిభావరాజినీ=పరిభవముచేఁ (బ్ర)కాశించునది (వి)యు, రాగో...సినీ-రాగోల్లాస=విషయాసక్తిని, పరిధ్వంసినీ=నశింపచేయునది (వి) యు (నగు) గౌరీ=పార్వతియు, శంభోః=శివునియొక్క, పదాబ్జే చ= పాదపద్మములును, రయాత్=శీఘ్రముగా, సుఖసంపదః=సుఖసమృద్ధులను, కురుతాం=చేయుఁగాక, గౌరియు, శివునిపాదములును, పూర్వోక్తవిశేషణవిశిష్టములై సుఖసమృద్ధులను జేయుఁగాక! యని యన్వయాంతరము. ఇందు 'రాగో' 'పరిధ్వంసినీ' శబ్దములు గౌరీవిశేషణమున స్త్రీలింగప్రథమైకవచనములును, పదాబ్జవిశేషణమున నపుంసకప్రథమాద్వివచనములును సుఖసంపద్విశేషణమున స్త్రీలింగద్వితీయాబహువచనములు నగుచున్నవి. ఏకవచనద్వివచనాంతములగు కర్తృవాచకపదములకు 'కురుతాం' అను నొక్క క్రియాపదము ప్రయోగింపఁబడెను.

లక్షణము.

విశేషణపరిక్షిప్తై రగ్న్యంతై రేఫపృష్ఠగైః ।
శబ్దైః పుంసి స్త్రియాం స్యా చ స్త్రీకర్మబహుతా భవేత్ ॥

అవ—ఇపుడు పరికరాంతరమునుఁ జెప్పుచున్నాఁడు.

టీ॥ విశేషణపరిక్షిప్తైః=విశేషణములుగాఁ గూర్పఁబడినవియు, అగ్న్యంతైః=ఇకార ఉకారాంతములైనవియు, రేఫపృష్ఠగైః=రేఫాదిశబ్దములకు వెనుకభాగమును బొందినవియు, (నగు) శబ్దైః=శబ్దములచేత, పుంసి=పుంలింగమునను, స్త్రియాం=స్త్రీలింగమునను (క్రమముగా) స్యా=ప్రథమైకవచన, ప్రథమాద్వివచనములు,(అగుచున్నవి) స్త్రీకర్మబహుతా చ=స్త్రీలింగద్వితీయాబహువచనమును, భవేత్=అగును.

శ్లో॥ భవభేదపటూ రాగధ్వాంతభానుస్థితీ రయాత్ ।

శ్రీమాన్ విశ్వేశ్వరో గంగాకాశ్యౌ చ కురుతాం శ్రియః॥ 5

ఉదాహరణము—

టీ॥ భవభేదపటుః (టూ) (టూః)=సంసారచ్ఛేదనమునకుం జాలినట్టియు, రాగధ్వాంతభానుస్థితిః (తీ) (తీః)=విషయాసక్తి యనెడు చీకటులకు సూర్యుని యునికివంటియునికి గలిగినట్టియు శ్రీమాన్=శోభాన్వితుఁడగు, విశ్వేశ్వరః=విశ్వనాథుఁడును, గంగాకాశ్యౌ=గంగాకాశీపురములును శ్రియః=సంపదలను, కురుతాం=చేయుఁగాక, ఇందుఁబై శబ్దములు రెండును కర్తృవాచకములగు, విశ్వేశ్వర, గంగా, కాశీపదములకు విశేషణములయినపుడు ప్రథమైకవచనద్వివచనములుగాను కర్మవాచకమగు సంపత్పదమునకు విశేషణములైనపుడు స్త్రీలింగ ద్వితీయాబహువచనముగాను బ్రయోగింపఁబడెను. క్రియాపదమువచనద్వయానుకూలము,

స్మేరపుష్కరరోచిష్ణూ రాజన్యకృతశేఖరః।
హరేః ఖడ్గో గణాధీశసూర్యౌ చ కురుతాం శ్రియః॥ 6

ఇంకొక యుదాహరణము—

టీ॥ స్మేరపుష్కరరోచిష్ణుః (ష్ణూ) (ష్ణూః)=వికసించిన పుష్కరముచే బ్రకాశించుచున్న, రాజన్య కృతశేఖరః=రాజశ్రేష్ఠులచే చేయఁబడిన శిరోభూషణమయిన, హరేః=విష్ణునియొక్క, ఖడ్గః=నందకమనుపేరుగలఖడ్గము, గణాధీశసూర్యౌ=విఘ్నేశ్వరుఁడు, సూర్యుఁడును, శ్రియః= సంపదలను, కురుతాం=చేయుగాక. ఇట "స్మేరపుష్కరరోచిష్ణూ" అనెడియొక్క విశేషణమునందే యద్భుతకార్యముగావున పుష్కరశబ్దము ఖడ్గము గణాధీశుడు సూర్యుడు సంపద వీని యందువరుసగా నాయుధధార, తుండాగ్రము, ఆకాశము, సమృ

† "కృపాణస్త్వవహస్తాచనదావితను తాం(శ్రియః" అనిపాఠాంతరము.

ద్ధి, అను నర్థములనిచ్చును. "రాజన్య కృతశేఖరః" అనుపదము ఖడ్గ
మునకు మాత్రము విశేషణము.

శ్లో॥ న్యుపసర్గ శబ్ద పృష్ఠగ రాజీ తుల్యై ర్విశేష ణాక్లిప్తైః
అంతే క్రియావిశేషణ సారై రత్యద్భుతం భవతి॥ 7.

టీక॥ విశేషణాక్లిప్తైః=విశేషములుగాఁగూర్పబడిన, న్యుప... తుల్యైః='ని' అనువర్ణముపసర్గగాఁగల, శబ్ద=శబ్దములకు, పృష్ఠగ=పూర్వభాగముల బొందిన. రాజీతుల్యైః=రాజీసదృశ శబ్దములచేతను అంతే= విశేషణాంతమున, క్రియావిశేషణసారైః=క్రియావిశేషణసదృశములచేతను, అత్యద్భుతం=మిక్కిలియద్భుతము, భవతి=అగుచున్నది, న్యుపసర్గములనగా నిహిత, నిమగ్న, నిరుద్ధ, ఇత్యాదులు. (వీని యందుపసర్గము లేకున్న నర్థభేదముగలుగ కుండవలయును) 'రాజీ' తుల్యము అనగా; రాజిః, రాజీ, పాళిః, పాళీ, ధూళి, ధూళీ; ఇత్యాదులు. అర్థభేదము లేక దీర్ఘహ్రస్వాంతరూపములుగలవి. క్రియావిశేషణసారము లనగా నికామం, నియతం, ఇత్యాది న్యుపసర్గములు.

ఛిన్నాఘవల్లీ నిహితాత్మసౌఖ్య రాజీ నిరుద్ధాభిరు
చీ నికామం। హరస్య మూర్తి శ్చరణౌ మహాంసి మా జాతు
గాతాం మమచిత్త వృత్తైః॥ 8.

ఉదాహరణము.

టీక—. ఛిన్నాఘవల్లీ (ని)=ఛేదింపఁబడిన పాపలతగలది (వి) యు, (ని( హితాత్మసౌఖ్యరాజీ (ని)=కూర్పఁబడిన యాత్మసౌఖ్యపరంపరగలది (వి) యు,( ని) కామం=మిక్కిలి, (ని) రుద్ధాభిరుచీ (ని(=నివారింపఁబడిన విషయాసక్తిగలది (వి) యు (నగు) హరస్య=శివునియొక్క, మూర్తిః=ఆకృతియు, చరణౌ=పాదములును, మహాంసి= తేజములును, మమ=నాయొక్క, చిత్తవృత్తేః=మనోవ్యాపారము వలన, జాతు=ఎప్పుడును, మాగాతాం=(వెలుపలకు) చలింపకుండు

గాక. 'ఛిన్నాఘవల్లీ' అనునవి మొదలుగాగల శబ్దముల, మూర్తికి విశేషణము లగునప్పుడు స్త్రీలింగ ప్రథమైక వచనరూపములుగాను, చరణవిశేషణములగు నపుడు పుంలింగ ప్రథమాద్వి వచనరూపములుగాను, మహస్సులకు విశేషణము లయినపుడు నిహిత. నిరుద్ధ, నికామం అనుయుత్తరపదము లంగలి 'ని' అనువర్ణమును జేర్చుకొని నపుంసకప్రథమాబహువచనములుగాను యోచింపవలయును. క్రియాపద మన్నిటికిని సమానము.

అదురితరాజి నిదళితకర్మశ్రేణీ నిరుద్ధరాగభరా।
మూర్తిః క్రమా వచాంసి శివస్య లోకే సుఖం గాతామ్॥9

టీక॥ అదురితరాజి (ని)=పుణ్యసంగములు గలది (వి) యు, (ని) దళితకర్మశ్రేణీ(ని)=ఛేదింపఁబడిన కర్మబంధములు గలది (వి) యు, (నగు) శివస్య=శివునియొక్క, (ని) రుద్ధరాగభరా=నివారింపఁబడిన యనురాగాతిశయముగల, మూర్తిః=ఆకృతియు, క్రమా=పాదములు, వచాంసిచ=వచనములును, లోకే=లోకమున, సుఖం=సుఖమును, గాతాం=చేయుఁగాక, పై రెండువిశేషణములను వెనుకటి పద్యమునందువలె నన్వయింపవలెను.

స్ఫురితసుభాషితపాళీ నిహతప్రత్యూహ సంశయం బ్రాహ్మ్యాః।
మూర్తిః క్రమా మహాంసి ప్రభవత ముదితం వరం దాతుం॥

టీ॥ స్ఫురితసుభాషితరాజీ (ని)=కూర్పఁబడిన శోభనవాక్సరంపరలుగలది (వి) (యగు)బ్రాహ్మ్యాః=సరస్వతియొక్క మూర్తిః=ఆకృతియు, క్రమా=పాదములును, మహాంసి=తేజములును, (ని) హతప్రత్యూహసంశయం=పోఁగొట్టఁబడినవిఘ్నములవలని సందేహముగల వరమ్=శ్రేష్ఠమైన ముదితం=సంతోషమును, దాతుమ్=ఇచ్చుటకు ప్రభవత=సమర్థములగుగాక. పై విశేషణమును వెనుకటివలె నన్వయించుకొనునది.

పరిచురపరిభావనహితా వంచితపరమోదయా విలాసేన।
దాతుం ప్రభవత ముదితంవరమగ్నే రవివిధూవిధిహరీశాః॥11*

ఈపద్యమున అగ్ని, చంద్ర, సూర్య, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరపరములుగా విశేషణముల నన్వయింపవలయును. ఎట్లన.—

టీ॥ పరిచురపరిభ=అధికములయినకాంతులుకలిగినట్టియు, అవనహిత=(వనములకు శత్రుఁడవైనట్టియు) రక్షించుటయందిష్టుఁడవైనట్టియు, అవంచితపరమోదయ=వంచింపఁబడనియధికైశ్వరముగలిగినట్టియు (అగ్నిహోత్రునకు నైశ్వర్యముప్రసిద్ధము) "ధనమిచ్ఛే ద్ధుతాశనాత్" అనుట. అగ్నే =ఓఅగ్నిహోత్రుఁడా! ఆవిలాసేన=సమగ్రవిలాసముచేత, తం=ప్రసిద్ధమయినదియు, ఉదితం=కోరఁబడినదియునగు, వరం=వరమును, దాతుం=ఇచ్చుటకై, ప్రభవ=సమర్థుఁడవగుము. ఇదియగ్నిపరమైనయర్థము.2 పరిచురపరిభా=అధికమయినకాంతులుకలిగినట్టియు, అనహితౌ=మిత్రులైనట్టియు,అంచితపరమోదయే=ఒప్పిదమయినయుదయములుకలిగినట్టియు, రవివిధూ!=ఓసూర్యచంద్రులారా! ఇలాసేన=(ఇ + లాసేన) దయయొక్కలీలలచేత, ఉదితం=కోరఁబడిన, వరం=వరమును;దాతుం=ఇచ్చుటకొరకైఁసమర్థులగుదురుగాక; ఇదిసూర్యచంద్రపరమగునర్థము. 3 పరిచుర...తాః ప్రచుర=ప్రసిద్ధమయిన, పరిభ=కాంతులచేత, అవన=రక్షించుటయందు, హితాః=ఇష్టులైనట్టియు, వంచితపర మోదయాః=తిరస్కరింపఁబడినయుత్పత్తిగలవారును, అగు విధిహరీశాః

* సుప్రభావా నిబద్ధోద్య త్పుణ్యాభావా నియోగతః।
మార్తిః క్రమా మహాంసి శ్రీహారే ర్యుగచతుష్టయే॥
వదనం పాదా వాచ స్తృవశ్శివ సురభీ రణాయ దురితానామ్।
విమలతనూ రసికోఽపి స్మరతి స్మరనాగపంచాస్య॥
అను నధికపాఠములు కన్పట్టుచున్నవి.

ఓబ్రిహ్మవిష్ణుమహేశ్వరులారా! విలాసేన=విలాసముచేత, వరం=శ్రేష్టమయిన ముదితం=ఆనందమును, (ముక్తిని) దాతుం=ఇచ్చుటకు, ప్రిభవత=సమర్ధులగుదురుగాక. ఇదిబ్రిహ్మవిష్ణుమహేశ్వరపరమగు నర్ధము.

ముఖాంభోజం కుచౌ క్రీడాః సుప్రిభావంచిత శ్రియః
రాధాయాః యమునాతీరేవిష్ణో స్సుఖసమృద్ధయే॥ 12

1 చితశ్రియః=వృద్ధినొందింపఁబడినశోభగల, రాధాయాః=రాధయొక్క, సుప్రిభావం=మంచితేజస్సు గలముఖాంభోజం=ముఖపద్మమును, 2అంచితశ్రియః=ఒప్పిదమయిన శోభగల, రాధాయాః=రాధయొక్క, సుప్రిభా=మంచికాంతిగల, కుచౌ=స్తనములును, 3 యమునాతీరే=యమునానదియొడ్డునందలి, వంచితశ్రియః=వంచింపఁబడినలక్ష్మిగల, రాధాయాః=రాధయొక్కయు, విష్ణోః=విష్ణునియొక్కయు; సుప్రిభావాః=మంచిప్రభావముగల,క్రీడాః=ఆటలును, సుఖసమృద్ధయే=సౌఖ్యసంపత్తికొఱకు (నగుగాక.) ఇందువచనత్రయమునఁగల ముఖాంభోజాదికర్తృవాచకములకుఁ గ్రిమముగా, అస్తు, స్తాం, సన్తు అనెడిక్రియాపదము లధ్యాహార్యములు.

హృద్యావలివిలాసేన మధ్యశ్రీ రివ యోషితః
కపోలా వివ నాగస్యశ్రియో గాత్రే భవద్భుజాః॥ 13

టీ॥ యోషితః=స్త్రీయొక్క, వలివిలాసేన=త్రివళులయొక్కశోభచేత హృద్యా=మనోహరమైన, మధ్యశ్రీరివ=నడుముయొక్కశోభవలెను, అలివిలాసేన=తుమ్మెదలయొక్కవిలాసముచేత, హృద్యాః=మనోహరములైన, నాగస్య=ఏనుఁగుయొక్క, కపోలావివ=కపోలములువలె, (బ)వలివిలాసేన="వబయోరభేదః"అనియుండుటచే) బలవంతుఁడైనవానిలోనైనవిలాసముచేత అనగా యుదక్రీడచేత హృద్యాః=మ

నోహారములైన, భవద్భుజాః=నీయొక్క భుజములు శ్రియః=శోభను గా తే=పొందుచున్నవి. (ఇదియొకానొకరాజునుగూర్చి పలికెడుమాట గానన్వయించుకొననది). ఈపద్యమునందేక వచనద్వివచన బహువచ నములందున్న కర్త్రుపదముల కనుగుణముగా విశేషణము లన్వ యించుచున్నవి.

1 వింధ్యశిఖరా ఇవ శోభితా విభాఘేన చంద్రలేఖా.
2 కశ్యపార్కా ఇవ శోభితా వరుణేన ప్రతీచీ।
3 వనప్రదేశా ఇవ శోభితా వేణీవిలాసేన స్త్రీ॥ 14

1 ఇభాఘేన=గజయూధములచేత, శోభితే=ప్రకాశింపఁజేయఁ బడిన, వింధ్యశిఖరావివ=వింధ్యపర్వతశిఖరములవలె, విభా ఘేన=కాంతిసంఘముచేత, చంద్రలేఖా=చంద్రరేఖ, శో భితా=ప్రకాశింపఁ జేయఁబడెను.

2 అరుణేన=అనూరునిచేత, సేవితే=సేవింపఁబడుచున్న, కశ్య పార్కావివ=కశ్యపసూర్యులవలె, వరుణేన=వరుణునిచేత, ప్రతీచీ=పశ్చిమదిక్కు, శోభితా=ప్రకాశింపఁజేయఁబడు చున్నది.

3 వేణీవిలాసేన=లేళ్ళయొక్క విలాసముచేత, శోభితే=ప్రకా శింపఁజేయఁబడిన, వనప్రదేశావివ=అరణ్యప్రదేశములవలె వేణీవిలాసేన=జడయొక్క విలాసముచేత, స్త్రీ=యువతి, శోభితా=ప్రకాశింపఁజేయఁబడుచున్నది.

—లక్షణము.—

వ్యసనాంత సాంత బహువచన తృప్రత్యయాంత లీలాభిః।
ధాతుచతుర్థ్యేకవచ నాగ్రిగతనమతై ర్మహోద్భుతం భవతి॥ 15

అవ—ఇపుడు వేఱొక యద్భుత ప్రకారమును జెప్పుచున్నాఁడు.
వ్యసనా....భిః—వ్యసనాంత=ఉ, ఇ, అస్, అః, ఇవియంతమునఁ

గలిగినట్టియు, సాంతబహువచన=సకారాంతబహువచనయు లైనట్టియు, తృప్రత్యయాంత=‘దాతా’ ‘పితా’ ఇత్యాదితృప్రత్యయాంతములయినట్టియు (శబ్దములయొక్క) లీలాభిః=విలాసములచేతను, ధాతు...వైః=ధాతు, దాతువుయొక్క, చతుర్థి=లజ్ నందలి, ఏకవచన=ఏకవచనమునకు, (ధాతువుయొక్క లజ్ నకు చతుర్థియని కాలాపిక సంకేతము) అగ్రగత=అగ్రమును బొందిన, నమలైః=నకార మకార, లకారాదిశబ్దములచేతను, మహాద్భుతం= మిక్కిలి యద్భుతము, భవతి= అగుచున్నది. ఉకారాంత, ఇకారాంత, సాంత, నాంత శబ్దములు వ్యసనాంతములు. ఇందు ‘పరిభూః’ అనెడి యుకారాంత శబ్దము బహువచనమున ‘పరిభవః’ అనెడి రూపమును దాల్చియు జన్మస్థానమనెడి యర్థాంతరము నిచ్చునపుడు ఏకవచనరూపమునే బొందుచున్నది. ఇట్లనే ఇకారాంత శబ్దములకును యోచింపవలయును. ఇట్లేకవచనద్వివచనముల నర్థవిశేషములచే సమానరూపమును బొందించుటయే యద్భుతయు. ఈలక్షణములకువరుసఁగా నుదాహరణములు చూపఁబడుచున్నవి.—

† 1 శోభితరవో వనప్రదేశా ఇవ గాయనః।

2 తేజోఽనుగతరుచిరవయో వైశ్వానరా ఇవ గాత్రమ్।

3 అనేకపశుచయో నృపా ఇవదేశః।

4 విశదహాయః పాతాలపరిదేశా ఇవ చంద్రః। 16

1 ఉకారాంతమున కుదాహరణము-శోభితరవః=ప్రకాశించుచున్న వృక్షములుగల, వనపరిదేశాఇవ=అరణ్యభూముల వలె, గాయనః=పాటగాఁడు, శోభితరవః=ప్రకాశింపఁజేయఁబడిన గానస్వరముకలవాఁడు.

---

† 1 ఉల్లసితశ్రీకవయోనృపసభా పరిదేశా ఇవవనమ్।

2 “భ్రమదలయః పద్మా ఇవ కామః”—అధికపాఠములు.

2 ఇకారాంతములకు నుదాహరణములు — తేజో...యః= తేజో నుగత= తేజస్సుచే ... బడిన, కాంతి= కాంతిచే, రవయః= సూర్యులైతిరి, నైశ్యాన దివ= అంధకారమువలె, గాత్రి వ్= శరీరము, తేజో... = ...గాత్రముచే ...రింపఁ బడినట్టియు, సుచిర= ... మైనట్టియు= ..., పాత్రయము గలది.

3 అనేక ...యః — అనేక ... కలవారు, ... నృపా ఇవ= రాజులవలె, ... దేశము, అనేక= విస్తారమైన, పశుచయ= పశుసంఘము ...

4 ... = ... వలె; చంద్రః= చంద్రుని ... గుణ ... ములు గలవాఁడు.—

1 నిబిడతమాంగిరయ ఇవ గుహాన్విదేశ।

2 బిలసదానా పన్నగా ఇవ వణిక్।

3 బహుసువ్వర్ణా రాజాన ఇవ కూపః॥ 17

అసంతములకుదాహరణములు.

నిబిడతమాః= మిక్కిలి దట్టమైన, గిరయః= పర్వతములవలె గుహాన్విదేశః= కొండబిలము యొక్క లోపలి భాగము, నిబిడతమాః, గాఢాంధకారము గలది.

2 బిలసదానాః= పుట్టలునివాసముగాగల, పన్నగా ఇవ= సర్పములవలె, వణిక్= వర్తకుఁడు, బిలసత్= ఒప్పుచున్న, అనాః= బండ్లుగలవాఁడు.

3 బహుసువ్వర్ణా= మిక్కిలి ధన ముగల, రాజాన ఇవ= రాజులవలె, కూపః= నూయి బహు= విస్తారమైనట్టియు, సు= యోగ్య

మయినట్టియు, అర్ణాః=జలముగలది, ఏకవచనపక్షమున,
తమాః, అనాః, అర్ణాః। అనుపదత్రియము సనంతములు.

1 అనుల్లంఘితసీమా జలధి రివ సత్పురుషాః॥ 18

ఏషా మగ్రే ఘోష వ దాదయః శబ్దాః ప్రయోజ్యాః।

నాంతముల కుదాహరణము.

అనుల్లంఘితసీమా=అతిక్రమింపఁబడని హద్దుగల, జలధిరివ=సముద్రమువలె, సత్పురుషాః=సజ్జనులు, అనుల్లఘితసీమాః=అతిక్రమింపఁబడని మర్యాదగలవారు. నాంతపదములకుఁ బరముసఘోషవర్ణము లాదియందుఁ గల పదములే ప్రయోగింపఁ బడవలెను.

1 శ్రితసరసః సుకవిప్రబంధ ఇవ గ్రీష్మపథాః। 19

సాంతములకుదాహరణము.

శ్రితసరసః=ఆశ్రయింపఁబడిన రసికులుగల, సుకవిప్రబంధఇవ=సత్కవియొక్క కావ్యమువలె, గ్రీష్మపథాః=గ్రీష్మకాలమార్గములు శ్రితసరసః=ఆశ్రయింపఁబడిన సరోవరములు గలవి

1 సుసంపన్నయోద్ధార సైన్యనివేశా ఇవ దేశాధిపతిః।

2 సర్వదాతారః పృథివీపతయ ఇవ భీరవః

తృప్రత్యయాంతముల కుదాహరణములు.

సుసంపన్నయోద్ధారః=లెస్సగాఁ గూడియున్న యోధులుగల సైన్యనివేశాఇవ=స్కంధావారములవలె, దేశాధిపతిః=రాజు, యోగ్యమయిన, సంపత్=సంపదలయొక్కయు, నయ=నీతియొక్కయు ఉద్ధారః=సర్మాణము గలవాఁడు.

2 సర్వదాతారః=సర్వమును దానముచేయునట్టి, పృథివీపతయఇవ=రాజులవలె, భీరవః=భయోత్పన్నమగుధ్వని, సర్వదా=ఎల్లప్పుడును, తారః=ఉన్నతస్వరముకలది.

† 3 మృగయాతారః=జంతువులను వెంబడించు, వ్యాధాఇవ=వేటగాండ్రవలె, అశ్వాః=గుఱ్ఱము, మృగయా=వేటయందు తారః=ఉన్నతస్వరముగలది.

లక్షణము.

"ధాతోర్వాస్తన్యాబహువచనైక వచనయోస్సామ్యం భవతి నవజాదిశబ్దైః। 21

ధాతోర్వాస్తన్యాః=ధాతువుయొక్క లఙ్‌నకు, నమలాదిశబ్దైః=నమల వర్ణములాదియందుఁగల శబ్దములచే, బహువచనైకవచనయోః=బహువచనైకవచనములకు, సామ్యం= సమానరూపము భవతి=అగుచున్నది ఉదా-అభవన్నితాంతం—ఇందు, అభవత్; అను ధాతువునకు నితాంతం, అనెడి నకారాదిశబ్దసంబంధముచే, 'అభవత్' 'అభవన్' అని వచనద్వయరూపముగా పదచ్ఛేదము. ఇట్లనే 'అస్మరన్మానన'మిత్యాదులూహ్యములు.

ఇది 'అర్థాఖ్యచదుర్థస్తబకమున
'నద్భుతమ'ను రెండవకుసుమము.

శ్రీ. శ్రీ. శ్రీ.

అర్థస్తబకము.

3 చిత్రము.

—అనులోమవిలోమ శబ్దములు—

నయన_నర్తన-కనక- మహిమ-కరంక-కలంక-కాలికా-కారికా_సారసా-మధ్యమ-కరక-నవేన- నవ్యేన-తావతా- తారతా-తామ్యతా-విభవి_కేనకే_కవక- కంచుక- కాముకా- కాశికా-నన్దన-దమ్భద- దరద-

---

* 1 బహుధాతారా పృథివీపతయ ఇవగిరికూటః=అని అధిక పాఠము.

లగుల-యోగ్యయో-కుశశ-హంవవహా-పతదాతప-వరభైరవ-వరకై రవ-వగపౌరష-కల్పక-తసిణీరతి-రసోదర-నద భేదన-దంప తీప డం-ంధునవధ-నల్లన-ం క కాల- వందేదేవం లేఖఖ లే-రవీ వీర-విభుభు వి-వ-ంవన-బరవ.

† ఎత్తిగుల గా పర్యాయ పదములు, కర్త్రకర్మక్రియాది కర్త్తములు అనులోమ విలోమవృత్తములు, మొదలగు శబ్దాలంకారవిశేషములను నిరూపించుట ... ట్టి ... మపయుక్తములగు శబ్దము లనిరూపించుచున్నవి. ... లోమ శబ్దములు గొన్ని పరిద ర్శింపఁబడెను.—

అన్వ్యయవిలోమశబ్దములు

యామహా-నారా-కుఖ-బహ-ద-గాధా-సుత్రా-యా- మాలికా కాలిని-భా మిగిని-సుకా-భాగ్యన-కటుక- దీపనట- వాతాపినా-పి నాకెనా-రారితా-మలు-మారి దేవం-సమ్యా- భోవికర్త్తన—నద్ద నవ—నివానా—వానా—

విషవే —వ వశ్య—వ ... గాయించిరికదుగా జేయఁబడినమె డలనవా ... మునిన్ను. ఇట్లనే బుద్ధికొలఁది యూహించుకొనునది.

ధం ... శ్లో ... ను ... యుగ్మి—యూవిసిమాహనమ్।

... దృవ్యహాలు శ్రుతద్విధ మిదం యథా॥ 3

... ఉపాయేన= ఉపాయములు ..., కి గూగసి మాహనమ్=కిరియూపదముల

---

† " ... నాదాం ... హేతుతా"

"సామాన్య ... ర్యాకానియంతి ... చ్యుతగూఢా దవాచి ... చతుర్విధం॥ ము ... మాత్రి మోర్బిందు వర్ణమో ... నాస్త్ర ... కారకసంబంధపదై ర్గాఢం చతుర్వి ధం" అనికావ్యప్రకాశిక.

మొదలగువానిని మాటుపెట్టుటగలదో, తత్=దానిని, క్రియాగుప్త కాద=క్రియాగుప్తము మొదలగువానినిగా, ఆహు=చెప్పుచున్నారు ఇదమ్=ఈక్రియాదిని గూహానము. చతుర్విధమ్=నాల్గువిధములు. కర్తృ కర్మ—క్రియా—సంబంధ—గుప్తభేదములచే నాల్గువిధములగును.... యథా=ఎట్లన—

క్రియాగుప్తములు.

రాజన్నవఘనశ్యామ నిస్త్రింశాకర్ష దుర్జయ।
ఆకల్పం వసుధా మేతాం విద్విషో౽ద్య రణే బహూన్॥ 4

ఘనశ్యామ=మేఘమువలె నల్లనైనవాఁడా! నిస్త్రింశ...య నిస్త్రింశ=ఖడ్గముయొక్క, ఆకర్ష=గ్రహించుటచేత. దుర్జయ=జయింప శక్యముగానివాఁడా! రాజన్=ఓరాజా! ఆకల్పం=కల్పాంతమువరకును ఏతాం=ఈ, వసుధామ్=భూమిని, అవ=రక్షింపుము. రణే=యుద్ధమున, బహూన్=అనేకులయిన, విద్విషః=శత్రులను, ద్య=ఖండింపుము. ఈపద్యమునందు "నవఘనశ్యామ" "అద్య" అను పదములను శీఘ్రముగా స్ఫురించునటు జేసి 'అవ' 'ద్య' అను క్రియాపదములను మాటుపరచుటచే నిది క్రియాగుప్తమనఁబడును.

ప్రాతః ప్రాత స్సముత్థాయ ద్వౌద్వావృషికుమారకౌ।
నిర్మలాం సరసీం గత్వా పరిక్షాళ్య చ కమండలుమ్॥ 5

ద్వౌద్వౌ=ఇద్దరిద్దరు, ఋషికుమారకౌ= మునికుమారులు ప్రాతః=ప్రభాతసమయమున, సముత్థాయ=లేచి, నిర్మలాం=ప్రసన్నమగు, సరసీం=సరస్సునుగూర్చి, గత్వా=వెళ్ళి, కమండలుం=కమండలువును, పరిక్షాళ్య=కడగి, ప్రాతః=పూరించిరి (గుప్తక్రియ.)

పాండవానాం సభామధ్యే దుర్యోధన ఉపాగతః।
తస్మై గాంచ హిరణ్యం చ వసనాభరణానిచ॥ 6

పాండవానాం=పాండుపుత్రులయొక్క సభామధ్యే=సభామ

ధ్యమున, యః=ఏ, అధనః=నిర్ధనికుఁడు, ఉపాగతః=వచ్చెనో, తస్మై=ఆబీదవానికొఱకు, గాంచ=గోవును, హిరణ్యంచ=బంగారమును, వసనాభరణానిచ=వస్త్రాలంకారములను, అదుః=ఇచ్చిరి. ఇట 'దుర్యోధనః' అనుపదము శీఘ్రముగ స్ఫురింపఁజేసి 'అదుః' అనెడి క్రియాపదముమాటు పరచుటచే నిదియుఁ గ్రియాగుప్తమే.

—కర్తృగుప్తములు.—

హారకేయూరవస్త్రాణి రత్నాని వివిధానిచ।
బ్రాహ్మణేభ్యో నదీతీరే దదాతి వ్రజ సత్వరమ్॥ 7

బ్రాహ్మణ!=ఓబ్రాహ్మణుఁడా! నదీతీరే=ఏటియొడ్డున, ఇభ్యః=ధనికుఁడు, హార. .ణి—హార=ముత్తెపుసరులను కేయూర=బాహాపురులను, వస్త్రాణి=వస్త్రములను, వివిధాని=అనేకవిధములగు, రత్నానిచ=రత్నములనున్నూ, దదాతి=ఇచ్చుచున్నాఁడు, సత్వరం=శీఘ్రముగా. వ్రజ=వెళ్ళుము. ఇందు 'బ్రాహ్మణేభ్యః' అనుచో నర్థాంతరభ్రమకు తావొసఁగి 'ఇభ్యః' అను కర్తృపదమునుమాటు పరచుటచే నిది కర్తృప్తగుము.

గౌరీవదనసంకాశం శ్రద్ధయా శశినం దధౌ।
ఇహైవ గోపితః కర్తా వర్షేణాపి న లభ్యతే॥ 8

గౌరీవదనసంకాశం=గౌరి యొక్కముఖముతో సమానమైన, శశినం=చంద్రుని, ఇహైవ=మన్మథునిఁజంపిన యీశ్వరుఁడే, శ్రద్ధయా=ఆసక్తిచేత, దధౌ=ధరించెను. (ఇహైవ) ఇక్కడనే, కర్తా కర్తృపదము. గోపితః=మాటుపరుపఁబడెను. వర్షేణాపి=ఒక్కసంవత్సరమాలోచించినను, నలభ్యతే= పొందఁబడదు. ఇందు 'ఇహైవ' అను పదమన్వయాంతరముతో సంబంధింపఁజేయుటచే మాటుపరుపఁబడినది కావున నిది కర్తృగుప్తము.

—కర్తృ కర్మగుప్తములు—

మానకోపహతే పుంసి శాశ్వతీం స్థితిం మాశ్రయేత్।
శంఖేభ్యో ప్రాప్నుయాత్కో౽పి దేశః ప్రాప్నోతి కం గణైః॥ 9

టీ॥ కోపహతే=క్రోధమూర్ఛితుఁడగు, పుంసి=పురుషునియందు, మా=లక్ష్మి, శాశ్వతీం=స్థిరమయిన, స్థితిం=ఉనికిని, నాశ్రయేత్=పొందకుండెడిని, ఇందు 'మాన' అనుపదమును స్ఫురింపఁజేసి 'మా' అనెడికర్తృపదము మాటుపఱుపఁబడెను. గనుక నిది కర్తృగుప్తము. కోఽపి=ఎవ్వఁడును, ఖేభ్యః=ఇంద్రియములవలన, శం=సుఖమును, నాప్నుయాత్=పొందకపోయెడిని దేశః=దేశము, గణైః=సంఘములచేత, కం=సుఖమును, ప్రాప్నోతి=పొందుచున్నది. యీరెండువాక్యముల యందును 'శం' 'కం' అనెడికర్మపదములు గుప్తములు.

కర్తృక్రియాగుప్తము.

శ్లో. నాగరంగం ఫలం స్వాదు ఛిత్వా ఛిత్వా వనేవనే।
వీప్సాతః కథితో హ్యర్థః పఠ్యతే న తు బుధ్యతే॥ 10

టీ. వనేవనే=ప్రతివనమునందును, స్వాదు=తియ్యనైన, నాగరంగం=నాగరఁగమనెడి, ఫలం=పండును, ఛిత్వాఛిత్వా=కొరకికొరకి వీ=పక్షులు రెండు, ప్సాతః=భక్షించినవి. (వీప్సాతః) అనేకమారులు, కథితః=చెప్పఁబడిన అర్థః=అర్థము,పఠ్యతే=పఠింపఁబడుచున్నది.నతుబుధ్యతే=తెలిసికొనఁబడుట లేదు. ఇందు 'వీ' యనుకర్తృపదమును 'ప్సాతః' అనుక్రియయు నన్వయాంతరసంబంధముచే మాటుపఱుఁపబడినవి గావున నిది కర్తృక్రియాగుప్తము.

—. సంబంధగుప్తము :—

బాలయా పృథివీపాల వ్యలోకత తయాననమ్।
తదాప్రభృతి తాం నిన్యే స్మరః స్వశరవేధ్యతాం॥ 11

టీ॥ పృథివీపాల=ఓరాజేంద్రా! బాలయా=(అ) తరుణిచేత,

తే=నీయొక్క,ఆననం=ముఖము, (యదా=ఎప్పుడు)వ్యలోకత=చూడబడెనో, తదాప్రభృతి=అది మొదలుకొని, తాః=ఆబాలను, స్మరః=మన్మథుఁడు, స్వ ..ధ్యతాం—స్వ=తనయొక్క, శర=బాణములచే, వేధ్యతాం=కొట్టఁబడుటను, నిన్యే=పొందించెను. ఇందు"తయా" అను పదము 'బాలయా' అనుపదమునకువిశేషణమును స్ఫురణమును కలిగించి (తే) అనెడిసంబంధవాచకమును మాటుపరచెను కనుకనిది సంబంధగుప్తము. వ్యలోకత + తే + ఆననమ్=అనిపదచ్ఛేదము.

ఆధారసంబంధకర్తృగుప్తములు.

శ్లో॥ కావేరీ రమ్యరాజీవ విలసద్గంధబంధునా।
మధుమాససమీరేణ వర్థతే కుత్ర కస్య? కా॥ 12

టీ॥ కావేరీ . నా— కావేరీ=కావేరీనదియందలి, రమ్య=సుందరమయిన, రాజీవ=పద్మములయందు, విలసత్=ప్రకాశించుచున్న, గంధ=పరిమళముతోడ,బంధునా=సహాయమయిన,మధు మాస-మధు=వసంతకాలమందలి, సమీరేణ=మందమారుతముచేత. కుత్ర=ఎక్కడ, కస్య=ఎవనికి, కా=ఏది, వర్ధతే=వృద్ధిబొందుచున్నది. ఇందలి ప్రశ్నములకు త్తరములయినట్టి యాధారసంబంధకర్తృపదములు మాటువెట్టఁబడెను. ఎట్లన? 'కావేరీ' అనుపదమునకు "కౌ + వః + ఈ" అనిపదచ్ఛేదము. అనగా కౌ=భూమియందు (ఆధారము) వః=మన్మథునకు, (సంబంధము)ఈ=శోభ (కర్త) వృద్ధిపొందుచున్నది అనియర్థము.

శ్లో॥ శబ్దానాం సార్థతా యేషామ్ హీనానా మర్ధమాత్రయా।
తై రర్థమాత్రాచ్యుతక మేవ బిందుచ్యుతాదికం॥ 13

అవతారిక—చిత్రమునందనాంతరభేదములగు నర్థమాత్రాదిచ్యుతకములయొక్క లక్షణమును నిరూపించుచున్నాఁడు. అర్థమాత్రయా=వ్యంజన (హల్) వర్ణముతో, హీనానాం=శూన్యములైనట్టి యేషాం=యే, శబ్దానాం=శబ్దములకు సార్థతా= (సార్థక్యము) అర్థ

ముతోఁ గూడియుండుటచే, శబ్దైః=ఆశబ్దములచేత, అర్ధమాత్రాచ్యుతకం
=అర్ధమాత్రాచ్యుతకము భవతి=అగుచున్నది ఏవం=ఈప్రకారము
గా, బింద్వచ్యుతాదికం=బిందుచ్యుత, మాత్రాచ్యుతాదులు (యో
చింపవలెను) అనగా నొకశబ్దమునుండి యొక్క హల్వర్ణము తీ
సివేసినప్పుడును మరలజేర్చినప్పుడును రెండర్థములఁబొందు నాపద
ము రెండర్థములచేతను మిగిలిన పద్యాక్షరములతో నెట్లు సమన్వయిం
చునో యచ్చట నర్ధమాత్రాచ్యుతకము కవివిశ్రుతము, బిందుమా
త్రాదులకు నిట్టికార్యము కలిగనేని బిందుచ్యుతక మాత్రాచ్యుతకము
లగుననియు భావము. వర్ణాదులు లోపించినప్పుడును లోపించనప్పుడును
గూడ పద్యార్థము చెడకుండుటయే యిందలి చిత్రాంశము.

—అర్ధమాత్రాచ్యుతకము—

సత్యశీల దయోపేతో దాతా శుచిరమత్సరః
జిన స్సర్వాత్మనా సేవ్యః పదముచ్చై రభీప్సతా॥ 14

సత్య.... పేతః—సత్య=సత్యముతోడను, శీల=సత్స్వభా
వముతోడను దయా=కరుణతోడను, ఉపేతః=గూడియున్నవాఁడును
దాతా=దానశీలుఁడును. శుచిః=పవిత్రుఁడును,అమత్సరః=పరులశ్రేయ
మునుసహించువాఁడును. (నగు) జినః=విరాగి, సర్వాత్మనా=అన్నివి
ధములచేతను ఉచ్చైః=ఉన్నతమయిన,,పదం=మోక్షమును, (ఐశ్వర్య
మును) అభీప్సతా=కోరుచుండువానిచేత, సేవ్యః=సేవింపఁదగినవాఁడు
ఇందు "జినః" అనుపదమున "హల్" మాత్రమగు "జ్" అనెడి అర్ధ
మాత్రములోపించెనేని "ఇనః" అనెడిపదము సిద్ధమగును. అనగా
ప్రభువనియర్థము. ఈరెండర్థములచేతను బద్యమున్వయించును గనుక
లోపించినపుడర్థమాత్రాచ్యుతకమని చెప్పఁబడును.

మధ్యేనూరిసభంభూరి స్వీకృతా నగసంగమాః
నలభంతే నరాశ్శోభాం భాసీవ రవిభానుషు॥

టీ॥ నగసంగమాః=పర్వతములయొక్క సంబంధముగల (అనగా తపస్సు చేసికొనుటకై పర్వతములనాశ్రయించియుండువారని భావము) నరాః=మనుష్యులు, మధ్యేసూరిసభం=దేవసభయందు, స్వీకృతాః= స్వీకరింపఁబడినవారై, భూరి=అధికమగు, శోభాం=కాంతిని, రవిభానుషు=సూర్యకిరణములయందు, భానీవ=నక్షత్రములవలె, నలభంతే =పొందరు (అభ్యాసయోగులు బ్రహ్మవేత్తలగు దేవతలనడుమనధికముగా ప్రకాశింపరనిభావము "స్వీకృతానగసంగమాః" అనుదాని లో నడుమనున్న "జ్" కారము లోపింపఁగా "స్వీకృతానగసంగమాః" అనియగుచున్నది. అందుచే నిదియర్థమాత్రాచ్యుతకమనం బడుచున్నది. లోపింపనిపక్షమునం దర్థమీక్రిందివిధముగానుండును. స్వీకృతానంగసంగమాః=స్వీకరింపఁబడినమన్మథసంబంధముగల,నరా =మనుజులు, మధ్యేసూరిసభం=పండితులసభలో, భూరి=అధికముగా శోభాం=శోభను, రవిభానుషు=సూర్యకిరణములయందు, భానీవ=నక్షత్రములవలె, నలభంతే=పొందరు.

— బిందుచ్యుతకము —

యథా సత్ప్రసవస్స్నిగ్ధస్సన్మార్గవిహితస్థితిః
తథా సర్వాశ్రయస్సత్యమయ మేవకులద్రుమః॥ 15 *

టీ॥ యథా=ఏప్రకారము, సత్ప్రసవః=మంచిసంతానముకల వాఁడును స్నిగ్ధః=స్నేహముకలవాఁడును, సన్మార్గవిహితస్థితిః=మంచి మార్గమునఁ జేయఁబడినయునికి గలవాఁడును(అగుచున్నాఁడో)తథా=ఆ విధముగానే, సర్వాశ్రయః=సర్వజనాశ్రయుఁడయిన అయం=ఈతఁడు

"సాహసేనాశ్రితాపద్మాలయేన జలదాత్యయే
అర్ణవ స్యాభిసరణే రహోముంచతితవాహినీ॥" * అధికపాఠము.
ఇందు "సాహసేన" అనుచో సా "హంసేన" అనియు "రహః" అనుచోట "రంహః" అనియునగును.

కులద్రుమఏవ=వంశమునకు వృక్షమువంటివాఁడే సత్యం=సందేహము లేదు. "ఆయం మేవకులద్రుమః" అనియుండుటకుబదులుగ నందలి యకారముతరువాతనున్న బిందువులోపించుటచే నిదిబించ్యుతకము రెండవపక్షమునందర్థము అయం=ఈ, మే=నాయొక్క, వకులద్రుమః=పొగడచెట్టు యథా=ఏప్రకారము, సత్ప్రసవః=మంచిపువ్వులచే, స్నిగ్ధః=నట్టమైనట్టియు, సన్మార్గవిహితస్థితిః—సన్మార్గ=నక్షత్రమార్గమున, విహిత=చేయఁబడిన, స్థితిః=ఉనికిగలదియునై నదో తథా=ఆప్రకారముగా, సర్వాశ్రయః=ఎల్లరకుఁ బ్రాపై (ఒప్పుచున్నది)సత్యం=నిశ్చయము.

## మాత్రాచ్యుతకము.

శ్లో॥ దశాంతరస్థితాన్ భావాన్ కలాతీతా నపి స్ఫుటమ్।
కవలజ్ఞానతో యోగీ ప్రత్యక్షా నివ వీక్షతే॥ 16

టీ॥ కలాతీతానపి=శాస్త్రము నతిక్రమించినవి యైనను. దశాంతరస్థితాన్= అవస్థావిశేషమునఁ గలుగునట్టి, భావాన్=భావములను, యోగీ=సన్న్యాసి, కవలజ్ఞానతః=(వబలకిభేదము) ఆత్మసంబంధమగు బలముతోఁగూడియున్న జ్ఞానముచేత, ప్రత్యక్షానివ=ఎదుటనున్నవాని వలె, వీక్షతే=చూచుచున్నాఁడు. ఇందు మొదటిపాదత్రయమునను దేశాంతర, కాలాతీతాన్, కేవలజ్ఞానతః, అనెడి పదములయందలి ఏకారములను ఆకారమును లోపింపచేయుటచే నిదిమాత్రాచ్యుతకము. రెండవపక్షమునసర్థము. కాలాతీతానపి=కాలమునతిక్రమించినవియైనను, దేశాంతరస్థితాన్=ఇతరదేశములయందుగలుగనట్టి, భావాన్=భావములను, యోగీ=యోగాభ్యాసపరుఁడు, కేవలజ్ఞానతః=దివ్యజ్ఞానమువలననే, ప్రత్యక్షానివ=ఎదుటనున్నవానివలె, స్ఫుటమ్=స్ఫుటముగా, వీక్షతే=చూచుచున్నాఁడు.—

## —: అక్షరచ్యుతకము :—

శ్లో॥ నతనాకి మౌళిమణి మండలీవిభా
భర భాసురాంఘ్రి సరసీరుహాసనా।
తవ శర్మణే భవతు భారతీ భృశం
దృఢజాడ్య ఖండన దినేశభాతతిః॥ 17

టీ॥. నతనా—సనా. నత=నమస్కరించుచున్న, నాకి=దేవతలయొక్క, మౌళి=శిరస్సులందలి, మణిమండలీ= రత్నసమూహముయొక్క, విభా=కాంతియొక్క, భర=అతిశయముచేత, భాసుర=ప్రకాశించుచున్న, అంఘ్రిసరసీరుహా=పాదపద్మలయొక్క, ఆసనా=ఉనికి గలదియు, దృఢ—తి= దృఢ=అధికమయిన, జాడ్య=మూఢత్వమును (శీతలత్వమును) ఖండన=భేదించుటయందు, దినేశ=సూర్యుని యొక్కవలె, భాతతిః=కాంతిపుంజముగలదియు(నగు) భారతీ=సరస్వతి, భృశం=మిక్కిలి, తవ=నీయొక్క, శర్మణే=సుఖముకొఱకు! భవతు=అగుగాక, ఇందుఁ బ్రతిపాదములను నాద్యంతములయందలి రెండేసి యక్షరములను దీసివేసినను వేఱొకవృత్తమై సమన్వయించుచున్నది గావున నిదియక్షరచ్యుతకము. ఇదిమంజుభాషిణీవృత్తము. (ఇందుకు "సజసాజగాభవతి మంజుభాషిణీ" అనులక్షణము) ఇందుఁ బ్రతిపాదముయొక్కయు మొదటి రెండేసివర్ణములులోపింపజేయఁగా 'రథోద్ధతా' వృత్తమగును.

శ్లో॥ నాకిమౌళిమణి మండలవిభా
భాసురాంఘ్రి సరసీరుహాసనా।
శర్మణే భవతు భారతీ భృశం
జాడ్య ఖండన దినేశభాతతిః॥ 1

అర్థముస్పష్టము. "రాత్సరైర్నరలగై రథోద్ధతా" అనిలక్షణము.

ఈపద్యమందలి ప్రతిపాదముచివరనున్న రెండేసివర్ణములఁ ద్రోయగా "నందినీ" వృత్తమగును.

శ్లో॥ నతనాకిమౌళిమణి మండలీ
భర భాసురాంఘ్రి సరసీరుహా।
తవ శర్మణే భవతు భారతీ
దృఢ జాడ్య ఖండన దినేశభా॥

అర్థముస్పష్టము "సజసాలగైర్భణితి నందినీ" అనిలక్షణము.
ఇందే మొదటను చివరనుగల రెండేసియక్షరముల నొక్క మారుద్రోసి వేయగా 'భద్రికా' వృత్తమగుచున్నది.

శ్లో॥ నాకిమౌళిమణి మండలీ
భాసురాంఘ్రి సరసీరుహా।
శర్మణే భవతు భారతీ
జాడ్య ఖండనదినేశభా॥

అర్థముస్పష్టము. "భద్రికాతురసరైర్భవేత్" ఇందుబ్రతివృత్తము సర్థసందర్భముచెడకఁ జక్కగానమన్వయించుచున్నది. ఇట్లనే వృత్తాంతరములయందును యోచింపవలెను.

—ప్రహేళిక—

శ్లో॥ ఆద్యంతస్థాయిని నిత్యం కమలా త్వయి వర్ధతామ్।
అమధ్యమం చ సుకృతం లభస్వ వసుధాపతే!॥ 18

టీ॥ ప్రహేళిక యనగా గూఢార్థముగల పద్యము.—
వసుధాపతే!=ఓ భూమీశ్వరుఁడా, నిత్యం=ఎల్లప్పుడును, ఆద్యంతస్థాయినీ=యావజ్జీవమును స్థిరమైనిలుచునదియై, కమలా=లక్ష్మి, త్వయి=నీయందు, వర్ధతాం=వృద్ధిఁ బొందుఁగాక! 2 ఆద్యంతస్థాయినీ=(మధ్యాక్షరశూన్యమై) ఆద్యంతములనున్నట్టి, కమలా=(కలా)=విద్యవృద్ధిఁబొందుగాక, అనియర్థాంతరమునఁ జమత్కారము. అమ

ధ్యమం=శ్రేష్ఠమయిన, సుకృతంచ=పుణ్యమును, లభస్వ=పొందుము
2 అమధ్యమం=మధ్యమవర్ణశూన్యమైన, సుకృతం (సుతం)=పుత్రుని
(పొందుము) అనిచమత్కారము. అర్థాంతరమున 'ఆద్యంతస్థాయినీ'
'అమధ్యమం' అనువిశేషణములు "కమలా" "సుకృతం" అనెడిపదమా
త్రములకేగాని తద్వాచ్యములకుఁ గావని తెలియవలెను.-క్రీడాగోష్ఠీవి
నోదేషు తజ్జ్ఞైరాకీర్ణమంత్రిణే। పరవ్యామోహనేచాపిసో ప్రయోగాః
ప్రహేళికాః॥ అని కావ్యాదర్శమునందు ప్రహేళికోపయోగమును
మఱివానిభేదములును వివరముగా నిరూపింపఁబడినవి.

శ్లో॥ పంకజస్య స్థితో మధ్యే సత్యలోకాంత మాస్థితః।
కల్పానా మాదిభూత శ్చ క ఏష న పితామహః॥ 19

టీ॥ పంకజస్య=పద్మముయొక్క, (పంకజశబ్దముయొక్క) మ
ధ్యే=మధ్యమున, స్థితః=ఉన్నవాఁడును (ఉన్నదియు) సత్యలోకాం
తం=సత్యలోకముయొక్క అగ్రమును, (సత్యలోకఅనుశబ్దముయొక్క
చివఱను) ఆస్థితః=పొందినవాఁడును (పొందినదియు) కల్పానాం=కన్ని
ర్మాణములకు, ('కల్ప' అనుశబ్దమునకు) ఆదిభూతశ్చ=మొట్టమొద
టివాఁడైనవాఁడును (మొదటిదైనదియు) కః=ఎవ్వఁడు? (ఏది?) ఏషః=
ఈతఁడు (ఇది) పితామహః=బ్రహ్మ. న=కాఁడు.(కాదు). అనిప్రశ్న
ము. ఇందుకు 'పంకజ' 'సత్యలోక' 'కల్ప' పదములమధ్యను చివరను
మొదటనున్నది 'క' వర్ణమేగాని బ్రహ్మకాఁడని యుత్తరము. ఇదియు
నొక ప్రహేళికాభేదము

— వ్యత్యస్తాక్షరము —

అహంకార మలంకారం బాలిశాః కలయంతి యే।
హాలవిన్యాసమాత్రేఽపి కౌశలం కలయంతి తే॥ 20

టీ॥ బాలిశాః=మూఢులగు, యే=ఎవ్వరు, అహంకారం=గర్వ
మును, అలంకారం=ఆభరణమునుగా; కలయంతి=ధరించుచున్నారో

తే=వారు, హాలవిన్యాసమాత్రేపి=నాగలి పోవుటమాత్రమునను, కౌశలే=నేర్పును, కలయంతి=పొందుచున్నారు. అనఁగా అహంకార అలంకార శబ్దములనెవ్వరు కూర్చుచుందురో వారు 'హ,' 'ల' వర్ణములను దారుమారుగా నుంచుటయందును నేర్పరులనియర్థాంతరమున భావము హ, ల; వర్ణములఁ దారుమారుచేసినను పద్యమెప్పటియర్థము నిచ్చుటయే విన్యాసకౌశలము.

వక్రోక్తి —

తరణిరి పశ్య సుశ్రోణి నాథ కుత్రాస్తి నౌ రిహ।
సవితారం ప్రియే వచ్మి ప్రియ దూరేఽధునా పితా॥

ఇదియొకానొక నాయకునకును కినుకవహించిన నాయికకును జరిగినసంభాషణాసందర్భము.

సుశ్రోణి=ఓ మంచికటిప్రదేశముకలదానా! తరణిం=సూర్యుని, పశ్య=చూడుము (అని నాయకవాక్యము) నాథ=ఓప్రియుఁడా ఇహ=ఇక్కడ, నౌః=నావ, కుత్ర=ఎక్కడ; అస్తి=కలదు? (తరణిశబ్దమునకు నావయనునర్థముగావున నిక్కడ నావలేదని నాయికయొక్క వక్రోత్తరము) ప్రియే=ఓప్రియురాలా! సవితారం=సూర్యునిగూర్చి వచ్మి=పలుకుచున్నాను. (సూర్యునిజూడుమంటినిగాని నావనుగాదని నాయకుని విమర్శనము) ప్రియ=ఓప్రియుడా! పితా=(నా)తండ్రి; అధునా=ఇప్పుడు దూరే=దూరమునసుండెను. (సవితృశబ్దమునకుఁదండ్రియునర్థము గావున నిట్లునాయికయొక్కవక్రోత్తరము)

ప్రశ్నోత్తరములేక వాక్యమునందిముడుట

'పథికస్య హృతం వస్త్రం మృద్వీకా సరసీ సతీ।
కృశాంకి కాసారవ త్యుర్వీ కామలాన్థ్యకరీ దృశోః॥ 22

=ఱ పథి=మార్గమున; కస్య=ఎవనియొక్క; వస్త్రం=వస్త్రము హృతం=హరింపఁబడినది? యని ప్రశ్న — పథికస్య=మార్గస్థునియొక్క,

వస్త్రం=వస్త్రము, హృతం=హరింపఁబడినది యనిసమాధానము; సర సీసతీ=రసవంతమైనదగుచు; కా=ఏది మృద్వీ=మృదువైనది? అనిప్రశ్న మృద్వీకా=ద్రాక్ష యనిసమాధానము, శాలేః=శాలిధాన్యముపండుట కు; సారవత్యుర్వీ=సారవంతమగుభూమి కా=ఏది? కా సారవత్యుర్వీ= సరస్సుగలప్రదేశముసారవంతమగుభూమియనిసమాధానము. దృశోః= చూపులకు మలాన్ధ్యకరీ=మాలిన్యముచే గ్రుడ్డితనముకలుగఁజేయునది; కా=ఏది? అనిప్రశ్న దృశోః=చూపులకు అన్ధ్యకరీ=గ్రుడ్డితనముకలుగ జేయునది కమలా=కామెల యనురోగవిశేషము అనియుత్తరము. ప్రశ్నయు నాప్రశ్నకుసరియగుసమాధానము నొకేవాక్యమునందిమిడి యుండుట యుందలిచిత్రము.

కాశీతలవాహినీ గంగా కంబలవంతం న బాధతే శీతమ్॥ 23

కా శీతలవాహినీగంగా—శీతలవాహినీ=చల్లనిప్రవాహము గల గంగా=గంగ కా=ఏది? అనిప్రశ్న(ఇటగంగాపదము కేవలజల వాచకముగానెఱుంగునది) కాశీతలవాహినీగంగా=కాశీపట్టణసమీప మునఁబ్రవహించునది (చల్లనిప్రవాహముకలది) యనిసమాధానము. బలవంతం=బలవంతుఁడగు కం=ఎవనిని, శీతం=చలి నబాధతే=బా ధింపదు; అని ప్రశ్న? కంబలవంతం="కంబళి"కప్పుకొనినవానిని(చ లిబాధింపదు) అనిసమాధానము.

కంఠే త్వన్నామరత్నాని హారయామి యదాయదా
హారయామి తదా నేదం జన్మ మన్మథమర్దనమ్॥ 24

ఓ దేవా! యదాయదా=ఎప్పుడెప్పుడు. త్వన్నామరత్నాని= నీపేరులనెడు రత్నములను, కంఠే=కంఠమందు; హారయామి=హారము వలె నాచరించుచున్నానో తదా=అప్పుడు. మన్మథమర్దనమ్=మన్మ థునివల్లనగు బాధగల. ఇదం=ఈ, జన్మ=జన్మను. నహారయామి= స్వీకరింపను. నీనామములను నిరంతరాయముగ నెప్పుడు జపించు

చుందునో యప్పుడే నాకు జన్మరాహిత్యము గలుగుట నిశ్చయ మని భావము.

భవసంభవసంతాపం హర సంహర సంతతమ్।
మమనామ మనా గన్యా నయతో న యతో గతిః 25

హర=పరమేశ్వరా! భవ...పమ్—భవ=సంసారమువల్ల సంభవ=పుట్టెడు; సంతాపం=బాధను. (ఆధిభౌతికాదితాపత్రయమును) సంతతమ్=ఎల్లప్పుడును. సంహర=నాశనముచేయుము, యతః=ఏకారణమువలన. నయతః=న్యాయానుసారముగ. మమనామ=నాకైతే; మనాక్=స్వల్పమయినట్టియు. అన్యా=(నీకంటె) యితరమైన? గతిః=గతి, న= లేదో నాకు నీకంటె వేరు దిక్కుసుమంతయు లేదు గావున నోపరమేశ్వరా!నాయీసాంసారికదుఃఖమును నీవే హరింపవలయునని భావము. ఇందు 'నాయొక్క' యనునర్థమిచ్చు "మమ" యనుపదము పూర్వోత్తర వాక్యార్థములు రెంటితోఁ గూడ సమన్వయించు చున్నది.

—పట్టినబంధము.—

మహేశ మమతారామ మవ మా మమరోత్తమ।
మహత్తమ మహోధామ మతిస్తోమ మనోరమ॥ 26

మహేశ!=ఓపరమేశ్వరా! అమరోత్తమ!=దేవతాశ్రేష్ఠుఁడా! మహత్తమ=ఉత్కృష్టోత్తమా! మహోధామ=తేజస్సులకు స్థానమైనవాఁడా; మతిస్తోమ=సర్వజ్ఞా! మనోరమ=మనోహరుఁడా! మమతారామమ్=అహంకారపరవశుఁడనగు మాం=నన్ను; అవ=రక్షింపుము.

షోడశదళపద్మబంధము.

శ్లో॥ భీమ కామదమ శ్రీమత్సోమ హేమ తమభ్రమ
నమస్తే మహిమస్తోమ ధామసోమ సమగ్రమ॥ 27

భీమ—కామదమ—శ్రీమత్సోమ తోమతమ భ్రమ-నమః-
తే-మహిమస్తోమ- ధామసోమసమగ్రిమ॥

టీక—భీమ=ఓభయంకరుఁడా! కామదమ=మన్మథునిసంహరించినవాఁడా శ్రీ....భ్రమ-శ్రీమత్=శోభించుచున్న సోమ=చంద్రుఁడుగలవాఁడా, తోమతమ=మిక్కిలినశించిన, భ్రమ=అజ్ఞానవికారముకలవాఁడా! మహి....ధామ—మహిమ=ప్రభావములయొక్క; స్తోమ=సమూహములకు, ధామ=స్థానమైనవాఁడా, సోమ....గ్రిమ—సోమ=చంద్రునివలె, సమగ్ర=సంపూర్ణమైన; మ=శోభగలవాఁడా తే=నీకు; నమః=నమస్కారము. ఈబంధముయొక్కయుద్ధారమీతరువాతపుటలోఁ జూచునది.

ఈబంధలక్షణము.—"గోమూత్రికాక్రమేణస్యుర్వర్ణాః సర్వే సమాస్సమాః। మధ్యేమవర్ణవిన్యాసాత్పద్మేయంషోడశచ్ఛదః" అని సరస్వతీకంఠాభరణమునందు.

—: అష్టదళపద్మబంధము .—

న తయా ర్థో గిరా యా న నయారాధ్య జనావన
నవనాయ త వాదీన నదీవారిత యాతన॥ 28

టీ॥ నయారాధ్య=నీతిచేఁగొలువఁదగినవాఁడా! జనావన=భక్తజనులఁబ్రోచువాఁడా! ఆదీన=సృష్ట్యాదినుండియుప్రభువైనవాడా!(లేక అదీన=దీనుఁడుకానివాఁడా! నదీ....తన—నదీ=(శిగస్సునధరింపఁబడిన) గంగానదిచే, వారిత=నివారింపఁజేయఁబడిన; యాతన=(జనుల) నరకబాధలుకలవాఁడా! యా=ఏ (వాక్కు) తవ=నీయొక్క; నవనాయ=స్తుతికొఱకు; న=కాదో; తయా=అట్టి; గిరా=వాక్కుచేత; అర్థః=ప్రయోజనము; న=లేదు. ఈఅష్టదళపద్మబంధముయొక్క యుద్ధారమీతరువాతిపుటలోఁజూచునది.

ఈబంధలక్షణ మీక్రిందివిధముగఁ జెప్పఁబడినది.

ప్రథమాద్యగ్నివర్ణాయే చతుర్థాన్తే విలోమకాః। ప్రథమాన్తే త్రయోవర్ణా ద్వితీయాదావిలోమకాః। ద్వితీయాన్తే తుయేవర్ణాస్తృతీయాదావిలోమకాః। తృతీయాన్తేత్వక్షరాణి చతుర్థ్యాదావిలోమకాః॥ అని మరియొకచోఁగూడ కర్ణికాయాం న్యసేదేకం ద్వేద్వే దిక్షువిదిక్షుచ। ప్రవేశనిర్గమాదిక్షు కుర్యాదష్టగలాంబుజే॥ అనియుఁ జెప్పఁబడియున్నది

వశినః శివ కే లోకే నేశానే కరుణోరుక।

మదనాదమ తిష్ఠంతి నమ్రాన తవ యే వత॥ 29

టీ॥ కరుణోరుక=విస్తారమగుదయగలవాఁడా! మదనాదమ= మన్మథునిదర్పమునణచినవాఁడా! హేశివ=ఓపరమేశ్వరా! నేశానే= అరాజకమగు లోకే=లోకమునందు, వశినః=జితేంద్రియులు (సాధువులనియర్థము) కే=ఎవ్వరు? "అరాజకేజనం దేశే ప్రజాదుష్టాసంశయః" యనుటచే నొక్కరును లేరనిభావము. యే=ఎవ్వరు. తవ=నీకు; నమ్రాః=నమ్రులు (అగుదురో) తే=వారు, వశినః=సాధువులు, నకిం= కారా? సర్వలోకేశుండవగు నిన్నారాధించువారు సాధువులనఁదగి యుందురనిభావము. ఇందుప్రతిపాదమును తలక్రిందుచేసినను ఇదే యర్థమువచ్చును. "వత" యని "వబయోరభేదః" అనున్యాయము పాటింపఁబడినది.

—. గతప్రత్యాగతశ్లోకము .—

నందినందిత తాపక్షిదమో హామరపావన

రక్ష నాథ మతిజ్ఞేయ జ్ఞ విభో వశితాం మమ॥ 30

మమతాం శివ భో విజ్ఞ యజ్ఞేఽతిమథనాక్షర

నవపారమహామోద క్షిప తాత దినం దినమ్॥ 31

అనులోమార్థము—నందినందిత=నందీశ్వరునిచేనంతోషింపఁ జేయఁబడినవాఁడా! తాపక్షిత్=తాపత్రయమునుహరించువాఁడా; అమోహా—మోహరహితుఁడా; అమరపావన=దేవతలనుపవిత్రముచేయు

వాఁడా లేక అమర=అంతములేనివాఁడా: పావన=పవిత్రుఁడా (ఇంకన నేకార్థములుకల్పింపవచ్చును గాని విస్తరభీతినింతతో విరమించితిని) నాథ=ఓజగత్తులకునాథుఁడై నవాఁడా! మఱియజ్ఞేయ=బుద్ధివృత్తి చేఁదెలియఁదగినవాఁడా; విభో!=నిగ్రహానుగ్రహసమర్థుఁడై నవాఁడా! జ్ఞ=సర్వజ్ఞుఁడై నవాఁడా మమ=నాయొక్క;వశితాం=జితేంద్రియత్వమును; రక్ష=రక్షింపుము.

2 ప్రతిలోమపద్యార్థము-విజ్ఞ=ఓనిపుణుఁడా!యజ్ఞే=దక్షయజ్ఞమున; అతిమథన=(శత్రువులను) మిక్కిలిశిక్షించినవాఁడా! అక్షర=నశింపులేనివాఁడా; నవ=నూతనమైన (సంసారమునకు) పార=అంతమయినవాఁడా! మహామోద=అధికానందముగలవాఁడా; మమతాం=అజ్ఞానమును క్షిప=చిమ్మివేయుము.

వందేఽమందదమం దేవం దంభితామమతాభిదం।
సదాభీమ మభీదాస మంగలంబి బిలంగమమ్॥ 32

అమందదమం=అధికమైన (కఠోరమైన)దండనముగలవాఁడును దంభి= . ...దమ్—దంభితా=గర్వమును; మమతా=అహంకారమును; భిదం=భేదించువాఁడును; సదాభీమం=ఎల్లపుడునుభయంకరుఁడును అభీదాసం=భయములేని నాకరులతోఁగూడినవాఁడును. అంగలంబిబిలంగమమ్—అంగ=శిరచరణాదిశరీరావయవములందు లంబి=వ్రేలాడుచున్న, బిలంగమమ్=సర్పములుగలవాఁడును (నగు) దేవం=ఈశ్వరుని వందే=నమస్కరించుచున్నాను. (బిలంగమ్యతఇతిబిలంగమమ్‌సర్పః*)

—గతప్రత్యాగతార్థశ్లోకము—

రక్ష మారపరిత్రాస రసాలంబన మాయ హీ
హీయమానబలంసార సత్రారిపరమాక్షర॥33

మారపరిత్రాస—మార=మన్మథునకు;పరిత్రాస=భయకరుఁడా లేక మారయతీతిమారః=యముఁడు వానికిభయకరుఁడైనవాఁడా

(మృత్యుంజయుఁడనియర్థము) రసాలంబనమాయ—రస=విషయసుఖములకు; ఆలంబన=ఆధారభూతమైన; మాయ=మాయగలవాఁడా "మాయామాలంబ్యవిషయాన్ జీవరూపేణ సేవతే" యనెడివచనప్రమాణమువలన మాయాధారముచే విషయసుఖములననుభవించువాఁడని భావము) హీ=ఆశ్చర్యము; సార=శ్రేష్ఠుడా!; నత్రా......ర—నత్ర=యోగములకు; అరి=శత్రువులయినవారివిషయమై; పరమాక్షర=శ్రేష్ఠవర్ణములగలవాఁడా (అనగా పేరువినినంతనేభయంకరమైనవాఁడా యనియర్థము) హీయమానబలం=కృశించెడుబలముకల (మాం=నన్ను)రక్ష=రక్షింపుము ఇందునగముశ్లోకమర్థసందర్భము చెడకుండ తారుమారగుటయేచిత్రాంశము.

—గోమూత్రికాబంధము—

నానురోయంనవానాగోధరసంస్థోనరాక్షసః
నానుభోయంనవాభోగోధరణిస్థోహిరాజసః॥ 85

ఈశ్లోకము భారవికృతమగు కిరాతార్జునీయమునుండి గోమూత్రికాబంధమునకుదాహరింపఁబడినది. అందుచే టీకవ్రాయఁబడలేదు.

మదనదాహిని పీతవిపద్గణే
పరిమథితాంధక కాలబలే స్థిరమ్।
నగసుతారతి రక్తహృది స్వకమ్।
ననమనో రమయామి సమున్మదమ్॥ 86

మదనదాహిని=మన్మథునిదహింపఁ జేసినట్టియు; పీత...ణే పీత=పోఁగొట్టఁబడిన; విపత్=ఆపదలయొక్క; గణే=సమూహములుగలట్టియు; పరిమథి...లే—పరిమథిత=మిక్కిలి యెక్కువగా మథింపఁబడిన: అంధక=అంధకాసురుని విషయమై; కాల=యమునితో సమానమైన; బలే=బలముగలట్టియు (అంధకాసుర సంహారకుండని యర్థము) నగ....ది—నగసుతా=పార్వతీదేవియొక్క; రతి=రతిక్రీడ

యందు; సక్త=ఆసక్తితోఁ గూడుకొనిన; హృది=హృదయము గలట్టియు; పరమేశ్వరుని విషయమై; స్వకం=నాసంబంధమైన; మనః=మనస్సును; సమున్మదం=సంతోషాతిరేకము కలుగునట్లుగా; నరమయామితిన=రమింపఁజేయువాడను కాకపోలేదు; తప్పకపరమేశ్వరునందే మనస్సును లీనముఁ జేయుచున్నాఁడనని భావము.—

వేదవేదాంత నిర్ణీతరూపం స్తువే
త్వా మపేతాధికం లోకజాలేశ్వరమ్।
యోగచింతామణిసక్తచేష్టితకమ్।
ధ్యానలీనోఽహ మర్ధసితం ముక్తిదమ్॥ 37

ధ్యానలీనః=పరమేశ్వరుని ధ్యానించుటయందు లీనుఁడనైన; అహం=నేను; వేద...పం—వేద=వేదముల యందును వేదాంత=మీమాంసాశాస్త్రములయందును; నిర్ణీత=నిర్ణయింపఁబడిన; రూపం=స్వరూపము గలట్టియు; అపేతాధికం=పోఁగొట్టఁబడిన మనోవ్యథలు గలట్టియు; లోకజాలేశ్వరం=లోకత్రయరక్షకుండైనట్టియు; యోగ=యోగచింతామణియందు; సక్త=కూడియున్న; చేష్టితకమ్=లీలలు గలట్టియు; అర్ధసితం=సగము తెల్లనైనట్టియు; (అర్ధాంగమునాశ్రయించిన పార్వతి నల్లని శరీరముకలదగుటచే నర్ధసితుండనిచెప్ప(బడియె) ముక్తిదం=మోక్షము నిచ్చెడు; త్వామ్=నిన్ను; స్తువే=స్తోత్రముఁ జేయుచున్నాను.—

—యమకము.—

సదా సదానంద వికాసితం సితం
దమోదదామోల్లాసిత మాధవం ధవమ్।
ధరాధరావాస మసంభవం భవమ్।
స్తుమో ఽస్తు మోదాయ వృషాసనస్స నః॥ 38

సదా=ఎల్లప్పుడును; సదా...తం-సత్=నిత్యమయిన; ఆనంద=

పరబ్రహ్మానందముచేత; వికాసితం=ప్రకాశించువాఁడును; దయోద దయోల్లాసితమాధవం—దయోదయ=కరుణావిర్భావముచేత; ఉల్లాసిత=సంతోషపెట్టఁబడిన: మాధవమ్=శ్రీకృష్ణుఁడుగలవాఁడును, ధవం=ప్రభువైనవాఁడును, ధరాదరావాసం=కైలాసపర్వతము నివాసముగాగలవాఁడును, అసంభవం=పుట్టుకలేనివాఁడును (నగు) భవం=పరమేశ్వరుని; స్తుమః=స్తోత్రముచేయుచున్నాము. వృషాసనః= వృషభవాహనుఁడగు;, సః=అతఁడు, నః=మాయొక్క, మోదాయ=సంతోషముకొఱకు; అస్తు=అగుగాక.

—సముద్గకము—

నిర్మాతి పాతి వినిహన్తి చ యః ప్రముక్త-
దోషం స్మరామి త మహో హార మన్త కాంతం।
భోగీన్ద్ర భూషిత జటాశ్రవణాంఘ్రికంఠ।
దోషం స్మరామి త మహోహారమన్తకాంతం॥ 39

యః=ఏపరమేశ్వరుఁడు. నిర్మాతి=(సమస్తచరాచరరూపమగు జగత్తును) సృష్టిచేయుచున్నాఁడో: పాతి=రక్షించుచున్నాఁడో; వినిహన్తి చ=సంహరించుచున్నాఁడో అట్టివాఁడును ప్రముక్తదోషం=దోషవర్జితుఁడునైనట్టియు; (స్మర+అమిత+మహః+హారం) స్మర=మన్మథునియొక్క, అమితమహః=అత్యధికమైన తేజస్సును, హారం=హరించినవాఁడును, అంతకాంతం=ప్రళయాంతమున, మనోహరుఁడై నిలచునట్టియు భోగీన్ద్రభూషిత......షం—భోగీంద్ర భూషిత=సర్పశ్రేష్ఠములచే నలంకరింపఁబడిన,* జాటా=జటలును, శ్రవణ=చెవులును అంఘ్రి=పాదములును, కంఠ=మెడయును, దోషం=బాహువులుగల వాఁడును (అగు) తమ్=అప్రసిద్ధుడైన, అన్తకాంతం=యముని కూడ నంతమొందించువాఁడునగు, హరం=పరమేశ్వరుని, స్మరామి=స్మరించుచున్నాఁడను. "అహో" ఆశ్చర్యార్థకావ్యయము. ఇందు రెం

డవపాదమునఁ గలవర్ణములే నాల్గవపాదమున వచ్చినవి. అందుచే నియ్యదిసముద్గకమనంబడును. "యేవర్ణాఃప్రథమార్ధేస్యుః పరార్ధేపి తుతేయది। తదాసముద్గకోజ్ఞేయః పాదేపూర్వేఽపరేఽపిచ॥ అని కావ్యాదర్శము.—

పుణ్యామృతావదుదరా నఘతోయపాతా
కోటీరగా శయభవా నజ నిర్ధునీతే।
పుణ్యామృ తావదుదరా నఘతో యపాతా।
కోటీ రగాశయ। భవా నజ నిర్ధునీతే॥ 40

అవ—మరియొక సముద్గకశ్లోక ముదాహరింపఁ బడుచున్నది.

పదవిభాగము—పుణ్యామృతా—అవదుదరా—అనఘతోయపాతా—కోటీరగా—ఆశయభవాన్—అజ—నిర్ధునీతే। పుణ్య। అమృత। అవదుదరాన్—అఘతః—అయపాతా—కోటీః—అగాశయ। భవాన్—అజనిః—ధునీతే॥

టీ. పుణ్యామృతా=పవిత్రమైన యుదకములు గలదియు: అవదుదరా=అవత్ (ప్రాణులకు) రక్షకమైన: ఉద=ఉదకమును, రా=ఇచ్చునదియు,అనఘతోయపాతా=పాపములేని నీటియొక్క పడుట కలదియు (బ్రహ్మకమండలువునుండి యనిభావము) కోటీరగా=(నీయొక్క) కిరీటముమీఁదనున్న (గంగానది) శయభవాన్=జీవులయొక్క సంసారములను నిర్ధునీతే=పోగొట్టుచున్నది— హేపుణ్య!=ఓపుణ్యాత్మకా! హేఅమృత!=మృత్యురహితా! అగాశయ=పర్వతనివాసీ! అయపాతా =విధిరక్షకుఁడవగు! అజనిః=పుట్టుకలేని: భవాన్=నీవు అఘతః=పాపమునుండి: కోటీః=కోట్లకొలది: అవదుదరాన్=కుక్షింభరులను: (పాపాత్ములననిభావము) ధునీతే=విడిపించుచున్నావు.

—ఏకాక్షరపాదశ్లోకము—

ససాసిః సాసుసుః సాసో యేయాయేయాయయాయయః।

లతాలీలాంలలో లోలః శశీ శశి శుశీః శశః॥ 41

—ఏకాక్షర శ్లోకము—

ననో ననున్ననున్నోనో నానా నానాననా। నను
నన్నోఽనున్నో ననున్నోనో నానేనా నున్న నున్ననుత్॥42

ఈ రెండు శ్లోకములును భారవికృతమగు "కిరాతార్జునీయ"ము నుండియుదాహరింపఁ బడినవి.—

—: నిరోష్ఠ్య శ్లోకము :—

లీలాకఙ్కాలఖేలా కలిత కలకలః కాలరాత్రికలత్రః
కాలిన్దీకాలకంఠః శిశిర కర కలా కందలీ కాంత కాయః।
కైలాసాక్రీడకేలిః సకలకలయితా నేత్రకీలాకరాళః।
కల్యాణం కాలకాలః సకిలకలయతాన్నిష్కలః కాలకృన్నః॥43

లీలా—కలః-లీలా=విలాసార్థమైన; కంకాళ=అస్థిపంజరముచే తేనగు; ఖేలా=క్రీడయందు; కలిత=చేయఁబడిన; కలకలః=కలకల ధ్వనిఁ గలవాఁడును; కాలరాత్రికలత్రః=కాళికాదేవి భార్యగాఁగల వాఁడును; కాలిం....ఠః-కాలిందీ=యమునానదివలె; కాల=నల్లనైన; కంఠః=కుత్తుకగలవాఁడును; శిశిర—కాయః—శిశిరకర=చంద్రునియొక్క; కందళీ=మొలకలచేత, కాంత=రమ్యమయిన, కాయః=శరీరము గలవాఁడును; కై లా.... కేళిః-కైలాస=వెండికొండయనెడి తేక అందలి ఆక్రీడ=ఉద్యానవనమునందు; కేళిః=క్రీడలుగలవాఁడును; సకల— యితా-సకల=సమస్తకోరికలను; కలయితా=ఇచ్చువాఁడును; నేత్ర... ళః—నేత్ర=ఫాలనేత్రమునందలి కీలా=అగ్నిజ్వాలలచేత; కరాలః=భయంకరుఁడును; కాలకాలః=అంతకునిపాలిటి కంతకుఁడైనవాఁడును; కాలకృత్=కాలమునుకల్పించు వాఁడును; నిష్కలః=పరమాత్మస్వరూపుఁడును (నగు) సః=ఆశివుఁడు; నః=మాకు కల్యాణం=మంగళమును; కలయతాత్=కలుగఁజేయుఁగాత!—

—: గోమూత్రికాబంధము :—

పాతు నాకాపగా మాతా సుతా నివ బుధాతలం।
అతుల్యాకాశగా యాతా హితాయ వసుధాతలమ్॥ 44

అతుల్యా=నిరుపమానమైనట్టియు, ఆకాశగా=ఆకసమునుపొందునట్టియు(అటనుండి)హితాయ=లోకహితార్థమై: వసుధాతలం=భూలోకమునుగూర్చి; యాతా=వెళ్లినట్టియు, నాకాపగా=గంగానది, మాతా=తల్లి, సుతానివ=కుమారులనువలె,బుధాతలం=స్వర్లోకమును పాతు=రక్షించుఁగాక.

—: అసంయుక్త పునరుక్తాక్షరపద్యము :—

అగూఢైనః కుఠారాభ జలే! శేషఫణచ్ఛవే।
బోధౌఘం దేహి ఝటితి పీడ యా థాసుఖం చ మే॥ 45

అగూ...లే-అగూఢ=ప్రసిద్ధములయినట్టి, ఏనః=పాపములకు, కుఠారాభ=గండ్రగొడ్డలివలెనున్న, జలే!=ఉదకములుగలదానా! శేషఫణచ్ఛవే!=ఆదిశేషునియొక్క పడిగెలయొక్క కాంతివంటి (తెల్లని) కాంతిగల ఓగంగా! మే=నాకు బోధౌఘం=జ్ఞానసంఘమును, (లేక జ్ఞానరూపమగు ప్రవాహమును) ఝటితి=శీఘ్రముగా, దేహి=ఇమ్ము అథ=తరువాత, అసుఖంచ=(నాయొక్క) దుఃఖమును, పీడయ=నశింపఁజేయుము.

—గతప్రత్యాగతశ్లోకః.—

భాతి రాగవతీ యామా హరే రీశతరాంజసా।
సాఽజరాంతశరీ రేహ మాయా తీవగరాతిభా॥ 46

ఇహ=ఈలోకమునందు, హరేః=విష్ణుమూర్తియొక్క యా=ఏ: మా=మాయ; (కలదో) సా=ఆమాయ; ఈశతరా=(జీవకోటిని వశపరచుకొనుటయందు) సర్వసమర్థురాలయి, అజరాంతశరీరా=జరామరణములు లేనిశరీరము గలదై (నిత్యయౌవనవతియై యని యర్థ

ము, అతీవగరా=మిక్కిలి విషస్వరూపమయి; అతిభా=జ్ఞానమునతిక్రమించియున్నది, రాగవతీ=మిథ్యాప్రపంచమున, సక్తురాలయి; అంజసా=మిక్కిలిగ, భాతి=ప్రకాశించుచున్నది.—

—గోమూత్రికాబంధము.—

నారాయణ గదాపాణే! పురుషామరనాథ మామ్।
స్మరార్ద్రేణ హృదాక్షీణే కురుష్వ మయి నాక్షమాం॥ 47

గదాపాణే=గదహస్తమునందుగలట్టియు; పురుష!=పురుషశబ్దవాచ్యుఁడైనట్టియు; హేనారాయణ=ఓశ్రీహరీ! ఆర్ద్రేణ=ప్రేమరసముచేఁ దడిసిన; హృదా=మనస్సుతో; మాం=నన్ను. స్మర=జ్ఞప్తికిఁ దెచ్చుకొనుము. క్షీణే=పాపవృత్తులచే కృశించిన, మయి=నాయందు అక్షమాం=విసుగుదలను; నకురుష్వ=చేయకుము.—

—ద్వ్యక్షరశ్లోకము—

పాపాపాంపతి పతతాం పోతః పాతూపతాపతః।
పాతా పితా పూతపత త్పతిపీతతతాతపః॥ 48

పూత.....తపః—పూత=పవిత్రమైన=పతత్పతి=గరుడునిరెక్కః; పీత=పచ్చనైనట్టియు; తత=విస్తరించుచున్నట్టియు; ఆతపః=తేజముగలవాఁడును; పాపాంపతి=పాపములనెడు సముద్రమున; పతతాం=పడిపోయినవారికి; పోతః=ఓడయైనవాఁడును; పాతా=లోకరక్షకుఁడును; పితా=లోకమునకుఁ దండ్రియైనవాఁడును. (నగువిష్ణువు) ఉపతాపతః=క్లేశమువలన; పాతు=(నన్ను) రక్షించుఁగాత!

—సర్వతోభద్రబంధము.—

రసాసార రసా సార సాధితా హి హితాధిసా!
రతాక్షతాతా క్షతార మాహిస్తుతా స్తుతాహిమా॥ 49

పదవిభాగము—రసాసార! రసా—సారసా—అధితా—

అహీహీ తాధి—సా—రతాక్ష తాతా—క్షతారం—ఆహీతా—అస్తు—స్తుతా—హీమా.

టీ. హే రసాసార=ఓ పృథ్వీ శ్రేష్ఠుఁడవగు రామా? అహీహీతాధి- అహిం=శత్రునియందు, హీత=ఉంచఁబడిన, ఆధి=క్లేశముకలుగునట్లు, రతాక్షతాతా—రత=ఆసక్తుఁడగు, అక్ష=అక్షుఁడను రాక్షసునియొక్క; తాతా=తండ్రియగు రావణాసురుఁడు కలిగినటువంటి, సా=ఆ; రసా=భూమి, సారసా=మంచిరసముతో కూడినదై; ఆధితా=చేయఁబడినదై, స్తుతా=వందితయై; హీమా=(శత్రుశూన్యమైనదగుటచే) చల్లనిదై, క్షతారం=శత్రుశూన్యమగునట్లుగా, ఆహితా=చేయఁబడినది, అస్తు=అగుఁగాక.

— ద్వ్యక్షరశ్లోకము —

నితాంతనూతనం తాతతతానంతతనూన్నతిమ్।
నానాననానన్తనుతం తన్నూనం నీతితో నుత॥ 50

పదచ్ఛేదము. నితాంతనూతనం- తాతతతానన్తతనూన్నతిమ్-నానాచాననానన్తనుతం—తం-నూనం నీతితః-నుత॥

(ఓ జనులారా) నితాంతనూతనం=మిక్కిలినూతనమైనవాఁడును, (అనగానపూర్వమగుట మిగులనాశ్చర్యకరమైనవాఁడని భావము. తాత=వందునియందు, తత=విస్తరించెడు అనంత=అంతులేని, తను=శరీరముయొక్క, ఉన్నతిమ్=ఔన్నత్యముకలవాఁడును; నానానన=సహస్రవదనుండగు, అనంత=ఆది శేషుని చేత; నుతం=స్తోత్రము చేయఁబడువాఁడును (అగు) తం=ఆప్రసిద్ధుఁడైన, శ్రీమన్నారాయణుని; నీతితః=నీతిప్రకారము (వినయాదిసద్గుణములచేత నియుక్తము) నుత=నమస్కరింతురుగాక?

నాగవిశేషే శేషే శేషేఽశేషే పి సంహృతే జగతి
హంస్యసి కాలం కాలం కా లంకాలఘునేస్తుతిర్భవతః ॥51

పదచ్ఛేదము—నాగవిశేషే - శేషే—శేషే-అశేషే-ఉఅపి-సంహృతే—జగతి। హంసి—అసి—కాలం—కాలం-కా —లంకా లంఘనే-స్తుతిః-భవతః॥ ఓరామా-అశేషే=సమస్తమైనట్టియు; జగతి= జగత్తు; సంహృతేఽపి=సంహరింపఁబడినదైనప్పటికి;నాగవిశేషే=సర్పములలోనొకానొకటియగు, శేషే=ఆదిశేషువునందు; శేషే=నిదురించుచున్నావు కాలం=భయంకరుఁడగు(నల్లని)కాలం=యముని; హంసి(అసి అవ్యయము.)నశింపఁజేయుచున్నావు. (అట్టిచో)లంకాలంఘనే=లంకాపట్టణముపై దండెత్తిపోవువిషయమై;కాస్తుతిః=స్తుతింపవలసిన దేమి కలదు? సర్వశక్తిసమన్వితుండవగు నీకిదియొకఘనకార్యముకాదని భావము.

దేవాదేవాసుదేవాక్షయగృహసకలానాంకలానాంకలానామ్।
పద్మాపద్మాభపద్మాస్తి నవపరమహేలామహేలామహేలా।
శేషే శేషేచశేషేత్వమగగురుమనన్తామనన్తామనన్తా
పాతాపాతాలపాతాత్ పరిహృతకితవరావహోవరావహోవరావహో॥62

హే దేవాదే!=ఓ దేవాదిదేవా! వాసుదేవ! =వసుదేవకుమారా! సకలానాం=సమస్తమైనట్టియు,కలానాం=సుందరములైనట్టియు; కలానాం=చతుష్షష్టికలలకును, అక్షయగృహ!=తరుగనినివాసమైనవాఁడా! పద్మాపద్మాభ!=లక్ష్మీదేవిహస్తమునఁబట్టుకొనిన పద్మములరొుక్క కాంతితోఁ గూడినవాఁడా! నవపరమహేలా=నూతనములయిన యుత్కృష్టములగువిలాసమును గలదియు; మహేలా=సర్వవిధోత్సవములకు నాధారభూతయు (నైన)పద్మా=లక్ష్మియనెడు, మహేలా=భార్య; నీకు;అస్తి=గలదు హే=అనంత=ఓకృష్ణా! త్వం=నీవు శేషే=ప్రళయాంతమున శేషే=ఆదిశేషువునందు; శేషే=నిదురింతువు. హేపరిహృతకితవ రావహో!=కపటమైన రావణునుబరిమార్చినవాఁడా! త్వం=నీవు; వరావహః=శ్రేష్ఠుడైన రాక్షసుని సంహరించినవాఁడవు )హిరణ్యాక్షునియని

భావము) లేక, హేవర!=ఓ శ్రేష్ఠుఁడా! అహో=అశ్చర్యార్థకావ్యయము. వరాహః=వరాహావతారమును ధరించినవాఁడవై; అగగురుం=పర్వతములచేఁ బరువైన; అనంతాం=హద్దులేని; అనంతాం=భూమిని; పాతాలపాతాల్=పాతాళలోకమునుండి, అపాతాః=లెస్సగా నుద్ధరించినవాఁడవు.

—: స్వజనకకవినామాంకితచక్రబంధము :

యస్యాదేశ భవాస్థిత స్త్రిదివారాట్ నూనం దివం రక్షతి
ప్రస్తావే పరివిభజ్య యశ్చ దితిజా నాదత్త లోకత్రయమ్
తిగ్మాంశ్వక్షి మటద్రసే హృది సతా మేనః క్షయావిష్కృతమ్
తం మోక్షాయ భజ ప్రజాపతి కృతాతిథ్యక్రియం సంతతమ్॥

టీ॥ యస్యా.... స్థితః యస్య=ఎవనియొక్క, ఆదేశ=ఆజ్ఞవలన భవః=సంసారమున, ఆస్థితః=ఉన్నవాఁడై, త్రిదివరాట్=ఇంద్రుఁడు, నూనం=నిశ్చయముగా, దివం=స్వర్గమును, రక్షతి=రక్షించుచున్నాఁడో! ప్రస్తావే=ప్రారంభమున, యః=ఎవ్వఁడు, దితిజాన్=రాక్షసులను, పరివిభజ్య=వేఱుపఱచి; లోకత్రయమ్=మూఁడులోకములను ఆదత్త=స్వీకరించెనో! తిగ్మా....సే-తిగ్మాంశు=సూర్యుఁడనెడు! అక్షి=నేత్రముచేత; మటత్=నశించుచున్న, రసే=విషయరసముగల, సతాం=సజ్జనులయొక్క; హృది=హృదయమున ఏనః క్షయావిష్కృతం=పాపక్షయముకొఱకావిర్భవించునట్టి; ప్రజా....క్రియం-ప్రజాపతి= బ్రహ్మచేత; కృత=చేయఁబడిన, ఆతిథ్యక్రియమ్=అతిథిసత్కారముగల, తం=విష్ణుమూర్తిని, సంతతం=ఎల్లప్పుడును, మోక్షాయ=మోక్షముకొఱకు, భజ=కొలువుము. ఈచక్రబంధమున మూఁడవవర్ణములచే గ్రంథకర్తనామమును; ఆఱవవర్ణముచేఁ గవిజనకనామమును జూడనగును దీనియుద్ధారమీతఱువాతపత్రమునఁ జూపఁబడుచున్నది.

ఇది చిత్రమనుకుసుమము.

—

అర్థ సబకము 4

4 సాదృశ్యము.

శ్లో॥ వేణ్యా స్సర్పాసిభృంగాల్యః కేశపాశస్య చామరః।
నీలకంఠకలాపోపి ధమ్మిల్లస్య విధుంతుదః॥ 1
సీమంత స్యార్ధ్వదండా చ లలాట స్యాష్టమీవిధుః
ఫలకించ కపోలస్య చందిృమా ముకురస్థలీ॥ 2
భృవోః ఖడ్గ ధను ర్యష్టి రేఖా పల్లవ వల్లయః।
దృశో శ్చకోరహారిణ చక్షు 1 *రంజనఖంజనాః॥ 3
2 *కుముదంచ సురాంభోజం కుృతే ర్దోలా చ పాశకః।
నాసావంశస్య వంశాథోముఖతూణీర చంచకః॥ 4
తిలపృసూనదండా చాధరస్య నవపల్లవః।
బింబీఫలం పృవాలం చ దంతానాం మౌక్తికావళిః॥ 5
కుంద దాడిమబీజాని హీరకాశ్చ స్మితస్య తు
శ్యేతాన్ని పుష్పాణి పీయూషం శ్వాస స్యాంభోజసౌరభం।

టీ॥ జడకు-సర్పము, ఖడ్గము, తుమ్మెదచాలు; ఇవిసాదృశ్యములు. కేశసంఘమునకు-సురటి; నెమలిపించెము; కొప్పునకు-రాహుగ్రహము, పాపిడికి-త్రోవ; దుడ్డుగోల; నుదుటికి-అష్టమినాటిచంద్రుండు; పలక చెక్కిలికి-చంద్రుండు; అద్దము కనుబొమ్మలకు-ఖడ్గము; వింటిబద్ద, రేక, చిగురుటాకు; లత; నేత్రములకు-చకోరపక్షులు; లేడికన్నులు; కాటుక; బువ్వపులుగు; తెల్లకలువ; శల్తు; పద్మము. శవికి-ఉయ్యేల; ఉచ్చుత్రాండు; ముక్కుదూలమునకు-వెదురుదుంప; అమ్ములపొది, పక్షిముట్టె; నువ్వుపువ్వు; కోల; 5 అధరోష్ఠమునకు-చిగురుటాకు; దొండపండు. పవడము; దంతములకు-ముత్తెములవరుస

1. "మదిరాఖంజనోంబుజమ్" 2 "కుముదంనీలమంభోజం" అనిపాఠాంతరములు.

మొల్లమొగ్గలు; దానిమ్మగింజలు; రవలు; చిరునగవునకు-వెన్నెల, పువ్వులు; అమృతము; ఊర్పులకు-పద్మపరిమళము, ఇవియుపమానములు.

శ్లో॥ జిహ్వాయా శ్చంచలో దోలా వాణ్యా భృంగిపికీరవః
సుధా మధు చ వక్త్రస్య శశీ పంకజదర్పణాః॥ 7
కంఠస్య కంబు రంసస్య కుంభః బాహ్వోశ్చ వల్లరీ।
మృణాళ లహరీ శాఖా పాశాః పాణిపదస్య తు॥ 8
పల్లవో ంబుజ మంగుళ్యాః పల్లవో నఖపద్ధతేః।
రత్న తారాప్రసూనాని స్తనయోః పద్మకుట్మలా॥ 9
ఘటా కుంభో గిరీ చక్రౌ బిల్వే మధ్యస్య చాంబరం।
సింహామధ్యం చరోమాళ్యా రేఖా శైవాలవల్లయః॥ 10
నాభే ర్యభోజ మావర్త హ్రదా వివరకూపకా।
త్రివళ్యా వీచిసోపాన నిశ్శ్రేణ్యో జఘనస్య తు॥ 11
పులినం ఫీరఫలకే నితంబస్య తు భూస్థలం।
ఊర్వోః కరికరౌ రంభా కాండౌ చ కరభా తథా॥ 12

7 నాలుకకు—చంచలవస్తువు, ఉయ్యేల, పలుకునకు-తుమ్మెదలధ్వని, కోవెలస్వరము, అమృతము, తేనె, ముఖమునకు-చంద్రుడు, పద్మము, అద్దము. 8 కుత్తుకకు-శంఖము, మూపునకు-కడవ, బాహువునకు, లత, తామరతూడు, తరంగము, కొమ్మ, త్రాడు, కాలుచేతులకు-చిగురుటాకు, పద్మము, గోళ్లవరుసకు-రత్నములు, నక్షత్రములు, పుష్పములు, స్తనములకు-తామరమొగ్గలు, 10 కడవలు, ఏనుగుకుంభములు, పర్వతములు, చక్రవాకములు, మారేడు పండ్లు, నడుమునకు—ఆకాశము, సింగపునడుము, రోమరాజికి—రేఖ, నాచు, లత ॥ నాభికి—పద్మము, నీటిసుడి, అగాధప్రదేశము రంధ్రము, నూయి, వళిత్రయమునకు—అలలు, మెట్లు, నిచ్చెన, ॥

ఘనమునకు— 12 ఇసుకతిన్నె, పీట, పలక; కటివెనుకభాగమునకు భూభాగము; తొడలకు—ఏనుఁగతుండములు; అరటిబోదెలు; చేతియందలిమణిబంధము మొదలు వ్రేళ్లకొనవఱకునుండు భాగము; సాదృశ్యములు.

జంఘాయుగ్మస్యతు స్తంభౌ తే స్తాం సేభ యోర్గతిః।
ఇమా న్యన్యాన్యపి స్త్రీణాం ముఖ్యమాన యథోచితం॥ 23

పిక్కలకు—స్తంభములు, నడకకు-హంసగమనము, గజగమనము- వీనిని మహాకవి ప్రయోగములయందలి యుత్తమవస్తువులను స్త్రీల కుపమానములుగాఁ జెప్పవచ్చును.

పుంసోఽంగే ష్పమానానాం విశేష కోఽపి కథ్యతే।
స్కంధస్య వృషభస్కంధ స్కంధౌ బాహ్వో ర్మహీశ్వరః 14
హస్తిహస్త పవిస్తంభా భార్గళా గదాశ్చ వక్షసః।
శిలాకపాటౌ యానస్య ప్రమత్తోక్షగతిః పునః॥ 15

పురుషుని యంగములకే నుపమానములకు మఱియు నొక్క విశేషము చెప్పఁబడుచున్నది—ఎట్లనఁగా, బాహుమూలములకు-వృషభముయొక్కయు,ఆబోతుయొక్కయు మూపురము. బాహువునకు-శేష సర్పము; గజతుండము, వజ్రాయుధము, స్తంభము, తలుపునకు వేసెడి గడియ, కోల; ఉరమునకు—రాతిపలక, తలుపు, గమనమునకు-మదవృషగమనము, ఇవి యుపమానములు.

† 1 (యశమునకు—చంద్రుఁడు- మొల్లమొగ్గలు, అడవిమొల్లలు

---

† ఇది మొదలుకొని "ప్రకై కేనాప" అను ౧౬౭వ పద్యమువఱకుఁ గల గ్రంథము దీని మాతృకయందు లేకుండుటచేతను కవికల్పలత యొక్క యనువాదము గల వేఱొకగ్రంథమున మూలము లేక తాత్పర్యమే వ్రాయఁబడియుండుటచేతను దానిం బట్టి యిందుఁ దాత్పర్యము మాత్రము వ్రాయఁబడినది.—

మొదలగు శ్వేతవర్ణవస్తువులు, 2 పరితాపమునకు-అగ్ని, బడబానలము, సూర్యుఁడు, సూర్యకిరణములు, మొదలగు తీక్ష్ణవస్తువులును, మంకెనపూవులు, పద్మములు, మొదలగురక్తవర్ణవస్తువులు నుపమానములు, 3 పుణ్యమునకు—పూర్వజన్మ సంస్కారము, గోవు, విత్తనము, మొలక, శ్వేతవర్ణవస్తువులు 4 సామర్థ్యమునకు —

గొప్పవస్తువులు; సింహపరాక్రమము మొదలగునవి 5 నీతికి పతివ్రత-దీపపుజ్వాల; లత; మొదలగునవి 6 ఆజ్ఞకు— వేదవాక్యము; గురూపదేశము; అధికునికోరిక-రాజశాసనము, పురాకృతకర్మము; స్థిరవస్తువులు; 7 పాపమునకు—బురద, కలంకము, అపకీర్తి; కేశములు; మసి మొదలగు కృష్ణవస్తువులు, అంధకారము, 8 అపకీర్తికి—మలినత్వము, నల్లనివస్తువులు; అంధకారము 9 కస్తూరికి-మేఘము, తుమ్మెద, ఇంద్రనీలమణి, కాటుక, పరిమళవస్తువులను కాల్చిన పొగ, నల్లని పుష్పాదులు, 10 కర్పూరమునకు—చంద్రుఁడు చంద్రకిరణము, మొల్ల మొదలగు పుష్పములు, నురుగు, విరహులగండస్థలాదులు, 11 కోరికకు-ఫలపుష్పభరితమగువృక్షము, కవీశ్వరుని బుద్ధి, 12 ఆనందమునకు; అమృతసముద్రము, బ్రహ్మసాక్షాత్కారము, 15 కేరగంటిచూపులకు— బాణములు, వాడికల వస్తువులు, 15 అమృతమునకు-స్త్రీలయధరము, సత్కావ్యము, బ్రహ్మసాక్షాత్కారము. 16 విషమునకు—పతివ్రతయొక్క విరహము, పాపము, మలినవస్తువులు, దుఃఖము నిచ్చువస్తువులు, గ్రీష్మకాలమందలియగ్ని, శీతకాలమందలి శీతోదకము, వ్యభిచారిణియగుభార్య కలుగుట. 17 విరహమునకు—అగ్నిమనోవ్యథ, దుఃఖము, సముద్రము, తప్తవస్తువులు. 18 పుష్పములకు—చంద్రుఁడు, యువతి, కర్పూరము, యశము. 18 చంద్రునకు—స్త్రీముఖము, నిర్మలవస్తువు, యశము,

పుణ్యము. 19 సూర్యునకు—శివుని నేత్రాగ్ని, మంకెనపువ్వు, వసంతకాలమందలి మోదుగచెట్టు, బడబానలము—20 పద్మమునకు—పాటలపుష్పము, కాంతాముఖము, రక్తవస్తువులు; 21 నల్లఁగలువకు ఇంద్రనీలమణి, కస్తూరి, స్త్రీనేత్రము. 22 తెల్లఁగలువకు—చంద్రుడు, మొల్లమొగ్గలు మొదలగు శ్వేతవస్తువులు. 23 రాజునకు-ఇంద్రుఁడు, చంద్రుఁడు, కుబేరుఁడు, సూర్యుఁడు, మాంధాత మొదలగు ప్రసిద్ధచక్రవర్తులు. 24 మేఘమునకు—కృష్ణుఁడు, కాళి, నీలపద్మసమూహము, భ్రమరపంక్తి; దాతయగు పురుషుఁడు నల్లనివస్తువులు. 25 శరత్కాలమేఘమునకు—చంద్రాది శ్వేతవస్తువులు, 26 మన్మథునకు-నలకూబరుఁడు, చంద్రుఁడు, అశ్వినీకుమారులు, జయంతుఁడు, పురూరవుఁడు, నలుఁడు. 27 దీపమునకు—సంపెగపువ్వు ప్రభావము, శాస్త్రము, ఋషి. 28 వాయువునకు—వేగముగలది. 29 అశ్వమునకు—వాయువు, జింక, మనస్సు. 30 ఏనుఁగునకు—పర్వతము, మేఘము, చీకటి ప్రమాను, అంధకారము. 31 మేడకు—కైలాసము. ఐరావతము, ఉచ్చైశ్శ్రవము, చంద్రుఁడు. 32 శివునకు—పూర్వోక్తములగు శ్వేతవస్తువులు. 33 శ్రీకృష్ణునకు—నీలమేఘము, చీకటిప్రమాను, నీలమణి భ్రమరపంక్తి, నల్లకలువ, ఆకాశము. 34 శ్రీరామునకు—పూర్వమందుఁ జెప్పఁబడిన నల్లనివస్తువులు, దూర్వాదళము, వృక్షపల్లవము. 35 లక్ష్మికి—పార్వతి, చంద్రకాంతి, రతీదేవి, సీత, ద్రౌపది,పద్మకాకతి. 36 సరస్వతికి, చంద్రకళ; కైలాసకాంతి, శ్వేతవస్తువులు, 37 అంగడికి—సముద్రము; పండితునిమనస్సు, విష్ణునియుదరము బ్రహ్మాండము, 38 సముద్రమునకు-మేఘాదికృష్ణవస్తువులు, మహాభారతము, 39 పట్టణమునకు-స్వర్గము; కైలాసము, రథమునకు-పుష్పకము, వైకుంఠము, పట్టణము; భూమి; 40 స్త్రీశరీరమునకు-మెఱుపు; నక్షత్రము; బంగారుతీఁగ, 41 నాయ

కునకు-చంద్రుఁడు; అశ్వినీకుమారులు, 42 సభకు-సూర్యమండలము దేవసభ, మేరుపర్వతము, గంగానది, 43 పండితునకు-బృహస్పతి; శుక్రుఁడు, ఋషి, సరస్వతి, 44 విరహవంతునకు-శ్రీరాముఁడు; శివుఁడు, దుఃఖవంతుఁడు; వెఱ్ఱివాఁడు, చంద్రవ్రతము; శివునిశిరస్సునందలి చంద్రుఁడు, బడబాగ్నితోఁగూడిన సముద్రము, పుట్ట, 45 దాతకు-కర్ణుఁడు, కల్పవృక్షము, ఉశీనరుఁడు, కామధేనువు, రోహణపర్వతము, సముద్రము, మేఘుఁడు, బలిచక్రవర్తి, జైమిని, యుధిష్ఠిరుఁడు, 46 వసంతఋతువునకు-మలయవాయువు, మద్యము, ఉన్మాదరోగము, విరహులపాలిటియముఁడు, అగ్ని, విషము, సర్పము 47 గ్రీష్మమునకు-అగ్ని, విరహము, విరహిణీనిశ్వాసము, సర్పనిశ్వాసము, 48 వర్షర్తువునకు-రాత్రి, సముద్రము, ఆకాశము, విష్ణువు 49 శరదృతువునకు-చంద్రుఁడు, తెల్లుపువ్వులు మొదలగునవి. 50 హేమంతమునకు-రాజ్యములేనిరాజు, అపస్మారరోగి, 51 శిశిరర్తువునకు-రాజాగమనకాలము, 52 గుణవంతునకు-సముద్రము, పర్వతము, భూమి, మన్మథుఁడు, అశ్వినికుమారులు 53 సచివునకు-బృహస్పతి, ఇంద్రాదులొక్కొక్కసాదృశ్యవస్తుగణమునఁ జెప్పఁబడినవస్తువులెల్లను సాధారణధర్మములవలనఁ బరస్పరము నుపమానోపమేయములగుచుండునని యూహింపవలయును.

శ్లో॥ ఏకైకస్యాపి ధర్మస్యోపమానం బహుధా భవేత్ ।
ధర్మవర్గప్రకారేణ తథా రాధేయాదయో మతాః॥

తా॥ ఒకవస్తువొక్కొక్కధర్మముచే ననేకప్రకారములుగా నుపమానమగుచుండును. (ఎట్లనగా ననేకధర్మములుగలచంద్రుఁడు ఆహ్లాదకత్వముచే స్త్రీముఖమునకును, ధావళ్యముచే గిరికినుపమానమగుచున్నాఁడు. ఇట్లనే సాధర్మ్యవిశేషములచేనొక్కవస్తువనేకవస్తువులకుపమానములగుననిభావము) శుక్లాదివర్ణములు, క్రియలు వర్తులత్వా

ద్యాకారములు, వాసస్థానాద్యధికరణములు, గుణాద్యాధేయములు మొదలగునవి సాధారణధర్మములు.

అభ్యాసః స్యాద్విభక్తీనా ముపమానోపమేయయోః।
ఉపమావాచకానాంచ ధర్మాణాం చ విపర్యయాత్॥ 17

తా॥ విభక్తులు మార్చుటచేతను ఉపమానోపమేయముల యొక్కయు ఉపమావాచకములగు ఇవాదిశబ్దములయొక్కయు సాధారణ ధర్మములయొక్కయు మార్పువలనను సాదృశ్యరచనాభ్యాస విధానము నాల్గువిధములు.

శ్లో॥ స రిపూన్ పరిచిక్షేప తిమిరస్తోమ మివార్యమా
ద్విషన్తం నాభియుధ్యంతే ధ్వాంతౌఘా రవిం యథా॥
రవిణే వాంధకారాణి తేన విజితిరే ద్విషః।
ద్రుహ్యన్తి దుర్జనా స్తస్మై ఘూకా ఇవ వివస్వతే॥ 19
తత్రసు శత్రవ స్తస్మా ద్ఘూకా ఇవ దివాకరాత్।
తమోవ ద్రిపవ స్త్రస్తా స్తస్యార్క స్యేవ తేజసా॥ 20
రవా విదోదితే తత్ర శత్రవో ధ్వాంతవ ద్గతాః।
ఏవ మాదిప్రకారేణ జ్ఞేయ మర్థాంతరే ష్వపి॥ 21

అవతారిక—ఇపుడు విభక్తివిపర్యయమువలని యభ్యాసవిధానముదహరింపఁబడుచున్నది.

18 (1) చీకటిసమూహమును సూర్యుఁడువలె నాతఁడు శత్రువులఁ జిమ్మెను (ప్రథమావిభక్తి)

2 అంధకారసమూహము సూర్యునివలె (రాజులు) శత్రుఁడగు నతనిని నెదుర్కొనజాలరు. (ద్వితీయావిభక్తి)

19 (1) సూర్యునిచే జీకట్లువలె నాతనిచే శత్రువులు చిమ్మఁబడిరి. (తృతీయావిభక్తి)

2 సూర్యునికొఱకు గుడ్లగూబలువలె దుర్జను లాతనికొఱకు నిందించుచున్నారు. (చతుర్థీవిభక్తి)

20 (1) సూర్యునివలన గుడ్లగూబలువలె, నాతనివలనశత్రువులు భయపడిరి. 2 సూర్యునియొక్క తేజస్సుచే చీకటివలె నాతనియొక్క తేజస్సుచే శత్రువులు భయపెట్టఁబడిరి.

21 (1) సూర్యుఁడుదయింపగా చీకట్లువలె నాతఁడచ్చోట నుదయింపఁగా శత్రువులు నశించిరి.

ఈవిధముగ నాయాయుపమేయవస్తువులయం దుపమానకల్పనావిధి నెఱుంగవలయును. ఇట్లుపరిఢ మాదిన ప్తమ్యంతవిభక్తులను మార్చి సాదృశ్యరచన మొనరించుటయే విభక్తివిపర్యయము.

శ్లో॥ విజయీ విద్విషో ఒజైషీ ద్భాస్వానివ తమోభరమ్
అధ్వంసఁను ద్రవిర్ధ్వాంతం విజయీ విద్విషో యథా॥ 22
లలితాలకవల్లీభి ర్భాసతే భామినీ ముఖమ్।
లల న్నీలాలిమాలాభి ర్నళినీ నళినం యథా॥ 23
ఆభాతి పద్మినీపద్మం భ్రమరీపదపంక్తిభిః
కాంతాముఖ మివానీల విలోలాలకవల్లిభిః॥ 24

అవతారిక—ఉపమానోపమేయముంలయొక్క విపర్యయమువల నియభ్యాసవిధానమునకు లక్ష్యముదాహరింపఁబడుచున్నది.

22 (1) సూర్యుడు చీకటి సమూహమునువలె విజయశీలుఁడగువాఁడు శత్రువులఁ జయించెను.

2 విజయశీలుఁడగువాఁడు శత్రువులనువలె సూర్యుఁడంధకారమును జయించెను.

ఇందుఁబూర్వపాదమున నుపమానోపమేయములగు 'సూర్య' విజయవాచకము లుత్తరపాదమున నుపమేయోపమానములయినవి. ఇదియే యుపమానోపమేయవిపర్యయము. ఇట్లేముందుశ్లోకముఁజూచుకొనునది.

23 పద్మములసరస్సునందలి పద్మము చలించుచుండెడి నల్లని

తుమ్మెదలపంక్తిచేతనువలె (నా) స్త్రీముఖము సుందరములయిన లతలవంటి ముంగురులచేఁ బ్రకాశించుచున్నది.

అంతటను నల్లనగులతలవంటి ముంగురులచే కాంతాముఖము వలె, (నా) పద్మినియందలిపద్మము తుమ్మెద పాదములయొక్కపంక్తిచేఁ బ్రకాశించుచున్నది.

అవ—"ఉపమావాచకములగు "నివాది" శబ్దముల విపర్యయముచే నభ్యాసవిధానమొండుకలదని చెప్పఁబడియె. అందులకివార్థములగుశబ్దములిపుడు నిరూపింపబడుచున్నవి.

శ్లో॥ స్పర్ధతే జయతి ద్వేష్టీత్యాదయ శ్చ క్రియా అపి
తథా లాక్షణికా శ్శబ్దా వ్యాసేధాద్యా ఇవార్థకాః॥ 25

తా॥ స్పర్ధతే, జయతి, ద్వేష్టి, ఇత్యాదిక్రియలును లక్షణచేత నివార్థము నిచ్చువ్యాసేధాదిశబ్దములు నుపమానవాచకములగును.

వ్యాసేధో ధరణీధరేశితు రనధ్యాయ స్సుధా సూ విధో-।
రంతర్ధి ర్ధనదాచలస్య నిధనం దుగ్ధోదసింధోః పిధా।
ప్రత్యాఖ్యాన మమానపద్వప మహో దేహద్యుతే ర్జ్ఞహ్నావో
జాహ్నావ్యా స్త్వవ భూభుజంగ! యశసాంభారో దిశాం
హారతి॥ 26

అవతారిక—ఇవార్థకములగు పదములను మార్చుటవలన సాదృశ్యాభ్యాస పద్ధతి యుదాహరింపఁబడుచున్నది.

తా॥ ఓరాజా! హిమవత్పర్వతమునకు నిషేధమయినదియు, అమృతమునకు వేదపారనిషేధదినమయినదియు, చంద్రునికి మఱుఁగైనదియు, కైలాసమునకు మరణమయినదియు, పాలసముద్రమునకాచ్ఛాదకమైనదియు ఐరావతముయొక్క దేహకాంతికి తిరస్కారమైనదియు, గంగకు కపటమయినదియు (వగు) నీయశస్సమూహము దిక్కులకు హారమగుచున్నది.

ఇందు ర్వక్త్రస్య వీప్సాసదన ముపగతః పాదయోః పంకజాళిః
పశ్యామోఽలిః కబర్యా స్తనుతనుమహసాం వర్ణికా కర్ణికారమ్।
ఆభాసః కుంభికుంభద్వయ మురసిజయోః కాముకోదండదండః
పాషండో భ్రూలతాయా రతి రభినవం రూపస్య యస్యాః॥27

తా॥ యే స్త్రీయొక్క ముఖమునకుఁ జంద్రుఁడు పునరుక్తిస్థానమును బొందెనో, పాదములకుఁ బంకజపంక్తి పునరుక్తిస్థానమును బొందెనో, కొప్పునకుఁ దుమ్మెద నామాంతరమాయెనో, సూక్ష్మములైన శరీరకాంతులకుఁ గర్ణికారపుష్పము వర్ణముగలదో, కుచములకు ఏనుఁగుయొక్క కుంభస్థలయుగ్మము ప్రతిబింబమో, కనుబొమలకు మన్మథుని ధనుర్దండము నిదర్శకమో, ప్రసిద్ధమయిన సురూపమునకు రతీదేవి భావసూచనమో ఆ స్త్రీయొక్క రూప వాక్యశేషము. (ఈపద్యద్వయమునందలి వ్యాసేధవీప్సా శబ్దములు లక్షణచే నివార్థములు.

ధర్మవిపర్యయమువలని యభ్యాసవిధానమునకు లక్ష్యముదాహరింపఁబడలేదు.

ఉపమా ఇవ సందేహే కింయోగః కిం ముఖం కిం శశీయథా.

ఈశ్లోకము సంపూర్తిగా సంస్కృతయే గాక ఛందోనిబద్ధము కాని యట్లున్నది. దీనియొక్క అభిప్రాయమును మాత్ర మిట స్పష్టపరచుచున్నాఁడను.—

ఉపమకు సందేహాలంకారమునందు "కిం" అనెడి పదము యొక్క సంబంధము కలుగును—ఎట్లన—"కిం ముఖం కిం శశీతి"- ఇది ముఖమా? లేక చంద్రుఁడా? అని సాదృశ్యమువలన సంశయము కలుగుటచే నియ్యది సందేహాలంకారమగును. "ససందేహస్తు సాదృశ్యాత్సంశయో హృదయంగమః। స్మరో వాయం హరో వేతిత్వాయి సంశేరతే జనాః" అని కావ్యదర్పణము.

ఇది అర్థాఖ్య చతుర్థస్తబకమున సాదృశ్యమను నాల్గవకుసుమము.

అర్థస్తబకము 4

— 5 రూపక కుసుమము —

ఉపమైవేవాపినా రూపం తద్విధ్యం కథ్యతే బుధైః।
భేద్యం తద్వ్య ముధాధార మాధేయ మితికీర్తితమ్॥ 1

అన — రూపక లక్షణము నిరూపింపఁబడుచున్నది.

తా॥ ఇనాద్యుపమా వాచకములు లేక (పరికృతాపరికృ) తముల కభేదము కల్పింపఁబడిన యెడల నది రూపకము. కావ్యాదర్శమునందు "ఉపమైవ తిరోభూతభేదా రూపకమిష్యతే" అనియు, "రూపకం తదభేదో య ఉపమానోపమేయయోః। ప్రత్యగ్రతడవల్లిశత శస్త్రాతే సుముఖసోయుధ" అని ప్రాచీనుల లక్ష్య లక్షణము లుదాహరింపఁబడినవి. ఆ రూపకము భేద్యము, ఆధారము, ఆధేయము అని మూఁడు విధములుగఁ జెప్పఁబడినది. శ్లిష్టాది వివిధ రూపకభేదములా మూఁడింటియందే యిమిడింపఁబడిన నిప్పుడు కవిత్వ రచనాభ్యాస విధానము నవిబంధముగ బోధించుటకై గ్రంథకర్తచే భేద్యాదినూతనభేదము లేర్పఱుపఁ బడినవి,

రత్నాకరే భవేద్భేద్యం రూపకం లో హ్య ముంబుజే।
భువ్యాధార ముధాధేయం సింహే పర్వనభేదనః॥ 2

వర్ణనవిశేషములచే సముద్రమునఁ భేద్యరూపకమును, పద్మమునఁ తేజ్యరూపకమును, భూమియందాధారరూపకమును, సింహమున నాధేయరూపకమును, అగపడును. ఉ॥ "పాపాబ్ధిబడబానలః" ఇందుఁ బరికృతమగు విష్ణునకును అపరికృతమగు బడబాగ్నికిని యభేదము కల్పింపఁబడినది. ఇట్లనే పాపసముద్రము లకు నభేదము కల్పింపఁబడినది. గాన నిది రూపకము. ఇవాదిశబ్ద ప్రయోగము లేకుండ పాపములకును సముద్రమునకును, విష్ణునకును బడబాగ్నికిని సాదృశ్యముద్దేశించుటచే లక్షణసమన్వయము గనుక నిది యుబడబా

గ్ని యబ్ధినిశ్చధించుటచేసి రెంటికిని భేద్యభేదకసంబంధము గనుకనిది భేద్య రూపకమని చెప్పఁబడును. తోష్యమునకుఁ ఉ॥ 'సుహృత్పద్మదివాకరః!' ఇందు దివాకరునకును పద్మమునకును తోష్యతోషక సంబంధము గనుక నిది తోష్యరూపకము. ఆధారమునకు. ఉ॥ 'గుణకాననభూర్నృపః! ఇందు కాననములకు భూమియాధారమగుటచే నిది యాధారరూపకము. ఆధేయమునకు—ఉ. 'కులకానన కేసరీ! ఇందు కాననమునకు సింహమాధేయమగుటచే నిది యాదేయరూపకము. (పూర్వోదాహరణము ననాధేయముగాఁ జెప్పఁబడిన కాననము నిందాధారముగాఁ జెప్పుట వక్తయొక్క ఇచ్ఛావిషయము గావున నిదియే వర్ణనభేదమని గ్రహింపవలయును....

ధ్వాంతాహివిషనాగాబ్ధి శైలవృక్షఘనాగ్నయః।
రక్షఃపంకాదయోభేద్యారూపకేష్వరి రూపకైః॥ 3

తా॥ రూపకములయందు అంధకారము, సర్పము, విషము. ఏనుఁగు, సముద్రము, పర్వతము, వృక్షము, మేఘము, అగ్ని, రాక్షసుఁడు, బురద, ఇత్యాదులు శత్రుసంబంధరూపకములచే వర్ణింపఁబడెనేని భేద్యములగును. అట్టి శత్రుసంబంధవస్తువు లెవ్వియనిన, అంధకారమునకు-సూర్యుఁడు, చంద్రుఁడు రత్నము, దీపములు, సర్పమునకు- గరుడుఁడు. ముంగిస, నెమలి, పాములవాఁడు, విషమునకు-శివుడు అమృతము,గజమునకు-సింహము, అంకుశము; ఆలానము, అబ్ధికి-అగస్త్యుఁడు, బడభాగ్ని, ప్రళయాగ్ని, హనుమంతుఁడు, సేతువు, రామబాణము,మందరాద్రి, పర్వతమునకు-వజ్రాయుధము;వృక్షములకు- దవానలము, వాయువు, నదీవేగము, కుఠారము, మేఘమునకు-వాయువు, శరత్కాలము, అగ్నికి- జలము, మేఘము, రాక్షసునకు రామకృష్ణులు, పంకమునకు-శరత్కాలము, ఎండ, ఆదిశబ్దముచేఁ జంద్రాదులకు రాహు ప్రభృతుల నూహించునది.

వనపద్మాబ్ధి చక్రాంగ చక్రచాతక షట్పదాః।
పిక కేకి ముఖా స్తోష్యా రూపకే మిత్రరూపకైః॥ 4

తా॥ రూపకమున—మిత్రసంబంధవస్తు రూపకములచేత, వనము, పద్మము, సముద్రము, హంస, చక్రవాకము, చాతకము, తుమ్మెద, కోకిల, నెమలి, ఇత్యాదులు తోష్యములగుచున్నవి. అట్టి మిత్రసంబంధవస్తువు లెవ్వియనిన;—వనమునకు— మేఘవసంతకాలములు; పద్మములకు-సూర్య-శరద్వసంతములు, సముద్రమునకు— చంద్రుఁడు, హంసములకు-శరత్కాలము, చక్రవాకమునకు,సూర్యుఁడు, చాతకమునకు-మేఘుఁడు, తుమ్మెదలకు-పద్మము-కోకిలకు-వసంతకాలము, నెమలికి-మేఘము, ముఖశబ్దముచేఁ జకోర, చంద్రకాంతాదులకు చంద్రుఁడు, ఇత్యాదులూహ్యములు.—

శ్లో. స్వగుణై ర్భూనభోఽంభోధినదీవన నగాదయః।
రూపకస్థైస్స్యు రాధేయై రాధారాఖ్యంహి రూపకమ్॥ 5.

తా॥ రూపకముల యందున్నట్టియు, వర్ణనీయపదార్థము యొక్క గుణములతోఁ నభేదప్రతిపత్తి కలిగినట్టియు ఆధేయవస్తువులచే; భూమి, ఆకాశము, సముద్రము, నది వనము, పర్వతము మొదలగునవి యాధారరూపకములగుచున్నవి. ఆదేయము లెవ్వియన? భూమికి వనాదులు, ఆకాశమునకు నక్షత్రాదులు, సముద్రమునకు రత్నాదులు, నదికిపద్మాదులు, వనమునకుసింహాదులు, పర్వతమునకుసింహాదులిట్టివి యూహింపవలెను. ఉ, గుణరత్నమహోదధిః“గుణతారానభోదేశః” ఇద్యాదులు- “గుణరత్నమహోదధిః” అనుచోవర్ణనీయుఁ డగుపురుషుని యందు మహోదధిత్వరూపణము ముఖ్యమును, గుణముల యందురత్న నిరూపణము గౌణమునగుచుండును.

శ్లో॥ రత్న సింహ సరోఽంభోజ చంద్రాదిత్యద్రుమాదయః।
స్వాధారై రూపకప్రోక్తైరాధేయాఖ్యం హి రూపకమ్ 6

తా॥ లౌకికము యందుఁ జెప్పఁబడినట్టి తమ యాధారవస్తువులచే నాధేయములుగు రత్నములు, సింహము, సరస్సు, పద్మము, చంద్రుఁడు, వృక్షము మొదలగునవి యాధేయరూపకములగు చున్నవి. ఆధారములు — రత్నములకు-సముద్రము, సింహమునకు-అడవి, సరస్సునకు—వనము, పద్మములకు-సరస్సు, చంద్రసూర్యులకు-ఆకాశము, వృక్షములకు-భూమి. ఇత్యాదులు-

శ్లో॥ కులాంభోనిధి రత్నోఽయం వంశకానన కేసరీ।
భవారణ్యామృతసరో నీతిగంగా సరోరుహమ్॥ 7

అన-ఆధేయరూపకమునకుదాహరణములఁజూపుచున్నాఁడు:- కులమనెడి సముద్రమునకు రత్నమైనవాఁడు. వంశమనెడి యరణ్యమునకు సింహమైనవాఁడు. సంసారమనెడి యడవియందమృతసరస్సైనవాఁడు. నీతియనెడి గంగానదిలో పద్మమైనవాఁడు-ఇందు రత్నము, సింహము, అమృతసరస్సు, పద్మము ఇవి యాధేయములుగా నున్నవి యాధేయరూపకములు—

శ్లో॥ కులాకాశే ద్యుతీశాంశుః సంసారమరుభూరుహః।
జనమానసచక్రాంగః శౌర్యవింధ్యాద్రికుంజరః 8

తా॥ కులమనెడి యాకాశమునకు చంద్రసూర్యులైనవాఁడు. సంసారమనెడి మరుస్థలభూమియందు వృక్షమైనవాఁడు. జనులయొక్క మనస్సనెడి మానససరస్సునకు హంసమైనవాఁడు. శౌర్యమనెడు వింధ్యపర్వతమునకు సింహమైనవాఁడు. ఇందు చంద్రసూర్యాదులాధేయములు.

రూపకమునకుపయోగించుపుంలింగ శబ్దములు

శ్లో॥ నాగాహి వృక్ష నిధి మేఘ మృగాంక సూర్యా
ఽఽ శాగ్ని సింధు హరి దీపక సౌధ కుంభాః।
చక్రాంగ చాతక మయూర చకోర చక్ర।
పుంస్కోకిలా నవసరోఽం బుజ రత్న భాని॥ 9

విస్తరభీతిచేఁ బ్రతిపదమునకు నర్థమువ్రాయలేదు. "పుంస్కోకిలాః" అను సంతివఱకుగల ఇఱువదిశబ్దములును పుంలింగశబ్దములు. తరువాతిరెండుపదములును నపుంసకలింగశబ్దములు. వీనినిరూపకాలంకారమున నుపయోగించి కవిత్వమువ్రాయుపద్ధతి మున్ముందుదాహరింపఁబడుచున్నది.

—స్త్రీలింగశబ్దములు—

శ్లో॥ జ్యోత్స్నా నదీ శశికలా సరసీ పతాకా,
వల్లీ వనీ కమలినీ దయితా సుధా శ్రీః।
కాదంబినీ సురభి వృష్టి సురా విముక్తా।
తారా కరేణు కలికా లహరీ కదల్యః॥ 10.

ఈయిఱువదియొకటియు స్త్రీలింగ శబ్దములు.

—. ఆరోప్యగుణోదాహరణములు :—

వివేక రజనీ నాథ సంవర్ధిత శమాంబుధిః।
గుణహంస మనోహారి ప్రతిజ్ఞా వాహినీరయః॥ 11.
కీర్తిధ్వ జాంచల భ్రాజి మాన మత్త మతంగజః।
ధైర్యవింధ్యాచలోత్సంగ రంగ త్సత్కీర్తి నర్మదః॥ 12.
గురుశౌ ర్యాంబరక్రోడ క్రీడ త్తేజో దివాకరః।
దానర త్నాకర క్రోడ ప్రక్రీడ త్కీర్తి చంద్రమాః॥ 13
ప్రతిజ్ఞా వాహినీ పూర పరిప్లుత రిపుద్రుమః।
శౌర్యదావానల ప్లుష్ట ద్వేషికీర్తి లతావనః॥ 14.
వైరి కైరవ కాంతార మ్లానకృ ద్ధైర్య భాస్కరః।

గుణసాగర విస్తార వివేక రజనీకరః॥ 15
ధైర్య హర్యక్ష వర్యశ్రీ విలస ద్గుణ కాననః।
గుణ ముక్తాగణ శ్రేష్ఠ వివేక తటినీపతిః॥ 16.

అవతారిక — ఆరోపింపఁదగిన వివేకాది గుణములను రూపకముల యందుఁబ్రయోగించి చూపుచున్నాఁడు.

తాత్పర్యము — 11. వివేకమునెడు చంద్రునిచే వృద్ధిఁబొందింపఁబడిన శాంతమనెడి సముద్రముగలవాఁడు. సుగుణములనెడి హంసములచేత రమ్యమైన ప్రతిజ్ఞయనెడి నదీప్రవాహముగలవాఁడు. 12. కీర్తియనెడి ధ్వజాగ్రముచేఁ బ్రకాశించు గర్వమనెడి మదగజముగలవాఁడు. ధైర్యమనెడి వింధ్యపర్వతముయొక్క చరియలయందొప్పారుచున్న యోగ్యమగు కీర్తియనెడి నర్మదానదిగలవాఁడు.

13. అధికమైన శూరత్వమనెడి యాకాశమధ్యమునఁ బ్రకాశించుచున్న ప్రతాపమనెడి సూర్యుఁడుకలవాఁడు. దానమనెడి సముద్రమధ్యమునఁ గ్రీడించుచున్న కీర్తియనెడి చంద్రుఁడుగలవాఁడు.

14. ప్రతిజ్ఞయనెడి నదీప్రవాహముచే ముంపఁబడిన శత్రువులనెడి వృక్షములుగలవాఁడు. శౌర్యమనెడి దావాగ్నిచే దగ్ధముచేయఁబడిన శత్రువులయొక్క కీర్తియనెడిలతావనముగలవాఁడు.

15. శత్రువులనెడి కలువవనమును ముకుళింపఁజేయుచున్న ధైర్యమనెడి సూర్యుఁడుగలవాఁడు. సుగుణములనెడి సముద్రమును విస్తరింపఁజేయుచున్న వివేకమనెడి చంద్రుఁడుగలవాఁడు.

16. ధైర్యమనెడి సింహముయొక్క శోభచేఁ బ్రకాశించుసుగుణములనెడి యరణ్యముగలవాఁడు. గుణములనెడి మౌక్తికసంఘములుగల శ్రేష్ఠమయిన వివేకమనెడి సముద్రముగలవాఁడు.

—: భిన్నరూపకములు :—

శ్లో॥ సంగ్రామ పాథోనిధి సంభవేన భవ ద్యశః కైరవిణీ ధవేన।

లీలాపరిస్మేరిత దిఙ్ముఖేన మ్లానిస్మ వి
ద్వేషి ముఖాంబుజాని॥ 17

తా॥ యుద్ధమనెడి సముద్రమునఁబుట్టినట్టియు, విలాసముచేఁ బ్రకాశింపఁజేయబడిన దిఙ్ముఖములు గలిగినట్టియు నీయొక్కయశము నెడి చంద్రునిచే శత్రువులముఖములనెడి పద్మములు ముకుళించెను. ఇందు యశశ్చంద్రుఁడు భేదకము. శత్రుముఖాంబుజము భేద్యము. కావున నిది భేద్యరూపకము.

శ్లో॥ యమ మహిష విషాణం భ్రూలతా కాలరాత్రేః।
కుపితనియతి ఫాలాలాత రేఖా లలామ।
అధిసమితి విపక్షై ర్లక్ష్యతే వీరలక్ష్మీ
స్తనతట నఖలక్ష్మ త్వ ద్ధనుః క్షోణిపాల॥ 18

ఓరాజా! నీధనువంతకుఁడెక్కు మహిషముయొక్క కొమ్ముగను, కాళికాదేవియొక్క కనుబొమలుగను, కోపించినదైవమునుదుటనున్న మహత్తరమగుకొఱవిగను, వీరలక్ష్మికుచతటాంచితనఖాంకముగను, యుద్ధమున నీశత్రులచేఁ జూడబడుచున్నది. ఇది మాలారూపకమున కుదాహరణము; "తచ్చ కేవలమాలాభ్యాం రూపకం పరికీర్తితం। రాజసింహ! కృపాణీతే కృతాన్త భ్రుకుటీలతా। ఉత్పాతకేతుర్ద్విషతాం తథా కాళభుజంగికా" అని కావ్యదర్పణము.

## వ్యాజస్తుతి

శ్లో॥ యదినింద న్నివ స్తౌతి వ్యాజస్తుతి రసౌ యథా
కిం బ్రూమహే ధరణిమండల మండనానామ్
దేవ త్వదీయ యశసాం మహతా మనీతిమ్॥
యద్విద్విషంతి జగతీశ శరీర శోభాం
యచ్చాన్య హాస ముపహాసపదం నయంతి॥ 19

నిందించుచున్నరీతిని స్తోత్రముచేయుట వ్యాజస్తుతియనంబడు నదియెట్లనిన.—

ఓ రాజా! ఏ కారణముచే భూమండలమండనాయమానములగు నీకీర్తులు శివుని దేహకాంతిని ద్వేషించుచున్నవో యే కారణముచే నాత నిహాసము నీజగమునందుపరిహాసస్థానమును బొందించుచున్నవో యందుచే వానిదుర్నీతి యేమని చెప్పదుము? ఇందు శివుని దేహకాంతి ని ద్వేషించుట, హాసమును దూషించుటయును, దుర్నీతికార్యములగు నపరాధములుగాఁ జెప్పుచునిందనుస్ఫురింపఁజేసి నీయశములు శివుని దేహకాంతి హాసములతో సదృశమగు నధావళ్యముచేఁ బ్రకా శించుచున్నవని స్తుతియించినాఁడు గనుక నిగవ్యాజస్తుతి.

—ఉత్ప్రేక్ష—

అతదూపిస్యాన్యథా ధ్యవసాన మతిశయార్థము త్ప్రేక్షా!యథా అయథార్థమైనదాని కతిశయార్థమైయన్యథాత్వమును గల్పించుట ఉత్ప్రేక్షాలంకారము "అన్యథైవస్థితావృత్తిశ్చేతనస్యేతరస్యవా।అన్యథో త్ప్రేక్ష్యతేయత్ర తాముత్ప్రేక్షాంవిదుర్బుధాః॥" అని కావ్యాదర్శము.

శ్లో॥ త్వత్కీర్తి కాంతి ధనకం హ్యపహృత్య రాజన్
దివ్యంసృజ న్నివ జగత్యపవాద భీతః।
ఇందుః సుధావపు రపి ప్రభు రోషధీనా
మవ్యేష లక్ష్మమిష సర్వధృతో న శుద్ధః॥ 20

ఓ రాజా! నీకీర్తికాంతిధనమును కొద్దిమాత్రమును దొంగలించి చంద్రుఁడు లోకాపవాదభీతుఁడగుచు సుధామయశరీరముకలవాఁ డయ్యు నోషధులకుఁ బ్రభువయ్యును సర్వధారణారూపమగు దివ్యశో ధను జేయుచున్నవాఁడువలెనే (లోకమునకునమ్మకను పుట్టించుటకొఱ కు దైవసాక్షికముగాఁ జేయు ప్రమాణముదివ్యశోధ) యీచంద్రుఁడు చిహ్నరూపమగు సర్వమును ధరించియు శుద్ధుఁడు కాలేదు. చంద్రునియందిప్పటికి నాచిహ్నమట్టేయుండుటచే నింతదనుక పాప పరిశుద్ధుఁడుగాఁడనుట కవకాశముకలుగుచున్నదనిభావము.

శ్లో॥ సమితి త్వత్కరవాలః పీత్వా మాతంగ కుంభకీలాలమ్।
అనుతాపీవ వ్రతయతి రిపునృపతీనాం యశఃక్షీరమ్॥

తా॥ ఓరాజా! యుద్ధమందు నీచేతిఖడ్గము మత్తేభకుంభస్థలములనున్న రక్తమునుద్రాగి "అయ్యో! రక్తపానము నిషిద్ధముగదా? ఏలచేసితినని" పశ్చాత్తప్తమైన తెఱంగున నీశత్రురాజుల కీర్తియనెడి పాలను వ్రతరూపముగా గ్రహించుచున్నది. ఇటనరిరాజయశోహరణకారణంబగు ఖడ్గమునకు రక్తపానదోషానుతాపమునందులకుఁ బ్రాయశ్చిత్తముగ క్షీరపానముచేయుటయు నతిశయార్థము త్ప్రేక్షింపఁబడినవి గనుక నిదియుత్ప్రేక్షాలంకారము

శ్లో॥ ద్విషన్మృగాక్షీ నయ నాంజనాని య దేవ నిత్యం కబలీకరోతి
క్షితీశ తే నాంజన సన్నిభైవప్రభావిభాతి స్మభవత్కృపాణే॥ 22

తా॥ ఓరాజా! ఏకారణముచే శత్రుస్త్రీలయొక్క కండ్లకాటుకను నిత్యమును భక్షించుచున్నదో (భర్తృవియోగముచే నశింపఁజేయుచున్నదో) ఆహేతువుచే నీఖడ్గమునఁ గాటుకతో సమానమగుకాంతి యలరారుచున్నది.

శ్లో॥ అన్యోన్యభ్రాంతిర్భేదో యదాఽన్యోన్యంద్వయోర్భ్రమః।
తత్రోపమేయానుక్తౌతు సమాసోక్తిర్మతాయథా॥ 23

తా॥ భ్రమాలంకారలక్షణము—రెండువస్తువులకుఁ బరస్పరము (సామ్యదర్శనమువల్ల) పరస్పరభ్రాంతిని కలుగజేయునభేదమెప్పుడుగలుగునో యప్పుడదిభ్రమాలంకారమగును "భ్రాంతిమానన్యసంవిత్తిరన్యస్మిన్ సామ్యదర్శనాత్। రామంవీక్ష్యధునభ్రాంత్యానన్ద తుళ్ళీఖనోవనే" అనికావ్యదర్పణమున భ్రమాలంకారలక్షణముకలదు" ప్రకృతమున నట్టిభ్రాంతిపరస్పర ముండుటవలన నన్యోన్యభ్రాంతి రూపమగు భ్రమాలంకారభేదలక్షణ ముదాహరింపఁబడినదని యెఱుంగునది. ఆభ్రమాలంకారముననుపమేయము చెప్పఁబడకఁబోవు

చో "సమాసోక్తి" యగును ఈలక్షణమునకు నితరగ్రంథములందలి లక్షణములకును భేదముగన్పట్టుచున్నది.

గ్రంథకర్తచే నిందుకు వ్రాయఁబడిన లక్ష్యము గూడ నావద్ద నున్న మాతృకలో లభింపలేదు.

—అన్యోన్యభ్రాంతిమదలంకారమునకుదాహరణము.—

కీరాః పచేళిమ ఫల భ్రమతః పతంతి।
జంబూతరు ప్రసవ లగ్న మధువ్రతేషు।
ఏతే చ చంచుపుటకేషు విశంతి తేషాం।
సాంద్రాః పలాశ కుసుమావళి మాకలయ్య॥ 24

తా॥ నేరేడు పుష్పములయందు వ్రాలిన తుమ్మెదలఁజూచి నేరేడుపండ్లనెడి భ్రాంతిచేఁ జిలుకలు చేరుచున్నవి. ఆచిలుకల చంచుపులఁజూచి మోదుగపుష్పభ్రమచేఁ తుమ్మెదలువానిలోప్రవేశించుచున్నవి. నేరేడుపండ్లకును దుమ్మెదలకు సామ్యముండుటఁ బట్టి చిలుకలు భ్రమజెంది వానిదరిఁ జేరుచున్నవి. చిలుకముక్కులకును మోదుగపుష్పములకున సామ్యముండుటవలన తుమ్మెదలు వానిం బొందుచున్నవి. ఇట్లు పరస్పరసామ్యదర్శనమువలన భ్రాంతిఁజెందుటవలన నిది పరస్పరభ్రాంతిమదలంకారము.

అవ—భ్రమఁగాని చేసినకార్యము సఫలమగుట దుర్లభము. అట్లు సఫలమగుచో నది భ్రాంతి యనిపించుకొననేరదు. ఒకవేళ కాకతాళీయన్యాయమున కేవల భ్రమవలనఁ గార్యప్రవృత్తియందు సాఫల్యము కలుగునట్లు వర్ణింపఁబడుచో నప్పుడది భ్రమాలంకారమగునా, కాదా? యనుసంశయమున సమాధానము వ్రాయఁబడుచున్నది

కార్యప్రవృత్తౌ భ్రమతస్సాఫల్యం జాయతే క్వచిత్॥

భ్రమవలన నొకకార్యమునందు ప్రవృత్తి గలుగుచోఁ గొన్నియెడల నాకార్యము సఫలమగుటయుఁ దటస్థించును. ఎట్లనిన—

తవ విధుమణి సౌధప్రాంగణే చంద్రబింబ
ప్రతికృతి మనుఫుల్ల త్త్కైరవభ్రాంతి భాజః।
అసకృదమృతబిందుష్యంద పానేన భృంగాః
ప్రిస్మృమర మకరంద స్వాదు సౌఖ్యం లభంతే॥ 25

తా॥ ఓరాజా! చంద్రకాంత మణులచే నిర్మింపఁబడిన నీ సౌధపురోభాగమునందలి చంద్రప్రతి బింబమునుజూచి వికసించిన కలువ యని భ్రమఁ గొనినవియై తుమ్మెదలా చంద్రకాంతమణి ద్రవములయొక్క పానముచేతనే; బ్రసరించుచున్న కలువపూదే నెరుచి వలనఁ గలుగు సుఖమనుభవించుచున్నవి.—

ఇది 'అర్థాఖ్యచతుర్థస్తబకమున' రూపకమను
—నయిదవ కుసుమము.—

అర్థస్తబకము. 4.

—: సమస్యాపూరణోపాయకుసుమము :—

అథ సంక్షేపతో వక్ష్యే సమస్యా పూరణే విధిమ్॥౧

అథ=రూపకాదికునుమోదాహరణానంతరము, సమస్యాపూరణే=సమస్యలుపూరించుటయందు, విధిం=విధానముచు, సంక్షేపతః=సంకుచితముగా, వక్ష్యే=చెప్పూచున్నాను.

కల్పాదిసింధు లఘుభి ర్గురుతా యుగాంత
దూరావలోక గురుభి ర్లఘుతా విశేయా।
విష్ణో రథోముఖతయా ప్రతిబింబతశ్చ
స్యాద్వైపరీత్య ముదకాదిషు యుగ్మతా చ॥ 2.

ఇపుడు సమస్యాపూరణ విధానమును నిరూపించుచున్నాఁడు. ఎట్లన తా॥ సృష్ట్యాదికాలము, సముద్రము, సూక్ష్మవస్తుసామీప్యము, ఈ మూఁడుకారణములచేఁ బ్రతివస్తువునకును గౌరవమును, ప్రళయకాలము, దూరమునుండిచూచుట, గురువస్తుసామీప్యము, ఈమూఁడు

కారణములచే పెద్దవస్తువునకు సూక్ష్మత్వమును, కుక్షిస్థభువనుండగు విష్ణునియందు ముఖత్వముచేతను, ప్రతిబింబముచేతను, ప్రతివస్తువును దలక్రిందగుటను, జలాదులయందు యుగ్మత్వమును గల్పింపవలెను. క్రమముగా నుదాహరణములు జూపఁబడుచున్నవి.

కల్పాదికాలే గురుదేహయుక్తా పిపీలికా రాజతిశైలతుల్యా।
తదాలఘీయా నపి గండశైలః శ్రీఖండశైలస్య తులాం తనోతి॥ 3.

కల్పాదికాలమున కుదాహరణము.

సృష్ట్యాదికాలమున గొప్పదేహముతోఁ గూడియున్న చీమ పర్వత తుల్యముగాఁ బ్రకాశించుచున్నడి. ఆకల్పాదియందు చిన్నది యగు చటాయియును మలయపర్వతముతో సామ్యమును బొందుచున్నది. కల్పాదియందుఁ బ్రతివస్తువును స్థూలావయవత్వమును, కల్పాంతమునఁ బ్రతివస్తువునకును సూక్ష్మావయవత్వమును, సుప్రసిద్ధము.

అహో పయోరాశి నివాసి యాదః పిపీలికా రాజతిశైలతుల్యా!
సదా జనానాం మహతాం హి సంగో
ధత్తే లఘూనా మపి గౌరవాణి॥ 4

అవ—సముద్రకారణముచే చిన్నవస్తువునకు గురుత్వమునువర్ణించుటకుదాహరణము—

తా॥ సముద్రమున నివసించు నీటి చీమయును పర్వతతుల్యముగాఁ బ్రకాశించుచున్నది. ఏమి యాశ్చర్యము? అల్పజనులకును మహాత్ముల సాంగత్యము గౌరవమును జేయుచున్నది. ఇందు ద్వితీయపాదము సమస్య. సముద్రజంతువులెల్లను స్థూలావయవములగుట లోకప్రసిద్ధము—

మాహాత్మ్యం తస్య పాథోధే ర్వ్యాఖ్యాతుం శక్యతేకథం।
సా పి యంత్ర విభాత్యంభః కీటికా కుంభిసన్నిభా॥ 5

తా॥ ఏసముద్రనందలి యానీటిపురుగును యేనుఁగుతోఁ

దుల్యముగాఁ బ్రకాశించుచున్నదో, యాసముద్రముయొక్క మహి మవర్ణింపఁదరమా?

యావంతో దృశ్యంతే నరకర్యురగాదయః స్థలే జీవాః
తావంత స్సలిలే ష్వపి జలపూర్వా స్తేఽపి నిర్దిష్టాః 6

అవ—సమస్యలయందు గౌరవము కల్పింపఁదగిన యన్నిపదార్థము లకును నీటియందుండుటయొకకారణముగా కల్పింపఁదగునా యనుశం కకు సమాధానము జెప్పఁబడుచున్నది-

తా॥ భూమియందు-మనుష్యులు, ఏనుఁగులు, సర్పములు, మొదలగు జీవరాసులెన్ని కనబడుచున్నవో, యవియన్నియు నీటి యందు సైతముకనఁబడుచున్నవి. అట్టిజంతువులెల్లను జలశబ్దపూ ర్వములుగా నిర్దేశింపఁబడినవి. ఇందువలన జీవరాసులకు మాత్రము సముద్రస్థితికారణముకల్పింపఁదగును గాని యచేతనములకుఁ గూడద నుటఁ గమనింపనగును.

కృమిపరిమాణేన మహత్త్వమాంగీ "పిపీలికా రాజతి శైలతుల్యా
యస్మాదధోఽధః పరిదర్శనేన సదాలఘూనామపిగౌరవాణి॥7

అవ—సూక్ష్మవస్తుకారణమున కుదాహరణము.

తా॥ మిక్కిలి చిన్నపురుగుల సాన్నిధ్యముచే నత్యధికమగు దేహగౌరవముగలదై చీమ (దానియెగుట) పర్వతతుల్యముగాఁబ్రకా శించుచున్నది. తక్కువలనెన్నుటచే నెల్లప్పుడును తక్కువవస్తువులకు సైతము గౌరవములు సంభవమగు చున్నవిగదా!—

లిక్షాలక్షాగ్రతః కీటకోటిః కరిఘటాయతే।
"వింధ్యాద్రిముహ్రి మాధత్తే మత్తేభః కలభాగ్రతః॥ 8

తా. ఈళ్ళగుంపునెదుటఁ బురుగుల సమూహము గజయూ థమువలె నాచరించుచున్నది. ఏనుఁగుపిల్ల యెదుట మదగజము వింధ్య పర్వతచిహ్నమును దాల్చుచున్నది.

కల్పాంతకాల కబలీకృత సర్వగాత్రో
గాత్రో బిభర్తి సుతరాం పరమాణురూపం।
సంవర్తపూర్వసమయే బిభరాంబభూవ ।
రేఖా జాతరూప ధరణీధర సన్నిభత్వమ్. 9

అవతారిక—మహద్వస్తువునకు లఘుత్వాపాదన విధానమునందలి కల్పాంత కారణమున కుదాహరణమును జూపుచున్నాఁడు.

తా॥ ఏపర్వతము స్థితికాలమున మేరుపర్వతముతోఁ దుల్యమైనరూపము గలదో యాపర్వతము ప్రళయకాలముచేఁ గృశింపఁ జేయఁబడిన యాకృతి గలదియై మిక్కిలి పరమాణుస్వరూపముఁ దాల్చుచున్నది.

విశ్వకభం రాస్థిత పదార్థ సమీక్షణోత్క స్స్వర్లోక మా
ర్గ చర ఖేచరకామినీనామ్। అభ్యాగతో నయనవర్త్మ మహా
చలోఽయం సత్యం బిభర్తి పరమాణు సమస్వరూపమ్. 10

అవ—దూరావలోకమున కుదాహరణము.

తా॥ భూలోకమందలి వస్తుసముదాయమును జూడవేడుకఁ గొనిస్వర్గమార్గమునసంచరించుచున్న దేవకామినులయొక్క నేత్రమార్గమును బొందిన యీమహాపర్వతము నిజముగాఁ బరమాణుస్వరూపమును దాల్చెను.

కల్పాంతకాల ధరణీధరణ ప్రవృద్ధో
కోలాధిరాజ తను మానవిలోకనేన।
శైలో బిభర్తి పరమాణు సమత్వ మేవ।
సర్వస్యలాఘవ మహో! గురుసన్నిధా స్యాత్. 11

అవ—గురువస్తు సాన్నిధ్యమున కుదాహరణము.

తా॥ ప్రళయకాలమునందు గొప్పపర్వతమయిన నాదివరాహమూర్తియొక్క దేహాగౌరవమును జూచుటచేఁ బరమాణుస్వరూ ప

ముఁ దాల్చుచున్నది. ప్రతివస్తువునకును గొప్పవస్తువుయొక్క సాన్నిధ్యమున నల్పత్వము గలుగుచున్నదికదా?

పరమాణుతనో రగ్రే కీటికా వారణాయతే।
“వారణోఽపి సువర్ణాద్రి మానతః కీటకాయతే” 12

అవ.—పూర్వవిషయమునే ధ్రువపరచు చున్నాఁడు.

—“కీటికావారణాయతే” అనునది సమస్య—

తా. పరమాణువుయొక్క యాకృతియెదుటఁ గీటకము సేనుఁగువలె నాచరించుచున్నది. ఏనుఁగు మేరుపర్వతముయొక్క ప్రమాణమునెదుట నల్పకీటకమువలె నాచరించుచున్నది.

మహాద్రి శిఖరస్థానే వారణః కీటికాయతే।
సాధుచిత్తానుమానేన మహాద్రిః కీటికాయతే. 13

తా. గొప్పపర్వత శిఖరప్రదేశమునందేనుఁగు చిన్నపురుఁగువలె నాచరించు చున్నది. సజ్జనాంతఃకరణ ప్రమాణము నూహించుటచేఁ బర్వతము కీటకమువలె నాచరించుచున్నది. సజ్జనాంతః కరణము గొప్పవస్తువుగా వర్ణింపఁదగినదని తొల్తఁ జెప్పఁబడినది.

కాళీయాహిం గ్రహవ్యగ్రే యమునాయాంజగన్నిథౌ।
తత్కాలే ఽధోముఖం జాతం విపరీతం జగత్త్రయం. 14

అవ.—విపరీతకల్పమునందలి విష్ణునియధోముఖత్వకారణమున కుదాహరణము.

తా. సకలలోకములను గుక్షియందుఁ దాల్చిన శ్రీకృష్ణుఁడు యమునానదియందుఁ దలక్రిందగునట్లు గాళీయసర్పముఁ బట్టనుంకిఁపఁగా నాసమయమున ముల్లోకములును దలక్రిందాయెను. ఇట్లనే విష్ణుని యధోముఖత్వ గారణములు యదోచితముగాఁ గల్పించుకొనునది “విపరీతం జగత్త్రయం” అనునది నమస్య”

త్వన్ముఖ స్యాబ్ధిసంక్రాంతా “ధూమవర్తి రధోముఖీ”

భాతి యాస్త్రీవ పాతాలం పవిత్రయితు ముజ్జ్వలా॥ 16

ఓయీ! నీయజ్ఞసంబంధమగు ప్రకాశమానమగు ధూమరేఖ (ప్రతిబింబస్వరూపముచే) సముద్రముం జొచ్చి భూనభోంతరాళములం గప్పివేయుటచే స్వర్గమర్త్యలోకముల మాత్రమెగాక) పాతాళలోకముం గూడ పవిత్రింపం జేయుటకై తలక్రిందైనదై పోవుచున్నదివలె నున్నది యని యుత్ప్రేక్ష. "దూమవర్తి రధోముఖే యనునది సమస్య" ధూమమున కధోముఖత్వమసంభవము. అవిచ్ఛిన్నముగ నీవొనరించుక్రతువులచే ముల్లోకములును పవిత్రము లయ్యెనని ప్రధానాశయము. ఇట ప్రతిబింబస్వరూప కల్పనముచే సమాస్యాపూరణముదాహరింపఁబడియె.

శ్లో. రాత్రౌ చంద్రోదయే తోయప్రతిబింబిత విగ్రహః
లోకై రేకోఽపి కోకోఽయం సద్వితీయ స్సమీక్ష్యతే.

అవ—నీటియందు యుగ్మత్వకల్పనమున కుదాహరణము—

తా॥ రాత్రియందుఁ జంద్రోదయముకాఁగా నీటఁబ్రతిబింబించిన స్వరూపముగల చక్రవాకమొక్కటి యయ్యునింకొక దానితోఁ గూడినట్లు కనఁబడుచున్నది.

శ్లో॥ పూర్వాద్రి రత్నభి త్త్యంత ర్జాతార్క ప్రతిబింబతః।
శంక్యతే శత్రుకాంతాభిః కి ముదేతి రవిద్వయమ్॥ 18

తా॥ ఉదయాద్రియందలి రతనంపుగోడలయందుఁ బ్రతిఫలించిన సూర్యప్రతిబింబమువలన శత్రుస్త్రీలచే నిద్దరు సూర్యులుదయించినారా యనియూహింపఁబడుచున్నది.

—లక్షణము—

శ్లో॥ చంద్రాంధకార రవికీర్తి కుకీర్తి సంధ్యా
రాగాది సంగకృత వర్ణవిపర్యయేణ
దృష్టాంత బద్ధ యది శబ్దతయాపురాణై

ర్వాత్సల్య శోక మధు ఘాత వియోగ మాద్యైః॥ 19

అవ.—సమస్యాపూరణమున కింకనుఁ గలవిధానాంతరములఁ జెప్పుచున్నాఁడు.

తా॥ చంద్రుఁడు, కారుచీకటి. సూర్యుఁడు, అపకీర్తి, సంధ్యాకాలము, ఎఱుపు మొదలగురంగులు—వీని సంబంధమువలన సంభవించినవర్ణవ్యత్యాసము, వీనిచేతను, దృష్టాంతమునఁగూర్పఁబడిన 'యది' శబ్దముచేతను, పురాణకథలచేతను. వాత్సల్యము, దుఃఖము, కల్లుదాగుట, కొట్టుట, వియోగము, మదించుట, వీనిసంబంధము వలనఁ గలుగుభావములచేతను సమస్యలఁబూరింపవలయును.

శ్లో॥ స్వప్నేంద్రజాలిక మతిభ్రమచిత్రమాయా
మంత్రౌషధీమణి తపఃపదభంగభావాత్
శౌర్యోద్యమస్మ వాంఛిత మనోగతి పుణ్యదేవ
ప్రశ్నోత్తరా దపి సమానవిభిన్నసాధ్యాత్॥ 20

తా॥ స్వప్నము, ఇంద్రజాలము, మతిచాంచల్యము, చిత్రకర్మ, మాయ. మంత్రము, ఓషధి, మణులు, తపము, పదభంగము, శౌర్యాతిరేకము, కోరిక, మనస్సంచారము. పుణ్యము, దేవుఁడు, ప్రశ్నోత్తరము, సమానమున వేరుచేయఁబడిన సమస్య, వీనితోసంబంధించినభావములవలనను సమస్యలంఁ బూరింపవచ్చును.

శ్లో॥ శ్రీహాటకేశ్వర జగత్త్రలయ గ్రహాస్త పాథోధి మంథ
సమయ ప్రతిబింబబాహ్వైః।సంగ్రామచక్రపురచందనశస్త్రపాతై
శ్చండీశ సద్మ ఘురుతాభి రథోపమానైః॥ 21

తా॥ మఱియు-పాతాళవాసియగు హాటకేశ్వరుఁడు, జగత్త్రయము, గ్రహాస్తమయము, సముద్రమథనకాలము, ప్రతిబింబము యుద్ధము, పట్టణములు, చందనవృక్షములనెడు శస్త్రప్రహారములు. శివుఁడు, గృహములు, గౌరనము, ఉపమానములు వీనిచేతను సమస్యలఁ బూరింపవలయును.

యద్దుర్ఘటం భవతి తత్ప్రకటం పటీయా
నౌచిత్య చింతిత పదం పరిపూరయే ద్యః।
పూర్వోక్త పద్యగదితై రుపదేశభారై
రేతై రితిస్మ కవికల్పలతాకృ దాహ॥ 22

ఏసమస్యసులభముగపూరింపననుపడదట్టి దాని నాయార
సాదులకుచితరీతి నాలోచింపబడినపదసముదాయము గలుగునట్లు
పూర్వశ్లోకోపదిష్టములగు సమస్యాపూరణోపాయములచే నెవ్వడు
స్ఫుటముగఁ బూరించునో (యాతడు) సర్వసమర్థుఁడయ్యెడునని కవిక
ల్పలతాకారుని (తన) యొక్క ప్రతిధానాశయమనుట. సమస్యాపూ
రణోపాయలక్షణము లిట్లునిరూపించి క్రమముగా నిందుఁగొన్నిటికి
లక్ష్యములు నుదాహరించుచున్నాఁడు.

కృష్ణరక్తాదయోవర్ణాశ్చంద్రేణ శ్వేతాఃక్రియంతే-యథా

శ్లో॥ ఉల్లస త్తుహినజ్యోతి ర్ద్యుతి విద్యోతితో ఽభితః।
కైలాస శైలసంకాశః కాశతే వింధ్యభూధరః॥ 23

అవ—చంద్రసంబంధముచే నల్లని వస్తువు తెల్లనగుట కుదా
హరణము.

తా॥ విస్తరించుచున్న చంద్రకాంతిచే నంతటఁ బ్రకాశింపఁజే
యఁబడిన వింధ్యపర్వతము కైలాసతుల్యముగాఁబ్రకాశించుచున్నది.

‘జపాపుష్పం జాతిసమం’ ‘సువర్ణం రజతప్రభమ్’
సుధాకర కరస్పర్శా ద్భాతి చందనవ న్మసీ॥ 24

ఎఱుపువస్తువు దెల్లనగుటకు—చంద్రకిరణస్పర్శమువలనదాసాని
పుష్పము జాజిపూవుతోఁ దుల్యముగను, బంగారు వెండివలెను, మసి
చందనమువలెను బ్రకాశించుచున్నవి.

‘కైలాసో వింధ్యసంకాశః’ ‘కర్పూరః కజ్జల ప్రభః’
‘జపా తాపింఛగుచ్ఛశ్రీః తమసా భాతి లింపితా॥ 25

అంధకారహేతువుచే నల్లనగుటకు—

తా॥ అంధకారముచే నావృతమైనట్టి కైలాసము వింధ్యపర్వత సదృశముగను, కర్పూరము కాటుకవలెను, దాసానిపుష్పము తాపింఛపుష్పగుచ్ఛమువలెను బ్రకాశించుచున్నవి.

కజ్జలం కుంకుమ చ్ఛాయంజాతీపుష్పం జపాసమం
సువర్ణం పద్మరాగశ్రీ ప్రభా తార్క్ష్య ప్రభా వృతమ్॥ 26

అవ—బాలసూర్యునిచే కృష్ణ శ్వేతాదివర్ణము లెఱ్ఱనగుటకు

తా॥ ఉదయకాలమునందలి సూర్యకాంతిచే నావరింపఁబడినట్టి కాటుక కుంకుమమువలెను, జాజిపుష్పము దాసనపుష్పమువలెను, బంగారు పద్మరాగమణి కాంతిగలదిగను బ్రకాశించెను. ఇట్లనే యన్నివస్తువులకును జంద్రాదికాంతులచే వర్ణవైపరీత్యమును గల్పింపవలయును. ఆచంద్రాదులకే వర్ణవైపరీత్యమును కల్పింపవలయునేని కీర్తిప్రతాపాదులచే కల్పింపవలసియుండును.

స్వర్ధునీ సలిల సన్నిధి స్ఫుర త్త్వావకీన ఘనకీర్తిమండలైః
విస్తృతై స్త్రిజగతి క్ష్మాపతే శీతరశ్మి రివ వీక్ష్యతే రవిః॥

అవ—కీర్తిచే సూర్యునకు విపరీతవర్ణాపాదనోదాహరణము.

తా॥ ఓరాజా! గంగాజలముల వలె నిర్మలముగాఁ బ్రకాశించుచున్నట్టియు, ముల్లోకములయందు వ్యాపించినట్టియు, నీయధికకీర్తిసమూహములచే సూర్యుఁడు చంద్రునివలెఁ జూడఁబడుచున్నాఁడు.

మేదినీదయిత తావకై ర్యశ స్సంచయై రుపచితై స్సమంతతః।
క్షీరనీరనిధి సోమకోమలై ర్జాయతే రజతకాంతి కజ్జలమ్॥ 28

అవ—కీర్తిచే నితరవస్తువులు వెల్లనగుటకు.

తా॥ ఓరాజా! అన్నియెడలను వ్యాపించినట్టియు. పాలసముద్రముతోడను, చంద్రునితోడను సమానమైనట్టియు, నీసంబంధమగుకీర్తిసమూహములచేరజతకాంతిగల కాటుకసంభవించుచున్నది.

నల్లనికాటుకకూడ నీకీర్తిచే తెల్లబడుచున్నదనిభావము.

హిమాద్రిసదృశో మేరు ర్భాతి కర్పూరపూరవత్
భూమిపాల భవత్కీర్త్యా శుభ్రితే భువనత్రయే॥ 29

ఓ రాజా! నీకీర్తిచే లోకత్రయము పరిశుభ్రమైనదై(తెల్లనిదై) చేయఁబడగా హిమవత్పర్వతముతో సమానమై మేరుపర్వతము కర్పూరమువలె ప్రకాశించుచున్నది.

కుకీర్త్యాయథా—

భూమిపాల భవదీయ విద్విష న్మేదినీపతి కుకీర్తి పంక్తిభి,
ప్రావృషేణ్యజలవాహకాంతిభిః శ్యామలో జయతియామినీపతిః॥

ఓరాజా! వర్షాకాలమేఘములవలె నల్లనికాంతిగల నీశత్రు రాజులయపకీర్తియనెడు బురదచేఁ జంద్రుఁడు నల్లనివాఁడై ప్రకాశించుచున్నాఁడు.

అన్యవస్తునామపియథా—

మేదినీదయిత తావకద్విష త్రోష్వన్మిష ద్గురుత రాయశ శ్శతైః।
అంధకారనికరై రివోద్ధతైః కుంకుమం మృగమదాయ తేతరామ్॥

ఓరాజా! నీశత్రులరాజులయొక్క మహాత్తరములగు నపకీర్తులచేత నుద్ధతములగు చీకట్లుచేతనువలె కుంకుమము కస్తూరివలె (నల్లగా) నున్నది.

హిమాద్రి ర్వింధ్యబంధుశ్రీః స్వర్ణం మరకత ప్రభమ్
ధరాధవ భవద్ద్వేషి కుకీర్తి ప్రసరై ర్బభౌ॥ 32

ఓధరాధిపా! నీశత్రురాజుల యపకీర్తిప్రసారములచే హిమవత్పర్వతము వింధ్యపర్వముతో సమమగుశోభనుగలిగియున్నది. బంగారమింద్రనీలమాణిక్యమువలె (నల్లని) కాంతిగలదియగుచున్నది.

పూర్వభూధర శిరస్తటచర స్సాంధ్యరాగ పటలైః పరావృతః।
దృశ్యతా మిహ విభావరీ ముఖే "విద్రుమ ప్రతినిధిస్సుధానిధిః॥" 33

సంధ్యాకాలముచే వర్ణవ్యత్యాసమునకు—ఉదయపర్వతశిఖరప్రదేశములసంచరించుచున్నట్టియు సంధ్యాకాలమునందలి ఎఱుపుచేనావరింపఁబడినట్టియు చంద్రుఁడు రాత్రిప్రారంభమునపవడముతోసమముగ(ఎఱుపుగానసుట) ప్రకాశించుచున్నాఁడు. :—

కాంతకోప పర వామలోచనా లోచనాంత విత తారుణ ద్యుతౌ।
సాంధ్యరాగ పటలే సతి క్షణం "కజ్జలం భవతికుంకుమోపమమ్"

ఎఱుపు మొదలగురంగులయొక్క సంబంధవలన గలిగెడు వర్ణవ్యత్యాసమునకు-తనప్రియునెడఁ గోపించిన వనితయొక్క నేత్రాంతములవలె నెఱ్ఱనయిన సంధ్యారాగములు ప్రసరించుటచే నాసమయమున కాటుక కుంకుమమువలె(నెఱ్ఱగా)ప్రకాశించుచున్నది. :—

విద్రు మారుణ బింబోష్ఠ ప్రభా పాటలిత ద్యుతిః।
వదనే తవ తన్వంగి "కర్పూరః కుంకుమాయతే॥" 35

ఓసుందరీ! పవడమువలె నెఱ్ఱనయిన దొండపండువంటి నీయధరోష్ఠముయొక్క కాంతిచే నెఱ్ఱనికాంతిగలదై నీవదనమునందు కర్పూరము కుంకమమువలె నాచరించుచున్నది.—

స్వర్ణం సిందూరపూరశ్రీ కర్పూరం పద్మరాగరుక్।
జపాకుసుమ సంకాశై స్సంధ్యా రాగ భరై రభూత్॥ 36

దాసెనపువ్వువలె నుండుసంధ్యాకాల రక్తిమములచేత (పచ్చని) బంగారము సిందూరపూరముయొక్క శోభవంటి శోభగలదియు (తెల్లని) కర్పూరము పద్మరాగమాణిక్యములయొక్క కాంతివంటి కాంతిగలదియునయ్యెను..

శ్లో॥ శశిమకుట లలాటే శైలజా గండపాలీ, విగళిత మృగనాభి వ్యక్త ఘర్మాంబుసిక్తః।"సమజని నరకారి శ్యామలో యామినీశః;" జగతిమలినసంగాత్ కో న మాలిన్య మేతి? ॥ 37—

పార్వతియొక్క చెక్కులనుండి జారుకస్తూరియందుఁ దో

చు స్వేదబిందువులచేఁదడుపఁబడిన శివునినొసటయందు చందురుఁడు కృష్ణునివలె నల్లనివాడయ్యెను; లోకమున మలినవస్తు సంబంధముచే నేదిమాలిన్యమును బొందదు? "సమజనినరకారిశ్యామలో యామినీశః" (చందుడుకృష్ణునివలె నల్లనివాడయ్యెను) అనునదిసమస్య.

మసృణఘుసృణ పంక ప్రక్రియా భంగి జాగ్ర త్కుచకలశ విలాసైః కుందచం ద్రోజ్జ్వలో ఽపి। "అగమ దరుణభావం కామినీ కంఠ హారో।" జగతి భవతి రాగో రాగిసంగా న్నకస్య॥. —38

సమస్య—"అగమదురణభావకామినీ కంఠహారః॥"

ఒకానొకస్త్రీ కంఠమునధరించిన ముత్తెములపేరు ఎఱుపుఁదనమునొం దెను."—మృదువగుకుంకుమ పంకముయొక్కరచనాప్రకారములచేఁ బ్రకాశించుచున్నకుచకుంభ విలాసములచే, (నొకానొక) వనితయొక్క కంఠమండలి ముత్తెములపేరు చంద్రుఁడు, మొల్ల మొగ్గలువీనివలె స్వచ్ఛమయినదయయ్యును నెఱ్ఱగాప్రకాశించెను! లోకమునననురక్తుల (రక్తవస్తువుల) సంబంధముచే నెవ్వనికనురాగము (ఎఱుపుఁదనము) గలుగదు?

త్రిదశపతి పుత్రీ మౌక్తిక వ్యక్తభంగీ నిలయ వలయమాలా కాంతిజాలావలీఢః। "హిమరుచి రుచి రాసీ న్నీల కంఠ స్య కంఠో" భవతి విమలయోగా న్నిర్మలత్వం న కస్య॥ 39

సమస్య:—"హిమరుచిరుచిరాసీన్నీలకంఠః" (శివునియొక్క కంఠము చంద్రునివలెఁ దెల్లనికాంతిని కాంతిగలదియయ్యెను; ముత్తెముల కూర్పుచే నేర్పడినపేటలతోకూడియున్న పార్వతీదేవి యొక్క హస్తముల కంకణరూపకముగ ధరింప బడిన మౌక్తికహారములయొక్క కాంతి పుంజములచే (ఆలింగనసమయమందు)నావరింపఁబడిన గరళకంఠునికంఠము చందురునివలెఁ దెల్లనికాంతిగలదయ్యెను; లోకమున నిర్మలవస్తుసంయోగముచేఁ దేనికినిర్మలత్వము కలుగదు?॥.

అత్రోచ్చైః స్ఫూర్జ దభ్రంలిహ గృహావలభీ వర్య వైడూర్య నిర్యత్
జ్యోతి ర్వ్యాతపరిపాత వ్యతికర విధురీభూత శోభాభిభూతః।
"కాలిన్దీ కాలకాంతి స్సమజని రజనీజీవిత స్యాధినాథః"
ధత్తే కోవా కలావా నపి హి న మలి నాసంగతః కశ్మలత్వమ్॥ 40

సమస్య:—'కాలిన్దీకాలకాంతిస్సమజనిరజనీజీవితస్యాధినాథః'
(చంద్రుడు యమునానదివలె నల్లనికాంతిగలవాఁడయ్యెను.)

ఈపట్టణమునందున్నతములై యాకాశమునొరయుచుండు నిండ్లయొక్క వలభీభాగములఁ (గృహమునకుకప్పైన నంకగదూలము అనినిఘంట్వర్థము) చెక్కఁబడిన వైడూర్యమణులనుండి బయలువెడలి ప్రసరించు పరస్పరవర్ణసమ్మేళనముచేవికలమగునల్లనిశోభచే తిరస్కరింపబడినచంద్రుఁడుయమునానదివలె నల్లనివాఁడయ్యెను, షోడశకళాపరిపూర్ణుండైయగునెవ్వఁడు(సర్వశాస్త్రపారంగతుఁడైనయెవ్వఁడుఅనిపరాంతరము) చంద్రుఁడుఅని ప్రకృతార్థము మాలిన్యసంగముచే మలినుఁడుకాఁడు?.

అహో రాహుగ్రహ గ్రస్త సమ స్తోజ్జ్వల మండలః।
"ఇందుః కజ్జలబిందుశ్రీ" ర్గ్లానిః కస్య న విప్లవే॥. 41

రాహుగ్రహముచే భక్షింపఁబడిన సంపూర్ణబింబముగల చంద్రుఁడు కాటుకబొట్టువలె ప్రకాశించెను; ఆపదలయందెవ్వనికి వైవర్ణ్యముగలుగదు? సమస్య.—"ఇందుఃకజ్జలబిందుశ్రీః" (చంద్రుడు కాటుకబొట్టువలె నున్నాఁడు)

దృష్టాంతబద్ధయదిశబ్దతయాయథా :—

ప్రతీచ్యాం యది మార్తాండః సముదేతి స్ఫురత్కరః।
తదా సంజాయతే నూన మగ్ని స్తుహినశీతలః॥ 42

దృష్టాంతమునఁ గూర్పఁబడిన"యది" (తెలుగున"నిట్లైనచో" యనునర్థమిచ్చు) శబ్దముచే సమస్యాపూరణమున కుదాహరణమెట్లనిన;—
ప్రకాశమానములయిన కిరణములతోఁగూడిన సూర్యుఁడుపశ్చిమదిశ

యం దుదయించునేని, యప్పుడు అగ్నిహోత్రుఁడు మంచువలెఁ జల్లని వాడయ్యెడిని, అనగానుభయమున సంభవమగుట.

సమస్య :—"అగ్నిస్తుహిమశీతలః" (అగ్నిహోత్రుఁడు మంచువలెచల్లనివాఁడు)

పురాణచరిత్రైర్యథా :—

అగస్త్యముని నిష్పీత నిశ్శేష జలమండలాత్।
అహన్యతి మహా శుష్కాత్ "సముద్రాద్ధూళి రుత్థితా॥ 43

పురాణగాథలఁ జెప్పుటచేసమస్యాపూరణమునకుదాహరణము అగస్త్యమహర్షిచే జలమంతయు నిశ్శేషముగ పానముచేయఁబడఁగా ననంతరమున సూర్యకాంతులచే నెండిపోయిన సముద్రమునుండి దుమ్ములేచెను. ఇంవగస్త్య చరిత్రము రాపుణప్రసిద్ధము.

సమస్య "సముద్రాద్ధూళిరుత్థితా" (సముద్రమునుండి దుమారము బయలుదేరెను.)

వాత్సల్యాద్యథా :—

అతుచ్ఛ వత్స వాత్సల్య పిచ్ఛిలీకృత చేతసా।
జననాం మన్యతే ఒత్యర్థం వ్యాఘ్రస్సౌమ్యవపుః క్షమీ॥44

వాత్సల్యముచేఁబూరించుట కుదాహరణము :—

సమస్య: "వ్యాఘ్రస్సౌమ్యవపుఃక్షమీ" (పెద్దపులి భయంకరముగానియాకృతిగలదియు, నోరిమిగలదియునగుచున్నది)

అత్యధికమగు పుత్రప్రేమచే వ్యాప్తమగు చిత్తముగల పులి భయంకరముగాని యాకృతిగలదిగను, ఓరిమిగలది గనుదలంపబడుచున్నది.

శోకేన మధునా ఘూతేన వియోగేన మాదేన చ సమస్యాపూర్యతే యత ఏభి ర్వ్యాప్తః పుమా న్విపరీత మాచరతి। స్వప్నే ఒఘటమాన మపి ఘటతే। భో! జ్యోతిషకళా కుశల! స్వప్నే దృష్టమిదం త్వాం

విచార యేత్యాది కల్పనీయమ్। ఇంద్రజాలేన మతిభ్రమేణ చిత్రేణ చ భో! చిత్రకర! ఈదృక్చిత్రం లిఖేతి వాక్యం రచనీయమ్। మాయయాఽపి విసదృశం సంభావ్యమ్. మణిమంత్రౌషధీనాం ప్రభావేన చ తపసాఽపి సర్వం సాధ్యతే। "యతః" యద్దుర్ఘటం యద్దురాపం యచ్చ దూరే వ్యవస్థితమ్। తత్సర్వం తపసా సాధ్యం తపోహి దురతిక్రమమ్॥

ఇటులనే శోకము, కల్లుత్రాగుట, ఘాత, వియోగము, పిచ్చి వీనిచే నావేశితుఁడగువాని వాక్యసందర్భముచే సమస్యలఁ బూరింపవగును. వీనితోఁ గూడినవాఁడు లోకవిపరీతములగు కార్యములనాచరించును. కలలోఁ గూడ రానివస్తువు కూడ గలదు. జ్యోతిష్కునిఁ జూచి ఓయీ నేను కలలో నిది చూచితిని ఫలమేమైయుండునో విచారింపుము" అని కల్పించి స్వప్నవృత్తాంతము ననువదించి సమస్యాపూరణము కావింపఁదగును. మఱియు, నింద్రజాలము, మతిచాంచల్యము, చిత్రలేఖనము, వీనిచేఁ గూడ సమస్యలఁ బూరింప ననువుపడును.

ఓయీ! చిత్రకారుఁడా! ఈమాదిరిబొమ్మను వ్రాయుము" అని లోకవిపరీతవిషయమును వర్ణించి సమస్యాపూరణము చేయఁదగు. మాయచే నిశ్లేవిలక్షణభావము కల్పింపదగును. మణిమంత్రౌషధుల ప్రభావ వర్ణనముచేతను తపోమహిమాను వర్ణనముచేతను నెట్టిదుర్ఘటసమస్యలనైనను సంఘటింపవచ్చును. విలసన :—ఏదిదుర్ఘటమో, యేది పొందశక్యముగానిదో; యేదిదూరస్థమగుచున్నదో; అట్టిది సర్వమును తపోమహిమచే సాధింపఁదగుచున్నది. "తపస్సతిక్రమింపఁ దరముగానిదిగదా. అని చెప్పఁబడినదనుట... వీనిమూలమునఁ బూరింపబడిన లక్ష్యములిందు గ్రంథవిస్తరభీతి నుదాహరింపఁబడలేదని తోఁచెడిని. ముందుజెప్పఁబోవు సమస్యా కుసుమమునందు వీనికుదాహరణములఁ గమనించునది.

పదభంగేనయథా—

అయం మృగ స్సమాయతి "మృగాత్ సింహః పలాయతే"।
ఇతో వేగాత్ పలాయస్వ త్వరితై స్త్వరితైః పదైః॥ 46

పదముయొక్క ప్రకృతిపత్యయవిభాగము చేయఁగా వచ్చిన యర్థాంతరముచే సమస్యలఁ బూరించుట కుదాహరణములు.

సమస్య—మృగాత్ సింహఃపలాయతే- లేడివలన (జంతుసామాన్యమువలన యని కూడ చెప్పవచ్చును) సింగము పాఱిపోవుచున్నది.—

ఇందు (మృగానత్తీతి) మృగాత్=మృగములను భక్షించునట్టి సింహః=సింగము, తే=నీయొక్క, పలాయ=మాంసముకొఱకు, పలాయతే=పరుగెత్తుచున్నది. ఇట్లు పంచమీవిభక్త్యంతమైన "మృగాత్" అను పదమును విశేషవిభాగము చేయగా వచ్చిన యర్థముచే సమస్య పూరింపఁబడినది. మృగములఁ దినునట్టి సింహమనెడి యీ మృగము నీమాంసముకొఱకు (ఇదిగో అని పురోవస్తు నిర్దేశ్యము) వచ్చుచున్నది; గనుక నింతకంటె మిక్కిలి వేగముగా పరుగెత్తుము అని పద్యభావము.—

శౌర్యోష్మణా వాంఛితేన, మనోగత్యా, పుణ్యేన,దుర్ఘటమపిఘటతే దేవప్రసాదే నాసాధ్య మపి సాధ్యతే—యథా.—

నిశ్శ్రీకోఽపివిభో! విభాతసమయే పశ్య త్యవశ్యం పుమాన్।
య స్త్వత్పద్మసమాన మానన మసౌ స్యా దిందిరా మందిరం
దేవోల్లాసికిముస్తుమస్వదవరంయస్యప్రసాదోద్భవైః।
మూకోజల్పతినంశృణోతి బధిరః పంగుర్నరీ నృత్యతి॥ 47

మఱియు శౌర్య విశేషముఁ కోరిక, మనోగతి, పూర్వపుణ్యము వీనిచే కూడ సమస్యలను బూరింపవచ్చును. దేవుని యనుగ్రహముచేకూడ దుర్ఘటములగు సమస్యలఘటింపవచ్చును. అదిమెట్లనిన:-

సమస్య-"మూకో జల్పతిసం శృణో తిబధిరః పంగుర్న రీనృత్యతి"

మూగవాఁడు వాచాలుఁడగుచున్నాఁడు, చెవిటివాఁడు వినుచున్నాఁడు కుంటివాఁడు నాట్యము చేయుచున్నాఁడు.—

ఓస్వామీ! దరిద్రుఁడయిన నెవ్వఁడు ప్రాతఃకాలమున నీపద్మమువంటి ముఖమును తప్పక చూచుచున్నాఁడో యాతఁడు లక్ష్మికి వాన స్థానమగుచున్నాఁడు. సమస్తజీవకోటియొక్కయు దేహముల యందు నిండియుండెడు మహాత్మా! యెవ్వని యనుగ్రహా విర్భావములచేత మూగవాఁడు(కూడ) వాచాలుఁడగుచున్నాఁడో చెవిటివాఁడు వినుచున్నాఁడో, కుంటివాఁడు (కూడ) నాట్యము చేయుచున్నాఁడో (అట్టి) నీకంటె నన్యమగు నెవ్వనిని స్తుతింతుము.

ప్రశ్నోత్తరేణయథా:—

కస్తూరీ జాయతే కస్మాత్? కో హంతి కరిణాం కులమ్।

కిం కుర్యాత్ కాతరో యుద్ధే? మృగాత్ సింహః పలాయతే.

ప్రశ్నోత్తరములచే సమస్యా పూరణమున కుదాహరణము:

కస్తూరి దేనివలనఁ బుట్టుచున్నది? ఏది ఏనుగుల గుంపును సంహరించును? యుద్ధమున భయముఁ గొన్నవాఁడేమిచేయును? అను నీమూడు ప్రశ్నలకును "మృగాత్ సింహః పలాయతే" లేడివలన లేక మృగసామాన్యమువలన సింహము పారిపోవుచున్నది; అను నర్థమిచ్చు సమస్యయందు గల మూడు పదములును వరుసగ (మృగాత్, మృగమువల్ల) (కస్తూరి పుట్టుచున్నది) సింహః=సింగము (ఏనుగుల గుంపును చంపును) పలాయతే=పరుగెత్తును, (యుద్ధమునుండి భయపడినవాఁడు.) అని సమాధాన వాచకములగుచున్నవి.

సమస్యాయాం యత్సాధ్యం తత్ క్వచి త్సమాసేన భిన్నం క్రియతే:—యథా.—

కర్పూరపూరచ్ఛవివాదవిద్యాసంవావదూకద్యుతిశుభ్రితాభ్రే

ఇందోర్నృప! ద్వేషితమోవితాన
"సూర్యోదయే రోదితి చక్రవాకీ"॥ 49

సమస్యయందెయ్యది (అర్థవైపరీత్యము) కలుగకుండ పోసుగు బడి చేయ దగియున్నపదమో దానిని సమాసముచే విడదీసిసమస్యను బూరించుట కుదాహరణము.

సమస్య.—"సూర్యోదయేరోదితి చక్రవాకీ" సూర్యోదయము కాగా చక్రవాకపక్షి ఏడ్చుచున్నది.

ఓ రాజా! శత్రువుల నెడు చీకట్లకు సూర్యునివంటివాఁడా! కహ్లార సమూహముయొక్క కాంతితో వాదము చేయఁజాలిన (తెల్లని) కాంతిచే స్వచ్ఛముగాఁ జేయబడిన ఆకాశముకల— (చంద్రునియొక్క) ఉదయము కాఁగా చక్రవాకపక్షి యేడ్చుచున్నది. (చంద్రచక్రవాకములకు పరస్పర విరోధము ప్రసిద్ధము) ఇందు సూర్యోదయే అను సమాసమున సూర్య అనుపదమును విడదీసి వెనుక సమాసముతోఁ గలిపి సంబోధనారూపముగ నొనర్చినాఁడు గనుక సది విభిన్నార్థ్యము.

హాటకేశ్వర నమస్కారేణ స్వర్గలోకావతారః। జగత్ప్రలయే నమర్త్యలోకావతారః, గ్రహాస్తేన నభోలోకావతారశ్చ॥ యథా

హాటకేశ్వర యాత్రాయాం శివరాత్రి మహోత్సవే।
సురేంద్రాదిభి రాయాతైః "స్వర్గః పాతాల మాయయౌ" 50

పాతాళలోకవాసియగు హాటకేశ్వరస్వామిని సేవించుటకై స్వర్గలోకము పాతాళలోకమునకుఁ దిగుట, ప్రలయ సమయమున మనుష్యలోకము (పాతాళలోకమునకు; దిగుట) గ్రహాస్తమయముచే ఆకాశలోకము పాతాళలోకమునకుఁ దిగుట! (వర్ణించి సమస్యలను బూరింప వచ్చును. అందు మొదటి యుపాయమున కుదాహరణము.

పాతాళదేవుండగు హాటకేశ్వరస్వామియొక్క యాత్రారూప

మైన శివరాత్రి మహోత్సవ సమయమందు వచ్చిన దేవేంద్రాదిదేవ తాబృందములచే స్వర్గలోకము పాతాళముం గూర్చివచ్చెనోయన్నట్లుండెను అనగా స్వర్గవాసులెల్లరు నటకుఁ జనిరనిభావము. (ఇవియుత్ప్రేక్షా భావములని యూహింపవలయును) ఇట సమస్య- "స్వర్గః పాతాళమాయయౌ" (స్వర్గలోకము పాతాళలోకమునకువచ్చెను.) అనివిరుద్ధము.

సంహారఘోర చండీశ కోపాటోపా దుదిత్వరాత్।
జగ త్ప్రళయ కాలేఽసౌ "పృథ్వీ పాతాళ మాయయౌ॥ 15

ప్రళయకారణముచే భూలోకము పాతాళమునకుఁ బోవుట కుదాహరణము:—

సమస్య:—"పృథ్వీపాతాళ మాయయౌ" భూమి పాతాళముం జొచ్చెను, సృష్టిసంహారమునందలి భయకరుడైన పరమేశ్వరుని ప్రవృద్ధమగు కోపావేశమువలన జగత్ప్రళయసమయమున నీభూలోకము పాతాళమున కేగెను.

కదా చిచ్చార భేదేన క్రమా ద స్త ముపాగ తైః।
గ్రహై స్సంభావ్యతే సమ్యక్ "యయౌ వ్యోమ రసాతలం।

గ్రహాస్తమయముచే నాకాశము రసాతలమునకుఁ బోవుట కుదాహరణములు.

సమస్య.—"యయౌవ్యోమరసాతలమ్" అకాశము రసాతలమునకుఁ బోయెను.

సంచారభేదముచే నొక సమయమునఁ గ్రమముగా నస్తమయమును బొందిన గ్రహములచేఁ నాకాశము రసాతలమునకుఁ బోయెనని యూహింపఁబడుచున్నది.

పాథోధి మంథ నారమ్భే సంభేదా ద్దేవనాగయోః।
పృథి (వ్యా)వీం స్వర్గ పాతాళే దృశ్యేతేస్మ సమాగతే॥ 58

అవ—సముద్రమథ ప్రస్తావనమున సమస్యలఁబూరించుట

సమస్య—పృథివ్యాం స్వర్గపాతాళేదృశ్యేతే స్మసమాగతే (స్వర్గపాతాళలోకములు భూలోకమునకు వచ్చినట్లు కనఁబడుచున్నవి)

సముద్రమథన ప్రారంభమున దేవతలును సర్పములును కలసినందువలన భూలోకమునకు స్వర్గపాతాళలోకములు వచ్చినట్లుగా చూడఁబడుచున్నవి.

దర్పణప్రతిమోల్లాసి పయఃపూరే సరోవరే।
ప్రతిబింబ చ్ఛలాదేతత్ "భువి వ్యోమ సమాగతం"॥ 54

అవ..ప్రతిబింబస్వరూపవర్ణనముచే సమస్యఁ బూరించుట కుదాహరణము.

సమస్య..."భువివ్యోమసమాగతం" భూలోకమున కాకాశము వచ్చెను. అద్దమువలె ప్రకాశించుచున్న నిర్మలమగు సరోవరమునఁ బ్రతిబింబరూపముచే వచ్చిన యాకాశము భూమియందుఁ జూడబడుచున్నది.

సంగ్రామధీర వీరాణాం విలోకన కుతూహలాత్।
సమాయాతై స్సురేం ద్రాద్యైః స్వర్గో నభసి దృశ్యతే॥ 55

అవ—యుద్ధవర్ణనముచే సమస్యఁ బూరించుట.

సమస్య—స్వర్గోనభసిదృశ్యతే- (స్వర్గలోక మాకసమున కనబడుచున్నది—

యుద్ధమున ధీరులగు భటులను చూచుటయందలి వేడుకతో వచ్చిన దేవేంద్రాది దేవతాబృందములచే నాకాశమున స్వర్గలోకము చూడఁబడుచున్నది.

శ్రీరామరావణ రణే కపిమండలేన
శస్త్రీకృతై ర్మలయజద్రుమ చక్రవాళైః
లింగ ద్భుజంగమ కులైః పరితః స్ఫురద్భి
స్సంభావ్యతే "నభసి" సర్పపురం ప్రసర్పత్॥ 57

చందనవృక్షపాతమును వర్ణించి సమస్యలంబూరించుటకు

సమస్య:—"నభసినర్పపురంపరిసర్పత్" ఆకసమున పాతాళ లోకముండెను."

రామరావణయుద్ధమందు కపిసైన్యములచే నాయుధములుగా నొనర్పంబడినట్టియు, పరిక్కలనుండి జారుచున్న పాముచుట్టలుగల వియు, నగుసంచిగంధపుతరువులచే (నావరింపబడిన) యాకాశమున నాగలోకము చరించుచున్నదాయనునట్లున్నది,

శ్రీకంఠకంఠ దోర్దండ జటాజూటాహి మండలైః
అహో పాతాళలోకోఽయం స్వర్లోకకలి తాశ్రయః॥58

పరమేశ్వరస్వరూపవర్ణనావిశేషముచే సమస్యాపూరణమునకు దాహరణము—

శివునికంఠము, బాహుదండములు, జటాజూటము వీనియందుగలసర్పసమూహములచేం బాతాళలోకము స్వర్గలోకముననున్నదిగానూహింపంబడుచున్నది.

అభ్రంలిహ గృహవ్యూహ చంద్రశాలా విలాసిభిః
పరనారీగణైః గమ్న్యే మర్త్యలోకో ద్యులోకగః॥ 57

గృహవర్ణనావిశేషముచే సమస్యాపూరణమున కుదాహరణము

సమస్య—,మర్త్యలోకోద్యులోకగః' భూలోకమాకసమును బొందినది- ఆకసమునంటుచున్న మేడలయొక్క శిరోగృహముల యందు క్రీడించువిలాసవంతులయిన స్త్రీపురుషులచే భూలోకమంతరిక్షమునకు బోయెనా (యని యూహింపంబడుచున్నది.)

సుమేరుశిఖర ప్రాంత స్ఫుర ద్దివ్యవధూ ముఖైః
స్ఫురద్భిః పరితః శంకే శతచంద్రం నభస్థలమ్॥ 60

బహువస్తుసమ్మేళనముచే సమస్యాపూరణము—

సమస్య—"శతచంద్రంనభఃస్థలమ్" ఆకసము నూఱుచంద్రుల

రులుకలది.- మేరుపర్వతముయొక్క శిఖరసమీపభాగములయందు సంచరించుచున్న దేవకన్యకల చక్కగా(బ్రి)కాశించుచున్న ముఖములచే నాకసమును నూర్లకొలది చంద్రులుకలదానినిగా నూహించుచున్నాను. ఇట మేరువుప్రకృతవర్ణనీయాంశము.

యుద్ధక్రుద్ధ భట చ్ఛిన్న కుంభికుంభ స్థలోద్గతైః।
ముక్తాఫలగణై ర్మన్యే "దివా తారకితం నభః"

ఉపమానకల్పనముచే సమస్యాపూరణము.

సమస్య—"దివాతారకితంనభః (పట్టపగలాకసమునక్షత్రములతోఁ గూడియున్నది.

యుద్ధమునకోపోద్రిక్తులగుభటులచే ఛేదింపఁబడుచున్నమత్తేభకుంభస్థలములనుండి పైకెగయుచున్న ముత్తెములసమూహములచేనాకసమునుపగటియందునక్షత్రములుకలదానినిగా నూహించుచున్నాను.

య దేత న్మయకాకారి కారికా రత్నపంచకమ్।
కురు తానవగీతేన తేన శ్రవణ పూరణమ్॥ 62

తా॥ సమస్యాపూరణోపాయములఁదెల్పుచు నిదివరలో నేనువ్రాసిన కారికలనైదింటిని నిత్యమునుపఠింపుచు చెవులపండువుగా సమస్యలనుకవులు పూరించుచుందురుగాత !

అథ చిత్ర సమస్యాయాః పూరణోపాయ ఉచ్యతే।
పదై స్సాధారణై రేవ ఛంద స్సంపూరయే ద్యథా॥ 63

తా॥ అనంతరము "చిత్ర" మనుపేరుగల సమస్యలఁబూరించునుపాయముచెప్పఁబడుచున్నది—ఈచిత్రసమస్యలలోసాధారణ శబ్దములచేతనే ఛందస్సును పూర్తికావింపవలసియుండును-ఎట్లనిన—

అశేషజనతా చిత్త చమత్కార నికేతనమ్॥
హారిసింధు స్ఫుర ద్దోర్భిః "కేషాం న కురుతే సుఖమ్" 64

అర్థము.—అశేష....నమ్—అశేష=సమస్తమయిన జనతా=జనస

మూహామురొక్క, చిత్త=మనస్సులయొక్క, చమత్కార=ఆశ్చర్య లక్షుఁ వితతనమ్= స్థానమైనట్టి, హరి.....దిః—=విష్ణుపాదోద్భూతమైన నదియొక్క కాంతి, కేషాం=ఎవరికి, సుఖమ్=సుఖమును, నకురుతే?=చేయదు? గంగానదియందరికిని సుఖమునుకలుగ జేయునని భావము.—ఇందుసమస్య "కేషాంనకురుతేసుఖమ్" అనునది. ఇద్దానిని పూరింపుమనియొకడడిగెననుకొనుడు. ఇయ్యది.-"ఎవరికిసుఖముకలుగ జేయదు? అనెడుప్రశ్నార్థము మీదనందకిని సుఖమునుకలుగ జేయుననని యనుకూలార్థమొకటియు; ‹‹ఎవ్వరికినిసుఖముఁకలుగ జేయదు" అనివ్యతిరేఖముగ నింకొకయర్థమున కలిగి సందిగ్ధస్థితియందున్నది. ఇట్టిసమస్యనుబూరింపవలసినచో మొదటియర్థము ననుసరింపవలయునా లేక రెండవదియగువ్యతిరేకార్థమునా? ఇందేదియోయొకటియనుసరింపఁబడుచో పృచ్ఛకునియభిప్రాయమదికాదేమో; యని నంశయింపవలసివచ్చును. అందుచేఁబూరణమునకు భంగముకలుగును అందుకొఱకు సమస్యయనుకూల వ్యతిరేకార్థములతో నెట్లుసందిగ్ధముగానున్నదో యట్లేపూరణాంశముకూడ సామాన్యశబ్దములతోఁ గూడినదిగా యనుకూలవ్యతిరేకార్థస్ఫూర్తితో నింపుఁగూర్పవలెను. ఇదియే ‹‹చిత్రసమస్య" యొక్క లక్షణము. పైలక్ష్యమునందట్లుస్ఫురించెడు నర్థాంతర మీక్రిందఁదెలుపఁబడుచున్నది.—

అశేష...నమ్=జనులందరికిని చమత్కారమునుకలుగఁజేయు,హరి...దిః-హరి=సింహముయొక్క, సింధు=సముద్రముయొక్క,స్ఫురత్=ప్రకాశించు,రోచిః=తేజము, కేషాం=ఎవ్వరికిని,సుఖం=సుఖమును, నకురుతే=కలుగజేయదు. భయంకరస్వరూపములగు వానింగాంచి యెల్లరునదలి పారుదురనిభావము.—రాఁబోవుశ్లోకములకునిట్లనే రెండర్థములునువివరింపఁబడుచున్నవి.

స్ఫురత్సౌదామినీ కాంత బహుల శ్లాఘనీయ భాః।

కలధౌతరు గత్యంతం కురుతే సుఖసంపదమ్॥ 65

స్ఫురత్....భాః.—స్ఫురత్=ప్రకాశించుచున్న, సౌదామినీ=మెఱపు వలె, కాంత=మనోహరమైనట్టియు, బహుల=అధికమయినట్టియు శ్లాఘనీయ=కొనియాడఁదగిన, భాః=కాంతిగల, కలధౌతరుక్= బంగారముయొక్క కాంతి,అత్యంతం=ఎక్కువగా, సుఖసంపదమ్=సుఖవృద్ధిని, కురుతే=చేయుచున్నది.—

2. స్ఫురత్=ప్రకాశించుచున్న. సౌదామినీకాంత=మేఘమువలె (మెఱపు మగఁడు మేఘుండని కవిసాంప్రదాయము)"మాభూదేవం క్షణమపిచ తేవిద్యుతావిప్రయోగః" యని కాళిదాసు. బహుల=నల్లనైన,శ్లాఘనీయ=ఎన్నదగిన, భాః=కాంతిగల (నల్లనిదియని భావము అసుఖసంపదన్=కష్టపరంపరలను, కురుతే=చేయుచున్నది.—

ఇందునమన్య "కురుతేసుఖసంపదన్" అని. ఇందు "సుఖసమృద్ధినిచేయునని"యొకయర్థమును, కురుతే × అసుఖసంపద"మనివిడుటవలన "కష్టపరంపరలను కలుగఁజేయు"నని యర్థాంతరమును స్ఫురించుచున్నవి.—

జనతా విస్మయాధానం వసుధా సుఖ కారణమ్।
మహసాం చక్రవాలేన వ్యతిభాతే సమన్తతః॥ 66

1 జన... నమ్—జనతా=జనసమూహములకు, విస్మయాధానమ్= ఆశ్చర్యమునుకలుగఁజేయునట్టియు, వసుధా=భూమియొక్క,సుఖ=సుఖమునకు, కారణమ్=కారణమైనవాఁడును (అయి) మహసాం=కాంతులయొక్క, చక్రవాళేన=మండలముతోడ, సమన్తతః=అంతటను. వ్యతిభాతే=ప్రకాశించుచున్నాఁడు (సూర్యుఁడనియర్థము) లేక సుఖకారణమ్=సర్వవిధసౌఖ్యములకును హేతువై,మహసాం=నానావిధోత్సవములయొక్క, చక్రవాలేన=మండలముతోడ, సమన్తతః= అంతటను, వ్యతిభాతే=ప్రకాశించుచున్నది. సర్వసస్యసమృద్ధికీ రెండు

ను ప్రధానహేతువులేగాననివి, రెండును సుఖకారణములనియే చెప్పవచ్చును.

జనతావిస్మయాధానం= జనసమూహమునకాశ్చర్యముకలుగఁజేయువాఁడై, మహసాం=తేజస్సులయొక్క, చక్రవాలేన=మండలముతోడ, వసుధా=భూమికియొక్క, అసుఖ=సుఖములేకపోవుటకు, కారణమ్=హేతువై, సమన్తతః=అంతటను, వ్యతిభాతే=ప్రకాశించుచున్నాఁడు (సూర్యుఁడనియర్థము) ప్రతాపాధిక్యచేతలోకమును ద్వేషింపఁజేయువాఁడనిభావము—

విశదచ్ఛాయయాతీవ విలసత్ప్రాణి సౌఖ్యకృత్।
ఆశ్చర్యశీలా తనురుక్ తనుతే ఽపచితిం సతామ్॥ 67

1 విశదచ్ఛాయయా=తెల్లనికాంతిచేత, అతీవ=మిక్కిలిహెచ్చుగా, విలసత్ ..కృత్-విలసత్=ప్రకాశించెడు, ప్రాణి=జీవులకు, సౌఖ్యకృత్=సౌఖ్యమునుకలుగఁజేయునట్టియు, ఆశ్చర్యశీలా=ఆశ్చర్యముకలుగజేయుస్వభావముకల, తనురుక్=శరీరకాంతి, సతాం=సత్పురుషులయొక్క, అపచితిం=పూజను, తనుతే=చేయుచున్నది.

2 విశద=స్ఫుటమైన, "విశదః పాండురేవ్యక్తే" అని విశ్వకోశము. ఛాయయా=కాంతిచేత, అతీవ=అత్యంతమును, విలసత్ప్రాణి సౌఖ్యకృత్=ప్రకాశించు జీవరాసులయొక్క సౌఖ్యమును ఛేదించునదియు, "కృతీఛేదే" అనిధాతువు, ప్రస్ఫుటమగుసూర్యతేజముప్రాణిసంతాపకారణంబగుననిభావము, ఆశ్చర్యశీలా=ఆశ్చర్యకరమగుస్వభావముకలదియు (నగు) తనురుక్=శరీరకాంతి (సూర్యునియొక్క శరీరకాంతియని సందర్భానుసారముగగ్రహింపవచ్చును) సతాం=నక్షత్రములయొక్క (సత్పురుషులయొక్కయను నర్థాంతరము) అపచితిం=నాశనమును లేకహానిని "భవేదపచితిఃపూజాక్షయనిష్కృతిహానిషు" అనిమేదిని. తనుతే=చేయుచున్నది. సూర్యతేజంబుననక్షత్రముల్ణ

గియుంటపరిత్యక్తము.

సదా విలాససదనం నిదానం పరమశ్రియమ్।
మహాసుఖ లతాబీజం నేత్రయోః కురు తే రతిమ్॥ 68

సదా=ఎల్లపుడును, విలాససదనం=శృంగారచేష్టావిశేషములకు స్థానమైనదియు, పరమశ్రియం=సర్వోత్కృష్టమైన యైశ్వర్యమును గూర్చి, నిదానం=ఆదికారణమైనదియు, మహాసుఖలతాబీజం=గొప్ప సుఖమనెడిలతికుబీజమైనదియు (నయి)నేత్రయోః=నేత్రములకు, రతిం =సంతోషమును; కురు తే=చేయుచున్నది(కర్తృసందర్భానుసారమధ్యాహార్యము)

2 సదా=ఎల్లపుడు,అవిలాససదనం=అలాసములకుస్థానము కానిదియు, పరం=అత్యంతము, అశ్రియం=దరిద్రమునుగూర్చి, నిదానం=ఆదికారణమైనదియుమహా + అసుఖలతాబీజం-మహా=గొప్ప,అసుఖ=అసుఖములనెడి,లతా=లతలకుబీజం=బీజమైనదియు(నయి)నేత్రయోః=నేత్రములకు, అరతిమ్= ఇష్టములేకపోవుటను (బాధను) కురు తే=చేయుచున్నది. (కర్తృసందర్భానుసారము గ్రహింపనగు)

విభాతి విభుతాస్థానం ఘనోపల సితోరుభాః।
మనోరమ పరిభావాసః కలయా లోకసౌఖ్య కృత్॥ 69

1 విభుతాస్థానం=ప్రభుత్వమునకుస్థానభూతుడును, ఘనోపల=వడగండ్లవలె, సిత=తెల్లనైన, ఉరు=అధికమైన, భాః=కాంతిగలవాడును, మనోరమ=మనోహరమయిన, పరిభా=కాంతికి, వాసః=నివాసమైనవాడును, "ఆవాసః" యనియువిడదీయవచ్చును కలయా=శిల్పాదికళలచేత- "కళలచేత"యని చంద్రపరముగా కూడచెప్పవచ్చును) లోకసౌఖ్యకృత్=లోకమునకమితసౌఖ్యప్రదుండును(అయి) విభాతి=ప్రకాశించుచున్నాడు. ఇటచంద్రునిగాని మఱియొకర వ్యక్తినిగాని కర్తగానుద్దేశింపవచ్చును.

2 విభాతి + అస్థానం = ప్రభుత్వమునకుతగనివాఁడును, ఘన + ఉపలసితా + ఉరు + భాః - ఘన = మేఘమువలె, ఉపలసితా = ప్రకాశించు, ఉరు = అధికమైన, భాః = కాంతిగలవాఁడును, మనోరమప్రభా + అవాసః = మనోహరమైనకాంతికి, స్థానముకానివాఁడును, కలయా = కళలచేత, లోకసౌఖ్యకృత్ = లోకముయొక్క సుఖమును చేయించెడువాఁడు (నగు) (కశ్చిత్ = ఒకానొకఁడు (కర్త అధ్యాహార్యము) విభాతి = ప్రకాశించుచున్నాఁడు—

హరిమాతంగ సచ్ఛాయరుచిః పరమ భూషణమ్।
కస్యామోదైక హేతుర్న గోమండల విభూషణమ్॥ 70

1 హరిమాతంగ = దేవేంద్రునిఏనుఁగుతో (ఐరావతముతో) సచ్ఛాయః = సమానమగుకాంతిగల, రుచిః = కాంతిగలవాఁడును, పరమభూషణమ్ = గొప్పఅలంకారమైనవాఁడును, గోమండలవిభూషణమ్ = భూమండమునకలంకారమైనవాఁడును (చంద్రునికర్తగాను ద్యోతించునపుడున భోమండలమునకలంకారమైనవాఁడును) (అగు) కశ్చిత్ = ఒకఁడు) కస్య = ఎవనికి, ఆమోదైకహేతుః = సంతోషమునకు కారణుఁడు, న = కాఁడు? అని పశ్చార్థకము, అందరికిని సంతోషహేతువేయనినిశ్చయార్థము.

2 హరిమాతంగసచ్ఛాయః = విష్ణునితోడను ఏనుఁగు తోడను సమానమైనకాంతిగలవాఁడును (అనగా నల్లనివాఁడనిభావము) పరమ్ = అత్యంతము, అభూషణమ్ = భూషణము కానివాడును, గోమండలవిభూషణమ్ = ఎడ్లగుంపులకలంకారమైనవాఁడు (నగువాడు) అనఁగా పశుప్రాయుఁడనిభావము కస్య = ఎవనికిని, ఆమోదైకహేతుః = సంతోషమునకు ముఖ్యకారణుఁడు న = కానేరఁడు. "కస్యామోదైకహేతుర్న" అనిసమస్య

ఉద్దామ విస్ఫురత్కాంతి కుటిరమ్ గవిః భానతే।
సదామోద పదం చిత్రనిదానం హరివాహనమ్॥

1 ఉద్దామ=అత్యధికముగ, విస్ఫురత్=ప్రకాశించు, కాంతి=కాంతిగలదియు సదా=ఎల్లపుడును, ఆమోదపదం=సతోషమునకుస్థానమైనదియు లేకసత్ + ఆమోదపదం=సత్పురుషులయొక్క సంతోషమునకుస్థానమైనదియునియుం జెప్పవచ్చును. చిత్రనిదానం=ఆశ్చర్యములకాదికారణమైనదియు, హరిచారుభమ్=చంద్రుఁడు లేక సింహమువీనియొక్క కాంతివంటికాంతిగలదియు (నై) గవి=ఆకసమందుఁ లేక స్వర్గమందు, రుచిరమ్=చక్కగా, భాసతే=ప్రకాశించుచున్నది.

2 ఉత్=అధికమైన, ఆమ=రోగములచే, విస్ఫురత్=ప్రకాశించు, కాంత్యా=కాంతిచేత, సదా=ఎల్లపుడును. అమోదపదం=దుఃఖములకుస్థానమైనదియు చిత్రనిదానం=ఆశ్చర్యకారణమైనదియు, హరిచారుభమ్=కృష్ణునియొక్క సుందరమైన (నల్లని) కాంతివంటికాంతిగలదియు(నయి) అరుచిరమ్=సౌందర్యహీనముగా, గవి=భూమియందు, భాసతే=ప్రకాశించుచున్నది.

ఇది కవికల్పలతయం "దర్థాఖ్య" చతుర్థస్తబకమున
"సమస్యాపూరణోపాయ" మను
నాలవకుసుమము.

అర్థస్తబకము 4 ;—

—7. సమస్యా కుసుమము.—

శ్లో అథతిత్థిఖ్యాత కియత్సమస్యా।
పదాంకురం పల్లవితంకరోమి।
యచ్ఛాయ మాశ్రిత్య కవి ర్న వింద్యా।
త్పరిశ్రమం వాఙ్మయమార్గజాతం॥ 1

తా. అనంతరమునఁ దేనినీడ నాశ్రయించి కవిసార్వభౌముఁడు సారస్వతమనెడి మార్గమునఁ జరియించుటవలనఁ బుట్టిన శ్రమను పొందఁడో యట్టిదియు లోకమునఁ బ్రసిద్ధిఁ జెందినదియు నగు కొన్ని

సమస్యాపదములనెడి వృక్షాంకురములను విస్తరింపఁ జేయుచున్నాఁడను.—* ఈగుర్తుల నడుమనున్నది సమస్యగా గ్రహించునది.— ఇదివరలోఁ జెప్పఁబడిన సమస్యాపూరణోపాయ లక్షణముల క్రింది శ్లోకములు లక్ష్యములుగా గ్రహించుకొనునది.

“త్రియామా శతయామాస్యా చ్ఛతచంద్రంనభస్తలం।*
శతేషురేషపంచేషుః భవేద్యూనాం వియోగినాం॥ 2

వియోగులగు యౌవనవంతులకు—రాత్రి నూఱుజాములు గలదిగను ఆకాశము నూఱుగురు చంద్రులు గలదిగను* మన్మథుఁడు నూరుబాణములు గలవాఁడుగను గన్పట్టుచున్నాఁడు. ఇందలి శతశబ్దములు అనంతవాచకములని యోచింపవలెను.

త్వద్గాంభీర్యగుణస్యాగ్రే “సముద్రో గోష్పదాయతే॥
త్వన్మానస సరోజాతః “గగనంభ్రమరాయతే” 3

ఓ రాజా! నీయొక్క గాంభీర్య గుణమువద్ద “సముద్రము భూమియందుఁ జిహ్నితమయిన గోవుపాదమువలె నాచరించుచున్నది.* నీయొక్క చిత్తమనెడి “పద్మమున నాకసము తుమ్మెదవలె” నాచరించు చున్నది.

అథఃకృతంక్షణాదేవ తేజోఽనర్థాయజాయతే।
దహత్యేవహిధాతారం “దీపవర్తి రథోముఖీ”॥ 4

క్రిందుగాఁ జేయుబడిన(నిందింపఁబడిన) పరాక్రమము క్షణమాత్రమున హానికొఱకగుచున్నది. తలక్రిందుగాఁ జేయఁబడిన దీపపువత్తి ధరించువానిని గాల్చుచున్నదిగదా? ఇందు సామాన్యము విశేషముచే సమర్థింపఁ బడెను. “స—దీపపువత్తి యధోముఖముగనున్నది.”

ఫాలనేత్రాగ్నిలోద్ధ్వాంత కజ్జలౌఘమలీమసః।
మహేశ్వర శిరస్థాయీ “సోమః శ్యామతమోఽభవత్”॥ 5

లలాటనేత్రము నందలి యగ్నివలన నూర్ధ్వముగా అంటులు వెడలినకాటుక వమూహములచే మలినమయినట్టి యాశ్వరుని శిర మున నుండెడి చంద్రుఁడు మిక్కిలి నల్లనివాఁడాయెను. (నమస్య—చంద్రుఁడు మిగుల నల్లనివాఁడాయెను.'

నిశీథే సైంహికేయేన గ్రస్తసంపూర్ణమండలః।
గగనేందీవరోత్సంగే 'ఇందురిందీవరాయతే'॥ 6

"స—చంద్రుఁడు నల్లఁగలువవలె నున్నాఁడు."

నడిరేయి రాహుగ్రహముచే గ్రసింపఁబడిన మండలము కల చంద్రుఁడు ఆకాశమనెడు నల్లఁగలువయొక్క అంకభాగమున నల్లఁ గలువవలె నాచరించుచున్నాఁడు.

హీనవహాత్యా భవత్యేవలాఘవం మహతామపి।
ఇతి మత్వా ద్విపద్వేషీ మృగాత్సింహః పలాయతే॥ 7

స—'జింకనుండి సింహము పలాయనముగుచున్నది.'

నీచునిఁ జంపుటవలన నధికులకు కూడ చుల్కఁదనము తటస్థిం చుచున్నది యని తలచి యేనుఁగులను సంహరించు సింహము జిం కనుండి పారిపోవుచున్నది.

భువంబిభర్తి యస్త్యైకం శిరోహీనస్సులోచనః।
సత్వాంప్రణమితుంస్తోతుం ద్రష్టుం శ్రోతుం క్షమః ప్రభో॥8

స—'తలలేనివాఁడు మంచినేత్రములు కలవాఁడు'

ఎవనియొక్కయొక్కశిరము భూమినిఁ దాల్చుచున్నదో యట్టివాఁడును మంచినేత్రములుగలవాఁడును నగు శేషుఁడు ఓప్రభువైన కృష్ణా! నిన్ను నమస్కరించుటకును, నుతియించుటకును చూచుటకు కును, వినుటకును నమర్థుఁడు. ఇతరులు గారనుట—ఇట—శిరః + అ హీనః + సులోచనః అని సంధి విడదీసి పూరించుటయే చమత్కృతి.

అయశః స్వం సుతనుతే తన్వాతే తన్వాతేజితాః।

కజ్జలాలి కలంకానాం వ్యాజాద్దీపాంబుజేందవః। 9

స—ఇట తను-విస్తారే యను ధాతువుయొక్క ఏకవచనద్వివచన బహువచనరూపములు సమస్యగా నివ్వబడినవి.

‘అయశః- స్వం- సుతను!- తే- తన్వా- తే- తన్వతే- జితాః’ అని పదవిభాగములు చేయుటవలన సమస్య పూరింపఁబడుచున్నది.

అర్థము—సుతను=సుందరాంగీ! తే=నీయొక్క-తన్వా=దేహముచేత-జితాః=జయింపఁబడిన-తే=ఆ-దీపా...వః-దీప=దీపమును, అంబుజ=పద్మను,ఇందవః=చంద్రుడునుఁ,కజ్జల....కానాం,కజ్జల=కాటుకయొక్కయు, అలి=తుమ్మెదలయొక్కయు, కలంకానాం=చిహ్నముల యొక్కయు, వ్యాజాత్=మిషవలన. స్వ=తమయొక్క, అయశః=అపకీర్తిని, తన్వతే=విస్తరింపఁజేయుచున్నవి.

భ్రామర్యంఘ్రి హతిభ్రాంతే జగతీత్యరయోఽబ్రువన్।
మత్తికాపాదఘాతేన కంపితం భువనత్రియం॥ 10

స—ఈగయొక్క పాదఘాతముచే లోకత్రియము వడఁకెను.

తా. † భ్రమరాకృతిం ధరించిన పార్వతియొక్క పాదప్రహారముచే లోకము చలింపఁగా శత్రువులగు రాక్షసులు “ఈగయొక్క పాదఘాతముచే లోకత్రియము వడఁకె” నని పలికిరి.

ఉషాప్రీత్యైపటే సూక్ష్మే చిత్రితం చిత్రరేఖయా।
మత్తికాపాదఘాతేన కంపితం భువనత్రయం॥ 11

సమస్య వెనుకటిదే:—

బాణాసురుని పుత్రికయగు నుషాకన్యకు ప్రీతిఁ గూర్చుటకయి

† “యదాఽరుణాఖ్యస్త్రైలోక్యేమహాబాధాం కరిష్యతి। తదాహం భ్రామరం రూపం కృత్వాసంఖ్యేయషట్పదం। త్రైలోక్యస్యహితార్థాయవధిష్యామి మహాసుర।భ్రామరీతిచమాంలోకాస్తదాస్తోష్యంతి సర్వతః।” అని మార్కండేయ పురాణము.

చెలికత్తెయగు చిత్రరేఖచే సన్నని వస్త్రమున మఱీకాపాదప్రహారము చే లోకత్రయము కంపింపఁబడినట్లు వ్రాయఁబడెను.

సభాభిత్తిమణిశ్రేణి ప్రతిబింబితవిగ్రహో।
ధార్తరాష్ట్రశతే౽తర్కి కందర్పాణాం శతద్వయం॥ 12

స—ధృతరాష్ట్రుని నూఱుగురు కుమారులయందు నిన్నూరు మన్మథు లూహింపఁ బడిరి.

రాజసభామందిరములందలి గోడలయందుఁ జెక్కఁబడిన మణులయందు ప్రతిబింబించిన శరీరములు గల ధృతరాష్ట్రకుమారులు నూఱుగురియందును రెండువందలమంది మన్మథులూహింపఁబడిరి. దార్తరాష్ట్రులు మన్మథాకారులని భావము.

బలిసద్మోచ్చ సాలాగ్ర ప్రతిష్ఠితగభీరిమా।
ఉపపన్న సమూజా తా ప్రాకారోపరి కూపికా॥ 13

స—ప్రాకారముయొక్క పైభాగమున నూయిగలదు.

పాతాళలోకమునందున్న యున్నత ప్రాకారాగ్రమువఱకును కల్పింపఁబడిన లోతుగల నూయి ప్రాకారమునందు త్రవ్వబడి నట్లుండెను.

లంకాదాహేసుదై రుక్తం హనూమత్పుచ్ఛవహ్నితః।
సౌవర్ణోద్రనతాంగచ్ఛం స్తంభ ఏవ ఘృతాయతే॥ 14

స—స్తంభము నేతివలె నాచరించుచున్నది.

లంకాదహనమున హనుమంతునితోకను మండెడు నగ్నివలన (కఱిగిపాఱెను) బంగరుకంబము నేతివలె నాచరించుచున్నది.

ఉన్మీలత్తిలకం క్వాపిక్వచిత్ప్రస్ఫురితాంజనం।
క్వచిత్పత్రావళీకీర్ణం శ్రీముఖం పర్వతోపమం॥ 15

స—శోభాయుక్తమగు (లేకలక్ష్మీదేవియొక్క) ముఖము పర్వతమువలె నున్నది.

శ్లేషచే నీసమస్య పూరింపఁబడుచున్నది. అర్థము—క్వాపి=ఒకచో, ఉన్మీలత్తిలకం=ప్రకాశించుబొట్టుకలది, ప్రకాశించు తిలక వృక్షములు కలదియని పర్వతపరమగు నర్థము. క్వచిత్=ఒకచో, ప్రస్ఫురిత=చక్కఁగా తీర్పఁబడిన, అంజనం=కాటుకగలది,చక్కఁగా ప్రకాశించెడు సౌవీరవృక్షములు గలది. క్వచిత్=ఒకచో, పత్రావళీకీర్ణం=మకరికాదిపత్రరేఖలతో కూడినది,ఆకులచే చిమ్మఁబడినది. (అయి) శ్రీముఖం=శోభాయుక్తమగు ముఖము. పర్వతోపమమ్=పర్వతమువలె నున్నది.

రత్నాభరణవిద్యోతపరయావాతనశ్వరః।
'అంధకారభయాద్దీపస్తన్వంగ్యానీయతే శమమ్॥' 16

రత్నాభరణవిద్యోతపరయా=రత్నవికారములగు కంకణాద్యాభరణములను బ్రకాశింపఁ జేయు నిచ్ఛగల, తన్వంగ్యా=స్త్రీచేత, వాతనశ్వరః=గాలివేసినయెడల నారిపోయెడు, దీపః=దీపము. అంధకారభయాత్=చీకటివచ్చునేమోయను భయమువలన, శమం=శాంతిని; నీయతే=పొందింపఁబడుచున్నది. అనఁగా వాయువుచే చలించు దీపమును జూచి యారిపోవునని తలఁచు చీకటి గ్రమ్మునేమో యని భయమంది యొక ముగుద తాను ధరించిన నశింపులేని మాణిక్యాలంకారకాంతులనే ప్రకాశింపఁ జేయవలెనను నభిప్రాయముతో దీపము నార్పెనని భావము.

గోలబ్ధజన్మా మధురః శిఖిప్రీతివివర్ధనః।
'ఉన్మీలదర్జునచ్ఛాయో నవనీతాయతే గిరిః॥' 17
స—'పర్వతము వెన్నవలె నాచరించు చున్నది.'

వెనుకటివలెనే శ్లేషచే పూరింపఁబడుచున్నది. అర్థము—గోలబ్ధజన్మా=భూమినుండిపొందఁబడినయుత్పత్తిగలదియు 2 గోవులవలనబుట్టినదియని నవనీతపరమగునర్థము. మధురః=రమ్యమైనదియు 2 తీపిగలది.

శిఖిప్రీతివివర్ధనః-శిఖి=నెమళ్ళయొక్క, ప్రీతి=సంతోషమును-వివర్ధనః= వృద్ధిఁ బొందించునదియు,2శిఖి=అగ్నిహోత్రునియొక్క ప్రీతి....నః= సంతోషమును వృద్ధి నొందించునది, ఉన్మీలత్=ప్రకాశించెడు;అర్జున= మద్దిచెట్లయొక్క; ఛాయః=నీడగలది,2 తెల్లనిది-(అగు) గిరిః=పర్వతము నవనీతాయతే=వెన్నవలె నాచరించుచున్నది.

‹సద్మపద్మవదాభాతి' లసద్ద్వారవిరాజితమ్।
పత్రకేసర సంపూర్ణం యదానందాయతేమనః॥ 18

స—‹గృహము పద్మమువలె ప్రకాశించుచున్నది' అర్థ—లస ద్ద్వార విరాజితం=ఒప్పుచున్న గుమ్మములతో ప్రకాశించునదియు, రవిరాజితమ్=సూర్యునిచే రంజింపబడినదై, లసత్=ప్రకాశించు నదియనిపద్మపరమగునర్థము-పత్రి. .ర్ణం-పత్ర=వాహనములచేతలేకగవా క్షాదులయందు చెక్కఁబడిన పత్రులచేతను; కేసర=కుంకుమముచేత ను,సంపూర్ణః=నిండినదియు2 రేకులతోడను కింజల్కములతోనునిండి నది-(అయి)మనః=మనస్సును, యత్ సద్మ=ఏయిల్లు; ఆనందాయతే= సంతోషమును గూర్చుచున్నదో(అది) పద్మవదాభాతి=పద్మమువలెఁ బ్రకాశించు చున్నది. ‹లసద్వా' అనునపుడు రెండవయర్థమున"వా" అనునదిసముచ్చయార్థము కలది.

ఘనవాలమనోహారి సుమనోభిర్నిషేవితమ్।
బహుధాతుల సత్కాంతి ‹పుస్తకం మస్తకాయతే॥' 19

స—పుస్తకము శిరస్సువలె నాచరించుచున్నది. ‹అ—ఘన వాల=గట్టికుట్లచే,మనోహారి=సుందరమైనది, దట్టమైన జుట్టుచే నంద మైనది. సుమనోభిః=పండితులచే,2పువ్వులచే, నిషేవితం=సేవించఁబడి నదియు, బహుధాతు=అనేకక్రియలచేత, లసత్=ఒప్పుచున్న; కాంతి శోభగలదియు2బహుధా=అనేకవిధములుగా;అతుల=సామ్యము లేని; సత్కాంతి=మంచికాంతిగలది (అగు) పుస్తకము; మస్తకాయతే= శిరస్సువలె నాచరించుచున్నది.

ఏషానజాత బాలేందుర్ఘనోత్తుంగ పయోధరా।
అభిరామవయోధామ 'సంధ్యా వంధ్యావధూరివ'॥ 20

స—'సంధ్యాసమయము గొడ్డురాలివలె నున్నది.'

సజాత=పుట్టని; (ఉదయించని) బాలేందుః=బాలచంద్రుఁడు కలదియు (2చంద్రునివంటి కుమారుఁడు కలదియని వంధ్యాపరముగ నర్థము) ఘన=దట్టమైనట్టియు (2గొప్పవైనట్టియు) ఉత్తుంగ=ఉన్నతములయినట్టియు (రెండర్థములు సమానము) పయోధరా=మేఘములు కలదియు (2కుచములుకలదియు) అభిరామ=మనోహరమయిన వయః=పక్షులకు (2వయసునకు) ధామ=ఆశ్రయమైనది 2(యౌవనవంతురాలని యర్థము.) (అగు) సంధ్యా=సంధ్యాసమయము, వంధ్యావధూరివ=గొడ్డురాలివలె నున్నది.

స్నిగ్ధాలిబద్ధసౌహార్దా సరసామోదమందిరం।
ఇయంగుణవతీభాతి 'పుష్పమాలేవ కామినీ'॥ 21

స—'స్త్రీ పూలమాలికవలె నున్నది.'

స్నిగ్ధాలి=ప్రియురాండ్రగు చెలికత్తెలచే, బద్ధ=కూర్పఁబడిన-సౌహార్దా=స్నేహముకలదియు (2మిసమిసలాడు తుమ్మెదలచేఁ గూర్పబఁడిన స్నేహము కలదియని పుష్పమాలికా పరముగునర్థము) సరసా=శృంగారాదిరసములతోఁ గూడినది. కేక (సరసామోదమందిరం= సరసుడైనవానియొక్క సంతోషమునకు స్థానముభూతమైనదియు) (2 మంచిపరిమళమునకు (నాస్థానమైనది) గుణవతీ=సుగుణములుకలదియు (నగు) 2(దారముకలది) ఇయం=ఈ; కామినే=సుందరి; పుష్పమాలేవ=పూలమాలికవలె; భాతి= ప్రకాశించుచున్నది.

కళానిధి కరస్పర్శ ప్రసన్నోల్లాసితారకా,
విభ్రాణాంబర మానీలం 'యామినీ కామినీయతే'॥ 22

స—'రాత్రి వనితవలె నాచరించుచున్నది.'

అర్థము—కళానిధి......కా—కళానిధి=చంద్రునియొక్క 2 విద్యావంతుడైన (లేక) కళాశాస్త్రపారంగతుఁడైన వానియొక్క; కర=కిరణములయొక్క 2 హస్తములయొక్క; స్పర్శ=స్పర్శముచే, ప్రసన్నా=నిర్మలమైనదియు; 2 సుముఖురాలయినట్టియు, ఉల్లాసితారకా=ప్రకాశించు నక్షత్రములు కలదియు; 2 సాత్త్వికభావపారవశ్యంబున నుల్లసించుకనీనికలు గలదియు; ఆనీలం=అంతటను నల్లనగు; అంబరం=మేఘమును 2 వస్త్రమును (నల్లనివస్త్రముకలదనుటచే నిట విరహిణినేగ్రహింపవలెను) బిభ్రాణా=ధరించునదియు (నగు) యామినీ=రాత్రి; కామినీయతే=స్త్రీవలె నాచరించుచున్నది.

ఉల్లసత్పార్థివద్రవ్యోపాసితా జీవనార్థిభిః।
ఉపకంఠాభిరామేయం "గర్గరీనగరీయతే" ॥ 23

న—"జలకుంభము పట్టణమువలె నాచరించుచున్నది"

ఉల్లసత్=ప్రకాశించెడు, పార్థివద్రవ్యా=మట్టిపదార్థముకలదియు 2 రాజుయొక్కద్రవ్యముకలదియు, జీవనార్థిభిః=జలమునుగోరు వారిచే (2జీవనవ్యాపారమునుగోరువారిచే)ఉపాసితా=ఆశ్రయింపఁబడినదియు ఉపకంఠ=అంచునసమీపభాగముచే 2 ప్రాంతములచే, అభిరామా=రమ్యమైనదియు (నగు) ఇయం=ఈగర్గరీ=జలకుంభము, నగరీయతే=పట్టణమువలెనాచరించుచున్నది.

కృతరామానిశప్రీతి రక్షవిక్షేపకారణమ్।
సముద్రితరుణోల్లాసీ "దీపోఽయంహనుమానివ॥" 24

న—"ఈదీపముహనుమంతునివలె (నున్నది)"—

అర్థ—కృత....తిః—కృత=చేయఁబడిన, రామా=స్త్రీలయొక్క, అనిశప్రీతిః=నిత్యసంలోషముకలది 2 కృత=చేయఁబడిన, రామ=రాముని యందలి అనిశప్రీతిః=ఎడతెగనిభక్తికలవాఁడు"అనిహనుమత్పరమగు నర్థము. అక్షవిక్షేపకారణం=పాచికలాడుటకుకారణభూతము2 రావణకు

మారుఁడగు నక్షుఁడనువాని నంతమొందించుటకు కారణమైనవాఁడు, న ము....సి--సముత్=సంతోషముతోఁ, గూడిన, రతరణ=మన్మథసంగ్రామమునందు, ఉల్లాసి=ప్రకాశించునదియు 2 సముద్రము దాటుటయందు బ్రకాశించువాఁడు, (అగు) అయందీపః=ఈదీపము, హనుమానివ=హనుమంతునివలె (నున్నది)

వితన్వానోద్యుతింస్నిగ్ధశ్యామాంజన మనోహరః।
దీపోనీపోపమోభాతి" ఘనాలోకవికస్వరః॥ 25

న—"దీపము కడిమిచెట్టువలెనున్నది"—

అర్థ—స్నిగ్ధ....రః—స్నిగ్ధ=మృదువైన, శ్యామ=నల్లని, అంజన=కాటుకచే, మనోహరః=అందమైనదియు 2 మృదువగునల్లనికాటుకవలె నందమైనది యని నీపపరముగానర్థము, ద్యుతిం=కాంతిని, వితన్వానః=విస్తరింపజేయునదియు. రెండర్థములుసమానములు. ఘనాలోకవికస్వరః=గొప్పప్రకాశముచేశోభిల్లునది. చూచుటయందు ప్రకాశించునది యనియుఁజెప్పవచ్చును 2 మేఘముయొక్క దర్శనముచేపూయునది. (అగు) దీపః=దీపము, నీపోపమః=కడిమిచెట్టుతో సమానమైనదియై, భాతి=ప్రకాశించుచున్నది. మేఘదర్శనముచేకడిమిచెట్టుపూయునని ప్రసిద్ధము.—

విస్ఫురన్మీనమకరా హంససంచారమంజులా।
"రాజతే సరసీవద్యౌః' రటత్కర్కటసంకటా॥ 26

న—"అకసముసరస్సువలెఁ బ్రకాశించుచున్నది"

విస్ఫు...రా—విస్ఫురత్=ప్రకాశించు, మీనమకరా=మీనమకరాదిరాసులుకలదియు 2 చేపలు మొసళ్ళు కలదియని రెండవయర్థము. హంససంచారమంజులా=సూర్యునిసంచారముచే నందమైనదియు 2 హంసలయొక్క సంచారముచేఁజక్కనిది. రటత్కర్కటసంకటా=ధ్వనిచేయుచున్నకర్కటకరాశిచేదుర్గమమైనదియు 2 ధ్వనిచేయునెండ్రకా

యులచే దుర్గమమైనది. (అగు) ద్యౌః=ఆకసము, సరసీవ=సరస్సువలె, రాజతే=ప్రకాశించుచున్నది.—

ఆపః కాదంబినీస్తన్వన్నలినీలతయాశ్రితః
ఉల్లాసితజగత్ప్రాణ "స్తడాగో గగనాయతే॥" 27

వ—"చెఱువాకాశమువలె నాచరించుచున్నది"

నళినీలతయా=తామరలతచేత, ఆశ్రితః=ఆశ్రయింపబడినదియు 2 అళి=తుమ్మెదలయొక్క, నీలతయా=నలుపుఁదనముచేఁ ఆశ్రయింపఁబడినదని (నల్లగానున్నది) గగనపరమగునర్థము. ఆపః=నీటిని, కాదంబినీః=మేఘములనుగా, తన్వన్=చేయుచు (సూర్యతేజస్తప్తమై జలమావిరియై మేఘరూపమునుదాల్చుట ప్రసిద్ధము) 2 వర్షోదకమును వర్షింపఁ జేయునది ఉల్లాసిత=ఉల్లసింపఁ జేయబడిన, జగత్ప్రాణః=లోకములయొక్క ప్రాణములుకలదియు 2 వాయువుగలది-అగు, తడాగః=చెఱువు, గగనాయతే=ఆకసమువలెనాచరించుచున్నది.

ఆపీతతారకః పాదైరాక్రాంతగిరికాననః।
బిభ్రదుగ్రలలామత్వం "బిడాలఇవచంద్రమాః॥" 28

వ—"చంద్రుఁడు (పిల్లివలెనున్నాఁడు)."

ఆపీతతారకః=అంతటను గ్రహింపఁబడిన నక్షత్రములుకలవాఁడును (నక్షత్రకాంతి చంద్రోదయమునందు తగ్గియుంట ప్రత్యక్షము) 2 అంతటనువచ్చని రంగుగలకనుపాపలు కలదియని బిడాలపరమగునర్థము. పాదైః=కిరణములచేత 2 పాదములచేత, ఆక్రాంతగిరికాననః= ఆక్రమింపఁబడిన పర్వతారణ్యభాగములు కలవాఁడును. 2 ఆక్రమింపఁబడిన మూషకములు కలది. ఉగ్రలలామత్వం=శివునకు చిహ్నమగుటను, బిభ్రత్=ధరించిన వాఁడును (లోకభయంకరమగు కళంకము కలుగుటనొందినవాఁడనియు చెప్పవచ్చును) 2 భయంకరములగు చిహ్నములను (మచ్చలను) ధరించినది (అగు) చంద్రమాః=చంద్రుఁడు, బిడాలఇవ=పిల్లివలెనున్నాఁడు —

రుచాత్రినేత్రదాయాదః ప్రమదాలయతాం దధత్।
హరిణాంకః సుధాధారః "సౌధోఽయం చంద్రమాయతే॥29

న—"ఈమేడ చంద్రునివలె నాచరించుచున్నది"

రుచా=కాంతిచేత, త్రినేత్రదాయాదః=ఈశ్వరునితోఁ దుల్యమైనట్టియు 2 అత్రిమహర్షి యొక్క నేత్రమునవలనఁ బుట్టినవాఁడని చంద్రపరమగు నర్థము. ప్రమదాలయతాం=స్త్రీలకు నివాసమగుటను దధత్=ధరించినట్టియు 2 సంతోషవనకాలయమౌటను ధరించినవాఁడును, హరిణాంకః=ధావళ్యము చిహ్నముగా గలిగినట్టియు 2 జింక చిహ్నముగాగలవాఁడును, సుధాధారః=సున్నమునకు ఆధారమయినట్టియు 2 అమృతమునకాధారమైనవాఁడును (అగు) అయం=ఈ, సౌధః=మేడ, చంద్రమాయతే=చంద్రునివలె నాచరించుచున్నది.

"చూత శ్చంద్ర ఇవాభాతి" కుహూభి ర్జనితక్షయః।
ధత్తే చకోరకామోదకరః ఖగమనో రుచిమ్॥ 30.

న—"మామిడిచెట్టు చందురునివలెఁ బ్రకాశించుచున్నది"

కుహూభిః=కోయిలలచేత(2అమావాస్యలచేతనని చంద్రపరమగునర్థము జనితక్షయః=క్రమక్రమముగాఁ బుట్టింపఁబడిన కార్శ్యముకలవాడు రెండవయర్థము సమానము (అయి) చూతః=మామిడిచెట్టు, చంద్రఇవ=చంద్రునివలె; ఆభాతి=ప్రకాశించుచున్నది. ఖగమనః=ఆకసము వఱకుఁబోయినదియు (మిగులనెత్తైనది యనిభావము) (2ఆకసమందు సంచరించువాఁడు) కోరకామోదకరః=పువ్వులయొక్క పరిమళమును కలుగఁజేయునదియు. 2 చకోరకామోదకరః=చకోరపక్షుల కానందమును కలుగజేయువాఁడు (అగు) చూతః=మామిడిచెట్టు, చంద్రఇవ=చందునివలె, రుచిం=రుచిని 2 కాంతిని, ధత్తే చ=ధరించుచున్నది కూడను.—

వయసః శ్శైశవే సేవా పరరూపం కరోతి తవదేవ।

అధునా సురతటినీ తటనికటే "వాసో వినాశో వా"॥ 31

స—"నివసించియుండుటయో చచ్చుటయో" (కావలెను.)

ఓపరమేశ్వరా! వయశ్శేషమునందు (వార్ధక్యమునందనిభా వము) నీయారాధనము పరబ్రహ్మస్వరూపమును కలుగఁ జేయుచు న్నది. కనుక నిప్పుడు (అనగానీవార్ధక దశయందనియర్థము) గంగాన దీతీర ప్రాంతమున నివసించుటయో చచ్చుటయోకావలెను. ఇదియు కవిరాగియొక్క యభిప్రాయముగా సమన్వయించుకొనునది.

చమూభర న్యంచ దుదంచ దుర్వీ
తలే ప్రయాణే తవ భూమిపాల।
అబూన్నృపాణాం విగలత్ర్పాణాం
"కంఠే కుఠారః కమఠే ఠకారః"॥ 32

స-‹కంఠమున గండ్రగొడ్డలియు తాబేటియందు ఠకారము(నయ్యెను')

తా॥ రాజా! సేనలయొక్క భారముచేఁ గ్రిందుమీఁదులకు నూగులాడుచున్న భూమండలము గల నీప్రయాణమున (జైత్రయా త్రయందనియర్థము) సిగ్గుమాలిన శత్రురాజులయొక్క కంఠములయం దు గండ్రగొడ్డలియు భూమినిమోయునట్టి కూర్మమున ఠకారము అనగా ‹ఠాం' అనుధ్వనియునయ్యెను.

పితామహాదేశ వశాగ్రసాయా
స్తలం యథా తే ప్రవివేశ బాణః।
తదా బభూవార్జునవీర! వైరి-
‹కంఠే కుఠారః కమఠే ఠకారః' 33

నమస్య పూర్వోక్తమే—

తా॥ వీరుఁడవగు నోయర్జునా! నీతాతయగు భీష్మునియాజ్ఞాను సారమెప్పుడు నీబాణముభూమిలోపలఁ బ్రవేశించెనో యప్పుడే నీశ త్రులకంఠమున గండ్రగొడ్డలియును భూమినిమోయుచున్న తాబేటి యందు ఠకారధ్వనియునాయెను.

ఆద్యం నిశాయాః క్షణమంత్య మంత
ర్బుధ్వావిధుం తాపినముష్ణభానుమ్।
బింబం స్వకం భ్రాంతతయాచకాంతం
చంద్రోదయే నృత్యతి చక్రవాకీ॥ 34

స—చంద్రోదయ సమయమునఁ జక్రవాకము నృత్యముఁ జేయుచున్నది.

రాత్రియొక్క తొలిసమయమునంత్యక్షణముగాలోనఁ దలచి తపింపఁజేయుచున్న చందురుని చండకిరణుండని తలపోసి తనప్రతిబింబమునుజూచి భ్రమపడి నాథుండనుకొని చంద్రోదయమునఁ జక్రవాకముగంతులిడుచున్నది. "విభావర్యాంభిన్నతటాశ్రయణంచక్రవాకయోః" అని రాత్రులయందు చక్రవాకములకు వియోగమువర్ణింపవలెననియమము.

సర్వస్య జంతోర్భవతి ప్రమోదో
విరోధి వర్గే పరిభూయమానే।
తిరోహితే త్వద్యశసానరేంద్ర!
"చంద్రోదయే నృత్యతి చక్రవాకీ" 35

సమస్య పూర్వోక్తమే—

తా॥ సమస్తప్రాణులకుండను శత్రువర్గము పరాభవింపఁబడునెడల సంతోషము కలుగుచుండును. ఓరాజా! నీయశముచేఁ దమశత్రువగు చంద్రునియుదయము గప్పఁబడఁగాఁ జక్రవాకము నాట్యమాడుచున్నది.

విలోక్య బాలాముఖ చంద్రబింబం
కంఠే చ ముక్తా వళి హార తారాః
పునర్నిశాభూదితి భీత భీతా।
"సూర్యోదయే రోదితి చక్రవాకీ"

స—"సూర్యోదయమునందు చక్రవాకమేడ్చుచున్నది"

ఒకవెలదియొక్క చంద్రబింబమువంటి ముఖమును కంఠమునందలి రిక్కలవంటి ముత్తెపుసరులను జూచి తిరిగి రాత్రియయ్యెగదా యని మిగుల భయమునొంది సూర్యోదయమున సైతము చక్రవాకమేడ్చుచున్నది.

"రాధాముఖం చుంబతికార్త్తికేయః"
కర్ణావతంసీకృత పుల్లపద్మమ్।
శృణోతితస్మా దుదితం చ గీతం
కృష్ణస్సముగ్ధప్రణయీకథం తే॥ 37

స—"కుమారస్వామి రాధాముఖమును ముద్దిడుకొనుచున్నాఁడు"

కార్త్తికమాసమునఁ జక్కగావికసించిన పద్మములను కర్ణభూషణములుగా ధరించిన రాధయొక్క ముఖము నెవ్వఁడుముద్దిడుకొనుచున్నాఁడో యెవఁడా రాధికాముఖంబునుండి బయలువెడలిన గానమును వినుచున్నాఁడో, అట్టిమాధవుండో ముగుదా! నీకుఁబ్రియుఁడాయేమి; ప్రియుఁడెట్లు కాగలఁడు? కాఁడనిభావము. ఇదికృష్ణానుగమతత్పరయైయున్న యొకానొక నాయికనుగూర్చి చెలికత్తెయనినమాట. ఇందు "కార్త్తికేయః" అనియుండఁగా కార్త్తికే+యః" అనివిడదీసి సమస్యాపూరణముగావింపఁబడినది.

రేపుత్రి! సత్సంగ మహాప్నుహి త్వ
మసత్ప్రసంగం త్వరయావిహాయ।
ధన్యోఽపి నిందాం లభతే కుసంగా
"త్సిందూర బిందుర్విధవాలలాటే" 38

స—"విధవాముఖమున కుంకుమబిందువున్నది"

తా॥ కుమారా! దుర్జనులతోడి పరిసంగమును శీఘ్రముగా మానివేసి సజ్జనులతో సాంగత్యమును జేయుము. విధవయొక్క ము

ఖమున సిందూరతిలకమువలె నెంతపొగడ్తఁగన్నవాఁడైనను దుస్సాంగత్యమువలన నిందనుబొందును.

కృష్ణేన స్పృష్టాకిల కౌతుకేన
స్త్యానా హిమై గ్గోపికయా కయాపి
హాసన్తి కాయాం నిహితాస్య శక్త్యా
"ననర్త వహ్నౌ నవనీతనారీ॥" 39

స—"నవనీతాకృతిగలయొక స్త్రీ యగ్నియందు నాట్యము చేసెను"

విలాసగా కృష్ణునిచేత వెన్నతోఁ జేయఁబడిన స్త్రీ నొకగోపిక కుంపటియందుంచగా విష్ణుమాయచే చల్లదనమువలన ఘనీభవించిపోయి నాట్యకత్తెవలె నృత్యముచేసెను. శ్రీహరిమహిమ కసాధ్యమెద్దియులేదనిభావము.

సమస్త నీహారధరా దధానా
ఘనాప్రసూనేషు శిలీముఖాలీః।
ఉపాస్యతాం నీలతమాలకాంతా
"ఇయం మోదరీయంతి భృద్దరీవ॥" 40

స—"ఈసుందరిపర్వతచరియువలె (నున్నది)"

అర్థము. సమస్తనీ=సమస్తనియు, హారధరా=ముత్తెములపేరులను ధరించినదియు, ఘనా=గొప్పదియు; ప్రసూనేషు=మన్మథునియొక్క; శిలీముఖాలీః=బాణపరంపరలను; దధానా=ధరించినదియు (కిగంటిచూపులే మన్మథబాణపరంపరలని యుద్దేశ్యము) లేకపుష్పములనుధరించినదియుని చెప్పవచ్చును. నీలతమాలకాంతా=మిక్కిలినల్లని ముంగురులుకలదియు (నగు) ఇయం=ఈ, ఇం మోదరీ=స్త్రీ. ననుప్తనీహారధరా=మంచుచేనిండినదియు; ఘనా=గొప్పదియు; ప్రసూనేషు=పువ్వులయందు; శిలీముఖాలీః=తుమ్మెదలను; దధానా=ఊ

రించినదియు; నీల=నల్లని; తమాల=తాపిఛవృక్షములచే కాంతా=మనోహరమయినదియు (నగు) క్షితిభృద్దరీవ=పర్వతచరియువలె ఉపాస్యతాం=పొందఁబడుఁగాత.

"జహాసవంధ్యా స్వసుతాస్య దర్శనాత్"
"చచాల పంగుస్స్వపదేన లీలయా"
"నితాంత మూకస్తువదావదోఽజని"
ప్రసాదతస్తే తరుణేందుశేఖర॥ 41

ఇందు మొదటి మూడుపాదములును సమస్యారూపములు. బాలచంద్రుఁడు శిరోభూషణముగాగల ఓపరమేశ్వరా! నీయను గ్రహవిశేషముచే "గొడ్డురాలుగూడ పుత్రముఖసందర్శనవలన నుల్లాసమునొందుచున్నది "కుంటివాడుగూడ కాలితో విలాసగా నడచుచున్నాఁడు" ఏమియుమాటలు రానివాడుకూడ మంచివక్తయగుచున్నాఁడు" అసంభవములగునిట్టి కార్యములుపుట్టుటకు పరమేశ్వరాను గ్రహమే ముఖ్యకారణమని తెల్పుచు పైసమస్యలుపూరింపఁబడినవి

జహితమో గరుడధ్వజధూర్జటీ!
కురు కరే గరలం పిబ చామృతమ్
సువిదితైవ జగద్దురితారితా
నిగదితావతు విశ్వమజద్వయీ॥ 42

అర్థము— హేగరుడధ్వజ! ఓమాధవా! తమః=అజ్ఞానమును; జహి=పోగొట్టుము; హేధూర్జటీ! ఓపరమేశ్వరా! కరే=హస్తమందు; గరలం=విషమును; కురు=ఉంచుకొనుము. అమృతం=అమృతమును పిబ=త్రాగుము; అజద్వయీ=జన్మరహితులగు హరిహరులిద్దరును; విశ్వం=ప్రపంచమును; అవతు=రక్షించుదురుగాత; నిగదితా=చెప్పఁబడిన (ప్రసిద్ధికెక్కినదనిభావము) జగద్దురితారితా=(వారియొక్క జగత్తులయొక్క) పాపములకు శత్రువులగుట; సువిదితైవ=బాగుగా తెలి

యొఁబడియేయున్నది. (పాపాన్ హరతీతిహరిః హరశ్చ—సర్వపాపములను హరించువాఁడుగనుక "హరిహరుఁడుఅని చెప్పఁబడుచున్నాఁడని భావము. హృఞ్ హరణే అనునది ధాతువు.

సంజ్ఞావియోగపరితాపిని గాహమానే
భానౌ సరో వికసితాంబురుహం రజన్యామ్
తద్వీక్షయేవ మకరంద గతాత్మబింబః
"చంద్రోఽరవిందకుహరే విహరత్యరీణః" 43

స—"చంద్రుఁడు పద్మమునవిహరించుచున్నాఁడు"

తా॥ "సంజ్ఞాదేవి" యను తనభార్యయొక్క వియోగముచేత పరితపించు తపనుఁడు రాత్రియందుండుటకు వికసించిన పద్మములు కల సరస్సును ప్రవేశింపఁబోవునెడ (విరహతాపనివారణార్థము శీతల జలావగాహనమొనర్పఁబూనెనని భావము) "వికసితాంబురుహం" అను విశేషణము శైత్యోపచారసామగ్రీసూచకము) అతనిఁబరామర్శింప వచ్చి చూచుటచేతవలె శత్రుశూన్యుఁడగు చంద్రుఁడు పద్మమకరందమున ప్రతిబింబించిన స్వరూపముకలవాఁడై యరవిందోదరమున విహరించుచున్నాఁడు. అనగా ప్రతిబింబస్వరూపముతో నందుఁగన్పట్టె ననియర్థము. సంధ్యాసమయమే యగుటనంతలోనే పద్మములు మూసికొనిపోయియుండవుగావున నందలి తేనెసోనలంగుముదబంధుండు ప్రతిఫలించెననుట సమంజసము. దీనిని సంధ్యాసమయవర్ణనముగా గ్రహించునది.

ప్రత్యక్పయోనిధితటీ చరమీక్షితం య
ద్బంధూకపుష్పసదృశం తమసోఽతిరేకాత్।
జానామికుండలిత తక్షక శంకయాత
‹న్మార్తాండమండల మఖండిశిఖండితుండైః' 44

స—. సూర్యమండలము నెమలిముక్కులచే కొఱకఁబడినది.'

మంకెనపూవువలె (నెఱ్ఱగా) నున్నట్టియు పశ్చిమసముద్రతీర మందు చరించుచున్నట్టియు సూర్యునిఁ జూచి (అనగా నస్తమించు చున్న భానుబింబముఁ గాంచి) యంధకారమంతకంత కతిశయించు చుండగా చుట్ట చుట్టుకొని యున్న తక్షకుఁడే మోయనుభ్రాంతి పొడ మ నెమళ్ళు ముక్కులచేత సూర్యమండలము ఖండింపబడిపోయెనే మో కా? యని యనుకొనుచున్నాఁడను. అనన్నాస్తమయంబగు భాను మండలము మంకెనపువ్వువలె మిగుల నెఱ్ఱఁగా నుండుటచే నియ్యది తక్షకఫణియను భ్రాంతిచే మయూరములు ముక్కులతో ఖండించి నట్లున్నదని యుత్ప్రేక్షింపఁబడినది. 'తమసోఽతిరేకాత్' అనుట వలన పైపైఁగ్రమ్ము తమంబున కిట మయూరసామ్య ముద్దేశింపఁ బడెను. "తక్షకోరక్తవర్ణాంగః స్వస్తికాంకిత మస్తకః" అనుటచే తక్షకఫణి మెఱుపురంగు కలది యని గ్రహింపునది.

పీతాంబరోఽద్యజలద స్తటి దద్య లోలా
భీమోఽద్యవారినివహ స్సరి దద్య దుర్గా।
దోషాకరోఽద్యసమయః క్షితిరద్య చార్ద్రా।
నోమాభవిష్ణు శివ మావిధు నోతి తన్వి॥ 45

స—నః + మా + భవిష్ణు + శివమ్ + ఆవిధునోతి--తన్వి! తన్వి= ఓసుందరీ! నః=మాకొరకైన, భవిష్ణుశివం=కాబోవు మంగళమును, మాఆవిధునోతి=తొలగింపఁజేయదు.

అర్థము—జలదః=మేఘము అద్య=ఇప్పుడు, పీతాంబరః= మింగఁబడిన యాకసముకలది (అనగా నాకాశమునంతను ఆక్రమిం చినదనిభావము)2 శ్రీకృష్ణుఁడుఅని రెండవఅర్థము. అద్య=ఇపుడు, తటిత్ =మెఱుపు, లోలా=చంచలమైనది. (మెఱవులు హెచ్చుగానున్నవనిభావ ము)2 శ్రీమహాలక్ష్మి, వారినివహః=నీటిసమూహము; అద్య=ఇప్పుడు; భీమః=భయంకరమైనది 2 పరమేశ్వరస్వరూపమే;... అద్య=ఇపుడు,

పరిత్=నది, దుర్గా=దాటుటకశక్యముగానున్నది, 2పార్వతీదేవి;సమ యః=సమయము, అద్య=ఇపుడు,దోషాకరః=చెడుగునకుస్థానమైనది 2 చంద్రుడు, క్షితిః=భూమి, అద్య=ఇప్పుడు, ఆర్ద్రా౹చ=తడిసిసదియును, అయినను, నః=మాకొఱకైన, భవిష్ణు శివం=కాబోవు శుభమును, మావిధునోతి=పోఁగొట్టదు—ప్రత్యేకముగా నొక్కొక్కగానిక్రియ తో సమన్వయింపవలయును—ఇందు జలదాదులమంగళహేతువు లయియుండగామాకొఱకు కాబోవు శుభముల నియ్యవి పోఁగొట్టుట లేదని యనుటచే దోచు విరోధము ‹పీతాంబరాది' విశేషణములు శుభకరులగు కృష్ణాది దేవతలను ౼జెప్పుచుండుటచే నాభాసమయ్యెఁ గావున నిది విరోధాభాసము.

హయనికర ఖురోత్థైః కర్ణవాతావధూతై।
ర్నవజలదనిభస్తే హాస్తిసంఘైః రజోభిః॥
‹ధవళయతి ధరిత్రీ మంధకారప్రచారః'
స్ఫుటమితినిగదన్తి త్వామ్నప! సాశ్చర్యమార్యాః॥ 46

స—‹అంధకారముయొక్క సంచారము భూమిని తెల్లగాఁ జేయుచున్నది.'

తా. ఓరాజా! నీయుద్ధమునందు గుఱ్ఱపుడెక్కలచేత రేఁగఁ గొట్టఁబడి యేనుఁగు చెవులచే నలుదెసలం జిమ్మఁబడిన తెల్లని మట్టిగల యుద్ధరంగమునందలి ధూళులచే తొలుకారు మేఘముతో సమాన మగు నీయేనుఁగులగుంపు నెడు గాఢాంధకారసంచారము భూమండ లమును తెలుపు చేయుచున్నది; ఇది నిజమని యాశ్చర్యముతోఁ బెద్దలు జెప్పుచున్నారు.

‹అజనిరజనిమధ్యే మండలంచండరశ్మేః'
ధనురుదయ, మనభ్రా బిభ్రతీద్యౌశ్చకాస్తి।

ఇహాహివిధిరిదానీం దృశ్యతేదేవ! వామః।
పరిహిణుజనకపుత్రీం మిత్రతామేతురామః॥ 47

స—(రాత్రిమధ్యమునందు సూర్యమండలము జూపట్టెను'

ఓనాథా! నడిరేయి యందాకసమున సూర్యబింబము జూపట్టుచున్నది. మేఘములు లేని యాకస మిందరిధనుస్సుగలదియై రెఱుప్పూచున్నది. (ఇన్ని దుర్నిమిత్తములచే) దైవమిప్పుడు మనకుఁ బ్రతికూలుఁడుగాఁ గనఁబడుచున్నాఁడు—కనుక సీతను రామునికడకంపుము, అతఁడు మనకు మిత్రుండు కాఁగలఁడు. (ఇదిమందోదరి రావణుని యసన్మార్గమునుండి నివారించుట సందర్భము.)

ప్రవిశతిహరినాభీ పంకజాంతర్నిషణ్ణ।
ద్రుహిణచరణసేవాం కర్తుమింద్రేసైన్యే।
అగణితపరిమాణే భృంగభంగీందధానో।
భ్రమతికమలకోశే మత్తమాతంగసంఘః॥ 48

స—(పద్మమునఁదుమదించిన ఏనుఁగులగుంపు తిరుగులాడుచున్నది'

తా. విష్ణుని నాభీసరోజమున నివసించుచున్న చతుర్ముఖుని సేవించుటకై ఇంద్రుఁడు చతురంగసైన్యయుతుండై పరివేశింపఁగా నధికపరిమాణము కల నాభికమలముకుళమున మదగజయూథము భ్రమరలీలం దాల్చినదియై తిరుగులాడుచుండెను.

కృశతరజరరాంతర్దేవకస్యాత్మజాయాః
సకలభువనలీలా వాసయస్తేనివాసః।
మనుజ దనుజదేవాశ్చర్యభూతం తదేతత్
మశకగలకరంధ్రే హస్తియూథం ప్రవిష్టమ్॥' 49

స—(దోమకుత్తుకయందు హస్తిసంఘము ప్రవేశించెను'

సకలలోకములకును నివాసమయిన యోకృష్ణా! కృశతనుమగు

దేవకీగర్భమున దేవాసురమానవులనచ్చెరువొందించు నీనివసించుటేది గలదో యదిదోమకుత్తుకయం దేనుగులమండ ప్రవేశించుటవలెనున్నది

ఉదాలాలంకారా సులలితపదా విష్కృతరసా
సమాపన్నా శయ్యామతుల గుణమాణిక్యసుభగా।
స్ఫురద్వర్ణాభ్యర్ణస్థితజనఘ నానందవసతిః
'సమస్యావేశ్యేవ ప్రతిపురుష మేషా విలసతి॥' 50

స—'సమస్య వెలయాలివలె ప్రతిమనుజుని సొక్కింపఁజేయును'

అర్థము—ఉదారాలంకారా=గొప్పగొప్పయుపమాద్యలంకారములు గలదియు, 2 గొప్పఖరీదుగల లేఁ ఎక్కువైన నగలు గలదియని వేశ్యాపరమగు నర్థము, సులలితపదా=మిక్కిలి అందమగు పదములుకలది 2 మిక్కిలి అందమగు పాదములు గలది, ఆవిష్కృతరసా=ప్రకటింపఁబడిన శృంగారాదిరసభరితము గలది. 2 ప్రకటింపబడిన యనురాగముకలది, శయ్యాం=పదగుంఫనమును, సమాపన్నా=పొందినదియు 2 పాన్పును పొందినదియు, అతులగుణ=నిరుపమానములును శ్రేష్ఠములునగు మాధుర్యాదిగుణములు కలదియు, 2 అసామాన్య గుణములచేతను మాణిక్యములచేతను సుందరమయినదియు, స్ఫురద్వర్ణా=ప్రకాశించు నక్షరములచే 2 ప్రకాశించు శరీరముయొక్క కాంతిచేత లేక ప్రకాశించు పలుకులచే, అభ్యర్ణస్థిత=సమీపమందున్న, జన=మనుష్యులయొక్క, ఘనానంద వసతిః=గొప్పఆనందమునకు స్థానభూతమయినదియు(గగు)ఏషా=యీసమస్యా=సమస్య పద్యమునందలియొకభాగము వేశ్యేవ=వేశ్యవలె, ప్రతిపురుషం=ప్రతిమనుజుని, విలసతి=అలరఁ జేయును "సమస్యాతుసమాసార్థా" అనియమరము. దీనికాంధ్రమున కైపదము" అనివాడుక. దినింగవిపరిజ్ఞానపరీక్షార్థముపూరింపనిచ్చెడు పద్యాంశముగా నెఱుంగునది

పరిసర్పత్తాపార్తి ప్రశమనవిధానాయమలయ

ద్రుమక్షోదాభ్యంగాధికతరభవత్పాండురతనోః
అభిజ్ఞోఽప్యజ్ఞాసీత్ కథమపిసఖీనాంపరికరో
“నసేటో మంతస్యా చమికమివమాం ప్రత్యయలుకామ్॥”

స—“నసేటో మంతస్యాచమికమివమాం” అను సూత్రమొకటియు, “ప్రత్యయలుకామ్” అనునొకసూత్రాంశమును కలాపవ్యాకరణము నుండి గ్రహించి సమస్యగా నివ్వఁబడినవి—

తా॥ విస్తరించెడు విరహతాపవ్యథాభారముపశమింపఁజేయుటకై పూయఁబడిన మంచిగంధముచేత మిగులనెక్కువగా పాండిమమయిన శరీరముకల (తెలివిగల) నొకానొకనాయికయొక్క, తినుట కాంతివమనము అనువీని సాక్షాత్కారముయొక్క లోపమును పిలుచునట్టి రోగము నామెయొక్క సఖురాండ్ర సమూహమును నిపుణమయినదయ్యు నేవిధముచేతఁగూడ నెఱుంగఁజాలకపోయెను. ఇందు సమస్యారూపములయియున్న వ్యాకరణసూత్రముల కర్థాంతరకల్పనముఁగావించి పద్యమును పూర్తిఁజేసియున్నాఁడు. సూత్రములకు కల్పించిన యర్థమీక్రిందివిధముగానున్నది. సేటః-ఇట్ కిట్ కటిగతౌ ఇతియేగత్యర్థాస్తే జ్ఞానార్థాః-ఇతి జ్ఞానవత్యాః-ఇతి చముఆదనమ్, కమిః కాంతిః వమిర్వర్తనమ్, తేషాంప్రత్యయః సాక్షాత్కారః తస్యలుంపనమ్ లుః తంకాయతీతికాః సోమపావత్ తమితి—
అనగా సేట =జ్ఞానవంతురాలగు, తస్యాః=ఆమెయొక్క చమికమివమాం=తినుటకాంతివమనముఅను వీనియొక్క ప్రత్యయలుకాం=సాక్షాత్కారముయొక్కలోపమునపిలచు,ఆమం=రోగమును, న—(అజ్ఞాసీత్) తెలిసికొనలేకపోయెను.

గేహేగేహే కతికతి నదైకాన్తదేశేషుశయ్యాః
త్వత్సంగార్థంసుభగ నతయా కారయిత్వోజ్ఝితాస్తాః
స్థానస్థానేకతికతిచ నగ్రంథయత్పక్ష్మలాక్ష్యా

కర్పూరసోజ్జ్వలఫణిలతాపత్రియుక్తానముక్తాః॥ ౬౭

స—ఈపద్యమునందలి చివరపాదము సమస్యగానివ్వఁబడినది ఓసరసుఁడా! ఇంటింట నేకాంతప్రదేశములందు నిన్నుకలుసుకొనుటకై యెన్నెన్నికయ్యరేర్పాటుచేయఁబడి యీమెచే విడచిపెట్ట బడలేదు? అనగానంకేతస్థానములందు నీకొఱకనేకమారులు మాచెలి నిరీక్షించినదనిభావము. మఱియు నాయీతావులఁబ్రకాశించెడి తాంబూలికాపర్ణములతోఁ గూడినపచ్చకర్పూరపుపొట్లము లెన్నెన్నివిడ చిపెట్టబఁడలేదు? పలుతావుల నీతో గలసి పచ్చకప్పూరపు విడెము ను సేవించవలయునని జాగ్రత్తపరచిన కర్పూరమును తమలపాకులు నటననేకములు గన్పట్టుచున్నవని భావము. ఇదియొకయభిసారికానాయికయొక్క దూతిక యీమెకాంతునితోఁ దెల్పుమాట. సమస్యయనగా కేవలవిరుద్ధార్థస్ఫూర్తియే గలిగియుండవలెనని లేదు. ఒకపద్యమున పూర్వోత్తరాకాంక్షను గోరు నేదేనొకపాదమయినను సమస్యగావచ్చునుగాన నీపద్యమందలిసమస్యయట్టిదిగాగన్పట్టెడిని. ఇట్టివాయీతావులనింక నీగ్రంథమున లభించుననిగ్రహించునది.

కూజత్యేషరసాలశాఖిశిఖరే ప్రోల్లాసయన్ కామినీ
కాంతః కామినిమానసం పరభృతఃకోవాముఖంచుంబతి
నాస్మిన్ మాసిమృగీదృశఃకృశతనోస్త్వన్మానమంగీకృతం
దూరీకృత్యకురుప్రసాద మధునా ప్రాణేశ్వరేఽనాగసి॥ ౬౮

స—"పూర్వమువలెనే చివరపాదము సమస్యగాగన్పట్టెడిని" తా॥ ఓకామిని! తీయమామిడిచెట్టు తుదనధివసించి యీపుగోయిల యొకటి మనస్సునుల్లసింపజేయుచుఁ బ్రియురాలింగూర్చి హాయిగా కూయుచున్నది. ప్రియురాలిముఖమును ముద్దిడుకొనుచున్నదియును. ఇట్టిమాసముననగా వసంతసమయమున కృశాంగియగునంగనకు కోపముండదగదు కావున నీకోపమును దూరముచేసి

రౌహముగుదా! నిరపరాధియగు నీప్రాణనాయకునెడల ననుగ్రహము జూపుము. ఇది కలహాంతరితానాయికకు చెలికత్తె గావించు హితోపదేశము.

గతే దేశాద్దేశం ప్రియయి నికృశాంగ్యాః స్ఫురదురు
వ్యథా యాస్సంతాపప్రశమన విధౌ నీరజయుగమ్
సఖీభిర్న్యస్తం ముకులిత ముఖం తత్రిశుశుభే
“కుచద్వంద్వస్యోపర్యపరమివజాతం కుచయుగం॥” 54

వ—కుచయుగమున నింకొక కుచయుగమున్నట్లున్నది”

తా॥ ప్రియుఁడు స్వదేశమునుండి యన్యదేశమునకుఁ బోయియుండఁగా నుద్భవించిన విరహవ్యథాభరంబునఁ గడుంగడు గృశించిన యంగములతోఁ గూడిన యొకనాయికయొక్క తాప ముపశమింపఁ జేయు శైత్యోపచారవిధులయందు సఖురాండ్రచే గుచయుగమున నిలుపఁబడిన పద్మద్వంద్వము తాపముచే ముకుళించిన ముఖముగలదై కుచములపైఁ బుట్టిన యన్యకుచయుగమువలెఁ బ్రకాశించెను.

†అళివ్రాతాఘాతప్రసవమయ చాపేవిజయిని
ప్రవిష్టేపాతాలం జలనిధిపదవ్యారతిపతౌ।
అథోమైనాకస్య స్థితవతి సమస్తం సమభవ
“ద్ధనుష్కోటా భృంగస్త్రదుపరిగిరిస్త్రత్రజలధిః॥ 55

వ—వింటికొనయందు తుమ్మెదయును దానిపైఁ బర్వతము నందుపై సముద్రముంగలవు”—

† ప్రయాత్యబ్ధిద్వారా ఫణిపతిభువం హంతుమసురాన్
పృథావృత్రే చాపగ్రథితసుమనో లీనమధుపే।
అథోమైనాకస్య స్థితవతిసమస్తం తదభవత్
ధనుష్కోటాభృంగస్త్రదుపరిగిరిస్త్ర త్రజలధిః॥.
అని పాఠాంతరము భావము మాత్రి మొక్క విధము.

తా॥ తుమ్మెదసంఘములచే నాఘ్రాణింపఁబడుచున్న పుష్ప వికారముగు ధనుస్సుగలిగినట్టియు జయశీలుఁడైనట్టియు మన్మథుడు సముద్రమార్గనముఁ బాతాళముం బ్రవేశించి మైనాకుని క్రిందిభాగము ననుండగా వింటికొనయందుఁ దమ్మెదయును దానిపైఁబర్వతమును దానిపై సముద్రమును సమకూరెను.

సాలగ్రామోపరివినిహితం శ్యామలాఙ్గ్యాః కరాబ్జం
వీక్ష్య కస్యా స్సముచితవరం పూజయాలబ్ధ మిచ్ఛోః
ఏవంజానే మృదు భుజశిరశ్చుంబి తాటంకలక్ష్మ్యాః
"భృంగేపద్మం కమలముకుళే నాళమస్మిన్మృణాళమ్"॥ 56

స—తుమ్మెదపైఁబద్మము పద్మముకుళమున నాళమునీనాళము మీఁద మృణాళము (కాడ)(నున్నవి).

తా॥ ఈశ్వరారాధనచేసి తనకుఁ దగినభర్తను బడయఁగోరు నొక సరసిజానన పూజచేయునపుడు సాలగ్రామముపై నామెయొక్క పద్మమువంటిహస్తముసుంపగా మృదువులయిన భుజశిరస్సులనంటిన టించెడు చెవ్వాకులయొక్క శోభతోఁ గూడిన యామెయొక్క హస్తమును జూచి తుమ్మెదమీఁద పద్మమును పద్మముకుళమున నాళమును నాళ ముమీఁద కాడయునున్నట్లున్నదని యనుకొనుచున్నాఁడను. ఇట సాలగ్రామమునకును దుమ్మెదకును, ముంజేతిమణికట్టునకును కమల ముకుళముపైనుండు నాళమునకును బాహులతికలకును తామరకాడ కును సాదృశ్యముద్దేశింపఁబడినది.

రోహిణ్యాస్సరుమః పదం నమసితుం నాప్నోమియత్వంకః॥
భ్రాంత్యాత్రచిరం స్థితిం విదధతో భృంగాతిభాగ్యంతవ।
తత్పారం పరికో౽పి మే౽స్తువినయః ప్రోచ్యేతిరోమాంచిత!
శ్చంద్రశ్చుంబతి చంచరీక చరణం చంచచ్చపేటాహతః' 57

స—చపేటముల ననుభవించుచున్నవాఁడయ్యుఁ జంద్రుఁడు తుమ్మెదయొక్క పాదమును ముద్దిడుకొనుచున్నాఁడు.'

తా॥ కోపముతోఁగూడిన రోహిణియొక్క పాదమునో భృంగమా! పంకజభ్రాంతితో స్పృశించుచు నటనిలచుచున్నావు. (ఏమినీభాగ్యము- (వేడుకొంటకైన నాకట్టిభాగ్యములభింపకున్నదని యాశయము) పారంపర్యముచే నీపాదమును స్పృశించినను చాలును; అనిదెల్పుచుఁ దానిచేచపేటమునుదినుచు రోమాంచితగాత్రుండై చంద్రుఁడాతు మ్మెదపాదమును ముద్దిడుచున్నాఁడు.

" ఇంద్రోమానుషభావ మేత్యపతగోభూత్వాభవత్యన్త్యజో"
" రాజారంకదశాము పేత్య కృమితాంగత్వాద్రు మోజాయతే"
" ఖర్జూరః ఖదిరత్వమేత్యకదలీకాండే పునర్లీయతే"
సంసారేబహు జీవయోనిగహనేధిక్కర్మణాంచేష్టితమ్॥ 58

స— తొలిమూఁడుపాదములునిందు నమస్యారూపములుగా గ్రహింపవచ్చును.

తా॥ (స్వర్గలోకాధిపతియైన) ఇంద్రుఁడుమనుష్యుఁడై పుట్టి మరల పక్షియై తుదకుచండాలుఁడుకూడనగుచున్నాఁడు. సామ్రాజ్యాధిపతియు లేఁడియై మరల కృమియైయాపై చెట్టైబుట్టుచున్నాఁడు. ఖర్జూ వృక్షముచంద్రచెట్టై మఱల నరటిమొదలులోలీనమగుచున్నది. వివిధజీవరాసుల యుత్పత్తికికారణభూతమగుటచే దురవగాహంబగు నీతుచ్ఛ సంసారమునందు కర్మజడులుచేయు వ్యాపారమునుగూర్చి నిందయగుఁగాక! సుకృతదుష్కృతకర్మ ప్రాబల్యమే పూర్వోక్తపరిణామములకు కారణమనుట.—

ఉన్మీలద్రదకౌముదీకమబలా వక్త్రంనిదానంముదా
మాలోలాలకవల్లి భాస్వదలికం ప్రాప్తంముహుఃపశ్యతామ్।
తేషాంచేతసిజాయతేసతదిదం కాకోలకాంతిచ్ఛవిం
"రాహుంచుంబతిచంద్రమాఃప్రతిదినంమధ్యందినేఽథస్థితః॥" 59

స—॥ప్రతిరోజునను మధ్యాహ్నకాలమునందధోభాగముననున్న చంద్రుఁడు రాహువునుముద్దిడుచున్నాఁడు.—

తా॥ వెలికిఁదోఁచుదశనకాంతులనెడి వెన్నెలలుకలదియు సంతోషమున కాదికారణంబై నదియు నంతటను జలించు ముంగురులగములచే ప్రకాశించున్నదియునగు నెన్నుదుటితోఁగూడినయా సుందరిముఖము నెడనెడఁజూచువారికి మధ్యాహ్న సమయమునఁగ్రిందుగానున్నవాఁడై చంద్రుఁడు ప్రతిరోజునను బొంతకాకివలెనల్లని కాంతిగల రాహువు ముద్దిడుకొనుచున్నాఁడను తలంపెవ్వరిమనస్సులందోఁచదు? అనగానం దఱికి నట్లుతోఁచునని భావము. ఇటచంద్రునకును ముఖమునకును నల్లనిముంగురులతోఁగూడిననుదుటికిని రాహుగ్రహమునకును సామ్యము.

విష్ణోర్భక్తివశాద్వహంతి తరలస్థానేషుకంఠ స్రజామ్,
మత్స్యాదీంస్త్వదరాతయోహృదిసదా హేమ్నావినిర్మాయితాన్।
గాఢాలింగనతోబభుః ప్రతిమయా సువ్యక్తరూపాస్తతో
"దేవ!త్వద్రిపుకామినీకుచతటే కృష్ణావతారాదశ॥ 60

స—"ఓ రాజా! నీశత్రురాజులభార్యల కుచతటములయందుపది కృష్ణావతారములుగలవు.

తా॥ కంఠముల ధరించిన పూలమాలిక లందముగానంటించు వక్షఃస్థలములందు విష్ణుభక్తివిశేషముచే నీశత్రురాజులు బంగారపు ప్రతిమలయందుఁ జెక్కఁబడిన మత్స్యాద్యవతార స్వరూపములధరింపగా వారిని గాఢాలింగనము చేసుకొనుటవలన (గంధపంకిలములయిన) నీశత్రుభార్యలకుచతటములయందు కృష్ణుని పదియవతారస్వరూపములును సుస్పష్టములై ప్రకాశించినవి.

గండప్రాంతగలన్మదాంబుతటినీప్రోథ ప్రవాహావిలై
ర్దిగ్దంతావళదంతకాళిమగుణైశ్శ్యామీకృతావాయవః।
మూర్తీభూయగజాధిరోహ పదవీమభ్యేత్య దేవద్విష

తేనాయాం బలిదానవారి సమరే కాలాగ్నిలీలాం దధుః॥ 61

స॥— "దిగ్గజములయొక్క దంతములయందలి నలువుచేవాయువులు నల్లగాఁ జేయుబడినవి.

బలిచక్రవర్తికిని దేవతలకును జరిగినయుద్ధమునందు గండభాగముల నుండి స్రవించునసర్గళములగు మదమనెడి నదులయొక్క ప్రవాహములచేమలినీకృతములగు దిగ్గజదంతములయందలి నలువుచేనల్లగా జేయఁబడిన వాయువులు(అమూర్తములైనను) మూర్తీభవించిమావటి వానియొక్క స్థానము నాక్రమించి ప్రళయకాలాగ్ని లీలను ధరించిన వి. అనఁగా కాలాగ్ని లోకమునుదహించినట్లియ్యవికూడ దహించినవ నిభావము. వాయుదేవతలకు కామరూపత్వధర్మముండుటచే మూర్తీ భావముసిద్ధము. మదము నైల్యవస్తువుగాఁబ్రసిద్ధము.—

సేనాన్యగ్రసవ గ్రహాగతతమో భిత్యా శిరస్థాపగా
లోకప్రోల్లస దీర్ష్య గాగికునుతా పంచాననత్రాసతః।
శీర్షార్ధాంగక రాశ్రియాత్పురరిపో రానందభాజోఽనిశమ్
"చంద్రశ్చంద్రముఖీమృగశ్చయుగపత్ఖేదప్రమోదాదధుః॥ 62

స— చంద్రుఁడును, వనితయు, లేడి, ఈముగ్గురు నొక్కమారే ఖేదమును హర్షమునుగూడఁబొందిరి.—

తా॥ పరమేశ్వరారాధనమునకై వచ్చినసూర్యాదినవగ్రహములతోఁ బాటురాహువుకూడ వచ్చునేమోయని చంద్రుఁడును, పరమేశ్వరుఁ డునిత్యమును నెత్తిపైనెక్కించుకొనెడు సురతటినింజూడవలపివచ్చుట చే గలిగినయీర్ష్యవలన పార్వతీదేవియు, పార్వతీవాహనమైన సింహ మువలనఁగలిగినభయముచేలేడియునొక్కమారుదుఃఖమునొందిరి. ఇక త్రిలోచనుని నెత్తినెక్కుటవలన చంద్రుఁడు, నర్ధాంగమునాశ్రయించు టవలనఁ బార్వతియు, నీశ్వరునిహస్తమునందు(యజ్ఞరూపమున)నుండు టవల్లలేడియు నానందమునుగూడ నొక్కమారుగాఁబొందిరి.

శంభోస్తాండవడంబరేతటభువిప్రభ్రష్టతోమస్తకాత్,
"అంభోధిఃపరమాణు మధ్యమ విశద్భీతోనిశానాయకాత్"
సంగాదస్యహిమవృద్ధిశోమము సమస్తాభూర్భవేదాప్లుతా
తదిత్యున్నాఽస్యభవిష్యతీత్యవహితస్సిద్ధిర్దధానోఽష్టధా॥ 63

స—"చంద్రునివలనభయపడినసముద్రముపరమాణువుమధ్యమునఁ ప్రవేశించెను."

తా॥ ఈశ్వరునితాండవసమయమున నాతనిశిరంబునుండి జారుచున్న చంద్రునివలనభయమునొంది (చంద్రుఁడుసముద్రపుటొడ్డునంబడిన యెడల వానిసంగమున నేనుప్పొంగితినేని సమస్తభూమండలంబును మునుంగునని యు నందువలన నీపగ మేశ్వరవిలాసమున శుభ గము వాటిల్లుననియుఁ దలచి కేవలతనయభివృద్ధినాశించి మనుష్యులకు నష్టము కలిగించుట మంచిది కాదనెడు కారణమున) సముద్రమణిమాద్యష్టసిద్ధులుం గలిగి పరమాణువుమధ్యమునందిమిడిపోయెను.—

ఇందోర్బింబ మిదం న కుంభజమునేస్తతాఽ శ్వపుష్పోపమమ్,
వక్షైతస్య కలంక ఏషతదిదంతస్త్యైవకృష్ణాజనమ్,
"అంభోధిఃపరమాణుమధ్య మవిసద్భీతోనిశానాయకా
దిత్యాశంక్యపునస్తథైవవవృధేవిజ్ఞాయ తత్వంముదా" 64

స—పూర్వోక్తము.—

తా॥ ఈకనఁబడునది చంద్రబింబము కాదు తెల్లుపుష్పువలె తెల్లగనుండు నత్రిమహాముని యొక్క శరీరమనియు; నీకనఁబడునది చంద్రునికళంకము కాదు, ఆయత్రిమహర్షి యొక్క కృష్ణాజనము (జింకతోలు) అనియుఁ జంద్రునిజూచిభ్రమచే భీతినొందినసముద్రము పరమాణువులనడుమ నిమిడిపోయెను. యాథార్థ్యమునువినిమరల సంతోషముతో నెప్పటివలె వృద్ధిపొందెను. కారణపరమాణువులయందు కార్యమిముడునని తార్కికపరిభాష కావున సముద్రముపరమాణువున ని

మిడెననుట సమంజసము. సముద్రజలమునంతనొక్క గుక్కగా త్రాగుటచే నత్రిమహర్షి సముద్రమునకుభయ కారణమనియెఱుంగునది.

నిత్యంసత్కారపుష్కరాశ్రయపరో నిర్నాశయన్ కంటకాన్
సంగ్రామేరిపురాజకుంజరఘటాదంతావలీం పాటయన్
శ్రీహమ్మీరమహీమహేంద్ర! భవతస్తీక్ష్ణోఽసిదండస్స్ఫుటమ్
"హేరంబస్తరుణక్రమేలకగలస్పర్థీమృగాంకాయతే॥" 65

స—॥బం టెపిల్లయొక్క కంఠముతో స్పర్థఁబూనువిఘ్ననాయకుఁడు చంద్రునివలె నాచరించుచున్నాఁడు.

అర్థము—శ్రీహమ్మీరమహీమహేంద్ర!=ఓహమ్మీరుడను పేరుగల చక్రవర్తీ! భవతః=నీయొక్క తీక్ష్ణః=మిక్కిలివాడిగల, అసిదండః=ఖడ్గదండమనెడు, హేరంబః=విఘ్నేశ్వరుఁడు సంగ్రామే=యుద్ధమున నిత్యం=ఎల్లప్పుడును, సత్కారపుష్కర=యోగ్యమగు హస్తమనెడు పద్మముయొక్క లేక పద్మమువంటి యోగ్యమగుహస్తముయొక్క, ఆశ్రయః=ఆశ్రయము, పరః=ప్రధానముగకలదియై నీయొక్కహస్తమునందున్నదయై యనియర్థము, (2 యోగ్యమగుహస్తమందలిపద్మమున కాశ్రయమైనవాఁడు లేక యోగ్యమగుహస్తమువలెనుండుఏనుగుతొండమున కాశ్రయుఁడు అని విఘ్నేశ్వరపరమగునర్థము) కంటకాన=భాధాకరులగుశత్రులను 2 విఘ్నములను (ముళ్ళనియు) నిర్నాశయన్=నాశనముచేయుచు, తరుణక్రమేలక గళస్పర్థీ=చిన్నయొంటెయొక్కకంఠమును బోలినదై (ఒంటెముండ్లనాహారముగానములునని ప్రసిద్ధము) రిపురాజ=శత్రురాజులయొక్క, కుంజరఘటా=ఏనుగులమూహముయొక్క, దంతావళీం=దంతములవరుసలను, పాటయన్=పెల్లగించునదియై (2 శత్రురాజులయేనుఁగుమందలయొక్కదంతిములను తెలుపురంగుచే బోలివాఁడని చంద్రపరమగునర్థము, మృగాంకాయతే=చంద్రునివలె నాచరించుచున్నది.

చంద్రునిబోలుచున్నదనిభావము—ఈ «సమస్యయందు స్వార్థశబ్దాదిపదములు విరోధభావమును స్ఫురింపఁజేయుచున్నను వమానము గానన్వయించి పూరింపఁబడినవి; ఖడ్గమునకొక్క విశేషణముచే సమస్యయందలియొక్క వస్తువునకు శ్లేషమూలకమగు సామ్యముని రూపింపఁబడినదని గ్రహించునది-

విఘ్న వ్రాత సుతీక్ష్ణకంటక ఘటా మాస్వాదయ ద్దేహినాం
« హేరంబ స్తరుణక్రమేలకగలస్ఫూర్తి మ్మృగాం కాయతే,»
దివ్యద్దంశ మరీచివీచి నిచయ జ్యోత్స్నాభి రుల్లాసయన్
కళ్యాణాంబునిధిం విపక్షక మలోల్లాసం చ విత్రాసయన్ ॥ 66

స—పూర్వోక్తము.—

తా॥ విఘ్నేశ్వరుఁడు జనులయొక్క విఘ్నసమూహములనెడి మిక్కిలివాడిగలముండ్లను నమలివేయుచు, (ముండ్లనాహారముగాభక్షించునట్టి) ఒంటెపిల్లయొక్క కంఠమునుబోలి; వ్యాపించెడుదంతకాంతి సమూహములనెడు వెన్నెలలచే శుభములనెడు సముద్రమునలరింపజేయుచు శత్రులనెడుకమలములయొక్క యుల్లాసమునుభయపెట్టుచుచంద్రునిబోలుచున్నాఁడు. (దంతముయొక్క కాంతిపుంజమువంటివెన్నెలలతో శుభమగు సముద్రము నుప్పొంగఁజేయుచున్న వాఁడనియుశత్రులైనకమలములయొక్క యుల్లాసమునుభయపెట్టు వాఁడనియు చంద్రపరమగునర్థమును గూడసమన్వయించుకొనునది.).—

కస్తూరీతిలకం వినారివిలసత్సీమన్తముక్తామణిః
వక్త్రం నిందిత చంద్రబింబవిభవం నీలంచకాశేయకమ్
చోలం జాలకవాససాం యదభవత్తద్గోపయూనామభూత్
“జంబూవజ్జలబిందువజ్జలజవజ్జంబాలవజ్జాలవత్ ॥” 67

స—జంబూవత్=నేరేడుపండువలె, జలబిందువత్=నీటిబిందువువలె, జలజవత్=పద్మమువలె, జంబాలవత్=బురదవలె, జాలవత్=

వలవలె— ఇది యీసమస్యయొక్క యర్థము.

తా॥ వలలవంటివస్త్రములను ధరించు యౌవనవతులగు గోప కామినులనుదుటం బ్రకాశించు కస్తూరిరీతిలకము నేరెడుపండువలెను. ప్రకాశించెడు పాపిడియందుఁ బెట్టుకొనిన ముక్తామణి నీటిబొట్టువలెను చంద్రబింబ వైభవమును గూడ నిందించు ముఖముపద్మమువలెను, పద్మము తనసహజశత్రువగుటచేతను, సౌరభ్యాతిశయముచేతను చం ద్రుని నిందించెననుట యటుండఁ దత్సాదృశ్యమగు ముఖముగూడ నిందితచంద్రబింబవిభవంబనుట సయుక్తికమును హృదయంగమంబు నగు. నల్లనికౌశేయకము బురదవలెను.(చొక్క)వలనుబోలి గోపకా ముకులకుఁగన్పట్టెను. ఇందలి యొక్కొక్కవస్తువునకు సమస్యయందలి యొక్కొక్కవస్తువు సామ్యముగ గ్రహింపఁబడినది.

ఖ్యాతస్త్వంఫలవృష్టిపుష్టిసుమనః స్వాధీనజాంబూనదః
క్షీణాస్తేరిపుసంపదః ప్రతిదినంమిత్రోదయే మోదసే
పాంథానాంకురుషే విలంబన మహోదత్వాంతరస్తేజసామ్
"జంబూపజ్జలబిందు వజ్జలజవజ్జం బాలవజ్జాలవత్॥ 68

స—పూర్వోక్తము.

తా॥ ఓరాజా! సర్వవిధప్రయోజనములను సమకూర్చుటచేఁ (యజ్ఞములచే) బోషింపఁబడిన దేవతలచే స్వాధీనముచేయఁబడిన బం గారము కలవాఁడవై నీవు పండ్లను వర్షించుటచేత నభివృద్ధినొందెడు సౌభాగ్యమగుమనస్సుకలవారికధీనమగు బంగారముకల (జంబువృక్ష మువలె) బ్రసిద్ధుఁడవై యున్నావు. నీశత్రుసంపదలు నీటిబిందువుల వలె నశించిపోయినవి. నీవు ప్రతిదినమునను (మిత్రోదయమునకు) స్నేహితులయభివృద్ధికి (2సూర్యోదయమునందు:బద్మమువలె)సంతో షించుచుందువు. పథికులకు (బురదవలె) నాటంకమును గల్పింతువు.

అనగా మార్గస్థులు నీతోఁగలసుకొనినతరువాత మఱలగమ్యస్థానము లకుఁబోవనిచ్ఛగింపరని భావము మఱియు నీవు తేజస్సులకు (సూర్య చంద్రాదికాంతులకు వలవలె) నవకాశమిత్తువు. అనగా ప్రతాపవిక్ర మాదులచేఁ గలిగిన తేజముతోఁ బ్రకాశించుచుందువని భావము. ఈశ్లోమందలితుదిపాదముసమస్య. అందలిప్రతిపదమును వెనుకశ్లోకము నందువలెనే యొక్కొకవిషయమున శ్లేషచే నుపమానముగా గ్రహిం పఁబడినది.

నిత్యంభాత్యలకానుబంధమధురా ఫాలస్థలీసుభ్రువామ్
తారుణ్యం విలసన్మదావిలమురో నక్షత్రమాలాన్వితమ్
అంగంచంపకగౌర మక్షిసకలగ్రామోల్లసన్మూర్ఛనమ్
గంగావద్గజగండవద్గగనవద్గాంగేయవద్గేయవత్ ॥ 69

స—గంగావత్=గంగానదివలె, గజగండవత్=ఏనుఁగుచెక్కి ళ్ళవలె గగనవత్=ఆకాశమువలె, గాంగేయవత్=భీష్మునివలె, గే యవత్=పాటవలె ఇదియే సమస్యయొక్క యర్థము.

అర్థము-సుభ్రువామ్=వామలోచనలయొక్క, ఫాలస్థలీ=నుదు రు, గంగావత్=గంగానదివలె. అలకానుబంధమధురా=ముంగురుల యొక్క సంబంధముచే నందమైనదై 2"అలక"యనుకుబేరునిపట్టణ ముయొక్క యనుబంధముచే రమ్యమైనదియని గంగాపరమగునర్థము నిత్యం=ఎల్లప్పుడు భాతి=ప్రకాశించుచున్నది. తారుణ్యం=యౌవన ము, గజగండవత్=ఏనుఁగుచెక్కిళ్ళవలె, విలసన్మదావిలమ్=విశేష ముగానొప్పుమదము అనగామత్తులేక గర్వము దీనిచే కూడుకొనియు న్నదై 2ప్రకాశించుమదముచే కలుషితమైనది యని గజగండపరమగు నర్థము, ఉరః=వక్షఃస్థలము, గగనవత్=అకసమువలె నక్షత్రమాలా శ్రితం="సైవనక్షత్రమాలాస్యాత్ సప్తవింశతిమౌక్తికైః" యనుటచే నిరువదియేడుముత్తెములతోఁ గూర్చఁబడినహారముతోఁగూడినది 2 నక్ష

త్రియులవరకునతోఁగూడినదియని గగనపరమగునర్థము, అంగం=శరీర ము గాంగేయవత్ =బంగారమువలె, చంపకగౌరం=సంపెఁగపూవువలె పచ్చనివర్ణముకలది (రెండర్థములుసమానము) అక్షి=నేత్రము, గేయ వత్ =సంగీతమువలె, సకల=కళలుకలవారియొక్క అనగా చతుష్షష్టికళ లనెఱింగినవారియొక్క లేక కళాశాస్త్ర పారంగతులైనవారియొక్క గ్రా మ=సమూహమందు, ఉల్లత్ =ఒప్పెడు, మూర్ఛనమ్=మూర్ఛగలది (నేత్రవిలాసములు సరసులంజొక్కించి మూర్ఛనొందించుననిభావము) 2 సకల గ్రామ=స-రి-గ-మ-ప-ధ-ని యనెడు సప్తస్వరములచేత, ఉల్ల సత్ =మిక్కిలిప్రకాశించు, మూర్ఛనమ్=మూర్ఛనముకలదియనిగే యపరమగునర్థము. భాతియను క్రియయన్నిటితో సమన్వయించును.

కీర్తిస్తే విమలాసదైవకమలాభృంగై రియంసేవ్యతే
శూన్యం శత్రుకులంతవక్షితిభృతోభేత్తాభవాంచ్ఛక్తితః
చారిత్ర్యం భరతానుయాయిభవతోహమ్మీరపృథ్వీపతే
"గంగావద్గజగండవద్గగనవద్గాంగేయవద్గేయవత్ ॥" 70

స—పూర్వోక్తమే—

హే హమ్మీరపృథ్వీపతే!=ఓహమ్మీరమహారాజా! తే=నీయొ క్క, కీర్తిః=యశస్సు; సదైవ=ఎల్లప్పుడుమ; విమలా=నిర్మలమైనది ఇట్లు—గంగావత్ =గంగానదివలె "సదైవ" అనుచు దో నదృష్టముతోఁ గూడినవాఁడా అని యర్థముజెప్పవచ్చును. ఇయం=ఈ (నీయొక్క) కమలా=లక్ష్మి; భృంగైః=(తుమ్మెదలచేననిదిజగండపరమగు నర్థము) గజగండవత్ =ఏనుఁగుగండస్థలమువలె సేవ్యతే=సేవింపఁబడుచున్నది. క్షితిభృతస్తవ=ధరాధిపుఁడవగునీయొక్క;శత్రుకులం=అరాతిసమూహ ము; గగనవత్ =ఆకాశమువలెశూన్యం=శూన్యమైనది అనగా నశించి పోయినదనియర్థము.భవాన్=నీవు; శక్తితః=శక్తిచేత (గాంగేయవత్ =

భీష్మునివలె] భేత్తా=(శత్రులను) చెండాడువాఁడవు. భవతః=నీయొక్క; చారిత్ర్యం=చరిత్ర; (గేయవత్=పాటవలె) భరతునియనగా దుష్యంతకుమారునియనుసరించునది. భరతునివలె నీవునున్యాయాదిసద్గుణసంపన్నుఁడవనిభావము. గేయపరమగునపుడు నాట్యశాస్త్రాచార్యుఁడగు భరతునిలేక భరతమను పేరుగల నాట్యశాస్త్రమునను సరించునది. ఈశ్లోకములో వెనుకటివలెనే యొక్కొక వర్ణనాంశమునకు సమస్యయందలి యొక్కొకపదము పమానముగా గ్రహించిపూరింపఁబడినది.

ఒంధంక్వాపికదాపిచాను భవతో మోక్షం చతన్మానసే।
తోషం వర్ధయ తన్సదాసుమనసాం నీచైః స్థితింకుర్వతః।
శ్రీమత్పుష్కరవాసలబ్ధయశసస్సాంద్రనంతర్వర్తిత।
పానీయస్య దశాననస్య కబరీభారస్య తుల్యః క్రమః॥ 71

స—జలమునకును రావణాసురునకును, కొప్పునకును ఒక్కటే క్రమము. ఈశ్లోకముపై మూడువస్తువుల ననుసరించిమూడర్థములనిచ్చుచున్నది. క్రమముగా నయ్యవివరింపఁ బడుచున్నవి.

1 జలపరమగు నర్థము—క్వాపి=ఎక్కడనో యొక చోట, కదాపి=ఎప్పుడో యొకప్పుడు; బంధం=కట్టుబాటును (సేతురూపమగు నిరోధమనిభావము) చ=మఱియు; మో క్షంచ=విడువఁబడుటయును, అనుభవతః=పొందినట్టియు, తన్మానసే=ఆప్రసిద్ధమగు మానససరోవరమున; సుమనసాం=దేవతలకు, తోషం=సంతోషమును, వర్ధయతః=వృద్ధినొందించునట్టియు, నీచైఃస్థితిం కుర్వతః=పల్లమునందునికినిచేయునట్టియు; శ్రీమత్....సః—శ్రీమత్=శోభాయుక్తములయిన, పుష్కర=పద్మాదికుసుమములయొక్క వాస=నివాసముచేత, లబ్ధయశసః=పొందఁబడిన కీర్తిగల; పానీయస్య=జలమునకును.

2 రావణాసురపరమగునర్థము—క్వాపి=ఎక్కడనో ఒకచోట, కదాపి=ఎప్పుడుడో యొకప్పుడు, బంధం=కట్టఁబడుటను, చ=పరమున;

మోక్షం=విమోచనమును; అనుభవతః అనుభవించినట్టియు (వాలి రావణుని సంధ్యాకాలమున కిష్కింధయందు పార్శ్వభాగముల నొక్కి పట్టి సముద్రముల ముంచె త్తెనని రామాయణకథాసందర్భము) తన్మానసే=(ఆబంధనప్రాప్తి కారకుఁడైన వాలియొక్క) మనస్సునందు, తోషం=సంతోషమును, వర్ధయతః=వృద్ధిఁబొందించినట్టియు, (అనంతరము వాలితో ననుపమమైత్రిఁ గాంచెనని భావము) సదా=ఎప్పుడును సుమనసాం=దేవతలకు; నీచైఃస్థితింకుర్వతః=హీనస్థితినికలుగఁజేయునట్టియు; (కారాగృహాదిబాధల పాలుజేసియుండెనని భావము) శ్రీమత్....సః=శోభాయుక్తమయిన కుబేరుని గొట్టి తెచ్చిన పుష్పకము నెక్కి తిరుగుటచే పొందబడిన కీర్తిగలట్టియు, దశాననస్య=రావణాసురునకును—

3 కబరీభారపరమగు నర్థము—ఎప్పుడొకప్పుడొకచో బంధమును పొందునదియు, అనగా దువ్వి జడగా నల్లఁబడినదియనిభావము మఱియు విమోచనము నొందునదియు, (క్రీడాసమయముల విశీర్ణమగుట సహజము) సుమనసాం=రసికులయొక్క తన్మానసే=వారి మనస్సులయందు, తోషంవర్ధయతః=సంతోషమునినుమడింపఁజేయునట్టియు; నీచైస్థితిం కుర్వతః=మిక్కిలి క్రిందుగానునికిని జేయునదియు, మిక్కిలి పొడవుగానున్నదనిభావము; శ్రీమత్....సః—శోభాయుక్తములగు పుష్పములయొక్క వాసముచే పొందఁబడిన కీర్తిగల; కబరీభారస్యచ=కొప్పునకును--అనంతర్వృత్తిః=కప్పఁబడని అనగా సుస్పష్టమయిన, తుల్యః= సమానమగు క్రమః=వరుస, అస్తి=కలదు; మూడింటికిని నిస్సందేహముగా పోలికగలదని భావము. సమస్యలోని మూడువస్తువులకును మూడర్థములు వచ్చునట్లు శ్లోకమును పూరించుటయే యిందలి చమత్కారము.

నిష్పీతో మునినార్ణవశ్చిరమభూత్స్వంకావ శేషోఽభితః
శుష్కాః స్థలతామవాప పవనప్రోద్ధూతధూళీమలః।

గంగే! దేవి! భవత్ప్రవాహకృపయా భూయః ప్రగీతో జనైః
'అంభోధిర్జలధిః పయోధిరుదధిర్వారాంనిధిర్వారిధిః॥ 72

స—'సముద్రపర్యాయ నామములే యిట సమస్యగా నివ్వఁబడినవి'

తా. దేవీ! భాగీరథీ! అగస్త్యమహర్షి నీటినంతను త్రాగివే యగా నెండిపోయిన మధ్యభాగము కలిగి యున్న మాత్రమే మిగుల గా వాయువు విసరుటవలన పైకి లేచు పరాగముతో మలినమయి యుండు సముద్రము నీప్రవాహము యొక్క దయాపిశేషముచే 'నీటి కి స్థానభూతము (సముద్రము) అనునర్థమిచ్చు "అంబోధి, జలధిః- పయోధిః- ఉదధిః-వారాంనిధి- వారిధి -అను పదములచే నిత్యమును తిరిగి జనులచే పిలువఁ బడుచున్నది-యెండిపోయిన సముద్రమును నీప్ర వాహము మఱల నింపుటచే నిదివఱలో గడించిన యీ పేరులు సార్థ కములయి శాశ్వతముగా నిలచియున్నవనిభావము. ఇది గంగాస్తుతి గా గ్రహించునది.

ఇందుర్వారణరత్నమశ్వ తిలకశ్శ్రీః పారిజాతస్సుధా।
వర్గః స్వర్గపరిచ్ఛదోఽయమజనిత్వత్తస్సురైః ప్రార్థితాత్ ।
ధిజ్లోకం తివయస్తథాపితను తేతోయాంకనామావలిః।
'అంభోధిర్జలధిః పయోధిరుదధిర్వారాంనిధిర్వారిధిః' 73

స—పూర్వోక్తము.

ఓసముద్రమా! నీయందుఁ జంద్రుఁడును, ఐరావతమును, అశ్వ శ్రేష్ఠము చైచ్ఛైశ్రవమును; సాక్షాన్మహాలక్ష్మియు; పారిజాతవృక్ష మును; అమృతమును;స్వర్గలోకమందుండు నప్సరస్త్రీవర్గమును, దేవత లచేఁ బ్రార్థింపఁబడిన నీవల్ల పుట్టియుండఁగా "నీటికిస్థానమయినది" యనునంతమాత్రపు నర్థమును జెప్పు "అంబోధి" మొదలగు పర్యా యపదములచే నీకు పేరుపెట్టు నీమూఢలోకమును గూర్చి నిందయ

గుగాక. నిరుపమానవస్తుసామగ్రిం గని పేరెన్నిక గాంచఁదగియున్న నీకట్టి నీచతమములగు పేర్లు పెట్టుట మిగుల యవివేకమనిభావము.

శయ్యాసద్మహరేః శ్రియోజనయితా రత్నాకరో నాయకః
తీర్థానామితి సాగరస్య కథయానాసౌతథాతుష్యతి।
"అంబోధిర్జలధిః పయోధిరుదధిర్వారాం నిధిర్వారిధిః"
శ్రుత్వైతానిపదానితుష్యతియథా తృష్ణార్తకంఠోజ్వరీ॥ 74

స—పూర్వోక్తము.

తా. దప్పికచేఁ బీడింపఁబగన జ్వరగ్రస్థుండగువాఁడు, శ్రీహరికి పడకటిల్లనియు, శ్రీమహాలక్ష్మిని గన్నతండ్రి యనియు; రత్నములకు లొవలమనియు, సమస్తమయిన నదులకు మగడనియు సముద్రుని వర్ణించుటవలన సంతోషమును బొందఁడు; ఇక నెట్లు సంతోషించునన నీటికి స్థానమయినవాఁడు (సముద్రుఁడు) అనునర్థమును జెప్పు 'అంబోధి' మొదలగు పర్యాయపదముల వినుటవలన. ఏవస్తు వెవ్వఁడెక్కువగా నభిలషించునో వాని కద్దానిపేరు వినుమాత్రముననే సంతోషము గలుగుట స్వభావము కదా? కనుక దాహాతురునకు నీటిమాట వినుటతోడనే తృప్తి గలుగుట స్వభావము.

వస్త్రాభావోఽను బింబేనయనకమలయో రాజయఃకంటకానామ్
"అస్తిస్తః సన్తి కాంతాకుచకలశతటే నాస్తినస్తోనసన్తి"
చిత్రం శ్రీకంఠహారా ప్రియతమకరజోజ్జాగరూకవ్రణాని।
త్వద్వైరక్ష్మాపతీనామఖిలవసుమతీకాంతకాంతారమార్గే॥ 75

స్వ—అస్ ధాతువుయొక్క వర్తమానక్రియారూపములే సమస్యగా నివ్వఁబడినవి. అస్తి=ఉన్నది స్తః=(రెండు)ఉన్నవి. సన్తి=చాలాయున్నవి...వ్యతిరేకముగ నాస్తి, లేదు; నస్తః (రెండులేవు; నసన్తి (చాలా) లేవు అని సమస్యార్థము.

హే అఖిలవసుమతీకాంత!= ఓ సార్వభౌమా! కాంతారమార్గే అరణ్యమార్గములయందు; త్వద్వైరిక్ష్మాపతీనాం=నీశత్రుధరాధిపుల యొక్క కాంతాకుచకలశతటే=(అడవులకుం బారిపోయిన) అంతఃపురాంగనల యొక్క కుచకలశాంతరములందు=వస్త్రాభావో=వస్త్రాభావము అస్తి=కలదు. నయనకమలయోః=కమలములవంటి నేత్రముల యొక్క అనుబింబే=ప్రతిబింబములు? స్తః=ఉన్నవి, నిరంతరస్రవదశ్రుధారాపరిక్షాళితములైన స్తనద్యుతుల నేత్రములు ప్రతిఫలించె నని భావము, కంటకానాం=ముండ్లయొక్క, రాజయః=సమూహములు, సన్తి=ఉన్నవి, అన్న మిన్నగానక నడవుల నడలి పరువులెత్తి రని భావము— చిత్రం= మకరికాదపత్ర రేఖా రచనాదికము, నాస్తి=లేదు శ్రీఖండహారౌ=మంచిగంధమును; ముత్యాలహారమును, నస్తః=లేవు-ప్రియతమకరజోజ్జాగరూకవ్రణాని=ప్రియుల నఖములచే నుద్భూతరూపములు గల వ్రణములు, నసన్తి=లేవు, ప్రియవియోగవ్యథార్తులగువారు గావున నియ్యవి లేకుండెనని భావము. అఖిలశత్రురాజ సంహారకుండవు నీవని ప్రకృతరాజవర్ణనము—సమన్వయమందలి యొక్కొకక్రియ యేకవచన ద్వివచన బహువచన క్రమమున నొక్కొక వాక్యములో నన్వయింపఁబడుటయే యిందలి పూరణావిధియందలి చమత్కారము.

పూర్వో హ్రస్వః పరో దీర్ఘ స్స్నేహస్సంజాయతే సతాం।
అసతాం విపరీతస్తు సఏవపరి దృశ్యతే॥' 76

స—పద్యమునందలి యేదయోయొక్క భాగము సమస్యగా గ్రహింపవలయును.

తా॥ సత్పురుషులకు ప్రారంభమున స్నేహము స్వల్పముగను తరువాత తరువాత నధికముగను కలుగుచుండును. దుర్మార్గులకు మాత్రమది వ్యతిరేకముగాఁ గన్పట్టును. "మొదలుజూచినఁ గడుగొప్ప

పిదపఁ గురుచ। ఆదిలోంచెము తర్వాత నధికమగుచు। దనరు దినపూ
ర్వపరభాగజనితమైన। ఛాయపోలికఁ గుజనసజ్జనుల మైత్రి" అనిభావము.

ఇహా థసూత్రింయస్యాదౌ తేన శాస్త్రేణనిర్భరమ్।

జిజ్ఞాసాబ్రహ్మణో యస్య క్రియతే తదుపాస్మహే॥ 77

న—పూర్వమువలెనే.—

ఈలోకమున "అథ" అనుపదముపూర్వముననగల యేశాస్త్రము
కలదో ఆశాస్త్రముచే యేపరమాత్మయొక్క జిజ్ఞాస (ముముక్షువు
లచే) చేయబడుచున్నదో అట్టి పరబ్రహ్మను పాసన జేయుచున్నాము.
"అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అనునుత్తరమీమాంసాప్రథమసూత్రము
బ్రహ్మవేత్తలకు ప్రథయపరనీయమగుట ప్రసిద్ధము.

ధన్యోఽసౌ పోత్రిణీపుత్రో యస్యాసౌప్రలయాయపది।

నగోత్రోఽపిస్థితో "దంష్ట్రాకంట కాగ్రేమహోదధిః" 78

న—ఉల్లుతుదను సముద్రము (కలదు)

తా॥ ప్రళయాంతమందుఁ లోకములన్నియు నంతరించు
వేళ)పర్వతాదుల గూడియుండియు నీసముద్రమెవ్వనిదంష్ట్రాగ్రమున
నిలచియుండునో ఆకారణమున నీయాదివరాహమూర్తి ధన్యుఁడు.

లీలాలోలాకలనకుశలః స్ఫీతపీతాంబరశ్రీః

లోకత్రాణా మృతవితరితా భాసురాంభోజఘోషః।

ఉష్ణంముష్ణన్న శుభమవనే స్తూర్ణపూర్ణాఖిలాశః

స్వాప్నేదృష్ట "స్తరుణ తులసీభూషణో నీలమేఘః" ॥ 79

న—"నల్లనిమేఘము తులసి చిగుళ్ళ అలంకారముగాగలది"

అర్థ—లోలా... లః- లోలా= మెఱుపుయొక్క, లీలాకలన
=విలాససంబంధములచే, కుశలః=సమృద్ధమైనదియు 2 లోలా=లక్ష్మీ
దేవియొక్క, లీలాకలన=విలాసవ్యాపారములయందు, కుశలః=నేర్పరి
యైనవాఁడు అని కృష్ణపరమగునర్థము. స్ఫీత...శ్రీః-స్ఫీత=దట్టనయి

నట్టియు, పీత=మిగ్రింగివేయఁబడినట్టియు, అంబరశ్రీః=ఆకాశముయొక్కశోభకలదియు, 2 మిక్కిలిహెచ్చైనపచ్చనిపట్టుబట్టలయొక్కశోభ గలవాఁడు, లోక. .తా-లోకప్రాణ=ప్రపంచకమునకు ప్రాణమైన, అమృత=జలమును, వితరితా=ఇచ్చునదియు, 2 లోకప్రాణములయందమృతమును విస్తరింపఁజేయువాఁడును. భాసురాంభోజఘోషః=ప్రకాశించునీటిపిల్లపుట్టించుధ్వనిగలదియు 2 ప్రకాశించుశంఖధ్వనిగలవాఁడును. అవనేః=భూమియొక్క, అశుభం= అక్షేమమైన, 2 అశుభములనెడు, ఉష్టం=వేడిమిని- ముష్ణ=హరించునదియు 2 హరించువాఁడును, తూర్ణ ..శః-తూర్ణ=వేగముగా, పూర్ణ=నీటిచేనిండింపఁబడిన, అఖిలాశః=సమస్తదిక్కులుగలవాఁడు, (నగు) నీలమేఘః=నల్లనిమేఘము 2 నల్లనిమేఘమువంటి శ్రీకృష్ణుఁడు (విషయనిగరణము) తరుణతులసీభూషణ=లేతనైనతులసి చివుళ్లు అలంకారముగా గలవాఁడై ,స్వప్నే=కలలో దృష్టః=కనఁబడెను."నీల మేఘః" అనునప్పుడు విషయ నిగరణముచే సమన్వయింపలి విరోధమాభాసీకరింపఁబడినది. అందుచేపూర్వోక్తవిశేషణములు మేఘపరముగను, కృష్ణపరముగను రెండర్థము లిచ్చుచున్నవి.

ఇది "అర్థాఖ్య చతుర్థస్తబకమున
'సమస్య' యను సప్తమకుసుమము

అథగ్రంథకృద్విజ్ఞాపనము.

అవతారిక — కవిపూర్వోక్తవిధానమునఁ గ్రంథపరిసమాప్తిఁగావించి గ్రంథనిర్మాణ రూపంబైన స్వప్రయత్నముయొక్క ప్రధానోద్దేశమును గూర్చివిజ్ఞాపనముఁ జేయుచున్నాఁడు—

శ్లో॥ నకవిత్వాభిమానేన నకీర్తిప్రసరేచ్ఛయా।
విహితాసామయా కింతు కౌతుకాత్కవితార్థినామ్॥ 1

తా॥ నాయొక్కకవిత్వమునందుండు నభిమానముచేతను (అన

గా కవిత్వమువ్రాయుటలో నాయంతవాఁడు లేడను గర్వముచేతనని భావము) గొప్పపేరు రావలయుననెడు కోరికచేతనుగాక కవిత్వ రచనాపద్ధతి నలవరచుకొనఁగోరువారి యభిలాషననుసరించి యీగ్రంథమునాచే వ్రాయఁబడినది.

అవ—తనయీ గ్రంథములోకము నందనుపమప్రచారము నొందవలెననెడుతనభావమునీక్రిందిశ్లోకములచేస్పష్టీకరించుచున్నాఁడు

నిష్ఫలానతాం త్యక్త్వా కవికల్పలతామమ।
ఏషా ఫలాయ మహతే పోషణీయామనీషిభిః॥ 2

తా॥ వ్యర్థమైన మందత్వమును విడచి యీనాయొక్క కవికల్పలత విద్వాంసులచే మహత్తరమగు ఫలముకొఱకుఁ బోషింపఁబడుగాక కావ్యరచనారూపమగుశక్తి నలవఱచుకొనవలె ననెడుమహత్త రాదర్శముతో నియ్యది పఠింపఁబడుగాక యనియర్థము (గొప్పపండ్లకొఱకు లేక నభీష్టసిద్ధిరూపంబగు ఫలముకొఱకని కల్పలతాపరమగునర్థము)

అన్యకన్యాపి పుణ్యార్థముప విద్ధాపిశర్మదా
పోషణాదేవమేషాపి శ్రియసే చభవిష్యతి॥ 3

తా॥ తల్లిదండ్రులచే విడువఁబడిన పిల్లనుపోషించినచో నది కూడనమితమగు శ్రియస్సు నొడగూర్పఁగలుగును. అట్లే (నాచేవిడువబడి మహత్తరోపయోగముకొఱకు లోకమునకర్పింపఁబడిన) యీనా కవికల్పలతయు పోషించినవారికి (అనగా జాగ్రతగా పఠించువారికనిభావము) కావ్యనిర్మాణముచే నొప్పు పరబ్రహ్మానంద రసానుభవము గలుగుటయగాక శాశ్వతకీర్తియుం గలుగును.

అవ—గంథోపయోగ మీపై స్తుతిరూపముగా నిరూపింపఁబడుచున్నది.

శ్లో॥ హంత! సంతత మిమాముపాస్యతః కస్యనశ్యతినవాచివాచ్యతా।
ఉల్లసన్తి కలకంఠకామినీ కూజితాదపిచ పూజితాగిరః॥ 4

ఈ "కవి కల్పలత"ను పాసించునట్టి (అనగా నిద్దానినిపఠించి విమర్శిం చువానియొక్క యనియర్థము) ఎవ్వనియొక్క వాక్కునందలి నిందన్య త నశింపదు. సరసములయిన వాక్కులు తప్పక పుట్టితీరుననిభావము. మఱియు నెవ్వనివాక్కున నాడుకోయిలలయొక్క కూతకంటెను మిగుల పూజింపఁబడు వాక్కులుల్లసింపవు? మిగుల మధురసభరితమగు వాగ్విలాసములుల్లసింపకుండుట యసంభవంబనుట.—ఈశ్లోకము నందలి హంత। యనునవ్యయమునకు సంతోషము కాని వాక్యారంభముకాని యర్థము చెప్పవచ్చును.

కలకంఠ కలత్రకోమల స్వనలక్ష్మీసహాయాసు కేలయః।
కవికల్పలతానుకంపయా కవినః కస్య భవంతి నోక్తయః॥ 5

తా. "కవికల్పలత"యొక్క దయావిశేషముచే నేకవీశ్వరుని పల్కులాడుకోయిలల మృదుమధురధ్వనులతోఁ జెలిమినేయునవియు, సత్యుత్తమ మైనవిలాసములు కలవియునై యొప్పవు? అనగా తప్పక నట్టివియ యగునని భావము.

"యదన్యైర్వర్ణనతుణ్ణం" అని తొల్తఁదాను దెల్పుటంబట్టి కవిత్వరచనాభ్యాసవిధానమున కపూర్వమార్గ ప్రదర్శకమగు తన గ్రంథమునెడల నధునాతనులు ద్వేషముబొంది విమర్శనేయక యుపేక్ష వహింతురేమోయని తలఁచి యట్లు చేయుట సమంజసము గాదని విజ్ఞాపనము చేయుచున్నాఁడు.

నిసర్గ సారస్వత సంభృతాని సూక్తాని ముక్తామణి కోమలాని।
భవంతినిత్యం భజతాంత దేషా ద్వేషాదుపేక్ష్యాన విచక్షణేన॥ 6

ఈకవికల్పలత ననవరతమును సేవించువారికి స్వభావసిద్ధమగు భాషాసాంప్రదాయములనుండి యేర్చి కూర్పఁబడిన మధురభాష

ణములు మంచిముత్తియములవలె కోమలములై బ్రకాశించును. అందుచే యుక్తాయుక్తవిచారచతురులీగ్రంథమునెడ ద్వేషభావమువలని యనాదరముఁ జూపకుందురుగాక?

స్వర్ధేను దుగ్ధసవయాంసి వచాంసి వాణీ।
మంజీరమంజుల నినాదసహోదరాణి।
ఏతాన్నిషేవ్య కవయః కవితామృతాని
విద్వత్సభాసుసవిలాసముదీరయధ్వమ్॥ 7

ఈకవికల్పలతను సేవించి మహాకవులు కామధేనువుయొక్క క్షీరములకు సవయస్కములగు నట్టియు, సరస్వతీదేవియొక్క కాలియందెల మనోహరమయిన ధ్వనికి సహోదరములయినట్టియు కవిత్వమనెడు నమృతమే స్వరూపము గాఁగల పలుకులను విద్వత్సభలయందు సవిలాసముగా (సునాయాసము గానవిభావము) ఉపన్యసింతురుగాక? ఇందలిసవయస్క సహోదరాదిశబ్దములుసాదృశ్యవాచకములు.

మదకల కలకంఠీ కేలినాదానువాదాః।
పరిణత సహకారా స్వాదసంవాదభాజః।
అభినవ మధుధారా బంధవః కావ్యబంధాః
విధుతవిధురుచోఽస్యాస్సేవయావిర్భవన్తి॥ 8

తా. మదముచే నవ్యక్తమగు రతికూజితముననువదించునట్టియు, ముగ్గిన తీయమామిడి పండ్లరసముతో సంవాదమును పొందునట్టియు, విమలములగు చంద్రికాంతులవలెఁ బ్రకాశించునట్టియు, నూతనమరందరసధారలకుం బందుగులయినట్టియు, కావ్యరచనలిద్దానిని సేవించుటవలన నావిర్భవించును. అనుద్దిష్టముగాన నర్గళవాక్ప్రవాహము త్పన్నమగుననియర్థము. కవికిఁ గావలసిన యద్భుతప్రతిభా విశేషమును సమకూర్చుటయే యీగ్రంథముయొక్క ప్రధానాదర్శమనుట. ఇందలి యనువాదాదిపదములు సాదృశ్యవాచకములు.

సర్వం వినశ్యతివిహాయ కవిత్వ మేకం।
కాయేనసాకమితికస్యనహిప్రసిద్ధమ్।
ఏతద్విమృష్య కవికల్పలతా సుకావ్య।
సంపత్తయేసుకవిభి స్సతతం నిషేవ్యా॥ 9

తా. కవిత్వము తప్ప శరీరముతోఁపాటుగ నైహికవిషయ సంబంధములన్నియు నశించిపోయెడి వేయను వృత్తాంత మెవరికిఁ దెలియదు? అనగా నీసంగతి ప్రత్యక్షానుభవముచే నందఱు నెఱింగినదియే యనుట. కావున నీవిషయమును జక్కగా విమర్శించి సుకవులచేఁ గావ్యరచనా సంపత్తికై నిత్య మీకవికల్పలత సేవింపఁ దగియున్నది:—

అవ—గ్రంథపరిసమాప్తియందు మంగళమవశ్యకర్తవ్యంబగుటచే స్వరచితగ్రంథమున కాశీర్వాదరూపమగు మంగళమును జేయుచున్నాఁడు:—

ఆవిష్కృతా వసుమతీ వలయామరేణ।
దేవేశ్వరేణ కవినా కవినాయకేన।
కావ్యజ్ఞ మానసముదే సకలార్థసూతి।
స్సత్సూనగుచ్ఛ "కవికల్పలతా" విభూయాత్। 10

తా. కవిజనాగ్రణియుఁబ్రాహ్మణకులజుండునగు "దేవేశ్వరుఁ" డను మహాకవిచే నావిర్భావము నొందింపఁ బడినట్టియు కావ్యసారస్య పరిజ్ఞాతలగు వారి మానసికానందముకొఱకు సర్వవిధార్థములను అనగా కవిత్వరచనా విధానమున కుపకరించు నుపాయములను సాకల్యముగ ప్రసాదించునట్టియు, యోగ్యములగు "కుసుమములు" "స్తబకములు" అనుపేరుగల గ్రంథమునందలి యవాంతరవిభాగములుకలఁ (పుష్పములగుత్తులు కలదియని కల్పలతా పరముగునర్థము.) ఇందు దేవేశ్వరాదిపదము లింద్రాది దేవతావాచకములయి స్వర్గమునందలి

కల్పవృక్షమునకు నిద్దానికి నభేధరూపముగ సామ్యమును నింప జేయుచున్నవని గ్రహించునది) కవికల్పలత శాశ్వతముగ వర్థిల్లు గాత!— ఇతిమంగళమ్.—

శ్రీ సీతారామ చంద్ర పరబ్రహ్మార్పణమస్తు,

ఇతి శ్రీదేవేశ్వర మహాకవి విరచితాకవి కల్పలతా సమాప్తా.

శ్రీ శ్రీ శ్రీ.

## —: అనుబంధము :—

అర్థాన్తరకమునఁ జిత్రమను కుసుమములో శ్లోకములు.

శ్లో॥ విషమంవిషమంభుజగమ్భుజగమ్వపుషావపుషాలలితాంలలితామ్
వహతా వహతా భవతాభవతా జగతాజగతామమతామమతా॥ 36

నానానుమాన మననానమనాన్మునీనా
మేనోనినున్నమము నానమనామనేన।
మేనేనమానినము మేన మనూనమాన
మేనంనమామినసమామమనామినామ్నా॥ 4

గౌరంగౌరీగురోరంగంగరాగారమ్ గురూరగమ్।
గోగం గంగేగరం రంగారోగరాగారిరంగగోః॥ 49

ససురా సుర సంసారసారాసారససారసా
ససార సారసాసారా సాసురం సరసా సరిత్॥ 50

భాసానిశ్యామగల్లంగలవిషవిగలల్లంగమశ్యానిసాభా
ద్యంవైదక్షోరు సత్రాజనమనమనజ త్రాసరుక్షోదవైద్యం।
సంతం బహ్వాజిదంభే సహామహామహానం భేదజిహ్వావతంసం।
వందే వందేయమత్యానమనయనమనత్యామయం దేవదేవమ్॥ 46

సమస్యా పూరణోపాయకుసుమమున—తుదిశ్లోకము.

మనోహరాకారతయాతిరమ్యతాసముల్లసచ్చారుకలానికేతనమ్
అశేషభూమీతలవర్తిసౌఖ్యకృద్విలోచనానాంకురుతేసుఖావలిమ్॥ 72

సమస్యాకుసుమమునందు.—

అమత్రీభవ తస్త్రత్రి పీయూషపరివేషణే
అభూన్నారద వీణాయా ఆలోకోరంత రేసుధా॥ 4

అహల్యాకేలికాలేఽభూత్కందర్పాణాం శతద్వయమ్।
తత్పంచబాణీభిన్నాతుస్సహస్రాక్షోఽథతాంగతః॥ 18

సోమః ప్రీతికరః కుర్వన్ వనంసుభవాలవిద్రుమమ్।
సముద్రోఽగ్నిరివాభాతి దీప్తశ్రీస్సూఃసదానవః॥ 86

స్ఫురద్ధిమకరాక్రాంతః పత్రికాళయున్నక్రసోణధృతిజనకః।

అన్తర్వర్తిశిఖావాన్సముద్ర ఇవభాతిదీపోఽయం॥ 37

నిశాకరోత్సంగ నిషణ్ణతుంగ కురంగశృంగే జలధేర్నివాసః।
ఆసీత్ పురానీమపయఃపయోధేర్నిర్మంథనాదిత్యవదన్మనీంద్రః॥ 48

సరోనిభేవ్యోమ్ని సితాంశుకాభం శశాంకమంకఃకలయత్యముంయత్
అవైమ్యతః స్వచ్ఛకలాచ్ఛతారమాఖుఃఖనత్యంబరమంబుమధ్యే॥ 49

మయూరమాలోక్యమహాంత మబ్ధిమండూక నుల్లస్యముఖేమహాహిః।
వివేశ వల్మీక విలంబిశంక్యం వధం హివామో విదధాతివేధాః॥ 50

పూర్వాచలగ్రావణి శృంగసంగి స్ఫురన్మహా నీలవిభావిలాసైః।
ప్రలిప్తమూర్తిః ప్రతిభాతి కింను శ్యామాముఖే కజ్జలబిందురిందుః॥ 51

మద్గోః శృంగం సప్తతాలప్రమాణం కల్యాణాద్రి స్పర్షపస్యైకదేశః।
బిందుస్సింధుః సింధురస్యైకబిందుః అబ్ధాముగ్ధేసాధునీ చోపకారే॥ 55

భూచక్రి శక్రి విలసన్మణిబంధ తాస్తి
తద్వచ్ఛ పంచశర శాసన శాలితాతే।
సల్గాం ఛనత్వమపి గాంగజలో షితత్వం।
హారే హారే హిమకరే మకరే కరేచ॥ 59

జలముచి జలపూరం ముంచతిస్పష్ట శబ్దం
ప్రతిగజ ఇవ కోపాదూర్ధ్వ విన్యస్తహస్తాః
సపది సముపజాతోదన్వయావ్యాప్తవక్త్రాః
సరలిత కరదండాః కుంభి నోఽంభః పిబన్తి॥ 65

పసృమరమధు పాలీపాత సంపాత పుష్యత్-
కమల బహలగంధం వింధ్యమధ్యాస్యవాప్యాం।
జలగత నిజమూర్తిం వీక్ష్య మాణాన్సశంకం
సరలిత కరదండాః కుంభి నోఽంభఃపిబంతి॥ 66

తిలకమలికసంస్థం వీక్ష్యతే పక్ష్మలాక్ష్యాః
మృగమద గజరాజీ రాజితం యావదాశు

అమల జలలవాంతస్స్రావ దేవాస్య పానాత్
మశకగలకరంధ్రే హస్తియూథం ప్రవిష్టమ్॥ 67
భ్రమతికమలకోశే మత్తమాతంగ సంఘః
సరలిత కరదండాః కుంభినోఽంభః పిబన్తి।
మశకగలకరంధ్రే హస్తియూథం ప్రవిష్టమ్।
సముదిత మితిమంతా యః ప్రగేస ప్రయాతః॥ 69
తర్తుం పర్వతసన్నిభేనక పినాఽలాబుం కృతాంవతూసి।
తత్పరింవీక్ష్య నిమజ్జతీమధనల స్స్పృష్టాన్తరంతశ్శిలాః
లోకోనృత్య పరంవిభీషణ జనం ప్రేక్ష్యాఽహ సేతూద్యమే
తుంబీమజ్జతి సంతరంతి దృషదః ప్రేతోదివానృత్యతి॥ 80
ఆరాద్ధుంకిల తారకేశ్వర మితా విద్యోతి యాకీర్తితా।
ఆకాశే వనితాశ్చతుర్దశదశగిర్వాస్త్ర యోవింశతిః
తత్రాసన్ గిరిశే ప్రసేదుషి నభస్వాస్సింధు చంద్రామల
క్రోడేషు ప్రతిబింబితాస్సహజయామూర్త్యాచలంకావతేః॥83
పృథ్వీచంద్ర శుచి ప్రభామల జలాకాశాః సుఖస్పర్శనా
భీష్టప్రాపక రత్నభాస్వదు భయప్రాంతాచ్ఛ గుచ్ఛావలిః।
ఏషామైరవలోకితాసుకృతిభిర్జ్ఞానామి పుణ్యైనతైః
అష్టౌ ధూర్జటిమూర్తయ స్తనత చేతన్యంగి దృష్టాన్తవ॥85
దుగ్ధ స్పర్ధిభిరైందవైః సముదిత ధ్వాంతేభ పంచాననైః
కృత్స్నేఽప్యంశుభిరంతరేధవలితే ద్యావాపృథివ్యోనిశి
ధూమ్రాభంనయనాంజనాలికలనత్సిందూర పూరోద్భవమ్
కాలీ కజ్జలశోణిమాధవలయత్యర్థంనభో మండలమ్॥ 87
మగ్నాన్యర్క పిపాసు సప్తతురంగాస్యాంతర్గతా నిర్ధ్రువమ్।
గంగాయాంగగనానిసప్తగగనే గంగాస్త్రయోవింశతిః
కించైకాద శరుద్రమస్తక ధృతాన్త స్మౌలి చంద్రాంతరే

తావత్యః ప్రతిమా గతాః సువిశదాన్సై సర్గికీచాపరా॥ 93
యత్సప్తర్షి కమండలూదర గతాన్యాసన్నిమగ్నాంతరే।
గంగాయాంగగనాని సప్తగదనే గంగాస్త్రయోవింశతిః॥ 94
రుద్రైర్భక్తి వశంవదైరుపదశైః సూర్యైరుపైకాదశైః
పూజ్యన్తే చపృథక్ పృథక్ బలిశతైరావాహనేపిస్థితాః॥ 100
పంకవ్యోమవిహార దక్షమసమశ్రీ నీలకంఠాశ్రయమ్।
రుచ్యా మిత్రసమం దయాఖిలు మహాకాలం ఘనంకుర్వతః
షోత్కం పానిమిషేత్య మాణవిలసత్సత్పుత్కకశ్రీజుషః
పానీయస్య దశాననస్య కబరీభారస్యతుల్యః క్రమః॥ 104
పాథోదేర్మంథ కాలేసురధృతమమృతంలబ్ధమర్కాబ్ధిజాభ్యాం
స్వర్భానుస్త్రాయమానంకపటపటుపిబచ్ఛిన్నమూర్ధాచ్యుతేన।
చక్రే సోమస్యవాక్యాదితిభు విలురితం భర్తృశోకార్తిచిత్తాః
శ్లిష్యంతిస్కందపత్న్యఃవిధుభయవిధురం రాహువక్షోధునాపి॥ 105
పత్యేకందిక్పతీశానిల తపన వసూన్ సన్నతన్స్వంయథాభూ
రశ్రౌషీస్త్వంయథా చస్వరసహితలసన్మూర్ఛనాగ్రామతాలాన్
కృష్ణాన్యస్త్రాస్య మాలీక్షణ వదవసరేసా చసాచపరిమాదాత్
శీర్షాణాంసైవవంధ్యాతవనవతిరబూల్లోచనానామసీతిః॥107
అస్మిన్ పాథోధిమంథేఽమృతహరణరుషా శౌరిణాభిన్నమాలి
శ్లిష్యంతిస్కందపత్న్యః విధుభయవిధురం రాహువక్షోనాపి
శ్యామం శోకార్త నాద స్తడి దమలరుచో మేఘమాశంక్యతత్తే
ధత్తేనృత్యంమయూరఃప్రముదితహృదయః పాతువాగిత్యమాయాః 80